# శ్రీమద్రామాయణము



వాల్మీకి మహర్షి



దశరథ మహారాజు



కౌసల్య, సుమిత్ర, కైకేయి



విశ్వామిత్రుడు



రామచంద్రమూర్తి





భరతుడు శత్రుఘ్నుడు



లక్ష్మణుడు

## రామాయణము



అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

## ప్రశ్నలు -జవాబులతో


వాల్మీకి మహర్షి


దశరథ మహారాజు


కౌసల్య, సుమిత్ర, కైకేయి


విశ్వామిత్రుడు


రామచంద్రమూర్తి




భరతుడు శత్రుఘ్నుడు


లక్ష్మణుడు

# రామాయణము


అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు -జవాబులతో



అమరనాథ్ అమర్ అను నేనూ  రామాయణము అందరికీ అర్థమయ్యేలా అందించాలన్న లక్ష్యంతో ఈ పుస్తకము తయారు చేయడం జరిగింది.
నేను ఒకానొక సమయంలో రామాయణం అందరికీ అర్థమయ్యేలా అందించాలన్న ఒక ఆలోచన వచ్చింది. నేనూ ఎలా అందించాలి అనుకొన్నాను. నా స్నహితుల సహాయంతో ఒక మొబైల్ యాప్ సహాయముతో అందరికీ అర్థమయ్యేలా అందించాలన్న ఆలోచనతో ఈ యాప్ నీ తయారు చేసి అందించడం జరుగుతుంది. రామాయణం 24 వేల శ్లోకాలు. మొత్తం 6 కాండలు, అవి, బాల, అయోధ్య, అరణ్య, కిష్కింద, సుందర, యుద్ధ కాండలు, 6 కాండల మీద ఒక కాండ, ఉత్తర కాండ. రామాయణాన్ని ఆదికావ్యం అని అంటారు. కేవలం రాక్షససంహారం కోసమే రామావతారము వస్తే, రావణుడిని చంపిన తరువాత ఆయన అవతార సమాప్తం చెయ్యాలి, కాని ఆయన బాలకాండలో ఒక ప్రతిజ్ఞ చేశారు, అదేంటంటే, "దశవర్ష సహస్రాణి దశవర్ష శతానిచ ", నేను పదకొండువేల సంవత్సరాలు ఈ భూమండలం మీద ఉండి, ఈ భూమండలాన్నంతటిని పరిపాలిస్తాను అని. రాముడు 14 సంవత్సరాలు అరణ్యాలలో గడిపాడు, భగవంతుడు కనుక, రాముడు తన తండ్రిని చాలా గౌరవించాడు, భగవంతుడు కనుక, రాముడు నిరంతరం ధర్మాన్ని పాటించాడు, భగవంతుడు కనుక, రాముడు తన జీవితంలో ఒక భార్యతోనే ఉన్నాడు, భగవంతుడు కనుక, ఇలా అనుకుంటే రామాయణం యొక్క ప్రయోజనం ఏమి ఉండదు. రామాయణంలో రాముడు ఒక భగవానుడిలాగ బతికి చూపించలేదు, ఒక మనిషిలాగ బతికి చూపించాడు. మనం ఎలా బతకాలో చూపించాడు.
అందుకే రామాయణం ఎంతకాలం ఉంటుందో, ఎంతకాలం చెప్పుకుంటామో, ఎంతకాలం చదువుతామో, ఎంతకాలం రామాయణం మీద విశ్వాసం ఉంటుందో, అంత కాలం మానవత్వం ఉంటుంది. మానవత్వం లేనప్పుడు మనిషిగా పుట్టి ప్రయోజనం లేదు. తల్లితండ్రుల దెగ్గర, సోదరుల దెగ్గర, గురువుల దెగ్గర, భార్య దెగ్గర ఎలా ఉండాలో, ఒక మాటకి కట్టుబడి ఎలా ఉండాలో రాముడిని చూసి నేర్చుకోవాలి.

యత్ర యత్ర రఘునాధ కీర్తనమ్,తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్ |
బాష్పవారి పరిపూర్ణలోచనమ్,మారుతిం నమత రాక్షసాంతకమ్ |

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు -జవాబులతో



ఎక్కడన్నా రామాయణం గూర్చి మాట్లాడుతుంటె స్వామి హనుమ తప్పకుండా వచ్చి వింటారు.
రామ అంటె లోకులందరినీ రమింపచేసే నామం. రావణాసురుడు బ్రహ్మ దేవుడి గురించి తపస్సు చేసి నరవానరములు తప్ప అన్ని జీవరాశులతో చావు రాకూడదని వరం కోరుకున్నాడు. నరవానరాలని ఎందుకు విడిచిపెట్టావు అని బ్రహ్మ అడగలేదు, రావణుడే చెప్పాడు, ఇంతమందిని అడిగాను నాకు నరవానరాలు ఒక లెక్క అన్నాడు. రావణుడి దృష్టిలో మనుషులకి ఉన్న స్థానం అది. నరుడంటె అంత చులకనగా చూసే రోజుల్లో నరుడిగా పుట్టి, ఒక మనిషి తలుచుకుంటె ఏదన్నా సాధించగలడు అని నిరూపించినవాడు శ్రీరామచంద్రుడు. అందుకే మనిషిగా పుట్టిన ప్రతిఒక్కరు రామనామం చెప్పాలి.

కూజంతమ్ రామరామేతి మధురమ్ మధురాక్షరమ్
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్

రాముడి యొక్క ఆయనం(నడక) కనుక దీనికి రామాయణం అని వాల్మీకి మహర్షి పేరు పెట్టారు. అలాగే ఆయన రామాయణానికి సీతాయాశ్చచరితమ్ మహత్:, పౌలస్త్య వధ అనే పేర్లు కూడా పెట్టుకున్నారు.

దయచేసి ఏటువంటి తప్పులు ఉన్న తెలియ చేయగలరు అనుకొంటున్నాను.

designed by Amaranath Amar

( మీ అమరనాథ్ అమర్)


**bhagavathamar@gmail.com**
**www.sanatanadharm.com**
**play store sanatana dharm app**



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM


Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

1. వాల్మీకి మహర్షి గురించి వ్యాస మహర్షికి వివరించినది ఎవరు ?

జ. సనత్కుమారుడు, స్కంద పురాణంలో వివరించాడు.

2. అగ్నిశర్మ ఎవరు ?

జ. సుమతి కౌశికి అనే బ్రాహ్మణ దంపతుల కుమారుడు.

3. అగ్నిశర్మకి చదువు సరిగా రాకపోవడంతో ఏ పనిని చేయడం ప్రారంభించాడు ?

జ. దొంగతనాలు చేయడం ప్రారంభించాడు.

4. అగ్ని శర్మని దొంగతనాలు ఎందుకు చేస్తున్నావు అని ప్రశ్నించినది ఎవరు ?

జ. అత్రి మహర్షి

5. అత్రి మహర్షి ఎవరు ?

జ. అత్రి మహర్షి బ్రహ్మ మానస పుత్రులలో ఒకరు.

6. అగ్నిశర్మ కి అత్రిమహర్షి ఇచ్చిన సలహా ఏమిటి ?

జ. అగ్నిశర్మని అత్రి మహర్షి ధ్యానం చేయమని సలహా ఇచ్చాడు.

7. అగ్నిశర్మకి సలహా ఇచ్చిన తరువాత అత్రి మహర్షి ఆ దారిలో ఎన్ని సంవత్సరముల తరువాత వచ్చాడు?

జ. 13 సంవత్సరముల తరువాత వచ్చాడు.

8. ధ్యానంలో ఉన్న అగ్నిశర్మ కు ఏమి జరిగినది ?

జ. ధ్యానంలో ఉన్న అగ్నిశర్మ మీద పుట్టలు(వల్మీకం) పెరిగాయి.

9. అగ్నిశర్మ పౌరుషం నామం ఏమిటి ?

జ. వాల్మీకి

10. మహర్షులు వాల్మీకిని ఏ దిక్కుకి వెళ్లి భగవంతుడిని ధ్యానం చెయ్యమన్నారు ?

జ. ఉత్తరదిక్కు

11. వాల్మీకి ఎవరిని ఆరాధన చేశాడు ?

జ. శివుడిని

12. వాల్మీకి శివుడిని ఆరాధన చేసిన స్థలం పేరు ఏమిటి ?

జ. కుశస్థలి

13. వాల్మీకికి విష్ణు కథ రాయగలిగే అదృష్టాన్ని ఇచ్చినది ఎవరు ?

జ. బ్రహ్మ

14. వాల్మీకి మహర్షి నారదుడిని ఏమని ప్రశ్నించాడు ?

జ. ఈ లోకంలో ఇప్పుడే, ఇక్కడే ఉన్న గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మాత్ముడు, కృతజ్ఞత భావం కలిగినవాడు, సత్యం పలికేవాడు, ధృడమైన సంకల్పం కలిగినవాడు, చారిత్రము కలిగినవాడు, అన్ని ప్రాణుల మంచి కోరేవాడు, విద్యావంతుడు, సమర్ధుడు,

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

ఎన్నిసార్లు చూసినా ఇంకా చూడాలనిపించేంత సౌందర్యం కలిగినవాడు, ధైర్యవంతుడు, క్రోధాన్ని జయించినవాడు, తేజస్సు కలిగినవాడు, ఎదుటివారిలో మంచిని చూసేవాడు, అవసరమైనప్పుడు కోపాన్ని తెచ్చుగోగలిగినవాడు ఉంటే నాకు చెప్పండి అని అడిగాడు.

15. వాల్మీకి మహర్షికి రామాయణ గాథను ఉపదేశించిన ముని ఎవరు ?

జ. నారదుడు

16. సంక్షిప్త రామాయణాన్ని నారదుడు వాల్మీకికి ఎన్ని శ్లోకాలలో చెప్పాడు ?

జ. 100 శ్లోకాలలో చెప్పాడు.

17. శ్రీమద్రామాయణములో మొత్తం ఎన్ని శ్లోకాలు ఉన్నాయి ?

జ. 24, 000 శ్లోకాలు ఉన్నాయి.

18. రామకథను విన్న తరువాత వాల్మీకిమహర్షి మధ్యాహ్న స్నానానికి ఏ నది కి వెళ్ళాడు ?

జ. తమసా నది

19. వాల్మీకి వెంట నదీతీరానికి వెళ్ళిన అతని శిష్యుడు ఎవరు ?

జ. భరద్వాజుడు

20. వాల్మీకి మహర్షి నదీతీరానికి వెళ్ళిన సమయంలో ఏమి చూశారు ?

జ. రెండు క్రౌంచ పక్షులని చూశారు.

21. అటుగా వచ్చిన బోయవాడు ఏ పక్షిని బాణముతో కొట్టాడు ?

జ. మగ పక్షిని

22. బోయ వాడికి వాల్మీకి ఇచ్చిన శాపం ఏమిటి ?

జ. "నీవు చేసిన పాపము వలన నీవు ఎక్కువ కాలం జీవించి ఉండవుగాక" అని వాల్మీకి బోయవాడిని శపించాడు.

23. బోయ వానికి వాల్మీకి శాపం ఇచ్చిన తర్వాత ఏ దేవుడు దర్శనమిచ్చారు ?

జ. బ్రహ్మ

24. వాల్మీకి రామాయణమును ఎవరి చేత పాడించారు ?

జ. లవకుశల చేత పాడించారు

25. కోసల దేశ రాజధాని ఏది ?

జ. అయోధ్య

26. అయోధ్య పొడవు వెడల్పులు ఎంత ?

జ. అయోధ్య 12 యోజనముల పొడవు, 3 యోజనముల వెడల్పు ఉండేది.

27. యోజనం అనగా ఎన్ని మైళ్ళు ?

జ. యోజనం అనగా తొమ్మిది మైళ్ళు.

28. అయోధ్య నగరం మధ్యలో రాజప్రాసాదంలో ఎవరు నివాసముండేవారు ?

జ. దశరథ మహారాజు

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

29. దశరధుని వద్ద ఎంత మంది మంత్రులు ఉండేవారు ?

జ. ఎనిమిది మంది

30. దశరథుని వద్ద గల ఎనిమిది మంది మంత్రులు ఎవరు ?

జ. దృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, అర్థ సాధకుడు, అశోకుడు, మంత్ర పాలకుడు సుమంత్రుడు

31. దశరథ మహారాజుకి సలహాలు ఇచ్చే ఋత్విక్కులు ఎవరు ?

జ. వశిష్ఠుడు, వామదేవుడు

32. దశరథ మహారాజుకు ఏ యాగం చేయాలని ఆలోచన వచ్చింది ?

జ. అశ్వమేథయాగం

33. దశరథుడు ఋత్విక్కులు పిలిపించడానికి ఎవరిని పిలిచాడు ?

జ. తన మంత్రులలో ఒకరైన సుమంత్రుడిని పిలిచాడు.

34. అశ్వమేథయాగం చేయడానికి యాగ మండపాన్ని ఎక్కడ నిర్మించారు ?

జ. ఉత్తర తీరంలో

35. దశరధుని పత్నులు ఎవరు ?

జ. కౌసల్య, సుమిత్ర, కైకేయి

36. అశ్వమేధయాగం, పుత్రకామేష్టి యాగాన్ని చేయగలిగిన వ్యక్తి ఎవరు ?

జ. రుష్యశృంగుడు

37. రుష్యశృంగుడు ఏ దేశం లో ఉన్నాడు ?

జ. అంగదేశం

38. ఋష్యశృంగుని తల్లిదండ్రులు ఎవరు ?

జ. విభండక మహర్షి, ఊర్వశి

39. అంగరాజ్యాన్ని పరిపాలించే రాజు ఎవరు ?

జ. రోమపాదుడు

40. దశరథుని కుమార్తె ఎవరు ?

జ. శాంత

41. శాంత భర్త ఎవరు ?

జ. ఋష్యశృంగుడు

42. దశరథ మహారాజు అంగదేశమునకు ఎందుకు వెళ్ళాడు ?

జ. ఋష్యశృంగుడిని అయోధ్యకి తీసుకరావటానికి వెళ్ళాడు.

43. దశరథ మహారాజు అంగదేశంలో ఎన్ని రోజులు ఉన్నాడు ?

జ. ఎనిమిది రోజులు



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

44. అశ్వమేధయాగముకు అవసరమైన అశ్వమును ఎప్పుడు తీసుకొని వచ్చారు ?

జ. చైత్రమాసంలో చిత్రా నక్షత్రంతో వచ్చే పౌర్ణమి నాడు తీసుకొచ్చి ఒక స్తంభానికి కట్టి దానికి ప్రోక్షణ, స్నాపన, విమోచన చేశారు

45. దశరథుడు యాగం ప్రారంభించాల్సిందిగా ఎవరెవరిని కోరారు ?

జ. రుష్యశృంగుడిని, వశిష్టుని కోరారు.

46. దశరథుడు యాగానికి ఎవరెవరిని ఆహ్వానించారు ?

జ. జనక మహారాజు, కాశి రాజు, రోమపాద రాజు, కైకేయ రాజు మొదలైన వారిని ఆహ్వానించారు.

47. యాగశాలలో ఎన్ని యూప స్తంభాలని పాతారు ?

జ. 21 యూపస్తంభాలు.

48. యాగం పూర్తయిన మరుసటిరోజు ఋత్విక్కులకు ఎంతమంది భార్యలను దానం చేయాలి?

జ. నలుగురు భార్యలను

1. పట్టమహిషి, 2. ఉపేక్షిత భార్య, 3. ఉంపుడుగత్తె,4. ఫాలాకలి ని దానం చేయాలి.

49. దశరథుడు ఋత్విక్కులకు ఏమి దానం చేశాడు ?

జ.10 లక్షల గోవుల్ని, 100 కోట్ల బంగారు నాణాలని, 400 కోట్ల వెండి నాణాలని దానం చేశాడు.

50. దశరథుడు అశ్వమేధయాగం చేసిన తర్వాత చేసిన యాగం ఏమిటి ?

జ. పుత్రకామేష్టి యాగం

51. పుత్రకామేష్టి యజ్ఞం పూర్తి అవుతుండగా ఆ యాగం లో నుంచి వచ్చిన దివ్యపురుషుడుని ఏమని పిలుస్తారు ?

జ. ప్రాజాపత్యపురుషుడు

52. దివ్య పురుషుడు దశరధునికి ఏమి ఇస్తాడు ?

జ. దివ్య పురుషుడు నల్లని, ఎర్రని వస్త్రములు ధరించి చేతిలో వెండి మూత కలిగిన ఒక బంగారు పాయస పాత్ర పట్టుకొని సింహంలా నడుస్తూ బయటకి వచ్చి దశరథుని పిలిచి ఆ పాయసమును దశరథునికి ఇస్తాడు.

53. దశరథుడు ఆ పాయసాన్ని తన ముగ్గురు భార్యలకు ఏవిధంగా పంచిపెట్టాడు ?

జ. కౌసల్యకి సగభాగం, సుమిత్రకి మిగిలిన సగభాగంలో సగభాగం, కైకేయికి మిగిలిన సగభాగాన్ని సగం చేసి కైకేయికి సగం సుమిత్రకి సగభాగం ఇచ్చాడు.

54. రామచంద్రమూర్తి ఎప్పుడు జన్మించారు ?

జ. చైత్ర మాసంలో నవమి తిథి నాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో రామచంద్రమూర్తి జన్మించారు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

55. భరతుడు ఎప్పుడు జన్మించాడు ?
జ. భరతుడు పుష్యమి నక్షత్రంలో మీన లగ్నంలో జన్మించాడు.

56. రాముడు తల్లి ఎవరు ?
జ. కౌసల్య

57. భరతుని తల్లి ఎవరు ?
జ. కైకేయి

58. లక్ష్మణుని, శత్రుఘ్నుని తల్లి ఎవరు ?
జ. సుమిత్ర

59. బ్రహ్మ ఆవలింత నుంచి పుట్టినది ఎవరు ?
జ. జాంబవంతుడు

60. ఇంద్రుని అంశతో పుట్టిన వారు ఎవరు ?
జ. వాలి

61. సూర్యుని అంశతో పుట్టిన వారు ఎవరు ?
జ. సుగ్రీవుడు

62. బృహస్పతి అంశతో జన్మించిన వారు ఎవరు ?
జ. తారుడు

63. కుబేరుడి అంశతో జన్మించిన వారు ఎవరు ?
జ. గంధమాదనుడు

64. అశ్వినీ దేవతల అంశతో జన్మించిన వారు ఎవరు ?
జ. మైందుడు, ద్వివిదుడు



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

65. అగ్ని అంశతో జన్మించినవారు ఎవరు ?
జ. నీలుడు

66. వాయువు అంశతో జన్మించిన వారు ఎవరు ?
జ. హనుమంతుడు

67. పర్జన్యుడి అంశతో జన్మించిన వారు ఎవరు?
జ. శరభుడు

68. వరుణుడి అంశతో జన్మించిన వారు ఎవరు ?
జ. సుషేణుడు

69. విశ్వకర్మ అంశతో జన్మించిన వారు ఎవరు ?
జ. నలుడు

www.sanatanadharm.com

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

70. రాముడికి నామకరణం చేసిన వారు ఎవరు ?

జ. వశిష్ట మహర్షి

71. రామ అనగా అర్థం ఏమిటి ?

జ. రా అనగా అగ్ని బీజం మ అనగా అమృత బీజం అని అర్థం.

72. దశరథుని సభా సమయమున సభలోనికి వచ్చినది ఎవరు ?

జ. విశ్వామిత్రుడు

73. విశ్వామిత్రుడు దశరథుని ఏమని కోరుతాడు ?

జ. తాను చేస్తున్న యాగ రక్షణ కోసం రాముడిని తన వెంట పంపించమని విశ్వామిత్రుడు దశరథుని కోరుతాడు.

74. రాముడిని విశ్వామిత్రుడి వెంట పంపించమని దశరథునికి చెప్పినది ఎవరు ?

జ. వశిష్టుడు

75. తపస్సుకి నిర్వచనం లాంటి వారు ఎవరు ?

జ. విశ్వామిత్రుడు

76. ఎవరి అనుగ్రహం వలన విశ్వామిత్రునికి ధనుర్వేదం మొత్తం భాసించింది ?

జ. శివుడి అనుగ్రహం వలన

77. విశ్వామిత్రుడి వెనుక ఎవరెవరు బయలుదేరారు ?

జ. శ్రీరాముడు, లక్ష్మణుడు

78. విశ్వామిత్రుడు రామలక్ష్మణులు ఎటువైపు పయనమయ్యారు ?

జ. సరయూ నది దక్షిణ తీరంలో కాలినడకన ఒకటిన్నర యోజనాలు ప్రయాణించి చీకటి పడడంతో విశ్రాంతి తీసుకున్నారు.

79. విశ్వామిత్రుడు రాముడికి ఉపదేశించిన మంత్రములు ఏవి ?

జ. బల అతిబల

80. బల, అతిబల అనగా ఏమిటి ?

జ. బల అతిబల విద్యల వల్ల ఆకలి వెయ్యదు, దప్పిక కలగదు. నువ్వు నిద్రపోతున్నప్పుడు కానీ నిద్ర పోనప్పుడు కాని రాక్షసులు నిన్ను ఏమి చెయ్యలేరు. దీనితో పాటు నీకు సమయస్ఫూర్తి, జ్ఞాపక శక్తి, బుద్ధి ప్రకాశిస్తాయి అని విశ్వామిత్రుడు రాముడితో చెప్పాడు.

81. లక్ష్మణునికి బల అతిబల మంత్రాలను ఉపదేశించినది ఎవరు ?

జ. రాముడు

82. ఆ రాత్రికి వారు ఎక్కడ పడుకున్నారు ?

జ. దర్భగడ్డి మీద పడుకున్నారు



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

83. గంగా సరయు సంగమ స్థానం వద్ద రామలక్ష్మణులు, విశ్వామిత్రుడు చూసిన ఆశ్రమములో తపస్సు చేసినది ఎవరు ?

జ. పరమశివుడు

84. శివుడి పైకి బాణప్రయోగం చేయబోయినది ఎవరు ?

జ. మన్మథుడు

85. మన్మథుడిని శివుడు ఎలా సంహరించాడు ?

జ. మన్మథుడిని శివుడు తన మూడో కంటితో భస్మం చేశాడు.

86. మన్మధుని అంగములన్నీ కాలి బూడిదైన ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు ?

జ. అంగదేశం అని పిలుస్తారు.

87. గంగానదిని దాటడానికి విశ్వామిత్రునికి, రామలక్ష్మణులకు సహాయం చేసింది ఎవరు ?

జ. పరమశివుని శిష్యులు

88. మానస సరోవరము నిర్మించినది ఎవరు ?

జ. బ్రహ్మ తన మనస్సుతో కైలాస పర్వత శిఖరాల మీద నిర్మించినదే మానస సరోవరం.

89. మానససరోవరం నుంచి ప్రవహించే నది ఏది ?

జ. సరయు నది

90. జంతువులు శబ్దం చేస్తూ ఉన్న ప్రదేశంలో పూర్వమున్న జన పదాలు ఏవి ?

జ. మలదము, కరూషము

91. జనపదాలు సంతోషంగా లేకపోవడానికి కారణం ఎవరు ?

జ. తాటక అనే ఒక స్త్రీ, ఆమె ఒక యక్ష కాంత, రాక్షసిగా మారి ఇక్కడున్న జానపదులందరినీ హింసించేది, అందుకనే ఇక్కడ ఎవరూ లేరు.

92. వృత్తాసురుడు అనే రాక్షసుడ్ని చంపిన వారు ఎవరు ?

జ. ఇంద్రుడు

93. వృత్తాసురుడుని చంపడం వలన ఇంద్రునికి ఏమి జరిగినది ?

జ. ఇంద్రుడు ఆ రాక్షసుడ్ని చంపడం వలన బ్రహ్మహత్యాపాతకం చుట్టుకుంది.

94. బ్రహ్మహత్యా పాతకం వల్ల ఇంద్రుడికి వచ్చిన లక్షణాలు ఏవి ?

జ. 1. ఆయనకి శరీరంలో మలం పుట్టడం ప్రారంభమయ్యింది 2. ఆకలి కలిగింది.

95. ఎవరి సహకారంతో ఇంద్రుడి బ్రహ్మహత్యాపాతకం తొలగిపోయింది ?

జ. ఋషులను ఆశ్రయించటం వలన ఇంద్రుడి బ్రహ్మహత్యాపాతకం తొలగిపోయింది.

96. జనపదాలు ఎలా ఏర్పడ్డాయి ?

జ. ఇంద్రుడి బ్రహ్మహత్యాపాతకం తొలగించడానికి ఋషులు తొలగించిన ఆ రెండు లక్షణాలు భూమి మీద పడ్డాయి అవి పడిన ప్రదేశాలే మలదము, కరూషము.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

97. జనపదాలలో నివసించే ప్రజలకు సంతోషాలు కలుగుతాయని వరమిచ్చినదిఎవరు ?

జ. ఇంద్రుడు

98. సుకేతు అనే యక్షుడు కి వరం ఇచ్చింది ఎవరు ?

జ. పూర్వ కాలంలో సుకేతు అనే యక్షుడికి పిల్లలు లేకపోతే బ్రహ్మ గూర్చి తపస్సు చేశాడు. బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై నేను నీకు కొడుకులని ఇవ్వను, ఒక కూతురుని ఇస్తాను, ఆమె కామరూపి, మహా అందగత్తె, ఆమెకి 1000 ఏనుగుల బలముంటుంది అని వరం ఇచ్చాడు.

99. సుకేతు కుమార్తె ఎవరు ?

జ. తాటక

100. తాటక భర్త ఎవరు ?

జ. సుందుడు

101. తాటక కుమారుడు ఎవరు ?

జ. మారీచుడు

102. సుందుడు ఎవరిపై దాడి చేశాడు ?

జ. అగస్త్యుడు పై దాడి చేశాడు.

103. సుందుడుని సంహరించినది ఎవరు ?

జ. అగస్త్యమహర్షి

104. అగస్త్య మహర్షి పై మరలా దాడి చేసినది ఎవరు ?

జ. తాటక, మారీచుడు

105. అగస్త్యమహర్షి తాటకని ఏమని శపించాడు ?

జ. "నీకు వికృతరూపం వచ్చు గాక" అని శపించాడు.

106. అగస్త్యమహర్షి మారీచుడిని ఏమని శపించాడు ?

జ. "నీవు రాక్షసుడు అవుతావు" అని శపించాడు.

107. మలదము, కరూషము నగరాలలో సంచరించునది ఎవరు ?

జ. తాటక

108. ఇంద్రుడిని సంహరించడానికి ప్రయత్నించింది ఎవరు ?

జ. భృగు మహర్షి భార్య

109. భృగు మహర్షి భార్యను సంహరించినది ఎవరు ?

జ. శ్రీమహావిష్ణువు

bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing C. AMARANATH AMAR
అమరనథ్ అమర్

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

110. రాముడు తాటకని సంహరించిన తరువాత విశ్వామిత్రుడు నేర్పిన విద్యలు ఏమిటి ?

జ. హయశిరోనామం (మంత్రాలు),
క్రౌంచ అస్త్రాన్ని ఉపదేశించాడు. కంకాళం, ఘోరం, కాపాలం, కంకణం అనే నాలుగు ముసలముల మంత్రోపదేశం చేశాడు. అలాగే ఐంద్రాస్త్రం, బ్రహ్మాస్త్రం, బ్రహ్మశిరోనామకాస్త్రం, మానవాస్త్రం, వారుణాస్త్రం, ఇంద్రాస్త్రం, ఐషీకాస్త్రం, గాంధర్వాస్త్రం, నారాయణాస్త్రం, రకరకాల పిడుగులు మొదలైన సర్వాస్త్రాల మంత్రోపదేశం చేసి, రెండు అద్భుతమైన గధలని, నందనం అనే గొప్ప ఖడ్గాన్ని ఉపదేశించాడు. అప్పుడు ఈ అస్త్రాలన్నీ పురుష రూపం దాల్చి రాముడి పక్కన నిలబడి, మేము మీ కింకరులము, మమ్మల్ని ఏమి చెయ్యమంటారు అని అడిగాయి. మీరందరూ నా మనస్సులోకి వెళ్లి అక్కడ తిరుగాడుతూ ఉండండి, నేను పిలిచినప్పుడు బయటకి రండి అని ఆదేశించాడు. అవి అలాగే రాముడిలోకి ప్రవేశించాయి.

గమనిక:- అలా అన్ని అస్త్రాల ఉపదేశం అయ్యాక వాళ్ళు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. అలా వెళుతుండగా అక్కడొక ఆశ్రమం కనిపించింది.

111. ఇంద్రుడిని నిర్బంధించినది ఎవరు ?

జ. బలి చక్రవర్తి

112. బలి చక్రవర్తి ఎవరు ?

జ. విరోచనుడి కుమారుడు

113. బలి చక్రవర్తిని పాతాళానికి పంపినది ఎవరు ?

జ. వామన మూర్తిగా అవతరించిన మహావిష్ణువు

114. వామనుడు తపస్సు చేసిన ఆశ్రమం ఏది ?

జ. సిద్ధాశ్రమం

115. సిద్ధాశ్రమంలో తపస్సు చేసిన ఇంకొక మహర్షి ఎవరు ?

జ. కశ్యప మహర్షి

116. ఇంద్రుడి తమ్ముడు ఎవరు ?

జ. ఉపేంద్రుడు

117. ఇంద్రునికి తమ్ముడిగా పుట్టిన వారు ఎవరు ?

జ. విష్ణువు

118. విశ్వామిత్రుడు ఏ ఆశ్రమంలో యాగం చేస్తున్నాడు ?

జ. సిద్ధాశ్రమం

119. విశ్వామిత్రుడు చేసిన యాగం ఎన్ని రోజులు జరుగుతుంది ?

జ. ఈ యాగం 6 పగళ్ళు 6 రాత్రుళ్ళు జరుగుతుంది.

120. విశ్వామిత్రుడు చేసిన యాగం ఎన్ని రోజులు చక్కగా జరిగింది ?

జ. 5 రోజులు

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

121. విశ్వామిత్రుడి యాగాన్ని నాశనం చేయడానికి
6 వ రోజు వచ్చిన రాక్షసులు ఎవరు ?

జ. మారీచుడు, సుబాహుడు

122. మారీచుడు, సుబాహుడు విశ్వామిత్రుడి యాగ ప్రదేశంలో ఏమి చేశారు?

జ. మారీచ సుబాహువులు కొన్ని వేల రాక్షసులతో వచ్చి ఆ అగ్నిహోత్రంలోకి రక్తం పోశారు.

123. రాముడు మారీచుని ఏ అస్త్రంతో కొట్టాడు ?

జ. మానవాస్త్రం

124. రాముని దెబ్బకి మారీచుడు ఎక్కడ పడ్డాడు ?

జ. రాముని దెబ్బకి మారీచుడు 100 యోజనాల దూరం వెళ్లి పడ్డాడు.

125. రాముడు సుబాహుని సంహరించిన అస్త్రం ?

జ. ఆగ్నేయాస్త్రం

126. మిగిలిన రాక్షసులను సంహరించడానికి రాముడు ఏ అస్త్రాన్ని ఉపయోగించాడు ?

జ. వాయువ్యాస్త్రం

127. మిథిలా నగరంలో యాగం చేస్తున్న రాజు ఎవరు ?

జ. జనకుడు

128. యాగ రక్షణ తరువాత విశ్వామిత్రుడు, రామలక్ష్మణులు చేరుకున్న ప్రాంతం ఏది ?

జ. శోణానది

129. శోణానది ప్రాంతం ఎలా ఉంది ?

జ. శోణానది ప్రాంతం ఫలాలు, పుష్పాలతో చాలా శోభాయమానంగా ఉంది.

గమనిక:- శోణానది ప్రాంతం ఇంత ఆనందంగా, అందంగా ఉండడానికి కారణమేంటని రాముడు విశ్వామిత్రుడిని అడిగాడు.

130. కుశుడు ఎవరి కుమారుడు ?

జ. బ్రహ్మ కుమారుడు

131. కుశుని కుమారులు ఎవరు ?

జ. కుశాంబుడు, కుశనాభుడు, అధూర్తరజసుడు, వసురాజు

132. కుశుడు తన కుమారులతో ఏమి చెప్పాడు ?

జ. నలుగురు కుమారులు యవ్వనవంతులయ్యాక కుశుడు వాళ్ళని పిలిచి, " మీరు నలుగురూ నాలుగు నగరాలని నిర్మాణం చెయ్యండి, వాటిని మీరు ధార్మికంగా పరిపాలన చెయ్యండి " అని ఆదేశించాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**133. కుశుని కుమారులు నిర్మించిన నాలుగు నగరాలు ఏవి ?**
జ.కౌశాంబీ, మహోదయము, ధర్మారణ్యము,
గిరివ్రజపురము అను నగరాలను నిర్మించారు.

**134. ప్రస్తుతం విశ్వామిత్రుడు రామలక్ష్మణులు ఉన్న నగరం ఏది ?**
జ. గిరివ్రజపురము

**135. గిరివ్రజపురమును నిర్మించినది ఎవరు ?**
జ. వశురాజు

**136. గిరివ్రజపురము ఎక్కడ ఉంది ?**
జ. గిరివ్రజపురము 5 పర్వతాల మధ్యలో ఉంది.

**137. శోణానది ఎక్కడ ప్రవహిస్తుంది ?**
జ. శోణానది 5 పర్వతాల మధ్య ప్రవహిస్తుంది.

**138. కుశుని రెండవ కుమారుడు ఎవరు ?**
జ. కుశనాభుడు

**139. కుశనాభుని భార్య ఎవరు ?**
జ. ఘృతాచి

**140. కుశనాభునికి ఎంతమంది కుమార్తెలు ?**
జ. 100 మంది.

bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

141. కుశనాభుని కుమార్తెలను తనను వివాహం చేసుకోవాలని చెప్పినది ఎవరు ?

జ. వాయుదేవుడు

142. వాయు దేవుడు తనను ఎందుకు పెళ్లి చేసుకోవాలో కుశనాభుని కుమార్తెలకు చెప్పిన కారణం ఏమిటి ?

జ. మీరు మనుషులు కావడం చేత మీరు ఇలా యవ్వనంలో ఎంతోకాలం ఉండలేరు, కొంత కాలానికి మీ యవ్వనంతో పాటు మీ అందం కూడా నశిస్తుంది, కాబట్టి మీరు నన్ను పెళ్లి చేసుకోండి, నన్ను పెళ్ళిచేసుకుంటే మీరు కూడా నిత్య యవ్వనంలో ఉంటారు. అని ప్రలోభ పెట్టాలని ప్రయత్నించాడు.

143. కుశనాభుని కుమార్తెలు వాయుదేవునకు ఇచ్చిన సమాధానం ఏమిటి ?

జ. మాదగ్గర అపారమైన తపఃశక్తి ఉంది, కావున మమ్మల్ని మేము రక్షించుకోగలము, మేము తలుచుకుంటే నువ్వు గర్వంగా చెప్పుకుంటున్న నీ దేవతాస్థానం నుంచి నిన్ను తొలగించగలము. మాకు పెళ్ళంటూ జరిగితే, అది ధర్మాత్ముడైన మా తండ్రిగారు ఎవరిని చూపించి చేసుకోమంటే వాళ్లనే చేసుకుంటాము కాని మా అంతట మేము నిర్ణయించుకోము, ఈ దేశంలో ఏ స్త్రీ తన తండ్రిని కాదని సొంతంగా తన భర్తని నిర్ణయించుకునే రోజు రాకూడదు అని ఆ కన్యలందరూ ఏక కంఠంతో చెప్పారు.

144. కుశనాభుని కుమార్తెలు తనను తిరస్కరించడంతో వాయుదేవుడు ఏమి చేశాడు ?

జ. కుశనాభుని కుమార్తెల శరీరము లోనికి ప్రవేశించి వారి అవయవములకు సంకోచత్వం కల్పించాడు.

145. చూళి మహర్షికి సపర్యలు చేసినది ఎవరు ?

జ. సోమద

146. సోమద తల్లి ఎవరు ?

జ. ఊర్మిళ

147. సోమద చూళి మహర్షిని ఏమి కోరుకుంది ?

జ. నేను ఎవరికీ భార్యని కాను, కాని అపారమైన తపఃశ్శక్తి, బ్రహ్మతేజస్సు కలిగిన నీ వలన, శారీరిక సంపర్కం లేకుండా, మానసికమైన తపఃఫలంతో నాకు కుమారుడు కావాలి అని అడిగింది.

148. చూళి మహర్షి సోమదకు ఏమి ప్రసాదించాడు ?

జ. చూళి మహర్షి సంకల్పం చేసి బ్రహ్మదత్తుడు అనే మానస పుత్రుడిని సోమదకి ప్రసాదించారు.

149. బ్రహ్మదత్తుడు ఏ నగరంలో ఉండేవాడు ?

జ. కాపిల్యము

అమరనధ్ అమర్

& SANATANA DHARMAM & DHARMO RAKSHATI RAKSHITAHA



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

150. కుశనాభుని కుమార్తెలను వివాహం చేసుకున్నది ఎవరు ?
జ. బ్రహ్మదత్తుడు
గమనిక:- బ్రహ్మదత్తుడితో వివాహం అవుతుంటే ఒక్కొక్కరి అంగవైకల్యం పోయి, వాళ్ళు మళ్ళీ పూర్వ సౌందర్యాన్ని పొందారు.
151. కుశనాభుని వృత్తాంతం విన్నాక విశ్వామిత్ర, రామలక్ష్మణులు చేరుకున్న ప్రదేశం ఏది ?
జ. గంగానదిని చేరుకున్నారు.
152. కుశనాభుడు కుమారుల కోసం చేసిన యాగం ఏది ?
జ. పుత్రకామేష్టి యాగం
153. యాగం జరుగుతున్న సమయంలో కుశనాభుడికి ఎవరు కనిపించారు ?
జ. కుశనాభుని తండ్రి కుశుడు.
154. కుశుడు తన కుమారుడితో ఏమి చెప్పాడు ?
జ. "నీ కోరిక తప్పకుండా నెరవేరుతుంది. నీకు ఒక కుమారుడు జన్మించి మన వంశ పేరు నిలబెడతాడు" అన్నాడు.
155. కుశనాభుని కుమారుడు ఎవరు ?
జ. గాధి
156. గాధిని ఎవరి అంశగా చెబుతారు ?
జ. ఇంద్రుడు
157. గాధి కుమారుడు ఎవరు ?
జ. విశ్వామిత్రుడు
158. విశ్వామిత్రుడుని ఏమని పిలుస్తారు ?
జ. కౌశికుడు
159. విశ్వామిత్రుడికి కౌశికుడు అనే పేరు ఎలా వచ్చింది ?
జ. కుశ వంశములో జన్మించినందువలన విశ్వామిత్రుడిని కౌశికుడు అని అంటారు.
160. విశ్వామిత్రుని అక్క ఎవరు ?
జ. సత్యవతి
161. సత్యవతి భర్త ఎవరు ?
జ. ఋచీకుడు
162. కౌశికి అనే నదిగా మారినది ఎవరు ?
జ. సత్యవతి
163. త్రిపథగ అని ఎవరికి పేరు ?
జ. గంగాదేవి

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

164. గంగకు త్రిపథగ అనే పేరు ఎలా వచ్చింది ?

జ. గంగ మూడు లోకాలలో ప్రవహించడం వలన గంగకి త్రిపథగ అనే పేరు వచ్చింది.

165. విశ్వామిత్రుడు ఎక్కువగా హిమాలయాల మీద ఉండడానికి గల కారణం ఏమిటి ?

జ. మా అక్క కౌశికి అనే నదిగా హిమాలయాల మీద ప్రవహిస్తుంది. అందుకే నేను ఎక్కువగా హిమాలయాల మీద, మా అక్కకి దెగ్గరగా ఉంటాను. అని విశ్వామిత్రుడు రాముడితో చెబుతాడు.

166. పర్వతరాజు ఎవరు ?

జ. హిమవంతుడు

167. హిమవంతుని కుమార్తెలు ఎవరు ?

జ. గంగ, ఉమ

168. గంగను స్వర్గలోకానికి పంపమని కోరుకున్నది ఎవరు ?

జ. దేవతలు

169. గంగ ఏఏ లోకాలలో ప్రవహిస్తుంది ?

జ. దేవలోకం, భూలోకం, పాతాళ లోకం

170. పరమశివుడిని వివాహం చేసుకున్నది ఎవరు ?

జ. పార్వతీదేవి

171. పార్వతీ పరమేశ్వరుల నివాసం ఏది ?

జ. కైలాసం

172. పార్వతీ పరమేశ్వరులు కైలాసంలో ఎన్ని సంవత్సరాలు క్రీడించారు ?

జ. 100 దివ్య సంవత్సరములు

173. పార్వతీ పరమేశ్వరులు క్రీడించిన విషయం తెలుసుకున్న దేవతలు ఎందుకు భయపడ్డారు ?

జ. ఈ విషయం విన్న దేవతలకి ఆశ్చర్యమేసింది, పార్వతీదేవి - శంకరుడి తేజస్సులు అసామాన్యమైనవి, కాబట్టి వాళ్ళ కలయిక వల్ల జన్మించే భూతాన్ని మనం తట్టుకోలేము అని అనుకున్నారు.

174. దేవతలందరూ శివుడి దగ్గరికి ఎందుకు వెళ్లారు ?

జ. పార్వతీదేవితో 100 దివ్యసంవత్సరాల నుంచి క్రీడించటం వలన శివుడి తేజస్సు కనుక వేరొక ప్రాణి రూపంలో వస్తే, తాము ఎవరము దానిని తట్టుకోలేము, కావున తమ తేజస్సుని తమలోనే పెట్టుకొని పార్వతీదేవితో తపస్సు చేసుకోండి అని చెప్పటానికి వెళ్ళారు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

175. శివుడు దేవతలతో ఏమని చెప్పాడు ?

జ. ఇప్పటికే రేతస్థానము నుంచి తన తేజస్సు కదిలినందు వలన, ఇప్పుడు దాన్ని ఎవరు భరిస్తారు, దాన్ని ఎక్కడ వదిలిపెట్టను అని శంకరుడు అడిగాడు.

176. శివుడి తేజస్సును భరించినది ఎవరు ?

జ. భూదేవి

177. పార్వతి దేవి దేవతలకి ఇచ్చిన శాపం ఏమిటి ?

జ. మీ దేవతలు అందరూ వచ్చి నాకు బిడ్డలు కలగకుండా చేశారు కాబట్టి మీకెవరికీ మీ భార్యలందు బిడ్డలు పుట్టరు. అని శపించింది.

178. పార్వతి దేవి భూదేవికి ఇచ్చిన శాపం ఏమిటి ?

జ. నా భర్త అయిన శంకరుడి తేజస్సుని భరించడానికి భూమి ఒప్పుకుంది కాబట్టి, ఇకనుంచి భూమి అనేక రూపాలు పొందుతుంది, ఒకే కాలంలో భూమికి అనేక భర్తలుంటారు, భూమి తన కొడుకుల వలన సిగ్గుతో తల వంచుకుంటుందని శపించింది.

179. శివుడు తేజస్సుని భూమి భరించలేక పోయేసరికి దేవతలు ఏమి చేశారు ?

జ. దేవతలు అగ్నిదేవుడిని వాయువుతో కలిసి ఈ రుద్ర తేజస్సుని తనయందు పెట్టుకోమన్నారు. అప్పుడు అగ్ని ఆ తేజస్సుని తనలో పెట్టుకున్నాడు.

180. శంకరుడు పార్వతీదేవితో తపస్సు చేసుకోడానికి వెళ్లిన దిక్కు ఏది ?

జ. పశ్చిమ దిక్కు.

181. పార్వతీపరమేశ్వరుల కుమారుడి చేతిలోనే మరణం పొందాలని వరం పొందిన రాక్షసుడు ఎవరు ?

జ. తారకాసురుడు

182. తారకాసురుని మరణం గురించి తెలిసిన దేవతలు ఎవరు దగ్గరికి వెళ్ళారు ?

జ. బ్రహ్మ దగ్గరకి

183. దేవతలకి బ్రహ్మ ఇచ్చిన సలహా ఏమిటి ?

జ. హిమవంతుడు - మనోరమల కుమార్తెలైన గంగా - పార్వతులకి తేడా లేదు, కావున పార్వతీదేవి అక్క అయిన గంగలో ఈ తేజస్సుని విడిచిపెడితే, పార్వతీదేవికి కోపం రాదు. కాబట్టి ఆ శివ తేజస్సుని గంగలో విడిచిపెట్టమన్నారు.

184. పరమశివుడు తేజస్సును గంగ ఎవరి వద్ద నుంచి స్వీకరించినది ?

జ. అగ్ని దేవుని నుంచి

185. గంగ శివుడి తేజస్సుని భరించలేక ఎక్కడ వదిలింది ?

జ. అగ్నిదేవుడు చెప్పిన విధంగా గంగ ఆ తేజస్సుని కైలాస పర్వతం పక్కనున్న భూమి మీద వదిలింది.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

186. భూమి మీద పడ్డ ఆ తేజస్సు యొక్క కాంతివంతమైన స్వరూపం నుంచి ఏమి పుట్టాయి ?
జ. బంగారం, వెండి పుట్టాయి,
187. తేజస్సు యొక్క మలం నుంచి ఏమి పుట్టాయి ?
జ. తగరము, సీసము పుట్టాయి,
188. తేజస్సు యొక్క క్షారం నుంచి ఏమి పుట్టాయి ?
జ. రాగి, ఇనుము పుట్టాయి, మిగిలిన పదార్థం నుంచి మిగతా ధాతువులన్ని పుట్టి గనులుగా ఏర్పడ్డాయి. అక్కడ బంగారు పొదలుగా, శరవణ పొదలు పుట్టాయి.
189. పరమశివుని తేజస్సు నుంచి ఉద్భవించిన బాలుడు ఎవరు ?
జ. కుమారస్వామి
190. బాలుడికి పాలు పట్టినది ఎవరు ?
జ. పార్వతీదేవి అంశ అయిన కృత్తికలు
191. కుమారస్వామికి షణ్ముఖుడు అనే పేరు ఎలా వచ్చింది ?
జ. పుట్టిన పిల్లవాడు 6 ముఖాలతో పుట్టాడు, ఏక కాలంలో 6 కృత్తికల స్తన్యమునందు 6 ముఖాలతో పాలు తాగాడు కనుక ఆయనకి షడాననుడు, షణ్ముఖుడు అనే పేర్లు వచ్చాయి.
192. పావకి, అగ్నిసంభవహా అని నామాలు ఎలా వచ్చాయి ?
జ. అగ్నిదేవుడి నుండి బయటకి వచ్చిన శివ తేజస్సు కనుక ఆయనకి పావకి, అగ్నిసంభవహా అని నామాలు.
193. కుమారస్వామికి స్కందుడు అనే పేరు ఎలా వచ్చింది ?
జ. శివుడి వీర్యము స్ఖలనమైతే పుట్టినవాడు కనుక, స్కందుడు అని పేరు వచ్చంది.
194. కుమార స్వామికి మురుగన్ అనే పేరు ఎలా వచ్చింది ?
జ. పార్వతీదేవిలా అందంగా ఉంటాడు కనుక, అమ్మ అందం వచ్చింది కనుక మురుగన్ అని పిలిచారు.

గమనిక:- గంగ అసలు భూమి మీదకి ఎందుకొచ్చిందో అని విశ్వామిత్రుడు రాముడితో చెప్పాడు.

195. పూర్వం అయోధ్యని పరిపాలించిన రాజు ఎవరు ?
జ. సగరుడు
196. సగరుని భార్యలు ఎవరు ?
జ. కేశిని సుమతి
197. పుత్రుల కోసం సగరుడు తపస్సు చేసిన ప్రాంతం ఏది ?
జ. భృగుప్రవణం

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

198. సగరుడు ఎన్ని సంవత్సరములు తపస్సు చేశాడు ?

జ. 100 సంవత్సరములు

199. భృగుప్రవణంలో ఉన్న మహర్షి ఎవరు ?

జ. భృగుమహర్షి

200. భృగు మహర్షి సగరుడికి ఇచ్చిన వరం ఏమిటి ?

జ. భృగు మహర్షి సంతోషించి, నీకున్న ఇద్దరు భార్యలలో ఒక భార్యకి వంశోద్ధారకుడైన కొడుకు పుడతాడు, రెండవ భార్యకి 60,000 మంది మహా ఉత్సాహవంతులైన కొడుకులు పుడతారు అని వరమిచ్చాడు.

201. సగరుని పెద్ద భార్య ఎవరు ?

జ. కేశిని

202. సగరుని రెండవ భార్య ఎవరు ?

జ. సుమతి

203. కేశిని కోరిన వరం ఏమిటి ?

జ. కేశిని తనకి వంశోద్ధారకుడైన ఒక కుమారుడు కావాలి అని అడిగింది.

204. సుమతి కోరిన కోరిక ఏమిటి ?

జ. మహోత్సాహము కలిగిన 60,000 మంది కుమారులు కావాలి అని సుమతి అడిగింది.

205. కేశిని కుమారుడు ఎవరు ?

జ. అశమంజసుడు

206. సుమతికి పిల్లలు ఎలా పుట్టారు ?

జ. రెండవ భార్య అయిన సుమతికి ఒక సొరకాయ పుట్టింది, ఆ సొరకాయ కిందపడి పగిలి అందులోంచి 60,000 మంది చిన్న చిన్న వాళ్ళు వచ్చారు. వాళ్ళని నేతి కుండలలో పెట్టి పెంచారు, వాళ్ళందరిని కలిపి సగరులు అన్నారు.

207. సగరుడు ఎవరిని రాజ్య బహిష్కరణ చేశాడు ?

జ. అసమంజసుడిని.

208. అసమంజసుడిని రాజ్య బహిష్కరణ చేయడానికి గల కారణం ఏమిటి ?

జ. అసమంజసుడు రోజూ రాజ్యంలోని కొంతమంది పిల్లలని నదిలోకి తీసుకెళ్ళి, నీళ్ళల్లో వదిలి వాళ్ళ మరణానికి కారణం అయ్యేవాడు. కొంతకాలానికి రాజుకి విషయం తెలిసి తప్పు చేసినవాడు కొడుకైనా సరే, అతనివల్ల ప్రజలకి కీడు జెరుగుతుంది కనుక శిక్షించాలి అని అనుకున్నాడు. ఆ అసమంజసుడిని రాజ్యం నుంచి బహిష్కరించాడు.

209. అసమంజసుడు పిల్లలను ఏ నదిలో తోసేవాడు ?

జ. సరయు నది

అమరనధ్ అమర్

SANATANA DHARMAM & DHARMO RAKSHATI RAKSHITAHA

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

210. అసమంజసుని కుమారుడు ఎవరు ?

జ. అంశుమంతుడు

211. అంశుమంతుడు చిన్నతనంలో ఎవరి వద్ద పెరిగాడు ?

జ. తన తాత అయిన సగరుని వద్ద పెరిగాడు.

212. సగరుడు ప్రారంభించిన యాగం ఏది ?

జ. అశ్వమేధయాగం

213. యాగ రక్షణ కోసం అశ్వం వెనుక వెళ్ళినది ఎవరు ?

జ. అంశుమంతుడు

214. యాగ అశ్వమును అపహరించినది ఎవరు ?

జ. ఇంద్రుడు

215. యాగ అశ్వము బంధింపబడిన విషయం తెలుసుకున్న సగరుడుఏమి చేశాడు ?

జ. సగరుడు తన 60,000 మంది కొడుకులని పిలిచి, ఈ భూమి 60,000 యోజనాలు ఉంటుంది, కనుక మీరందరూ ఒక్కో యోజనాన్ని తవ్వండి, భూమి మొత్తాన్ని వెతకండని చెప్పి పంపాడు.

216. సగరుని కుమారులు భూమిని తవ్వుతున్న విషయాన్ని దేవతలు ఎవరికి చెప్పారు ?

జ. బ్రహ్మకు

217. బ్రహ్మ దేవతలకు ఏమని సమాధానం చెప్పాడు ?

జ. బ్రహ్మ దేవుడు..........మీరెవరు కంగారు పడకండి, ఈ భూమంతా శ్రీమహా విష్ణువుది, కనుక ఆయనే ఈ భూమిని రక్షించుకుంటాడు అని చెప్పాడు.

218. పాతాళలోకంలో తపస్సు చేసుకుంటున్న మహర్షి ఎవరు ?


జ. కపిలమహర్షి

219. కపిలమహర్షి ఎవరి రూపం ?

జ. శ్రీ మహా విష్ణు రూపం

220. యాగాశ్వం కనపడకపోయేసరికి సగరుని కుమారులు ఏమి చేశారు ?

జ. సగరులకి ఎంత తవ్వినా అశ్వం కనబడకపోయేసరికి వాళ్ళు సగరుడికి వద్దకు వెళ్ళి జెరిగినది చెప్పారు. నాకు గుర్రం తప్పకుండా కావాలి, మీరు పాతాళం దాక తవ్వెయ్యండని చెప్పి వాళ్ళని మళ్ళి పంపాడు.



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

221. భూమిని తూర్పు దిక్కున మోస్తున్న గజం పేరు ఏమిటి ?

జ. దిశాగజం

222. భూమిని దక్షిణ దిక్కున మోస్తున్న గజం పేరు ఏమిటి ?

జ. మహాపద్మం

223. భూమిని పడమర దిక్కున మోస్తున్న గజం పేరు ఏమిటి ?

జ. సౌమనసం

224. భూమిని ఉత్తర దిక్కున మోస్తున్న గజం పేరు ఏమిటి ?

జ. భద్రము

225. నాలుగు దిక్కులలో అశ్వం కనిపించకపోయేసరికి సగరుని కుమారులు ఏమి చేశారు ?

జ. నాలుగు దిక్కులలో అశ్వం కనిపించకపోయేసరికి ఈ సారి ఈశాన్యం వైపు తవ్వడం ప్రారంభించారు.

226. ఈశాన్యం వైపు తపస్సు చేసుకుంటున్నటువంటి మహర్షి ఎవరు ?

జ. కపిలమహర్షి

227. సగరుని యాగాశ్వం ఎక్కడ ఉంది ?

జ. కపిల మహర్షి ఆశ్రమంలో

228. ఆశ్రమంలోని అశ్వాన్ని చూసిన సగరుని కుమారులు ఏమని భావించారు ?

జ. ఆశ్రమంలో సనాతనుడైన విష్ణు భగవానుడు కపిల మహర్షిగా తపస్సు చేసుకుంటూ కనబడ్డాడు. ఆయన పక్కనే యాగాశ్వం కూడా ఉంది. కాబట్టి ఈయనే మన గుర్రాన్ని దొంగాలించాడని ఆ సగరులు భావించి ఆయనని కొట్టడానికి పరుగుతీసారు.

229. సగరుని కుమారులు ఎలా చనిపోయారు ?

జ. గుర్రాన్ని దొంగాలించాడని ఆ సగరులు భావించి ఆయనని కొట్టడానికి పరుగుతీసారు. వెంటనే ఆ కపిల మహర్షి ఒక 'హుం'కారం చేసేసరికి ఈ 60,000 మంది సగరులు నేల మీద బూడిదై పడ్డారు.

230. సగరుడు తన కుమారులను వెతకమని ఎవరికి చెప్పాడు ?

జ. తన మనుమడైన అంశుమంతుడితో చెప్పాడు.

231. అంశుమంతుడు ఎందుకు బాధ పడ్డాడు ?

జ. అంశుమంతుడు తన పినతండ్రుల భస్మాన్ని చూసి బాధపడ్డాడు.

232. గంగను భూమి మీదకి తీసుకురమ్మని అంశుమంతునితో చెప్పినది ఎవరు ?

జ. గరుత్మంతుడు



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

233. గరుత్మంతుడు గంగను భూమిపైకి రప్పించమని చెప్పటానికి గల కారణం ఏమిటి ?

జ. ఈ భూమిలోని ఏ జలంతో జలతర్పణ ఇచ్చినా నీ పినతండ్రులు స్వర్గానికి వెళ్ళరు, వాళ్ళు స్వర్గానికి వెళ్ళాలంటే కేవలం స్వర్గలోకంలో ప్రవహించే గంగా జలాలతో తర్పణ ఇవ్వాలి. కాబట్టి గంగని భూమి మీదకి తీసుకొచ్చే ప్రయత్నం చెయ్యి అని గరుత్మంతుడు చెప్పడంతో గంగను భూమిపైకి రప్పించాలి అని అనుకుంటాడు

234. సగరుడు ఎవరి సహకారంతో యాగాన్ని పూర్తి చేశాడు ?

జ. అంశుమంతుడి సహకారంతో

235. అంశుమంతుడు ఎన్ని సంవత్సరాలు తపస్సు చేశాడు ?

జ. 32,000 సంవత్సరాలు

236. అంశుమంతుని కుమారుడు ఎవరు ?

జ. దిలీపుడు

237. దిలీపుడు ఎన్ని సంవత్సరాలు రాజ్యం చేశాడు ?

జ. 30,000 సంవత్సరాలు

238. దిలీపుని కుమారుడు ఎవరు ?

జ. భగీరథుడు

239. గంగను భూమిపైకి రప్పించడానికి భగీరథుడు తపస్సు చేసిన ప్రాంతం ఏది ?

జ. గోకర్ణ క్షేత్రం

240. భగీరథుడు ఎన్ని సంవత్సరాలు తపస్సు చేశాడు ?

జ. 1000 సంవత్సరాలు

241. భగీరథుడికి ఎవరు దర్శనమిచ్చారు ?

జ. బ్రహ్మ

242. భగీరథుడు బ్రహ్మదేవుని కోరిన కోరిక ఏమిటి ?

జ. భగీరథుడు " నాకు కుమారులు లేరు, కాబట్టి మా వంశం ఆగకుండా ఉండడానికి నాకు కుమారులు కలిగేలా వరమివ్వు అన్నాడు, అలాగే మా పితృదేవతలు స్వర్గానికి వెళ్ళడం కోసం సురగంగని భూమి మీదకి పంపించు" అన్నాడు.

243. గంగను పట్టుకోవడం ఎవరి వలన అవుతుందని బ్రహ్మ భగీరథునితో చెప్పాడు ?

జ. శివుడు వలన

244. భగీరథుడు శివుడి కోసం ఎన్ని సంవత్సరాలు తపస్సు చేశాడు ?

జ. భగీరథుడు శివుడి కోసం కాలి బొటనువేలి మీద నిలబడి ఒక సంవత్సరం తపస్సు చేశాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**245. భూలోకానికి రానున్న గంగ తన మనసులో ఏమనుకుంది ?**

జ. నా ప్రవాహంలో ఈ శంకరుడిని కూడా పాతాళం దాకా తీసుకుపోతాను, ఈయన నన్నేమి పట్టగలడు అనుకుంది గంగ.

**246. గంగ ఎన్నిరోజులు శివుడి జటాజూటంలో పడింది ?**

జ. గంగ ఒక సంవత్సరం పాటు పడుతూనే ఉంది.

**247. గంగ అహంకారాన్ని శివుడు ఏ విధంగా అణిచాడు ?**

జ. గంగ ఒక సంవత్సరం పాటు పడుతూనే ఉంది, కాని శంకరుడి శిరస్సు నుండి ఒక చుక్క నీరు కూడా నేల మీద పడలేదు. అలా ఆయన శిరస్సులోనే తిరుగుతూ ఉంది. ఇలా శివుడు గంగను తన జటాజూటంలో బంధించేసరికి గంగ అహంకారం శివుడి చేత అణచబడింది.

**248. భగీరథుని ప్రార్ధనతో శివుడు గంగను ఎక్కడ వదిలిపెట్టాడు ?**

జ. భగీరథుడు శంకరుడిని ప్రార్ధించగా, ఆయన ఆ గంగని బిందుసరోవరంలో వదిలాడు.

**249. గంగ ఎన్ని పాయలుగా విడిపోయింది ?**

జ. 7 పాయలుగా విడి పోయింది.

**250. తూర్పు దిక్కు కి వెళ్ళిన పాయలు ఏవి ?**

జ. గంగ హ్లాదినీ, పావనీ, నళిని అని మూడు పాయలుగా తూర్పుదిక్కుకి వెళ్ళింది,

**251. పడమర దిక్కు వెళ్లిన పాయలు ఏవి ?**

జ. సుచక్షువు, సీతా, సింధువు అని మూడు పాయలుగా పడమరదిక్కుకి వెళ్ళింది.

**252. ఏడవ పాయ ఎటు వైపు వెళ్ళింది ?**

జ. ఏడవ పాయ భగీరథుడి వెనకాల వెళ్ళింది. రథం మీద భగీరథుడు వెళ్ళగా ఆయన వెనకాల పరుగులు తీస్తూ గంగ ప్రవహించింది.

**253. భగీరథుని వెంట వెళ్ళిన గంగ ఎవరి ఆశ్రమాన్ని ముంచివేసింది ?**

జ. జహ్ను మహర్షి

**254. ఆశ్రమాన్ని మింగిన గంగని జహ్ను మహర్షి ఏమి చేశాడు ?**

జ. ఆశ్రమాన్ని మింగిన కారణంగా ఆగ్రహించిన జహ్ను మహర్షి గంగనంతా మింగేశారు.

**255. గంగ జహ్ను మహర్షి నుంచి ఎలా బయట పడింది ?**

జ. భగీరథుడు జహ్ను మహర్షి కాళ్ళ మీద పడి ప్రాధేయపడగా, ఆయన గంగని తన చెవులలోనుంచి విడిచిపెట్టాడు.

**256. గంగని జాహ్నవి అని ఎందుకు పిలుస్తారు ?**

జ. జహ్ను మహర్షి చెవులనుంచి వచ్చింది కనుక గంగని జాహ్నవి అని పిలుస్తారు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

257. సగరులు స్వర్గలోకానికి ఎలా వెళ్లారు ?

జ. భగీరథుడి వెనకాలే ప్రయాణించి పాతాళ లోకంలో ఉన్న ఆయన పితృదేవతల భస్మాల మీద నుంచి ప్రవహించింది. గంగ యొక్క ప్రవాహం తగలగానే ఆ సగరులు స్వర్గానికి వెళ్ళారు.

258. గంగను స్వర్గలోకంలో ఏమని పిలుస్తారు ?

జ. మందాకిని

259. గంగను భూలోకంలో ఏమని పిలుస్తారు ?

జ. భాగీరథి

260. గంగను పాతాళ లోకంలో ఏమని పిలుస్తారు ?

జ. భోగవతి

గమనిక:- పైన తెలిపిన ప్రకారం విశ్వామిత్రుడు రాముడికి గంగావతరణం గూర్చి చెప్పాడు.

261. గంగను దాటిన విశ్వామిత్ర రామలక్ష్మణులు ఏ నగరానికి చేరుకున్నారు ?

జ. విశాల నగరం

గమనిక :- రాముడు విశాల నగరాన్ని గురించి విశ్వామిత్రుని అడగటం.

262. కశ్యప ప్రజాపతి భార్యలు ఎవరు ?

జ. అదితి మరియు దితి

263. దితి పుత్రులు ఎవరు ?

జ. దైత్యులు (రాక్షసులు)

264. అదితి పుత్రులు ఎవరు ?

జ. దేవతలు

265. రాక్షసులకు దేవతలకు పుట్టిన కోరిక ఏమిటి ?

జ. దేవతలు, దైత్యులు ఎంతో సఖ్యతగా, ధార్మికంగా జీవించేవారు. అలా కొంత కాలం అయ్యాక వాళ్ళకి శాశ్వతంగా జీవించాలన్న కోరిక పుట్టింది.

266. వారు తమ కోరికను ఏవిధంగా తీర్చుకోవాలి అనుకున్నారు ?

జ. క్షీర సాగరాన్ని మధిస్తే అందులోనుంచి అమృతం పుడుతుంది, అది తాగితే శాశ్వతంగా జీవించవచ్చు అని అనుకున్నారు.

267. క్షీరసాగర మధనానికి దేవతలు రాక్షసులు తీసుకువచ్చిన పర్వతం ఏది ?

జ. మందరపర్వతం

268. కవ్వపు త్రాడు గా దేనిని చేసుకుంటారు ?

జ. వాసుకిని

అమరనధ్ అమర్

సనాతన



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**269. మందరగిరిని త్రవ్వి తీసుకొని రాగా అది మహాభారమైనదై క్రింద పడబోతే కాపాడినది ఎవరు ?**

జ. శ్రీ మహా విష్ణువు గరుడారూఢుడై వచ్చి, మందరగిరిని క్షీర సాగరములో వదిలాడు.

**270. పాలసముద్రం చిలకడం ప్రారంభించినప్పుడు దేవతలు ఎటు వైపు నడిచారు రాక్షసులు ఎటు వైపు నడిచారు ?**

జ. దేవతలు వాసుకి తోక వైపు రాక్షసులు వాసుకి తల వైపు నడిచారు.

**271. మంధరగిరి క్రిందనిలిచే ఆధారము లేక క్షీరసాగరము లోనికి జారిపోతుండగా కాపాడినది ఎవరు ?**

జ. శ్రీ మహావిష్ణువు కూర్మావతారము ఎత్తి, ఆ పర్వతాన్ని తన వీపు మీద ఉంచుకొన్నాడు.

**272. సముద్రాన్ని చిలుకుతుండగా సందర్భంలో మొదటగా ఆవిర్భవించినది ఏది ?**

జ. హాలాహలం (విషం)

**273. పాల సముద్రం నుంచి మొదటిగా వచ్చిన హాలాహలమును సేవించినది ఎవరు ?**

జ. శివుడు

**274. దేవతలు రాక్షసులు క్షీరసాగర మథనం జరుగుతున్నపుడు ఎవరెవరు పుడతారు ?**

జ. దేవదానవులు మళ్ళీ క్షీరసాగర మథనం ప్రారంభించారు. మథనం జరుపుతుండగా కామధేనువు పుట్టింది. తరువాత ఉచ్చైశ్రవము, ఐరావతం, కల్పవృక్షము, అప్సరసలు, చంద్రుడు, మహాలక్ష్మి పుడతారు. కామదేనువును, కల్పవృక్షాన్ని, ఐరావతాన్ని, ఉచ్చైశ్రవాన్ని ఇంద్రుడు తీసుకొంటాడు.

**275. క్షీరసాగర మథన సమయం లో పుట్టిన అనర్ఘ రత్నాలు ఏవి?**

జ. సురాభాండం, కల్లుకు అధిదేవత

అప్సరసలు -రంభ, మేనక, ఊర్వశి, ఘృతాచి, తిలోత్తమ,

సుకేశి, చిత్రలేఖ, మంజుఘోష

కౌస్తుభము: అమూల్యమైన మాణిక్యం

ఉచ్చైశ్రవము: ఏడు తలల దేవతాశ్వము

కల్పవృక్షము: కోరిన కోరికలు ఇచ్చే చెట్టు

కామధేనువు: కోరిన కోరికలీడేర్చే గోమాత, సకల గో సంతతికి తల్లి

ఐరావతము: ఇంద్రుని వాహనమైన ఏనుగు

లక్ష్మీదేవి: ఐశ్వర్య దేవత

పారిజాత వృక్షము: వాడిపోని పువ్వులు పూచే చెట్టు

హాలాహలము: కాలకూట విషము

చంద్రుడు: చల్లని దేవుడు, మనస్సుకు అధిదేవత

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

ధన్వంతరి: దేవతల వైద్యశిఖామణి
అమృతము: మరణము లేకుండా చేసేది.

**276. క్షీర సాగర మథనంలో అమృతం పుట్టిన వెంటనే ఏమి జరిగింది ?**
జ. ధన్వంతరి అమృత కలశంతో ఆవిర్భవిస్తాడు. అమృతాన్ని చూడగానే దానవులు ఒకరి మీద మరొకరు పడి కొట్టుకోవడం ఆరంభించారు. దానవులు కొట్టుకోవడంతో అమృతం చేతులు మారి పోతోంది. దేవతలు దీన వదనులై శ్రీమహావిష్ణువుని ప్రార్థించారు.

**277. దేవతలకు అమృతం పంచి ఇవ్వడానికి శ్రీ మహావిష్ణువు ఎత్తిన అవతారం ఏది ?**
జ. మోహిని అవతారం

**278. మోహిని అవతారమైన శ్రీ మహావిష్ణువు దేవతలకు అమృతం పంచుతున్నప్పుడు పసిగట్టింది ఎవరు ?**
జ. రాహువు అనే రాక్షసుడు

**279. రాహువు విషయాన్ని గమనించాడని శ్రీమహావిష్ణువుకి తెలియజేసింది ఎవరు ?**
జ. సూర్యచంద్రులు

**280. శ్రీ మహావిష్ణువు రాహువు ని ఏమి చేశాడు ?**
జ. విష్ణువు సుదర్శన చక్రముతో వాడి తల తెగ నరికాడు. ఆ విషయం ప్రక్కన ఉన్న దానవులకు తెలియలేదు. అమృతం పంచడం అయిపోయింది. జగన్మోహిని అదృశ్యమై పోయింది.

**281. దితి కశ్యపుని కోరిన కోరిక ఏమిటి ?**
జ. ఇంద్రుడిని చంపగలిగే కొడుకు కావాలి అని కశ్యపుడిని అడిగింది.

**282. దితి ఇంద్రుడిని చంపాలి అని అనుకోవడానికి గల కారణం ఏమిటి ?**
జ. అదితి కుమారులైన దేవతలు తన కొడుకులైన రాక్షసులని చంపారు. తన కొడుకులకి ఇప్పుడు రాజ్యం లేదు, వాళ్ళు చాలా కష్టాలు పడుతున్నారు, దీనికంతటికి దేవతలకి రాజైన ఆ ఇంద్రుడే కారణం. కాబట్టి ఇంద్రుడిని చంపాలి అని అనుకుంది.

**283. దితి కోరిన కోరిక కు కశ్యపుడు ఇచ్చిన సమాధానం ఏమిటి ?**
జ. నువ్వు సౌచంగా( భౌతికంగా, మానసికంగా ఎటువంటి దోషం లేకుండా ఉండడం) ఒక 1000 సంవత్సరాలు ఉండగలిగితే, నీకు ఈ లోకాలని శాసించగల, ఇంద్రుడిని సంహరించగల కొడుకు పుడతాడు అని కశ్యపుడు అన్నాడు.

**284. దితి తపస్సు చేసిన స్థలం ఏది ?**
జ. శుక్లప్లవనము

**285. దితి తపస్సు చేస్తున్న సందర్భంలో దితికి సహాయం చేసింది ఎవరు ?**
జ. ఇంద్రుడు

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

286. దితి ఎన్ని సంవత్సరాలు తపస్సు పూర్తి చేసింది ?

జ. 990 సంవత్సరాలు

287. దితి తన సౌచాన్ని ఎలా కోల్పోయింది ?

జ. ఒక రోజు, మిట్ట మధ్యాహ్నం వేళ, దితి తన జుట్టుని విరబోసుకొని కూర్చుంది. బాగా అలసిపోవడం చేత ఆమె శిరస్సు కొంచెం ముందుకి వంగింది, అప్పుడామె జుట్టు పాదాలకి తగిలింది. అలా తగలడం చేత ఆమె సౌచం పోయింది.

288. దితి సౌచం కోల్పోయిన వెంటనే ఇంద్రుడు ఏమి చేశాడు ?

జ. ఇలాంటి సమయం కోసమే ఎదురుచూస్తున్న ఇంద్రుడు వెంటనే ఆమె గర్భంలోకి ప్రవేశించి ఆ పిండాన్ని 7 ముక్కలు చేశాడు.

289. దితి గర్భంలోని పిండాన్ని ఇంద్రుడు నరుకుతున్నప్పుడు దితి కోరిన వరం ఏమిటి ?

జ. పిండాన్ని ముక్కలు చేస్తుండగా ఆ పిండం నరకద్దు నరకద్దు అని అరిచింది, ఆ ఏడుపు దితికి వినబడి, దితి కూడా నరకద్దు అని అనింది. అప్పుడు ఇంద్రుడు బయటకి వచ్చి, నీ మీద గౌరవంతో నేను ఆ పిండాన్ని సంహరించలేదు అని అన్నాడు. నాయందు సౌచం పోయింది కనుక నువ్వు నా పిండాన్ని నరకడంలో తప్పులేదు, కాని నా పిండాలకి దేవతా స్వరూపం ఇచ్చి, వాటిని వాయు స్కంధాలకి అధిదేవతలగా ఉండే వరం ఇవ్వమని దితి కోరింది. ఇంద్రుడు సరే అని బ్రహ్మలోకంలోని, ఇంద్రలోకంలోని, అంతరిక్షంలోని వాయు స్కంధాలతో పాటు నాలుగు దిక్కులకి వాయు స్కంధాలుగా ఉండే వరం ఇస్తున్నాను అని అన్నాడు. ఆ ఏడుగురిని మరుత్తులు అని పిలుస్తారు.

290. విశాల నగరాన్ని మొదట పరిపాలించినది ఎవరు ?

జ. విశాల నగరాన్ని మొదట ఇక్ష్వాకు రాజు పరిపాలించాడు.

291. ఇక్ష్వాకు రాజు భార్య ఎవరు ?

జ. అలంబుష

292. ఇక్ష్వాకు రాజు, అలంబుష ల కుమారుడు ఎవరు ?

జ. విశాలుడు

293. విశాలుడి వంశము క్రమము ఏమిటి ?

జ. విశాలుడికి హేమచంద్రుడు, హేమచంద్రుడికి సుచంద్రుడు, సుచంద్రుడికి ధూమ్రాశ్వుడు, ధూమ్రాశ్వుడికి సృంజయుసుడు, సృంజయుసుడికి సహదేవుడు, సహదేవుడికి కుశాశ్వుడు, కుశాశ్వుడికి సోమదత్తుడు, సోమదత్తుడికి కాకుత్సుడు, కాకుత్సుడికి సుమతి జన్మించాడు.

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

294. విశ్వామిత్ర, రామలక్ష్మణ సందర్శన సమయంలో విశాల నగరాన్ని పరిపాలిస్తున్న రాజు ఎవరు ?

జ. సుమతి

గమనిక:-తన రాజ్యానికి విశ్వామిత్రుడు వచ్చాడని తెలుసుకొన్న సుమతి ఆయనని సగౌరవంగా ఆహ్వానించాడు. సకల మర్యాదలు చేశాడు. అప్పుడు సుమతి విశ్వామిత్రుడితో నీ పక్కన ఉన్న వాళ్ళు ఎవరు, సూర్యచంద్రులులాగ ఉన్నారు, చాలా అందంగా ఉన్నారు అన్నాడు. వాళ్ళని రామలక్ష్మణులంటారు, దశరథుని కుమారులు, నా యాగ సంరక్షణ కోసం వచ్చారు అని చెప్పి, కుశల ప్రశ్నలు అడిగాక అక్కడినుంచి బయలుదేరారు.

295. మిథిలా నగరానికి దగ్గరగా కనిపించిన ఆశ్రమం ఎవరిది ?

జ. గౌతమ మహర్షిది

296. గౌతమ మహర్షి భార్య ఎవరు ?

జ. అహల్య

297. అహల్య ఎవరు ?

జ. బ్రహ్మదేవుని మానస పుత్రిక

298. గౌతమ మహర్షి ఇంట్లో లేని సమయంలో ఆయన వేషంతో ఇంట్లోకి ప్రవేశించినది ఎవరు ?

జ. ఇంద్రుడు

299. గౌతమ మహర్షి ఇంద్రునికి ఇచ్చిన శాపం ఏమిటి ?

జ. గౌతమ మహర్షి ఇంద్రుడితో ఇలా అన్నారు " నా రూపం ధరించి నువ్వు చెయ్యరాని పాపం చేశావు. స్త్రీల మీద నీకు ఇంత కామం ఉండడానికి కారణం నువ్వు పురుషుడవన్న అహంకారం, కావున పురుషత్వానికి చిహ్నములైన నీ అండములు నేల జారి పడిపోవు గాక " అని ఇంద్రుడిని శపించారు.

300. గౌతమ మహర్షి అహల్యకి ఇచ్చిన శాపం ఏమిటి ?

జ. నువ్వు ఇక్కడ కొన్ని వేల సంవత్సరాలు తపస్సు చేస్తూ పడుండు, ఆహారం తీసుకోకు, గాలిని భక్షించు. నీ మీద బూడిద కప్పబడుతుంది, కావున నువ్వు ఎవరికీ కనబడవు. అని శపించాడు.

301. గౌతముడు అహల్య కు సూచించిన శాపవిమోచన మార్గం ఏమిటి ?

జ. "ఏనాడయితే దశరథకుమారుడు రాముడు, ఈ నేలన అడుగిడతాడో ఆనాడు నువ్వు పునీతురాలవవుతావు. రాముణ్ణి పూజించడంతో నీ సహజ రూపం నీకు ప్రాప్తిస్తుంది. నా సన్నిధి చేరేందుకు ఆనాడే అర్హురాలవవుతావు." అన్నాడు.

302. అహల్యను శపించాక విశ్వామిత్రుడు ఎక్కడికి వెళ్ళాడు ?

జ. తపస్సు చేసుకునేందుకు హిమాలయాలకు చేరుకున్నాడు.

అమరనధ్ అమర్





# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**303. రాముడు గౌతమ మహర్షి ఆశ్రమం లోనికి వెళ్లడానికి ఎందుకు సందేహించాడు ?**
జ. రాముడు తన కాలి పాదాలను ఓసారి చూసుకున్నాడు. నడచి నడచి దుమ్ముకొట్టుకునిపోయి ఉన్నాయి పాదాలు. ఈపాదాలనా ఈ పవిత్రాశ్రమంలో మోపేది అని సంశయించాడతను.

**304. ఆశ్రమం లోకి అడుగుపెడుతున్న రామునికి సందేహం వచ్చి ఏమి చేశాడు ?**
జ. సంశయంతోనే ఎత్తిన కుడి పాదాన్ని ఆశ్రమంలో మోపక, యథాస్థితికి తెచ్చాడు.

**305. అహల్యకు శాపవిమోచనం ఎలా జరిగింది ?**
జ. రాముడు తడబడుతూ అడుగులు వేశాడు. ఆశ్రమంలోనికి ప్రవేశించాడు. అంతే! రాముని పాదధూళి సోకినంతనే దుమ్ము, ధూళి, ఎండిన ఆకులలో అణగారి ఉన్న అహల్యలో కదలిక వచ్చింది. ఆకు కదలింది. దుమ్ము రేగింది. సుడిగాలిగా మారి, అంతెత్తున నిలచింది. మానవరూపం సంతరించుకుంది.

**306. అహల్యని చూసిన రామలక్ష్మణులు ఏమి చేశారు ?**
జ. పశ్చాత్తాపంతో, తపస్సుతో దగ్ధమవుతున్న బ్రహ్మమానసపుత్రిక మెల్ల మెల్లగా కళ్ళు తెరచింది. మబ్బులు తొలగిన జాబిల్లిలా మెరిసిపోయింది. నీటిలో ఎండలా చల్లగా కనిపించింది. రాముడు ఆమె పాదాలను ఆశ్ర యించాడు. లక్ష్మణుడు కూడా నమస్కరించాడామెకు.

**307. అహల్యను గౌతముడు ఎప్పుడు కలుసుకున్నాడు ?**
జ. తనకి నమస్కరించిన దాశరథులను దగ్గరగా తీసుకున్నది అహల్య. తల్లిలా రామలక్ష్మణుల శిరస్సులను నిమిరింది. తర్వాత అర్ఘ్యపాద్యాదులను అందజేసింది వారికి. అంతలో అక్కడకి చేరనే చేరాడు గౌతముడు. పునీతురాలయిన అహల్యను అక్కున చేర్చుకున్నాడు.

**308. అహల్య దర్శనం జరిగాక విశ్వామిత్ర రామలక్ష్మణులు ఎక్కడికి వెళ్లారు ?**
జ. మిథిలా నగరానికి చేరుకున్నారు.

**309. మిథిలా నగరంలో విశ్వామిత్ర రామలక్ష్మణులకు స్వాగతం పలికినది ఎవరు ?**
జ. జనకుడు మరియు అతని మంత్రి అయిన శతానందుడు.

**310. శతానందుడు ఎవరు ?**
జ. అహల్య, గౌతముల కుమారుడు.

గమనిక:- శతానందుడు విశ్వామిత్రుడు యొక్క జీవితం గురించి చెప్పడం.

bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
Editing
C. AMARANATH AMAR
అమరనధ్ అమర్

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు – జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

311. విశ్వామిత్రుడు ఎవరు ?
జ. విశ్వామిత్రుడు గాధి కుమారుడు

312. విశ్వామిత్రుడు తన సైన్యంతో ఎవరి ఆశ్రమంలోకి వెళ్లాడు ?
జ. వశిష్ఠుడి ఆశ్రమంలోకి

313. వశిష్ఠుని ఆశ్రమంలోని జంతువులు ఎలా ఉండేవి ?
జ. వశిష్ఠ మహర్షి ఆశ్రమంలో జంతువులు పరస్పర వైరం మరిచి జీవిస్తుంటాయి.

314. వశిష్ఠ మహర్షి ఆశ్రమంలో ఉన్న ధేనువు (ఆవు )పేరు ఏమిటి ?
జ. శబల?

315. వశిష్టుడు శబలను ఏమని ఆదేశించాడు ?
జ. మన ఆశ్రమంలోకి ఈ రోజు విశ్వామిత్ర మహారాజుగారు వచ్చారు, నువ్వు ఆయనకి, ఆయన అక్షౌహిణీ సైన్యానికి ఉత్తమమైన భోజనం ఏర్పాటు చెయ్యాలి. ఎవరెవరికి ఏది కావాలో నువ్వు అది ఏర్పాటు చెయ్యి అన్నారు.

316. విశ్వామిత్రుడు వశిష్ట మహర్షిని ఏమని కోరాడు ?
జ. నేను మీకు ఒక లక్ష ఆవుల్ని ఇస్తాను, మీరు నాకు శబళని ఇవ్వండి అన్నాడు.

317. వశిష్ట మహర్షి విశ్వామిత్రుడు కి ఇచ్చిన సమాధానం ఏమిటి ?
జ. ఈ ఆశ్రమంలోని యజ్ఞాలు, విద్యాభ్యాసం సమస్తము ఈ శబళ మీద ఆధారపడి ఉంది, కాబట్టి నేను ఈ ధేనువుని నీకు ఇవ్వలేను అని వశిష్ఠ మహర్షి అన్నారు.

318. విశ్వామిత్రుడు తన సైనికులను ఏమని ఆదేశించాడు ?
జ. శబలను మన నగరానికి తరలించండి అని విశ్వామిత్రుడు సైనికులను ఆదేశించాడు.

319. శబలను విశ్వామిత్రుడి సైనికులు తీసుకెళ్తున్నప్పుడు శబలకు వచ్చిన సందేహం ఏమిటి ?
జ. శబళ........ఇంతకీ నన్ను వశిష్ఠుడు వదిలేశాడ, లేకపోతే విశ్వామిత్రుడు తీసుకెళుతున్నాడ, వశిష్ఠుడు నన్ను ఇవ్వను అంటె విశ్వామిత్రుడు నన్ను తీసుకెళ్ళగలడా, వశిష్ఠుడు నన్ను వదిలేశాడంటే నేను ఏదో పాపం కాని, పొరపాటు కాని చేసి ఉండాలి, ఒకవేళ నేను ఏదన్నా పాపం చేసి ఉంటే వశిష్ఠుడికి క్షమార్పణ చెప్తాను, ఆయన బ్రహ్మర్షి కనుక నన్ను తప్పకుండా క్షమిస్తారు అని తాడు విడిపించుకొని వశిష్ఠుడి దగ్గరికి పరుగుతీసి వెళ్ళింది.

320. వశిష్ట మహర్షి సబలకు ఇచ్చిన సమాధానం ఏమిటి ?
జ. శబళా! నేను నిన్ని విడిచిపెట్టలేదు. విశ్వామిత్రుడే నిన్ను బలాత్కారంగా తీసుకెళుతున్నాడు. ఆయన ఈ భూమికి ప్రభువు, కాని నేడు తప్పు ద్రోవలో వెళుతున్నాడు, అతను దోషం చేస్తే, ఆ దోషం అతనిని కాలుస్తుంది. నిన్ను ఈడ్చుకెళ్ళి దోషం చేశాడు, ఇక ఆయన అపరాధమే ఆయనని కాలుస్తుందని చెప్పాడు. అయితే నన్ను నేను రక్షించుకోనా అని శబళ అడుగగా, తప్పకుండా రక్షించుకో అని వశిష్ఠుడు చెప్పాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**321. శబల విశ్వామిత్రుని ఎదుర్కొన్న సందర్భంలో ఎవరెవరిని పుట్టించింది ?**

జ. పహ్లావులు, యవనులు, సూర్యుడి ప్రకాశంతో సమానమైన కాంభోజ వంశీయులని, తన పొదుగు నుండి కొన్ని వేల పహ్లావులని, యోని నుండి యవనులని, గోమయం పడే స్థానం నుంచి శకులు, రోమకుపాల నుండి హారీతులు మరియు కిరాతకులని సృష్టించింది.

**322. విశ్వామిత్రుని కుమారులు ఏ విధంగా చనిపోయారు ?**

జ. మా తండ్రి కోరిక నెరవేర్చవా అంటూ ఆయుధాలతో అతని మీద దాడి చేయబోయారు. వచ్చిపడుతున్న విశ్వామిత్రుని కుమా రులను చూసి, భీకరంగా హూంకరించాడు వసిష్ఠుడు. ఆ హూంకారానికే వారంతా ప్రాణాలు కోల్పోయారు.

**323. విశ్వామిత్రుడు తపస్సు ఎక్కడ చేశాడు ?**

జ. హిమాలయ పర్వతాల మీద

**324. విశ్వామిత్రుడు ఎవరి కోసం తపస్సు చేశాడు ?**

జ. పరమశివుడు

**325. విశ్వామిత్రుడు శివుడిని కోరిన కోరిక ఏమిటి ?**

జ. నేను ఎవరి దెగ్గరికి వెళ్ళి ధనుర్వేదాన్ని ఉపదేశం పొందకుండా నాకు ఆ ధనుర్వేదంలోని అస్త్రాలన్నీ రహస్యాలతో సహా తెలిసిపోయేటట్టు అనుగ్రహించమన్నాడు.

**326. పరమశివుని అనుగ్రహం పొందిన విశ్వామిత్రుడు ఏమి చేశాడు ?**

జ. విశ్వామిత్రుడికి కనీసం ఒకమాట కూడా చెప్పకుండా అస్త్రాలని ఆశ్రమం మీద ప్రయోగించాడు. ఒక్కసారిగా భూకంపం వస్తే ఎలా ఉంటుందో, అలా అస్త్రాలన్నిటిని ఒకదాని వెంట ఒకదాన్ని పంపాడు. కన్నుమూసి తెరిచేలోగా ఆ ఆశ్రమం అంతా బూడిదయ్యింది.

**327. విశ్వామిత్రుడు వశిష్టుడు పై ప్రయోగించిన అస్త్రాలు ఏవి ?**

జ. మొదటిసారి ఆగ్నేయాస్త్రాన్ని ప్రయోగించాడు. తరువాత ఒకేసారి వారుణాస్త్రం, ఇంద్రాస్త్రం, పాశుపతాస్త్రం, ఇషీకాస్త్రం, మానవాస్త్రం, గాంధర్వాస్త్రం, బ్రహ్మపాశం, కాలపాశం, వారుణపాశం, పినాకాస్త్రం,
క్రౌంచాస్త్రం, ధర్మచక్రం, కాలచక్రం, విష్ణుచక్రం,
త్రిశూలం, కాపాలం అనే కంకణం, రకరకాల పిడుగులు, కంకాలం, ముసలం, పెద్ద పెద్ద గధలు మొదలైన రకరకాల అస్త్రాలని వశిష్ఠుడి మీద వేశాడు.

**328. విశ్వామిత్రుడు సంధించిన అస్త్రాలు ఏమయ్యాయి ?**

జ. విశ్వామిత్రుడు సంధించిన అస్త్రాలన్నీ వశిష్ఠుడి బ్రహ్మదండంలోకి వెళ్ళిపోయాయి.

**329. విశ్వామిత్రుడు చివరగా సంధించిన అస్త్రం ఏది ?**

జ. బ్రహ్మాస్త్రం

**330. విశ్వామిత్రుడు సంధించిన బ్రహ్మాస్త్రం ఏమయింది ?**

జ. బ్రహ్మాస్త్రం కూడా చివరకు వసిష్ఠుని బ్రహ్మదండం లోకి వెళ్లి పోయింది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

331. విశ్వామిత్రుడు వశిష్టుడు ని ఓడించలేకపోవడానికి గల కారణం ఏమిటి ?

జ. వశిష్ఠుడు బ్రహ్మర్షి కనుక

332. విశ్వామిత్రుడు తపస్సు చేయడానికి ఏ దిక్కుకి వెళ్ళాడు ?

జ. దక్షిణ దిక్కు

333. విశ్వామిత్రుడు దక్షిణదిక్కున ఎన్ని సంవత్సరాలు తపస్సు చేశాడు ?

జ. 1000సంవత్సరాలు

334. విశ్వామిత్రుడు తపస్సు చేసిన సమయంలో అతనికి కలిగిన కుమారులు ఎవరు ?

జ. ఈ కాలంలోనే ఆయనకి హవిష్పందుడు, మధుష్యందుడు, దృఢనేత్రుడు, మహారథుడు అని నలుగురు కుమారులు పుట్టారు.

335. తపస్సుకు మెచ్చిన బ్రహ్మ విశ్వామిత్రునికి ఇచ్చిన వరం ఏమిటి ?

జ. బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై ఇలా అన్నారు " నువ్వు చేసిన ఈ తపస్సు చేత రాజర్షి లోకాలని గెలిచావు, ఇవ్వాళ నుంచి నిన్ను విశ్వామిత్ర మహారాజు అని కాకుండా రాజర్షి విశ్వామిత్రుడు అని పిలుస్తారు " అని చెప్పారు.

336. శరీరంతో స్వర్గం చేరుకోవాలని కోరిక కలిగిన రాజు ఎవరు ?

జ. త్రిశంకువు

337. త్రిశంకువు ఎవరు ?

జ. ఇక్ష్వాకు వంశంలో ఒక రాజు

338. త్రిశంకువు తన కోరికను ఎవరికి తెలియజేశాడు ?

జ. వశిష్ట మహర్షికి

339. వశిష్ఠ మహర్షి తిరస్కరించడంతో త్రిశంకు ఎవరిని కలిశాడు ?

జ. వశిష్ట మహర్షి కుమారులను కలిశాడు

340. వశిష్ట మహర్షి కుమారులు త్రిశంకువుకు ఏమని సమాధానం చెప్పారు ?

జ. గురుతిరస్కారం తగదు. వెళ్ళిక్కణ్ణుంచి.' అన్నారు. "జరిగినదానికి వెళ్ళి వసిష్ఠుని క్షమాపణ కోరుకో.' అన్నారు.

341. వశిష్టుని కుమారుడు త్రిశంకువుకు ఇచ్చిన శాపం ఏమిటి ?

జ. నువ్వు నీ గురువు మాట వినలేదు, ఆయన పుత్రులమైన మా మాట వినలేదు, ఇప్పుడు వేరొక గురువుని వెతుకుతాను అంటున్నావు, నీకు ఇలాంటి దుర్బుద్ధి పుట్టింది కనుక నువ్వు చణ్డాలుడివి అవుతావని శపించారు.

342. వశిష్ఠ మహర్షి తిరస్కరించడంతో త్రిశంకువు ఎవరిని సహాయం అడిగాడు ?

జ. విశ్వామిత్రుడు

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

343. విశ్వామిత్రుడు చేస్తున్న యాగానికి రామని చెప్పిన వారు ఎవరు ?
జ. వశిష్ఠ మహర్షి కొడుకులు ఈ యాగానికి రామన్నారు, అలాగే మహోదయుడనే బ్రాహ్మణుడు కూడా రానన్నాడు.

344. విశ్వామిత్రుడు వశిష్ఠ మహర్షి కుమారులను ఏమని శపించాడు ?
జ. విశ్వామిత్రుడికి ఎక్కడలేని కోపం వచ్చి, వశిష్ఠ మహర్షి కొడుకులని, మహోదయుడిని, మీరు భస్మరాశులై పడిపోయి నరకానికి వెళతారు, ఆ తరవాత 700 జన్మలపాటు శవ మాంసం తిని బతుకుతారు, ఆ తరవాత ముష్టికులన్న పేరుతో పుట్టి, కొన్ని జన్మల పాటు కుక్క మాంసం తిని బతుకుతారు. ఆ మహోదయుడు సర్వలోకాలలోని జనాలచేత ద్వేషింపపడి నిషాదుడై బతుకుతాడని శపించాడు.

345. శశరీరంతో స్వర్గానికి వెళ్ళిన త్రిశంకును ఆపినది ఎవరు ?
జ. దేవేంద్రుడు

346. దేవేంద్రుడు త్రిశంకువుకు ఏమి చెప్పాడు ?
జ. గురు తిరస్కారం చేసి, శాపానికి గురయిన నీకు స్వర్గంలో ప్రవేశం లేదు. పో! తలకిందులుగా కింద పడిపో.' అన్నాడు దేవేంద్రుడు.

347 .విశ్వామిత్రుడు తన తపఃశక్తితో ఏమి చేశాడు ?
జ. విశ్వామిత్రుడు మిగిలిన తపఃశక్తితో దక్షిణ దిక్కున నక్షత్ర మండలాన్ని సృష్టించాడు, సప్తర్షులని సృష్టించాడు.

348. దేవతలు త్రిశంకువు ఇచ్చిన వరం ఏమిటి ?
జ. మీరు మీ తపఃశక్తిని ధారపోసి సృష్టించిన ఆ నక్షత్ర మండలం జ్యోతిష్య చక్రానికి అవతల ఉంటుంది, అందులో ఈ త్రిశంకుడు తిరగబడి ఉంటాడు అని వరం ఇచ్చారు దేవతలు.

349. దేవతలతో మాట్లాడిన తరువాత విశ్వామిత్రుడు ఏ దిక్కుకు తపస్సుకు వెళ్ళాడు ?
జ. పశ్చిమ దిక్కు

350. అంబరీషుడు ఎవరు ?
జ. అంబరీషుడు ఇక్ష్వాకువంశానికి చెందిన రాజు .

351. అంబరీషుడు చేస్తున్నటువంటి యాగం ఏది ?
జ. అశ్వమేధ యాగం

352. అంబరీషుడు వదిలిపెట్టిన అశ్వాన్ని తీసుకెళ్లినది ఎవరు ?
జ. ఇంద్రుడు

353. ఋషులు అశ్వం దొరకకపోతే దానికి బదులుగా ఏమి తీసుకొని రమ్మన్నారు ?
జ. అశ్వానికి బదులుగా ఒక మనుష్యుడిని తీసుకువస్తే యాగాన్ని పూర్తిచెయ్యచ్చు అన్నారు.

354. అంబరీషుడు ఎవరి సహాయం అడిగాడు ?
జ. ఋచీకుడు

అమరనథ్ అమర్

www.sanatanadharm.com



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**355. ఋచీకుడు అంబరీషుడిని కోరిన సహాయం ఏమిటి ?**

జ. తన కుమారులలో ఎవరినైనా యజ్ఞపశువుగా పంపిస్తే బదులుగా లక్ష గోవులు ఇస్తాను అని అడిగాడు.

**356. ఋచీకుని నివాసం ఏది ?**

జ. భృగుతుంగమనే ఒక పర్వత శిఖరం

**357. ఋచీకుని భార్య ఎవరు ?**

జ. సత్యవతి

**358. ఋచీకుని కుమారులలో ఎవరు యజ్ఞపశువుగా వెళ్ళటానికి సిద్ధమయ్యారు ?**

జ. రెండవ కుమారుడైన శునశ్శేపుడు, తాను యజ్ఞపశువునవుతానన్నాడు.

**359. యజ్ఞపశువుగా వెళ్తానన్న శునశ్శేపుడు అంబరీషుడిని ఏమి కోరాడు ?**

జ. తన తండ్రికి లక్షగోవులుకాదు, రెండు లక్షలగోవులు ఇవ్వాలన్నాడు.

**360. అంబరీషుడు, శునశ్శేపుడు ఎక్కడ విశ్రాంతి తీసుకున్నారు ?**

జ. ఎక్కడ అయితే విశ్వామిత్రుడిప్పుడు తపస్సు చేస్తున్నాడో అక్కడ... ఆ ప్రాంతంలో విశ్రమించారు.

**361. శునశ్శేపుడు తనని రక్షించమని ఎవరిని కోరాడు ?**

జ. విశ్వామిత్రుడిని

**362. శునశ్శేపుడు విశ్వామిత్రునికి మధ్య ఉన్న సంబంధం ఏమిటి ?**

జ. శునశ్శేపుడు విశ్వామిత్రుని సోదరి అయిన సత్యవతి కుమారుడు

**363. విస్వామిత్రుడు యజ్ఞ పశువుగా శునశ్శేపుడికి బదులుగా ఎవరిని వెళ్ళమన్నాడు ?**

జ. విశ్వామిత్రుని కుమారులను వెళ్ళమన్నాడు.

**364. విశ్వామిత్రుని కుమారులు తండ్రితో ఏమని చెప్పారు ?**

జ. తండ్రీ! ఎవరినో రక్షించేందుకు నీ కుమారులను బలిపెట్టడం ఎంత వరకూ న్యాయం?' అని అడిగారు.

**365. విశ్వామిత్రుడు తన కుమారులను ఏమని శపించాడు ?**

జ. తండ్రికే ఎదురు చెబుతారా, హీనులారా! మీరు కూడా వసిష్ఠుని పుత్రుల్లాగే నికృష్టంగా జీవించండి. వేయి సంవత్సరాలు దేశదిమ్మరులుకండి.' అన్నాడు విశ్వామిత్రుడు.

**366. అంబరీషుని యాగానికి సంతృప్తి చెందిన వారు ఎవరు ?**

జ. ఇంద్రుడు, వరుణుడు.

bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app



Sri. Chinna.C. Amaranath Amar
Punganur(Pulinadu), Chittoor-517247
Andhra predesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing
C. AMARANATH AMAR

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

367. విశ్వామిత్రుడు ఋషి ఎప్పుడు అయ్యాడు ?

జ. అంబరీషుని యాగం ముగిసింది. విశ్వామిత్రుని తపస్సు ముగిసింది. వెయ్యేళ్ళ తపస్సు ఫలించింది. బ్రహ్మ ప్రత్యక్షమయ్యాడు. 'నాయనా! నువ్వు ఋషివి అయ్యావు.' అని ఆశీర్వదించాడు.

గమనిక:- మంత్రద్రష్టగా మిగిలిపోవడం ఇష్టం లేదు విశ్వామిత్రునికి. అనుకున్నది సాధించాలనుకున్నాడు. మళ్ళీ తపస్సు ప్రారంభించాడు. అతని తపస్సు దేవతలను భయభ్రాంతులను చేసింది. భంగపరిచేందుకు ప్రయత్నించారు.

368. విశ్వామిత్రుని తపస్సు భంగపరచడానికి దేవతలు ఎవరిని పంపారు ?

జ. మేనకను

369. విశ్వామిత్రుడు మేనకతో ఎన్ని సంవత్సరాలు గడిపాడు ?

జ. 10 సంవత్సరాలు

370. విశ్వామిత్రుడు మేనకల కుమార్తె ఎవరు ?

జ. శకుంతల

371. మేనకను వదిలిన తరువాత విశ్వామిత్రుడు ఏదిక్కుకు తపస్సుకు వెళ్ళాడు ?

జ. ఉత్తర దిక్కు

372. విశ్వామిత్రుడు ఉత్తర దిక్కున ఏ నది పక్కన కూర్చుని తపస్సు చేశాడు ?

జ. కౌశికి నది

373. విశ్వామిత్రుడు కౌశికి నది పక్కన ఎన్ని సంవత్సరాలు తపస్సు చేశాడు ?

జ. 1000 సంవత్సరాలు

374. వెయ్యి సంవత్సరాల తపస్సు తరువాత బ్రహ్మ గారు విశ్వామిత్రునికి ఇచ్చిన వరం ఏమిటి ?

జ. ఇక నుంచి అందరూ నిన్ను మహర్షి అని పిలుస్తారు అని అన్నారు.

375. విశ్వామిత్రుడు మహర్షి అయిన తర్వాత తపస్సు ఎలా కొనసాగించాడు ?

జ. మహర్షి అయ్యాక విశ్వామిత్రుడు రెట్టించిన దీక్షతో తపస్సు చేయసాగాడు. వేసవిలో పంచాగ్ని మధ్యంలో నిల్చున్నాడు. వానాకాలంలో వర్షంలో నిల్చున్నాడు. చలికాలంలో నీటిలో నిల్చున్నాడు. నిల్చుని, చేతులు పైకెత్తి గాలినే ఆహారంగా తీసుకోసాగాడు.

376. విశ్వామిత్రుని తపస్సును భంగం పరచడానికి దేవేంద్రుడు ఈసారి ఎవరిని పంపించాడు ?

జ. రంభ

377. విశ్వామిత్రుడికి అక్కడి పరిస్థితులు ఏవిధంగా కనిపించాయి ?

జ. విశ్వామిత్రుడికి అనుమానం వచ్చింది, ఇది వసంత ఋతువు కాకపోయినప్పటికీ చెట్లన్నీ పూలతో ఉన్నాయి, కోకిల పాట పాడుతోంది అని అనుకున్నాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

378. విశ్వామిత్రుడు రంభకు ఇచ్చిన శాపం ఏమిటి ?
జ. నా తపస్సును భంగం చేయాలనుకుంటావా? నీకిదే నా శాపం! రాయివై పదేళ్ళు పడి ఉండు.' అని శపించాడు.

379. విశ్వామిత్రుడు రంభకు శాపవిమోచనం ఏవిధంగా కలుగుతుందని చెప్పాడు ?
జ. మహా తపశ్శాలి అయిని ఓ బ్రాహ్మణుని కారణంగా నీశాపం తొలగుతుంది.' అన్నాడు

380. విశ్వామిత్రుడిని చూసి పారిపోయినది ఎవరు ?
జ. చాటుగా దాగున్న దేవేంద్ర, వసంత, మన్మథులు మహర్షి చూపునకు అందకుండా అక్కణ్ణించి పరుగందుకున్నారు.

381. విశ్వామిత్రుడు ఈసారి ఏ దిక్కుకు తపస్సుకు వెళ్ళాడు ?
జ. తూర్పు దిక్కునకు ప్రయాణించాడు.

382. విశ్వామిత్రుడు తూర్పుదిక్కున ఏవిధంగా తపస్సు చేశాడు ?
జ. కుంభకంలో ఉండి తపస్సు చేశాడు. అలా చేసేసరికి ఆయన శరీరం ఒక పుల్లంత సన్నగా అయ్యింది.

383. విశ్వామిత్రుడు తూర్పుదిక్కున ఎన్ని సంవత్సరాలు తపస్సు చేశాడు ?
జ. 1000 సంవత్సరాలు

384. విశ్వామిత్రుడు భోజనానికి కూర్చుంటుంటే బ్రాహ్మణరూపంలో అతిథిగా వచ్చినది ఎవరు ?
జ. దేవేంద్రుడు.

385. దేవేంద్రుడు విశ్వామిత్రుని ఏమి అడిగాడు ?
జ. విశ్వామిత్రున్ని దేవేంద్రుడు అన్నం పెట్టమని అడిగాడు.

386. దేవేంద్రుడికి అన్నం పెట్టిన తర్వాత విశ్వామిత్రుడు ఎన్ని సంవత్సరాలు తపస్సు చేశాడు ?
జ. 1000 సంవత్సరాలు

387. విశ్వామిత్రుడు తపస్సు చూసి దేవతలు ఎందుకు భయపడ్డారు ?
జ. అన్నాన్ని దేవేంద్రునికి సమర్పించాడతను. తర్వాత మళ్ళీ అన్నం ముట్టలేదు. ఉపవాసంతోనే, శ్వాసకూడా పీల్చడం మాని, మళ్ళీ వెయ్యేళ్ళు తపస్సు చేశాడు విశ్వా మిత్రుడు. ఆ ఘోరతపస్సుకి, అతని శిరస్సు నుండి పొగ బయలుదేరింది. అది ముల్లోకాలనూ చుట్టేసింది. దేవతలు తల్లడిల్లిపోయారు.

388. దేవతలు తమ భయాన్ని ఎవరికి చెప్పుకున్నారు ?
జ. బ్రహ్మకు

389. బ్రహ్మ విశ్వామిత్రున్ని ఈసారి ఏమని పిలిచాడు ?
జ. బ్రహ్మర్షి అని పిలిచాడు.

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు – జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

390. విశ్వామిత్రుడు బ్రహ్మను కోరిన కోరికలు ఏమిటి ?

జ. నువ్వు అనుగ్రహించిన వరాలతో పాటు, నన్ను ఓంకారం, వేదాలు, యాజనాధికారం కూడా వరించేటట్టు అనుగ్రహించు.' 'అంతేకాదు, దేవా! నేనింతవాడయ్యేందుకు పరోక్షంగా సహకరించిన బ్రహ్మర్షులలో ప్రథముడైన వసిష్ఠుడు నన్ను బ్రహ్మవేత్తగా గుర్తించేట్టు చెయ్యి. అతను నాతో స్నేహం చేసేట్టుగా చెయ్యి.' అడిగాడు విశ్వామిత్రుడు.

391. విశ్వామిత్రుడు వశిష్ట మహర్షి ని ఏవిధంగా గౌరవించారు ?

జ. దేవతలు వశిష్ఠుడిని తీసుకురాగా, ఆయన విశ్వామిత్రుడిని చూసి బ్రహ్మర్షి విశ్వామిత్రా అని పిలిచారు. అప్పుడు విశ్వామిత్రుడు ఆ వశిష్ఠుడి కాళ్ళు కడిగి పూజ చేశాడు.

గమనిక:-విశ్వామిత్రుడు రాజు నుంచి బ్రహ్మర్షి ఎలా అయ్యాడు అన్న కథను శతానందుడు రామలక్ష్మణులకు వివరించాడు.

392. విశ్వామిత్రుడు జనకుడుని ఏమని కోరాడు ?

జ. జనకుడి వద్ద ఉన్న శివధనస్సును రామలక్ష్మణులకు చూపించమని, ఆ శివధనస్సు తమ దగ్గరికి ఎలా వచ్చిందో వివరించమని కోరాడు.

393. దక్షుడు ఎవరు ?

జ. దక్షుడు ప్రజాపతుల్లో ఒకడు, దక్షుడు బ్రహ్మ కుడి బొటనవేలు నుండి జన్మించాడు.

394. సతీదేవి ఎవరు ?

జ. దక్షుని కుమార్తె

395. సతీదేవి భర్త ఎవరు ?

జ. శివుడు

396. శివుడికి హవిస్సులు లేకుండా యజ్ఞం ప్రారంభించినది ఎవరు ?

జ. దక్షుడు

397. సతీదేవి ఎందుకు మరణించింది ?

జ. దక్షప్రజాపతి తలపెట్టిన యజ్ఞాన్ని ఆయన కుమార్తె సతీదేవి చూసేందుకు వచ్చింది. ఆమె శివుని ఇల్లాలు కావడంతోనూ, అల్లుడు శివుడు తనని ద్వేషిస్తున్నాడన్న కోపంతోనూ, కన్నకూతురైనా సరే, సతీదేవిని తీవ్రంగా అవమానించాడు దక్షప్రజాపతి. ఆ అవమానాన్ని ఆమె భరించలేకపోయింది. ఆత్మాహుతి చేసుకుంది.

398. సతీదేవి చనిపోవడంతో శివుడు ఏమి చేశాడు ?

జ. సతీదేవి మరణంతో ఆగ్రహించిన శివుడు రుద్రుడయ్యాడు. సతీదేవి ఆత్మా హుతి చేసుకున్న యజ్ఞగుండాన్నీ, ఆమెను వారించక వింత చూస్తూ నిల్చున్న దేవతలనీ చూసి కోపగించుకున్నాడు. పైగా యాగంలో తనకు భాగం లేదని తెలిసి మరింతగా ఆగ్రహోదగ్రుడయ్యాడతను. ధనువు అందుకున్నాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**399. శివుడి ధనుస్సు దేవతలకు ఎలా లభించింది ?**

జ. శివుడు దేవతలను మీ అంతు చూస్తాను.' అన్నాడు. నారి సారించబోతుంటే దేవతలందరూ దీనంగా శివుని పాదాలను ఆశ్రయించారు. క్షమించమన్నారు. క్షమించాడు శివుడు, చేతిలోని ధనువును జారవిడిచాడు. దానిని ప్రసాదంగా అందుకున్నారు దేవతలు.

**400. దేవతలు శివుడు ధనస్సును ఎవరి వద్ద ఉంచారు ?**

జ. దేవతలు ధనుస్సుని జనక మహారాజు వంశంలో పుట్టిన దేవరాతుడు అనే రాజు దగ్గర న్యాసంగా( అంటే కొంతకాలం) ఉంచారు.

**401. దేవరాతుడు ఆ శివధనస్సును ఎక్కడ ఉంచాడు ?**

జ. దేవరాతుడు ఆ ధనుస్సుని ఒక మంజూషలో(పెద్ద పెట్టె) పెట్టాడు.

**402. శివధనుస్సు ఉన్న మంజూషను తోయాలంటే ఎంతమంది కావాలి ?**

జ. శివధనుస్సు ఉన్న ఆ మంజూషను తొయ్యాలంటే దాదాపు 5000 మంది కావాలి.

**403. శివ ధనుస్సు ఉన్న ఆ మంజూషకు ఎన్ని చక్రాలు ఉన్నాయి ?**

జ. ఎనిమిది

**404. జనకమహారాజు భూమిని తవ్వుతున్నపుడు నాగేటి చాలులో జననమొందిన మహాపతివ్రత ఎవరు?**

జ. సీత

**405. సీతమ్మకు ఉన్న ఇతర పేర్లు ఏవి ?**

జ. జనకుని కూతురు కనుక జానకి, మిథిలా నగరంలో పుట్టింది కనుక మైథిలి, దేహం మీద భ్రాంతిలేని విదేహ వంశంలో పుట్టింది కనుక వైదేహి అని సీతమ్మకి పేర్లు.

**406. సీతను వివాహమాడటానికి జనకమహారాజు చేసిన ప్రకటన ఏది ?**

జ. "సుర, అసుర, మనుజ, గంధర్వ వీరులు సైతం ఎత్తలేని, శివధనుస్సును ఎవరైతే ఎక్కుపెట్టగలరో, వారికే సీతను ఇచ్చి పెళ్ళి చేయాలనుకుంటున్నాను." అలా అని స్వయం వరం ప్రకటించాడు.

**407. స్వయంవరమునకు వచ్చిన రాజులు శివధనస్సును ఎత్తలేక ఎవరిపై దాడి చేశారు ?**

జ. జనకుడిపై

**408. జనకుడు ఎవరి సహాయంతో రాజులను ఓడించాడు ?**

జ. రాజులు నలువైపులా మిథిలను ముట్టడించడంతో కోటలో ఆహారపదార్థాలూ, యుద్ధసామగ్రీ కరువయ్యాయి. ఏం చెయ్యాలో తోచలేదు. అప్పుడు దేవతలను ప్రార్థించాను. నా ప్రార్థన ఫలించింది. దేవతలు సంభారాలనూ, చతురంగ బలాలనూ అను గ్రహించారు. వాటితో నేను భీకరంగా పోరాడాను. రాజులందరినీ ఓడించాను." అన్నాడు జనకుడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**409. జనకుడు విశ్వామిత్రుడితో రాముని గురించి ఏమని చెబుతాడు ?**

జ. జనకుడు విశ్వామిత్రునితో అన్నాడిలా. "మహర్షీ! మా నోములు ఫలించి, ఈ రాముడు ఆ విల్లు ఎక్కుపెడితే అంతకంటే అదృష్టం లేదు. మా అందరికీ మహదానందమే! సీతను ఇచ్చి పెళ్ళి చేస్తాను." అని అన్నాడు.

**410. రాముడు శివధనస్సును విరిచినపుడు మూర్ఛపోయినది ఎవరు ?**

జ. రామలక్ష్మణ, జనక, విశ్వామిత్రులు మినహా, సభాసదులంతా మూర్ఛపోయారు.

**411. రాముడు శివధనస్సును విరిచినపుడు సంతోషించినది ఎవరు ?**

జ. శివుడు

**412. రాముడు సీతమ్మ ను ఏ విధంగా గెలుచుకున్నాడు ?**

జ. రాముడు శివధనుర్భంగం చేసి సీతమ్మని వీర్య శుల్కగా గెలుచుకున్నాడు.

**413. వీర్యశుల్క అనగానేమి ?**

జ. వీర్య శుల్క అనగా పరాక్రమము చేత గెలుచుకోబడవలసినది అని అర్థం.

**414. దశరథ మహారాజుకు విషయం తెలియజేయమని జనకుడు పంపిన పరివారం అయోధ్యకు చేరుకోవడానికి ఎన్ని రోజులు పట్టింది ?**

జ. జనకుడు కొంతమంది పరివారాన్ని అయోధ్యకి పంపగా, వాళ్ళు గుర్రాల మీద అయోధ్యకి చేరుకోవడానికి 3 రోజులు పట్టింది.

**415. జనకుని తమ్ముడు ఎవరు ?**

జ. కుశధ్వజుడు

**416. కుశధ్వజుడు పరిపాలిస్తున్న నగరము ఏది ?**

జ. సాంకాశ్యనగరము

**417. దశరథుని వంశ క్రమమును జనకునికి వివరించినది ఎవరు ?**

జ. వశిష్ఠుడు

**418. బ్రహ్మ కుమారుడు ఎవరు ?**

జ. మరీచి

**419. మరీచి కుమారుడు ఎవరు ?**

జ. కశ్యపుడు

bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing
C. AMARANATH AMAR
అమరనథ్ అమర్

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

420. కశ్యపుని కుమారుడు ఎవరు ?
జ. ఆదిత్యుడు (సూర్యుడు)
421. ఆదిత్యుని కుమారుడు ఎవరు ?
జ. మనువు
422. మనువు కుమారుడు ఎవరు ?
జ. ఇక్ష్వాకుడు
423 ఇక్ష్వాకుని కుమారుడు ఎవరు ?
జ. కుక్షి
424. కుక్షి కుమారుడు ఎవరు ?
జ. వికుక్షి,
425. వికుక్షి కుమారుడు ఎవరు ?
జ. బాణుడు,
426. బాణుడి కుమారుడు ఎవరు ?
జ. అనరణ్యుడు,
427. అనరణ్యుని కుమారుడు ఎవరు ?
జ. పృథుడు
428. పృథుని కుమారుడు ఎవరు ?
జ. త్రిశంకుడు
429. త్రిశంకుని కుమారుడు ఎవరు ?
జ. దుంధుమారుడు
430. దుంధుమారుని కుమారుడు ఎవరు ?
జ. మాంధాత
431. మాంధాత కుమారుడు ఎవరు ?
జ. సుసంధి
432. సుసంధి కుమారులు ఎవరు ?
జ. ధ్రువసంధి, ప్రసేన జిత్తులనే కుమారులు కలిగారు.
433. ధ్రువసంధి కుమారుడు ఎవరు ?
జ. భరతుడు
434. భరతుని కుమారుడు ఎవరు ?
జ. అసితుడు






www.sanatanadharm.com
అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో
## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

435. అసితుడు ఏఏ రాజ్యాల రాజులతో యుద్ధంలో ఓడిపోయాడు ?
జ. అసితుడు హైహయ, తాలజంఘా, శశబింధ్వ అనే వంశాల వాళ్ళతో యుద్ధంలో ఓడిపోయాడు.

436. అసితుడు యుద్ధంలో ఓడిపోయాక ఎక్కడికి వెళ్లి పోయాడు ?
జ. హిమాలయాల పర్వతాలకి తన ఇద్దరి భార్యలతో వెళ్ళిపోయాడు.

437. అసితుడు హిమాలయా పర్వతం వద్ద ఎక్కడ నివసించాడు ?
జ. భృగుప్రస్రవణం అను ప్రదేశం వద్ద నివసించాడు.

438. అసితుని పెద్ద భార్యకు విషాహారం ఇచ్చినది ఎవరు ?
జ. అసితుని చిన్న భార్య

439. అసితుని పెద్ద భార్యకు విషప్రయోగం జరిగిందని చెప్పినది ఎవరు ?
జ. చ్యవనమహర్షి

440. చ్యవనమహర్షి తండ్రి ఎవరు ?
జ. భృగు మహర్షి

441. అసితుని పెద్ద భార్య కుమారుడు ఎవరు ?
జ. సగరుడు

442. సగరునికి ఆ పేరు ఎలా వచ్చింది ?
జ. విషప్రయోగం జరిగినా చావకుండా ఆ విషంతోనే జన్మించాడు కనుక ఆ పుట్టినవాడికి సగరుడు అని( గరము అంటె విషం) పేరు పెట్టారు.

443. సగరునికి ఎంతమంది భార్యలు ?
జ. ఇద్దరు

444. సగరుని కుమారులు ఎవరు ?
జ. సగరుని భార్యలలో ఒకరికి 60,000 మంది కుమారులు. మరొక భార్యకు అసమంజసుడు అను కుమారుడు పుట్టాడు.

445. సగరుని 60వేల మంది కుమారులు ఎలా చనిపోయారు ?
జ. సగర చక్రవర్తి ఇద్దరి భార్యలలో ఒక భార్య కుమారులైన 60,000 మంది సగరులని కపిల మహర్షి భస్మం చేశారు.

446. అసమంజసుని కుమారుడు ఎవరు ?
జ. అంశుమంతుడు

447. అంశుమంతుని కుమారుడు ఎవరు ?
జ. దిలీపుడు



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో
## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

448. దిలీపుని కుమారుడు ఎవరు ?
జ. భగీరథుడు
449. భగీరథుని కుమారుడు ఎవరు ?
జ. కాకుత్సుడు
450. కాకుత్సుని కుమారుడు ఎవరు ?
జ. రఘువు
451. రఘువు కుమారుడు ఎవరు ?
జ. ప్రవృద్ధుడు
452. ప్రవృద్ధుడుని వశిష్ఠమహర్షి ఎందుకు శపించారు ?
జ. ప్రవృద్ధుడు ధర్మం తప్పి ప్రవర్తిస్తే వశిష్ఠుడు ఆయనని శపించాడు.
453. ప్రవృద్ధుడు కల్మాషపాదుడు ఎలా అయ్యాడు ?
జ. ప్రవృద్ధుడు తిరిగి వశిష్ఠుడిని శపిద్దామనుకుంటే ఆయన భార్య అడ్డుపడి కుల గురువుని శపించద్దు అనింది, కాని అప్పటికే తన కమండలంలోని నీళ్ళు చేతిలో పోసుకున్నాడు కనుక ఆ నీళ్ళని తిరిగి తన కాళ్ళ మీద పోసుకున్నాడు, అందుకని ఆయనని కల్మషపాదుడు అని పిలిచారు.
454. ప్రవృద్ధుని కుమారుడు ఎవరు ?
జ. శంఖణుడు,
455. శంఖణుడి కుమారుడు ఎవరు ?
జ. సుదర్శనుడు,
456. సుదర్శనుడి కుమారుడు ఎవరు ?
జ. అగ్నివర్ణుడు
457. అగ్నివర్ణుడి కుమారుడు ఎవరు ?
జ. శీఘ్రగుడు,
458. శీఘ్రగుడి కుమారుడు ఎవరు ?
జ మరువు
459. మరువు కుమారుడు ఎవరు ?
జ. ప్రశుశ్రుకుడు
460. ప్రశుశ్రుకుడి కుమారుడు ఎవరు ?
జ. అంబరీషుడు
461. అంబరీషుడి కుమారుడు ఎవరు ?
జ. నహుషుడు,

అమరనధ్ అమర్

www.sanatanadharm.com

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

462 నహుషుడి కుమారుడు ఎవరు ?

జ. యయాతి,

463. యయాతి కుమారుడు ఎవరు ?

జ. నాభాగుడు

464. నాభాగుడి కుమారుడు ఎవరు ?

జ. అజుడు

465. అజుడి కుమారుడు ఎవరు ?

జ. దశరథుడు

466. దశరథుడి కుమారులు ఎవరు ?

జ. రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు.

467. జనక వంశానికి మూల పురుషుడు ఎవరు ?

జ. నిమి చక్రవర్తి

468. నిమి కుమారుడు ఎవరు ?

జ. మిథి

469. మిథిని ఏమని పిలుస్తారు ?

జ. మొదటి జనకుడు అని పిలుస్తారు.

470. మిథిలా నగరానికి ఆ పేరు ఎలా వచ్చింది ?

జ. మిథి అనే రాజు పరిపాలన చేయటం వలన వచ్చింది.

471. మిథి కుమారుడు ఎవరు ?

జ. ఉదావసువు

472. ఉదావసువు కుమారుడు ఎవరు ?

జ. నందివర్ధనుడు,

473. నందివర్ధనుడి కుమారుడు ఎవరు ?

జ. సుకేతు

474. సుకేతు కుమారుడు ఎవరు ?

జ. దేవరాతుడు

475. దేవరాతుడి కుమారుడు ఎవరు ?

జ. బృహద్రథుడు

476. బృహద్రథుడి కుమారుడు ఎవరు ?

జ. శూరుడు, మహావీరుడు అని ఇద్దరు కుమారులు,

477. మహావీరుడి కుమారుడు ఎవరు ?

జ. సుధృతి



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

478. సుధృతి కుమారుడు ఎవరు ?
జ. ధృష్టకేతువు
479. ధృష్టకేతువు కుమారుడు ఎవరు ?
జ. హర్యశ్వుడు
480. హర్యశ్వుడి కుమారుడు ఎవరు ?
జ. మరుడు
481. మరుడి కుమారుడు ఎవరు ?
జ. ప్రతీంధకుడు
482. ప్రతీంధకుడి కుమారుడు ఎవరు ?
జ. కీర్తిరథుడు
483. కీర్తిరథుడి కుమారుడు ఎవరు ?
జ. దేవమీఢ
484. దేవమీఢ కుమారుడు ఎవరు ?
జ. విబుధుడు
485. విబుధుడి కుమారుడు ఎవరు ?
జ. మహీధ్రకుడు
486. మహీధ్రకుడి కుమారుడు ఎవరు ?
జ. కీర్తిరాతుడు,
487. కీర్తిరాతుడి కుమారుడు ఎవరు ?
జ. మహారోముడు,
488. మహారోముడి కుమారుడు ఎవరు ?
జ. స్వర్ణరోముడు
489. స్వర్ణరోముడి కుమారుడు ఎవరు ?
జ. హ్రస్వరోముడు
490. హ్రస్వరోముడి కుమారులు ఎవరు ?
జ. జనకుడు మరియు కుశధ్వజుడు,
491. జనకుడి కుమార్తెలు ఎవరు ?
జ. సీత, ఊర్మిళ
492. కుశధ్వజుని కుమార్తెలు ఎవరు ?
జ. శ్రుతకీర్తి, మాండవి


bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
Editing C. AMARANATH AMAR
అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో
## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**493. సుధన్వుడు ఎవరు ?**

జ. సాంకాశ్యదేశపు రాజు. సీతను కోరి, శివధనుస్సును ఎత్తేందుకు వచ్చి, అశక్తుడై వెళ్ళి, ఊరుకోక, సీతనూ, శివధనుస్సునూ తనకి అప్పగించమని కబురు పంపాడు.

**494. సుధన్వుడిని సంహరించినది ఎవరు ?**

జ. జనకుడు

**495. సాంకాశ్యదేశమును జనకుడు ఎవరికి అప్పగించాడు ?**

జ. తన తమ్ముడైన కుశధ్వజునికి

**496. రాముని భార్య ఎవరు ?**

జ. సీత

**497. లక్ష్మణుని భార్య ఎవరు ?**

జ. ఊర్మిళ

**498. భరతుని భార్య ఎవరు ?**

జ. మాండవి

**499. శత్రుఘ్నుని భార్య ఎవరు ?**

జ. శృతకీర్తి

**500. జనకుడు దశరథునితో రామలక్ష్మణుల చేత మిథిలా నగరంలో ఏ దానము చేయించమన్నాడు ?**

జ. మిథిలా నగరంలో గోదానము, పితృకార్యము చెయ్యమన్నాడు.

**501. దశరథుని భార్యలు ఎవరు ?**

జ. కౌసల్య, సుమిత్ర, కైకేయి

**502. కౌసల్య తల్లిదండ్రులు ఎవరు ?**

జ. కౌసల్య తల్లిదండ్రులు సుకౌశలుడు, అమృత ప్రభ.




**503. కైకేయి తండ్రి ఎవరు ?**

జ. అశ్వపతి

**504. కైకేయి తమ్ముడు ఎవరు ?**

జ. యుధాజిత్తు

గమనిక:- రామునికి సీతతోను, లక్ష్మణుడికి ఊర్మిళతోను, భరతుడికి మాండవితోను, శత్రుఘ్నుడికి శృతకీర్తితోను వివాహం జరిపించారు. అలా వివాహం జరగగానే, దివ్యదుందుభిలు మ్రోగాయి, పైనుండి పుష్పాలు పడ్డాయి. దేవతలందరూ సంతోషించారు. ఆ రోజు జరిగిన సీతారాముల కల్యాణానికి సమస్త లోకాలు సంతోషించాయి.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**505. రామలక్ష్మణుల వివాహం జరిగిన తర్వాత విశ్వామిత్రుడు ఎటు వైపు వెళ్ళాడు ?**

జ. మరునాడు ఉదయం విశ్వామిత్రుడు అందరిని ఆశీర్వదించి ఉత్తర దిక్కుకి వెళ్ళిపోయారు.

**506. దశరథుడు అయోధ్యకు తిరుగు ప్రయాణంలో ఉన్నపుడు వారిని ఆపినది ఎవరు ?**

జ. పరశురాముడు

**507. పరశురాముడికి రాముడిపై కోపం ఎందుకు వచ్చింది ?**

జ. రాముడు శివధనస్సును విరచడం వలన పరశురాముడికి కోపం వచ్చింది.

**508. పరశురాముడు రాముడితో ఏమని చెప్పాడు ?**

జ. "శివధనుస్సును మించిన ధనుస్సు ఇది. దీన్ని ఎక్కుపెట్టి, నీ శౌర్యప్రతాపాలు ప్రదర్శించు. చేతనైతే నాతో యుద్ధం కూడా చెయ్యి." అని పరశురాముడు రాముడితో అన్నాడు.

**509. దశరథుడు పరశురాముడిని ఏమని వేడుకున్నాడు ?**

జ. "జరిగిందేదో జరిగిపోయింది. పసితనం, పసివాడి పని అని రాముణ్ణి వదలిపెట్టు. ఇవి చేతులు కావు, కాళ్ళు." అని పరశురాముడిని వేడుకొన్నాడు.

**510. శివకేశవుల ధనుస్సులను నిర్మించినది ఎవరు ?**

జ. విశ్వకర్మ

**511. శివకేశవులలో ఎవరు గొప్ప వారు అని తెలుసుకోవడానికి దేవతలు ఏమి చేశారు ?**

జ. ఋషులసహా శివకేశవుల్లో అధికులు ఎవరో తెలుసుకోవాలనుకున్నారు. వారి మధ్య వైరం సృష్టించారు.

**512. శివకేశవుల యుద్ధములో ఎవరి ధనుస్సు విరిగిపోయింది ?**

జ. యుద్ధములో విష్ణువు ఉగ్రంగా హూంకరించాడు. ఆ హూంకరింపునకు శివుని చేతిలోని ధనుస్సు విరిగి పోయింది.

**513. శివకేశవుల యుద్ధమును ఆపినది ఎవరు ?**

జ. అధికుడు విష్ణువు అని తేలిపోయింది. దాంతో వెంటనే యుద్ధం మానమని ఋషులు సహా దేవతలు శివకేశవులను ప్రార్థించారు. వారి ప్రార్థనకు యుద్ధం మానుకున్నారు శివకేశవులు.

**514. విష్ణువు తన ధనస్సును ఎవరికి ప్రసాదించాడు ?**

జ. విష్ణువు తన ధనుస్సును ఋచీకునికి ప్రసాదించాడు.

**515. ఋచీకుడు విష్ణు ధనస్సును ఎవరికి ఇచ్చాడు ?**

జ. తన కుమారుడైన జమదగ్నికి ఇచ్చాడు.

**516. జమదగ్ని విష్ణు ధనస్సును ఎవరికి ఇచ్చాడు ?**

జ. తన కుమారుడైన పరశురామునకు ఇచ్చాడు.

**517. పరశురాముని తండ్రిని చంపినది ఎవరు ?**

జ. కార్తవీర్యార్జునుడు

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

**518. జమదగ్ని ఎలా చనిపోయాడు ?**

జ. జమదగ్ని అస్త్రాలు విసర్జించి,తపస్విగా సమాధిలో ఉన్నప్పుడు, కార్తవీర్యార్జునుడు ఆయన్ని వధించాడు.

**519. పరశురాముడు తన ప్రతీకారాన్ని ఏ విధంగా తీర్చుకున్నాడు ?**

జ. కార్తవీర్యార్జుణ్ణి, అతని వంశీకులనేగాకుండా, అసంఖ్యాకులైన క్షత్రియులను హతమార్చడం. చాలా మంది క్షత్రియుల్ని చంపి, తన తండ్రి ఋణం తీర్చుకున్నాడు.

**520. భూమండలం పై ఉన్న క్షత్రియులపై దండయాత్ర చేసినది ఎవరు ?**

జ. పరశురాముడు 21 సార్లు క్షత్రియులపై దండయాత్ర చేశాడు.

**521. పరశురాముడు క్షత్రియులని ఓడించి సంపాదించిన భూమిని ఎవరికి దానం చేశాడు ?**

జ. కశ్యపునికి

**522. శ్రీరాముడు పరశురాముడుతో ఏమని చెప్పాడు ?**

జ. " నీ మీదే ఈ బాణ ప్రయోగం చేసి సంహరించగలను, కాని నువ్వు బ్రాహ్మణుడివి మరియు నా గురువైన విశ్వామిత్రుడికి నీకు చుట్టరికం ఉండడం చేత నేను నిన్ను సంహరించను. కాని ఒకసారి బాణం సంధించిన తరువాత విడిచిపెట్టకుండా ఉండను, అందుకని నేను నీ గమన శక్తిని కొట్టేస్తాను " అన్నాడు.

**523. గమన శక్తిని కొట్టేస్తా అన్న శ్రీరాముడితో పరశురాముడు ఏమని చెప్పాడు ?**

జ. పరశురాముడు ఇలా అన్నాడు " రామ! నేను క్షత్రియులని ఓడించి సంపాదించిన భూమిని కశ్యపుడికి దానం చేశాను, అప్పుడాయన నన్ను రాత్రి పూట ఈ భూమండలం మీద ఉండద్దు అన్నాడు. ఇప్పుడు చీకటి పడుతోంది, కావున నేను తొందరగా మహేంద్రగిరి పర్వతం మీదకి వెళ్ళాలి. నువ్వు నా గమన శక్తిని కొట్టేస్తే నేను వెళ్ళలేను, మాట తప్పిన వాడినవుతాను " అని అన్నాడు.

**524. శ్రీరాముడు విష్ణు చాపాన్ని దేనిపై ఎక్కుపెడతానన్నాడు ?**

జ. నీ తపఃశక్తితో సంపాదించిన తపోలోకాలు(తపస్సు) ఉన్నాయి, వాటిని కొట్టెస్తాను అని రాముడు అన్నాడు. పరశురాముడు సరే అన్నాడు. అప్పుడు పరశురాముడు తపస్స చేసి సంపాదించుకున్న లోకాలని రాముడు కొట్టేసాడు. వెంటనే పరశురాముడు అక్కడినుంచి వెళ్ళిపోయాడు.

**525. పరశురాముడు తపస్సు చేసుకోవటానికి ఎటువైపు వెళ్ళిపోయాడు ?**

జ. మహేంద్రగిరి పర్వతం వైపు వెళ్ళిపోయాడు.

గమనిక:- దశరథుడు సంతోషంగా వాళ్ళని అయోధ్యకి తీసుకెళ్ళాడు, కౌసల్య, సుమిత్ర, కైకేయి ఎదురొచ్చి హారతులిచ్చారు. తమ కోడళ్ళని చూసుకొని మురిసిపోయారు. అప్పుడు వాళ్ళని ఆ వంశ కులదైవాలున్న దేవతాగృహాలకి తీసుకెళ్ళి ఇక్కడ పూజ చెయ్యాలని చూపించారు. అలా ఆ నూతన దంపతులు హాయిగా క్రీడిస్తూ కాలం గడిపారు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - బాలకాండ - ప్రశ్నలు జవాబులు

## "రామాయణములోని మొదటి కాండ బాలకాండకు సంబంధించిన ప్రశ్నలు సమాధానాలు సమాప్తం"



bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము



వాల్మీకి మహర్షి



దశరథ మహారాజు



కౌసల్య, సుమిత్ర, కైకేయి



విశ్వామిత్రుడు



రామచంద్రమూర్తి





భరతుడు శత్రుఘ్నుడు



లక్ష్మణుడు

## రామాయణము



అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

## ప్రశ్నలు -జవాబులతో


వాల్మీకి మహర్షి


దశరథ మహారాజు


కౌసల్య, సుమిత్ర, కైకేయి


విశ్వామిత్రుడు


రామచంద్రమూర్తి




భరతుడు శత్రుఘ్నుడు


లక్ష్మణుడు

# రామాయణము


అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

526. భరతుని మేనమామ ఎవరు ?

జ. యధాజిత్తు

527. భరతుడు తన మేనమామ ఇంటికి వెళుతూ ఎవరిని తన వెంట తీసుకు వెళ్ళాడు ?

జ. శత్రుఘ్నుడిని

528. దశరథుడికి వచ్చిన కల ఏమిటి ?

జ. కలలో పెద్దపెద్ద ధ్వనులు చేస్తూ పిడుగులూ, ఉల్కలూ రాలిపడ్డాయి.

529. దశరథునికి వచ్చిన ఆలోచన ఏమిటి ?

జ. శ్రీరాముడికి రాజ్యబాధ్యతలు అప్పగించాలని అనగా రాముడిని రాజుగా పట్టాభిషేకం చేయాలని నిర్ణయించాడు.

530. శ్రీరాముడిని తీసుకుని రమ్మని దశరథుడు ఎవరికి చెప్పాడు ?

జ. సుమంత్రుడికి

531. పట్టాభిషేకం జరగబోయే ముందు రోజు రాత్రి శ్రీరాముడు ఎక్కడ నిద్రించాడు ?

జ. రాముడు తన భార్య సీతతో కలసి దర్భలతో చేసిన చాపమీద నిద్రించారు.

532 శ్రీ రాముని పట్టాభిషేకం విషయం తెలిసి అసూయ చెందినది ఎవరు ?

జ. మంథర

533. మంథర ఎవరు ?

జ. దశరథుని భార్య అయిన కైకేయి యొక్క ఆస్థాన దాసి.

534. మంథర కైకేయి ఆస్థానంలో ఎలా చేరింది ?

జ. మంథర ఎక్కడపుట్టిందో తెలియదు. ఆమె తల్లిదండ్రులెవరో తెలియదు. బంధుదాసిగా కైకను ఆశ్రయించిందామె. పొట్టకూటికోసం చేతులు జోడించి, కన్నీరుపెట్టుకుంటే ఆమెను చేరదీసింది కైక.

535. మంథర కైకతో ఏమని చెప్పింది ?

జ. భరతుడు లేని సమయం చూసి రాముడు పట్టాభిషేకం చేసుకుంటున్నాడు. రాముడి తర్వాత రాముడి కుమారులు యువరాజులు అవుతారు. భరతుడు ఎప్పటికీ రాజు కాలేడు కాబట్టి అయినా రాముడికి పట్టాభిషేకం జరగకుండా చూడమని మంథర కైకకు చెప్పింది.

536. మంథర చెప్పిన మాటలకు కైక ఏమని సమాధానం ఇచ్చింది ?

జ. నా దృష్టిలో రాముడు భరతుడు అనే బేధం లేదు. పట్టాభిషేకం రాముడు జరిగిన భరతునికి జరిగిన ఒకటే అయినా రాముడు పరిపాలించిన తర్వాత భరతుడు రాజ్యాన్ని పాలిస్తాడు కదా అని కైకేయి మంథరతో చెప్పింది.

537. మనసులో దురాలోచనలు ప్రవేశించాక కైకేయి మంథరతో ఏమని చెప్పింది ?

జ. " నేనూ నా కొడుకు ఈ ఉపద్రవం నుంచి బయటపడాలంటే ఏమి చెయ్యమంటావు " అని కైకేయి అడిగింది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

538. కైకేయికి మంథర ఇచ్చిన సలహా ఏమిటి ?
జ. దశరథుని రెండు వరాలు ఇవ్వమని అడగమని సలహా ఇచ్చింది.

539. మంథర కోరమన్న కోరికలు ఏవి ?
జ. రాముడిని పధ్నాలుగు సంవత్సరాలు జటలు కట్టుకొని, నారచీరలు కట్టుకొని దండకారణ్యానికి పంపాలి. నీ కొడుకుకి అదే ముహూర్తానికి పట్టాభిషేకం చేయించాలి.

540. రాముడి పట్టాభిషేకమునకు విఘ్నము కలిగించాలని కోరుకున్నది ఎవరు ?
జ. దేవతలు

541. రాముడి పట్టాభిషేకమునకు విఘ్నము కలిగించాలని దేవతలు ఎవరిని కోరుకున్నారు ?
జ. సరస్వతీదేవిని

542. దేవతలు రాముడి పట్టాభిషేకమునకు ఎందుకు విఘ్నము కలిగించాలనుకున్నారు ?
జ. రాముడిని అడవులకు పంపించి దేవతల కార్యం సఫలం చేసుకోవాలని రామ పట్టాభిషేకము ఆగిపోవాలని కోరుకున్నారు.

543. మొదట మంథరతో తరువాత కైకేయితో ఆ మాటలు పలికించినది ఎవరు ?
జ. సరస్వతీదేవి

544. దశరథుడు ఏ సందర్భంలో కైకేయికి రెండు వరాలు ఇచ్చాడు ?
జ. దేవాసుర యుద్ధం జరుగుతున్నపుడు తనని శత్రువుల నుంచి కాపాడటంతో దశరథుడు కైకేయికి రెండు వరాలు కోరుకోమని చెప్పాడు.

545. దశరథుడు దేవాసుర యుద్ధంలో ఎందుకు పాల్గొన్నాడు ?
జ. యుద్ధంలో దేవేంద్రుడు దశరథుని సహాయం కోరటంతో దశరథుడు యుద్ధంలో పాల్గొన్నాడు.

546. కైకేయి దశరథుని ఏ సమయంలో కాపాడింది ?
జ. యుద్ధంలో గాయపడి, నిద్రిస్తున్న సురసైనికుల్ని రాత్రివేళ శంభరుడు చంపసాగాడు. అప్పుడు దశరథుడు అతనితో పోరాడాడు. పోరాడి పోరాడి గాయపడ్డాడు. అలసిపోయాడు. మూర్ఛపోయాడు. అది చూసి, తెలివిగా రథాన్ని యుద్ధభూమి నుండి కైకేయి తొలగించింది. దూరంగా తీసుకుని వెళ్ళింది. దశరథుని సేదదీర్చింది. గాయాలకు కట్లు కట్టి స్వస్థత చేకూర్చింది.

547. రామునికి పట్టాభిషేకం జరిగితే తాను ఏమి చేస్తానని కైకేయి చెప్పింది ?
జ. రాముడికే ఒక వేళ పట్టాభిషేకం జరిగిందా? ఇక కళ్ళకి కాటుక పెట్టుకోను. శరీరానికి గంధం రాసుకోను. అన్నం ముట్టను. నీరు తాగను. మృత్యువును ఆహ్వానిస్తూ ముడుచుకుని పడుకుంటాను." అని కైకేయి చెప్పింది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**548. కైకేయి మంథరతో మాట్లాడిన తరువాత ఎక్కడికి వెళ్ళింది ?**
జ. కట్టుకున్న పట్టుచీర అవతల పారేసి, ఒక ముతక వస్త్రం కట్టుకొని కోపగృహంలో నేల మీద పడుకోవటానికి వెళ్ళిపోయింది.

**549. కైకేయ నేలమీద పడిఉండడం చూసి దశరథుడు ఏమన్నాడు ?**
జ. దశరథుడు కైకేయతో ఇలా అన్నాడు.........." కైకేయ, నీకు ఎమన్నా వ్యాధి వచ్చిందా, అనారోగ్యంతో ఉన్నావా, మన రాజ్యంలో ఎందరో గొప్ప గొప్ప వైద్యులు ఉన్నారు, వాళ్ళందరిని పిలిపిస్తాను, నువ్వు అలా పడిఉంటే నా హృదయం చాలా తల్లడిల్లిపోతుంది, నీ మనస్సులో ఏదన్నా కోరిక ఉంటె చెప్పు, తప్పక తీరుస్తాను."అని అన్నాడు.

**550. కైకేయి దశరథునితో ఏమని చెప్పింది ?**
జ. "నా కోరిక ఏంటో నీకు చెప్తే, నువ్వు ఇలాంటి కోరిక కోరావేంటని అంటావు, కాబట్టి ముందు నా కోరికలని తీరుస్తానని ప్రమాణం చేస్తే అప్పుడు నా కోరికేంటో చెప్తాను." అని కైకేయ అనింది.

**551. దశరథుడు ఎవరిపైన ఒట్టు పెట్టి కైకేయి కోరికలు తీరుస్తానన్నాడు ?**
జ. దశరథుడు శ్రీరామునిపై ఒట్టు పెట్టి కైకేయి కోరికలు తీరుస్తానన్నాడు.

**552. కైకేయి దశరథుని కోరిన రెండు కోరికలు ఏవి ?**
జ. "ఇప్పుడు రాముడికి జరుగుతున్న యువరాజ్యపట్టాభిషేకం వెంటనే ఆగిపోవాలి. ఆ స్థానంలో నా కుమారుడు భరతునికి పట్టాభిషేకం జరగాలి. ఇది నా మొదటి కోరిక" అన్నది కైక. ఆ మాటకి నేల చీలి, తాను నిలువునా పాతాళంలోనికి పడిపోతున్నట్టనిపించింది దశరథునికి. "ఇక నా రెండవ కోరిక. శ్రీరాముడు నార చీరలు, జింకచర్మం, జడలూ ధరించి దండకలో పద్నాలుగేళ్ళు వనవాసం చెయ్యాలి. తాపసిలా బతకాలి" అన్నది కైక.

**553. కైకేయి రాముడిని 14సంవత్సరాలు అడవికి వెళ్ళమనటానికి గల కారణం ఏమిటి ?**
జ. త్రేతాయుగ ధర్మం ప్రకారం 14 సంవత్సరాలు రాజ్యానికి దూరమైన వ్యక్తి తిరిగి రాజు కాలేడు, అందుకని కైక రాముడిని 14 సంవత్సరాలు అరణ్యవాసానికి వెళ్ళమనింది.

**554. కైకేయి వరాలను కోరిన తరువాత దశరథునికి ఏమి గుర్తు వచ్చింది ?**
జ. కైకను తనకు ఇచ్చి వివాహం చెయ్యమని కేకేయి రాజును ప్రార్థించాడు. అప్పుడు కేకేయ రాజు పెట్టిన ఆంక్ష గుర్తొచ్చింది మహారాజుకి. "కైకను నీకు ఇచ్చి వివాహం చెయ్యాలంటే, ఆమెకు పుట్టిన పుత్రునికే నువ్వు రాజ్యాభిషేకం చేస్తానని ప్రమాణం చెయ్యాలి." ప్రమాణం చేశాడు దశరథుడు. కైకను సొంతం చేసుకున్నాడు.ఈ విషయాలు దశరథునికి గుర్తుకు వచ్చాయి.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**555. కైకేయి కోరికలు విన్న దశరథుడు ఏమన్నాడు ?**

జ. "క్రూరురాలా! ఇవా నువ్వు కోరుకునే కోర్కెలు? ఎంత కఠోరమైన కోర్కెలు కోరుకున్నావే! అయినా ఇది నీకు పుట్టిన బుద్ధి కాదు. నీకు ఇలాంటి బుద్ధులు లేవు. నా ముందు అప్రియంగా అనౌచిత్యంగా ఒక్క మాటని ఎరుగని నువ్వు, ఇవాళ ఇన్ని మాటలు మాట్లాడుతున్నావంటే నీకు ఈ దుర్బోధ ఎవరో చేశారు. ఎవరు చేశారో చెప్పు?" కైకను నిలదీశాడు దశరథుడు.

**556. దశరథుని మాటలకు కైక స్పందన ఏమిటి ?**

జ. "ఇస్తానన్న వరాలే అడిగాను మహారాజా! దానికి ఎంత అల్లరి చేస్తున్నావు? ఇది నీకు తగదు. నాకు అన్యాయం చేసి, పదిమందితో న్యాయాధీశుడవని ఎలా పొగిడించుకుంటావు? ఇక్కడ ఒక మాటా, బయట ఒక మాటానా? మచ్చలేని రఘువంశానికి మచ్చ తెస్తున్నది నువ్వు, నేను కాదు. చేసిన వాగ్దానానికి శిబిచక్రవర్తి శరీరాన్నే ఖండించుకున్నాడు. నేత్రాలను దానం చేసి అలర్కుడు గొప్పవాడయ్యాడు.ఆ కోవకు నువ్వు చెందుతావో చెందవో నువ్వే నిర్ణయించుకో.' అని పలికింది.

**557. దశరథుడు తనకి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకుంటాడేమో అని భావించిన కైక ఏమని పలికింది ?**

జ. "మూర్ఖుడా! నువ్వు ధర్మాన్ని కాదని రేపు రాముడికి పట్టాభిషేకం చేస్తే నువ్వు చూస్తూండగానే నేను విషం తాగి చచ్చిపోతాను. అంతేకాని, ఈ చేతులు జోడించి నేను కౌసల్యకు నమస్కరించను. తనని రాజమాతగా నేను అంగీకరించను. నావి గాలి మాటలని కొట్టి పారేయకు. నేను నిజమే చెబుతున్నాను. కన్నకొడుకు భరతుని మీద ప్రమాణం చేసి చెబుతున్నాను, రామాభిషేకం జరిగితే నా శవాన్నే నువ్వు చూస్తావు. "ఆ మాటకి ఏడుస్తూ చేతులు జోడించి కైకకు నమస్కరిస్తూ మళ్ళీ స్పృహ కోల్పోయాడు దశరథుడు.

**558. దశరథుడు కైకకు ఏమని నచ్చచెప్పాడు ?**

జ. "నిన్నటికీ నేటికీ ఏం జరిగింది? ఎందుకిలా చేస్తున్నారని పెద్దలు అడిగితే, కైక వరాలు తీర్చడానికి తప్పదంటే నవ్విపోరా చెప్పు? నీకు నేను వరాలు ఇచ్చింది నిజం, నువ్వు వాటిని తీర్చమంటున్నది నిజం, అయినా ఇదంతా కట్టుకథ అనుకుంటారు. తప్పు అంటారు. వద్దు కైకా వద్దు. నిన్నో మాటా... ఇవాళొక మాటా... మహారాజు మాట్లాడకూడదు. మాట్లాడితే అలాంటి మహారాజును ప్రజలు గౌరవించరు." అన్నాడు దశరథుడు.

**559. దశరథుని మాటలు విన్న కైక ఏమి చేసింది ?**

జ. దశరథుని మాటలను భరించలేకపోయింది కైక. భరించలేక అక్కడ లొత్తలుపడి, వికారంగా, ఖాళీగా ఉన్న మధుపాత్రను తీసి, నేలకేసి గట్టిగా విసిరికొట్టింది. కిందపడి పెద్దగా శబ్దించిందది. దొర్లుకొంటూ వెళ్ళి, గోడవారను చేరుకుంది. మరింతగా లొత్తలుపడిందది. ముడుచుకుపోయింది. ఆమె ప్రవర్తనను తట్టుకోలేకపోయాడు దశరథుడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు



560. కైక చేసిన పనికి కోపం వచ్చిన దశరథుడు కైకని ఏమన్నాడు ?

జ. ."మూర్ఖురాలా! కొడుకు అరణ్యవాసం గురించి, తల్లి కౌసల్యకు ఏం చెప్పమంటావే? ఏం చెప్పి, ఆమెను ఓదార్చమంటావు? నా రాముడు అడవులకు వెళ్ళటం అనేది జరగదుగాక జరగదు. అరణ్యంపాలైన భర్తను తలచుకుంటూ సీత కన్నీరుమున్నీరవుతుంది. అటు ఆ కోడల్ని చూస్తూ, ఇటు నా ప్రాణం, నా రాముడు నాకు దూరం కావడాన్ని తలచుకుంటూ నేను బతగ్గలనా? అసాధ్యం. నీ తియ్యని మాటల వెనుక ఇంత కుట్ర ఉంటుందని నేను ఊహించలేకపోయాను" అన్నాడు దశరథుడు.

561. వశిష్ఠుడు దశరథుని పిలుచుకురమ్మని ఎవరికి చెప్పాడు ?

జ. సుమంత్రుడికి

562. దశరథుడు కోపగృహంలో ఉన్నారని సుమంత్రునికి చెప్పినది ఎవరు ?

జ. మంథర

563. సుమంత్రుడు దశరథుని ఏమని పిలిచాడు ?

జ. "రాజేంద్రా! తెల్లవారింది. సుప్రభాతం పలుకుతున్నాను" అన్నాడు.లోపల నుంచి సమాధానం లేదు."ప్రభూ! అభిషేక సన్నాహాలతో వశిష్ఠుడు, మంత్రి సామంతులు, పురప్రముఖులు నీ కోసం ఎదురు చూస్తున్నారు. స్నానాదికాలు ముగించి, త్వరగా రండి" ప్రార్థించాడు.సమాధానం లేదు. ఇక ఎక్కువగా మాట్లాడడం మంచిది కాదు. నిష్క్రమించాలనుకున్నాడు సుమంత్రుడు. వెను తిరిగాడు.

564. కోపగృహం నుంచి నిష్క్రమిస్తున్న సమయంలో సుమంత్రుడిని పిలిచినది ఎవరు ?

జ. కైక

565. కైక సుమంత్రుడితో ఏమని చెప్పింది ?

జ. "సుమంత్రా! ఇప్పటి వరకూ నేనూ, మహారాజూ రామాభిషేకం గురించే మాట్లాడుకున్నాం. ఇప్పుడే మహారాజు నిద్రకొరిగారు. మంచి నిద్రలో ఉన్నారాయన.' అని చెప్పింది.

566. కైక సుమంత్రుడితో ఎవరిని తీసుకొని రమ్మని చెప్పింది ?

జ. శ్రీరాముడిని

567. రాముడి వెంట ఎవరెవరు వచ్చారు ?

జ. రాముడు సుమంత్రుడితో కలిసి బయలుదేరాడు. రాముడితో పాటు లక్ష్మణుడు బయలుదేరాడు, వాళ్ళతో మిగతా జనసమూహం అంతా బయలుదేరింది.

568. దశరథుడు కోప గృహంలో ఉన్నాడని రాముడికి చెప్పినది ఎవరు ?

జ. మంథర



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**569. కోపగృహంలోకి వచ్చిన తరువాత రాముడు మొదటగా ఏమి చేశాడు ?**

జ. రాముడు ముందుగా దశరథునికి పాదాభివందనం చేశాడు. తర్వాత పక్కనే నిలబడి ఉన్న తన తల్లి కైకకు పాదాభివందనం చేశాడు.

**570. రాముడి పిలుపుకు దశరథుడు ఎలా స్పందించాడు ?**

జ. రాముడు. "తండ్రీ" అని పిలిచాడు. ఆ పిలుపునకు ముఖం ఎత్తాడు దశరథుడు. "రామా" అన్నాడు ఏడుపుగొంతుతో. మరుక్షణంలో రాముని ముఖాన్ని చూడలేనట్టుగా చూపును తిప్పుకున్నాడు. తండ్రి ప్రవర్తనకు ఆశ్చర్యపోయాడు రాముడు.

**571. దశరథుడుని చూసిన రాముడు ఎందుకు భయపడ్డాడు ?**

జ. పిలిస్తే పరుగున వచ్చే తండ్రి. పలకరిస్తే పొంగిపోయే తండ్రి, ఎన్ని రాచకార్యాల్లో ఉన్నా, ఎంత పని ఒత్తిడిలో ఉన్నా, కనిపిస్తే కౌగిలించుకునే తండ్రి, ప్రసన్నుడై పదే పదే పొదువుకునే తండ్రి ఎందుకిలా ఉన్నాడు? దుఃఖిస్తున్నా డెందుకు? కలవరపడ్డాడు రాముడు. కాలు కింద పాము పాకినట్టుగా అనిపించింది. భయపడ్డాడు.

**572. రాముడు కైకని ఏమని అడిగాడు ?**

జ. "తల్లీ! తండ్రిగారు ఎందుకిలా ఉన్నారు? ఏమైందమ్మా? నా వల్ల ఏదైనా తప్పు జరిగిందా? "కైక నోరు విప్పలేదు."నాన్నగారికి ఎలాంటి అనారోగ్యమూ లేదు కదా?" ఆందోళన చెందాడు రాముడు.అప్పుడు కూడా పెదవి కదపలేదు కైక."భరత శత్రుఘ్నుల గురించి ఏదైనా దుర్వార్త విన్నారా? ఏమైందమ్మా? తండ్రిగారు ఎందుకిలా ఉన్నారు?" అసహనం చెందాడు రాముడు.

**573. కైక రాముడికి ఏమని సమాధానం చెప్పింది ?**

జ.1. "నాయనా! నీ తండ్రిగారికి ఎవరిపట్లా కోపం గాని, అనారోగ్యంకాని ఏమీలేదు. భరత శత్రుఘ్నుల గురించి ఎటువంటి దుర్వార్తా వారు వినలేదు." "మరి?""నీకు ఓ మాట చెప్పాలనుకుంటున్నారు. చెప్పలేకపోతున్నారు. నువ్వంటే వారికి పంచప్రాణాలు. ఆ ప్రాణాలను నొప్పించలేనని విలవిల్లాడుతున్నారు." అన్నది కైక.

2. నీ తండ్రి, చాలా కాలం క్రితం నాకు రెండు వరాలు ఇచ్చాడు. ఆ వరాలు ఇప్పుడు నేను తీర్చమన్నాను. తీరుస్తానని చెప్పి, తీర్చలేక కన్నీరు పెట్టుకుంటున్నాడు. ఇదేమైనా బాగుందా చెప్పు?" అడిగింది కైక.

**574. కైక రాముడిని ఏమి అడిగింది ?**

జ. "తండ్రి ఆజ్ఞను పాలిస్తానని నువ్వు నాకు మాట ఇస్తేనే, నేను నీ తండ్రిని కోరిన వరాలు చెబుతాను" అన్నది కైక.

**575. సమాధానంగా రాముడు కైకకు ఏమి చెప్పాడు ?**

జ. "నా తండ్రి ఆదేశిస్తే ఈ శరీరాన్ని ఇప్పుడే, ఈ క్షణమే అగ్నికి ఆహుతి చేస్తాను" అన్నాడు రాముడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**576. కైక మాటలు విన్న దశరథుడు ఏమి చేశాడు ?**

జ. కైక ఈ మాటలు రాముడితో చెప్తుంటే విన్న దశరథుడు "ఛీ" అని తలవంచుకున్నాడు, తలకొట్టుకున్నాడు దశరథుడు.

**577. కైక తన మాటలను ఏ విధంగా సమర్థించుకుంది ?**

జ. "రామా! పూర్వం శంబరాసురునితో నీ తండ్రి యుద్ధం చేసినప్పుడు, తీవ్రంగా గాయాలపాలయ్యాడు. మూర్ఛిల్లాడు. ఆ సమయంలో నేను రథాన్ని యుద్ధరంగం నుండి తప్పించి, నీ తండ్రిని కాపాడాను. గాయాలకు తగిన చికిత్స చేశాను. అందుకు ఆనందించి నీ తండ్రి నాకు రెండు వరాలు ఇచ్చాడు. కోరుకో అన్నాడు. నేను అవసరమైనప్పుడు కోరుకుంటానన్నాను. ఇప్పుడు అవసరమైంది. కోరుకున్నాను. తప్పా?" అన్నది కైక.

**578. కైక తన వరాలను రాముడికి ఏ విధంగా తెలిపింది ?**

జ. ."మొదటి వరం, భరతుణ్ణి యువరాజును చెయ్యాలి."'అదీ మాట' అన్నట్టుగా ద్వారానికి అటుగా చాటుగా ఉన్న మంథర ఆనందించింది."నా రెండో వరం. తాపసివై నువ్వు పద్నాలుగేళ్ళు దండకలో అరణ్యవాసం చెయ్యాలి. ఈ క్షణమే నువ్విక్కణ్ణించి, ఈ రాజ్యాన్ని విడచి వెళ్ళిపోవాలి." "చెప్పవయ్యా! నా రెండు వరాలకూ నీ సమాధానం ఏమిటి?" అని రాముణ్ణి అడిగింది కైక.

**579. కైక కోరిన వరాలకు రాముడు ఏమని సమాధానం చెప్పాడు ?**

జ. "తమ్ముడు భరతుడు యువరాజు అవుతాడు. నీ కోరిక మేరకు నేను అరణ్యవాసానికి వెళ్ళిపోతాను" అన్నాడు రాముడు.

**580. కైక అడిగిన వరాలకు రాముడు ఒప్పుకోవడంతో కైక ఎలా ప్రవర్తించింది ?**

జ. రాముని మాటకు కరతాళధ్వనులు చేసింది కైక. మంథర సంతోషంగా చిందులు వేసింది. "నాకు తెలుసు నాయనా, నువ్వు ఇందుకు సిద్ధంగా ఉంటావని. నీ తండ్రే, వరాలిచ్చి, చెల్లించలేక ఏడుస్తూ ఉన్నాడు" అన్నదామె.

**581. రాముడు కైకకి ఏమి చెప్పాడు ?**

జ. "భరతుడు తప్పకుండా రాజ్యముని పాలిస్తాడు తల్లీ, తమ్ముడు భరతుడు అందుకు సమర్థుడు" అన్నాడు రాముడు.

**582. కైకేయి ఎందుకు బాధపడింది ?**

జ. కైకేయి చెబుతున్న ఏ ఒక్కమాటకీ ఎదురులేదు, ఏ మాటనీ కాదన లేదు. దోసిళ్ళతో నిప్పులు చెరుగుతున్నా, గుండెల్లో గునపాలు గుచ్చుతున్నా, వంచిన తల ఎత్తలేదు. జోడించిన చేతుల్ని విడదీయలేదు. అదే నమ్రత. అదే అనురాగం. అదే భక్తి. రాముణ్ణి చూస్తోంటే ఒక్కసారిగా దుఃఖం ముంచుకు వచ్చింది కైకకి. కళ్ళు చెమర్చుకుంది. అప్రయత్నంగా చేతులు జోడించిందామె. "రామా! నీకు నువ్వేసాటి"అన్నది. కైక కరగిపోతున్నది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**583. మంథర కైకకు ఏమని సైగ చేసింది ?**

జ. కథ ఆగిపోతుందన్న భయం పట్టుకుంది మంథరకి. చాటునుండే కైకకు కనిపించేలా సైగలు చేసింది. తక్షణం రాముణ్ణి వెళ్ళిపొమ్మని చెప్పమంది.

**584. కైక రాముడికి ఏమని చెప్పింది ?**

జ. "తండ్రి మాట నెరవేర్చు. పితృభక్తుల్లో నీదే ప్రథమస్థానంగా వర్ధిల్లు. వెళ్ళిక" అన్నది కైక.

**585. కైక, రాముడు మాట్లాడుకుంటున్న మాటలను బయట నిలబడి వింటున్నది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**586. చివరగా రాముడు కైకని ఏమి కోరాడు ?**

జ. "తల్లి కౌసల్య ఆశీస్సులు నేను తీసుకోవాలి. అలాగే నా భార్య సీతను నేను ఓదార్చాలి. దయచేసి కొంతసమయాన్ని నాకు ప్రసాదించు. వెళ్ళొస్తాను, ఆశీర్వదించు" అని రాముడు కైకని ప్రార్థించాడు.

**587. కోపగృహం నుంచిబయట వచ్చిన రాముడు ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. తన తల్లి కౌసల్య మందిరానికి వెళ్ళాడు.

**588. కౌసల్య మందిరానికి రామునితోపాటూ వెళ్ళినది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**589. రాముని కోసం కౌసల్య ఎవరిని పూజించింది ?**

జ. శ్రీ మహావిష్ణువుని.

**590. తన మందిరంలోనికి వచ్చిన రామునికి కౌసల్య ఏమి చెప్పింది ?**

జ. " నాయనా రామ! నీకు యువరాజ పట్టాభిషేకం జరుగుతున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది, మన వంశంలో పుట్టిన ఎందరో గొప్పవాళ్ళలాగ నువ్వు కూడా కీర్తిని సంపాదించు " అని ఒక బంగారు ఆసనాన్ని చూపించి రాముడిని కుర్చోమంది.

**591. రాముడు కౌసల్యకు ఏమి చెప్పాడు ?**

జ. రాముడు ఆ ఆసనాన్ని ఒకసారి ముట్టుకొని కౌసల్యతో " అమ్మా! నేను కూర్చోడానికి సమయం లేదు, నాన్నగారు భరతుడికి పట్టాభిషేకం చేస్తానన్నారు, నన్ను 14 సంవత్సరాలు అరణ్యవాసం చెయ్యమన్నారు. అందుకని నేను దండకారణ్యానికి వెళ్ళిపోతున్నాను. నేను దర్భలతో చేసినటువంటి ఆసనముల మీద కూర్చోవాలి కాని, ఇటువంటి వాటి మీద కాదు. నీ ఆశీర్వాదం తీసుకొని వెళదామని వచ్చాను " అని రాముడన్నాడు.

**592. రాముని మాటలు విన్న కౌసల్య తన బాధను ఎలా వ్యక్తపరచింది ?**

జ. "ఇదేం ఘోరం తండ్రీ! నా కడుపున నువ్వు పుట్టకపోయినా బాగుండేది. నేను గొడ్రాలిగా మిగిలి పోయినా బాగుండేది. ఎన్ని నోములూ, ఎన్ని వ్రతాలూ చేసింది ఇందుకా? నిన్ను అడవులపాలు చెయ్యడానికా? తట్టుకోలేనయ్యా! ఈ బాధను నేను తట్టుకోలేను" అన్నది

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

కౌసల్య.ఓదార్చ జూశాడు రాముడు.'నిన్ను చూడకుండా ఒక్క క్షణం కూడా ఉండ లేనయ్యా! అలాంటిది పద్నాలుగేళ్ళు నిన్ను చూడకుండా ఉండాలంటే సాధ్యమా, చెప్పు?" అడిగింది కౌసల్య.

**593. కౌసల్య రాముడిని ఏమని వేడుకుంది ?**

జ. "తండ్రీ నువ్వు అడవులకు వెళ్ళిపోతే నేనిక్కడ ఉండ గలనాచెప్పు? ఈ సవతులు నన్ను ఉండనిస్తారా చెప్పు? నాన్నా! నీతో పాటు నేను కూడా అడవులకు వచ్చేస్తాను. నన్నూ తీసుకుపో! దూడవెంట ఆవులా నీ వెంట నేనుంటాన్రా, కాదనకు" అన్నది కౌసల్య.

**594. లక్ష్మణుడు కౌసల్యతో ఏమని చెప్పాడు ?**

జ. "స్వార్థపరురాలమ్మా! కైక మహా స్వార్థపరురాలు. తన స్వార్థం కోసం అన్నను బలిచేస్తోంది. ఆమె మాట పట్టుకుని అన్నయ్య అడవులకు వెళ్ళడం తప్పు, నేను ఒప్పుకోను. మహారాజు ముసలి వాడైపోయాడు. ఆ నంగనాచి వలలో పడిపోయాడు. పడిపోయి, ఆమె ఆడించినట్టల్లా ఆడి, అన్నను శిక్షిస్తున్నాడు. రామన్న చేసిన తప్పేంటమ్మా? ఏ పాపం చేశాడని? ఎవరిని హింసించాడని?" అడిగాడు లక్ష్మణుడు.

**595. లక్ష్మణుడు రాముడిని ఏమని వేడుకున్నాడు ?**

జ. "అన్నయ్యా! పదిమందికీ నీ అరణ్యవాసం తెలియక ముందే పద, రాజ్యాన్ని స్వాధీనం చేసుకుందాం. నీ ముందు ఆ యముడు కూడా నిలబడలేడు. నువ్వు బాణాన్ని సంధిస్తే, తండ్రేకాదు, తాతలు కూడా భయపడాల్సిందే! నీకు తోడుగా నేనుంటాను. మనిద్దర్నీ గెలవగలిగిన వారు ఈరాజ్యంలోనే లేరు, నా మాట విను, యుద్ధానికి పద అని లక్ష్మణుడు అనగానే ఆశ్చర్యపోయాడు రాముడు.

**596. లక్ష్మణుడి మాటలు విన్న కౌసల్య ఏమి చెప్పింది ?**

జ. "రామ! నిన్ను విడిచి నేను ఉండలేను, ఉంటే నీతో పాటు నేను ఉండాలి, లేదా నువ్వు నాతో ఉండాలి. నీతో పాటు నేను అడవులకు వస్తే, నువ్వు ఏది తింటావో నాకు అదే పెట్టు. లేదంటే లక్ష్మణుడు చెప్పిన ఆలోచన గురించి ఆలోచించు. తండ్రి మాట బిడ్డ ఎలా వినాలో, తల్లి మాట కూడా అలానే వినాలి. తండ్రి అనుమతిచ్చాడు కనుక వెళ్ళిపోతానంటున్నావు, కాని తల్లిగా నేను నీకు అనుమతిని ఇవ్వడంలేదు. ఒకవేళ నువ్వు నా మాట కాదని వెళితే నేను విషం తాగి చనిపోతాను. నువ్వు వెళ్ళడానికి వీలులేదు " అని కౌసల్య అనింది.

**597. కౌసల్య మాటలు విన్న రాముడు తన పూర్వీకుల గురించి ఏమి చెప్పాడు ?**

జ. " అమ్మా! నువ్వు చెప్పింది తప్పు అని నేను అనను. ముని కండుడు తండ్రి మాటకు గోవును వధించాడు. పరశురాముడు తల్లిని వధించాడు. సగర కుమారులు సాగరాన్ని తవ్వి, ప్రాణికోటిని హతమార్చారు. వారిలాగే నాకు కూడా తండ్రి మాట శిరోధార్యం. ఇచ్చిన మాట ప్రకారం నన్ను నడుచుకోనీ! అస్థిరాలైన ఈ సంపదలను నేనెన్నడూ కోరుకోలేదు తల్లీ, నన్ను అర్థం చేసుకో." అన్నాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**598. లక్ష్మణుని మాటలకు రాముడు ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "నేనే నువ్వు, నువ్వే నేనని అనుకుంటున్నవాణ్ణి. నా ఆంతర్యాన్ని నువ్వు గ్రహించలేకపోయావు. ఆవేశపడి నాకు దుఃఖాన్ని కలిగిస్తున్నావు. తప్పు నాయనా! తండ్రి మాటను మనం కాదనకూడదు. తండ్రిని ఎదిరించి, అధర్మానికి పూనుకోకూడదు." అని లక్ష్మణునితో అన్నాడు.

**599. రాముని మాటలు విన్న లక్ష్మణుడి కోపంతో అన్న మాటలు ఏవి ?**

జ. " నీకే చెల్లింది అన్నయ్యా ఈ చేతకాని మాటలు మాట్లాడడం, అంత వృద్ధుడైన దశరథుడికి యవ్వనంలో ఉన్న కైకేయ పొందు కావలసి వచ్చిందా, ఇన్నాళ్ళు వరాలు జ్ఞాపకంలేవ కైకమ్మకి, నిన్న రాత్రి నిన్ను పిలిచి పట్టాభిషేకం అన్నాడు, రాత్రికి రాత్రే కైకేయకి రెండు వరాలు ఇచ్చి, సత్య ధర్మాలకి కట్టుబడి నిన్ను అరణ్యాలకి పొమ్మంటాడ, భరతుడికి రాజ్యం ఇస్తాడ, తండ్రి మాట నిలబెట్టడం ధర్మమని నువ్వు అరణ్యాలకి వెళతానంటావ, ఇంత ధనుర్విద్య నేర్చుకున్న నువ్వు దుంపలు తింటూ, తేనె తాగుతూ అడవుల్లో తిరుగుతావ, ఇదంతా దైవం చేశాడంటున్నావు కదా ఆ దైవాన్ని ఒకసారి కనపడమను, నా ధనుస్సుకి బాణాలని సంధించి మొదట దశరథుడి తల, తరవాత కైకేయ తల పడగొడతాను, నిన్ను తీసుకెళ్ళి సింహాసనం మీద కుర్చోపెడతాను, అప్పుడు కూడా నన్ను ఆ దైవం నిగ్రహించగలిగితే, దైవం ఉందని ఒప్పుకుంటాను, దైవమో, లక్ష్మణుడో నెగ్గాలి, నువ్వు చెప్పిన మాటలు నాకు ఎంతమాత్రము నచ్చలేదు, నువ్వు అనుమతిని ఇవ్వు దశరథుడి మీద యుద్ధం ప్రకటిస్తాను " అన్నాడు.

**600. లక్ష్మణుని మాటలు విన్న రాముడు ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. " లక్ష్మణా! నువ్వు మళ్ళీ పొరబడుతున్నావు. ఇదంతా చేస్తున్నది ఆ దైవమె, నేను అనుమతించిననాడు కదా నువ్వు బాణం వెయ్యడం, దశరథ మహారాజు గారిని ఇచ్చిన మాట మీద నిలబెట్టడం కోసం అరణ్యాలకి వెళ్ళడం మినహా నాకు వేరొక మార్గం లేదు " అని లక్ష్మణుడితో అన్నాడు.

**601. రాముడు కౌసల్యకు ఏమని సర్ది చెప్పాడు ?**

జ. "ఒక్కసారి తండ్రిగారి గురించి ఆలోచించు. ముసలివాడైపోయాడు. మోసగించబడ్డాడు. పెను దుఃఖంలో ఉన్నాడు. సేవలు చేయాల్సిన నేనేమో అరణ్యవాసానికి వెళ్ళిపోతున్నాను, నువ్వు కూడా నాతో వస్తే ఇక అతన్ని పట్టించుకునేదెవ్వరు? నేనూ లేక, నువ్వూ లేక అతను బతగ్గలడా చెప్పు? నా మాట వినమ్మా! తండ్రిగారిని కనిపెట్టుకుని ఉండు." అన్నాడు రాముడు.

**602. రాముడు తల్లి దగ్గర నుంచి వెళ్లేటప్పుడు చివరగా కౌసల్య ఏమి చెప్పింది ?**

జ. "నాయనా! పద్నాలుగేళ్ళ నీ అరణ్యవాసాన్ని పూర్తి చేసి, సిద్ధార్థుడివై తిరిగిరా! నిన్ను మళ్ళీ చూడగలిగే భాగ్యం నాకు లభించనీ."అని చెప్పింది.

**603. తల్లి కౌసల్య దగ్గర ఆశీర్వాదం తీసుకున్న తరువాత రాముడు ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. కౌసల్య దెగ్గర ఆశీసులు తీసుకున్నాక రాముడు సీతమ్మ దెగ్గరికి బయలుదేరాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**604. రాముడు సీత దగ్గరికి బయలుదేరిన సందర్భంలో సీత పరిస్థితి ఎలా ఉంది ?**

జ. భర్త బయల్దేరాడు. వెళ్ళిన భర్త రావాలి. ఎలా రావాలి? అభిషేక ముహూర్తం సమీపిస్తోంది కాబట్టి రాముడు రథం ఎక్కి రావాలి. వింజామరలు వీస్తుండగా, శ్వేతచ్ఛత్రం నీడలో రావాలి. జయజయధ్వానాలు మిన్నుముట్టగా భర్త తరలి రావాలి. అలా తరలి వస్తోంటే తాను ఎదురేగాలి. అందుకు సిద్ధమై ఉంది సీతాదేవి.

**605. సీతను చూసిన రాముని పరిస్థితి ఏ విధంగా ఉంది ?**

జ. ఎవరో వస్తున్నారన్నది గుర్తించి, వెను తిరిగి చూసింది సీతాదేవి.రామచంద్రుడే! అట్టహాసాలు లేవు. ఆడంబరాలు లేవు. తప్పు చేసిన వాడిలా తల వంచుకుని ఒంటరిగా వస్తున్నాడేమిటి నాథుడు. ఆందోళన చెందింది సీతాదేవి. పరుగున వచ్చి రాముణ్ణి చేరుకున్నది. పరిపరివిధాల పరిశీలించిందతన్ని. వణికిపోతున్నాడు రాముడు. పిడుగుపాటులాంటి వార్త, తాను అరణ్యవాసానికి బయలుదేరుతున్నానని సీతకి చెప్పాలి. ఎలా చెప్పాలని ఆలోచిస్తూ ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడతను. చెమటలు పట్టిపోతున్నాడు.

**606. సీత రాముడిని ఏమని అడిగింది ?**

జ. "స్వామీ" అన్నది సీత. కంగారు పడింది. ధారలుగా కారుతున్న రాముని చెమటలు చూసి, వాటిని కొంగుతో తుడవసాగింది. ఏదీ అంతుచిక్కట్లేదామెకు. అయోమయంగా ఉందంతా. అయినా గుండెలు దిటవు చేసుకుని అడిగిందిలా."ఏమైంది స్వామీ? ఎందుకిలా ఉన్నారు? పట్టాభిషేకం వేళ, ఈ పరితాపం ఏమిటి?" అని సీతమ్మ అడిగింది.

**607. సీత అడిగిన ప్రశ్నకు రాముడు ఏమని సమాధానం చెప్పాడు ?**

జ. తలెత్తి సీతను చూశాడు రాముడు. వజావజావణికిపోతున్న సీతను దగ్గరగా తీసుకున్నాడు. కూర్చోబెట్టాడు. "దేవీ ధైర్యం చేసుకో! చెప్పింది విను. తండ్రిగారు ఆఖరి క్షణంలో మనసు మార్చుకున్నారు. నా బదులు యువరాజ్యపట్టాభిషేకాన్ని భరతునికి చేస్తున్నారు. నన్ను...నన్ను పద్నాలుగేళ్ళు అరణ్యవాసం చెయ్యమన్నారు." చెప్పాడు రాముడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**608. సీతాదేవికి రాముడు చెప్పిన జాగ్రత్తలు ఏవి ?**

జ. 1. "ధైర్యాన్ని చిక్కబట్టుకో! నాకు దూరమైన ఈ పద్నాలుగేళ్ళూ సద్వినియోగం చేసుకో. ఉప వాసాలు, నియమనిష్ఠలతో భగవంతుణ్ణి ఆరాధించు.""స్వామీ""శోకంతో తల్లడిల్లుతున్న నా తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకో! వారికి సేవలు చేయడం నీ కర్తవ్యంగా భావించు. కైకమ్మ ఇలా చేసిందని, ఆమెను అసహ్యించుకోకు. నా తల్లులు కౌసల్య, సుమిత్రలను చూసినట్టుగానే కైకమ్మను కూడా అభిమానంగా చూసుకో! భరత, శత్రుఘ్నులను కన్నబిడ్డలనుకో, వారిని ప్రేమించు." అన్నాడు రాముడు.

2. .'దేవీ! పట్టాభిషిక్తుడై భరతుడు నీ ఆశీస్సుల కోసం వస్తే, అతన్ని తూలనాడకు. ద్వేషంతో రగలిపోకు. ఆనందంగా దీవించి పంపు."సాధ్యమా? అన్నట్టుగా చూసింది సీతాదేవి.' 'సాధ్యమనుకుంటే అన్నీ సాధ్యమే! అన్నట్టు యువరాజు భరతుని ముందు ఎట్టి పరిస్థితుల్లోనూ నా ప్రస్తావన తీసుకుని రాకు. నన్ను ప్రశంసించకు. ఉన్నతపదవులు అధిష్ఠించేవారు, తమనుగాక ఇతరులను ప్రశంసించడాన్ని భరించలేరు. అలా ప్రశంసించిన వారిని, కన్నబిడ్డలైనా వారిని శత్రువులుగానే చూస్తారు. భరతుడు రాజు. మరిదికాదు. అది గుర్తెరిగి ప్రవర్తించడం నేర్చుకో." జాగ్రత్త చెప్పాడు రాముడు. దుఃఖాన్ని దిగమింగుకుంటూ చూస్తోంది సీతాదేవి."ఎవరినీ నొప్పించకు. అందరిపట్లా అణకువగా ప్రవర్తించు. పద్నాలుగేళ్ళు ఎంత సేపు? తలచుకుంటే క్షణంతో సమానం. ఆ క్షణం సుఖంగా గడిపి, నేను తిరిగి వచ్చే క్షణం కోసం ఆనందంగా వేచి చూడు." అన్నాడు రాముడు.

**609. సీత ప్రవర్తనకు రాముడు ఎందుకు ఆశ్చర్యపోయాడు ?**

జ. రాముడు చెప్పిన జాగ్రత్తలు విని దిగ్గున లేచి నిల్చుంది సీతాదేవి. త్వరత్వరగా శ్వాసిస్తూ రాముణ్ణి కోపంగా చూసిందామె. ఆ ప్రవర్తనకు రాముడు ఆశ్చర్యపోయాడు.

**610. సీత రాముడు చెప్పిన జాగ్రత్తలను విని ఏమని సమాధానం చెప్పింది ?**

జ. ."ఏం మాట్లాడుతున్నారు స్వామీ? మిమ్మల్ని వదలి నేను ఇక్కడ సుఖంగా, సంతోషంగా ఉండాలా? ఉండి, పద్నాలుగేళ్ళ ఓ క్షణంలా గడపాలా? గడిపి, మీరు వచ్చే క్షణం కోసం నిరీక్షించాలా? మీ మాటలకు అర్థం ఉందా? లోకంలో తల్లి, తండ్రి, సోదరుడు, కొడుకు, కోడలు ఎవరి విధులు వారు నిర్వహిస్తూ పాపపుణ్యాలు అనుభ విస్తారు. ఒక్క భార్య మాత్రమే భర్త కష్టసుఖాలు తానై అనుభవిస్తుంది. మిమ్మల్ని ఎప్పు డైతే మహారాజు అరణ్యాలకు వెళ్ళమన్నారో, అప్పుడే నన్నూ వెళ్ళమన్నట్టే లెక్క. ఇక నేను ఒక్క క్షణం కూడా ఇక్కడ ఉండను, ఉండలేను."అని చెప్పింది.

**611. రాముడు సీతాదేవిని ఎలా ఓదార్చాడు ?**

జ. "అదికాదు సీతా, నా మాట విను...నీకెందుకు ఆ శ్రమ? అయినా అది అడవి సీతా! అక్కడ నన్ను నేను కాపాడుకోవడమే కష్టం. ఇక నిన్ను కాపాడడం అంటే...కష్టం"అని రాముడు చెప్పాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**612. రాముడి మాటలకు సీత సమాధానం ఏమిటి ?**

జ. నన్ను కాపాడటం కష్టం అని, వద్దనుకుంటున్నారేమో! మీవంటి మహావీరునికి నా రక్షణ ఒక సమస్య కానేకాదు స్వామీ! భర్తను వదలి భార్య బతకలేదని మీరెన్నో సార్లు చెప్పారు. ఇప్పుడు బతకగలదని మాట మార్చకండి. ప్రాణాలతో ఉండి, మీకు దూరం అవుతున్నానంటే... ఇంత కంటే ఘోరం, పాపం ఇంకొకటి లేదు" ఏడుస్తూ రాముని గుండెల్లో తల దాచుకున్నది సీత. "మీతో పాటు కొండలెక్కుతాను. గుహల్లో తలదాచుకుంటాను. నదుల్లో స్నానం చేస్తాను. ఎండకు ఎండి, వానకు తడుస్తూ అడవిలో ఉన్నా పుట్టింట్లో ఉన్నట్టుగా ఉంటాను స్వామీ, ఆనందంగా ఉంటాను. నన్ను కాదనకండి. తీసుకుని వెళ్ళండి" అన్నది సీత.

**613. సీత రాముడికి ఏమని నచ్చచెప్పింది ?**

జ. "స్వామీ! మీరు చెప్పిన కష్టాలన్నీ నిజమే కావచ్చు. కాదనను. అయితే వాటన్నిటినీ, మీ మీది ప్రేమతో సుఖంగా అనుభవిస్తాను. మరోమాట స్వామీ! ఆత్మనిగ్రహం లేని వారిని అరణ్యవాసం భయపెడుతుందేమోగాని, మిమ్మల్నీ, నన్నూ కాదు. నేను వీరపత్నిని స్వామీ! నన్ను సింహ, శరభ, శార్దూల గర్జనలు ఏమీ చెయ్యలేవు. అలాగే మదగజ ఘీంకారాలు కూడా నన్ను భయపెట్టలేవు." అని చెప్పింది.

**614. సీత తన జాతకం గురించి రాముడికి ఏం చెప్పింది ?**

జ. "మీకో సంగతి చెప్పనా స్వామీ! నేను మీతో వనవాసానికి వెళ్ళడం తప్పదని నాకు ఎప్పుడో తెలుసు. నా జాతకంలో అలాగే ఉన్నదని, సిద్ధాంతులు, సాముద్రిక శాస్త్రజ్ఞులు, యోగులు చాలా మంది చెప్పారు. ఆ మాటలు నిజమవుతున్నాయి. అందుకు ఆనందంగా ఉంది. మీకు సేవలు చేసే అదృష్టానికి నోచుకుంటున్నాను. ఇంత కంటే ఏం కావాలి స్వామీ! పవిత్ర మంత్రాల సాక్షిగా నన్ను నా తండ్రి మీకు అర్పించాడు. ధర్మార్థ కామాలలో సహకరించేందుకే మీకు అర్థాంగినయ్యాను. మీ సహజీవనం ఈలోకంలోనే కాదు, పరలోకంలో కూడా వేదాలు ఘోషిస్తున్నట్టు నాకు తప్పదు." అన్నది సీత.

**615. తన వెంట రావడానికి రాముడు ఒప్పుకోకపోవడంతో చివరగా సీత ఏమని చెప్పింది ?**

జ. "మీ మాట మీదే అయినప్పుడు, మీ వియోగాన్ని నేను తట్టుకోలేను స్వామీ! అందుకని ఓ పని చేస్తాను, విషం తాగి మరణిస్తాను. లేదంటే అగ్నిలో దూకి ఆహుతైపోతాను" అన్నది సీత. కంగారుపడ్డాడు రాముడు."నేను చెప్పేది ఏమిటంటే..." అని నచ్చజెప్పేందుకు ఇంకా ప్రయత్నిస్తున్న రాముడితో అతన్ని రెచ్చగొట్టేందుకన్నట్టుగా గట్టిగా అరి చిందిలా సీత. "ఇంకా ఏం చెబుతారు స్వామీ! నన్ను అర్పించేందుకు సరైన వీరుని కోసం లోకం అంతా గాలించాడు నా తండ్రి. గాలించి, గాలించి నీకు అర్పించాడు. నన్ను నీతో అరణ్యవాసానికి తీసుకుని వెళ్ళకపోతే నా తండ్రి నీ గురించి ఏమను కుంటాడో తెలుసా?""ఏమనుకుంటాడు?' '"పురుషరూపంలో ఉన్న స్త్రీవనుకుంటాడు."అన్నది సీత.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**616. ఎంతకీ ఒప్పుకోని రాముని ప్రవర్తన చూసి సీత ఏమి చేసింది ?**

జ. నన్ను కరుణించనంటే చెప్పు, మీరు లేనప్పుడు మరణించడం కంటే ఇప్పుడే ఈ క్షణమే మీ ముందే ప్రాణాలు తీసుకుంటాను." అన్నది సీత. రాముని మొలనున్న ఒర నుంచి కత్తిని విసురుగా లాగింది."సీతా" వారించాడు రాముడు. ఆమె చేతి నుండి కత్తిని లాక్కున్నాడు. యథాస్థానంలో ఉంచాడు దాన్ని.

**617. సీతారాముల మాటలు విన్న లక్ష్మణుడు ఎందుకు బాధ పడ్డాడు ?**

జ. కౌసల్య ఆశీస్సులందుకుని, రాముడు ఆ మందిరం నుంచి బయల్దేరినప్పుడే అతన్ని అనుసరించాడు లక్ష్మణుడు. సీత కోసం రాముడు ఏకాంతమందిరంలోనికి ప్రవేశిస్తే, ఆ గుమ్మంలోనే ఆగిపోయాడు. అన్నను వనవాసానికి వద్దని వదినమ్మ వారిస్తుందనుకున్నాడతను. అందుకు భిన్నంగా జరిగింది. వదినమ్మ కూడా అన్నతో వనవాసానికి వెళ్ళిపోతోంది. అన్నావదినలు ఇద్దరూ దూరమైపోతున్నారు. వారిని వదలి తానుండగలడా? అసాధ్యం అనుకున్నాడు లక్ష్మణుడు. వారితో పాటే తానూ. వారెక్కడుంటే తానూ అక్కడే! అయితే వదినమ్మకే అంత తేలిగ్గా లభించని అన్నగారి అనుమతి, తనకు లభిస్తుందా? వనవాసానికి తానూ వస్తానంటే, అందుకు అన్నగారు అంగీకరిస్తారా? ఆందోళన చెందాడు లక్ష్మణుడు. కన్నీరుపెట్టుకున్నాడు. ఎక్కిళ్ళుగా రోదించసాగాడు.

**618. మందిరం బయట ఉన్న లక్ష్మణుని పిలిచినది ఎవరు ?**

జ. సీతాదేవి

**619. లక్ష్మణుడి బాధను విన్న సీత లక్ష్మణుడుతో ఏమని చెప్పింది ?**

జ. సీత "లక్ష్మణా" అని పిలిచింది. కంగారుపడింది. తల్లి సీతాదేవి పిలుపునకు పరుగున వచ్చాడు లక్ష్మణుడు. చేతులు జోడించి, నమస్కరిస్తూ నిలుచున్నాడు ఆమె ముందు. బిడ్డడి మనసు గ్రహించిన తల్లిలా, లక్ష్మణుని చూసింది సీత. అన్నదిలా."అంతా మీ అన్నగారిష్టం. వారినే అడుగు."ఆ మాటకి, రాముని పాదాలను ఆశ్రయించాడు లక్ష్మణుడు.

**620. లక్ష్మణుడు రాముడిని ఏమని వేడుకున్నాడు ?**

జ. లక్ష్మణుడు తన కన్నీటితో రాముని పాదాలను కడిగాడు. అడిగాడిలా."అన్నా! నేనూ మీతో పాటు వనవాసానికి వస్తాను. అందుకు నువ్వు అంగీకరించాలి.' '

**621. రాముడు లక్ష్మణునికి ఏమని సర్ది చెప్పాడు ?**

జ. మాతో పాటు నువ్వూ అరణ్యవాసానికి వస్తే, దుఃఖంతో తల్లడిల్లే నీ తల్లినీ, నాతల్లినీ ఓదార్చేదెవరయ్యా? కైకమ్మ సంగతి తెలిసిందేగా, అధి కారం తప్ప ఆత్మీయత అక్కరలేని మనిషి. ఆ మనిషి మన తల్లుల్ని పట్టించుకుంటుందా చెప్పు? పట్టించుకుని పట్టెడన్నం పెడుతుందా చెప్పు? తండ్రిగారి పరిస్థితిని చూశావుగా, ఆయన్ని ఎవరు చేరదీస్తారు? అధికారంతోనూ, తల్లి, మేనమామల లాలనతోనూ క్షణం తీరికలేని భరతుడు, ఈ ముసలి తండ్రికి సేవలు చేస్తాడంటావా? చెయ్యడు గాక చెయ్యడు. అందుకనే చెబుతున్నాను, నువ్విక్కడే



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

ఉండు, తల్లిదండ్రుల్ని చూసుకో" అన్నాడు రాముడు.

**622. రాముని మాటలకు లక్ష్మణుని సమాధానం ఏమిటి ?**

జ. "నీ మాటలు నాకేమీ అంతుచిక్కడం లేదన్నా! పెద్దమ్మ మందిరంలో నీ దీక్షను సమర్థించమన్నావు. నీకు సహకరించమన్నావు. అంటే అర్థం ఏమిటి? నీతో పాటుగా నన్నూ అరణ్యవాసానికి రమ్మనేగా! ఇప్పుడెందుకు మళ్ళీ మాట మారుస్తున్నావు?"అది కాదు నా ఉద్దేశం అన్నట్టుగా చూశాడు రాముడు."భరతుడు మరీ బాధ్యతారహితంగా ప్రవర్తిస్తాడని నేను అనుకోను. ఒక వేళ ప్రవర్తించినా, పెద్దమ్మకేమీ ప్రమాదం లేదు. వేలాది గ్రామాలు దానం చేసే పెద్దమ్మకు, మరెన్నో గ్రామాలు ఉన్నాయి. తానే పదిమందికి పెట్టగలదు. వేరొకరి సహాయసహకారాలు అక్కరలేదామెకు. అలాగే మా తల్లి కూడా హాయిగా జీవించగలదు. ఆ ఇద్దరూ తండ్రి గారిని చూసుకుంటారు. వాళ్ళని గురించి పట్టించు కోనవసరం లేదు. నా గురించి ఆలోచించన్నా! నీ దాసుణ్ణి. నువ్వు లేకుండా జీవించలేనివాణ్ణి." అన్నాడు లక్ష్మణుడు.

**623. రాముడు చివరగా ఏమని నిర్ణయం తీసుకున్నాడు ?**

జ. రాముడు లక్ష్మణుడిని "తమ్ముడూ" అన్నాడు. ఆ పిలుపులో అంగీ కారం ధ్వనించిందేమో! 'అన్నా' అని ఆనందంగా లేచి నిల్చున్నాడు లక్ష్మణుడు. "పద! నువ్వూ, నేనూ, సీత ముగ్గురం వనవాసదీక్ష స్వీకరిద్దాం. ముగ్గురం అరణ్యవాసానికి వెళ్తున్నట్టుగా అందరికీ చెప్పు."అని అన్నాడు.

**624. రాముడు లక్ష్మణుడిని ఏయే ఆయుధాలు తీసుకురమ్మన్నాడు ?**

జ. దివ్య ధనుస్సు, అక్షయతూణీరములు, దివ్య కవచములు, రెండు ఖడ్గములు తీసుకురమ్మన్నాడు.

**625. రామలక్ష్మణులకు ఆయుధాలను ప్రసాదించినది ఎవరు ?**

జ. వరుణ దేవుడు

**626. రామలక్ష్మణులకు వరుణ దేవుడు ఏ సందర్భంలో ఆయుధాలు ఇచ్చాడు ?**

జ. రామలక్ష్మణులు జనక మహారాజు యజ్ఞమునకు వెళ్ళినపుడు ఇచ్చాడు.

**627. వరుణ దేవుడు ఇచ్చిన ఆయుధాలను రామలక్ష్మణులు ఎక్కడ ఉంచారు ?**

జ. తమ గురువైన వశిష్ఠులవారి ఇంట్లో పెట్టి పూజిస్తున్నారు.

**628. ఆయుధాలు తెచ్చిన లక్ష్మణునితో రాముడు ఏమి చెప్పాడు ?**

జ. "నా ధనాలన్నిటినీ వేదవిదులకూ, గురువులకూ, పరిచారికులకూ దానం చేద్దామనుకుంటున్నాను. వెంటనే నువ్వు వెళ్ళి వృద్ధసూతుడు చిత్రరథుని సహా పెద్దలందరినీ పిలుచుకుని రా." అని చెప్పాడు. లక్ష్మణుడు పరుగుదీశాడు.

**629. రాముడు తన ఆభరణిలను ఎవరికి దానం చేశాడు ?**

జ. సుయజ్ఞునికి

**630. సుయజ్ఞుడు ఎవరు ?**

జ. సుయజ్ఞుడు వశిష్ఠుని కుమారుడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

631. సీత ఆభరణాలు ఎవరికి దానం చేశారు ?

జ. సుయజ్ఞుని భార్యకు దానం చేశారు.

632. రాముని ఏనుగు పేరు ఏమిటి ?

జ. శత్రుంజయం

633. రాముడు ఏనుగుని ఎవరికి దానం చేశాడు ?

జ. సుయజ్ఞునికి

634. లక్ష్మణుడు తన ఆభరణాలను ఎవరికి దానం చేశాడు ?

జ. అగస్త్యునికి, కౌశికునికి దానం చేశాడు

635. చిత్రరథునికి ఏమి దానం చేశారు ?

జ. చిత్రరథునికి చాలినన్ని ధనాలూ, సువర్ణాలూ, వస్తువులనూ ఇచ్చి సంతృప్తి పరిచాడు.

636. చిత్రరథుడు ఎవరు ?

జ. దశరథుని మంత్రి

637. రాముడు పరిచారలకు ఏమి దానం చేశాడు ?

జ. పరిచారికులను పిలిచి, వారికి పట్టువస్త్రాలూ, ధనాలూ, వాహనాలూ పంచి పెట్టాడు

638. త్రిజటుడు ఎవరు ?

జ. త్రిజటుడు పేద బ్రాహ్మణుడు.

639. త్రిజటుడు ఏ పని చేసి జీవనం సాగిస్తున్నాడు ?

జ. అతను రోజూ చిన్న గొడ్డలి, గునపం, నాగల్లని ఉపయోగిస్తూ అడవిలో తవ్వుకుంటూ జీవిస్తున్నాడు.

640. త్రిజటునికి తన భార్య ఇచ్చిన సలహా ఏమిటి ?

జ. 'నా మాట విని ఆ చిన్న గొడ్డలి, గునపాలని దూరంగా పారేసి వెళ్లి ధర్మాత్ముడైన రాముడి దర్శనం చేసుకుంటే నీకు ఏదైనా దొరుకుతుంది కదా?' అని చెప్పింది.

641. త్రిజటుడు రాముడిని ఏమని వేడుకున్నాడు ?

జ. త్రిజటుణ్ణి అతని భార్య పోరుపెట్టి పంపింది. పరుగెత్తికుని పడుతూ లేస్తూ వచ్చాడతను. అలసిసొలసి రాముణ్ణి సమీపించాడు. కట్టుకున్న వస్త్రాల మీద చిరుగులు కనిపించకుండా జాగ్రత్తపడ్డాడు. చేతులు జోడించాడు. చేతికర్రను ఆసరా చేసుకుని నిల్చున్నాడు. "రామచంద్రా" అన్నాడు. నేను ఉంఛవృత్తి(రాలిన గింజల్ని ఏరుకుని జీవించడం)తో జీవించేవాణ్ణి. బ్రాహ్మణుణ్ణి. పిల్లలు గలవాణ్ణి. కనికరించు. నీకు తోచింది దానం చెయ్యి." ప్రార్థించాడు త్రిజటుడు.

642. త్రిజటునికి రాముడు ఏమని సమాధానం చెప్పాడు ?

జ. "మహానుభావా! నువ్వు కొంచెం ఆలస్యంగా వచ్చావు. దాంతో ఆలోచించాల్సి వచ్చింది. ప్రస్తుతం నా దగ్గర గోవులు మాత్రమే మిగిలి ఉన్నాయి. అవి కూడా సరయూ నదీతీరంలో ఉన్నాయి. మేస్తున్నాయక్కడ." అని చెప్పాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**643. త్రిజటుడిని రాముడు ఏమి చేయమని చెప్పాడు ?**

జ. "ఓ పని చెయ్యి బ్రాహ్మణోత్తమా! నీ శక్తినంతా కూడదీసుకుని, నీ చేతికర్రను సరయూనదీ తీరంలోని ఆవుల మధ్యకు విసురు! నీ చేతి కర్ర పడిన లోపలగల ఆవులన్నీ నీవే, నిరభ్యంతరంగా వాటిని నువ్వు తీసుకోవచ్చు." అని రాముడు చెప్పాడు.

**644. రాముడు త్రిజటునికి చెప్పిన మాటలు విని నవ్వినది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**645. త్రిజటుడు కర్ర ఎలా విసిరాడు ?**

జ. ఎక్కడలేని ఉత్సాహాన్ని తెచ్చుకున్నాడు త్రిజటుడు. ఉత్తరీయాన్ని సవరించాడు. కాళ్ళు రెంటినీ వెనుక ముందుగా నిలిపి, గట్టిగా భూమిపై ఆన్చాడు. ఊపిరి బిగపట్టాడు. చేతికర్రను ఓసారి చూశాడు. దాన్నెత్తి, గిరగిరా తిప్పాడు. శక్తినంతటినీ కూడదీసుకుని, బలంగా కర్రని సరయూతీరానికి విసిరాడు.

**646. త్రిజటుడు విసిరిన కర్ర ఎక్కడపడినది ?**

జ. త్రిజటుడు విసిరిన కర్ర చిత్రంగా ఆ కర్ర, నదీతీరంలో మేస్తున్న కోటిగోవులూ, వాటి లేగలను దాటి నేలపై పడింది. అది చూసి రామలక్ష్మణులిద్దరూ ఆశ్చర్యపోయారు. అభినందిస్తూ కరతాళధ్వనులు చేశారు

**647. రాముడు సేవకులను ఏమని ఆజ్ఞాపించాడు ?**

జ. "బ్రాహ్మణోత్తముని చేతికర్ర పడిన మేర గోవులూ, దూడలూ, గోపాలకులుసహా అతని ఆశ్రమానికి తరలించండి." సేవకులకు ఆజ్ఞాపించాడు రాముడు.

**648. రాముడు త్రిజటుని క్షమించమని ఎందుకు కోరాడు ?**

జ. "మహానుభావా! నీ శక్తిని గుర్తించలేకపోయాను. ఎగతాళి చేశాను. నన్ను క్షమించు." అన్నాడు రాముడు.

**649. సీతాదేవి చేతి ఉంగరాలు గాజులు ఎవరికి ఇచ్చారు ?**

జ. త్రిజటువుకి

**650. సీతారామలక్ష్మణులు తమ వస్తువులను దానం చేశాక ఎక్కడికి బయలుదేరారు ?**

జ. దశరథుని మందిరానికి బయలుదేరారు.

**651. సీతారామలక్ష్మణులు ముగ్గురూ పాదచారులై రాజమందిరానికి నడచి వెళ్ళడాన్ని గమనించిన ప్రజలు ఏమనుకున్నారు ?**

జ. రాజమందిరానికి నడచి వెళ్ళడాన్ని గమనించిన ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు. రామలక్ష్మణులను అనుసరిస్తూ సేవకులు లేరు. వాహనాలు లేవు. అది పౌరుల్ని మరింతగా దుఃఖితుల్ని చేసింది."పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించాల్సినవాడు, శ్వేతఛత్రం నీడలో నడవాల్సిన రేడు, పేదవాడిలా చూడెలా నడుస్తున్నాడో? పక్కన ఒక్క సేవకుడు లేడు, ఎక్కడానికి పల్లకీలేదు." బాధపడ్డారు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**652. అయోధ్య ప్రజలు సీతను గురించి ఏమనుకున్నారు ?**

జ. "సీతాదేవి గురించి చెప్పుకోవడమే తప్పు, ఎన్నడూ ఆమెను చూడలేదు. సూర్యచంద్రులకి కూడా కనిపించని ఆ తల్లి, ఇవాళ అందరికంటా పడుతోంది. హతవిధీ!" గుండెలు బాదుకున్నారు."సుకుమారి సీతాదేవి అరణ్యాల్లో సంచరించగలదా? ఎండవానలను తట్టుకోగలదా?" కన్నీరుపెట్టుకున్నారు.

**653. ప్రజలు దశరథుని గురించి ఏమి అనుకున్నారు ?**

జ. "మహారాజు దశరథుణ్ణి ఏ దెయ్యమోపట్టి పీడిస్తోంది. లేకపోతే ఇనకూలాబ్ధిసోముణ్ణి, రాముణ్ణి అడవులకు పంపుతాడా? అది కైక కాదు, కైజారు. ఆ సంగతి తెలుసుకోలేకపోతున్నాడు రాజు." కోపగించుకున్నారు.

**654. రాముడు అడవికి వెళుతున్నాడు అని తెలుసుకున్న ప్రజలు ఏమి చేయాలనుకున్నారు ?**

జ. "రాముడు ఎక్కడ ఉంటే అక్కడే రాజ్యం. మనం ఇక్కడ ఇక ఒక్కక్షణం కూడా ఉండవద్దు. రాముణ్ణి అనుసరించి వెళ్ళిపోదాం. నిధి నిక్షేపాలను పెకలించండి. ధనధాన్యాలను తరలించండి." ఒకరికి ఒకరు చెప్పుకున్నారు. "రాముడు లేని ఊరు ఊరా? ఇది అడవితో సమానం. ఇక మృగాలూ, నక్కలూ, పందికొక్కులే ఉంటాయిక్కడ. సర్వత్రా జిల్లేడు, పల్లేరు కాయలే ఉంటాయి. ఆ కాయల్ని తింటూ, ఆ మృగాలను తరుముకొంటూ తల్లీకొడుకులు, కైకమ్మ భరతులిద్దరూ బతకనీ, మనం ఎందుకిక్కడ? పదండి పోదాం." అన్నారు, పరుగులు తీశారు.

**655. దశరథుని మందిరం వద్ద ఉన్న మంత్రి ఎవరు ?**

జ. సుమంత్రుడు

**656. రాముడు సుమంత్రునితో ఏమి చెప్పాడు ?**

జ. సుమంత్రుడు రాముడి చేయి అందుకుని విలపించసాగాడు."మీరు ఆవేశపడుతున్నారు. దయచేసి, శాంతిం చండి మంత్రివర్యా." అన్నాడు రాముడు."వెళ్ళి, వనవాసానికి రాముడు బయల్దేరుతున్నాడని మా తండ్రిగారికి విన్నవించండి, వారి ఆశీస్సుల కోసం వచ్చానని తెలియజేయండి." అని చెప్పాడు.

**657. సుమంత్రుడు దశరథునితో ఏమి చెప్పాడు ?**

జ. "ప్రభూ! సీతారామలక్ష్మణులు వచ్చారు. ముగ్గురూ వనవాసానికి బయల్దేరుతున్నారు. మీ అనుమతి కోరుతున్నారు."సుమంత్రుని మాటకి భోరుమన్నాడు దశరథుడు.

**658. సుమంత్రుని మాటలు విన్న దశరథుడు ఏమి చేశాడు ?**

జ. సుమంత్రుని మాటకి భోరుమన్నాడు దశరథుడు. చేత్తో తలకొట్టుకున్నాడు. "మహారాజా" వారించాడు సుమంత్రుడు. వారిస్తున్న సుమంత్రుని చూస్తూ దశరథుడూ, దశ రథుణ్ణి చూస్తూ సుమంత్రుడూ ఇద్దరికిద్దరూ చాలాసేపటి వరకూ విలపించారు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**659. దశరథుడు సుమంత్రునితో ఏమన్నాడు ?**

జ. "సీతారామలక్ష్మణులను నా భార్యలందరి సమ క్షంలో చూడాలని ఉంది. వారందరినీ రప్పించండి." అని ఆజ్ఞాపించాడు.

**660. సీతారామలక్ష్మణులు సమీపించాక దశరథుడు ఏమి చేశాడు ?**

జ. లోపలికి వస్తున్న రామలక్ష్మణులని చూసిన దశరథుడు పరిగెత్తుకుంటూ వాళ్ళ దెగ్గరికి వెళ్ళబోయి, మధ్యలోనే నేల మీద కళ్ళుతిరిగి పడిపోయాడు. మూర్ఛిల్లాడు.

**661. రాముడు దశరథునితో ఏమన్నాడు ?**

జ. "మహారాజుగా నువ్విలా శోకించడం తగునా తండ్రీ! ఆలోచించు. నేను వనవాసానికి బయల్దేరుతున్నాను. నాకు తోడునీడగా ఈ సీతాలక్ష్మణులు వస్తున్నారు. ఎంతగా వారించినా ఈ ఇద్దరూ వినలేదు తండ్రీ. తప్పనిసరై అంగీకరించాను. వేళ మించిపోతోంది. నీ ఆజ్ఞానుసారం అరణ్యవాసానికి వెళ్తున్నాను, ఆశీర్వదించు." చేతులు జోడించి నమస్కరించాడు రాముడు.

**662. రాముని మాటలకు దశరథుడు ఏమన్నాడు ?**

జ. రాముని చేతులు పట్టుకుని ఇలా అన్నాడు దశరథుడు."ఎప్పుడో ఇచ్చిన మాటను ఇప్పుడు నెరవేర్చమంటోంది కైక. అప్పుడలా మాట ఇవ్వకపోయినా బాగుండేది నాయనా, ఇప్పడు ఇంత ఘోరం జరిగేది కాదు."కోపంగా తండ్రిని చూశాడు లక్ష్మణుడు."అయినా రామా! వరాలు ఇచ్చింది నేను, వాటికి నువ్వెందుకు కట్టుబడాలి? వద్దు నాయనా, నువ్వు కట్టుబడకు. నన్ను ఎదిరించు. రాజ్యలక్ష్మిని చేజిక్కించుకో." అన్నాడు దశరథుడు.

**663. రాముడు చివరగా దశరథునితో ఏమన్నాడు ?**

జ. "నీ సమక్షంలో ప్రమాణం చేసి చెబుతున్నాను, దయచేసి నా మాటలు విను తండ్రీ! నువ్వు నన్ను యువరాజుని చేస్తానంటే రాజ్యంపైగాని, భోగాలపైగాని మమకారంతో నేను అందుకు అంగీకరించలేదు. నువ్వు ఆజ్ఞాపించావు. నేను అంగీకరించాను. అంతే! తండ్రి ఆజ్ఞ పరమేశ్వరాజ్ఞతో సమానం. అందుకే నీ ఆజ్ఞను అనుసరించే ఇప్పుడు కూడా ఈ వనవాసదీక్షకు పూనుకున్నాను. నువ్వు ఆదే శించినట్టుగా పద్నాలుగేళ్ళూ దండకలో నివసించి, తర్వాతే నీ పాదసేవకు సిద్ధమవుతాను. నన్ను ఆశీర్వదించు.

**664. రాముని మాటలు విన్న కైక దశరథునితో ఏమన్నది ?**

జ. ఆలస్యం దేనికి? ఆశీర్వదించండి మహారాజా." అన్నది కైకేయి. వెనుగ్గా ఉన్న ఆమె మంధరసహా ముందుకొచ్చింది. ఆమెను అసహ్యించుకుంటూ ముఖాన్ని తిప్పుకున్నాడు దశరథుడు. తండ్రి మాట నిలబెడుతున్న తనయుణ్ణి చూసి ఆనందించి, అభినందించాలి మహారాజా! దుఃఖించడం అవివేకం. దుఃఖించకండి." అన్నది కైక.

**665. కైక మాటలు విని మంథర ఎలా సంతోషించింది ?**

జ. కైక మాటల విని మాబాగా చెప్పావు అన్నట్టుగా నవ్వుతూ తలూపింది మంధర. చేతిలోని కర్రను ఎగరేసి, అందుకుని ముద్దుపెట్టుకుంది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**666. దశరథుడు రాముడిని ఏమని కోరాడు ?**

జ. ."నాయనా, నాదో చిన్నకోరిక. ఈ పూటకు మీ ప్రయాణాన్ని విరమించుకోండి. ఈ రాత్రి మాతో హాయిగా ఆనందంగా గడపండి. సర్వసౌఖ్యాలూ అనుభవించండి. మిమ్మల్ని చూసుకుంటూ ఈ రాత్రి నేను కూడా ఆనందంగా గడిపే అదృష్టాన్ని కలుగజేయండి." వేడుకున్నాడు దశరథుడు.

**667. రాముడు దశరథుని కోరికను తిరస్కరించి ఏమి చెప్పాడు ?**

జ. నన్ను మన్నించు తండ్రీ! ఇప్పుడు నువ్విలా వేడుకోవడం హర్షించరానిది. నువ్వు ఈ రాత్రి ప్రసాదిస్తానన్న సర్వసౌఖ్యాలు నేను అనుభవించలేను, నన్ను వెళ్ళిరానీ."

"తండ్రీ నా ఈ వనవాసం సీతాలక్ష్మణుల సహాయసహకారాలతో హాయిగా ఆనందంగా గడుస్తుంది. అరణ్యాలలో పర్వతాలూ, నదీనదాలూ, మృగాలను చూస్తూ, పరవశించిపోతాను. అక్కడి సిద్ధులూ, యోగులూ, రాజర్షులూ, మహర్షులను చూసి పొంగిపోతాను. పర్ణశాలల్లో పవళించి, కందమూలాలూ, ఫలాలూ ఆరగిస్తూ పద్నాలుగేళ్ళూ ఇట్టే గడిపేస్తాను. అనంతరం నీ కోరిక, నా తల్లి కౌసల్య కోరిక మేరకు నేను అయోధ్యకు తిరిగి వస్తాను. ఇక నాకోసం, ఈ సీతాలక్ష్మణుల కోసం మీరెవరూ చింతించనవసరం లేదు." అన్నాడు రాముడు.

**668. సుమంత్రుడు ఎందుకు మూర్ఛపోయాడు ?**

జ. రాముని మాటలు విన్న దశరథుడు కన్నీరుపెట్టుకున్నాడు సొమ్మసిల్లి పోయాడు. మహారాజు సొమ్మసిల్లి చేష్టలుడిగిపోవడాన్ని తట్టుకోలేకపోయాడు సుమంత్రుడు. మహా రాజా! మహారాజా అంటూ సుమంత్రుడు మూర్ఛపోయాడు.

**669. దశరథుడు సుమంత్రుడితో ఏమన్నాడు ?**

జ. "మంత్రిగా నీ బాధ్యత నువ్వు నిర్వర్తించు. ఆఖరి ప్రయత్నం చేసి చూడు. కైక దారికి రావాలి. రామ వనవాసం ఆగిపోవాలి. ఆ పైన దైవేచ్ఛ.""ఆజ్ఞ" అన్నాడు సుమంత్రుడు

**670. సుమంత్రుడు కైకతో ఏమన్నాడు ?**

జ. సుమంత్రుడు ఒక్క ఉదుటన లేచాడు. పెద్దగా కేకేశాడు."కేకేయరాజపుత్రీ"ఆ కేకకి, అటుగా మంధరసహా నిల్చున్న కైక భయపడ్డది. ఎవరది? ఎవరిది ఆ కేక అన్నట్టుగా చూసింది. "రాణీ కైకా! నువ్వు చాలా క్రూరంగా ప్రవర్తిస్తున్నావు. మహారాజు మేరునగధీరుడు. అలాంటి మహారాజును కిందకి కూలదోశావు. నీకిది తగదు." అన్నాడు.

**671. కైక సుమంత్రుడిని ఏమన్నది ?**

జ. "మంత్రివర్యా! మీరు మితిమీరి మాట్లాడుతున్నారు, హద్దుల్లో ఉండి ప్రవర్తించండి." కోపగించుకున్నది కైక.

**672. కైక మాటలకు సుమంత్రుడు ఏమన్నాడు ?**

జ. "నేను హద్దుల్లోనే ఉన్నాను తల్లీ, నువ్వే హద్దుమీరి ప్రవర్తిస్తున్నావు. శ్రీరాముణ్ణి

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

అడవులపాలు చేస్తున్న పాపం ఊరకనే పోదు. మహర్షుల శాపాగ్నికి నువ్వు దగ్ధమైపోతావు. నువ్వు నిల్చున్నచోట భూకంపం వస్తుంది. నిన్ను ఆ భూదేవి కూడా భరించలేదు. హుం! అయినా నిన్ను అని ఏం లాభంలే? ఎంతయినా నీది తల్లిపోలిక. నీ తల్లిలాగానే నువ్వూ ప్రవర్తిస్తున్నావు. పానకం పోసి పెంచినంత మాత్రాన వేపాకు తియ్యగా ఉండదు. పాలు పోసి పెంచినంత మాత్రాన పాము విషం కక్కకుండా ఉండదు. నువ్వూ అలాగే ప్రవర్తిస్తున్నావు." అన్నాడు.

**673. సుమంత్రుడు కైక తల్లి గురించి ఏమని చెప్పాడు ?**

జ. నీ తల్లిగురించి మాకు తెలుసు. నీ తండ్రిగారికి సర్వప్రాణుల మనస్సులలోని విషయాలని, వాటి భాషనీ అర్థం చేసుకునే విద్య తెలుసు. కైకేయ మహారాజు ఒకసారి మీ తల్లితో కలిసి పడుకొని ఉండగా, ఆ తల్పం పక్కన నుంచి ఒక చీమ వెళ్ళిపోతుంది, దాని పేరు జ్రుంభ. ఆ చీమ వెళ్ళిపోతూ తన పక్కన ఉన్న మరో చీమతో ఏదో చెప్పింది. కైకేయ మహారాజుకి అన్ని ప్రాణుల బాష అర్థం అవుతుంది కనుక, ఆ చీమ మాటలు విన్న కైకేయ మహారాజు ఫక్కున నవ్వాడు. అప్పుడు నీ తల్లి, ఎందుకు నవ్వావు అని రాజుని అడిగింది. ఆ చీమల మాటలు వింటే నాకు నవ్వొచ్చింది, అందుకే నవ్వాను అన్నాడు. కాదు, ఆ చీమ నా మీద ఏదో పరిహాసం ఆడింది, అందుకే నువ్వు నవ్వావు, అసలు ఆ చీమ ఏమందో చెప్పు అనింది. నాకు ఈ విద్య నేర్పిన మహానుభావుడు ఒక నియమం పెట్టాడు, దానిప్రకారం నేను నాకు అర్థమైన విషయాలని బయటకు చెపితే, నా తల వెయ్యి ముక్కలు అవుతుంది. అందుకని నేను నీకు చెప్పలేను అన్నాడు. అప్పుడావిడ, నీ తల వెయ్యి ముక్కలైతే నాకు వచ్చిన నష్టమేమిటి, నువ్వు ఎందుకు పరిహాసంగా నవ్వావో నాకు చెప్పాల్సిందే అనింది. అప్పుడా కైకేయ రాజు తనకి ఈ విద్య నేర్పిన మహానుభావుడి దెగ్గరికి వెళ్ళి జరిగినది చెప్పాడు. నిజం చెప్పి నా తల పోగొట్టుకోనా, చెప్పకుండా నా తలని కాపాడుకోనా అని అడిగాడు. నీ తల వెయ్యి ముక్కలు అవుతుందన్నా విషయం చెప్పమందంటే ఆవిడ ఎంత గొప్పదో నాకు అర్థమవుతుంది, ఆమె మళ్ళీ పట్టుబడితే నువ్వు ఆమెని వదిలెయ్యి అన్నాడు. అంత మంక్కుపట్టు పట్టిన స్త్రీ, నీ తల్లి. అందుకని నీకు ఆవిడ పోలికే వచ్చింది " అని అన్నాడు.

**674. దశరథుడు సుమంత్రుడిని ఏమని ఆదేశించాడు ?**

జ. ."సుమంత్రా" పిలిచాడు."చెప్పండి మహారాజా""సర్వసైన్యాధ్యక్షునికి వెంటనే కబురు పెట్టండి. రామునిసహా రథ, గజ, తురగ, పదాతిదళాల్ని పంపే ఏర్పాట్లు చూడమని చెప్పండి. అలాగే కోశాగారాధ్యక్షునికి కబురు పెట్టి, ధన ధాన్యరాసులూ, వాటిని కనిపెట్టుకుని ఉండేందుకు వైశ్యులనూ, వారిని కనిపెట్టుకుని ఉండేందుకు పరిచారికలనూ, పౌరులనూ సిద్ధం చేయమనండి. తర్వాత సీతారామలక్ష్మణులకు వినోదం కలిగించేందుకు నట గాయకులనూ, అడవిలో వారందరికీ దారులు చూపించేందుకు బోయలనూ, చెంచులను కూడా ఏర్పాటు చేయమనండి." చెప్పాడు దశరథుడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**675. దశరథుడు ఇచ్చిన ఆజ్ఞకు కైక ఏమనుకున్నది ?**

జ. ఇచ్చినట్టే ఇచ్చి వరాలను బలహీనం చేస్తున్నాడు దశరథుడు. రాముడి మీది ప్రేమతో తననీ, భరతుణ్ణీ అనాథలను చేస్తున్నాడనుకున్నది కైక. ముఖాన్ని జేవురించుకుంది.

**676. దశరథుని ఆజ్ఞ విన్న కైక ఏమన్నది ?**

జ. "మీ ప్రేమాభిమానాలు, మీ దాతృత్వం బాగుంది మహారాజా! అయోధ్యలోని చతురంగబలాలనూ, నిధులనూ, పౌరులనూ రామునిసహా అడవులకు పంపి, శ్మశానంలాంటి ఈ రాజ్యాన్ని భరతునికి కట్టబెడదామనా మీ ఆలోచన? రాముణ్ణి అభి మానించడంలో తప్పులేదు మహారాజా, ధర్మాన్ని తప్పడం మాత్రం మహాతప్పు. ఆ తప్పు నేను బతికి ఉండగా జరగనివ్వను." అన్నది.

**677. దశరథుడు కైకని ఏమని తిట్టాడు ?**

జ. "ప్రశ్నించకుండా రాముడికి అన్నీ కట్టబెడుతోంటే చూస్తూ ఊరుకుంటానా?" అని అడిగిన కైకతో "ఊరుకోవద్దు, ఉరిపోసుకో! నీచురాలా! నువ్వూ వద్దు, నీ రాజ్యమూ వద్దు. నువ్వూ, నీ కొడుకూ ఈ రాజ్యాన్ని నెత్తినపెట్టుకుని ఊరేగండి. నేను కూడా నా రామునితో వనవాసానికి వెళ్ళిపోతాను." అన్నాడు దశరథుడు.

**678. కైకకు నారచీరలు తెచ్చి ఇచ్చినది ఎవరు ?**

జ. మంథర

**679. రామునికి నారచీరలు ఇచ్చినది ఎవరు ?**

జ. కైకేయి

**680. లక్ష్మణుడు నారచీరలను ఎవరిని అడిగాడు ?**

జ. కైకేయిని

**681. సీతమ్మకు చీరలు ఇచ్చినది ఎవరు ?**

జ. కైక

**682. సీతమ్మకు చీరలస్తూ కైక ఏమన్నది ?**

జ. సీతను సమీపించింది కైక."నీకు రెండు చీరలిస్తున్నాను, తీసుకో." అని అందించింది.

**683. సీతమ్మకు నారచీర కట్టినది ఎవరు ?**

జ. మోటుగా, గరకుగా ఉన్న నారలను చూసి, వాటిని ఎలా ధరించాలో తెలియక తికమకపడుతూ రాముణ్ణి చూసింది సీత. నవ్వాడు రాముడు. సీత చేతిలోని నారలందుకున్నాడు. సీత కట్టుకున్న పట్టుచీరపైనే వాటిని చుట్టబెట్టాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**683. సీతమ్మకు నారచీర కట్టినది ఎవరు ?**

జ. మోటుగా, గరకుగా ఉన్న నారలను చూసి, వాటిని ఎలా ధరించాలో తెలియక తికమకపడుతూ రాముణ్ణి చూసింది సీత. నవ్వాడు రాముడు. సీత చేతిలోని నారలందుకున్నాడు. సీత కట్టుకున్న పట్టుచీరపైనే వాటిని చుట్టబెట్టాడు.

**684. రాజపత్నులు రాముని ఏమని వేడుకున్నారు ?**

జ. సీతారామలక్ష్మణులు నారల్లో పేదవారిగా కనిపించారు. దీనుల్లా కనిపించారు. వారు అలా కనిపించడాన్ని రాజపత్నులు తట్టుకోలేకపోయారు. గొల్లున ఏడ్చారు. పరుగున రామలక్ష్మణులను చేరుకున్నారు. "అన్నదమ్ములు మీరిద్దరూ వెళితే వెళ్ళండి, అమాయకురాలు సీతమ్మను అడవులపాల చెయ్య కండి." అన్నారు. వేడుకున్నారు.

**685. వనవాసానికి వెళ్తున్న సీతమ్మను ఆపినది ఎవరు ?**

జ. వశిష్ఠుడు

**686. వశిష్ఠుడు కైకతో ఏమన్నాడు ?**

జ. "దుర్మార్గురాలా! మహారాజును మోసగించింది చాలక, ధర్మాన్ని కాలరాస్తావా? సీతకు నారలిస్తావా? అధర్మానికి పూనుకుంటావా?" అడిగాడు.

**687. సీతమ్మకిచ్చిన నారచీరలు వెనక్కి తీసుకోమని కైకను హెచ్చరించింది ఎవరు ?**

జ. వసిష్ఠుడు

**688. వసిష్టుడు భరతుని గురించి కైకతో ఏమన్నాడు ?**

జ. "నువ్వు నన్ను కోపంగా చూసినా నీకు కొన్ని నిజాలు చెప్పక తప్పదు కైకా! ఎవరి మీది మమకారంతో ఇంత రాద్ధాంతం చేస్తున్నావో, ఆ భరతుడు కూడా నారలు ధరించి, రాముణ్ణే అనుసరిస్తాడుకాని, నిన్ను అంటిపెట్టుకుని ఉండడుగాక ఉండడు. భరతుని గురించి నీకంటే నాకే బాగా తెలుసు." అన్నాడు వసిష్ఠుడు. తాను చిన్నవాడు, తండ్రి ఇవ్వని రాజ్యం ఇది, నాకెందుకు అనుకుంటాడతను. రాజ్యపాలనకు అంగీకరించడుగాక అంగీకరించడు. అంతేకాదు కైకా! నువ్వు చేసిన దానికి నిన్ను తల్లిగా కూడ భరతుడు క్షమించడు." అన్నాడు వసిష్ఠుడు.

**689. అడవికి బయలుదేరుతూ రాముడు దశరథునితో ఏమన్నాడు ?**

జ. "వృద్ధురాలు నా తల్లిని మీకు అప్పగిస్తున్నాను. ప్రవాసంలో ఉన్న నన్ను తలచుకుంటూ ఆమె మరణించకుండా జాగ్రత్తగా చూడండి మహారాజా." సమాధానం ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియలేదు దశరథునికి.

**690. దశరథుడు సుమంత్రుడిని ఏమని ఆదేశించాడు ?**

జ. "సుమంత్రా! సీతారామలక్ష్మణులకు మంచి రథాన్ని పూన్చు. రాజ్యం పొలిమేరల్లో వారిని విడచిపెట్టి రా." అని ఆదేశించాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**691. దశరథుడు తన కోశాధికారిని ఏమని ఆదేశించాడు ?**

జ. "సీతకి పద్నాలుగు సంవత్సరాలకూ సరిపడా వస్త్రాభరణాలు సమకూర్చండి." అని ఆదేశించాడు.

**692. కౌసల్య సీతమ్మతో ఏమన్నది ?**

జ. "తల్లీ! భర్త సుఖాలు కలిగించినప్పుడు అతన్ని మన్నించడం, కలిగించలేనప్పుడు నిందించి, అత న్నుంచి తొలగిపోవడం మంచిది కాదమ్మా! శీలవంతులైన నీలాంటి వారు భర్త శ్రేయస్సుకోసం నిరంతరం పాటుపడాలి. భర్తను ఉత్తమగతిగానూ, పరమగతిగానూ భావించాలి. విధి వక్రించింది. మహారాజు కావాల్సిన నా బిడ్డ, అడవులపాలవుతు న్నాడు. అడవులపాలయ్యేవాడితో జీవితం ఏమిటని రాముణ్ణి తృణీకరించకమ్మా! మహారాజు అయినా, వనవాసి అయినా రాముడే నీ పాలిట దైవం అని భావించు. అదే నీకు రక్ష." అని చెప్పింది.

**693. సీత కౌసల్యకు ఏమని సమాధానం ఇచ్చింది ?**

జ. "తల్లి, తండ్రి, సోదరుడు స్వల్పసుఖాలను మాత్రమే కలిగిస్తారు. సర్వసుఖాలనూ కలిగించే వ్యక్తి, సర్వస్వాన్నీ అర్పించే వ్యక్తి భర్త మాత్రమే! అలాంటి భర్తను ఏ స్త్రీ గౌరవించకుండా ఉండగలదు అత్తయ్యా? నా స్వామిని నేను ఏ రకంగానూ అవమానించను. మీరు ఆ విషయంలో ఆందోళన చెందకండి." అన్నది సీత.

**694. సుమిత్ర లక్ష్మణుడితో ఏమన్నది ?**

జ. లక్ష్మణుడు. ఆశీర్వదించమని చేతులు జోడించాడామెకు. లక్ష్మణుణ్ణి దగ్గరగా తీసుకున్నది తల్లి. అతని శిరస్సు చుంబించింది."నాయనా! అన్నతో అరణ్యవాసం చేయడానికే నువ్వు జన్మించావయ్యా. అన్నను అన్నివేళలా సేవించడం నీ ధర్మం. రాముడే నీ తండ్రి అనుకో! సీతమ్మను తల్లి అనుకో! అడవినే అయోధ్య అనుకో! శుభం, వెళ్ళిరా." అన్నది సుమిత్ర.

**695. సీతారామలక్ష్మణుల కోసం రథం సిద్ధం చేసింది ఎవరు ?**

జ. సుమంత్రుడు

**696. మొదటగా రథమును ఎక్కినది ఎవరు ?**

జ. సీత

**697. వనవాసానికి బయలుదేరుతున్న సమయంలో రథం యొక్క గుర్రాలు ఎలా ప్రవర్తించాయి ?**

జ. సీత వస్త్రాభరణాలనూ, రామలక్ష్మణుల కవచాలనూ, ఆయుధాలనూ, గొడ్డలీ, గంపలనూ రథంలో చేర్చి, తర్వాత తానూ అధిరోహించి, గుర్రాలను అది లించాడు సుమంత్రుడు. చిత్రంగా గుర్రాలు మొరాయించాయి. అడుగుతీసి, అడుగు వేయలేదవి. అయోధ్యారాముణ్ణి అడవులకు చేర్చడం వాటికీ ఇష్టం లేనట్టుగా ప్రవర్తించాయి.

**698. వేగంగా వెళ్తున్న రథాన్ని ఆపమని చెప్పినది ఎవరు ?**

జ. దశరథుడు

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**699. రథంలో వెళ్తున్న రాముడితో సుమంత్రుడు ఏమన్నాడు ?**

జ. "రామా! తండ్రి నిన్ను చూడాలంటున్నాడయ్యా!" అని చెప్పాడు.

**700. రథంలో ఉన్న లక్ష్మణుడితో, సీతతో కౌసల్య ఏమన్నది ?**

జ. లక్ష్మణా అన్నను ఆగమని చెప్పు, అమ్మా సీతా! చెప్పమ్మా, నీ స్వామిని ఆగమని చెప్పు." అరిచింది కౌసల్య.

**701. రథం నడుపుతున్న సుమంత్రుడితో రాముడు ఏమన్నాడు ?**

జ. రాముడు " సుమంత్రా! రేపు పొద్దున్న నువ్వు తిరిగొచ్చాక, రథం ఎందుకు ఆపలేదని దశరథుడు అడిగితే, నాకు చక్రాల సవ్వడిలో మీ మాటలు వినపడలేదని చెప్పు. కావున రథాన్ని కదుపు " అన్నాడు. అలా ఆ రథం ముందుకి సాగిపోయింది.

**702. రథం వెనుక వస్తున్న ప్రజలను చూసి రాముడు ఏమి చేశాడు ?**

జ. రాముడు ఆ రథం నుండి దిగి, వాళ్ళతోపాటు నడవడం ప్రారంభించాడు.

**703. రాముడు వెళ్ళిపోయాడనుకున్న దశరథుడు ఎలా బాధపడ్డాడు ?**

జ. ఎక్కడా రథం కనిపించడం లేదు. పౌరులు వెనుతిరిగి వస్తున్నారు. అంటే... రాముడు సుదూరాలకు వెళ్ళిపోయాడు. నగరాన్ని దాటి వెళ్ళిపోయాడనుకున్నాడు దశరథుడు. నెత్తికొట్టుకున్నాడు. నడిబాట మీద బూడిదలో పడి పొర్లసాగాడు.

**704. దశరథుని చూసిన కౌసల్య ఏమి చేసింది ?**

జ. కౌసల్య అతన్ని వారించింది. కుడిచేయి పట్టుకుని లేవదీసింది. ఆ చేతిని తన భుజంమీద వేసుకున్నది.

**705. కైకేయి దశరథునికి ఏవిధంగా సహాయం చేయబోయింది ?**

జ. కౌసల్య కుడిచేయి పట్టుకుని లేవదీయగా, కైకేయి ఎడమచేతిని తన భుజంమీద వేసుకోబోయింది.

**706. తనను తాకబోయిన కైకని దశరథుడు ఏమన్నాడు ?**

జ. "పాపాత్మురాలా! ఇక నుండీ నువ్వు నన్ను తాకరాదు. పో! దూరంగా పో! నీ ముఖం కూడా నాకు చూపించకు." అని అన్నాడు.

**707. దశరథుడు కైకను ఏమని నిందించాడు ?**

జ. "ఛీ! అధికారం కోసం, డబ్బు కోసం ధర్మాన్ని బలిపెట్టిన నువ్వు, నాకు భార్యవి కావు. బాంధవివి అంతకన్నా కావు. అగ్నిసాక్షిగా ఆనాడు అందుకున్న నీ హస్తాన్ని, ఈనాడు ఇప్పుడు ఈ లోకంలోనూ, పరలోకంలోనూ కూడా విడిచిపెడుతున్నాను. నీ ఇష్టం, నువ్వెలా ఉండాలంటే అలా ఉండు. ఎలా బతకాలంటే అలా బతుకు. అలాగే అధర్మంగా లభించిన ఈ రాజ్యాన్ని నీ కొడుకు భరతుడు బాగున్నదనుకుంటే, దీంతో ఆనందిస్తే వాడు చేసే పరలోక క్రియలు నాకందనక్కర్లేదు." అన్నాడు దశరథుడు. దోసిలితో రాజమార్గంలోని బూడిదను తీసి, శపించినట్టుగా కైక మీదికి విసిరాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

గమనిక:-దోసిలితో రాజమార్గంలోని బూడిదను తీసి, శపించినట్టుగా కైక మీదికి విసిరాడు. స్పృహ కోల్పోయాడు. మహారాజు మళ్ళీ స్పృహ కోల్పోడంతో అతన్ని చుట్టుముట్టి పత్నులంతా దుఃఖించ సాగారు. తానిక అక్కడ ఉండడం క్షేమం కాదనుకున్నది కైక. వెళ్ళిపోయిందామె.

**708. స్పృహ వచ్చాక దశరథుని సేవకులు ఎక్కడికి తీసుకెళ్ళారు ?**

జ. సేవకులు దశరథుణ్ణి కైక మందిరానికి చేర్చారు.

**709. దశరథునకి కైక మందిరం ఎలా కనిపించింది ?**

జ. ముందుకు అడుగు వెయ్యబోతూ తలెత్తి మందిరాన్ని చూశాడు దశరథుడు. ఎప్పుడూ ప్రేమమందిరంలా కనిపించేఆ భవనం, నేడు దెయ్యాలమేడలా కనిపించింది. భయపడ్డాడు. వెనుకడుగువేశాడతను.

**710. కైక మందిరం నుంచి దశరథుడు ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. కౌసల్య మందిరానికి వెళ్ళాడు.

**711. మందిరంలో ఉన్న కౌసల్యతో దశరథుడు ఏమన్నాడు ?**

జ. "దేవీ! నా కళ్ళముందు రాముడు రథం ఎక్కి వెళ్ళిపోతున్న దృశ్యమే ఇంకా ఉంది. అదిగో రథం...రాముడడుగో...సీతాలక్ష్మణ సమేతంగా వెళ్ళిపోతున్నాడు రాముడు. ధూళిని రేపుకుంటూ రథం పరుగుదీస్తోంది. అంటే.. అంటే నేనెక్కడ ఉన్నాను దేవీ? రాచమార్గంలో ఉన్నానా? లేక నీ మందిరంలో ఉన్నానా? నీ మందిరంలో ఉంటే, నీ దగ్గరగా ఉంటే, ఏదీ దాన్ని నిజం చేస్తున్నట్టుగా నన్నొక సారి తాకు." తాకిందతన్ని కౌసల్య. బోరుమంది.

**712. సుమిత్ర కౌసల్య మందిరంలోనికి ఎప్పుడు వచ్చింది ?**

జ. కౌసల్య దశరథుని తాకిన తరువాత భార్యాభర్తలిద్దరూ ఒక్కపెట్టుగా విలపించసాగారు. అప్పుడు అక్కడకి చేరుకుంది సుమిత్ర.

**713. సుమిత్ర కౌసల్యతో ఏమన్నది ?**

జ. "అక్కా! సత్యసంధుడూ, జితేంద్రియుడూ, అప రాజితుడూ రామచంద్రుని గురించా ఈ దీనాలాపనలు? తండ్రిమాట నిలబెట్టడం కోసం అతను అడవులకు వెళ్ళాడు. అంతేగాని అవమానాలను భరించలేక వెళ్ళలేదు. తిరిగి వస్తాడమ్మా! వచ్చి ఈ జగతిని పాలిస్తాడు, చూస్తూ ఉండు." అన్నది సుమిత్ర.

**714. రథంకు దగ్గరగా వచ్చిన పౌరులతో రాముడు ఏమన్నాడు ?**

జ. "మీకెందుకీ కష్టనష్టాలు? నా మాట విని, వెనక్కి వెళ్ళిపోండి. నన్ను అభిమానించినట్టుగానే నా తమ్ముడు భరతుణ్ణి కూడా అభిమానించండి. వయసులో భరతుడు చిన్నవాడైనా మంచివాడు. రాజలక్షణాలు తెలిసిన వాడు. అందుకే తండ్రి అతన్ని యువరాజును చేయ సంకల్పించాడు. ఒక్కటి గుర్తు పెట్టుకోండి, నేనూ, నా తమ్ముళ్ళలాగే మీరూ రాజాజ్ఞను పాటించక తప్పదు."తలలు వంచి వింటున్నారే తప్పా, తలలెత్తి సమాధానం చెప్పలేదెవరూ.'

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

'ఇంకొక విజ్ఞప్తి కూడా చేస్తున్నాను, నేను అడ వుల్లో కష్టాలు పడుతున్నాననే బాధను మా తండ్రిగారు మరచిపోయే విధంగా మీరు ఆయన్ని అల రించాలి. దయచేసి వెళ్ళిపోండి." అన్నాడు రాముడు.

**715. పౌరులు రాముడితో ఏమన్నారు ?**

జ. "రామచంద్రా! నువ్వు అయోధ్యకు తిరిగి రా! నువ్వే మా రాజువి.""అవునవును, నువ్వే మా రాజువి." మరిన్ని గొంతులు వినవచ్చాయి. వెనక్కి తిరిగి చూశాడు రాముడు. ముసలితనంతో నడవలేక నడవలేక నడచి వస్తున్నారు బ్రాహ్మణులు."గొప్పగుర్రాల్లారా! చెవులుగల జంతువుల్లో మీకంటే శ్రేష్ఠులు లేరు. రాముణ్ణి అడవుల పాలు చేసేందుకు ఎందుకంత తొందర? ఆగండి! మా మొర విని, నిలిచిపోండి, మీకు నమస్కరిస్తున్నాం, మమ్మల్ని అర్థం చేసుకోండి." అంటూ బ్రాహ్మణులు చేతులు జోడించి గుర్రాలకు నమస్కరించడాన్ని రాముడు చూశాడు. పడుతూ లేస్తూ పడుతూ లేస్తూ వస్తున్న వృద్ధులు వారు. కరిగిపోయాడు.

**716. పౌరులతో మాట్లాడుతున్న సందర్భంలో రాముడు చూసిన నది ఏది ?**

జ. తమసానది

**717. సీతారామలక్ష్మణులు తమ వనవాస దీక్షలో మొదటి రోజు ఎక్కడ గడిపారు ?**

జ. మొదటిరాత్రి పవిత్ర తమసాతీరంలో గడిపారు.

**718. తమసానది తీరంలో రాముడు లక్ష్మణుడితో ఏమన్నాడు ?**

జ. "తండ్రిగారు ఎలా ఉన్నారో? ఏ స్థితిలో ఉన్నారో? వారిని తలచుకుంటే దుఃఖం ముంచుకొస్తోంది. అమ్మ ఎలా ఉందో? ఎందుకో గుండె ఝల్లుమంటోంది. మనకోసం ఏడ్చిఏడ్చి వాళ్ళిద్దరూ కళ్ళు పోగొట్టుకుంటారేమోనని భయంగా ఉంది." "ఊరుకో అన్నయ్యా! ధైర్యం చిక్కబట్టుకో" చెప్పాడు లక్ష్మణుడు.

**719. వనవాస ప్రయాణంలో రాముడు మొదటి రోజు రాత్రి తీసుకున్న ఆహారం ఏమిటి ?**

జ. కేవలం నీటిని మాత్రమే తీసుకున్నాడు.

**720. సీతారాములు వనవాసములో మొదటి రోజురాత్రి ఎక్కడ పడుకున్నారు ?**

జ. ఎండుటాకులు ఏరి తెచ్చి, పరచి పడకలు ఏర్పాటు చేశారు లక్ష్మణ సుమంత్రులు. "బాగా అలసిపోయారు, వదినా, నువ్వూ పడుకోండన్నయ్యా" చెప్పాడు లక్ష్మణుడు. పడుకున్నారు. ఇలా పడుకున్నారో లేదో అలా గాఢనిద్రలోకి జారుకున్నారు సీతారాములు

**721. నిదుర మేల్కొన్న రాముడు లక్ష్మణుడితో ఏమన్నాడు ?**

జ. "ఆ పౌరులను చూస్తోంటే బాధగా వుంది లక్ష్మణా! తిండి లేదు, నీరు లేదు, నిద్రపోతున్నారంతే." తట్టుకోలేనట్టుగా తల పట్టుకున్నాడు రాముడు."వనవాసం చేయాల్సింది నేను, మీరు కాదు, వద్దు అని ఎంత చెప్పినా వినడం లేదు. ఇంకా చెబితే ప్రాణత్యాగం చేస్తారేమోనని భయంగా ఉంది. మనతో వారు కష్టాలు కొనితెచ్చుకోవడం భరించలేను లక్ష్మణా, భరించలేను." అని అన్నాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**722. రాముడు సుమంత్రునికి ఇచ్చిన సూచన ఏమిటి ?**

జ. ."ఇప్పుడీ రథాన్ని మెల్లగా ఎలాంటి శబ్దమూ లేకుండా అవతలి ఒడ్డుకు చేర్చు." అన్నాడు సుమంత్రునితో. అలాగేనంటూ గుర్రాలను పువ్వుల మీదా, మేఘాల మీదా నడిపించినట్టుగా నడిపించి, నది అవతలి ఒడ్డుకు చేర్చాడు సుమంత్రుడు. కిందకి దిగారంతా."సుమంత్రా! ఇప్పుడీ రథంతో నువ్వు మళ్ళీ ఆ గట్టుకి వెళ్ళిపో! వెళ్ళిపోయి, అయోధ్యకు దారితీసే దారిలో ఇసుకలో కొంత దూరం ప్రయాణించు. రథచక్రాల ముద్రలు ఇసుకలో బలంగా పడాలి. పడేట్టుగా ప్రయత్నించు. తర్వాత ఏం చేస్తావంటే ముద్రలు పడని నేలమీద రథాన్ని నడిపి, మళ్ళీ ఈ గట్టుకురా!" చెప్పాడు రాముడు.

**723. సీత రాముడిని ఏమని ప్రశ్నించింది ?**

జ. "ఇదంతా ఏమిటి స్వామీ? మంత్రిగారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు?""ఎందుకంటే. .రేపు నిద్రనుంచి మేల్కొన్న జనం మనకోసం చూస్తారు. కనిపించం. అయో ధ్యకు దారితీసే దారిలో రథచక్రాల ముద్రలు గమనించి, మనం అయోధ్యకు వెళ్ళిపోయామనుకుంటారు. దాంతో ఆనందంగా వారంతా అయోధ్యకు చేరుకుంటారు. నాకు కావాల్సింది అదే!" అన్నాడు రాముడు."బాగుంది" అని సన్నగా నవ్వుకున్నదామె.

**724. రాముడు కనిపించకపోయేసరికి పౌరులుఎటు వైపు వెళ్లారు ?**

జ." ఏడి రాముడు ఏడి రాముడు " అని, రాముడి రథచక్రాల గాడిని బట్టి వెళదామని అందరూ బయలుదేరారు. కొంతదూరం వెళ్ళాక రథ చక్రాలు ఆగిపోయాయి. ఇంక చేసేది ఏమి లేక బాధపడుతూ అయోధ్యకి వెళ్ళారు.

**725. రాముడు రాలేదు అని తెలుసుకున్న ప్రజలు ఏవిధంగా ప్రవర్తించారు ?**

జ. "కన్నబిడ్డల్లాంటివాళ్ళం, మమ్మల్ని మోసం చేస్తావా? మమ్మల్ని వదలి వెళ్ళిపోతావా?" అంటూ రాళ్ళకేసి తలలు బాదుకున్నారు పౌరులు. విలపించసాగారు. ముసలి బ్రాహ్మణులు స్పృహ తప్పి పడిపోయారు.

**726. రాముడు దారి మధ్యలోని జానపదులతో ఏమన్నాడు ?**

జ. "అమ్మలారా! అయ్యలారా! నన్ను మీరెంతగా ప్రేమిస్తున్నారో, మీ బాధను చూస్తోంటే నాకు తెలుస్తోంది. నేను తండ్రి మాటకు కట్టుబడ్డట్టుగానే మీరు కూడా మీ మీ కార్యకలాపాలకు కట్టుబడి ఉండండి. వాటిని నిరాటంకంగా కొనసాగించండి. ఎవరి పనుల్లో వారుండండి. అలా ఉంటేనే అందం, ఆనందం." అని అన్నాడు.

**727. జానపదులను దాటాక రథం ఏ నదిని దాటింది ?**

జ. వేదశృతి అనే నది

**728. దక్షిణదిశగా ఉన్న ఆశ్రమం ఏది ?**

జ. అగస్త్యాశ్రమం

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

729. దక్షిణదిశగా ఉన్న నది ఏది ?
జ. గోమతి నది
730. కోసల దేశపు దక్షిణ తీరమునకు సరిహద్దు ఏది ?
జ. స్యందికానదీతీరం
731. ఆగిన రథంలోంచి దిగిన రాముడు అయోధ్యకు ఏమని నమస్కరించాడు ?
జ. "ఇక్ష్వాకువంశానికి చెందిన ఎందరో మహాత్ములు పాలించిన ఓ నగరమా!నా వనవాసదీక్షను ఆశీర్వదించు. సీతాలక్ష్మణులతో నేను మళ్ళీ తిరిగొచ్చి నిన్నుచూసే అదృష్టాన్ని నాకు ప్రసాదించు." అన్నాడు రాముడు. దుఃఖం ఎగదన్నడంతో కన్నీరుపెట్టుకుని దగ్గుతూ రథచక్రాన్ని ఆనుకున్నాడు.
732. రాముడు రథం ఎక్కాక వారు ఏ నదీతీరాన్ని చేరుకున్నారు ?
జ. గంగానదీతీరం
733. గంగానదినిన దాటాక చేరుకున్న ప్రదేశం ఏది ?
జ. శృంగిబేరపురము
734. సీతారామలక్ష్మణులు ఏ చెట్టు కింద కూర్చున్నారు ?
జ. ఇంగుదీ(గార) వృక్షం యొక్క నీడలో అందరూ కూర్చున్నారు.
735. రాముడు గంగను గురించి ఏమన్నాడు ?
జ. రాముడు సీతాలక్ష్మణులసహా రథాన్ని దిగి నిల్చున్నాడు. గంగను తనవితీరా చూడసాగాడు. దివ్యలోకంలో నారాయణుని పాదాల్లో జన్మించింది. పరమశివుని జటల్లోంచి పొంగి ప్రవహించింది. భాగీరథి అయింది. ఎందరినో పావనులను చేస్తూ తాను ప్రవహించిన ప్రదేశమంతా సస్యశ్యామలం చేస్తున్న నదీమతల్లి గంగను గుండెలుఉప్పొంగగా చూసి ఆనందించాడు రాముడు. సుడులు తిరుగుతూ గంగ, ఎత్తుల నుండి కిందికి జారుతూ ఘోషిస్తూ గంగ, గంభీరంగా గంగ, నిదానంగా నిలిచి పారుతూ గంగ, ఎన్ని కళలో, ఎన్నెన్ని రూపాలో ఈ తల్లికి అనుకున్నాడు రాముడు. చేతులు జోడించి నమస్కరించాడు. సీతాలక్ష్మణ సుమంత్రులు కూడా గంగను చూసి తలలు వంచి నమస్కరించారు.
736. శృంగిబేరపురములో రామునికి ఆహ్వానం పలికినది ఎవరు ?
జ. గుహుడు
737. గుహుడు ఎవరు ?
జ. రాముని మిత్రుడు. శృంగిబేరపురము అధిపతి.
738. గుహుడు రాముడితో ఏమన్నాడు ?
జ. " రామా! ఇది కూడా నీ రాజ్యమే, ఇది కూడా నీ అయోధ్య అనే అనుకో. నీకోసమని రకరకాల పదార్థాలు, అన్నరాసులు తీసుకొచ్చాను, తీసుకో రామా " అన్నాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**739. రాముడు గుహుడితో ఏమన్నాడు ?**

జ. రాముడు " గుహా! మా అమ్మకి ఇచ్చిన మాట ప్రకారం నేను ఇవన్నీ తినకూడదు. కాని నువ్వు నాకోసం పరిగెత్తుకుంటూ వచ్చి, ప్రేమతో ఈ రాజ్యం కూడా అయోధ్యే అన్నావు కదా, అప్పుడే నా కడుపు నిండిపోయింది. మా నాన్నగారికి ఈ గుర్రాలంటే చాలా ప్రీతి, అవి మమ్మల్ని ఇంత దూరం తీసుకొచ్చి అలసిపోయాయి, వాటికి కావలసిన గడ్డి, మొదలైనవి ఇవ్వు " అన్నాడు.

**740. ఆరోజు రాత్రి రాముడు తీసుకున్న ఆహారం ఏమిటి ?**

జ. రాముడు ఉపాసన ముగిసే వేళకి లక్ష్మణుడు పళ్ళూ, నీళ్ళతో ఎదురుగా నిలిచాడు. వాటిని స్వీకరించాడు రాముడు. కడుపు నింపుకున్నాడు.

**741. గుహుడు లక్ష్మణుడితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! నేనూ నా వాళ్ళూ రాముడిపై ఈగ కూడా వాలనీయం. చూశావుగా మా ధనుస్సులూ, ఆయుధాలూ. అధైర్యపడకు. పో! నువ్వెళ్ళి నిద్రపో." అని అన్నాడు.

**742. గుహుడి మాటలకు లక్ష్మణుడు ఏమన్నాడు ?**

జ. "నువ్వు కాపలాగా ఉంటే తిరుగేముంది మిత్రమా? కాకపోతే దేవదానవులు కలిసొచ్చినా ఓడించలేని జగదేకవీరుడు, మా శ్రీరాముడు ఇలా కటికనేల మీద పడుకోవడాన్ని చూస్తుంటే తట్టుకోలేకపోతున్నాను. ఈ బాధతో నిద్రేం పోతాను చెప్పు? నిద్రేం పడుతుంది?" అన్నాడు లక్ష్మణుడు. కన్నీరు పెట్టుకున్నాడు.

**743. గంగా నదిని దాటడానికి గుహుడు ఏమి సిద్ధం చేశాడు ?**

జ. గంగా నదిని దాటడానికి గుహుడు ఓ చిన్న నావను ఏర్పాటు చేశాడు.

**744. గంగానది దాటడానికి ముందు రాముడు సుమంత్రునితో ఏమన్నాడు ?**

జ. "మాతో పాటు నువ్వు కూడా చాలా దూరం ప్రయాణం చేశావు. అలసిపోయావు. నీ మేలు మరచిపోలేనిది." అన్నాడు రాముడు."ఇక మేము కాలినడకన వెళ్ళిపోతాం. మరోలా అనుకోకు, రథం తీసుకుని నువ్వు అయోధ్యకు వెళ్ళిపో." అన్నాడు రాముడు.

**745. సుమంత్రుడు రాముడికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "నాకు వేరే దారి లేదా రామయ్యా? నేను అయోధ్య వెళ్ళక తప్పదా? ఆ పాపాత్మురాలు కైకను సేవించక తప్పదా? ఇంతేనా, ఇంతేనా నా బతుకు? ఇదేంటి రామయ్యా, ఇలా ముగిసిపోతోంది నా జీవితం? అంతా అయోమయంగా ఉందయ్యా, నాకేమీ అర్థం కావట్లేదు.' 'తల పట్టుకున్నాడు సుమంత్రుడు."నేను నీతో పాటు ఉండే అవకాశం లేదా? నాకు నీ సాన్నిధ్యం అందదా?" అడిగాడు. రాముణ్ణి కౌగిలించుకుని భోరుమన్నాడు.

**746. రాముడి కోసం మర్రి పాలు తీసుకు వచ్చినది ఎవరు ?**

జ. గుహుడు

అమరనద్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

747. రాముడు మర్రిపాలను ఎందుకు తీసుకుని రమ్మన్నాడు ?

జ. తలపైన పోసుకుని జుట్టును జటలుగా కట్టుకోవటంకోసం తెమ్మన్నాడు.

గమనిక:- ఆ మర్రిపాలని తన తల మీద, లక్ష్మణుడి తల మీద పొయ్యమన్నాడు. మర్రిపాలు పోశాక జిగురుతో ఉన్న ఆ జుట్టుని జటల కింద కట్టేసుకున్నాడు.

సీతారామలక్ష్మణులు గంగని దాటి ఆవలి ఒడ్డుకి వెళ్ళారు. అక్కడినుంచి అలా కొంత దూరం వెళ్ళాక చీకటి పడేసరికి వాళ్ళందరూ ఒక చెట్టు కింద విడిది చేశారు.

748. రామలక్ష్మణులు పడుకోబోయే ముందు ఏమి మాట్లాడుకున్నారు ?

జ. "నాకెందుకో భయంగా ఉంది లక్ష్మణా! కైక ఎంతకైనా తెగిస్తుంది. నా మీది కోపంతో నా తల్లినీ, నీ తల్లిని కూడా ఆమె అంతమొందించే అవ కాశాలు లేకపోలేదు. నాతో పాటు నీకెందుకయ్యా ఈ బాధలు? అందుకని ఓ పని చెయ్యి." "చెప్పన్నయ్యా" "నువ్వు ఇటునుంచి ఇటే అయోధ్యకు వెళ్ళిపో! నీ తల్లిని కాపాడుకో! అలాగే నా తల్లిని రక్షించమని నేను బతిమలాడినట్టుగా భరతునికి చెప్పు." కన్నీరు పెట్టుకున్నాడు రాముడు.

గమనిక :- సూర్యోదయం అయింది. సీతారామలక్ష్మణులు ప్రయాణించి గంగా యమునలు ప్రవహించే ప్రాంతానికి చేరుకున్నారు.

749. ప్రయాగ వద్ద సీతారామలక్ష్మణులు చూసిన ఆశ్రమం ఎవరిది ?

జ. భరద్వాజ మహర్షి

750. భరద్వాజ మహర్షి ఎవరు ?

జ. సప్త ఋషులలో ఒకరు.

751. భరద్వాజ మహర్షి తండ్రి ఎవరు ?

దేవగురువు బృహస్పతి కుమారుడు.

752. భరద్వాజ మహర్షి తల్లి ఎవరు ?

జ. మమత

753. రాముడు భరద్వాజ మహర్షిని ఏమని అడిగాడు ?

జ. తాము ఉండటానికి సరియైన ప్రదేశమును చూపించమన్నాడు.

754. భరద్వాజమహర్షి సూచించిన ప్రదేశం ఏది ?

జ. చిత్రకూట పర్వతం

755. చిత్రకూట పర్వతం ఎక్కడ ఉంది ?

జ. మాల్యవతీ తీరంలో చిత్రకూట పర్వతం ఉంది.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

756. సీత యమునా నదిని స్మరించి ఏమన్నది ?

జ. యమునానీటిని దోసిలిపట్టి తీసుకుంది సీత. కళ్ళ కద్దుకుంది. "తల్లీ! మా వనవాసం సఫలమై, మేము క్షేమంగా మరలేటట్టు అనుగ్రహించు. మేము మరలే శుభసమయంలో నీకు నూరు సురాభాండాలు సమర్పిస్తాను. బ్రాహ్మణులకు వేయి గోవులు దానం చేస్తాను." అన్నది. దోసిట్లోని నీటిని నదిలోకి జారవిడిచింది.

757. యమునా నదిని దాటాక కనిపించే మర్రి చెట్టు పేరు ఏమిటి ?

జ. శ్యామము

758. సీత శ్యామ వృక్షానికి ఏమని మ్రొక్కింది ?

జ. "వృక్షరాజా! నా మొక్కును స్వీకరించు. మా వనవాసం క్షేమంగా గడిచేట్టుగా ఆశీర్వదించు. వనవాసానంతరం కౌసల్యా, సుమిత్రాదేవులను దర్శించ గలిగే భాగ్యాన్ని ప్రసాదించు." అని ప్రార్థించింది.

759. సీత దారి మధ్యలో రాముడిని ఏమి అడిగింది ?

జ. దారిలో రకరకాల చెట్లనూ, పువ్వులనూ, లతలనూ చూసి ముచ్చటపడసాగింది సీత. ఏ చెట్టు ఎందుకు పనికి వస్తుందో, ఏ పువ్వు దేనికి అలంకారమో, ఏ లత వినియోగం ఆరోగ్యకరమో అన్నీ రాముణ్ణి అడిగి తెలుసుకున్నది సీత.

760. మర్రి చెట్టు నుంచి ముందుకెళితే కనిపించే వనం పేరు ఏమిటి ?

జ. నీలము

761. చిత్రకూట పర్వతం వద్ద ఉన్న ఆశ్రమం ఎవరిది ?

జ. వాల్మీకి మహర్షి

762. వాల్మీకి మహర్షి రాముడితో ఏమన్నాడు ?

జ. "ఈ ప్రాంతం మీకు అన్ని రకాలుగా అను వుగా ఉంటుంది. హాయిగా ఇక్కడ నివసించండి. మీకు మా సహాయసహకారాలు అందించే భాగ్యాన్ని కూడా మాకు కలుగజేయండి." వేడుకున్నాడు వాల్మీకి.

763. సీతారామలక్ష్మణులు పర్ణశాల ఎక్కడ నిర్మించారు ?

జ. పర్ణశాల చిత్రకూట పర్వతాలమీద నిర్మించారు.

764. సుమంత్రుడు ఎక్కడ ఉన్నాడు ?

జ. సీతారామలక్ష్మణులు గంగను దాటి వెళ్ళిపోయినా కొన్నాళ్ళు శృంగిబేరపురంలో గుహుని ఆతిథ్యంలో ఉన్నాడు సుమంత్రుడు.

765. సుమంత్రుడు అయోధ్యకు వెళ్ళటానికి ఎందుకు ఇష్టపడలేదు ?

జ. అయోధ్యకు తిరిగివెళ్ళిపోయేందుకు తొందరపడలేదతను. రామవనవాసం గురించి ఆలోచిస్తూ గడిపాడక్కడ. ఏమో! ఎవరికి తెలుసు? అడుగడుగునా వదినగారి కష్టాలు



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

గమనించి లక్ష్మణుడు కన్నీరు పెట్టుకుంటే... వెనక్కి వెళ్ళిపోదాం అన్నయ్యా అని రాముణ్ణి వేడుకుంటే... సీతాలక్ష్మణుల మీది ప్రేమతో రాముడు వెను తిరిగితే... తాను ఈ ఒడ్డున లేకపోతే ఎలా? అనుకుంటూ సుమంత్రుడు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ గంగ ఒడ్డున రథంతో సిద్ధంగా ఉండి, వారి కోసం ఎదురుచూడసాగాడు.

**766. గంగ అవతలి ఒడ్డున ఉన్న సుమంత్రుడిని పిలిచినది ఎవరు ?**

జ. గుహుడు

**767. సుమంత్రుడు గుహునితో ఏమన్నాడు ?**

జ. ."రామయ్య వస్తాడేమో! వచ్చే వేళకు నేనిక్కడ లేకపోతే ఎలా చెప్పు? అందుకే అటుగా చూస్తున్నాను, అప్పుడే ఇంతగా చీకటి పడిందా?" చుట్టూ చూశాడు సుమంత్రుడు.

**768. సుమంత్రుడు అయోధ్యకు ఎప్పుడు వెళ్ళాడు ?**

జ. రాముడి కోసం ఎదురుచూసి మూడరోజుల తరువాత అయోధ్యకు వెళ్ళాడు.

**769. సుమంత్రుడిని నగరప్రజలు ఏమని అడిగారు ?**

జ. ఏమయ్యా! మా రామయ్య ఏడీ? రామయ్యను ఏం చేశావు? ఎక్కడ వదలిపెట్టావు? అని అడిగారు.

**770. సుమంత్రుడు నగరప్రజలకు ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "గంగను దాటి ఆవలిగట్టుకు చేరుకున్నాడు రామయ్య. అక్కణ్ణుంచి ఎక్కడికి వెళ్ళాడో తెలియదు. నన్ను అయోధ్యకు వెళ్ళిపొమ్మన్నాడు, రామాజ్ఞకు కట్టుబడివచ్చేశాను." అన్నాడు సుమంత్రుడు.

**771. సుమంత్రుడు వచ్చేటప్పటికి దశరథుడు ఏ పరిస్థితుల్లో ఉన్నాడు ?**

జ. దుమ్ము కొట్టుకుపోయి ఉన్నాడు దశరథుడు. శిరస్సు నిలవడం లేదు. వేలాడిపోతోంది. కన్నీరు కారుస్తూ ప్రయాస మీద తలెత్తి, సుమంత్రుణ్ణి చూశాడు దశరథుడు.

**772. దశరథుడు సుమంత్రునితో ఏమన్నాడు ?**

జ. "సీతారామలక్ష్మణులు అడవుల్లో ప్రవేశించడాన్ని నువ్వు చూశావు, ధన్యుడివి సుమంత్రా! నువ్వు ధన్యుడివి." అన్నాడు.

**773. దశరథుడు సుమంత్రుని చూసి ఏమి చేశాడు ?**

జ. నా రాముడు ఏ చెట్టుకింద పడుకున్నాడు? సీతాలక్ష్మణులసహా ఏం తిన్నాడు? ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు? నాకేమయినా చెప్పమన్నాడా? ఆ మాటలు చెప్పు, ఆనందిస్తాను." అన్నాడు. దశరథుడు తాను మహారాజుని అన్న సంగతి మరచిపోయాడు. ప్రార్థిస్తున్నట్టుగా సుమంత్రునికి చేతులు జోడించి నమస్కరించాడతను.

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**774. సుమంత్రుడు దశరథునితో ఏమన్నాడు ?**

జ. "మీ పాదాలను పట్టుకుని తన మారుగా నన్ను నమస్కరించమన్నాడు రాముడు." అన్నాడు సుమంత్రుడు. లేచి నిల్చున్నాడు. రాజపత్నులందరికీ చేతులు జోడించి నమస్కరించాడు.' 'మీ అందరికీ నమస్కారాలని చెప్పమన్నాడు." అన్నాడు.

**775. సుమంత్రుడు కౌసల్యతో ఏమన్నాడు ?**

జ. "తల్లీ! మిమ్మల్ని ఎప్పటిలాగానే ఉండ మన్నాడు రాముడు. మీ పనులన్నీ చక్కదిద్దుకోమన్నాడు. అగ్నిహోత్రాల్ని రక్షిస్తూ, రాజుని దేవునిలా సేవించమన్నాడు. కైకమ్మగారిని మాటలతో కష్టపెట్టొద్దన్నాడు. భరతుడు రాజు అనే మాటను మరచి ప్రవర్తించవద్దన్నాడు."కౌసల్య దుఃఖిస్తూ కుప్పకూలిపోయింది.

**776. లక్ష్మణుడు దశరథుని అనిన మాటలు ఏవి ?**

జ. ."లక్ష్మణుడు ఏమన్నాడు? దాచకు సుమంత్రా! నాకు అన్నీ అంతా చెప్పు." అడిగాడు దశరథుడు."కైక కోరిక మేరకే కదా, రామునికి ఇంతటి అన్యాయం చేశాడు రాజు. అందుకని, ముద్దుల భార్యకు వరాలిచ్చేటప్పుడు ముందు వెనుకలు చూసుకోమని మీకు చెప్పమన్నాడు. చూసుకోకపోతే ఇదిగో ఇలాగే అందరూ దుఃఖించాల్సి వస్తుందని చెప్పమన్నాడు. ఈసారి మళ్ళీ వరాలు ఇచ్చి నప్పుడు వివరాలు అడిగి తెలుసుకోమన్నాడు. లేకపోతే జరిగిన అనర్థాలకు మహారాజే కారకుడు అవుతాడని, అందుకు అతనే శిక్షార్హుడని పదే పదే చెప్పమన్నాడు." చెప్పాడు సుమంత్రుడు.ఆ మాటలకి నెత్తికొట్టుకున్నాడు దశరథుడు."ఇంతటి ఘోరానికి కారణమైన మీరంటే తనకి భయం లేదని చెప్పమన్నాడు. మీరు తన తండ్రి అయినందుకు సిగ్గుపడుతున్నానని చెప్పమన్నాడు. ఇకపై తల్లీ తండ్రీ గురువూ బంధువూ అందరూ అంతా తనకి రాముడనే చెప్పమన్నాడు." అన్నాడు సుమంత్రుడు.

**777. దశరథుడు సుమంత్రుడిని ఏమని అడిగాడు ?**

జ. సుమంత్రా! నాకో చిన్న సాయం చేసిపెడతావా?""చెప్పండి మహారాజా""రాముడు ఇంకా దూరం పోకముందే నన్ను అతని దగ్గరకు చేర్చు. లేదూ, రాజ్యంలో ఇంకా నా మాట చెల్లుబాటు అవుతున్నట్టయితే, వెళ్ళి, రాముణ్ణి వెంటనే వెనక్కి తీసుకుని రా! నా జీవనజ్యోతి, నా ఆశాదీపం రాముడు లేకుండా నేను బతకలేనయ్యా, క్షణం కూడా బతకలేను." అన్నాడు దశరథుడు.

**778. కౌసల్య సుమంత్రుడిని ఏమని అడిగింది ?**

జ. "సుమంత్రా! నీకు చేతులెత్తి దండం పెడతాను, నన్ను నా పిల్లల దగ్గరకి తీసుకుని పో! నువ్వు వచ్చిన రథం అలాగే ఉన్నది కదా, పద, ఇక్కణ్ణుంచి వెళ్ళి పోదాం. సీతారామలక్ష్మణులు లేని ఈ అయోధ్యలో నేనుండలేనయ్యా, ఉండలేను." అని అన్నది.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**779. కౌసల్య తన కోపాన్ని దశరథునిపై ఏవిధంగా చూపించింది ?**

జ. కౌసల్య గుండెమంటా, బాధా చల్లారడం లేదు. పైగా మరింత పెరుగుతోంది. కోపంగా దశరథుణ్ణి చూసిందామె. తెప్పరిల్లి సేదదీరుతున్నాడు దశరథుడు. నీరు తాగుతున్నాడు. చూసి సహించలేకపోయిందామె. బలాన్నంతా కూడదీసుకుని, తాగుతున్న నీటిని విసిరిగొట్టింది. దశరథుని చేతిలోని నీటిపాత్ర తుళ్ళి అంతదూరంలో పడింది. ఆశ్చర్యంగా చూశారంతా.

**780. కౌసల్య దశరథుని ఏమని అడిగింది ?**

జ. "నేను మాటంటే మాటే! మాట మీద నిలబడ తాను, మాట తప్పనంటూ కైకకి రాజ్యాన్ని కట్టబెట్టి, నా కడుపు కొట్టావు కదయ్యా! నేనేం పాపం చేశాను, నా పిల్లల్ని నా నుండి దూరం చేశావు?" దశరథుణ్ణి అడిగింది కౌసల్య. పిల్లలతో అడవులకు పోదామంటే, నువ్వు బతికి ఉన్నావు. నువ్వు బతికి ఉండగా నేనెలా పోతాను, పోలేను. అది ధర్మం కూడా కాదు. ఇటు నిన్ను వదులుకోలేను, అటు పిల్లల్ని వదులుకోలేను, నేనెలా బతకాలయ్యా? నన్నెలా బతకమంటావు?" దశరథుని ముఖంలో ముఖం పెట్టి, గట్టిగా అరిచింది కౌసల్య.

**781. దశరథుడు తన మనసులో ఏమనకున్నాడు ?**

జ. దశరథుడు. ఏ జన్మలో ఏ పాపం చేశానో అనుకున్నాడు. లీలగా ఏదో గుర్తొచ్చింది. బాణం దెబ్బకి విలవిల్లాడుతున్న ముని కుమారుడు కనిపించాడు. ఆ! అవును! ఏ జన్మలోనో కాదు, ఈ జన్మలోనే పాపం చేశాననుకున్నాడు దశరథుడు. గొల్లుమన్నాడు.

**782. కౌసల్య దశరథుని ఎందుకు క్షమాపణ కోరింది ?**

జ. దశరథుడు కౌసల్య పాదాలను పట్టుకోబోగా దశరథుణ్ణి వెనక్కి నెట్టి, కాళ్ళను ముందుకు లాక్కుంది కౌసల్య. నోరు నొక్కుకుని రోదించింది. కాస్సేపటికి చేతులు జోడించి నమస్కరిస్తూ, దశరథుని ఒడిలో వాలిపోయిందామె. మరింతగా కన్నీరుపెట్టుకుంది. "రాముడు అరణ్యాలకు వెళ్ళిపోయి అయిదురోజులయిందయ్యా! ఈ అయిదురోజులూ అయిదుయుగాలనిపించాయి. బాధను తట్టుకోలేక, కట్టుకున్న భర్తవని, మహారాజవని కూడా చూడక నిన్ను నానా మాటలూ అన్నాను. తప్పునాదయ్యా! నువ్వు నన్ను క్షమించాలి." అన్నది కౌసల్య. దశరథుని పాదాల మీద వాలిపోయింది.

**783. దశరథుడు తన యవ్వనంలో చేసిన తప్పు ఏమిటి ?**

జ. దశరథుడు అడవిలో వేటాడుతూ శబ్ధవేధీ విద్య ద్వారా ఏనుగు అనుకుని బాణప్రయోగం చేయగా అది ఒక ముని కుమారునికి తగిలి అతను మరణించటం జరిగింది.

గమనిక :- బాణం తగిలి చనిపోయినది
శ్రావణకుమారుడు

**784. శబ్ధవేధీ విద్య అంటే ఏమిటి ?**

జ. శబ్దం వచ్చిన చోటును గురిపెట్టి కొట్టగల విద్యను శబ్దవేధి అంటారు

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**785. ముని కుమారుడు దశరథుని ఏమని అడిగాడు ?**

జ. నేను ముని కుమారుడిని, తపస్సు చేసుకుంటున్నాను, తల్లిదండ్రులని పోషించుకుంటున్నాను. ఇటువంటి నన్ను నిష్కారణంగా బాణం పెట్టి ఎందుకు కొట్టావు అని అడిగాడు.

**786. దశరథుడు ముని కుమారునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. నేను, నిన్ను కొట్టాలని కొట్టలేదు, నీరు తాగుతున్న శబ్దానికి ఏనుగనుకుని బాణం విడిచిపెట్టాను. నా దురదృష్టం ఆ బాణం నీకు తగిలింది అని చెప్పాడు.

**787. ముని కుమారుడు దశరథునితో ఏమన్నాడు ?**

జ. ముని కుమారుడు నన్ను చూసి, నువ్వు భయపడమాకు, నీకు బ్రహ్మహత్యా దోషం లేదు, ఎందుకంటే నా తండ్రి వైశ్యుడు, నా తల్లి శూద్ర స్త్రీ, కాబట్టి శపించే అధికారం నాకు లేదు. కాని నా తల్లిదండ్రులిద్దరూ అంధులు, అరణ్యంలో కూర్చుని ఉన్నారు. రోజూ నేను గ్రంధ పఠనం చేస్తే, అవి వింటూ ఉంటారు. నేనే వారికి ఆహారం, నీరు తీసుకెళుతుంటాను. ఇప్పుడు వాళ్ళు మహా దాహంతో ఉన్నారు, అందుకనే నేను ఇక్కడికి వచ్చాను. నువ్వు ఈ నీళ్ళు పట్టుకెళ్ళి నా తల్లిదండ్రులకు ఇవ్వు. ఈ బాణపు ములుకు నాలో ఉన్నందున నేను ఈ బాధ తట్టుకోలేకపోతున్నాను, కనుక నువ్వు ఈ బాణం తీసెయ్యి అన్నాడు.

**788. ముని కుమారుని మాటలు విని దశరథుడు ఏమి చేశాడు ?**

జ. బాణం తీసేస్తే అతను చనిపోతాడు, తీయకపోతే అతను ఆ బాధ తట్టుకోలేకపోతున్నాడు, అందుకని అతను బాధ పడడం ఇష్టం లేక బాణం తీసేశాడు. ఆ పిల్లవాడు వెంటనే మరణించాడు.

**789. ముని కుమారుడు మరణించాక దశరథుడు ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. నీటి కుండ పట్టుకొని అతని తల్లిదండ్రుల దగ్గరికి వెళ్ళాడు.

**790. దశరథుని అడుగుల శబ్దం విన్న ముని కుమారుని తల్లిదండ్రులు ఏమన్నారు ?**

జ. ముని కుమారుని తల్లిదండ్రులు వచ్చినది తమ కుమారుడు అని అనుకొని "నాయనా ఇంతసేపు ఎక్కడికి వెళ్ళావు, మీ అమ్మ నీ కోసం బెంగ పెట్టుకుంది." అని ఆ ముని కుమారుడి తండ్రి అడిగాడు.

**791. దశరథుడు మునికుమారుని తల్లితండ్రులతో ఏమని చెప్పాడు ?**

జ. ముని కుమారుడి తండ్రి అడిగితే దశరథుడు జరిగింది చెప్పాడు. నా వల్ల పొరపాటు జరిగింది, మీ కుమారుడిని నేనే సంహరించాను అని చెప్పాడు.

**792. ముని కుమారుని తండ్రి దశరథుని ఏమని శపించాడు ?**

జ. "నేను ఎలాగైతే ఇప్పుడు నా కుమారుడి మీద పడి 'హా! కుమారా, హా! కుమారా' అని పుత్రశోకంతో ప్రాణాలు విడిచిపెడుతున్నానో, నువ్వు కూడా అలాగే ఏడుస్తూ 'హా! కుమారా' అంటూ ప్రాణాలు విడిచిపెడతావు" అని శపించాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

793. ముని కుమారుడిని స్వర్గానికి తీసుకెళ్ళింది ఎవరు ?

జ. ఇంద్రుడు

794. ముని కుమారున్ని ఇంద్రుడు స్వర్గానికి ఎందుకు తీసుకువెళ్ళాడు ?

జ. ముని కుమారుడు తల్లిదండ్రులకి చేసిన సేవకి మెచ్చి ఇంద్రుడు స్వర్గానికి తీసుకువెళ్ళాడు.

గమనిక :- ఇంద్రుడు ముని కుమారుడిని తన రథంలో తీసుకెళ్ళాడు. ఆ పిల్లవాడిని విడిచి ఉండలేక ఆ వృద్ధ దంపతులు ఇద్దరూ ప్రాణాలు విడిచిపెట్టారు.

795. దశరథుడు వేటిడిన ప్రదేశం ఏది ?

జ. సరయూ నదీ ప్రాంతం.

796. ముని కుమారుని సంఘటన విన్న కౌసల్య ఏమన్నది ?

జ. "ఎంతటివారికైనా శాపఫలం తప్పదు మహారాజా! తప్పదు, ఊరుకోండి." అన్నది కౌసల్య.

797. దశరథుడు కౌసల్యతో ఏమన్నాడు ?

జ. "ఎందుకూ పనికిరాని కొడుకుని కూడా ఏ తండ్రీ వదులుకోడు. అలాంటిది మహాజ్ఞాని నా రాముణ్ణి నేను వదులుకున్నాను. అడిగిందే తడవుగా అడ వులకు వెళ్ళిపోయాడు రాముడు. నా కొడుకు పురు షోత్తముడు. నేను హీనుణ్ణి. హీనాతిహీనుణ్ణి. నాకు జీవించే హక్కు లేదు." విలవిల్లాడాడు దశరథుడు.

798. దశరథుడు ఎలా మరణించాడు ?

జ. నేను చేసిన పాపం నన్ను వెంటాడింది. అని కౌసల్యతో అంటూ నా చెవులు కూడా వినపడడంలేదు. నా కళ్ళు కనబడడం లేదు. నాకు జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంది. అంతా భ్రాంతిలాగ ఉంది. ఎవరో దూతలు వచ్చి నా ప్రాణాలని లాగేస్తున్నారు. రాముడిని చూసే అదృష్టం నాకు ఇంక లేదు. నేను ఏ తప్పు చెయ్యలేదు, నన్ను మన్నించు. కౌసల్యా, సుమిత్రా, రామా......రామా........" అని ఆ దశరథ మహారాజు ప్రాణాలు విడిచిపెట్టాడు.

799. దశరథుడు మరణించాడని కౌసల్య, సుమిత్ర ఎలా తెలుసుకున్నారు ?

జ. కౌసల్య, సుమిత్ర, దశరథుడు మూర్ఛపోయాడనుకున్నారు. వాళ్ళు అక్కడే పడుకొని నిద్రపోయారు. మరునాడు ఉదయం వంది మాగధులు వచ్చి స్తోత్రం చేశారు, కాని మహారాజు ఎంతసేపటికి మేల్కొనకపోయేసరికి అక్కడే నిద్రిస్తున్న కౌసల్యని అడిగారు, ప్రభువు కదలడం లేదని. అప్పుడు కౌసల్య పరదాలను తొలగించి లోపలికి వెళ్ళి చూసేసరికి దశరథుడు మరణించి ఉన్నాడు.

800. దశరథుని మరణవార్తను కైకకు చెప్పినది ఎవరు ?

జ. మంథర.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనద్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

801. దశరథుని శరీరాన్ని ఎలా భద్రపరిచారు ?
జ. దశరథుడి శరీరాన్ని తైల ద్రోణిలో పెట్టారు.

802. తైలద్రోణి అంటే ఏమిటి ?
జ. తైలద్రోణి అనగా వివిధ రకములు నూనెలు కలిగిన తొట్టె అని అర్థం.

803. రాజ్యకర్తలు, మంత్రులు వశిష్ఠునికి ఏమి చెప్పారు ?
జ. "నిన్నటి రాత్రి కాళరాత్రిలా గడిచింది మహామునీ! ఎక్కువకాలం నిరీక్షించడం మంచిది కాదని పిస్తోంది. అరాచకత్వం ప్రబలే ప్రమాదం ఉంది. అందుకని, దయచేసి, రాజ్యభారం వహించేందుకు వెంటనే భరతుణ్ణి రప్పించండి." అని చెప్పారు .

804. వశిష్ఠుడు దూతలను ఏమని ఆదేశించాడు ?
జ. "మీరు వెళ్ళి, భరత శత్రుఘ్నులను వెంటనే అయోధ్యకు రమ్మని మా మాటగా వారికి చెప్పండి." అని చెప్పాడు.

805. వశిష్ఠుడు దూతలను ఏమని హెచ్చరించాడు ?
జ. "మహారాజు మరణవార్తనుగానీ, రామవనవాసంగానీ ఏదీ వారికి తెలియకూడదు. మీ ముఖాల్లో ఎలాంటి విషాదఛాయలు కనిపించరాదు." అని హెచ్చరించాడు.

806. దూతలు మొదటగా ఏ నగరాన్ని దాటారు ?
జ. హస్తినాపురము

807. ఏ నదిని చేరుకున్నారు ?
జ. గంగానది

808. గంగానది నుంచి ఏ దిక్కుకు వెళ్ళారు ?
జ. పశ్చిమదిక్కు

809. పశ్చిమదిక్కున ఏ దేశాన్ని చేరుకున్నారు ?
జ. పాంచాలదేశము

810. పాంచాలదేశము దాటాక ఏ నదిని చేరుకున్నారు ?
జ. శరదండా నది

811. శరండా నదిని దాటి ఏ నగరానికి చేరుకున్నారు ?
జ. కులింగా నగరం

812. కులింగా నగరం దాటాక ఏ నదిని చేరుకున్నారు ?
జ. ఇక్షుమతి నది

813. ఇక్షుమతి నది దాటాక ఏ దేశాన్ని చేరుకున్నారు ?
జ. బాహ్లిక దేశం

814. బాహ్లిక దేశం గుండా ఏ పర్వతాన్ని చేరుకున్నారు ?
జ. సుదామ పర్వతము

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

815. సుదామ పర్వతము దాటాక ఏ నదిని చేరుకున్నారు ?

జ. విపాసా నది

816. విపాసా నదిని దాటి ఏ నగరానికి చేరుకున్నారు ?

జ. గిరివ్రజపురం.

817. గిరివ్రజపురం ఏ దేశ రాజధాని ?

జ. కైకేయ దేశానికి రాజధాని.

818. దూతలు నగరానికి చేరిన రాత్రి భరతునికి వచ్చిన కల ఏమిటి ?

జ. దూతలు నగరానికి చేరిన రాత్రి, మనసులో బాధనిపించి భరతునికి ఎంతకీ నిద్రరాలేదు. ఏ వేళకో వచ్చింది. పడుకున్నాడో లేదో తండ్రి మరణాన్ని సూచిస్తూ కలగన్నాడతను. దశరథుణ్ణి కింకరులెవరో ఆకాశమార్గంలో తోడుకుని పోతున్నారు. తానెంతగా పిలిచినా తండ్రి పలకడం లేదు. వెను తిరిగి చూడడం లేదు. కలవరపడ్డాడు భరతుడు.

819. భరతుడు తన కల గురించి ఎవరికి చెప్పాడు ?

జ. తాతగారు, తమ్ముడు, మిత్రులందరికీ రాత్రి వచ్చిన తన కల గురించి తెలియజేసి, కన్నీరుపెట్టుకున్నాడు భరతుడు.

820. అయోధ్య నుంచి వచ్చిన వేగులు భరతునికి ఏమి చెప్పారు ?

జ. "అయోధ్యలో మీరు అత్యవసరంగా చేయాల్సిన పని ఒకటి ఉన్నదట! అందుకని, వెంటనే బయల్దేరి రమ్మని వసిష్ఠుల వారి ఆదేశం." అని పలికారు.

821. భరతుడు ఏమి ఆలోచించాడు ?

జ. మహర్షి వెంటనే బయల్దేరి రమ్మన్నారంటే ఏమై ఉంటుంది? ఆ ఆదేశం వెనుక కారణం ఏమిటి? అన్నది ఆలోచించాడు భరతుడు.

గమనిక:-భరతుడు, అయోధ్య నుంచి వచ్చిన కానుకలను తాతగారికీ, మామగారికీ అంద జేశాడు. తర్వాత వారు అందజేసిన రెండుకోట్ల సువర్ణాలు, రథాలు, ఒంటెలు, మదగజాలు, గుర్రాలు, కంచర గాడిదలు, కంబళ్ళు, వస్త్రాలూ స్వీకరించాడు. తాతగారికీ, మామకీ పాదాభివందనాలు చేసి, తమ్ముడు శత్రుఘ్నునిసహా రథాన్ని అధిరోహించాడు. బయల్దేరాడు అక్కణ్నుంచి.

822. భరతశత్రుఘ్నులకు తోడుగా వచ్చినది ఎవరు ?

జ. భరత శత్రుఘ్నులకు తోడుగా అశ్వపతి మహారాజూ, అతని కుమారుడూ కొంత దూరం వరకూ వచ్చారు.

823. భరతశత్రుఘ్నులు దారి మధ్యలో ఏయే నదులను దాటారు ?

జ. సుదామ, హ్లాదిని, శతద్రువు, శిలావాహ అనే నాలుగు నదులను దాటారు.

824. తరువాత ఏయే నగరాలను దాటారు ?

జ. అక్కడినుంచి శల్య కర్తన నగరాన్ని, చైత్ర రథం నగరాన్ని దాటాడు. అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

825. తరువాత ఏయే నదులను దాటారు ?

జ. సరస్వతి, గంగా నదులను దాటారు.

826. నదులు దాటాక ఏ దేశానికి చేరుకున్నారు ?

జ. వీరమత్స్యం అనే దేశానికి వచ్చారు.

827. వీరమత్స్యం దాటాక ఏ నదిని దాటారు ?

జ. కులింగ నదిని దాటి మహారణ్యంలోకి ప్రవేశించారు.

828. అరణ్యం నుంచి ఏ నదిని దాటారు ?

జ. భాగీరథీ నదిని దాటారు.

829. భాగీరథీ నదిని దాటి ఏ పట్టణానికి చేరుకున్నారు ?

జ. ప్రాగ్వాటము అనే పట్టణానికి చేరుకున్నారు.

830. ప్రాగ్వాటము నుంచి ఏ నదిని దాటారు ?

జ. కుటికోష్ఠికము అనే నదిని దాటారు.

831. కుటికోష్ఠికము నుంచి ఏయే గ్రామాలను దాటారు ?

జ. ధర్మవర్ధనము, తోరణము, వరూథి అనే గ్రామాలు దాటారు.

832. గ్రామాలు దాటాక ఏ నగరానికి వచ్చారు ?

జ. ఉజ్జహాసం అనే నగరంలోకి వచ్చారు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

833. ఉజ్జహాసం నుంచి ఏ గ్రామానికి చేరుకున్నారు ?

జ. సరస్వతి తీర్థం అనే గ్రామం

834. సరస్వతి తీర్థం నుంచి ఏ నదిని దాటారు ?

జ. ఉత్తానికా అను నది

835. ఉత్తానికా నది నుంచి ఏ గ్రామానికి చేరుకున్నారు ?

జ. హస్తిపృష్ఠికము అనే గ్రామంలోకి ప్రవేశించారు.

836. హస్తిపృష్ఠికము నుంచి ఏ నదిని దాటారు ?

జ. కుటికా నదిని దాటారు.

837. కుటికా నది నుంచి ఏ పట్టణానికి చేరుకున్నారు ?

జ. కపివతీ అనే పట్టణానికి చేరుకున్నారు.

838. కపివతీ నుంచి ఏయే గ్రామాలు దాటారు ?

జ. ఏకశాల, స్థాణుమతీ అనే గ్రామాలు దాటారు.

839. స్థాణుమతీ ఊరి నుంచి ఏ నదిని దాటారు ?

జ. గోమతీ అనే నదిని దాటి ఒక రాత్రంతా ప్రయాణంచేసి అయోధ్యా పట్టణానికి చేరుకున్నారు.

840. కైకేయ దేశం నుంచి అయోధ్యకు రావటానికి భరతశత్రుఘ్నులకు ఎన్ని రోజులు పట్టింది ?

జ. ఏడు రోజులు / ఎనిమిది రోజులు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**841. భరతుడు అయోధ్యకు రాగానే మొదట ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. దశరథుని మందిరానికి వెళ్ళాడు.

**842. దశరథుడు కనిపించకపోయేసరికి భరతుడు ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. తన తల్లి కైక మందిరానికి వెళ్ళాడు.

**843. భరతుడు కైకని ఏమి అడిగాడు ?**

జ. "నాన్నగారు ఎక్కడ ఉన్నారమ్మా? అక్కడ ఆయన మందిరంలోనూ లేరు, ఇక్కడ నీ దగ్గర కూడా లేరంటే... ఎక్కడ ఉన్నట్టు?"సమాధానంగా ఇబ్బందిగా చూసింది కైక.

**844. భరతుని మాటలకు కైక ఇచ్చిన సమాధానం ఏమిటి ?**

జ. "నీ తండ్రి, దశరథ మహారాజు పుణ్యలోకాలకి చేరుకున్నాడయ్యా, మరణించాడు" అన్నది కైక. భరతుడు

**845. దశరథుడు చివరగా ఏమి మాట్లాడాడు అని అడిగిన ప్రశ్నకు కైక ఇచ్చిన సమాధానం ఏమిటి ?**

జ. "సీతారామలక్ష్మణులారా! మీరు పూజ్యులు. అఖండ యశస్సుతో అలరారే మీరు, అయోధ్యలో మళ్ళీ ప్రవేశించడం చూసిన వారే ధన్యులు. మిమ్మల్ని అప్పుడు చూడగలిగిన వారు దేవతలేగాని, మామూలు మనుషులు కాదంటూ నీ తండ్రి ప్రాణాలు విడిచాడు. ఇవే నీ తండ్రి ఆఖరి మాటలు." అన్నది కైక.

గమనిక :-

భరతుడు కైకతో :- ."సీతారామలక్ష్మణులు ఎక్కడికి వెళ్ళారమ్మా? ఎందుకు వెళ్ళారు?" ప్రశ్నించాడు భరతుడు."చెప్పమ్మా? ఏంటిదంతా? నాకు కాళ్ళూ చేతులూ ఆడడం లేదు. చూపుకూడా ఆనడం లేదు' అన్నాడు.

కైక భరతుడితో:-"అప్పుడెప్పుడో మహారాజు నాకిచ్చిన రెండు వరాలను ఇప్పుడు నేను చెల్లించమన్నాను. యౌవరాజ్య పట్టాభిషేకం రాముడికి చేస్తోంటే రాముడుకి కాదు, నీకు చెయ్యమన్నాను. అదొక వరం. మరొక వరం ప్రకారం, నారచీరలు ధరించి, రాముణ్ణి అరణ్య వాసం చెయ్యమన్నాను. దండకలో పద్నాలుగేళ్ళు ఉండమన్నాను.

"ఆశ్చర్యంగా చూశాడు భరతుడు. వెనుకడుగు వేసి, తల్లికి దూరంగా జరిగాడు.'

కైక భరతునితో:- ."తండ్రి ఆజ్ఞానుసారమే రాముడు అడవులకు వెళ్ళాడు. అతనితో పాటుగా సీత, లక్ష్మణులు కూడా వెళ్ళారు. వారిని వెళ్ళమని నేనడగలేదు, వారంతట వారుగానే వెళ్ళారు" అన్నది కైక.

మరో వెనుకడుగు వేశాడు భరతుడు. తల్లికి మరింత దూరం అయ్యాడతను.

కైక భరతునితో:- "నా వరాలు నేను అడిగాను, వాటిని చెల్లించి, రాముడికి నీ తండ్రి దూరమయ్యాడు. ఆ బాధ భరించలేక, అతన్నే పలవిస్తూ ప్రాణాలు విడిచాడు." అన్నది కైక.

మరో అడుగు వెనక్కి వేశాడు భరతుడు. తల్లికి ఎంత దూరంగా ఉంటే అంత

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

మంచిదన్నట్టుగా వెనక్కి నడుస్తున్నాడతను.
కైక భరతునితో:- "నీ తండ్రి అంత్యక్రియలు నువ్వే చెయ్యాల్సి ఉంది. అందుకే వసిష్ఠులు వారు నిన్ను ఇక్కడికి వెంటనే రప్పించారు. నాన్నగారి ఉత్తరక్రియల అనంతరం, ఈ రాజ్యం నీదే! మంత్రి సామంతులు నిన్ను రాజ్యాభిషిక్తుణ్ణి చేస్తారు." అన్నది కైక.
భరతుడు వెనుకడుగు వేసి వెళ్ళేందుకు గోడ అడ్డగించడంతో తూలిపడబోయాడు. నిలదొక్కుకున్నాడు.
కైక భరతునితో:- "నాయనా! జరిగిందేదో జరిగిపోయింది. మహారాజు మరణించాడు, సీతారామలక్ష్మణులు అడవులకు వెళ్ళిపోయారు. వారిని గురించి ఇక ఆలోచించడం అనవసరం. నీ గురించి నువ్వు ఆలోచించుకో!రాజువికా! కోశాగారాలు స్వాధీనం చేసుకో! ఈ మహా సామ్రాజ్యాన్ని పాలించి, నిన్ను మించిన వాడు లేడని పేరు తెచ్చుకో! ఈ తల్లి కోరిక తీర్చు" అన్నది కైక. దగ్గరకు రాబోయింది.

**846. కైక మాటలు విన్న భరతుడు కైకని ఏమన్నాడు ?**

జ. "నీచురాలా! ఆగక్కడ, దగ్గరకు రాకు." అరి చాడు భరతుడు. అతని అరుపునకు అంతఃపురం అదిరిపోయింది. రెపరెపలాడి మందిరంలోని దీపాలు ఆరిపోయాయి. పట్టపగలు అక్కడ చీకటి అలముకుంది.

**847. భరతుడు కైకను ఏమని ఆదేశించాడు ?**

జ. "నన్ను అనాథను చేశావు. నాకు తండ్రినీ, అన్ననూ లేకుండా చేశావు. ఈ పాపానికి ప్రతిఫలం ఏమిటో తెలుసా? ఈ దేశంలో నువ్విక ఒక్క క్షణం కూడా ఉండడానికి వీల్లేదు. పో ఇక్కణ్ణుంచి, ఈ దేశం వదలి పెట్టిపో" అన్నాడు భరతుడు.

**848. భరతుడు మంత్రులు, సామంతులతో ఏమన్నాడు ?**

జ. ."అయ్యా! మంత్రి సామంతులారా! నిజం చెబుతున్నాను, నేను ఈ రాజ్యాన్ని ఎన్నడూ ఆశించలేదు. ఆశించి, నా తల్లిని అందుకు పురిగొల్పలేదు. నాకే పాపమూ తెలీదయ్యా! నేనిప్పుడే వచ్చాను. నన్ను నమ్మండి" అన్నాడు భరతుడు. చేతులు జోడించి, వారికి నమస్కరించాడు.

గమనిక :- రాజమందిరం అంతా గగ్గోలైంది.కైక మందిరంలోంచి గగ్గోలు వినవస్తోంటే భరతుడు వచ్చాడని గ్రహించింది కౌసల్య. అతన్ని చూసేందుకు బయల్దేరింది. తన మందిరం దాటి, కైకమందిరంకేసి అడుగులు వేస్తూ తడబడిందామె. పడిపోబోయింది. నిలదొక్కుకుంది. తట్టుకోలేని దుఃఖం, ఉపవాసం... ఈ రెంటితో నడవలేకపోతోంది. ఈసారి నిలదొక్కుకోలేక పడిపోయింది. రాచవీధిలో పెద్దమ్మ పడిపోయిందని తెలియగానే భరత శత్రుఘ్నులిద్దరూ పరుగుదీశారు. కౌసల్యను సమీపించారు.



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**849. భరతున్ని చూసి కౌసల్య ఏమనుకుంది ?**

జ. "పెద్దమ్మా పెద్దమ్మా" అంటూ అన్నదమ్ములిద్దరూ ఆమెను దగ్గరగా తీసుకున్నారు. భరతుణ్ణి చిరచిర చూసింది కౌసల్య. అతని చేతుల్లోంచి తప్పుకుంది."అనుకున్నది

**850. కౌసల్య భరతునితో ఏమన్నది ?**

జ. "నా బిడ్డ ఏ అన్యాయం చేశాడని అడవులకు పంపిందయ్యా నీ తల్లి? నారచీరెలు కట్టి మరీ పంపిందే, ఏ పాపం చేశాడని? రాముణ్ణే పంపగా లేనిది, నన్ను పంపలేదా చెప్పు? పంపించేయండి, నన్నూ ఇక్కణ్ణుంచి వెంటనే పంపించేసేయండి. వెళ్ళిపోతాను." అన్నది కౌసల్య.

**851. కౌసల్య భరతుని అడిగిన సహాయం ఏమిటి ?**

జ. "నాయనా భరతా! నాకో చిన్న సాయం చేయవయ్యా! నీ తండ్రి నిత్యాగ్నిహోత్రాలు నా దగ్గరే ఉన్నాయి. ఆ కారణంగా నీ తండ్రి శవంతో పాటు నన్నూ, సుమిత్రనూ రాముడు ఉన్న చిత్రకూటానికి పంపించేయి. అక్కడే మహారాజు దహనక్రియలు చేసి, మేమూ అక్కడే ఉండిపోతాం."అన్నది కౌసల్య.

**852. భరతుడు కౌసల్యతో ఏమన్నాడు ?**

జ. "పెద్దమ్మా! నిజం చెబుతున్నాను, నాకిందులో ఏ పాపమూ తెలీదు. అమ్మ చేసిందానికి నువ్వు నన్ను నిందించడం న్యాయమా చెప్పు? నీకు తెలియదా, అన్న రాముడంటే నాకెంత ఇష్టమో? నేనక్కడ, మా తాత దగ్గర ఉన్నాను పెద్దమ్మా, చాలా దూరంలో ఉన్నాను, నాకే పాపమూ తెలీదు. కావాలంటే ఏ ప్రమాణం చెయ్యమంటే ఆ ప్రమాణం చేస్తాను." అన్నాడు భరతుడు.

**853. వశిష్ఠుడు భరతుడికి ఏమని చెప్పాడు ?**

జ. భరత శత్రుఘ్నులను సమీపించాడు వసిష్ఠుడు. చెప్పాడిలా."ఇలా ఎంతకాలం దుఃఖిస్తారు? దుఃఖించి ప్రయోజనం లేదు. ధైర్యం తెచ్చుకోండి, లేవండి, తండ్రి ఉత్తరక్రియలకు సిద్ధం కండి." అని అన్నాడు.

**854. దశరథుని చితికి నిప్పు పెట్టినది ఎవరు ?**

జ. భరతుడు

**855. దశరథుని ఉత్తరక్రియలు తర్వాత భరతుడు ఏమి దానం చేశాడు ?**

జ. తండ్రి కోసం పదకొండు రోజులు విధియుక్తంగా నిత్యకర్మలు జరిపాడు భరతుడు. పన్నెండవరోజు పుణ్యాహవాచకాది క్రియలు నిర్వహించాడు. అదే రోజు ధన వస్త్రాదులను, తెల్ల మేకలమందను, వందలకొలదీ గోవులను, దాస దాసీలను దానం చేశాడు.

**856. శత్రుఘ్నుడు భరతునితో ఏమన్నాడు ?**

జ. "ఉండలేనన్నయ్యా! అన్న రాముడు లేని అయోధ్యలోనూ, నాన్నలేని అయోధ్యలోనూ నేను ఉండలేను. చచ్చిపోతాను. అగ్నిలో దూకి చచ్చిపోతాను. లేదంటే...నేనూ దండకకు వెళ్ళిపోతాను." అన్నాడు శత్రుఘ్నుడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**857. శత్రుఘ్నుని మాటలకు భరతుడు ఏమన్నాడు ?**

జ. "నీతో పాటూ నేనూ వస్తాను పద, అందరం దండకలోనే ఉందాం." అన్నాడు భరతుడు.

**858. భరత శత్రుఘ్నులతో వశిష్టుడు ఏమన్నాడు ?**

జ. అన్నదమ్ములిద్దరూ అలా దుఃఖించడాన్ని చూసి, ఇక తప్పదు, కలుగజేసుకోవాల్సిందే అనుకున్నాడు వసిష్ఠుడు. వారి దగ్గరగా నడిచాడు. ఇద్దరి భుజాల మీదా ఓదార్పుగా చేతులురెండూ ఉంచాడు."తప్పు నాయనలారా! తప్పు చేస్తున్నారు. అస్తిసంచయనానికి వచ్చి మీరిలా దుఃఖించడం పద్ధతి కాదు. లేవండి, ముందు జరగాల్సిన పని చూడండి. ఆకలి, దప్పిక, శోక మోహాలు, వృద్ధాప్య మరణాలను ఎవరూ తప్పించుకోలేరు. మీకిది తెలియనిది కాదు. నా మాట వినండి, లేవండి." అన్నాడు.

**859. మందిరంలో ఉన్న భరత శత్రుఘ్నులను చూసినది ఎవరు ?**

జ. మంథర

**860. భరతున్ని చూసి మంథర ఏమనుకుంది ?**

జ. మందిరంలో దీర్ఘాలోచనా నిమగ్నులై కూర్చున్నారిద్దరూ. వారిని చూసింది మంథర. సంతోషించింది. తన పాచిక పారింది. పథకం నెరవేరింది. అంతా తాను అనుకున్నట్టుగానే జరగుతోంది. భరతుడు రాజు కాబోతున్నాడు. అతన్ని అభినందించాలి. అలాగే అతని మెప్పును కూడా పొందాలనుకున్నది.

**861. మంథర ద్వారపాలకులతో ఏమన్నది ?**

జ. "మహారాజు, మా భరతుణ్ణి నేను చూడాలని వచ్చాను. లోనికి పోనీయండి." అంది మంథర.

**862. ద్వారపాలకులు మంథరను ఎక్కడికి తీసుకెళ్ళారు ?**

జ. భరత, శత్రుఘ్నుల దగ్గరికి తీసుకెళ్ళారు.

**863. ద్వారపాలకులు భరత, శత్రుఘ్నులతో ఏమన్నారు ?**

జ. "రాజపుత్రులారా! నాన్నగారి మరణానికీ, రాముని వనవాసానికీ ఈ దుర్మార్గురాలే కారణం. దీనిని ఎంతగా శిక్షించినా పాపం లేదు.

**864. శత్రుఘ్నుడు మంథరను ఏవిధంగా శిక్షించాడు ?**

జ. శత్రుఘ్నుడు. ఒక్క ఉదుటున లేచి నిల్చున్నాడు. మంథర జుత్తు పట్టుకున్నాడు. పైకెత్తి గట్టిగా దాని డొక్కలో ఒక్క తన్ను తన్నాడు."అమ్మో" అంది మంథర. చావుకేక పెట్టింది. ఆ కేకకి కైకా, పరిచారికలూ పరిగెత్తుకుని అటుగా వచ్చారు. వారు చూస్తూండగానే మంథరను నేల మీద గోనెసంచిని లాక్కుపోతున్నట్టుగా లాక్కునిపోయి, బలంగా గోడకేసి విసిరాడు శత్రుఘ్నుడు. గోడకి కొట్టుకుని వెల్లకిలా కిందపడింది మంథర. వారించే సాహసం చేయలేకపోయారెవరూ.

"అమ్మా కైకా! రక్షించే, లేకపోతే నన్ను ఈ శత్రుఘ్నుడు చంపేస్తాడే." కైక దగ్గరకు

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

దొర్లుకుంటూ వెళ్ళింది మంధర. ఆమె కాళ్ళు పట్టుకుంది. మంధరను లేవదీయబోయింది కైక. ఆ అవకాశాన్ని ఆమెకు ఇవ్వలేదు శత్రుఘ్నుడు. మంధరను వెనక్కి గుంజుకున్నాడు. బరబరా ఈడ్చుకుంటూ పోసాగాడు. ఆ ఈడ్వడంలో మంధర ధరించిన నగలన్నీ చెల్లాచెదురయ్యాయి. దగ్గరగా వచ్చి పడిన మంధర నగలను ముట్టుకుంటే మహాపాపం అన్నట్టుగా వాటిని కాళ్ళతో దూరంగా నెట్టేశారు పరిచారికులు. కౌసల్యను శరణు వేడితే, ఈ గొడవ చల్లబడుతుందనుకున్నది కైక. ఆమె మందిరం వైపు పరుగుదీయబోయింది.

**865. భరతుడు శత్రుఘ్నునితో ఏమన్నాడు ?**

జ. శత్రుఘ్నుడు మంధరను కొడుతున్నాడు మంధరను కాపాడబోయిన కైకను కూడా కొట్టబోయాడు. కైక భయపడి భరతుని దగ్గరికి వెళ్ళింది. అప్పుడు భరతుడు "అన్ని ప్రాణుల్లోనూ స్త్రీలు చంపరానివారయ్యా, వదిలేయ్! ఈ మంధరనే కాదు, అటు నా తల్లి కైకన్నా నాకు కనికరం లేదు, కాకపోతే వీళ్ళను చంపితే అన్న రాముడు ఎక్కడనన్ను అసహ్యించుకుంటాడోనని ఆగుతున్నాను. నా మాట విను, వదిలేయ్." అన్నాడు.

**866. శత్రుఘ్నుడు మంధరతో ఏమన్నాడు ?**

జ. మంధరని చూసి "ఛీ" అన్నాడు శత్రుఘ్నుడు."మా అన్న భరతుడు చెప్పబట్టి బతికావు. లేదంటే నీ అంతు చూసేవాణ్ణి." అన్నాడు. కసిదీరా కాలితో తన్ని శాంతించాడు.

**867. మంధర కైకతో ఏమన్నది ?**

జ. "అమ్మా కైకా" బోరుమంది మంధర. ఆమె పాదాలను చుట్టేసింది."జరిగిన దాంట్లో నా స్వార్థం ఇసుమంతైనా ఉందా చెప్పు? లేదు కదా! అంతా మీ మేలుకోసమే చేశాను. దానికి ఇదా ప్రతిఫలం?" కైక ఒడిలో తలపెట్టుకుంది మంధర. కన్నీరు కార్చింది.

**868. కైక మంధరని ఎలా ఓదార్చింది ?**

జ. "ఊరుకోవే! ఊరుకో." ఓదార్చింది కైక. ఆమె కన్నీరుని తన చీరె కొంగుతో తుడిచింది.

**869. కైక శత్రుఘ్నుని గూర్చి మంధరతో ఏమన్నది ?**

జ. "కాబోయే రాజమాతనని కూడా చూడకుండా నన్ను కూడా కొట్టడానికి వచ్చాడు శత్రుఘ్నుడు. వాడి సంగతి ఇప్పుడు కాదు, ముందు భరతుడు రాజవనీ, తర్వాత చూద్దాం." అంది కైక.

**870. మంధర శత్రుఘ్నుని గూర్చి ఏమన్నది ?**

జ. "వాణ్ణి... ఆ శత్రుఘ్నుణ్ణి కత్తికి ఓ కండగా నరికితే గాని, నా మనసు శాంతించదు తల్లీ." అంది మంధర.

**871. రాజ్యకర్తలు భరతునితో ఏమన్నారు ?**

జ. రాజ్యకర్తలు భరతుణ్ణి సమీపించారు. అభిషేక సంభారాలన్నీ చూపించారతనికి. అభ్యర్థించారిలా.

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

"రాకుమారా! లక్ష్మణునిసహా శ్రీరాముణ్ణి అడవులకు పంపి, నీ తండ్రి తనువు చాలించాడు. అదృష్టం బాగుంది. రాజ్యం ఆరాజకమైనా ఇంత వరకూ ఏ సమస్యలూ లేకుండా సజావుగా సాగింది. ఇక మీదట కూడా ఇలాగే సాగాలంటే నువ్వు తప్పనిసరిగా రాజువి కావాలి. దయచేసి, ఆలస్యం చెయ్యకు. అతిగా ఆలోచించకు. త్వరగా ఈ రాజ్యాన్ని స్వీకరించి, మమ్మల్ని పాలించు.' అన్నారు.

**872. భరతుడు రాజ్యకర్తలను ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "పూజ్యులారా! మా వంశంలో జేష్ఠుడే రాజ్యాన్ని పాలిస్తాడు. ఈ సనాతనధర్మం మీకు తెలియనిది కాదు. ఇకపోతే పేరుకి మాత్రమే తల్లి అయిన మా అమ్మగారి అభీష్టం నేను నెరవేర్చను. ఈ రాజ్యానికి రాజును కాను, కాలేను. అంతేకాదు, నేను త్వరలోనే అరణ్యాలకి పోయి, అన్న రామచంద్రుణ్ణి కలుస్తాను. ప్రార్థించి, సీతాలక్ష్మణుల సహా అయోధ్యకు వారిని తోడుకుని వస్తాను. అయోధ్యకు రాజు శ్రీరామచంద్రుడే! రాజ్యాభిషేకం అతనికే జరగాలి." అని అన్నాడు.

**873. భరతుడు రాజ్యకర్తలను ఏమని ఆదేశించాడు ?**

జ. ."ఇక ఆలస్యం చేయొద్దు. అందరం చిత్రకూటానికి వెళ్దాం, పదండి. మీతో పాటు నేనూ వస్తాను. బయల్దేరండి. ఈ అభిషేకసంభారాలసహా ప్రయా ణించండి. త్వరగా మనంఅక్కడికి చేరుకునేందుకు తగిన వాహనాలను సిద్ధం చెయ్యండి. బాటలు వేసేందుకూ, దారిలో మిగిలిన ఏర్పాట్లు చూసేందుకూ దుర్గవేత్తలనూ, శిల్పులనూ నియమించండి. మరో ఆలోచన వద్దు, ముందుకు పదండి." అన్నాడు భరతుడు.

**874. అత్యవసర సమావేశం ఏర్పాటుకు ఆదేశించినది ఎవరు ?**

జ. వశిష్ఠుడు

**875. వశిష్ఠుడు భరతునితో ఏమన్నాడు ?**

జ. "కుమారా! ధర్మపద్ధతిలో పోషించి, పాలించిన ఈ రాజ్యాన్ని నీకు అందజేసి, నీ తండ్రి స్వర్గస్తుడయ్యాడు. ఆ తండ్రి ఆజ్ఞ పాటించి, శ్రీరాముడు వనవాసానికి వెళ్ళాడు. అటు తండ్రీ, ఇటు అన్నా నీకు అప్పగించిన ఈ రాజ్యాన్ని నువ్వు తప్పకుండా స్వీకరించాలి. పట్టాభిషిక్తుడివి కావాలి. నువ్వు రాజువి కావడం మాకు మహదానందం. అందులో అనుమానించాల్సింది ఏదీ లేదు." అన్నారు.

**876. వశిష్ఠుని మాటలకు భరతుడు మనసులో ఏమనుకున్నాడు ?**

జ. గురువు, మహర్షి మాట్లాడాల్సిన మాటలేనా ఇవి? అధర్మానికి పూనుకోమంటున్నాడు, తప్పు కాదూ? గురువు చెప్పినంత మాత్రాన అధర్మం ధర్మం అవుతుందా? కాదుగాక కాదు. దీనిని ఎది రించాల్సిందే! తప్పులేదనుకున్నాడు భరతుడు.

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**877. వశిష్ఠుని మాటలకు భరతుడు ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. భరతుడు. గద్గద స్వరంతో అన్నాడిలా."మహర్షీ, ఇవి మీరు మాట్లాడాల్సిన మాటలు కావు. నేను అన్న రాముడంత గొప్పవాణ్ణి కాకపోవచ్చు కాని, నీచుణ్ణి మాత్రం కాదు. అన్న రాజ్యాన్ని అపహరించే నికృష్టుణ్ణి అంతకన్నా కాదు. ధర్మం కోసం ప్రాణాలు బలి చేసుకున్న దశరథుని కుమారుణ్ణి. నా తండ్రికి నేను చెడ్డ పేరు తేను, తేలేను."మంత్రి సామంతులంతా అతని మాటలకు ఆశ్చర్యపోయారు. విన్నావా? అన్నట్టుగా ఒకరిని ఒకరు చూసుకున్నారు."గురుదేవా! నా తల్లి కోరిక నేను తీర్చను. ఈ రాజ్యానికి రాజు రామచంద్రుడే! ఆయనే ఈ రాజ్యాన్ని పాలిస్తాడు. ఇందులో మీకు ఎలాంటి అను మానాలూ అక్కరలేదు. నేను ఆయన సేవకుణ్ణి మాత్రమే." అన్నాడు భరతుడు.

**878. భరతుడు సభలోని వారితో ఏమన్నాడు ?**

జ. "సభాసదులారా! నా నిర్ణయాన్ని చెబుతున్నాను, వినండి. నేను అన్న రామచంద్రుణ్ణి తీసుకుని రావడానికే అడవులకు వెళ్తున్నాను. ఆయన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకొస్తాను. ఆయన వచ్చేవరకూ కాళ్ళా వేళ్ళా పడతాను. ఒకవేళ ఆయన రానంటే... నేను కూడా లక్ష్మణునిలా అన్న రామచంద్రుణ్ణి అంటిపెట్టుకుని అక్కడే అడవుల్లో ఉండి పోతాను." అన్నాడు భరతుడు.

**879. భరతుడు సుమంత్రునితో ఏమన్నాడు ?**

జ. "మనం అన్న రాముని దగ్గరకు వెళ్తున్నాం, సైన్యాల్ని సమాయత్త పరచండి." "అలాగే" అన్నాడు సుమంత్రుడు.

**880. రాముని వద్దకు ఎవరెవరు బయలుదేరారు ?**

జ. భరతుడు చెప్పినట్టుగానే సైన్యాల్ని సిద్ధం చేసి వచ్చాడు సుమంత్రుడు. "రాకుమారా! మీకు అభ్యంతరం లేదన్నారుగా, మీతో పాటు రాముని కోసం మేమూ వస్తాం." అన్నారు సభాసదులు. అతనిసహా ముందుకు నడిచారు. సన్నగా నవ్వుతూ వసిష్ఠుడు కూడా వారిని అనుసరించాడు.

**881. అంతఃపురంలో ఉండిపోయిన ఒకేఒక వ్యక్తి ఎవరు ?**

జ. కైకేయి

గమనిక :- తానొక్కతే ఒంటిపిల్లి రాకాసిలా ఉండిపోయాననుకున్నది. ఎవరి కోసం భర్తను ) పోగొట్టుకుందో, ఎవరి కోసం ప్రేమను పంచి, పెంచిన రాముణ్ణి కాదనుకుందో ఆ వ్యక్తి భరతుడే తనని కాదన్నాడు. ఛీకొట్టాడు. నువ్వు నా తల్లివి కాదు, నేను నీ కొడుకుని కాదన్నాడు. తనని రాజుగా చూడలేవన్నాడు. రాజు రామచంద్రుడే! ఆయనే ఈ రాజ్యాన్ని పాలిస్తాడు, గట్టిగా మాట్లాడితే అన్న పనుపున తాను అరణ్యవాసం చేస్తానన్నాడు. సోదరప్రేమకి ప్రతీకగా నిలిచాడు. పేగుబంధాన్ని తెంచేశాడు. ఇక ఎవరి కోసం ఈ పట్టు? ఎవరిని ఉద్ధరించడానికి? భోరుమంది కైక.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**882. మంథర కైకతో ఏమన్నది ?**

జ. "ఎందుకు తల్లీ ఏడుస్తావు? ఓపికపట్టు, అంతా మనం అనుకున్నట్టుగానే జరుగుతుంది." అంది మంథర. కైకను దగ్గరగా తీసుకోబోయింది.

**883. కైకను రథం ఎక్కించుకున్నది ఎవరు ?**

జ. కనుమరుగవుతున్న రాజపత్నులను చూసి, ఏడుస్తూ అటు పరుగందు కుంది. వస్తున్న కైకను చూశారు కౌసల్యా సుమిత్రలు. చేయి అందిం చారు. రథంలోకి తీసుకున్నారామెను.

**884. రథంలో వెళుతున్నవారు మొదట ఎక్కడికి చేరుకున్నారు ?**

జ. కొన్ని లక్షల సైన్యంతో బయలుదేరి కౌసల్య, సుమిత్ర, కైక, భరతశత్రుఘ్నులు గంగా నదిని చేరుకున్నారు.

**885. భరతుడు వచ్చాడని తెలుసుకున్నది ఎవరు ?**

జ. గుహుడు

**886. గుహుడు తన మంత్రులతో సమావేశంలో ఏమి మాట్లాడాడు ?**

జ. గుహుడు. ఆప్తులను సమావేశపరిచాడు. అన్నాడిలా."మీకూ ఈ పాటికి తెలిసే ఉంటుంది. అన్న రామయ్య రాజ్యాన్ని కబళించింది చాలక, ఆయన్ని మట్టుబెట్టేందుకు చతురంగబలాలతో భరతుడు వచ్చాడిక్కడికి. మజిలీ చేశాడు.""తెలుసు""రఘురాముడు నాకు మిత్రుడే కాదు, మీకు ప్రాణసముడు. అందుకే చెబుతున్నాను, ఆయనికి ఎలాంటి అపాయం కలుగరాదు. కలిగే అవకాశాన్ని మనం కల్పించరాదు." అని అన్నాడు.

**887. గుహుడు మంత్రులను ఏమని ఆదేశించాడు ?**

జ. భరతుని సైన్యం గంగ దాటరాదు. వారిని దాటించకుండా ఉండేందుకు మన నావలన్నిటినీ మాంసంతోనూ, కుళ్ళిన పదార్థాలతోనూ నింపిపెట్టండి. అంతేకాదు, రహస్యంగా ఆ నావలన్నిటా ఆయుధాలు ధరించిన సైనికుల్ని చాటున ఉంచండి.""అలాగే""భరతుడు మనం అనుకున్నట్టుగా రామయ్యను కడతేర్చడానికే వచ్చి ఉంటే...అతన్నీ, అతని సైన్యాన్నీ గంగలో ముంచి చంపుదాం. లేదంటే... అన్న రామయ్యను చూడాలని వస్తే మాత్రం గంగ దాటించి, అతనికి జేజేలు పలుకుదాం.' అన్నాడు గుహుడు.

**888. గుహుడిని మొదటగా చూసినది ఎవరు ?**

జ. సుమంత్రుడు

**889. సుమంత్రుడు భరతునితో ఏమన్నాడు ?**

జ. "రాకుమారా! రాముని మిత్రుడూ, నిషాధిపతి గుహుడు నీ దర్శనానికి వస్తున్నాడు. అతనికి రాముడు ఎక్కడున్నదీ తెలుసు. అలాగే ఇక్కడి ఈ అడవిదారులన్నీ తెలుసు. అతన్ని ఆప్యాయంగా పలకరించి, అభిమానించండి." అని అన్నాడు.

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**890. గుహుడు భరతునితో ఏమన్నాడు ?**

జ. "నువ్వు ఈ రాజ్యాన్ని దశరథ మహారాజుగారి వల్ల పొందావు, ఇంకా నీ తృప్తి తీరక రాముడిని చంపుదామని వచ్చావ, లేకపోతే రాముడిని కలుసుకుందామని వచ్చావ, నాకు మనస్సులో శంకగా ఉంది. నిజం చెప్పు భరతా, ఎందుకు వచ్చావు ఇక్కడికి " అని అడిగాడు.

**891. గుహునికి భరతుడు ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "నువ్వు అన్నమాట వలన నాకు బాధ కలిగినా, నీ అమాయకత్వం నాకు తెలుస్తోంది. నేను ఈ గంగ దాటి భారద్వాజ ఆశ్రమానికి వెళ్ళి, ఆ ఆశ్రమం దెగ్గరలో ఉన్న రాముడిని కలుసుకోవాలని అనుకుంటున్నాను " అన్నాడు.

**892. గుహుడు భరతున్ని ఏమని ప్రశ్నించాడు ?**

జ. "నువ్వు రాముడిని కలుసుకోవాలని వచ్చావు, మరి నీ వెనకాల ఇంత సైన్యం ఎందుకు వచ్చింది " అని గుహుడు భరతుడిని ప్రశ్నించాడు.

**893. భరతుడు గుహునితో ఏమన్నాడు ?**

జ. భరతుడు ఆకాశమంత నిర్మలమైన మనసుతో " ఒక తమ్ముడు ఒక అన్నగారిని రాజ్యం కోసం చంపేటటువంటి దురాలోచన ఎన్నడూ రాకుండుగాక, ఒక తమ్ముడు అన్నగారి గురించి ఎప్పుడన్నా ఆలోచిస్తే, అన్నగారి కాళ్ళుపట్టి నమస్కరించడానికి మాత్రమే ఆలోచించేటటువంటి సౌజన్యము నిలబడుగాక " అన్నాడు.ఈ మాటలు విన్న గుహుడు " ఇక్ష్వాకు వంశంలో పుట్టిన నీకే చెల్లిందయ్యా ఈ మాట చెప్పడం. నాకు చాలా సంతోషంగా ఉంది. మీ ఇద్దరూ కలిస్తే, చూసి మురిసిపోవాలని ఉంది, దెగ్గరుండి గంగని దాటించి నేను మీతో వస్తాను. రాముడు ఇక్కడే పడుకొని వెళ్ళాడు, నన్ను తన తల మీద మర్రి పాలు పోయమన్నాడు, జటలు ధరించి, నార చీరలు కట్టుకొని వెళ్ళాడయ్యా రాముడు " అని అన్నాడు.

**894. భరతుడు గుహున్ని ఏమని వేడుకున్నాడు ?**

జ. భరతుడు. గంగను దాటించమని గుహుణ్ణి ప్రార్థించాడు. భరద్వాజ ఆశ్రమానికి చేర్చమని చేతులు పట్టుకుని బ్రతిమలాడాడు.

**895. రాముని గురించి భరతుడు గుహుని ఏమని అడిగాడు ?**

జ. "మిత్రమా! ముందు నాకు ఈ సంగతులు చెప్పు? ఇక్కడకి వచ్చిన రాత్రి రామన్న ఎక్కడ పడుకున్నాడు? ఏం తిన్నాడు? మా వదినమ్మ ఎక్కడ పడుకున్నది? తమ్ముడు లక్ష్మణుడు ఏం చేశాడు? ఎలా గడిపాడు?" అడిగాడు భరతుడు.

**896. భరతునికి గుహుని సమాధానం ఏమిటి ?**

జ. భరతుడు అడిగిన అన్నిటికీ వివరంగా సమాధానాలు చెప్పాడు గుహుడు. మరీ మరీ అడిగిన మీదట తోడుకుని వెళ్ళి, సీతారాములు శయనించిన ప్రదేశాన్ని భరతునికి చూపించాడు. ఆ ప్రదేశాన్ని చూస్తూనే బోరున విలపించాడు భరతుడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

897. రాముని గూర్చి విన్న భరతుడు చేసిన ప్రతిజ్ఞ ఏమిటి ?

జ. భరతుడు " ఈ క్షణం నుంచి 14 సంవత్సరాల పాటు నేను కూడా పట్టుబట్ట కట్టను. నార చీరలే కట్టుకుంటాను, జటలు ధరిస్తాను. నేను కూడా కందమూలములు, తేనె తింటాను " అని ప్రతిజ్ఞ చేశాడు. వెంటనే నార చీరలు ధరించి, భరతుడు ఆ రాత్రికి రాముడు పడుకున్న చోటనే పక్కన భూమి మీద పడుకున్నాడు.

గమనిక:- మరునాడు ఉదయం అందరూ గంగని దాటి ముందుకి బయలేదేరారు.

898. గంగను దాటిన భరతుని పరివారం ఎక్కడికి చేరుకున్నారు ?

జ. ప్రయాగవనం చేరుకున్నారు.

899. ప్రయాగవనం నుంచి ఎవర ఆశ్రమం వైపు వెళ్ళారు ?

జ. భరద్వాజ ఆశ్రమం.

900. భరతుడు తన పరివారాన్ని ఏమని ఆదేశించాడు ?

జ. భరద్వాజ ఆశ్రమమునకు క్రోశెడు దూరం ఉండగానే తన సేనలను, పరివారమును అక్కడే ఆగిపొమ్మని ఆదేశించాడు.

901. భరద్వాజుడు భరతుణ్ణి ఏమని ప్రశ్నించాడు ?

జ. "నాయనా! నీ తల్లికి ఇచ్చిన మాట ప్రకారం, నీ తండ్రి, రాముణ్ణి అడవులకు పంపాడు. వెళ్ళమంటే మరో మాట లేకుండా రాముడు అడవులపాల య్యాడు. అయినా అతన్ని బతకనీయకూడదనుకుని వేటాడాలని ఇంత దూరం వచ్చావా? అంత సేనావాహిని అందుకోసమేనా?" అన్నాడు.

902. భరతుడు భరద్వాజునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?

జ. ."మహర్షి! నేను కైక కొడుకునన్న ఒక్క దోషం తప్ప, నాకే పాపమూ తెలీదు. మీరు త్రికాలవేదులు. అయినా నా పట్ల మీకు ఇలాంటి సంశయం కలిగిందంటే...ఇక నా పుట్టుకకే అర్థం లేదనిపిస్తోంది." అని అన్నాడు.

903. భరతుడు భరద్వాజుని ఏమని అడిగాడు ?

జ. ."అన్న రామయ్య ఎక్కడున్నదీ చెప్పండి మహాత్మా! వెళ్ళి ఆ పురుషోత్తముణ్ణి వేడుకుంటాను." అన్నాడు భరతుడు.

904. భరద్వాజుడు తన ఆశ్రమానికి ఎవరిని ఆహ్వానించాడు ?

జ. భరతుని మంత్రి సామంతుల్నీ, పరివారాన్నీ, సైన్యాన్నీ మా ఆశ్రమానికి విందుకు ఆహ్వానించాడు.

905. భరద్వాజుని ఆశ్రమానికి దేవతలు ఎవరెవరు వచ్చారు ?

జ. విశ్వకర్మ, ఇంద్ర, యమ, వరుణ, కుబేరాది దేవతలను ఆహ్వానించాడు.

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**906. భరద్వాజుడు దేవతలను ఏమని వేడుకున్నాడు ?**

జ. "దేవతలారా! నేను భరతుని పరివారానికి అపూర్వమైన విందు ఏర్పాటు చేయబోతున్నాను. వారందరికీ మీరే మందిరాలు నిర్మించాలి. విందుకు కావాల్సిన సర్వ సామగ్రినీ మీరే సమకూర్చాలి.

**907. భరద్వాజుని ఆశ్రమంలో దేవతలు ఏయే ఏర్పాట్లు చేశారు ?**

జ. దేవతలు ఆ ఏర్పాట్లన్నీ దగ్గరుండి చేశారు. చిత్రంగా ఆ అడవిలో లెక్కకు మిక్కిలిగా భవనాలూ, డేరాలూ, గజాశ్వాలకు శాలలూ, దిగుడు బావులూ, భోజన పదార్థాలూ, పాలూ, జలాలూ, పానకాలూ, ఫలరసాలూ, చందన, పుష్ప, ఫలాలూ, పీటలూ, మంచాలూ సిద్ధమయ్యాయి.

**908. భరతుని కోసం మందిరము నిర్మించినది ఎవరు ?**

జ. విశ్వకర్మ

**910. మందిరంలో ప్రవేశించినది ఎవరు ?**

జ. భరతుడు, తన పురోహితుడు వశిష్ఠుడు తన తమ్ముడు శత్రుఘ్నుడు, తన తల్లులతో మందిరంలో ప్రవేశించాడు.

**911. భరతునికి సేవ చేసినది ఎవరు ?**

జ. బ్రహ్మలోకం నుంచి వచ్చిన స్త్రీలు, కుబేరుడు పంపించిన స్త్రీలు భరతుడికి సేవ చేయసాగారు.

**912. భరతుని పరివారం విందు ఎలా ఆరగించారు ?**

జ. భరతుని పరివారమంతా తమకు నచ్చిన ఆహారం తిని, తాగి గెంతులు వేస్తూ మైమరచి పోయారు. నచ్చిన దుస్తులను ధరించారు. చల్లగా చందనాన్ని పులుముకున్నారు. పుష్పమాలలు వేసుకున్నారు. గంతులు వేశారు.

**913. విందు ఆరగించిన పరివారమంతా ఏమన్నారు ?**

జ. గంతులు వేస్తూ ఇటు దండకకుగానీ, అటు అయోధ్యకుగానీ రానే రామంటూ కేకలేశారు.భరద్వాజుని మందిరంలోనే ఉండిపోతామన్నారు.

**914. భరతుడు కౌశల్య గురించి భరద్వాజునితో ఏమన్నాడు ?**

జ. "సుమిత్ర చెయ్యి పట్టుకొని ఉన్న ఈ అమ్మ, సింహంలా నడవగలిగినవాడు, అదితి ధాతని కన్నట్టు రామచంద్రుడిని కన్నతల్లి, మా అమ్మ కౌసల్య." అని అన్నాడు.

**915. భరతుడు సుమిత్ర గురించి భరద్వాజునితో ఏమన్నాడు ?**

జ. వీరులు, పరాక్రమవంతులైన లక్ష్మణ శత్రుఘ్నులను కన్నతల్లి ఈ సుమిత్ర.

**916. భరతుడు కైక గురించి భరద్వాజునితో ఏమన్నాడు ?**

జ. "రాముడు అరణ్యవాసానికి వెళ్ళడానికి కారణమైనది, కట్టుకున్న భర్త మరణించడానికి కారణమైన దుష్టచరిత్ర కలిగినటువంటిది, ఎప్పుడూ కోరికలు కోరుతూ, క్రోధంగా ఉండేటటువంటి ఈ కైకేయ నా తల్లి " అని అన్నాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

917. భరద్వాజుడు కైక గురించి భరతునితో ఏమన్నాడు ?

జ. భరద్వాజుడు భరతునితో "ఈవిడ రాముని యొక్క అరణ్యవాసమునకు కారణమైన మాట వాస్తవమే. కాని రాముడు అలా అరణ్యవాసానికి వెళితే తప్ప దేవతలకి, ఋషులకి రక్షణ అనేది కలగడం జరగదు. అలా రాముడు అరణ్యవాసానికి వెళ్ళేటట్టు దేవతలు కైకేయ చేత పలికించారు. అందుచేత నువ్వు ఇంక ఎన్నడూ కైక యందు దోషం పట్టకు " అన్నాడు.

918. చిత్రకూట పర్వతం ఎక్కడ ఉంది ?

జ. మందాకినీ నదికి దక్షిణం వైపున ఉంది.

919. సీతారామలక్ష్మణులు ఎక్కడ నివసిస్తున్నారు ?

జ. మందాకిని నదికీ, చిత్రకూటానికీ మధ్యే సీతారామలక్ష్మణులు నివసిస్తున్నారు. పర్ణశాల నిర్మించుకుని ఉంటున్నారు.

గమనిక:- రాముడు ఆశ్రమాన్ని నిర్మించుకొని ఉన్నాడు అని భరద్వాజ మహర్షి చెప్పారు. అందరూ భరద్వాజ మహర్షి చెప్పిన విధంగా రాముడిని చేరుకోవడానికి బయలుదేరారు.

920. చిత్రకూట పర్వతమును సమీపించిన భరతుడు వశిష్టునితో ఏమన్నాడు ?

జ. మహాత్మా ఈ పరిస్థితులను బట్టి చూడగా మనం చిత్రకూట పర్వతానికి సమీపంగా వచ్చినట్లు కనిపిస్తున్నది. అదిగో అదే మందాకినీ నది. ఈ పర్వతం మీదనే కిన్నరలు సంచరిస్తుంటారని ప్రతీతి." అన్నాడు.

921. భరతుడు శత్రుఘ్నునితో ఏమన్నాడు ?

జ. "సోదరా ఈ ప్రశాంతమైన వాతావరణం చూస్తుంటే ఇక్కడ ఖచ్చితంగా ఋషులు నివసిస్తారు అని తెలుస్తోంది. ఇప్పుడు మనం రాముని పర్ణశాలను వెతక వలెను. మన పరివారము నలుదిక్కులకూ వెళ్ళి రాముని జాడ కనుగొనమని చెప్పు" అని అన్నాడు.

గమనిక :-సీతారామలక్ష్మణులు చిత్రకూటం దగ్గర పర్ణశాల నిర్మించుకుని నెలరోజులు అయింది. సుఖ శాంతులతో జీవిస్తున్నారు. వారిని భరతుడు సమీపించే రోజది. ఆ రోజున స్నానసంధ్యాదులు ముగించుకుని సీతారాములు చిత్రకూటపర్వతం అందాలను తిలకిస్తున్నారు.

922. రాముడు సీతతో ఏమన్నాడు ?

జ. "ఈ పర్వతం మీదనే కిన్నర, విద్యాధరులంతా విహరిస్తారు. ఇక్కడే మనమూ ఉంటున్నాం. చాలా గర్వంగా లేదూ?" అడిగాడు రాముడు. నవ్వింది సీత. "అదిగో! ఆ మందాకినీ నదిని చూడు. నదికి ఇరువైపులా గల ఆ ఇసుక దిబ్బలను చూడు, ఎంత బాగున్నాయో కదా! హంసలవిగో కనిపించాయా?"

సీతను అడిగాడు రాముడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**923. సీతారాములు ఆహారం తింటున్నప్పుడు ఏమి జరిగింది ?**

జ. సీత ఆహారాన్ని సిద్ధం చేసింది. తినసాగాడు రాముడు. అంతలో ఆకాశాన్ని అంటే ధూళి లేస్తూ కనిపించింది. భరించలేనంతగా ధ్వని వినవచ్చింది. ఆ ధ్వనికి భయపడి, పక్షులూ, మృగాలూ చెల్లాచెదురుగా పరిగెత్తసాగాయి. రాముడు గమనించాడది.

**924. రాముడు భయంకరమైన ధ్వని విని లక్ష్మణుడితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! ఉవ్వెత్తున లేస్తున్న ఆ ధూళిదుమారాలూ, భయంకరంగా వినవస్తున్న ఆ ధ్వనులూ ఏమై ఉంటాయి? పక్షులూ, మృగాలూ చెల్లాచెదురుగా పరిగెడుతున్నాయి, ఎందుకంటావు?"తనకీ అదే అర్థం కావట్లేదన్నట్టుగా చూశాడు లక్ష్మణుడు. "సింహం గర్జించిందా? లేదంటే ఏ రాజైనా వేటకి వచ్చాడా? చూడు! చెట్టెక్కి చూడు" చెప్పాడు రాముడు.

**925. ధ్వని ఏవైపునుంచి వస్తోంది ?**

జ. ఉత్తరదిక్కు

**926. ఉత్తర దిక్కున లక్ష్మణునికి ఏమి కనిపించింది ?**

జ. ధ్వని వస్తున్న ఉత్తరదిక్కు వైపుగా చూశాడు. పెద్ద సేనావాహిని కనిపించిందతనికి. ఆ వాహిని తాము ఉన్న ప్రదేశం వైపుగా కదలి వస్తోంది. ఆందోళన చెందాడు లక్ష్మణుడు.

**927. సేనావాహినిని చూసి లక్ష్మణుడు రాముడితో ఏమన్నాడు ?**

జ. "అన్నా! పొగరాకుండా ముందు ఆశ్రమంలోని నిప్పును ఆర్పమని వదినమ్మకు చెప్పు."ఆ ప్రయత్నంలో పరుగుదీసింది సీత."రథాలూ, గుర్రాలూ, ఏనుగులుసహా ఒక మహాసైన్యం మనవైపే వస్తున్నదన్నా! ఎందుకైనా మంచిది, వదిన సీతమ్మను, గుహలోనే ఉండమని చెప్పు." అరిచాడు లక్ష్మణుడు. రాముడు ఆలోచనలో పడ్డాడు."అన్నా నువ్వు తక్షణం కవచం ధరించు. యుద్ధానికి సిద్ధంకా! అలాగే మనం ఉన్నచోటు నుంచి యుద్ధం చేస్తే బాగుంటుందో, లేదంటే కొండెక్కి యుద్ధం చేస్తే బాగుంటుందో ఆలోచించు." గట్టిగా అరిచాడు లక్ష్మణుడు.

**928. రాముడు లక్ష్మణుడు తో ఏమన్నాడు ?**

జ. "ముందు ఆ సైన్యం ఎవరిదో సరిగా చూడు." లక్ష్మణా !" చూశాడు లక్ష్మణుడు.చూడగా చూడగా వారంతా అయోధ్యవాసులని గుర్తించాడు.

**929. అయోధ్య వాసులను గుర్తించిన లక్ష్మణుడు రాముడితో ఏమన్నాడు ?**

జ. ఆగ్రహం పెల్లుబికింది. చెప్పాడిలా."అన్నా! ఆ సైన్యం అంతా మనదే! నీచుడు భరతుడు ముందుండి నడిపిస్తున్నాడు."ఆశ్చర్యపోయాడు రాముడు."అడ్డదారిన రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నది కాక, శత్రుశేషం ఉంచకూడదనుకున్నాడేమో నిన్నూ, నన్నూ చంపడానికే భరతుడు వస్తున్నాడు." అన్నాడు లక్ష్మణుడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**930. లక్ష్మణుడు ఏమని ప్రతిజ్ఞ చేశాడు ?**

జ. "అన్నా! తట్టుకోలేకపోతున్నాను. భరతుని అంతు చూసి కాని నేను నిద్రపోను. కైక బంధు మిత్రులనూ, సైన్యాన్నీ నా బాణాలతో మట్టుబెట్టి, ఈ భూమండలం అంతా నీకు చిటికెలో సమర్పిస్తాను. ఇదే నా ప్రతిజ్ఞ" అన్నాడు లక్ష్మణుడు.

**931. లక్ష్మణుని ఆగ్రహం చూసిన రాముడు ఏమన్నాడు ?**

జ. రాముడు లక్ష్మణుని భుజం మీద చేయి వేసి, దగ్గరగా తీసుకున్నాడతన్ని."పొరబడుతున్నావు లక్ష్మణా! భరతుడు ధర్మపరాయణుడు. జరిగిందంతా తెలుసుకుని, తల్లిని దూషించి, తండ్రిని ఒప్పించి, రాజ్యాన్ని నాకు అప్పగించడానికే వస్తున్నాడనిపిస్తోంది. ఈ బాణాలతో మనకిప్పుడు పనిలేదయ్యా, విడిచిపెట్టు." అన్నాడు రాముడు. అన్న మాట జవదాటడు లక్ష్మణుడు. వెంటనే యథాస్థానంలో విల్లునీ, బాణాలనూ భద్రపరిచాడు.

**932. రాముడు లక్ష్మణునికి ఏవిధంగా సర్ది చెప్పాడు ?**

జ. లక్ష్మణుడు ఆ చెట్టు మీద కూర్చుని భరతుడి మీద కోపంతో బుసలు కొడుతూ ఉండేసరికి " నీకు రాజ్యం చెయ్యాలని ఉందేమో, నేను భరతుడితో చెప్పి రాజ్యాన్ని నీకు ఇమ్మంటాను, భరతుడు ఎటువంటి వాడో చూద్దువు కాని " అని రాముడు అన్నాడు.

**933. తన మాటలకు సిగ్గు పడిన లక్ష్మణుడు రాముడితో ఏమన్నాడు ?**

జ. " అన్నయ్యా! నిన్ను చూడడానికి దశరథ మహారాజు గారు వచ్చారేమో. వదిన ఇక్కడ అరణ్యాలలో బాధపడుతుందని, తనని తీసుకెళ్ళడానికి నాన్నగారు వచ్చుంటారు " అన్నాడు.

**934. తమవైపు వస్తున్న సైన్యమును చూసి రాముడు లక్ష్మణుడుతో ఏమన్నాడు ?**

జ. అప్పటిదాకా కూర్చొని ఉన్న రాముడు ఒకసారి పైకిలేచి ఆ సైన్యం వైపు చూసి " నాన్నగారు అధిరోహించేటటువంటి శత్రుంజయం అనే భద్రగజం కనిపిస్తుంది, ఆ భద్రగజం మీద తెల్లటి గొడుగు నీడలో నాన్నగారు వస్తుంటారు, కాని ఇవ్వాళ ఆ గజం మీద తెల్లటి గొడుగు నాకు కనపడడం లేదు లక్ష్మణా, నా మనసు ఏదో పీడని సంకిస్తుంది " అన్నాడు.

**935. సీతారాముల లక్ష్మణుల వద్దకు వస్తున్న భరతుడు వశిష్టునితో ఏమన్నాడు ?**

జ. ముందుకు నడుస్తున్న సైన్యాన్నీ, పరివారాన్నీ ఆగమన్నాడు భరతుడు. ఆగారు. గురుదేవుడు వసిష్ఠుణ్ణి చూశాడతను."గురుదేవా! మీరు మా తల్లులతో అన్నగారి దగ్గరకు నిదానంగా రండి." చెప్పాడు.

**936. భరతుడు శత్రుఘ్నునితో ఏమన్నాడు ?**

జ. తమ్ముడు శత్రుఘ్నుని చేర పిలిచాడు. వచ్చాడతను."ఇక్కణ్ణుంచి మనం అంతా అన్న దగ్గరకు నడుచుకుంటూ వెళ్దాం. దారి చూపిస్తూ ముందు బోయలు నడుస్తారు. వారిని నువ్వు అనుసరిస్తావు. నిన్ను నేను అనుసరిస్తాను. నన్ను బంధువులసహా గుహుడు అనుసరిస్తాడు. తల్లులూ, గురుదేవులూ, మంత్రులూ, పౌరముఖ్యులూ వారి వెనక వస్తారు." అన్నాడు భరతుడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**937. రాముని వెతుకుతూ భరతుని సైన్యం ఏ చెట్టు కిందికి వచ్చారు ?**

జ. అందరూ ఒక సాలవృక్షము కిందికి వచ్చారు.

**938. సాలవృక్షము కింద ఉన్న వారికి ఏమి కనిపించింది ?**

జ. గాలిలోకి లేస్తున్న పొగ కనిపించింది.

**939. గాలిలో లేస్తున్న పొగను చూసి భరతుడు ఏమనుకున్నాడు ?**

జ. ఇక్కడ ఏదో ఆశ్రమం ఉంది ఆ ఆశ్రమం రాముడిది అయి ఉండవచ్చు అని అనుకున్నాడు భరతుడు.

**940. గుహుడు భరతునితో ఏమన్నాడు ?**

జ. పరివారమంతా విరగబూసిన చెట్ల మధ్య నుంచి నడుస్తున్నారు. మునుల ఆశ్రమాలు కనిపించాయి వారికి. పొగ వస్తున్న శ్రీరామకుటీరం కూడా కనిపించింది."అదిగదిగో! అదే శ్రీరాముని కుటీరం." భరతుణ్ణి సమీపించి ఆనందంగా చెప్పాడు గుహుడు.

**941. భరతునికి శ్రీరాముడు ఏవిధంగా కనిపించాడు ?**

జ. అగ్నిజ్వాలలు లేస్తున్న వేదిక ముందు చెరోవైపూ సీతాలక్ష్మణులు కూర్చుని ఉంటే... నడుమ ధర్మమూర్తి రాముడు కన్పించాడతనికి. జడలుతో ఉన్నాడు రాముడు. నారచీరలతో ఉన్నాడు. జింక చర్మాన్ని ఉత్తరీయంగా ధరించి ఉన్నాడు.

**942. భరతుడు శ్రీరామునికి ఏవిధంగా కనిపించాడు ?**

జ. భరతుణ్ణి పరిశీలనగా చూశాడు రాముడు. నారలు ధరించి ఉన్నాడతను. కృశించి ఉన్నాడు. ధూళి కొట్టుకుపోయి ఉన్నాడు. జాలి చెందాడు రాముడు.

**943. భరతుని చూసిన గిరిజనులు ఏమని మాట్లాడుకున్నారు ?**

జ. ఆ అరణ్యంలోకి ఒకేసారి ఇంత గొప్ప సైన్యం వచ్చేసరికి, ఆ ప్రాంతంలో ఉంటున్నటువంటి గిరిజనులు అందరూ అక్కడికి చేరి " ఈ మధ్య పర్ణశాల కట్టుకొని ఉంటున్నాయన తమ్ముడంట ఈయన, ఆయన రాజు అంట, తండ్రి మాట కోసం అరణ్యానికి వచ్చాడంట రాజ్యం వద్దని, ఆ అన్నయ్యని తీసుకెళ్ళడానికి తమ్ముడు వచ్చాడంట, ఎక్కడైనా చూసామా ఈ విడ్డూరం, రాజ్యం నాకు వద్దంటే, నాకు వద్దని దెబ్బలాడుకుంటున్నారు, ఆహా, ఏమి అన్నదమ్ములయ్యా " అని ఆ గిరిజనులు మాట్లాడుకుంటున్నారు.

**944. భరతున్ని శ్రీరాముడు ఏమని ప్రశ్నించాడు ?**

జ. "ఏంటయ్యా ఇది? నువ్వెందుకు ఈ నారచీరలు ధరించావు?" అడిగాడు రాముడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**945. రాముడు తల్లిదండ్రుల గురించి భరతుని ఏమని అడిగాడు ?**

జ. "సత్యసంధుడూ, ధర్మపరాయణుడూ, పుణ్యమూర్తీ తండ్రిగారు ఎలా ఉన్నారయ్యా? వారు క్షేమమే కదా? నీ అదృష్టం, నిత్యం ఆయన్ని సేవించ గలగడం. పూజ్య గురుదేవులు వసిష్ఠుల వారు ఆరోగ్యంగానే ఉన్నారు కదా? వారు చెప్పింది ఆచ రించడం అన్ని విధాలా మనకి మంచిది. పిన్నమ్మ, కైకమ్మ చెప్పిన మీదట ఒక్క క్షణం కూడాఅయోధ్యలో ఉండరాదని వచ్చేశాను. మళ్ళీ పిన్నమ్మను చూసేందుకు నేను వెళ్ళనే లేదు. ఆమె క్షేమమే కదా?" అని రాముడు అడిగాడు.

**946. తనకు రాజనీతిని బోధించిన రామునితో భరతుడు ఏమన్నాడు ?**

జ. రాముడి మాటలు విన్న భరతుడు " అన్నయ్యా! నువ్వు నాకు ఇవన్నీ చెప్పినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. కాని, నాకు ఎందుకు అన్నయ్యా ఈ ధర్మాలన్నీ, ఈ ధర్మాలన్నీ రాజుకి కావాలి, నేను రాజుని కాను, ఎప్పటికి రాజుని కాను. కాని అన్నయ్యా, మన వంశంలో ఉన్న సంప్రదాయం ప్రకారం, ఎవరు పెద్ద కొడుకుగా జన్మిస్తాడో, వాడు మాత్రమే పట్టాభిషేకం చేయించుకోవాలి. నాకు ఈ ధర్మం ఒక్కటే తెలుసు. నాకన్నా పెద్దవాడివి నువ్వు ఉండగా, నేను రాజధర్మాలు తెలుసుకోవలసిన అవసరం లేదు. అందుకని నేను ఎప్పుడు ఆ రాజధర్మాల్ని తెలుసుకోలేదు." అని అన్నాడు.

**947. దశరథుని మరణ వార్తను రాముడికి తెలియజేసిన ఎవరు ?**

జ. భరతుడు

**948. దశరథుని మరణ వార్తను సీతాలక్షమణులకు తెలియజేసిన ఎవరు ?**

జ. రాముడు

**949. దశరథుని మరణవార్త విని రాముడు సీతాలక్షమణులతో ఏమన్నాడు ?**

జ. " భరతుడు ఇప్పుడే వచ్చి ఒక మాట చెప్పాడు. సీతా! మీ మామగారు మరణించారు. లక్ష్మణా, నీకు తండ్రిగారు మరణించారు. జీవితంలో ఎన్నడూ నడవకూడని నడక నడుద్దాము సీతా, బయలదేరు " అన్నాడు.

**950. భరతుడు రాముని ఏమని వేడుకున్నాడు ?**

జ. "తమకు ప్రియమైన వారు తర్పణాలిస్తే మృతి చెందిన వారు ఎంతగానో సంతోషిస్తారట! తండ్రిగారికి నువ్వంటే చాలా ప్రీతి. అందుకే చెబుతున్నానన్నా! ముందు తండ్రిగారికి తర్పణం విడిచి రా, ఆయనకి ఉత్తమగతులు ప్రసాదించు." వేడుకున్నాడు భరతుడు.

**951. రాముడు భరతునితో ఏమన్నాడు ?**

జ. "నాయనా భరతా! తండ్రిగారి అంత్యక్రియలు చేసే భాగ్యం నీకూ, సోదరుడు శత్రుఘ్నునికే దక్కింది. నేనూ లక్ష్మణుడూ ఉన్నాం, దురదృష్టవంతులం. మాకు ఆ అదృష్టం లేకపోయింది." అని అన్నాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

952. రాముడు ఏ నదిలో స్నానం చేశాడు ?

జ. మందాకినీ నది

953. స్నానం చేశాక రాముడుఏ దిక్కుకు తిరిగాడు ?

జ. దక్షిణ దిక్కు

954. నదిలోని నీటిని తీసుకుని రాముడు దశరథుని ఏమని పూజించాడు ?

జ. "తండ్రీ! నేను నీకు ఇచ్చే ఈ జలాలు పితృలోకంలో ఉన్న నీకు సకల సుఖాలూ కలిగించుగాక." అన్నాడు. తర్పణం వదిలాడు.

955. రాముడు తన తండ్రికి పిండమును ఏ పదార్థంతో పెట్టాడు ?

జ. గారపిండీ, రేగుపళ్ళతో చేసిన పిండాలను తీసుకున్నాడు రాముడు.

956. పిండ ప్రధాన సమయంలో రాముడు ఏమన్నాడు ?

జ. "ధర్మమూర్తీ! తాము స్వీకరించే ఆహారాన్నే దేవతలకూ, పితృదేవతలకూ మానవులు సమర్పించడం సంప్రదాయం. అందుకు అనుగుణంగానే నేనూ ప్రవర్తిస్తున్నాను. మాకు ఆహారమైన ఈ గారపిండి పిండాలనే నీకు సమర్పిస్తున్నాను. స్వీకరించు." అన్నాడు.

957. దశరథునికి పిండ ప్రధానం చేశాక భరతుడు రామునితో ఏమన్నాడు ?

జ. " అన్నయ్యా! నేను ఎప్పుడూ రాజ్యం కోరుకోలేదు. మా అమ్మ అడిగిందన్న మాట నాకు తెలీదు. నాకు ఈ రాజ్యం అక్కరలేదు. ఈ రాజ్యాన్ని నువ్వు మాత్రమే భరించగలవు, నేను భరించలేను, అందుకనే ఇంతమంది పౌరులు, జానపదులు మొదలైన వారు వచ్చారు. కనుక, దయచేసి ఈ రాజ్యాన్ని స్వీకరించు " అన్నాడు.

958. భరతుని మాటలకు రాముని సమాధానం ఏమిటి ?

జ. మనం ఎక్కడ ఉండాలో నిర్ణయించాల్సిన వాడు మన తండ్రిగారు. ఆయన నన్ను 14 సంవత్సరాలు అరణ్యవాసం చెయ్యమన్నారు, నిన్ను రాజ్యం తీసుకోమన్నారు. నీకు ఇచ్చినది నువ్వు తీసుకో, నాకు ఇచ్చినది నేను తీసుకుంటాను. అంతేకాని తండ్రిగారు ఇచ్చినదాన్ని తారుమారు చేసే అధికారం మనకి లేదు " అని రాముడు అన్నాడు.

గమనిక:- రాముడిని చేరుకోవాలనే తొందరలో, భరతశత్రుఘ్నులు మిగతా పరివార జనులకంటే ముందు వచ్చారు.

959. అడవిలో అడుగుజాడలు చూసిన కౌసల్య సుమిత్రతో ఏమన్నది ?

జ. "సుమిత్రా! ఈ అడుగు జాడలు మన సీతారామలక్ష్మణులివే! వీళ్ళు తప్ప మరొకరు లేని ఈ అడవిలో పాపం! ఈ ముగ్గురూ ఎలా జీవిస్తున్నారో కదా? ఇదిగో ఈ అడుగుజాడలన్నీ లక్ష్మణునివే! ఇంత ఎక్కువగా అతని అడుగుజాడలు ఇక్కడ కనిపిస్తున్నాయంటే... లక్ష్మణుడే ఈ రేవు నుంచి ఆశ్ర మానికి నీరు తీసుకుని వెళ్తున్నాడనిపిస్తోంది. రాకుమారులై ఉండి, ఎన్ని బాధలు పడుతున్నారో?"కన్నీరుపెట్టుకుంది కౌసల్యాదేవి.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**960. దశరథునికి సమర్పించిన పిండాలను చూసి కౌసల్య వశిష్ఠునితో ఏమన్నది ?**

జ. "మహర్షీ! నా రాముడు తండ్రికి సమర్పించిన ఈ పిండాలను చూశారా? గారపిండి పిండాలు. చక్రవర్తి తండ్రికి, రాకుమారుడు రాముడు సమర్పించిన ఈ నిరుపేద ఆహారాన్ని చూడడానికా నేనింకా బతికి ఉన్నది. అయ్యో! ఖర్మ" అన్నది.

గమనిక:- రాముణ్ణి చూశారంతా. 'రామా' అంటూ చేతులు జాచి పరుగుదీశారు. తల్లులు అలా వస్తోంటే తనూ చేతుల జాచి పరుగుదీసి, వారికి ఎదురెళ్ళాడు రాముడు. తల్లుల పాదాలకు నమస్క రించాడు. 'నాయనా' అంటూ లేవదీశారతన్ని. కౌగిలించుకుని వెన్ను నిమిరారు. లక్ష్మణుని కూడా కౌగిలించుకుని, కన్నీరు పెట్టారు. 'అత్తయ్యా' అంటూ పరిగెత్తుకు వస్తున్న సీతాదేవిని చూశారు. 'తల్లీ' అంటూ చేతులు జాచారు ముగ్గురు రాణులూ. వాడిన పువ్వులా ఉంది సీత. దగ్గరగా తీసుకున్నారామెను. ముద్దులతో ముంచెత్తారు. ఆమె శిరసుకి, తమ శిరసులు తాటించి, దుఃఖించసాగారు.

**961. సీతను చూసి కౌసల్య ఏమన్నది ?**

జ. "జనకమహారాజు కూతురివి. దశరథమహారాజు కోడలివి. పరాక్రమానికి పెట్టింది పేరు, రాముడి భార్యవై ఉండి, ఎన్ని కష్టాలు పడుతున్నావు తల్లీ." అంది కౌసల్య.

**962. సీతను చూసి సుమిత్ర కౌసల్యతో ఏమన్నది ?**

జ. "చూడక్కా ఎలా ఉందో? వాడిన కలవపువ్వులా ఉంది. ధూళికప్పిన అద్దంలా ఉంది." అంది సుమిత్ర.

**963. తన ఎదురుగా కూర్చున్న భరతున్ని చూసి రాముడు ఏమని ప్రశ్నించాడు ?**

జ. "భరతా! ఈ నారచీరలు, జటలు, జింక చర్మం నువ్వెందుకు ధరించావయ్యా? ఈ అడవులకు ఎందుకొచ్చావు?" అన్నాడు.

**964. భరతుడు ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "ఏం చెప్పను అన్నా? ఇచ్చిన మాటకు కట్టుబడి, నాన్నగారు నిన్ను అడవులకు పంపారు. ఆ బాధతో ఆయన స్వర్గస్తులయ్యారు. ఇక మా అమ్మ సంగతి... ఈ అనర్థాలన్నిటికీ తానే మూలకారణం. ఆ పాపానికి ప్రాయశ్చిత్తంగా విధవ రాలయింది. అందరి చేతా చీ కొట్టించుకుంది. నా పరిస్థితి అంటావా? నేనే నిన్ను అడవులకు పంపించానని అంటున్నారంతా. ఈ నిందను నేను భరించలేకపోతున్నాను." అన్నాడు భరతుడు.

**965. రాముడు భరతుని కోరికను ఎందుకు తిరస్కరించాడు ?**

జ. "తండ్రిగారు నాకిందులో అన్యాయం చేసింది కూడా ఏమీ లేదు. నన్ను రాజుని చేద్దామనుకున్న తండ్రికి, నన్ను అరణ్యాలకు పంపే అధి కారం కూడా ఉంది. తండ్రిని గౌరవించినట్లే, తల్లిని కూడా మనం గౌరవించాలి. మన తల్లి దండ్రులు గొప్పవారయ్యా! నా అరణ్యవాసం వారి కోరిక. దానిని కాదని, నేను రాజ్యాన్ని స్వీకరించడం ధర్మం కాదు." అన్నాడు రాముడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**966. భరతుడు రాముతో ఏమన్నాడు ?**

జ. "అన్నా, నువ్వన్నట్టుగానే నా క్షేమం కోరే నా తల్లి, తండ్రిగారి నుంచి రాజ్యాన్ని తీసుకుని నాకు అప్పగించింది. ఇప్పుడు అది తప్పు అని తెలుసుకుంది. తెలుసుకుని, ఆ రాజ్యాన్ని నీకు అప్పగించేందుకు ఇక్కడికి వచ్చింది. తల్లి మాటకు నేనూ ఎదురు చెప్పను. చెప్పలేను. దయచేసి మా అమ్మ మాట నువ్వూ కాదనకు. రాజ్యాన్ని స్వీకరించు."భరతుడు బలే అడిగాడనుకున్నారు పౌర ప్రముఖులు.

**967. భరతునికి రాముని సమాధానం ఏమిటి ?**

జ. "మన తల్లిదండ్రులే నా వనవాసానికి కారణమని నువ్వు భావిస్తున్నట్టున్నావు. కాదు నాయనా! ఇదంతా దైవలీల. విధిని ఎదిరించడం ఎవరి తరమూ కాదు. ఆలోచిస్తే, తర్కిస్తే గొప్ప విషయాలను గురించి ఆలోచించాలిగాని, వేరే వాటిని గురించి ఆలోచించి కాలాన్ని వృధా చెయ్యకూడదు."తన ఆలోచన వేరు, తన తర్కం వేరు అన్నది స్పష్టం చేశాడు రాముడు.

**968. భరతుడు చివరగా రామునితో ఏమన్నాడు ?**

జ. "నువ్వు రాజ్యాన్ని స్వీకరించావా, ఆనందిస్తాను. నీతో పాటు అయోధ్యకు తిరిగి వస్తాను. నువ్వు స్వీకరించలేదూ, నేను అయోధ్యకు తిరిగి వెళ్ళే ప్రసక్తే లేదు." గట్టిగా చెప్పాడు భరతుడు.

గమనిక:- జరిగిందంతా గమనించింది కైక. అంత టికీ తానే కారణమని గగ్గోలుగా రోదించింది. ఆమెను కౌసల్యా, సుమిత్రలు ఓదార్చసాగారు.

**969. "పున్నామనరకం నుండి తండ్రిని కొడుకే రక్షించాలి." ఈ మాటలు అన్నది ఎవరు ?**

జ. గయుడు

**970. గయుడు ఎవరు ?**

జ. గయుడు ఒక గంధర్వుడు, మణిపురమునకు రాజు.

**971. గయుని మాటలను భరతునితో రాముడు ఎలా చెప్పాడు ?**

జ. "భరతా! నీకు ఈ సంగతి తెలుసా? తండ్రి కోరిక కొడుకే నెరవేర్చాలి. ఆయన్ని పున్నామనరకం నుండి కొడుకే రక్షించాలి. అప్పుడే ఆ కొడుకుని 'పుత్రుడు' అంటారని గయుడు అన్నాడని రాముడు భరతునితో చెబుతాడు.

**972. గయుడు ఈ మాటలను ఎవరి సమక్షంలో చెప్పాడు ?**

జ. ఈ మాటను గయుడు పితృదేవతల సమక్షంలో చెప్పాడు.

**973. రాముడు, భరతుడు మధ్య జరిగిన సంభాషణలు వినడానికి ఎవరెవరు వచ్చారు ?**

జ. రామభరతుల మధ్య జెరుగుతున్న ఈ ధర్మ సంభాషణని వినడానికి దేవతలు, మహర్షులు మొదలైన వారు వచ్చి నిలబడ్డారు.

**974. భరతున్ని సమర్థించినది ఎవరు ?**

జ. జాబాలి

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**975. జాబాలి ఎవరు ?**

జ. జాబాలి రాజపురోహితుడు

**976. రామునికి కోపం వచ్చేలా మాట్లాడింది ఎవరు ?**

జ. జాబాలి

**977. జాబాలి రామునితో ఏమన్నాడు ?**

జ. "రామచంద్రా! అన్నీ తెలిసినవాడివి, నీకు ఈ భ్రమలు ఎలా ఏర్పడ్డాయో నాకు అర్థం కావట్లేదు. పదే పదే తండ్రీ, వారి ఆజ్ఞ అంటూ, ధర్మం తప్పరాదంటున్నావు. ఎవరు తండ్రి? ఎవరు కొడుకు? ఈ ప్రపంచంలోనికి ఒంటరిగా వచ్చి ఒంటరిగా వెళ్ళిపోయే జీవికి బంధాలూ, అనుబంధాలూ ఉంటాయా? దారిలో అనేక మంది బాటసారులు కలుస్తారు. కలసి, విశ్రాంతి వేళ సత్రంలో స్నేహితులవుతారు. తర్వాత మళ్ళీ మామూలే! ఎవరి దారి వారిదే! అలాగే తల్లీ, తండ్రీ, బంధువులంతా. ఆయువు ఉన్నంతవరకే అనుబంధాలు. ఆయువు తీరితే అనుబంధాలూ తీరినట్టే."

"నీ తండ్రి దశరథమహారాజు మరణించాడు. పంచభూతాల్లో కలసిపోయాడు. నీకూ, ఆయనకీ ఇప్పుడు ఎలాంటి సంబంధమూ లేదు. అర్థ ధర్మాలకై శ్రమించేవారు, ఆ శ్రమలోనే జీవితాన్ని అంతం చేసుకుంటారు. ప్రత్యక్షంగా కనిపించే సుఖాన్ని కాదనుకుని, సందేహాస్పదమైన పరోక్ష సుఖాన్ని ఆశించే నీలాంటి వారిని ఏమనాలి? బాధపడనంటే నిన్ను 'మందబుద్ధి' అనాలి."

"తపస్సు, యజ్ఞం, దానం, శ్రాద్ధకర్మలు...ఇవన్నీ చేయక తప్పదన్నవారంతా, ఎదుటి వ్యక్తి ధనాన్ని ఆశించి చెప్పే మాటలేకాని మరొకటి కాదు. జాగ్రత్తగా ఆలోచించు రామా! ఇంతకంటే మంచి అవకాశం లేదు, రాదు. భరతుడు బతిమలాడుతున్నాడు. కాదనకు. రాజ్యాన్ని స్వీకరించు. సీతాదేవితో సర్వసుఖాలూ అనుభవించు." అన్నాడు జాబాలి. నాస్తికవాదాన్ని తెలివిగా రాముని ముందు ఉంచాడతను. రాముడు ఆవేశపడినా పట్టించుకోలేదు. చెప్పాల్సింది చెప్పానన్నట్టుగా, మాట్లాడి మౌనంగా నిల్చున్నాడు.

**978. రాముడు జాబాలితో ఏమన్నాడు ?**

జ. "జాబాలీ! నీ మాటలు వినడానికి చాలా బాగున్నాయి. కాని, అవి ధర్మవిరుద్ధం. వాటిని అంగీకరించడం అసాధ్యం. నువ్వు ధర్మవేషధారివేగాని, ధార్మికుడివి కావు. అది ఇన్నాళ్ళకు స్పష్టమైంది. నీ మాటలు నమ్మి, తండ్రికి ఇచ్చిన మాటను కాదని, రాజునై, రేపు ప్రజలకు ఏ మొహంతో ధర్మాన్ని బోధించమంటావు? ఉత్తమగతులు సాధించే పద్ధతా ఇది? రాజే ధర్మహీనుడూ, నాస్తికుడూ అయితే దైవం, పరలోకం లేవని బోధిస్తే రేపు ప్రజలు ఇష్టానుసారం వర్తించరా? వర్తించి, పాపాలను మూటగడితే, ఆ పాపఫలితాలను రాజుగా నేనే కదా భరించాల్సింది?" అడిగాడు రాముడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

979. రాముడు కోపంతో జాబాలిని ఏమన్నాడు ?
జ. ."నేను సత్యసంధుణ్ణి. ఇవాళ భరతుడు బతిమలాడాడని, తండ్రికి ఇచ్చిన మాటను కాదనలేను. మనది కర్మభూమి. ఈ భూమిలో పుట్టిన నేను పుణ్యకర్మలే చెయ్యాలి. చేస్తాను. రాజపురోహితుడివి. పైగా ఆచార్యుడివి. నీకు ఈ నాస్తికవాదం ఎలా వంటబట్టింది జాబాలీ! ఇందుకు నిన్ను కాదు, నీకు జన్మను ఇచ్చిన నీ తండ్రిని అనాలి." అని రాముడు అన్నాడు.

980. జాబాలి రాముడిని ఏమని వేడుకున్నాడు ?
జ. రామా అంటూ జాబాలి రాముని కాళ్ళ మీద పడ్డాడు. "నేను నాస్తికుణ్ణి కాను రామా! కాకపోతే అటు భరతుడూ, ఇటు నువ్వూ రాజ్యాన్ని తిరస్కరిస్తే రేపురాజ్యం ఏం కావాలి చెప్పు? అరాచక పరిస్థితులు నెలకొంటే అయోధ్య నామ రూపాలు లేకుండా పోదా? అందుకే కావాలనే నాస్తికవాదం నీ ముందుంచాను, నీ మనసు కష్టపెడితే నన్ను క్షమించు." అన్నాడు జాబాలి.

981. రాముడు, జాబాలికి మధ్య జరుగుతున్న సంభాషణలో మధ్యలో మాట్లాడింది ఎవరు ?
జ. వశిష్టుడు

982. వశిష్ఠుడు రామునితో ఏమన్నాడు ?
జ. "రామా! నిన్ను రాజుని చెయ్యడానికే జాబాలి నాస్తికవాదం చేశాడుగాని, నిజానికి అతడు నాస్తికుడు కాడయ్యా. అతన్ని క్షమించు." అని అన్నాడు.

983. వశిష్టుడు రాముడిని ఏమని ఆదేశించాడు ?
జ. "మనువు కాలం నుండి మీ వంశానికి నేను ఆచార్యుణ్ణి. మీ వంశధర్మాలన్నీ నాకు బాగాతెలుసు. మీ వంశంలో పెద్దకుమారుడే రాజు. ఆ ఆచారాన్ని అనుసరించి, నువ్వే రాజువి కావాలి. నువ్వే రాజ్యాన్ని పాలించాలి." అన్నాడు వశిష్ఠుడు.

984. రాముడు వశిష్టునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?
జ. నా దృష్టిలో గురుదేవులు కంటే తల్లిదండ్రులే గొప్పవారు. నా విషయంలో నా తల్లికంటే నా తండ్రి ఇంకా గొప్పవాడు. ఆయనకి ఇచ్చిన మాటను నేను జవదాటను. నేను రాజ్యాన్ని స్వీకరించను. ఈ మాటలు మీ మనసుకి బాధ కలిగిస్తే నన్ను క్షమించండి. ఇక ఈ విషయమై వాదోపవాదాలూ, చర్చలూ అట్టే నేను సహించలేను." అన్నాడు రాముడు. తన నిర్ణయానికి తిరుగులేదన్నట్టుగా ఆఖరికి చెప్పాడు.

985. భరతుడు తన మాటలను రామునికి ఏవిధంగా తెలియజేశాడు ?
జ. భరతుడు సుమంత్రుడిని పిలిచి " దర్భలు తీసుకొచ్చి ఇక్కడ పరవండి, నేను ముఖం మీద బట్ట వేసుకొని, ఏది చూడకుండా, రాముడికి ఎదురుగా కూర్చుంటాను " అన్నాడు
(పూర్వకాలంలో రాజు తప్పుచేస్తే, ధర్మం తప్పితే, బ్రాహ్మణులు ఇలా ముఖం మీద గుడ్డ వేసుకొని రాజుకి ఎదురుగా కూర్చునేవారు, రాజుకి తన తప్పుని తెలియచెయ్యడం కోసమని).
అప్పుడు వెంటనే సుమంత్రుడు దర్భలని పరిచేశాడు, వాటి మీద భరతుడు ముఖం మీద బట్ట వేసుకొని కూర్చున్నాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**986. భరతుడు చేసిన పనికి రాముడు ఏమన్నాడు ?**

జ. " నువ్వు నన్ను ఇలా నిర్బంధించచ్చా భరతా, నేను ఏ తప్పు చేసానని నువ్వు ఇలా దర్భల మీద కూర్చున్నావు. ఇలా బ్రాహ్మణుడు కూర్చుంటాడు, నువ్వు బ్రాహ్మణుడివి కాదు, క్షత్రియుడవి. క్షత్రియుడవైన నువ్వు ఇలా కూర్చోవడం నీ మొదటి తప్పు. నా యందు ఏ తప్పు లేకపోయినా నువ్వు ఇలా కూర్చోవడం నీ రెండవ తప్పు. కాబట్టి నువ్వు చేసిన ఈ దోషముల యొక్క పరిష్కారానికి లేచి ఆచమనం చెయ్యి, అలాగే ఒక ధార్మికుడిని ముట్టుకో " అన్నాడు.

**987. భరతుడు తన పరివారంతో ఏమన్నాడు ?**

జ. " రాముడు ఎంత చెప్పినా రానంటున్నాడు. అందుకని నేను కూడా ఇక్కడే రాముడితో ఉండిపోతాను, లేకపోతే నా బదులు రాముడు రాజ్య పాలనం చేస్తాడు, నేను అరణ్యాలలో ఉంటాను " అన్నాడు.

**988. రాముడు ప్రజలతో ఏమన్నాడు ?**

జ. ."మహాజనులారా! మా తండ్రిగారు సజీవంగా ఉన్నప్పుడు చెప్పిన మాటలవి. నేను అరణ్యవాసం చెయ్యాలి. తమ్ముడు భరతుడు రాజ్యాన్ని స్వీకరించాలి. ఇప్పుడు వారు లేకపోయినంత మాత్రాన వారి మాట తప్పడం ధర్మం కాదు. ప్రతినిధుల నియామకం, మార్గాంతరం లేనప్పుడు, మనకు శక్తి చాలదనుకున్నప్పుడు మాత్రమే జరుగుతుంది. అలాగే శాస్త్రం అంగీకరించింది. వనవాసం చేసేందుకు నేను అన్ని విధాలా అర్హుణ్ణి. నా భారాన్ని బాలుడైన భరతునికి అప్పగించడం న్యాయం కాదు." అని అన్నాడు.

**989. రాముని మాటలు విన్న ఋషులు భరతునితో ఏమన్నారు ?**

జ. "భరతకుమారా! మీ తండ్రికి ఉత్తమలోకాలు ప్రాప్తించాలంటే, రాముడు చెప్పినట్టుగా చేయడమే మంచిది. తండ్రి ఋణం తీర్చడానికి రాముడు ఎలాగైతే వనవాసం చేస్తాడో అలాగే నువ్వు కూడా రాజ్యాన్ని పాలించక తప్పదు. కైకమ్మకు ఇచ్చిన వరాలు మీ ఇద్దరు అన్నదమ్ములూ చెల్లించినప్పుడే మీ తండ్రి స్వర్గసుఖాలు అనుభవిస్తాడని తెలుసుకో." అని అన్నారు.

**990. రాముడు చివరగా భరతునితో ఏమన్నాడు ?**

జ. "చందమామ నుండి వెన్నెల వేరు కావచ్చు. హిమవంతుని నుండి మంచు మాయం కావచ్చు. సముద్రం చెలియలికట్ట దాటవచ్చు. ఈ రాముడు మాత్రం తండ్రికి ఇచ్చిన మాటను జవదాటడు. నన్ను అర్థం చేసుకో."తన స్థిర నిర్ణయాన్ని తెలియజేసి, కళ్ళు మూసు కున్నాడు రాముడు.

**991. భరతుడు తన మనసులో ఏమనుకున్నాడు ?**

జ. అన్న అయో ధ్యకు రాడుగాక రాడనుకున్నాడు భరతుడు.

**992. వశిష్ఠుడు రామునితో ఏమన్నాడు ?**

జ. ఈ సమయంలో వశిష్ఠుడు లేచి " అయితే రామ, నీదైన రాజ్యాన్ని భరతుడు ఈ 14 సంవత్సరాలు పరిపాలిస్తాడు, నువ్వు తిరిగొచ్చాక నీకు ఇస్తాడు " అని అన్నాడు.

అమిరిశెట్టి అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**993. వశిష్టుడు భరతునితో ఏమన్నాడు ?**

జ. " భరతా! ఈ పాదుకల మీద రాముడిని ఒకసారి ఎక్కి దిగమను. ఇక నుంచి అయోధ్యని ఈ పాదుకలు పరిపాలిస్తాయి " అన్నాడు.

**994. భరతుడు రాముడిని ఏమని అర్థించాడు ?**

జ. మణులు పొదిగిన పాదుకలను రాముడి ముందుంచి "ఈ బంగారుపాదుకలపై నీ పాదాలు మోపి, నాకు ప్రసాదించు" రాముడితో అన్నాడు భరతుడు.

**995. భరతునికి పాదుకులు ఇచ్చినది ఎవరు ?**

జ. సుమంత్రుడు.

**996. ఆ సందర్భంలో వారికి బంగారు పాదుకలు ఎక్కడివి ?**

జ. వశిష్ఠుడు త్రికాలవేది, ఆయనకి ముందే తెలుసు రాముడు తిరిగి రాడని. అందుకనే తనతో పాటుగా బంగారు పాదుకలని తీసుకొచ్చాడు.

గమనిక:- భరతుడు ఆ బంగారు పాదుకలకి నమస్కరించి, వాటిని రాముడి పాదాల దెగ్గర పెట్టాడు. అప్పుడు రాముడు ఒకసారి వాటి మీద ఎక్కి దిగాడు.

**997. భరతుడు రాముని తో ఏమని ప్రతిజ్ఞ చేశాడు ?**

జ. 'అన్నా! చిన్నమాట! దయచేసి విను! నేను ఇలాగే నీలాగే ఈ నారచీరెలు, జడలు, జింకచర్మంతోనే ఉంటాను. నీలాగే కందమూలాలు, పళ్ళూ తింటూ నగరం వెలుపలే జీవిస్తాను. నీ ప్రతినిధిగా ఈ పాదుకలకు రాజకార్యాలు వినిపిస్తూ, నీ రాక కోసం దినాలు లెక్కిస్తూ దీక్షాకాలం గడుపుతాను. గడువు తీరిన మర్నాడు నువ్వు రాకపోతే నేను అగ్నిలో దూకి దగ్ధం అవుతాను."ఆ మాటలకు దిగ్భ్రాంతి చెందారంతా."ఇది నా ప్రతిజ్ఞ. ఇందుకు భిన్నంగా ప్రవర్తిస్తే నేను నీ తమ్ముణ్ణే కాను" అన్నాడు భరతుడు.

**998. రాముడు భరతుని ఏమని హెచ్చరించాడు ?**

జ. "భరతా! కైకమ్మను నువ్వు అనాదరించినా, ఆమెను నువ్వు దూషించినా నేను నిన్ను శపిస్తాను, గుర్తు పెట్టుకో."తప్పు చేసిన వాడిలా తల దించుకున్నాడు భరతుడు."వెళ్ళిరామ్మా" కైకతో అన్నాడు రాముడు."దగ్గరుండి అమ్మను తీసుకెళ్ళు." భరతుణ్ణి హెచ్చరించాడు.

గమనిక :- "వెళ్ళిరండి" మంత్రి సామంతులకూ, పౌరప్రముఖులకూ నమస్కరించాడు రాముడు. వారంతా చేతులు జోడించి, సీతారామలక్ష్మణులకు నమస్కరించి వెను తిరిగారు.కౌసల్యకు కూడా కన్నీటి వీడ్కోలు పలికాడు రాముడు.శ్రీరాముని పాదుకలు తన కుంభస్థలంపై ఉంచుకుని, పట్టపు ఏనుగు ముందు నడుస్తోంటే... అంతా దాన్ని అనుసరించసాగారు. కనిపించిన మేర ఆత్మీయులను చూసి చూసి, వారు కనుమరుగవడంతో కన్నీరుపెట్టుకున్నారు సీతాలక్ష్మణులు. రాముని భుజాల్ని ఆశ్రయించారు. ఓదార్పుగా వారి తలలను నిమురుతూ రాముడు పర్ణశాల వైపుగా నడిచాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

999. తిరుగు ప్రయాణంలో భరతుడు మొదటగా ఎక్కడికి చేరుకున్నాడు ?

జ. భరద్వాజ ఆశ్రమమునకు చేరుకున్నాడు.

1000. భరద్వాజుడు భరతుని ఏమని ప్రశ్నించాడు ?

జ. రాముణ్ణి దర్శించుకున్నావా? నీ అభీష్టం సిద్ధించిందా? అడిగాడు మహర్షి.

1001. భరతుడు భరద్వాజునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?

జ. "నాపై వచ్చిన నిందను తొలగించమనీ, రాజ్యాన్ని స్వీకరించమనీ అన్నను కన్నీళ్ళతో వేడుకున్నాను మహర్షీ! అయినా అన్న కరుణించలేదు. గురుదేవులు వసిష్ఠులు బ్రతిమలాడినా ఒప్పు కోలేదు. ఆఖరికి, ఆయన ప్రతినిధులుగా వారి బంగారుపాదుకలు అర్థించాను. అనుగ్రహించారు." అని అన్నాడు.

1002. భరద్వాజ ఆశ్రమం నుంచి భరతుని పరివారం ఎక్కడికి చేరుకున్నది ?

జ. వారందరూ గంగానదిని దాటి శృంగిభేరపురమునకు చేరుకున్నారు.

1003. శృంగిబేరపురములో ఎవరిని కలుసుకున్నారు ?

జ. గుహుడిని

1004. భరతుడు తన పరివారం గుహుడిని కలిశాక ఎక్కడికి బయలుదేరారు ?

జ. అయోధ్యకు

1005. అయోధ్య కళావిహీనంగా ఉండడంతో భరతుడు మనసులో ఏమనుకున్నాడు ?

జ. రాముడు అయోధ్యని విడిచినప్పుడే రాజ్యలక్ష్మి కూడా రాముడితోపాటే వెళ్లిపోయింది అనుకున్నాడు.

1006. అయోధ్యలో భరతుడు ఎవరెవరితో సమావేశమయ్యారు ?

జ. తన గురువు వశిష్ఠుడు, తమ తల్లులతో, బ్రాహ్మణులతో సమావేశమయ్యాడు.

1007. భరతుడు ఏమని నిర్ణయం తీసుకున్నాడు ?

జ. భరతుడు అయోధ్యకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాడు.

1008. భరతుడు వశిష్టుని ఏమని వేడున్నాడు ?

జ. ."గురుదేవా! తండ్రిగారు, తండ్రిలాంటి రామన్న లేని ఈ నగరంలో నేను జీవించలేను. సమీపంలో సరయూతీరంలో గల గ్రామంలో ఉండేందుకు నాకు అనుమతిని ప్రసాదించండి. అన్న రాకకోసం నిరీక్షిస్తూ అక్కడే నేను ఉంటాను."మంత్రి సామంతులకూ అదే మాట చెప్పి, వారినీ ప్రార్థించాడు.

1009. భరతునితో పాటు వెళ్ళినది ఎవరు ?

జ. శత్రుఘ్నుడు

1010. భరతుడు ఏ నగరంలో రాముని బంగారు పాదుకలు ఉంచి పరిపాలించాడు ?

జ. సరయూతీరంలో గల నందిగ్రామంలో

అమరనద్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1011. భరతుడు తన వెంట వచ్చిన ప్రజలతో ఏమన్నాడు ?**

జ. "మహాజనులారా! ఈ రాజ్యానికి రాజు శ్రీరాముడే! తాను వచ్చే వరకూ రాజ్యభారాన్ని నాకు అప్పగించారాయన. వారి ప్రతినిధులుగా ఈ పాదుకలను అనుగ్రహించారు. ఈ పాదుకలే రాజ్యపాలన చేస్తాయి." అని అన్నాడు.

**1012. భరతుని పరిపాలన విషయం తెలుసుకున్న రాముడు సీతతో ఏమన్నాడు ?**

జ. భరతుడు రాజ్యపాలన సజావుగా సాగిస్తున్న విషయం తెలుసుకున్నాడు రాముడు. ఆనందించాడు."నా తమ్ములు ఒకరిని మించినవారొకరు." అని సీతతో అన్నాడు.

**1013. సీతారాములు ఉన్న పర్ణశాల దగ్గరకు వచ్చినది ఎవరు ?**

జ. ఋషులు

**1014. పర్ణశాలకు దగ్గరగా ఉన్న అరణ్యం పేరు ఏమిటి ?**

జ. దండకారణ్యం

**1015. ఋషులు రామునితో ఏమని చెప్పారు ?**

జ. "ఈ అరణ్యంలో ఉన్న రాక్షసులు మాపై దాడులు చేస్తున్నారు. మమ్మల్ని అనేక రకాలుగా హింసిస్తున్నారు. ఈ బాధలు మేము పడలేం. అందుకని, ఇక్కడికి దూరంగా ఓ సురక్షిత స్థావరానికి తరలిపోతున్నాం." అన్నాడు ఓ ఋషి.

**1016. రాక్షసులు ఉన్న స్థావరం ఏది ?**

జ. జనస్థానం

**1017. జనస్థానమునకు అధిపతి ఎవరు ?**

జ. ఖరుడు

**1018. ఖరుడు ఎవరు ?**

జ. రావణాసురుని తమ్ముడు

**1019. రాక్షసులు ఎక్కడ ఉంటారు అని ఋషులను అడిగినది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**1020. ఋషులందరిలో ఉన్న ఒక వృద్ధ ఋషి రామునితో ఏమన్నాడు ?**

జ. ."రామా! వీరాధివీరులైనా, పరాక్రమవంతులైనా ఒంటరిగా మీరు ఇక్కడ నివసించడం మంచిది కాదు. రాక్షసులు దాడి చేయకముందే మీరూ ఇక్కణ్ణుంచి వెళ్ళిపోవడం మంచిది. అభ్యంతరం లేకపోతే మీరూ మాతోపాటు రావచ్చు, ఆపైన మీ ఇష్టం." అన్నాడు ఋషి.

**1021. రాముడు ఋషులను ఏమని అడిగాడు ?**

జ. ."జనస్థానం గురించీ, ఖరుని గురించీ మాకెందుకు మీరు ముందుగా చెప్పలేదు?" అని అడిగాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1022. రామునికి ఋషులు ఏమని సమాధానం ఇచ్చారు ?**

జ. "రాకుమారులు. విధి వైపరీత్యం. అరణ్యవాసం చేస్తున్నారు. ఈ సంగతులన్నీ ముందు చెప్పి, దెబ్బ మీద దెబ్బగా మిమ్మల్ని బెదిరించడం మాకు ఇష్టం లేకపోయింది. కష్టం అని పించింది. అందుకే చెప్పలేదు. పొరపాటైతే క్షమించండి." అని చెప్పారు.

గమనిక:- రామ లక్ష్మణులు ఆ రాక్షసులని తాము చంపుతామని ఋషులకు ఎంత నచ్చజెప్పినా వినలేదు.ఋషి పుంగవులు అక్కడ ఉండేందుకు ఇష్టపడలేదు.వెళ్ళి వస్తామని బయల్దేరారు. రామలక్ష్మణులు వద్దని ఎంతగా వారించినా వినలేదు వారు. వెళ్ళి పోసాగారు. తప్పనిసరై వారిని వెన్నంటాడురాముడు. కొంత దూరం వరకూ వారిని సాగనంపి, వెనక్కి తిరిగాడు రాముడు. పర్ణశాలకు చేరుకున్నాడు.

**1023. సీతారామలక్ష్మణులు చిత్రకూట పర్వతాలను వదిలి వెళ్లడానికి గల కారణం ఏమిటి ?**

జ. పరిసరప్రాంతాలన్నీ బోసిపోయి కనిపించడం, మరో మనిషి కనిపించకపోవడం ఇబ్బందిగా అనిపించింది రామునికి. భరతుని పరివారం వచ్చి విడిది చెయ్యడం, చుట్టుపక్కల ప్రాంతాలన్నీ మలినం కావడాన్ని తట్టుకోలేకపోయాడతను. వీలైనంత వేగంగా అక్కణ్ణుంచి వెళ్ళిపోవడం మంచిదనుకున్నాడు. సీతాలక్ష్మణులసహా బయల్దేరాడక్కణ్ణుంచి. చిత్రకూటాన్ని విడిచిపెట్టాడు రాముడు.

**1024. చిత్రకూట పర్వతాల నుంచి రాముడు ఎవరి ఆశ్రమానికి చేరుకున్నాడు ?**

జ. అత్రిమహర్షి

**1025. అత్రి మహర్షి ఎవరు ?**

జ. బ్రహ్మమానస పుత్రుడు

**1026. అత్రి మహర్షి భార్య ఎవరు ?**

జ. అనసూయ

**1027. అత్రి మహర్షి అనసూయా దేవితో ఏమన్నాడు ?**

జ. ."దేవీ! ఇదిగో! నీకు ఇష్టమైన రామపత్ని. అయోనిజ జానకీదేవి." అన్నాడు.జానకిని కళ్ళారా చూసింది అనసూయ.

**1028. అనసూయ గొప్పతనం ఏమిటి ?**

జ. అనసూయ మహా పతివ్రత. అనసూయ, పదిసంవత్సరాలపాటు గంగను ప్రవహింపజేసి, తీవ్ర క్షామానికి గురైన ఈ దేశాన్ని కాపాడిన మహా తపశ్శాలి. పదేళ్ళపాటు దీర్ఘ తపస్సు చేసిన ధన్యురాలు. దేవతల కోరిక మేరకు, సూర్యుడు ఉదయించకుండా, పదిరాత్రులను ఒక్కరాత్రిగా మార్చిన పూజ్యురాలు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అయోధ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1029. అనసూయ సీతాదేవితో ఏమన్నది ?**

జ. "సాధ్వీధర్మదీక్షతో కారడవుల్లో భర్తతో కష్టాలను ఓర్చుకుంటున్న నీకు నువ్వే సాటి తల్లీ! భర్త వనవాసి అయినా, నిరుపేద అయినా భార్య అతన్ని గౌరవించి తీరాలి. భర్తను మించిన దైవం లేడమ్మా." అంది అనసూయ.

**1030. సీతమ్మ అనసూయాదేవితో ఏమన్నది ?**

జ. ."పతిసేవ తపస్సు వంటిదని నాకు తెలుసుతల్లీ. నా అదృష్టం, నా భర్త రూపసి, సుగుణరాశి, నియమవంతుడు, తల్లిదండ్రులకు ప్రేమాస్పదుడు, పరస్త్రీలను కన్నెత్తి చూడని నిగ్రహవంతుడు. అతన్ని సేవించడంలో ఆనందమే తప్ప, అలుపు అన్నదే నాకు తెలియదు తల్లీ." అంది సీత.

**1031. సీతమ్మకు అనసూయాదేవి ఇచ్చిన బహుమతులు ఏవి ?**

జ. సమీపంలో ఉన్న చీర, చందన సుగంధ ద్రవ్యాలూ, పుష్పమాలలూ బహూకరించిందామెకు. "ఈ కానుకలన్నీ దివ్యాలూ, అపురూపాలూ. ఈ పుష్పమాలలు వాడవు. పరిమళాన్ని వీడవు. ఈ చందనమూ అంతే! సుగంధాన్ని వీడదు. వీటిని నువ్వు ధరించడం వల్ల నీ నాథునికి అన్ని వేళలా ప్రియం కలిగిస్తావు." అన్నది అనసూయ.

**1032. సీతకు బహుకరించిన బహుమతులు చూసి రాముడు సీతతో ఏమన్నాడు ?**

జ. " సీతా! ఎవ్వరూ పొందని గొప్ప గొప్ప బహుమతులు పొందావు " అని సీతమ్మ వంక చూసి పొంగిపోయాడు.

**1033. సీతాదేవి అనసూయకు ఏయే విషయాలు వివరించింది ?**

జ. సీతాదేవి తన జన్మ వృత్తాంతం గురించి, తన తండ్రి జనకమహారాజు గురించి, శివధనుర్భంగం గురించి, రామునితో తన వివాహ వృత్తాంతం గురించి అనసూయాదేవికి వివరించింది.

గమనిక:- అత్రి మహర్షి ఆశ్రమంలో ఆ రోజు రాత్రి గడిచి, తెల్లారింది. సంధ్యావందనాదులు ముగించి అక్కణ్ణుంచి ప్రయాణమయ్యారు సీతారామలక్ష్మణులు. కనిపించిన ఋషులను దారి అడిగారు. ఎటు వెళ్తే ఎక్కడికి చేరుకుంటాం? అని అడిగారు. "ఇక్కణ్ణుంచి ఎటు వెళ్ళినా మీరు చేరుకునేది దండకారణ్యమే! దుర్మార్గులూ, భీకరరూపులూ, రాక్షసులకూ నెలవైన ఆ అరణ్యంలో మీ ప్రవేశం దైవలిఖితం. వెళ్ళి రండి." అన్నారు ఋషులు.

## అయోధ్యకాండ సమాప్తము



Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

www.sanatanadharm.com

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు -జవాబులతో



రామాయణము ఒక మహా కావ్యము. దానిని రచించినది ఆది కవి శ్రీ వాల్మీకి. రామాయణము, మహాభారతము, భాగవతము మనకు మన పూర్వీకులైన మహాఋషుల నుండి లభించిన సాంస్కృతిక సంపద. ఈ ప్రపంచంలో తల్లి, తండ్రి, కుమారులు, అన్నదమ్ములు, భార్య, సేవకుడు, ఆదర్శవంతంగా ఎలా ఉండాలో సవివరంగా తెలిపిన మహా కావ్యము రామాయణము. రామాయణములోని పాత్రలే మనకు ఆదర్శములు అనడంలో అతిశయోక్తి లేదు.

రామాయణము అంటే రామ అయనము అనే రెండు పదాలు కలిసి రామాయణము అయింది. అయనము అంటే మార్గము. అనగా, రాముని మార్గము. రాముడు నడిచిన మార్గము. రాముడు అనుసరించిన మార్గము అని అర్థము. రామాయణములో రాముడు ధర్మాన్ని తాను అనుసరించి, ఆచరించి, ధర్మమార్గంలో తాను నడిచి, ఆ దారిని మనకు చూపించాడు. అదే రామాయణము యొక్క గొప్పతనము.

( మీ అమరనాథ్ అమర్ )

bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app

designed by Amaranath Amar



Sri. Chinna.C. Amaranath Amar
Punganur(Pulinadu), Chittoor-517247
Andhra predesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము

## ప్రశ్నలు -జవాబులతో

శ్రీమద్రామాయణము
ప్రశ్నలు -జవాబులతో



రామాయణము



అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము



వాల్మీకి మహర్షి



దశరథ మహారాజు



కౌసల్య, సుమిత్ర, కైకేయి



విశ్వామిత్రుడు



రామచంద్రమూర్తి





భరతుడు శత్రుఘ్నుడు



లక్ష్మణుడు

## రామాయణము



అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

## ప్రశ్నలు -జవాబులతో



వాల్మీకి మహర్షి



దశరథ మహారాజు



కౌసల్య, సుమిత్ర, కైకేయి



విశ్వామిత్రుడు



రామచంద్రమూర్తి





భరతుడు శత్రుఘ్నుడు



లక్ష్మణుడు

రామాయణము



అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1034. దండకారణ్యంలో ప్రవేశించాక సీతారామలక్ష్మణులు మొదటగా ఎవరిని కలుసుకున్నారు ?
జ. ఆశ్రమాల్లో ఉండే ఋషులను కలుసుకున్నారు.

1035. ఋషులు రాముడిని ఏమని వేడుకున్నారు ?
జ. "రామా ఈ దండకారణ్యంలో అనేక మంది రాక్షసులు బాధిస్తున్నారు , అందుకని రామ నువ్వు మమ్మల్ని ఆ రాక్షసులనుంచి రక్షించాలి " అని అన్నారు.

1036. దండకారణ్యంలో రామలక్ష్మణులు మొదటగా ఎదుర్కొన్న రాక్షసుడు ఎవరు ?
జ. విరాధుడు

1037. విరాధుని తల్లిదండ్రులు ఎవరు ?
జ. జయుడు, శతహ్రద

1038. విరాధుడి వేషధారణ ఎలా ఉంది ?
జ. విరాధుడు లోపలికి వెళ్ళిపోయిన కళ్ళతో, భయంకరమైన కడుపుతో, పర్వతమంత ఆకారంతో, పెద్ద చేతులతో, అప్పుడే చంపిన పెద్ద పులి తోలుని నెత్తురోడుతుండగా తన వొంటికి చుట్టుకొని, ఒక శూలాన్ని భుజానికి ధరించినవాడై, ఆ శూలానికి 3 సింహాలు, 4 పెద్ద పులులు, 2 తోడేళ్ళు, 10 జింకలతో పాటు ఒక ఏనుగు తల గుచ్చినవాడై, వొంటి నిండా మాంసం అంటుకుని ఉన్నాడు.

1039. విరాధుడు రామలక్ష్మణులని చూడగానే ఏమి చేశాడు ?
జ. సీతని తీసుకుని తన ఒడిలో కూర్చోబెట్టుకున్నాడు.

1040. విరాధుడు రామలక్ష్మణులను ఏమని ప్రశ్నించాడు ?
జ. "దుష్టమానవుల్లారా! ఎవరు మీరు? నారలూ, జడలూ ధరించి, మునుల్లా కనిపిస్తున్నారుకాని, మీరు మునులు కారు. కారని మీరు ధరించిన ఖడ్గాలూ, ధనుస్సులే చెబుతున్నాయి. "ఈ కుందనపుబొమ్మ మీకేమవుతుంది?" పిడికిట విలవిల్లాడుతున్న సీతను ఉద్దేశించి అడిగాడు విరాధుడు. "ఈ అరణ్యంలో ఎందుకు తిరుగుతున్నారు?" ప్రశ్నించాడు.

1041. సీతను ఉద్దేశించి లక్ష్మణుడు విరాధునితో ఏమన్నాడు ?
జ. "మరి ఆమెనేం చేస్తావు?" సీతను ఉద్దేశించి అడిగాడు లక్ష్మణుడు.

1042. లక్ష్మణునికి విరాధుడు ఏమని సమాధానం ఇచ్చాడు ?
జ."ఈ బొమ్మను (సీతను) పెళ్ళి చేసుకుంటాను." అని అన్నాడు.

1043. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?
జ. "పాపం! సీతకు ఎలాంటి దుర్దశ కలిగిందో చూడు? తండ్రి మరణం కంటే, నేను రాజుని కాలేకపోయాననే బాధకంటే కూడా ఆ విరాధుడు, సీతను పిడికిట బంధించడం పెను దుఃఖంగా ఉంది. చూడలేకపోతున్నాను." అన్నాడు రాముడు. కన్నీరు పెట్టుకున్నాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1044. లక్ష్మణుడు రాముడితో ఏమన్నాడు ?
జ. "వీరాధివీరుడివి. ఈ సమయంలో నీకు ఈ నిస్పృహ తగదు. లే అన్నా! లే" అన్నాడు."నువ్వు లేచి నిలబడు చాలు! ఈ రాక్షసుని అంతు నేను చూస్తాను. వాడి వాడి బాణాలతో వాణ్ణి నేల కూలుస్తాను" అన్నాడు లక్ష్మణుడు.

1045. తమలో తాము మాట్లాడుకుంటున్న రామలక్ష్మణులతో విరాధుడు ఏమన్నాడు ?
జ. "నేను మీ ఇద్దరి గురించి అడుగుతుంటే మీరు మీ లోనే మాట్లాడుకుంటున్నా, చెప్పండి ఇంతకీ మీరు ఎవరు ? ఇక్కడికి ఎందుకు వచ్చారు ? " అని అన్నాడు.

1046. రాముడు విరాధునికు ఏమని సమాధానం ఇచ్చాడు ?
జ. తాము మునులు కాము క్షత్రియులు అని తన పేరు రాముడు అని తన తమ్ముడు లక్ష్మణుడు అని తన భార్య సీత అని, కాళ్ళ వశమున తాము ఈ అరణ్యంలో తిరుగుతున్నామని రాముడు సమాధానం ఇచ్చాడు.
గమనిక:- రాముడు విరాధునితో ఇంతకీ నీవు ఎవరు ఇక్కడ ఎందుకు తిరుగుతున్నావు అని ప్రశ్నించాడు.

1047. ఎవరి చేత గాయపడకుండా, చావకుండా విరాధునికి వరమును ప్రసాదించినది ఎవరు ?
జ. బ్రహ్మదేవుడు

1048. విరాధునిపై రామునికి ఎప్పుడు కోపం వచ్చింది ?
జ. విరాధుడు రామునితో ఈమె పైన తనకు వ్యామోహము కలిగిందని తనను ఇక్కడే వదిలి పెట్టి మీరు వెళ్లిపోండి లేకపోతే మిమ్మల్ని చంపి తింటాను అని అన్నప్పుడు రామునికి విరాధుని పై కోపం వచ్చింది.

1049. రాముడు విరాధునిపై ఏ విధంగా దాడి చేశాడు ?
జ. వాయువేగాలైన బంగారుపింజ బాణాల్ని గురిపెట్టాడు. కొట్టాడు. ఆ బాణాలు విరాధుని గుండెల్లోంచి పోయి, వీపులోంచి వచ్చాయి. నెత్తురోడుతూ భూమిలోకి ప్రవేశించాయి. బాధను తట్టుకోలేకపోయాడు విరాధుడు.

1050. విరాధుడు రామలక్ష్మణులపై ఏ ఆయుధాన్ని విసిరాడు ?
జ. పిడికిట్లో ఉన్న సీతను నేలపై వదలి, రెండు చేతులా శూలాన్ని పట్టుకుని, రామలక్ష్మణులపైకి రంకెలు వేస్తూ రాసాగాడు.
గమనిక:- వస్తున్న విరాధుణ్ణి శరవర్షం కురిపించి నిలువరించారు రామలక్ష్మణులు. శరీరానికి గుచ్చుకున్న బాణాలను చూసి, గట్టిగా కేకపెడుతూ విదిలించాడు విరాధుడు. ఆ విదిలింపుకి బాణాలన్నీ నేలపాలయ్యాయి. బాణాలు నేల రాలినా, అవి చేసిన గాయాలకు మూర్ఛిల్లుతూ, చేతిలోని శూలాన్ని రామునిపై గురి చూసి విసిరాడు విరాధుడు. మీదకు వచ్చి పడబోతున్న శూలాన్ని రెండు బాణాలు ప్రయోగించి, ముక్కలు ముక్కలు చేశాడు రాముడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

శూలం ఎప్పుడు ముక్కలైందో ఇక అప్పుడు విరాధుడు, వంగి రామలక్ష్మణులను అందుకోబోయాడు. అదే అవకాశంగా వారు కత్తులతో దాడి చేశారు. విరాధుణ్ణి గాయాల పాలు చేశారు.

గాయాలైనా లెక్క చేయలేదు విరాధుడు. రామలక్ష్మణులను భుజాలపై అదుముకుని పరిగెత్తసాగాడు.సీత సంగతి మరచిపోయాడు రాముడు. ఆమెను అక్కడ వదలి దూరంగా వెళ్ళిపోతున్న సంగతి ఎరుక లేదు. పరుగుదీస్తోన్న విరాధుణ్ణి గమనించి, లక్ష్మణునితో అన్నాడిలా రాముడు."ఈ రాక్షసుడి పరుగు బాగుంది. చాలా వేగంగా పరుగుదీస్తున్నాడు. దక్షిణదిక్కుకే పరుగుదీస్తున్నాడు. మనకి నడక శ్రమ తగ్గించాడు."దూరంగా తొలగిపోతున్న రామలక్ష్మణుల్ని చూసింది సీత. గొల్లుమంది.

**1051. సీత విరాధుని తో ఏమన్నది ?**

జ. "విరాధా! దయచేసి వారిని వదిలేయి! నన్ను భక్షించు." అని అన్నది.

**1052. చివరగా విరాధుని రామలక్ష్మణులు ఎలా ఎదుర్కొన్నారు ?**

జ. సీత ఆర్తనాదాన్ని విన్నారు అన్నదమ్ములిద్దరూ. తేరుకున్నారు. కత్తులతో విరాధుని భుజాలు ఖండించారు. చేతులు జారిపోవడంతో పెద్దకొండలా పడిపోయాడు విరాధుడు. పడిపోయిన ఆ రాక్షసుని మీద నిలబడి, కాళ్ళతో కుమ్మారు. చేతుల్తో పిడిగుద్దులు గుద్దారు. బాణాలు గుచ్చారు. కత్తులతో కోశారు. అయినా విరాధుడు మరణించడం లేదు. వరప్రభావం అలాంటిది. అప్పుడు రాక్షసుడి గొంతు మీద కాలు ఉంచి గట్టిగా నొక్కాడు.

**1053. రాముడు లక్ష్మణుడితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! ఏనుగు కోసం తవ్వుతాం చూడు, అలా ఈ రాక్షసుడి కోసం ఓ గుంత తవ్వు. ఆ గుంతలో వీణ్ణి పడదోసి పూడ్చిపెడదాం. అప్పుడు ఊపిరాడక చస్తాడు."రామాజ్ఞను పాటించేందుకు సంసిద్ధుడయ్యాడు లక్ష్మణుడు.

గమనిక:- గుంత తవ్వసాగాడు.రాముడి మాటలు వినీ వినిపించనట్టుగా విన్నాడు విరాధుడు. అలాగే లక్ష్మణుడు గుంత తవ్వడాన్ని కూడా కనీ కనిపించనట్టుగా కన్నాడు. దాంతో అతనికి పూర్వ జన్మ స్మృతికి వచ్చింది.

**1054. పూర్వజన్మలో విరాధుడు ఎవరు ?**

జ. తుంబురుడు అను ఒక గంధర్వుడు.

**1055. విరాధుడు రాక్షసుడిలా ఎలా మారాడు ?**

జ. కుబేరుని శాపం వలన రాక్షసుడిలా మారాడు.

**1056. కుబేరుడు విరాధుని ఎందుకు శపించాడు ?**

జ. రంభ అనే అప్సరస మీద కలిగిన కామం వలన తుంబురుడు కుబేరుడి సభకి వెళ్ళలేదు. ఆగ్రహించిన కుబేరుడు భయంకరమైన రాక్షసుడిగా జన్మించమని శాపించాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1057. కుబేరుడు విరాధునికి శాప విమోచనం ఎలా కలుగుతుందని చెప్పాడు ?**

జ. నీవు ఏనాడు దశరధుడి కుమారుడైన రాముడి చేతిలో నిహతుడవు అవుతావో ఆనాడు నువ్వు శాపవిముక్తుడవై మళ్లీ స్వర్గాన్ని పొందుతావు అని కుబేరుడు చెప్పాడు.

**1058. విరాధుడు రామలక్ష్మణులను ఏమని వేడుకున్నాడు ?**

జ. నన్ను ఈ గోతిలో పూడ్చేసి సంహరించండి అని అడిగాడు.

**1059. విరాధుడు రామలక్ష్మణులకు చేసిన సూచన ఏమిటి ?**

జ. "మీరు ఇదే దిశగా అర్ధయోజన దూరం ప్రయాణించి, శరభంగమహర్షిని దర్శించండి. ఆయన దర్శనభాగ్యం మీకు అన్ని విధాలా బాగుంటుంది."

**1060. రామలక్ష్మణులు విరాధుని ఏమి చేశారు ?**

జ. ఆలస్యం చేయలేదు ఆపై. విరాధుణ్ణి గుంతలో పడదోశారు. రాళ్లతోనూ, మట్టితోనూ పూడ్చిపెట్టారు. పరుగున వచ్చి, సీతను సమీపించారు. జరిగిందంతా ఆమెకు వివరించారు. ప్రయాణించారు అక్కణ్ణుంచి. ముగ్గురూ శరభంగమహర్షి ఆశ్రమప్రాంతానికి చేరుకున్నారు.

**1061. శరభంగమహర్షి ఆశ్రమములోకి వచ్చినది ఎవరు ?**

జ. దేవేంద్రుడు దేవతల సమేతంగా తన రథం మీద శరభంగ ముని వద్దకు వచ్చాడు.

**1062. దేవేంద్రుని రథం యొక్క గుర్రాలు ఏ రంగులో ఉన్నాయి ?**

జ. ఆకుపచ్చరంగు

**1063. దేవేంద్రుని చూసిన రాముడు ఏమి చేశాడు ?**

జ. ఇంద్రుడు, ఈ మహర్షిని ఎందుకు సందర్శించవచ్చాడో తెలుసుకుంటానని, ఇప్పుడే వస్తానంటూ రాముడు ఆశ్రమం వైపుగా గబగబా అడుగులు వేశాడు.

**1064. రాముడు వస్తున్నాడు అని గ్రహించిన ఇంద్రుడు శరభంగ మునితో ఏమన్నాడు ?**

జ. "మునీశ్వరా! రాముడు వస్తున్నాడు. నేనిప్పుడు రాముణ్ణి చూడకూడదు. ముందున్న మహాకార్యం వేళే నేను ఆయన్ని చూడాలని దైవలిఖితం. వస్తాను." గబగబా ఆశ్రమం నుంచి బయటపడ్డాడు ఇంద్రుడు.

**1065. రాముడు శరభంగ మహర్షిని ఏమని అడిగాడు ?**

జ. "ఇంద్రుడు ఇక్కడికి ఎందుకు వచ్చాడు మహర్షీ ?" అని అడిగాడు.

**1066. శరభంగ మహర్షి రాముడికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "ఎందుకు వచ్చాడంటే... తపస్సు కారణంగా నాకు బ్రహ్మలోకం ప్రాప్తించింది. ఆ సంగతి చెప్పి, తోడుకుని వెళ్ళేందుకు వచ్చాడు. కాని నేను, నాకు ప్రియమైన అతిథి వచ్చాడు, అతనికి ఆతిధ్యం ఇచ్చాక వస్తాను అన్నాను. రామ! నేను నా తపఃశక్తితో గెలుచుకున్న లోకాలని నీకు ధారపోసేస్తాను," అని చెప్పాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1067. రాముడు శరభంగ మహర్షి తో ఏమన్నాడు ?**

జ. " మహానుభావ! మీరు తపస్సు చేసి నాకు ధారపొయ్యడమేమిటి. నాకు ఎక్కడ ఆశ్రమం కట్టుకోవాలో చెప్పండి చాలు, అక్కడ నేను తపస్సు చేసుకుంటాను " అన్నాడు.

**1068. శరభంగ మహర్షి రాముడితో ఎవరిని కలవమన్నాడు ?**

జ. సుతీక్ష్ణుడు అనే మహర్షి

**1069. సుతీక్ష్ణ మహర్షి ఆశ్రమం ఎక్కడ ఉంది ?**

జ. తూర్పు దిక్కుగా ప్రవహించే మందాకిని నదికి ఎగువ భాగంలో ఉంది.

**1070. శరభంగ మహర్షి రాముడిని ఏమని కోరాడు ?**

జ. "రామా! నీ సన్నిధిలోనే నేను శరీరత్యాగం చేస్తాను. దయచేసి, నాకు ఆ అవకాశాన్ని కలిగించు." వేడుకున్నాడు శరభంగుడు.

**1071. శరభంగ మహర్షి శరీరత్యాగం ఎలా చేశాడు ?**

జ. హోమగుండంలోని అగ్ని ప్రజ్వరిల్లింది. రామునికి నమస్కరించి, శరభంగ మహర్షి అగ్నిలోనికి ప్రవేశించాడు. భస్మం అయిపోయాడు. కాసేపటికి శరభంగుడు ఆ అగ్ని నుండి కౌమారంతో ఉన్న శరీరంతో బయటకి వచ్చి ఋషులు, నిత్యాగ్నిహోత్రులు పొందే లోకాలని దాటి బ్రహ్మలోకానికి పయనమయ్యాడు.

**1072. శరభంగ ఆశ్రమంలో సీతారామలక్ష్మణులను ఎవరు కలుసుకున్నారు ?**

జ. విరాధుని సంహారం, శరభంగుని సన్మానం, రఘురాముని అచంచల ధర్మనిష్ఠ తెలుసుకున్న మునులూ, ఋషులూ అతడే తమ రక్షకుడని గుర్తించి వారిని కలుసుకున్నారు.

**1073. రాముని వద్దకు వచ్చిన ఋషులు ఎవరు ?**

జ. వైఖానసులు, వాలఖిల్యులు, సంప్రక్షాలులు, మరీచులు మొదలగు మహాఋషులు వచ్చారు.

**1074. ఋషులు రాముని ఏమని వేడుకున్నారు ?**

జ. "రామా! మా మొర నీకు వినిపించాలని వచ్చాం. మేమంతా చిత్రకూటం మందాకినీ తీర పంపానదీ ప్రాంతాల్లో జీవిస్తూ తపస్సులు సాగిస్తున్నవాళ్ళం. ఆ ప్రాంతం అంతా నీదే! నీ రాజ్యంలోనిదే! నీ రాజ్యంలోని ఆ ప్రాంతాన్ని దుష్టరాక్షసులు ఆక్రమించారు. మమ్మల్ని హింసిస్తున్నారు. కబళిస్తున్నారు. నీవు రాజువి రాజు అరణ్యాలలో ఉన్న ఋషులని రక్షించాలి. అందుకని నీకు చెప్పుకుంటున్నాము రామ." మమ్మల్ని ఆ రాక్షసుల నుంచి రక్షించండి అని వేడుకున్నారు.

**1075. రాముడు ఋషులతో ఏమన్నాడు ?**

జ. "మీరు వచ్చి వేడుకునేంత వరకూ నేను ఈ కార్యాన్ని చేపట్టనందుకు మీరు నన్ను క్షమించాలి. అభయం ఇస్తున్నాను. నేటి నుంచి మిమ్మల్ని హింసించే రాక్షసులందరినీ హతమార్చడమే నా ధ్యేయం. నిర్భయంగా మీరు మీ దీక్షలు కొనసాగించండి." అన్నాడు రాముడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1076. రాముడు మహర్షులతో కలిసి ఎటువైపు బయలుదేరారు ?**

జ. రాముడు ఆ మహర్షులందరితో కలిసి సుతీక్ష్ణుడి ఆశ్రమానికి బయలుదేరారు.

**1077. తపస్సులో ఉన్న సుతీక్ష్ణ మహర్షిని రాముడు ఏమని ప్రార్థించాడు ?**

జ. "మహర్షీ! నేను దశరథ కుమారుణ్ణి. రాముణ్ణి. నా భార్య సీత, తమ్ముడు లక్ష్మణుడుసహా నేను మీకు నమస్కరిస్తున్నాను. ఒకసారి మీరు నన్ను చూసి, నాతో మాట్లాడవలసింది అని అభ్యర్థిస్తున్నాను " అని అన్నాడు.

**1078. సుతీక్ష్ణ మహర్షి రామునితో ఏమన్నాడు ?**

జ. "నా తపస్సు ఫలించింది రామా! నేను స్వర్గలోక ప్రవేశం సాధించాను. ఇంద్రుడు వచ్చి, కూడా తీసుకుని వెళ్తాను, రమ్మంటే... రానన్నాను. నిన్ను చూసి వస్తానన్నాను. నిన్ను చూశాను. ఆనందంగా ఉందయ్యా." "నువ్వు చిత్రకూటం చేరినప్పటి నుంచి నీ కోసమే చూస్తున్నాను, ఎప్పుడొస్తావా? ఎప్పుడు నిన్ను చూస్తానా? అని. వచ్చావు, చాలయ్యా! ఈ జన్మకి ఇది చాలు." అన్నాడు సుతీక్ష్ణుడు.

**1079. రాముడు సుతీక్ష్ణ మహర్షిని ఏమని అడిగాడు ?**

జ. "మేము ఉండేందుకు సరైన స్థలాన్ని చూపించండి మహర్షీ" అని అడిగాడు.

**1080. సీతారామలక్ష్మణులు ఆ రాత్రికి ఎక్కడ నిద్రించారు ?**

జ. సుతీక్ష్ణ మహర్షి ఆశ్రమంలో నిద్రించారు.

**1081. సీతారామలక్ష్మణులు మరుసటి రోజు ఉదయం ఎటు వైపు బయలుదేరారు ?**

జ. ఋషులు, మునులు వారి యొక్క ఆశ్రమాలను సందర్శించడానికి బయలుదేరారు.

**1082. సీత రామునితో ఏమన్నది ?**

జ. "ఈ వనవాసదీక్షలో అసత్యం పలకడం, పరస్త్రీలను ఆశించడం, కోరి కయ్యానికి కాలుదువ్వడం లాంటివి మీరు విడిచిపెడితే బాగుంటుందేమో!" అని అన్నిది.

గమనిక:- సత్యపాలనకై రాజ్యాన్నే విడిచి పెట్టిన మీరు, అసత్యాన్ని ఆశ్రయించడం అసాధ్యం. అలాగే వాక్కుపరంగానూ, శారీరకంగానూ బ్రహ్మచర్యం పాటిస్తున్న మీరు, పరస్త్రీ గురించి ఆలోచిస్తారనడం అభాండమే! ఆ రెండూ విడిచిపెట్టినట్టే. ఇక మూడోది, కోరి కయ్యానికి కాలు దువ్వడం ఉందే..." అని ఆగింది సీత.చెప్పు అన్నట్టుగా చూశాడు రాముడు."దాన్ని కూడా మీరు విడిచి పెట్టాలని నా కోరిక. అని సీతాదేవి అన్నది.

**1083. సీత మాటలు విన్న రాముడు ఏమన్నాడు ?**

జ. "సీతా! రాక్షసులు తమని బాధపెడుతుంటే ఆ ఋషులు రక్షించమని ఆర్తితో శరణాగతి చేశారు.నేనేమి వాళ్ళని అడగలేదు, వాళ్ళంతట వాళ్ళే వచ్చి నన్ను శరణాగతి చేశారు. అప్పుడు నేను ఎంత సిగ్గుపడ్డానో తెలుసా. నేను క్షత్రియుడని కనుక వాళ్ళకి కష్టం వస్తే, ఆ కష్టాన్ని నేను తెలుసుకొని రాక్షస సంహారం చేసి తాపసులు తపస్సు చేసుకునేటట్టు నేను చూడాలి. మీకు కష్టం ఉందా అని నేను వాళ్ళని అడగలేదు, నా అంతట నేను రాక్షస సంహారం చెయ్యలేదు.

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

నేను ఇవేమీ చెయ్యలేదు, వాళ్ళు నా దెగ్గరికి వచ్చి శరణాగతి చేశారు, అప్పుడు నేను ప్రతిజ్ఞ చేశాను." అని అన్నాడు.

1084. సీతారామలక్ష్మణులు ఎక్కడికి చేరుకున్నారు ?

జ. ఒక సరస్సు వద్దకు చేరుకున్నారు.

1085. సరస్సు నుంచి ఏమి వినపడుతోంది ?

జ. సరస్సులోనుంచి సంగీతం వినబడుతోంది, నృత్యం యొక్క ధ్వని వినబడుతోంది, పాటలు వినబడుతున్నాయి.

1086. సరస్సు గురించి రాముడు ఎవరిని అడిగాడు ?

జ. ధర్మభృతుడు అనే ఒక ముని అడిగాడు.

1087. సరస్సును నిర్మించినది ఎవరు ?

జ. మాణ్డకర్ణి అనే ఋషి

1088. మాణ్డకర్ణి ఎన్ని సంవత్సరములు తపస్సు చేశాడు ?

జ. 10 వేల సంవత్సరములు

1089. మాణ్డకర్ణి తపస్సుకు భయపడినది ఎవరు?

జ. అష్టదిక్పాలకులు

1090. అష్టదిక్పాలకులు ఋషి తపస్సుకు ఎందుకు భయపడ్డారు ?

జ. ఈయన తపస్సు చేత తమ స్థానాలని ఆక్రమిస్తాడేమో అని అష్టదిక్పాలకులు భయపడ్డారు.

1091. ఋషి తపస్సును భంగం చేయడానికి అష్టదిక్పాలకులు ఏమి చేశారు ?

జ. ఆయన తపస్సుని భగ్నం చెయ్యడానికి అయిదుగురు అప్సరసలని పంపారు.

1092. ఋషి తన తపోబలంతో ఎలా మారాడు ?

జ. ఒక యువకునిగా మారాడు.

1093. యువకుడిగా మారిన ఋషి అప్సరసలను ఏమి చేశాడు ?

జ. అప్సరసలను వివాహం చేసుకున్నాడు.

1094. మాణ్డకర్ణి ఋషి సరసు ఎవరి కోసం నిర్మించాడు ?

జ. అప్సరసల కోసం.

1095. ఋషి తాము నివసించడానికి గృహమును ఎక్కడ నిర్మించుకున్నాడు ?

జ. ఆ సరస్సు అడుగుభాగంలో నిర్మించుకున్నాడు.

1096. సరస్సు లోపల ధ్వని చేస్తున్నది ఎవరు ?

జ. ఋషి యొక్క భార్యలు (అప్సరసలు )పాడుతున్న పాటలు, వాయిస్తున్న వాద్యముల యొక్క శబ్దములే బయటకి వినబడుతున్నాయి.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1097. రాముడు అడవులలోని ఆశ్రమాలలో ఎన్ని సంవత్సరములు గడిపాడు ?
జ. 10 సంవత్సరములు
గమనిక:- తాను చూసినటువంటి ఆశ్రమములలో రాముడు ఒకదానిలో 6 నెలలు, ఒకదానిలో 9 నెలలు, మరొకదానిలో 1 సంవత్సరము, అలా ఒక్కొక్క ఆశ్రమంలో కొంత కాలం గడిపాడు. అలా 10 సంవత్సరాలు గడిచిపోయాయి. ఈ 10 సంవత్సరాలలో రాముడు అన్ని తాపసుల ఆశ్రమాలని సందర్శించాడు.

1098. ఆశ్రమాలను సందర్శించారు సీతారామలక్ష్మణులు ఎక్కడికి వెళ్లారు ?
జ. సుతీక్ష్ణుడి ఆశ్రమానికి వెళ్ళారు.

1099. రాముడు ఏ మహర్షి గురించి సుతీక్ష్ణ మహర్షిని అడిగాడు ?
జ. అగస్త్య మహర్షి

1100. సుతీక్ష్ణ మహర్షి అగస్త్యున్ని దర్శించే ముందు ఎవరిని దర్శించుకోమన్నాడు ?
జ. అగస్త్య మహర్షి తమ్ముడిని దర్శించుకోమన్నాడు.

1101. అగస్త్యమహర్షి సోదరుడు ఎవరు ?
జ. సుదర్శన మహర్షి (అగస్త్యభ్రాత)

1102. అగస్త్యభ్రాత అనగా అర్థం ఏమిటి ?
జ. రఘు అనే మహారాజు పుట్టిన వంశంలో జన్మించిన రాముడిని రాఘవుడు అని పిలిచినట్లు, అగస్త్యుడి తమ్ముడు కనుక ఆయనని అగస్త్య భ్రాత అని పిలిచేవారు.

1103. సుదర్శన మహర్షి ఆశ్రమం ఎక్కడ ఉంది ?
జ. సుతీక్ష్ణ మహర్షి ఆశ్రమం నుంచి దక్షిణం వైపు నాలుగు యోజనముల దూరములో ఉంది.

1104. అగస్త్య మహర్షి ఆశ్రమం ఎక్కడ ఉంది ?
జ. సుదర్శన మహర్షి ఆశ్రమం నుంచి ఒక యోజనం దూరంలో ఉంది.

1105. దక్షిణదేశంలో వేదవిజ్ఞానాన్ని వ్యాపింప చేసింది ఎవరు ?
జ. అగస్త్య మహర్షి

1106. పూర్వం వింధ్యపర్వతం ఎంత వరకు విస్తరించి ఉండేది ?
జ. ."పూర్వం పడమటి దిక్కు నుండి, తూర్పునకు వ్యాపించి, ఉత్తర, దక్షిణపధాల నడుమ వింధ్యపర్వతం ఉండేది.

1107. వింధ్యపర్వతంకు ఉన్న కోరిక ఏమిటి ?
జ. మేరు పర్వతానికి సూర్యుడు ప్రదక్షిణ చేస్తున్నట్టుగానే తానూ చేయాలనుకున్నది. అందుకోసం అతి ఎత్తుగా పెరిగింది.

1108. ఎవరి గమనానికి వింధ్యపర్వతం ఆటంకం కలిగించింది ?
జ. సూర్యచంద్రుల గమనానికి ఆ ఎత్తు ఆటంకం కలిగించింది. దాంతో లోకం అల్లకల్లోలమైంది. ఆ కల్లోలాన్ని గట్టెక్కించమన్నారు దేవతలు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1109. దేవతలు ఎవరిని ప్రార్థించారు ?

జ. అగస్త్య మహర్షిని

1110. అగస్త్య మహర్షి భార్య ఎవరు ?

జ. లోపాముద్ర

గమనిక:- మహర్షి తన భార్యతో కలసి ఉత్తరదిక్కు నుండి, దక్షిణదిక్కుగా ప్రయాణించసాగాడు. వింధ్యపర్వతాన్ని సమీపించాడు. మహర్షిని గమనించాడు వింధ్యుడు. చేతులు జోడించి నమస్కరించాడతనికి. చేయాల్సిన సపర్యలన్నీ చేశాడు.

1111. అగస్త్యుడు వింధ్యుని ఏమని ఆదేశించాడు ?

జ. "సపర్యలు సంతోషకరమే కాని, మేము నిన్ను దాటి వెళ్ళాలి. చూస్తున్నావు కదా, ఇద్దరం వృద్ధులం! నువ్వు ఎత్తు తగ్గాలి. తగ్గి, నేల మట్టానికి దిగి రావాలి." ఆదేశించాడు అగస్త్యుడు.

1112. వింధ్యుడు అగస్త్యమహర్షి ఆదేశానికి ఎందుకు అంగీకరించాడు ?

జ. వింధ్యునికి మహర్షి అపారశక్తి తెలుసు. కాదంటే కకావికలవుతాడు. అందుకని తల ఒగ్గాడు. నేల మట్టానికి తగ్గాడు. తగ్గిన వింధ్యపర్వతాన్ని భార్యసహా దాటాడు అగస్త్యుడు. ఆశీర్వదించాడు.

1113. పర్వతం దాటాక అగస్త్యుడు వింధ్యునితో ఏమన్నాడు ?

జ. తిరుగు ప్రయాణంలో మళ్ళీ మేము ఇటే రావాల్సి ఉంది. మేము వచ్చే వరకూ నువ్విలాగే నేల మట్టానికే తగ్గి ఉండు.' అన్నాడు అగస్త్యుడు. సరేనన్నాడు వింధ్యుడు. ఒదిగి అలాగే ఉండిపోయాడు. అయితే అగస్త్యుడు ఆ దిశగా మళ్ళీ రాలేదు. అగస్త్యుని మాట మీరి వింధ్యుడు ఎదగునూలేదు. సూర్యచంద్రుల గమనానికి అడ్డు తొలగిపోవడంతో దేవతలు సంతోషించారు."

1114. పూర్వం ఆ అడవిలో నివశించిన రాక్షసులు ఎవరు ?

జ. వాతాపి, ఇల్వలుడు

1115. వాతాపి, ఇల్వలుడు ఆహారం కోసం ఏమి చేసేవారు ?

జ. అడవిలో నివసించే బ్రాహ్మణులను మోసం చేసి వారిని చంపి తినేవారు.

1116. ఇల్వలుడు ఏ వేషం వేసేవాడు ?

జ. బ్రాహ్మణ వేషం

1117. వాతాపి ఎలా మారిపోయేవాడు ?

జ. ఒక గొర్రెగా మారిపోయేవాడు.

1118. వాతాపికి ఉన్న వరం ఏమిటి ?

జ. అతని శరీరాన్ని ఎన్ని ముక్కలు చేసినా తిరిగి అతుక్కుని యథాప్రకారం జీవిస్తాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1119. వాతాపి, ఇల్వలుడు బ్రాహ్మణులను ఏ విధంగా మోసం చేసేవారు ?

జ. బ్రాహ్మణుడి రూపంలో బ్రాహ్మణుల ఆశ్రమాలకి వెళ్ళి, తన ఇంట శ్రాద్ధం ఉన్నదని వారిని భోక్తలుగా పిలిచేవాడు. ఆహ్వా నాన్ని అందుకుని వచ్చిన బ్రాహ్మణులకు మేకగా మారిన వాతాపిని చంపి, ఆ మాంసాన్ని వండి వారికి వడ్డించేవాడు. మాంసాన్ని ప్రీతిగా తిని, బ్రాహ్మణులు భుక్తాయసం తీర్చుకుంటున్న వేళ, వాతాపిని కేకేసి పిలిచేవాడు ఇల్వలుడు. 'రారా తమ్ముడూ' అని ఆహ్వానించేవాడు. బ్రాహ్మణుల కడుపులో మాంసం రూపంలో ఉన్న వాతాపి, అన్న ఆహ్వానాన్ని అందుకుని, జీవితుడై వారి పొట్టలను చీల్చుకుని బయటకి వచ్చేవాడు. వచ్చి, పొట్టలు చీలి మరణించిన బ్రాహ్మణుల్ని అన్న ఇల్వలునిసహా ఆరగించేవాడు.

గమనిక:-ఇలా ఆ ఇద్దరు అన్నదమ్ములూ అనేకమంది బ్రాహ్మణులను పొట్టనపెట్టుకున్నారు. రోజురోజుకీ ఆశ్రమాల్లో బ్రాహ్మణులు అంతరించిపోతున్నారు.

1120. బ్రాహ్మణులు తమను రక్షించమని ఎవరిని వేడుకొన్నారు ?

జ. అగస్త్య మహర్షిని

1121. ఇల్వలుడు భోజనానికి ఎవరిని ఆహ్వానించాడు ?

జ. అగస్త్య మహర్షిని

1122. అగస్త్యమహర్షి భోజనం అయ్యాక ఏమన్నాడు ?

జ. "జీర్ణం జీర్ణం వాతాపి జీర్ణం" అని అన్నాడు.

1123. అగస్త్యుని పై దాడి చేసినది ఎవరు ?

జ. ఇల్వలుడు.

1124. అగస్త్యుడు ఇల్వలుడిని ఎలా సంహరించాడు ?

జ. అగస్త్యుడు తన తపోశక్తితో ఇల్వలుడిని భస్మం చేశాడు.

1125. అగస్త్యుడు వాతాపిని ఇల్వలుడిని సంహరించిన ప్రదేశం ఏది ?

జ. అగస్త్య భ్రాత ఆశ్రమం

గమనిక:- సీతారామలక్ష్మణులు అగస్త్యభ్రాత ఆశ్రమానికి చేరుకుని ఆయనను పూజించి ఆ రాత్రికి అక్కడే ఉన్నారు. మరుసటి రోజు సీతారామలక్ష్మణులు ఆ అగస్త్య ఆశ్రమానికి చేరుకున్నారు.

1126. అగస్త్యుని ఆశ్రమానికి ఎవరెవరు వచ్చేవారు ?

జ. ఆయన ఆశ్రమానికి దేవతలు వచ్చి, తమ తమ స్థానాలలో కూర్చొని అగస్త్యుడిని పూజించి వెళ్ళేవారు.

1127. అగస్త్యుడు ఎవరిని పూజించేవాడు ?

జ. శివుడిని పూజించేవాడు.

సనాతన

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1128. అగస్త్యుని ఆశ్రమంలో ఎవరెవరు కూర్చోలేరు ?**

జ. ఆ ఆశ్రమంలోకి అసత్యం చెప్పేవాడు కాని, క్రూరమైన బుద్ధి ఉన్నవాడు కాని, వంచన చేసేవాడు కాని, మరొకరిని పీడించే స్వభావం ఉన్నవాడు కాని, ఎప్పుడూ కోరికలతో ఉండేవాడు కాని ఆ ఆశ్రమంలోకి వెళ్ళి కూర్చోవడం అనేది జరగదు.

**1129. అగస్త్య మహర్షి ఆశ్రమం లోనికి మొదటగా అడుగు పెట్టింది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**1130. రాముడి ఆగమనం గురించి లక్ష్మణుడు మొదటగా ఎవరికి చెప్పాడు ?**

జ. అగస్త్యమహర్షి శిష్యుడికి చెప్పాడు.

**1131. అగస్త్య మహర్షి తన శిష్యుడితో ఏమన్నాడు ?**

జ. రామలక్ష్మణులను ఇంత సేపు బయట నిలబెట్టడం ఎందుకు ఒకేసారి నా వద్దకు తీసుకుని వచ్చి ఉండొచ్చు కదా అని అన్నాడు.

**1132. సీతారామలక్ష్మణులు వచ్చినప్పుడు అగస్త్యమహర్షి ఎక్కడ ఉన్నాడు ?**

జ. అగ్ని గృహములో

**1133. అగ్నికార్యం అతిథి కార్యం ఈ రెండింటిలో మొదటిగా చేయవలసినది ఏది ?**

జ. అగ్నికార్యం

**1134. అగస్త్యుడు రాముడికి ఏయే ఆయుధాలు ప్రసాదించాడు ?**

జ. ధనుస్సు, ఖడ్గం, బాణములు మొదలగునవి.

**1135. అగస్త్యుడు ప్రసాదించిన ధనుస్సు బాణములు ఎవరివి ?**

జ. శ్రీ మహావిష్ణువు

**1136. ఖడ్గం ఎవరిది ?**

జ. ఇంద్రుడు

**1137. అగస్త్యుడు రాముడితో ఏమన్నాడు ?**

జ. "అరణ్యవాసం ఆఖరి దశలో ఉన్నారు. అక్కడా ఇక్కడా తిరిగి అలసిపోవడం ఇక అనవసరం. మిగిలిన కాలాన్ని ఇక్కడే...నా దగ్గరే గడపండి. ప్రతి రోజూ మిమ్మల్ని చూసుకునే అవకాశాన్ని కలిగించండి." వేడుకున్నాడు అగస్త్యుడు.

**1138. రాముడు అగస్త్యునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "మీ అభిమానానికి కృతజ్ఞులం. దండకలోని ఋషుల రక్షణ భారాన్ని స్వీకరించిన మేము, వారి యోగక్షేమాలను తెలుసుకోవాల్సి ఉంది. వారి మధ్యనే గడపాల్సి ఉంది. ఆ కారణంగా ఆ ఋషుల మధ్యనే మేము నివసించాలనుకుంటున్నాం. మీరు మరోలా అనుకోకపోతే మేము కుటీరం నిర్మించుకుని, సుఖంగా గడిపేందుకు తగిన ప్రదేశం చూపించండి" అని అన్నాడు.

**1139. అగస్త్యుడు సీతారామలక్ష్మణులు నివసించడానికి సూచించిన ప్రదేశం ఏది ?**

జ. పంచవటి

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1140. పంచవటి దగ్గర ప్రవహించే నది ఏది ?
జ. గోదావరి
1141. పంచవటికి వెళ్లే మార్గమధ్యంలో సీతారామలక్ష్మణులకు కనిపించిన పక్షి ఎవరు ?
జ. జటాయువు
1142. జటాయువు ఏ చెట్టు పైన కూర్చుని ఉంది ?
జ. వటవృక్షం (మర్రిచెట్టు)
1143. జటాయువు తండ్రి ఎవరు ?
జ. అనూరుడు/అరుణుడు
1144. అనూరుడు ఎవరు ?
జ. సూర్యరథసారథి
1145. జటాయువు సోదరుడు ఎవరు ?
జ. సంపాతి
1146. జటాయువుని చూసిన రాముడు ఏమనుకున్నాడు ?
జ. ముసలితనంతో ముడుచుకుపోయిన జటాయువుని చూసి అనుమానం లేదు రాక్షసుడే ఈ రూపంలో ఉన్నాడనుకున్నాడు రాముడు.
1147. జటాయువు స్నేహితుడు ఎవరు ?
జ. దశరథుడు
1148. రాముడు జటాయువుని ఏమని ప్రశ్నించాడు ?
జ." నీవు ఎవరు ? నీవు ఇక్కడ ఎందుకు ఉన్నావు ? నీ వివరాలు తెలియజేయి."అని అడిగాడు.
గమనిక:-జటాయువు రామునికి ప్రజాపతులు గురించి వారి సంతానం గురించి వివరించింది. సీతారామలక్ష్మణులు జటాయువు తో కలసి పంచవటిని చేరుకున్నారు.
1149. రాముడు లక్ష్మణుడితో ఏమన్నాడు ?
జ." లక్ష్మణా! జలాశయము పక్కన, దగ్గరగా ఫల వృక్షములు ఉన్నచోట, దర్భలు, సమిధలు దొరికే చోటు తగిన ప్రదేశాన్ని నిర్ణయించుము"అని అన్నాడు.
1150. లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?
జ. రామా! అలా కాదు స్థల నిర్ణయంలో నీ కన్నా మించిన సమర్థుడు లేడు. నీవు వదినగారు ఆలోచించి స్థలమును నిర్ణయించండి నేను అక్కడ సుందరమైన ఆశ్రమమును నిర్మిస్తాను" అని చెప్పాడు.
1151. లక్ష్మణుడు పర్ణశాలను ఏవిధంగా నిర్మించాడు ?
జ. అన్న చెప్పడం ఆలస్యం, లక్ష్మణుడు పరుగున వెళ్ళి, లావుబొంగులు, సన్న వెదుళ్ళు, జమ్మికొమ్మలు, నారలు, రెల్లు సేకరించి తీసుకుని వచ్చాడు. పునాదులు తవ్వాడు. వెదుళ్ళను స్తంభాలుగా నాటాడు. నలువైపులా గోడలు కట్టాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

స్తంభాలపై సన్నవెదుళ్ళనీ, చెట్లకొమ్మలనీ నారలతో బిగించాడు. పైకప్పుగా రెల్లును కప్పి, పైన మళ్ళీ సన్నని వెదుళ్ళను బిగించాడు. నడుమ వేదిక, ముందు వెనుక పంచలతో విశాలంగా కుటీరాన్ని నిర్మించాడు.

1152. రాముడు పర్ణశాలను చూసి లక్ష్మణునితో ఏమన్నాడు ?

జ. పర్ణశాలని చూసిన రాముడు " ఏమి పని చేశావయ్యా, నువ్వు చేసిన ఈ పనికి నేను నీకు ఏమి ఇవ్వగలను. నేను ఇవ్వగలిగిన కానుక ఏంటో తెలుసా " అని లక్ష్మణుడిని రాముడు గట్టిగా కౌగలించుకుని " లక్ష్మణా! నువ్వు నాతో భావము చేత, కృతజ్ఞత చేత, ధర్మము చేత నాకు తమ్ముడివి కాదయ్యా, నువ్వు నాకు తండ్రివి. దశరథ మహారాజు గారు వెళ్ళిపోలేదు, నీ రూపంలో నా దగ్గరే ఉన్నారు. నేను ఎంత అదృష్టవంతుడిని" అన్నాడు.

1153. పర్ణశాలను చూసిన సీత ఏమన్నది ?

జ. "మరిదిగారికి చాలా విద్యలు తెలుసు" అన్నది సీత.

1154. "అయోధ్యకి వెళ్ళి భరతుడిని చూసి రావాలని నాకు అప్పుడప్పుడు అనిపిస్తుంది " అని ఎవరు అన్నారు ?

జ. రాముడు

1155. భరతుడిని చూసి రావాలి అని రాముడు ఏ సందర్భంలో అన్నాడు ?

జ. రాముడు ఉదయాన్నే గోదావరి నదిలో స్నానం చేసే సందర్భంలో లక్ష్మణునితో ఈ మాటలు అన్నాడు.

గమనిక:- సీతారామలక్ష్మణులు ముగ్గురూ స్నానం చేసి తడి బట్టలతో నిలబడితే, వాళ్ళు అటుగా వెళ్ళే వాళ్ళకి ఇప్పుడే స్నానం చేసి బయటకి వచ్చిన నందికేశ్వర సహిత పార్వతీపరమేశ్వరులులాగ కనబడుతున్నారు అని వాల్మీకి మహర్షి చెప్పారు.

1156. జటాయువు రామునితో ఏమన్నాడు ?

జ. రామా! నేను ఇక్కడికి వచ్చి చాలా కాలమైనది, నాకు నా బంధువులను, మిత్రులను చూడాలని కోరికగా ఉన్నది మీరు అనుమతిస్తే వెళ్లి చూసి వస్తాను" అని అన్నాడు.

గమనిక:- రాముడు సంతోషంగా సమ్మతించాడు జటాయువు వెళ్లిపోయాడు

1157. పంచవటికి వచ్చిన రాక్షసి ఎవరు ?

జ. శూర్పణక.

1158. శూర్పనఖ అసలు పేరు ఏమిటి ?

జ. మీనాక్షి

1159. శూర్పణఖ తల్లిదండ్రులు ఎవరు ?

జ. విశ్రావసు, కైకసి.

1160. శూర్పణఖ భర్త ఎవరు ?

జ. విద్యుజిహ్వుడు

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1161. శూర్పణఖ సోదరులు ఎవరు ?**

జ. రావణుడు, కుంభకర్ణుడు, విభీషణుడు, ఖరుడు, దూషణుడు.

**1162. శూర్పణఖ మొహం ఎలా ఉంది ?**

జ. చాలా వికృతంగా ఉంది.

**1163. శూర్పణఖ పంచవటిలో ఎవరని చూసింది ?**

జ. సీతారామలక్ష్మణులను చూసింది.

**1164. శూర్పణఖ ఎవరిని చూసి పరవశురాలయ్యింది ?**

జ. శ్రీరాముడిని

**1165. శ్రీ రాముడిని చూసి శూర్పనఖ ఏమి చేసింది ?**

జ. రాముని సౌందర్యానికి ముగ్ధురాలైంది. మెత్తగా నడిచి, సమీపంలోని సరస్సును చేరింది. అందులో తన ప్రతిబింబాన్ని చూసుకుంది. పెద్దపెద్దకోరలు, నెత్తినకొమ్ములు, గుండెల మీద కొండల్లా వక్షోజాలు, మొలనూలుగా ఎముకలూ, పుర్రెలూ... బాగాలేను అనుకున్నది శూర్పణఖ.

**1166. శూర్పణఖ ఏ రూపాన్ని ధరించింది ?**

జ. మానవకాంతగా మారింది. సుందరాంగిలా తయారైంది.

**1167. శూర్పణఖ మానవ కాంతగా ఎలా మారింది ?**

జ. శూర్పణఖకు తనకు కావలసిన రూపమును పొందే వరము వలన మానవ కాంతగా మారింది.

**1168. శూర్పణక రాముడిని ఏమని ప్రశ్నించింది ?**

జ. "మునిలా నారలూ, జటలూ ధరించావు. ఖడ్గచాపాది ఆయుధాలు కలిగి ఉన్నావు. చిన్నదాని సరసన కూర్చున్నావు. ఎవరు నువ్వు?" అని ప్రశ్నించింది.

**1169. శ్రీరాముడు శూర్పణఖకు ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "నా పేరు రాముడు. నేను దశరథమహారాజు పెద్ద కుమారుణ్ణి. ఈమె నా భార్య సీత. ఇతను నా తమ్ముడు లక్ష్మణుడు." అని చెప్పాడు.

**1170. శ్రీ రాముడు శూర్పణఖను ఏమని ప్రశ్నించాడు ?**

జ. "నా సంగతి సరే, నువ్వెవరు? స్త్రీవై ఉండి, ఈ అడవిలో భయం లేకుండా సంచరిస్తున్నావంటే...నువ్వు రాక్షసివి కావుకదా, ఒకవేళ అయితే ఇక్కడికి ఎందుకు వచ్చినట్టు?" అడిగాడు రాముడు.

**1171. శూర్పణఖ తనను తాను ఎలా పరిచయం చేసుకుంది ?**

జ. "నీ అనుమానం నిజమే రాకుమారా! నేను రాక్షసకాంతనే! నా పేరు శూర్పణఖ. నీ ముందు మానవకాంతగా నిల్చున్నానంటే... కోరిన రూపాన్ని నేను పొందగలనని నీకు చెప్పడానికే! ఈ అడవి అంతా మాదే! రాక్షసరాజు, మహావీరుడు రావణుని పేరు విని ఉంటావు. ఆయన నాకు పెద్దన్న. మహాపరాక్రమవంతుడు కుంభకర్ణుడు

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

మా రెండవ అన్న. ధర్మాత్ముడు విభీషణుడు మా మూడవ అన్న." అన్నది శూర్పణఖ.

**1172. ఎవరి పేరు వినగానే సీతమ్మ భయపడింది ?**

జ. రావణుడు

**1173. రావణుని పేరు విన్న సీత ఏమి చేసింది ?**

జ. రావణుని పేరు వినగానే సీతకి ఎందుకో భయం కలిగింది. రాముని భుజాన్ని గట్టిగా పట్టుకుంది.

**1174. శూర్పణఖ శ్రీరాముడిని ఏమి అడిగింది ?**

జ. తనను వివాహం చేసుకోమని అడిగింది.

**1175. రాముడు శూర్పణఖతో ఏమన్నాడు ?**

జ. "నాకు ఇదివరకే వివాహమయ్యింది. ఇదిగో ఈమే నా భార్యసీత." అని చెప్పాడు.

**1176. సీతను చూసిన శూర్పణఖ రాముడితో ఏమన్నది ?**

జ. ఈవిడెవరు, ఇంత అసహ్యంగా ఉంది. ఈవిడా నీ భార్య, ఈవిడ నీకు తగినది కాదు, నేను నీకు తగినదానిని. నువ్వు నన్ను స్వీకరిస్తే, ముందు ఈమెని, తరువాత నీ తమ్ముడిని తినేస్తాను, అప్పుడు మనం హాయిగా ఈ అరణ్యంలో విహరించచ్చు" అనింది.

**1177. శూర్పణఖ మాటలు విని రాముడు ఏమనుకున్నాడు ?**

జ. విశేషమైన కామమును పురుషునియందు పొందిన స్త్రీ యుక్తాయుక్తములను మరిచి, నోరు తెరిచి అడిగినప్పుడు ఆమెని నిర్ద్వంద్వంగా తిరస్కరిస్తే, ఆమె మనస్సు ఖేదపడుతుంది. ఒక ఆడదాని మనస్సుని బాధపెట్టేటట్టు మాట్లాడకూడదు కనుక, కాసేపు అటూ ఇటూ తిప్పితే ఆమెకి విసుగొచ్చి వెళ్ళిపోతుందని అనుకున్నాడు.

**1178. రాముడు శూర్పణఖతో ఏమన్నాడు ?**

జ. అన్నివిధాల నాలా ఉన్న, తేజస్సు కలిగిన, చాలాకాలంగా స్త్రీ సుఖానికి దూరంగా ఉన్నవాడైన నా తమ్ముడు కోరుకుంటే, ఆయనకి భార్యగా ఉండు " అన్నాడు.

**1179. శూర్పణఖ లక్ష్మణునితో ఏమన్నది ?**

జ. "మనోహరా! నీ అన్న నన్ను కాదన్నాడు, నువ్వయినా నన్ను కనికరించు. భార్యగా అంగీకరించు. వనాల్లో విహరిద్దాం. కొండల్లో కులుకుదాం. గుహల్లో గుసగుసలాడుదాం." అంది శూర్పణఖ.

**1180. లక్ష్మణుడు శూర్పణఖతో ఏమన్నాడు ?**

జ. అప్పుడు లక్ష్మణుడు " నేనే ఓ దాసుడిని, మరి నన్ను కట్టుకుంటే నువ్వు దాసివి అవుతావు. కాబట్టి నన్ను కాదు మా అన్నగారినే అడుగు. నీలాంటి అందగత్తెని చూశాక మా అన్నయ్య వృద్ధురాలు అయిన మా వదినతో ఎలా ఉంటాడు. ఆమెని వదిలేసి నీతోనే ఉంటాడు, అందుకని మా అన్నగారినే అడుగు " అని పరిహాసం ఆడాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1181. శూర్పణఖ ఎవరిని చంపాలనుకుంది ?**

జ. శూర్పణఖ సీతమ్మని చంపేద్దామని ఆమె మీద భయంకరమైన స్వరూపంతో పడింది. శూర్పణఖ అలా మీద పడబోతుంటే భయపడిపోయిన జింకలా సీతమ్మ వెనక్కి వెళ్ళింది.

**1182. రాముడు లక్ష్మణుడుని ఏమని ఆజ్ఞాపించాడు ?**

జ. "ఈ రాక్షసితో పరిహాసాలు ఆడడం మనదే తప్పు. ఈ నీచురాలిని శిక్షించక తప్పదు. ఈ కామినిని కురూపిని చేసి, బుద్ధి కలిగి బతికేట్టుగా చూడు." ఆజ్ఞాపించాడు రాముడు.

**1183. లక్ష్మణుడు శూర్పణఖను ఏవిధంగా శిక్షించాడు ?**

జ. అన్న ఆజ్ఞను వెంటనే పాటించాడు లక్ష్మణుడు. శూర్పణఖ జుత్తు పట్టుకున్నాడు. కత్తి దూసి, ఆమె ముక్కు చెవులు కోశాడు. కొండను ఎత్తినట్టుగా శూర్పణఖను రెండు చేతుల్తో పైకెత్తి, అక్కణ్ణుంచి ఆ రాక్షసిని లోయలోకి విసిరేశాడు.

**1184. శూర్పణఖ తనకు జరిగిన అవమానాన్ని మొదటగా ఎవరు చెప్పింది ?**

జ. తన సోదరుడు అయినటువంటి ఖరునకు చెప్పింది.

**1185. ఖరుడు శూర్పణఖను ఏమని అడిగాడు ?**

జ. "నీ బలం గొప్పది. నీ ముందు ఎవరూ నిల బడలేరు. కావాల్సిన రూపం ధరించే శక్తి గలదానివి. నువ్వేమిటే ఇలా తయారయ్యావు? ఎవరు, ఎవరే నిన్ను ఇలా చేసింది?" అడిగాడు ఖరుడు.

**1186. శూర్పణఖ ఖరునకు ఇచ్చిన సమాధానం ఏమిటి ?**

జ. "నన్నిలా కూరూపిని చేసింది ఎవరో తెలుసా?" అడిగింది. దశరథ రాజకుమారులు, రామలక్ష్మణులు. వారు పంచవటిలో ఉన్నారు రామలక్ష్మణులుసహా అక్కడ ఓ బంగారుబొమ్మ కూడా ఉంది ఆమె పేరు సీత. దాని నెత్తురు తాగాలనుకున్నాను, మీద పడబోయాను, అప్పుడు.. .ఆ ఇద్దరు అన్నదమ్ములూ నన్ను ఇలా కురూపిని చేశారు' అని చెప్పి మళ్ళీ బోరుమంది శూర్పణఖ.

**1187. శూర్పణఖ ఖరుడిని కోరిన కోరిక ఏమిటి ?**

జ. అన్నయ్యా! "నాకు ఒక్కటే కోరిక ఉంది. నువ్వు ఆ రాముడిని సంహరించాలి. ఆయనలో నుంచి నురగతోటి, బుడగలతోటి వేడి నెత్తురు బయటకి వస్తుంటే, ఆ నెత్తురుని నా దోసిళ్ళతో పట్టుకొని తాగాలని ఉంది, కనుక నా కోరిక తీరుస్తావా " అనింది.

**1188. శూర్పణఖకు ఖరుని సమాధానం ఏమిటి ?**

జ. " అయ్యయ్యో, నువ్వు కోరిక అడగడం నేను తీర్చకపోవడమా, తప్పకుండా తీరుస్తాను " అని ఖరుడు అన్నాడు.

**1189. సీతారామ లక్ష్మణులను హతమార్చే పనిని ఖరుడు ఎవరికి అప్పజెప్పాడు ?**

జ. తన వద్ద ఉన్న 14 మంది సైన్యాధిపతులకు చెప్పాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1190. తన సైన్యాధికారులను ఖరుడు ఏమని ఆజ్ఞాపించాడు ?**

జ. "మీరు వెంటనే వెళ్ళి ఆ రామలక్ష్మణులను హతమార్చి రండి. అలాగే, ఆ సీత జుత్తు పట్టుకుని ఇక్కడికి ఈడ్చుకుని రండి" ఆజ్ఞాపించాడు.

**1191. రాక్షసులను చూసి మొదటగా వారితో యుద్ధం చేయాలనుకున్నది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**1192. లక్ష్మణుని కోపం చూసి ఆయనను వారించినది ఎవరు ?**

జ. శ్రీరాముడు

**1193. శ్రీరాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "నువ్వు వెళ్ళి, మీ వదినను జాగ్రత్తగా చూడు. నేను వీళ్ళ అంతు చూస్తాను" అన్నాడు.

**1194. రాముడు రాక్షసులతో ఏమన్నాడు ?**

జ. ."మేము రామలక్ష్మణులం. దశరథమహారాజు కుమారులం. చూశారుగా నారలు, జటలు ధరించి, జితేంద్రియులమై ఫలమూలాలు ఆహారంగా బతుకు తున్న వాళ్ళం. తాపసులం. మా మీద యుద్ధం కూడదు." అని అన్నాడు.

**1195. శ్రీ రాముడు రాక్షసులను ఏమని హెచ్చరించాడు ?**

జ. "అయితే ఈ దండకలో, మునులను హింసిస్తున్న మీ రాక్షసులను మేము మట్టుబెడుతున్నాం. అది కూడా మునుల ఆదేశం మేరకే చేస్తున్నాం. ఇంత చెప్పినా మీరు వినకంటే, ధైర్యం ఉంటే యుద్ధానికి రండి. లేదూ, వచ్చిన దారినే మర్యాదగా వెళ్ళిపోండి." అని హెచ్చరించాడు.

**1196. రాక్షసులు శ్రీరామునితో ఏమన్నారు ?**

జ. 'మేము వెళ్ళం, నీతో యుద్ధం చేస్తాం." అన్నారు రాక్షసులు. "మా రాజు ఖరునికి మీరు కోపాన్ని తెప్పించారు. మిమ్మల్ని వదలిపెట్టం." అన్నారు."కాచుకో" అని అన్నారు.

**1197. రాముడు రాక్షసులను ఏవిధంగా సంహరించాడు ?**

జ. రాక్షసులు శూలాలనూ, గదలనూ రామునిపైకి ఒక్కుమ్మడిగా విసిరారు. విసిరిన ఆయుధాలు గాలిలోనే ఉన్నాయి. వాటిని తన బాణప్రయోగంతో ముక్కలు ముక్కలు చేశాడు రాముడు. ముక్కలైన ఆయుధాలను ఆశ్చర్యంగా చూస్తున్న సేనాపతులు పద్నాలుగు మందీ ఒకేసారి మరణించేట్టుగా పద్నాలుగు బాణాలను గురిపెట్టి వదిలాడు రాముడు. ఏకకాలంలో ఆ బాణాలు పద్నాలుగు మంది గుండెలూ చీల్చి, వేడి నెత్తురుతో వీపుల నుండి బయటకు వచ్చాయి. వచ్చి, భూమిలోకి ప్రవేశించి, అదృశ్యమయ్యాయి. సేనాపతులు పద్నాలుగు మందీ వేళ్ళు తెగిన చెట్లలా కూలిపోయారు. చనిపోయారు.

**1198. రాముడు రాక్షసులను హతమార్చాక శూర్పణఖ ఎక్కడికి వెళ్ళింది ?**

జ. మహా బలవంతులు పద్నాలుగుమంది సేనాపతులూ ఏకకాలంలో మరణించడాన్ని చాటుగా ఉండి, చూసి తట్టుకోలేకపోయింది శూర్పణఖ. బెదిరిపోయింది. గట్టిగా అడుగుపడితే

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

ఆ శబ్దానికి రాముడెక్కడ తనని అంతమొందిస్తాడోనని భయపడి, మెల్లగా అడుగులు వేస్తూ, ఆమడదూరం నడిచి, అక్కణ్ణుంచి పరుగందుకుంది శూర్పణఖ. ఏడుస్తూ ఖరుని ముందు కూలబడింది.

1199. శూర్పణఖను చూసిన ఖరుడు ఏమనుకున్నాడు ?

జ. అజేయులు సేనాపతులు వారి విజయవార్త చెవిన వేస్తుందనుకుంటే... ఏడుస్తూ సోదరి కూల బడిందేమిటి? ఏం జరిగి ఉంటుంది? ఆందోళన చెందాడు ఖరుడు.

1200. ఖరుడు శూర్పణఖను ఏమని ప్రశ్నించాడు ?

జ. ఏమయింది శూర్పణఖా? ఆ మానవాధముల్ని మనవాళ్ళు మట్టికరిపించలేదా? ఏం జరిగింది?" అని ప్రశ్నించాడు.

1201. శూర్పణఖ ఖరుడిని ఏమని హెచ్చరించింది ?

జ. "రామలక్ష్మణులను తలచుకుని భయపడుతున్నావా? అప్పుడే పిరికివాడివైపోయావా? నీ సోదరికి జరిగిన అవమానాన్ని మరిచిపోవాలనుకుంటున్నావా? ఒరేయ్! నువ్వుగాని రామలక్ష్మణులతో యుద్ధం చెయ్యలేదో, నీకు ఈ జనస్థానం దక్కదు. ఈ స్థానాన్ని పాలించే అర్హత కూడా నీకు లేనట్టే! కయ్యానికి కాలు దువ్విన మనల్ని ఆ రామలక్ష్మణులు క్షమించరు. ఇప్పుడో అప్పుడో దాడి చేస్తారు. నిన్ను సింహాసనం నుంచి తొలగించి, నీ రక్తాన్ని కళ్ళజూస్తారు" అంది శూర్పణఖ.

1202. ఖరుడు ఆవేశంతో శూర్పణఖతో ఏమన్నాడు ?

జ. "నీకు జరిగిన అవమానం నాకు జరిగినట్టుగా భావిస్తాను. నాకు పట్టలేనంత కోపం వస్తుంది ప్రతీకార జ్వాలలలో రగిలిపోతున్నాను. ఒక మానవునికి నేను భయపడటమా వాడి ప్రాణం హరిస్తాను" అని అన్నాడు.

1203. ఖరుడు ఎంత మంది సైన్యంతో రాముడుపైకి యుద్ధానికి బయలుదేరాడు ?

జ. 14వేల మంది సైన్యంతో

1204. ఖరుని చుట్టూ ఎంత మంది రాక్షస సేనానులు ఉన్నారు ?

జ. 12 మంది ఉన్నారు.

1205. రామలక్ష్మణులపైకి యుద్ధానికి ఖరునతో పాటు వెళ్ళిన రాక్షసులు ఎవరు ?

జ. దూషణుడు, త్రిశిరస్కుడు, ప్రమాథి,
స్థూలాక్షుడు, మహాకపాలుడు మొదలైన భయంకరమైన రాక్షసులు కూడా బయలుదేరారు.

1206. మార్గమధ్యంలో ఖరునికి కనిపించిన దుశ్శకునములు ఏవి ?

జ. వారి పైన రక్త వర్షం కురిసింది. వాయువులు ప్రతికూలంగా వీచాయి. భూమి కంపించింది. ఉల్కలు రాలిపడ్డాయి. మృగాలూ, పక్షులూ వికృతంగా కూయసాగాయి. అయినా అధైర్యపడలేదు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1207. ఖరుడు తన సైనికులను ఏమని ఆదేశించాడు ?**

జ. సైనికులారా ఈ ఉత్పాతాలకు భయపడకండి. వీటికి కేవలం పిరికివాళ్ళు భయపడతారు మనం కాదు. రామలక్ష్మణులను చంపి కానీ మనం వెనుకకు వెళ్ళకూడదు." అని ఆదేశించాడు.

**1208. ఖరుడు తనకు తాను ఏ విధంగా ధైర్యం చెప్పుకున్నాడు ?**

జ. తాను తలచుకుంటే దేవేంద్రుని సైతం సంహరించగలను ఇక ఈ మానవులు ఎంత అని తనకు తాను ధైర్యం చెప్పుకొని సైన్యమును ఉత్సాహపరుస్తూ ఉన్నాడు.

**1209. ఖరుని వెంట ఉన్న సేనానులు ఎవరు ?**

జ. శ్యేనగామి, పృథుగ్రీవుడు, కాలకార్ముకుడు, యజ్ఞశత్రువు, సర్పాసుడు, దుర్జయుడు, మేఘమాలి, పరుషుడు, మహామాలి, విహంగముడు, రుధిరాశనుడు, కరవీరాక్షుడు.

**1210. దూషణుని వెంట ఉన్న రాక్షసులు ఎవరు ?**

జ. స్థూలాక్షుడు, ప్రమాథి, మహాకపాలుడు, త్రిశిరుడు అనే నలుగురు ధ్వని చేసుకుంటూ నడిచారు

**1211. రామలక్ష్మణులకి, రాక్షసులకు జరగబోయే యుద్ధాన్ని చూడడానికి వచ్చిన వారు ఎవరు ?**

జ. యుద్ధాన్ని చూసేందుకు దేవ గంధర్వ యక్ష కిన్నర సమూహాలు, మహర్షులు, సిద్ధులుసహా విమానాలలో ఆకాశవీధిన గుమిగూడారు.

**1212. మహర్షులు రామలక్ష్మణులను ఏమని దీవించారు ?**

జ. "ధర్మవీరుడు శ్రీరాముడికి జయమగుగాక! దుష్టరాక్షసులు హతమగుగాక! భువనాలకు శుభమగుగాక." ధర్మవీరుడు శ్రీరాముడికి జయం కలగాలి. దుష్ట రాక్షసులు హతం కావాలి. భువనాలకు శుభం కలగాలంటూ స్వస్తివాచకాలు పలికారు.

**1213. ఆకాశంలో జరిగిన సంఘటనలను చూసి రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. " లక్ష్మణా! నిష్కారణంగా పర్ణశాలలో ఉన్న ధనుస్సు భూమి కంపించేసరికి ఎగిరి ఎగిరి పడుతోంది, అలాగే బాణముల చుట్టూ ధూమం ఆవహిస్తోంది, అంటె గొప్ప యుద్ధం వస్తోందని ధనుర్బాణములు ఆనందపడుతున్నాయి. దూరంగా పక్షి కూస్తోంది అంటె, ఈ యుద్ధంలో జయాపజయాలు దైవనిర్ణయాలు. నా ఎడమ భుజం అదురుతోంది కనుక, ఖచ్చితంగా మనం గెలుస్తామని అనుకుంటున్నాను." అని అన్నాడు.

**1214. రాక్షసులతో యుద్ధం చేయడానికి సిద్ధమవుతున్న లక్ష్మణునితో రాముడు ఏమన్నాడు ?**

జ. లక్ష్మణా! నువ్వు మహావీరుడివి. ఆ వచ్చే సైన్యాన్నంతా మట్టుబెట్టగల ధీరుడివి. అయితే మహర్షుల రక్షణ కోసం ప్రతిజ్ఞ చేసినవాణ్ణి నేను కాబట్టి, ఈ రాక్షసులందరినీ నేనే సంహరిస్తాను." "ఈ సమయంలో సీత రక్షణ కూడా యుద్ధం లాంటిదే! నువ్వు ఆ భారాన్ని వహించు. విల్లునీ, బాణాలనూ అందుకుని, గుహలో సీతను ఉంచి, కాపాడు. యుద్ధం ముగిసిన వెంటనే నేను వచ్చి మిమ్మల్ని కలుస్తాను." అన్నాడు రాముడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1215. యుద్ధ ప్రారంభంలో వాల్మీకి మహర్షి రాముడిని ఎవరితో పోల్చారు ?
జ. దక్ష యజ్ఞాన్ని ధ్వంసం చేయడానికి వచ్చిన రుద్రుడైన శివునితో పోల్చారు.

1216. రాక్షసులు రాముడిని ఏవిధంగా గాయపరిచారు ?
జ. మూకుమ్మడిగా అసురవీరులంతా గండ్రగొడ్డళ్ళు, గదలు, శూలాలు, ఖడ్గాలు విసురుతూ, రాముణ్ణి గాయపరిచారు. అయినా చలించలేదు రాముడు.

1217. రాముడు రాక్షసులను ఏవిధంగా సంహరిస్తున్నాడు ?
జ. ధనుస్సును వలయాకారంగా తిప్పుతూ బాణపరంపరతో శత్రువుల ఆయుధాలన్నీ కూల్చాడు. నారిని చెవులదాకా లాగి, యమదండాలవంటి బాణాలను రాముడు ప్రయోగిస్తుంటే... ఆ బాణాలకు శత్రువుల తలలు, మెడలు, చేతులు, తొడలు విరిగిపోసాగాయి. తెగిన తొండాలతో, కాళ్ళతో ఏనుగులు కొండల్లా కింద పడిపోసాగాయి. గుర్రాలతో రౌతులూ, నొగలూ, పతాకాలూ విరిగి రథాలూ కూలిపోసాగాయి. నెత్తురు వెల్లువలెత్తింది. కళ్ళముందు వేలాది మంది కుప్పకూలిపోతుంటే చూసి భయపడ్డది మిగిలిన సైన్యం.

1218. రాక్షస సైన్యానికి ధైర్యం చెప్పినది ఎవరు ?
జ. దూషణుడు

1219. రాముడు రాక్షసులపై ఏ అస్త్రాన్ని ప్రయోగించాడు ?
జ. సైన్యం రాముణ్ణి చుట్టుముట్టింది.
కత్తులు, ఈటెలు, బాణాలు రాముడి మీద కుప్పలు తెప్పలుగా విసిరింది. చూసి చూసి గాంధర్వాస్త్రాన్ని ప్రయోగించాడు రాముడు.

1220. రాముడు దూషణుడిని ఏవిధంగా ఎదుర్కొన్నాడు ?
జ. దూషణుడు వజ్రసమానమైన బాణాలను రాముడి మీద ప్రయోగించాడు. వచ్చిన బాణాలను వచ్చినట్టుగానే విచ్ఛిన్నం చేస్తూ, ఒక బాణంతో దూషణుని వింటిని ముక్కలు చేశాడు రాముడు. నాల్గింటితో అతని గుర్రాలను నేల కూల్చాడు.

1221. దూషణుని రథసారథిని రాముడు ఏవిధంగా హతమార్చాడు ?
జ. అర్ధచంద్రాకారబాణంతో సారథిని హతమార్చాడు.

1222. రాముడు దూషణుని ఏ విధంగా సంహరించాడు ?
జ. మీద పడబోతున్న దూషణుని రెండు చేతుల్నీ రెండు బాణాలు ప్రయోగించి, తెగ్గొట్టాడు రాముడు. గదసహా దూషణుడి చేతులు తుళ్ళిపోయాయి. పిడుగులా కిందపడి మరణించాడతను.

1223. దూషణుడు మరణించగానే రామునిపైకి యుద్ధానికి వెళ్ళింది ఎవరు ?
జ. దూషణలు సేనాధిపతులు అయిన మహాకపాలుడు, స్థూలాక్షుడు, ప్రమాథీ అను ముగ్గురు తమ తమ ఆయుధాలతో రాముని పైకి యుద్ధానికి వెళ్లారు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1224. దూషణుని సేనాధిపతులను రాముడు ఏవిధంగా ఎదుర్కొన్నాడు ?**

జ. రాముడు వారి ముగ్గురి పైన బాణవర్షమును కురిపించాడు మహాకపాలుని తల నరికాడు, స్థూలాక్షుని కళ్ళలో రాముడు వదిలిన బాణాలు గుచ్చుకున్నాయి, ప్రమాథీ గుండెలు చీల్చాడు రాముడు.

**1225. దూషణుని సేనాధిపతులు మరణించాక రామునిపై దాడి చేసినది ఎవరు ?**

జ. కాలకార్ముక మేఘమాలి, రుధిరాశన, కరవీరాక్షలాదిగా పన్నెండుమంది దళవాయులు సహా పదకొండువందలమంది సైన్యం రామునిపై దండెత్తి వచ్చింది. వారినీ హతం చేశాడు రాముడు.రక్తం ఏరులైందప్పుడు. ఆ ఏటిలో కొట్టుకొస్తున్న దుంగల్లా రాక్షసుల కాళ్ళూ చేతులూ కానవచ్చాయి. పద్నాలుగు వేల మంది రాక్షసుల్ని రాముడొక్కడే అవక్రవిక్రమంతో నేలకూల్చడాన్ని చూసి గగ్గోలు పెట్టాడు ఖరుడు.

**1226. రామునితో యుద్ధానికి సిద్ధమైన ఖరుడుని ఆపినది ఎవరు ?**

జ. త్రిశిరుడు

**1227. త్రిశిరుడు ఖరునితో ఏమన్నాడు ?**

జ. "మీరు ఆగండి మహారాజా! ఆ రాముడి అంతు నేను చూస్తాను." అన్నాడు.

**1228. త్రిశిరుడు రాముని పై ఏ విధంగా దాడి చేశాడు ?**

జ. మూడు శిఖరాల కొండలా రథాన్ని అధిరోహించి రాముడితో తలపడ్డాడు త్రిశిరుడు. వర్షధారల్లా బాణాలు కురిపించాడు. ఆ బాణాల్లో ఏ బాణమూ రాముని దరిదాపులకి కూడా రాలేకపోయింది.

**1229. త్రిశిరుడుని రాముడు ఏవిధంగా ఎదుర్కొన్నాడు ?**

జ. ఏకకాలంలో పద్నాలుగు బాణాలు ప్రయోగించాడు రాముడు. ఆ బాణాలన్నీ త్రిశిరుని గుండెల్లో గుచ్చుకున్నాయి. మరి నాలుగు బాణాలు ప్రయోగించాడు. వాటితో గుర్రాలను నేల కూల్చాడు. ఒక బాణంతో పతాకనూ, ఎనిమిది బాణాలు ప్రయోగించి సారథినీ మట్టుబెట్టాడు. గుండెలో గుచ్చుకున్న బాణాలతోనే గాలిలోకి లేచి, త్రిశిరుడు తన మీదకు దూకబోయేంతలో అతన్ని వజ్రాయుధంలాంటి బాణాలు ప్రయోగించి నేల కూల్చాడు రాముడు.

**1230. త్రిశిరుడు మరణించాక ఖరుడు ఏమనుకున్నాడు ?**

జ. ఇంత సైన్యం ఏమైపోయింది? ఇంత మంది సేనాపతులూ ఏమైపోయారు? అంతా కలసి రాముడొక్కణ్ణి ఎదిరించలేకపోయారంటే... ఏం జరుగుతున్నది? గుండె గుభిల్లుమంది ఖరునికి. కలవరపడ్డాడు.

**1231. ఖరుడు రాముని పై ఏ విధంగా దాడి చేశాడు ?**

జ. ఖరుడు తన అస్త్ర కళాపాండిత్యం చాటుతూ విషసర్పాలవంటి శరాలను శ్రీరాముని మీద ప్రయోగించాడు. అతని కవచాన్ని చీల్చాడు. రాముని విల్లును విరగ్గొట్టాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1232. తన చేతిలోని చాపము విరిగి పోవడంతో రాముడు ఏ విల్లును అందుకున్నాడు ?**

జ. అగస్త్య మహర్షి ప్రసాదించిన విష్ణు ధనుస్సు అందుకున్నాడు.

**1233. రాముడు ఖరునిపై ఏ విధంగా దాడి చేశాడు ?**

జ. విష్ణు ధనుస్సుతో బాణాన్ని సంధించి వదిలాడు. ఆ బాణంతో ఖరుని కేతనం తొలగిపోయింది. వెంటనే మరో పన్నెండు బాణాలు ప్రయోగించాడు. ఆ బాణాలతో ఖరుని గుర్రాలనూ, సారథినీ, రథాన్నీ, ధనుస్సునీ ముక్కముక్కలు చేశాడు. వెనువెంటనే మరొక బాణాన్ని ప్రయోగించాడు. ఆ బాణం ఖరుణ్ణి నిలువెల్లా గాయం చేసి వదిలిపెట్టింది. తట్టుకోలేకపోయాడు ఖరుడు.

**1234. రథం విరగడంతో ఖరుడు రాముడిపై ఏ ఆయుధంతో దాడి చేయబోయాడు ?**

జ. గద పట్టుకుని, రథం మీద నుంచి ఎగిరి, నేల మీదకు దూకాడు. గదను చూపిస్తూ రాముణ్ణి బెదిరించసాగాడు.

**1235. తనను బెదిరిస్తున్న ఖరునితో రాముడు ఏమన్నాడు ?**

జ. "మహాపాపీ! మదోన్మత్తుడవై మహర్షులను హింసిస్తావా? నీలాంటి వారి అంతు చూసేందుకే నేను ఈ దండకకు వచ్చాను. కాచుకో! తాటిపండులా నీ తల నేల రాలుతుంది." అని అన్నాడు.

**1236. ఖరుడు రాముడిని ఏవిధంగా ఎదిరించాడు ?**

జ. "నా పద్నాలుగు వేలమంది సైన్యాన్నీ, సేనాధిపతుల్నీ చంపానని గర్వంగా ఉందా? వాళ్ళను చంపడం కాదు, నన్ను చంపు చూస్తాను. ఇదిగో! ఈ గదతో సూర్యాస్తమయం కాకముందే నీ తలను ముక్కలు ముక్కలు చేస్తాను, కాచుకో." అన్నాడు ఖరుడు.

**1237. ఖరుడు విసిరిన గదను రాముడు ఏ విధంగా ఎదుర్కొన్నాడు ?**

జ. ఖరుని మాట పూర్తికానేలేదు, విసురుగా వచ్చి పడ్డాయి బాణాలు. ఖరుని గద ముక్కలు ముక్కలైంది.

**1238. గద విరిగిపోవటంతో ఖరుడు రామునిపై ఎలా దాడి చేశాడు ?**

జ. ఒక పెద్ద శాలవృక్షమును రామునిపై విసిరాడు.

**1239. రాముడు ఖరుడిని ఏ విధంగా సంహరించాడు ?**

జ. తన వైపుకు వస్తున్న వృక్షాన్ని బాణములతో రెండుగా చీల్చాడు. ఖరునిపై బాణవర్షాన్ని కురిపించాడు. చూస్తూండగానే వాడి శరీరం కూడా చీలికలు పీలికలైంది. రక్తం ధారలుగా కారుతున్నది. దృష్టి మందగిస్తున్నది. నీర సంగా ఉన్నది. అయినా బలాన్ని కూడదీసుకున్నాడు ఖరుడు. రాముణ్ణి అందుకునేందుకు రాబోయాడు. పరిగెత్తుకుని వస్తున్న ఖరుణ్ణి, బ్రహ్మాస్త్రం వంటి బాణాన్ని ప్రయోగించి, దగ్ధం చేశాడు రాముడు. వాణ్ణి బూడిద కుప్పను చేశాడు.

**1240. ఖర దూషణాదులతో కలిపి రాక్షసులను సంహరించడానికి రామునికి ఎంత సమయం పట్టింది ?**

జ. ఒక గంటా 12 నిమిషాల్లో సంహరించాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1241. ఖర, దూషణల మరణవార్తను రావణునికి తెలియజేసినది ఎవరు ?**
జ. అకంపనుడు అనే రాక్షసుడు.

**1242. అకంపనుడు ఎవరు ?**
జ. రణభూమిలో చచ్చినట్టుగా నటించి, చావక, చరచరా పాకుతూ వెళ్ళిన వ్యక్తి పేరు అకంపనుడు. అతను చారుడో, వార్తాహరుడో అయి ఉంటాడని రాముడు గ్రహించాడు. అందుకే వదలి వేశాడు. అతను ఊహించింది నిజమే! అకంపనుడు చారుడే! అతను రావణుని చారుడు.

**1243. రావణుడు అకంపనుడుని ఏమని అడిగాడు ?**
జ. "అకంపనా! జనస్థానంలో అందరూ క్షేమమే కదా?" అని అడిగాడు.

**1244. అకంపనుడు రావణునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**
జ. "జనస్థానంలోని ఖర దూషణాది మహావీరులంతా తమ సర్వ సైన్యంతో హతమయ్యారు ప్రభూ." అని తెలిపాడు.

**1245. రావణుడు కోపంతో అకంపనుడితో ఏమన్నాడు ?**
జ. "ఎవడు? ఎవడు నాకు ఇష్టమైన జనస్థానాన్ని ఆక్రమించిన వాడు?ఇంద్ర వరుణులా? యమ కుబేరులా? ఎవరు? యుద్ధాన్ని ప్రకటించింది ఎవరు?" అని అడిగాడు వణికిపోతున్నాడు అకంపనుడు.

**1246. అకంపనుడు రావణుని ఏమని వేడుకున్నాడు ?**
జ. '"నన్ను శిక్షించనని మాట ఇస్తే, మీకు నేనంతా వివరంగా చెబుతాను ప్రభూ." అని వేడుకున్నాడు.

**1247. అకంపనుడు రాముని గూర్చి రావణుడితో ఏమని చెప్పాడు ?**
జ. "రాముడు""రా. ము. డు." అక్షరాలను విడివిడిగా పొడిపొడిగా పలికాడు రావణుడు." అవును ప్రభూ! ఆ రాముడు దశరథుని కుమారుడు. అతనొక్కడే మూడు గడియల్లో ఖరాది వీరుల సహా మహాసైన్యాన్నంతా హతమార్చాడు."

**1248. రాముడి పరాక్రమం విన్న రావణుడు అకంపనుడిని ఏమని అడిగాడు ?**
జ. "మూడు గడియల్లో ఖరాది వీరులసహా మహాసైన్యాన్నంతా రాముడు ఒక్కడే హతమార్చాడా? నమ్మశక్యంగా లేదు. నిజం చెప్పు? అతనికి ఇంద్రుడు సహకరించాడు, అవునా?" అడిగాడు రావణుడు.

**1249. అకంపనుడు రావణునికి ఏమని జవాబిచ్చాడు ?**
జ. "లేదు ప్రభూ! అతనికి ఇంద్రుడుగానీ, మరెవరుగానీ సహకరించలేదు. ఒక్కడే! రాముడు ఒక్కడే పాముల్లాంటి బాణాలను ప్రయోగించి, మన సైన్యాన్నంతటినీ హతమార్చాడు.""అవునా" ఆశ్చర్యపోయాడు రావణుడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1249. అకంపనుడు రావణునికి ఏమని జవాబిచ్చాడు ?**

జ. "లేదు ప్రభూ! అతనికి ఇంద్రుడుగానీ, మరెవరుగానీ సహకరించలేదు. ఒక్కడే! రాముడు ఒక్కడే పాముల్లాంటి బాణాలను ప్రయోగించి, మన సైన్యాన్నంతటినీ హతమార్చాడు.""అవునా" ఆశ్చర్యపోయాడు రావణుడు.
ప్రభూ! రాముడు ఇంద్రుని మించిన ప్రతాపవంతుడు. దివ్యాస్త్ర సంపన్నుడు. బాణాలతో పొంగి పార్లే మహాప్రవాహాన్ని కూడ అడ్డుకోగల సమర్థుడు." అని తెలిపాడు.

**1250. అకంపనునిపై రావణునికి కోపం ఎందుకు వచ్చింది ?**

జ. శత్రువును కీర్తించడాన్ని తట్టుకోలేకపోయిన రావణుడు అకంపనునపై కోపాన్ని చూపించాడు.

**1251. రావణుడు కోపంతో అకంపనునితో ఏమన్నాడు ?**

జ. "నేను ఇప్పుడే వెళ్ళి ఆ రామలక్ష్మణులని సంహరిస్తాను " అని రావణాసురుడు అన్నాడు.

**1252. రాముడిని చంపుతాను అని అన్న రావణునితో అకంపనుడు ఏమన్నాడు ?**

జ. "అసాధ్యం ప్రభూ! రాముణ్ణి మీరే కాదు, ఈ భూలోకంలో ఎవరూ ఎదిరించలేరు." అని అన్నాడు.

**1253. రావణుడు కోపంతో అకంపనుడుని ఏవిధంగా శిక్షించాడు ?**

జ. "ఏం కూశావ్? నీచుడా" అన్నాడు రావణుడు. అంటూనే అకంపనుని కంఠాన్ని రెండు చేతులా గట్టిగా పట్టుకున్నాడు. 'ప్రభూ ప్రభూ' అని బతిమలాడుతున్నా వినక పిసికి, అతన్ని దూరంగా విసిరేశాడు. మండపంలోని స్తంభాన్ని ఢీకొని కిందపడ్డాడు అకంపనుడు. దగ్గుతూ, కంఠాన్ని నిమురుకుంటూ లేచి నిలబడ్డాడు. పీక పిసికి చంపినా, పొమ్మని తోసి వేసినా కదలని ప్రభుభక్తి పరాయణుడు అకం పనుడు. రావణుని సమీపించాడు.

**1254. అకంపనుడు రావణునికి ఇచ్చిన సలహా ఏమిటి ?**

జ. "రాముడిని సంహరించాలంటే ఒక్కటే ఒక్క మార్గం ఉంది, రాముడి భార్య అయిన సీత చాలా అందంగా ఉంటుంది. ఆ సీతతో అందంలో సమానమైన వాళ్ళు గంధర్వలులలో కాని, యక్షులలో కాని, కిన్నెరులలో కాని, రాక్షసులలో కాని, మనుష్యులలో కాని లేరు. అందుకని రాముడు లేని సమయం చూసి సీతని అపహరించి తీసుకొచ్చి నీ భార్యని చేసుకో. సీత పక్కన లేకపోతే రాముడు జీవించలేడు. సీతని పోగొట్టుకున్న రాముడు తనంతటతానుగా ప్రాణములను విడిచిపెడతాడు. అందుచేత నువ్వు ఈ కపటోపాయంతో రామవధకి పూనుకో " అన్నాడు.

**1255. అకంపనుని సలహా విన్న రావణాసురుడు ఎందుకు సంతోషించాడు ?**

జ. "నెత్తురు బొట్టు చిందదు, శత్రువు మరణిస్తాడు. అతడు మరణించడమేగాక, అద్భుత సౌందర్యరాశి సీత నా సొంతం అవుతుంది. ఒకే దెబ్బకు రెండు పిట్టలు" అన్నాడు రావణుడు. పెద్దగా నవ్వాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1256. అకంపనుని సలహా నచ్చి రావణుడు అతనికి బహుమానంగా ఏమి అందించాడు ?
జ. "నీ ఆలోచన అనన్యసామాన్యం. నీకిదే నా బహుమానం" అన్నాడు రావణుడు. మెడలోని వజ్రాలహారాన్ని తీసి, అకంపనునికి బహూకరించాడు.

1257. రావణుడి దివ్య రథానికి ఉన్న జంతువులు ఏవి ?
జ. కంచర గాడిదలు

1258. రావణుడు దివ్యరథంలో ఎక్కడికి బయలుదేరాడు ?
జ. రావణుడు గాడిదలు కట్టిన దివ్యరథంలో ఆకాశ మార్గమున జనస్థానమునకు బయలుదేరాడు.

1259. రావణుడు మార్గమధ్యములో ఎవరి ఆశ్రమమునకు వెళ్ళాడు ?
జ. మారీచుని ఆశ్రమమునకు

1260. మారీచుడు రావణుడిని ఏ విధముగా గౌరవించాడు ?
జ. అతిథిగా వచ్చిన రావణరాజుకి స్వాగతం పలికాడు మారీచుడు. ఎనలేని మర్యాదలు చేశాడు. రకరకాల మాంసాలతో భోజనం పెట్టి, అతన్ని తృప్తి పరిచాడు. తూగుటుయ్యాలలో కూర్చోబెట్టాడు.

1261. మారీచుడు రావణుని ఏమని అడిగాడు ?
జ. ."రాక్షసేంద్రా! నువ్వు ఒంటరిగా ఇక్కడికి రావడానికి కారణం?" "లంకలో అందరూ క్షేమమే కదా?" అడిగాడు మారీచుడు.

1262. మారీచునికి రావణుడు ఏమని సమాధానం ఇచ్చాడు ?
జ. "లంకలో అందరూ క్షేమమే! జనస్థానమే నిర్ధూమ ధామం అయిపోయింది. వాడెవడో రాముడట రాముడు, వాడు, మహాసైన్యం సహా మన ఖరదూషణాదులందరినీ హతమార్చాడు.' 'రాముడు అన్న మాట వినిపించగానే దిగ్భ్రాంతి చెందాడు మారీచుడు. అచేతనమయ్యాడు.' 'తగిన ప్రతీకారం మనం తీర్చుకోవాలి. సరైన ఆలోచన చేశాను. రాముని భార్య సీతను అపహరిద్దామనుకుంటున్నాను" అన్నాడు రావణుడు.

1263. రావణుడు మారీచుడిని అడిగిన సహాయం ఏమిటి ?
జ. "రాముని భార్య సీతను అపహరిద్దామనుకుంటున్నాను. ఇందుకు నీ సాయం కావాలి" అన్నాడు.

1264. రావణుని మాటలు విన్న మారీచుడు ఏమన్నాడు ?
జ. " నీకు అసలు ఎవడు చెప్పాడు సీతాపహరణం చెయ్యమని. బహుశా నిన్ను సంహరించడం కోసమని నీ శత్రువు ఎవడో నీకు సలహాలు చెప్పేవాడిగా మాటువేసి ఉన్నాడు. వాడు నిన్నే కాదు సమస్త దానవ కులాన్ని నాశనం చెయ్యాలని ప్రతిజ్ఞ చేశాడు, ఆ ప్రతిజ్ఞ నెరవేర్చుకోవడానికి వాడు నీకు రాముడితో వైరం పెట్టాడు. రాముడితో వైరం పెట్టుకున్నవాడు ఎవడూ జీవించడు, రాముడి శక్తి సామర్థ్యాలు ఏమిటో నాకు తెలుసు. నా మాట విని సీతాపహరణం చెయ్యకు " అన్నాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1265. రాముడు శక్తిసామర్థ్యాలను మారీచుడు రావడానికి ఏ విధంగా చెప్పాడు ?**

జ. "రాముడు క్షత్రియుడు. అతని విక్రమానికి ఎవరూ సాటిరారు, లేరు. అనుపమాన అస్త్ర శస్త్ర సంపద కలిగిన రాముడు, గుహలో నిద్రిస్తున్న సింహంలాంటివాడు. దాన్ని రెచ్చగొట్టి లేపడం మనకే ప్రమాదం." అని వివరించాడు.

**1266. రావణుడు తన కోపాన్ని మారీచునిపై ఏవిధంగా చూపించాడు ?**

జ. "మారీచా" అంటూ కోపంగా అరుస్తూ ఊయలను కాలితో ఒక్క తన్ను తన్నాడు రావణుడు. అంతెత్తున గల పైకప్పునకు తగిలి, విసు రుగా కిందికి దిగిందది. అడ్డుగా నిలిచిన మారీచుని శిరస్సును ఢీకొనేదే, కాని, ఎడమ చేత్తో దాన్ని పట్టి నిలిపాడు రావణుడు.

**1267. మారీచుడు రావణుడి ఇచ్చిన సలహా ఏమిటి ?**

జ. "నన్ను క్షమించు మహారాజా! నా మీద నీకు ఏమాత్రం అభిమానం ఉన్నా, నేను చెప్పిన ఈ ఒక్క మాటా విను. రామునితో నీకు విరోధం వద్దు. ఆ ఆలోచనే మానుకో! వెళ్ళిపో ఇక్కణ్ణుంచి. లంకకు చేరుకుని, హాయిగా జీవించు." అన్నాడు మారీచుడు.

**1268. మారీచుని ఆశ్రమం నుంచి రావణుడు ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. తన నివాసమైన లంకకు వెళ్ళిపోయాడు.

గమనిక:- మారీచుని మాట విని రావణుడు తిరిగి వెనక్కి వెళ్ళిపోయాడు

**1269. రావణుడి శరీరం ఏ విధంగా ఉంది ?**

జ. రత్నకుండలాలు ధరించిన రావణుడు, వైడూర్యకాంతితో మెరిసి పోతున్నాడు. విశాలమైన భుజాలతో ఉన్నాడు, తెల్లటి పళ్ళతో, పర్వతమంటి నోటితో ఉన్నాడు. రావణాసురుడు 20 చేతులతో, 10 తలలతో, విశాలమైన వక్షస్థలంతో ఉన్న మహావీరుడైన ఆ రావణుడు రాజులకి ఉండవలసిన లక్షణాలతో శోభిస్తున్నాడు.

**1270. రావణుని చాతిపై దెబ్బలు ఎందుకు ఉన్నాయి ?**

జ. ఎత్తుగా ఉన్న అతని రొమ్ము మీద అనేకంగా గాయాల మచ్చలు ఉన్నాయి. అవన్నీ దేవ దానవ యుద్ధాల్లో సంభవించినవి. ఆయన గుండెల మీద ఇంద్రుడి వజ్రాయుధపు దెబ్బలు ఉన్నాయి. అలాగే ఐరావతం తన దంతాల చేత కుమ్మినప్పుడు తగిలిన గాయాలు కూడా కనబడుతున్నాయి.

**1271. రావణుడు కావాలని ఎవరితో యుద్ధం చేసేవాడు ?**

జ. దేవతలతో

**1272. రావణునికి ఉన్న చెడు లక్షణాలు ఏవి ?**

జ. ఎక్కడన్నా ఎవరైనా ధర్మమార్గంలో ఉంటే, వాళ్ళని హింసిస్తాడు. ఇతరుల భార్యలని బలవంతంగా తీసుకొచ్చి అనుభవించడం ఆయనకి చాలా ఇష్టం. ఎవరన్నా యజ్ఞాలు చేస్తుంటే, తనకున్న శక్తితో ఆ యజ్ఞాన్ని ధ్వంసం చేసేవాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1273. రావణుడు నాగలోకంలో ఎవరిని ఓడించాడు ?
జ. రావణుడు నాగ లోకంలోని భోగవతిపురం లో వాసుకిని ఓడించాడు.

1274. రావణుడు ఎవరి భార్యను తన భార్యగా చేసుకున్నాడు ?
జ. తక్షకుని భార్యను

1275. రావణుడు కుబేరుని దగ్గర నుంచి ఏమి స్వాధీనం చేసుకున్నాడు ?
జ. పుష్పక విమానం

1276. రావణునికి కుబేరునికి ఉన్న సంబంధం ఏమిటి ?
జ. కుబేరుడు స్వయంగా రావణుడికి అన్నయ్య. కుబేరుడు మొదటి భార్య కొడుకు, రావణుడు రెండవ భార్య కొడుకు.

1277. రావణుడు నాశనం చేసిన వనం ఏది ?
జ. చైత్రరథం

1278. రావణుడు నాశనం చేసిన సరస్సు ఏది ?
జ. నళిని అనే సరస్సు

1279. రావణుడు నాశనం చేసిన ఇంద్రుని వనం ఏది ?
జ. నందనవనం

1280. రావణుడు సూర్యచంద్రులను ఏ విధంగా ఇబ్బంది పెట్టే వాడు ?
జ. రావణుడు అప్పుడప్పుడు ఆకాశంలో నిలబడి సూర్యచంద్రుల గమనాన్ని ఆపేవాడు.

1281. రావణుడు ఎవరి కోసం తపస్సు చేశాడు ?
జ. బ్రహ్మ

1282. రావణుడు ఎన్ని సంవత్సరములు తపస్సు చేశాడు ?
జ. పదివేల సంవత్సరములు.

1283. బ్రహ్మదేవుడు ప్రత్యక్షం కాకపోయే సరికి రావణుడు ఏమి చేశాడు ?
జ. బ్రహ్మదేవుడు ప్రత్యక్షం అవ్వకపోయేసరికి తన పది తలలు నరికి అగ్నిలో వేశాడు.

1284. బ్రహ్మదేవుడు ప్రత్యక్షమవగానే రావణుడు ఏ వరం కోరుకున్నాడు ?
జ. " నేను పాముల చేత, యక్షుల చేత, గంధర్వుల చేత, కిన్నెరుల చేత, కింపురుషుల చేత, ఎవ్వరి చేత నాకు మరణం కలగకూడదు " అని అడిగాడు.

1285. రావణుడు మనుషుల చేత మరణం ఉండకూడదు అని ఎందుకు అడగలేదు ?
జ. మానవులు తనని ఏమీ చేయలేరు అనే అతి నమ్మకంతో అడగలేదు.
గమనిక:- తెల్లని ఛత్రం నీడలో చల్లగా ఉన్నాడు. బంగారు చామరాలతో అందమైన స్త్రీలు విసురుతూంటే ఆనందిస్తున్నాడు.

1286. రావణుడి సభలో ఉన్నప్పుడు అక్కడికి వచ్చినది ఎవరు ?
జ. శూర్పణఖ.



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1287. శూర్పణఖ రావణుడిని ఏమన్నది ?**

జ. "నిరంకుశుడువి అయిపోయావు. ఇంద్రియలోలుడివి అయిపోయావు. అహంకారం బాగా తలకెక్కింది. లోభివి అయిపోయావు. నీ రాజ్యంలో ఏం జరుగుతున్నదో నీకు తెలియదు. పరరాజ్యంలో జరుగుతున్నది కూడా నీకు అంతు చిక్కడం లేదు. ఏదీ తెలుసుకోక, కలకాలం రాజుగా ఇలాగే ఉంటాననీ, ప్రాణాలకు ప్రమాదం లేదనుకుంటున్నావేమో! జరగదు. నీకు ప్రమాదం పొంచి ఉంది." అంది శూర్పణఖ.

**1288. జనస్థానంలో జరిగినదాని గురించి శూర్పణఖ రావణునితో ఏమన్నది ?**

జ. "జనస్థానంలో ఏం జరిగిందో నీకు తెలుసా? నీ తమ్ములు ఖర దూషణాదులసహా నీ మహాసైన్యాన్ని రాముడు మట్టుబెట్టాడు. నిన్నూ, నీ రాజ్యాన్నీ నేలమట్టం చెయ్యడానికి అంకురార్పణ చేశాడు. అయినా నువ్వు కులాసాగా సభతీరి కులుకు తున్నావంటే నిన్నేమనాలి?" నెత్తి కొట్టుకుంది శూర్పణఖ.

**1289. రావణుడు శూర్పనఖని ఏమని అడిగాడు ?**

జ. శూర్పణఖ మాటలు విన్న రావణుడు " అసలు ఆ రాముడు ఎవరు? అరణ్యానికి ఎందుకొచ్చాడు? ఆయన దెగ్గర ఉండేటటువంటి ఆయుధములు ఏమిటి? రాక్షసులని ఎందుకు చంపాడు? నీ ముక్కు చెవులను ఎవరు కోశారు? నువ్వు చూసింది చూసినట్టు నాకు చెప్పు " అన్నాడు.

**1290. రాముని గురించి శూర్పణఖ రావణుడితో ఏమన్నది ?**

జ. రాముడు పెద్ద పెద్ద చేతులతో, విశాలమైన కన్నులతో, మునులలాగ నార చీర, కృష్ణాజినం వేసుకొని, మన్మధుడిలా అందమైన రూపంతో ఉంటాడు. ఆయన దశరథ మహారాజు పెద్ద కుమారుడు. దేవేంద్రుడు పట్టుకున్నట్టు ధనుస్సుని పట్టుకొని, నారాచ బాణములను సంధిస్తే, అవి నోరు తెరుచుకొని విషం కక్కుతూ వస్తున్న మహా సర్పాలలాగ ఉంటాయి. రాముడు 14,000 మంది రాక్షసులని చంపుతున్నప్పుడు నేను అక్కడే ఉన్నాను. చంపినవాడు రాముడని నాకు తెలుసు, కాని రాముడు బాణం ఎప్పుడు తీశాడో, వింటినారికి ఎప్పుడు తొడిగాడో, ఎప్పుడు గురిచూసి వదిలాడో నేను చూడలేదు. కాని రాక్షసుల తలకాయలు టకటక తెగిపోవడం నేను చూశాను. రాముడు అంత తీవ్రమైన వేగంతో బాణ ప్రయోగం చేస్తాడు.

**1291. లక్ష్మణుని గురించి శూర్పణఖ రావణుడితో ఏమన్నది ?**

జ. రాముడితో గుణములయందు, తేజస్సుయందు సమానమైనవాడు ఆయన తమ్ముడు లక్ష్మణుడు ఉన్నాడు.ఆ లక్ష్మణుడు రాముడికి కుడి భుజంలా, బయట తిరుగుతున్న ప్రాణంలా సర్వకాలములయందు రాముడిని రక్షిస్తూ ఉంటాడు.

**1292. సీత గురించి శూర్పణఖ రావణుడితో ఏమన్నది ?**

జ. నేను చాటుగా సీతను చూశాను. ఏమి సౌందర్యం? ఏమి అంగ సౌష్ఠవం. ఆమె ముఖం నిండుజాబిల్లిలా ఉంది. ముక్కు సంపెంగ పువ్వే! నవ్వు చంద్రకాంతులు విరజిమ్ముతున్నట్టుంటే,

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

నడుము అసలు లేనట్టే ఉంది. నేలను తాకుతూ కురులు, బంగారంలాంటి మేని ఛాయ. సాక్షాత్తూ వనదేవత అనిపించింది. నేను ఎందరో సుందరీమణుల్ని చూశానుగానీ, సీతలాంటి సుందరీమణిని ఇంతవరకూ చూడలేదన్నా!" అని చెబుతుంది.

1293. శూర్పణఖ రావణునితో సీత గురించి ఏమని అబద్ధం చెప్పింది ?

జ. నాకు ఆ సీతని చూడగానే, ఈమె మా అన్నయ్యకి భార్య అయితే ఎంత బాగుంటుందో అనిపించింది అని చెప్పింది.

1294. శూర్పణఖ రావణుని ఎలా రెచ్చగొట్టింది ?

జ. "నీ కోసం నా ప్రాణాలే ఇస్తానన్నా! జరిగిందేదో జరిగిపోయింది. నాకోసం బాధపడకు. జరగాల్సింది చూడు! వెళ్ళు, ఆ అతిలోక సుందరి సీతను నీ సొంతం చేసుకో! రామలక్ష్మణుల్ని యుద్ధంలో జయించి, సీతను గెలుచుకో!" అని అన్నది.

1295. శూర్పణఖ చెప్పిన మాటలకు రావణుడు ఎందుకు ఆలోచించాడు ?

జ. ఆ సమయంలో మారీచుని ఉద్బోధ గుర్తొచ్చింది. ఆలోచనలో పడ్డాడు రావణుడు.

1296. రామలక్ష్మణుల పై పగ తీర్చుకోవడానికి శూర్పణఖ రావణుడితో ఏమన్నది ?

జ. "సీత నీకు అక్కరలేదనుకుంటే... నీ అన్న తమ్ముల్ని హతమార్చి, నన్ను ఈ స్థితికి తెచ్చిన ఆ రామలక్ష్మణులకైనా నీ పౌరుష ప్రతాపాలేంటో రుచి చూపించు. వారిని ఖండ ఖండాలుగా నరికి కాకులకీ గద్దలకీ వెయ్యి." అని చెప్పింది.

1297. శూర్పణఖ రావణుడితో చివరగా ఏమన్నది ?

జ. "నేను చెప్పానని కాదు, అన్నీ ఆలోచించుకో! నీ మంత్రి సామంతులని కూడా అడిగి చూడు, అప్పుడు నీ నిర్ణయం నువ్వు తీసుకో." అన్నది. వెళ్ళిపోయిందక్కణ్ణుంచి.

గమనిక:-రావణుడు. భోజన వేళకి సభను చాలించాడు.భోజనం చేశాడు. ఏకాంత మందిరానికి చేరుకున్నాడు రావణుడు. తల్పం మీద మేను వాల్చాడు. కళ్ళు మూసుకుని, ఆలోచించసాగాడు. అకంపన, మారీచ, శూర్పణఖల మాటలు పదేపదే వినవచ్చాయి అతనికి. సీత రూపు కళ్ళకు కట్టింది. కళ్ళిప్పి, లేచి కూర్చున్నాడు. రథాన్ని ఎక్కి, రహస్యంగా ఆకాశమార్గాన ప్రయాణించాడు.

1298. రావణుడు ప్రయాణించే ప్రదేశమును ఏమంటారు ?

జ. జలప్రాయ ప్రదేశము

1299. జలప్రాయ ప్రదేశములో ఉన్న పెద్ద వృక్షం ఏది ?

జ. వటవృక్షము

1300. వటవృక్షము యొక్క కొమ్మలు ఎన్ని యోజనముల వరకు విస్తరించి ఉన్నాయి ?

జ. 100 యోజనములు



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1301. చెట్ల కొమ్మలకు తలకిందులుగా వేలాడుతూ తపస్సు చేస్తున్నది ఎవరు ?

జ. వాలఖిల్యులు అనే ఋషులు

1302. వాలఖిల్యులు ఆహారంగా దేనిని తీసుకుంటారు ?

జ. చంద్ర కిరణాలను ఆహారంగా తీసుకుంటారు.

గమనిక:- వినత దాస్యమును పోగొట్టడానికి గరుత్మంతుడు అమృతం తేవడం కోసం వెళ్లినప్పుడు ఈ వటవృక్షము పైన కూర్చుని ఉన్నాడు. ఈ కథ మహాభారతంలో ఉన్నది.

1303. గరుత్మంతుడు కూర్చున్న ఆ చెట్టు పేరు ఏమిటి ?

జ. సుభద్రము

1304. రావణుడు ఎవరి ఆశ్రమాన్ని చేరుకున్నాడు ?

జ. మారీచుని ఆశ్రమం

1305. మారీచుని వస్త్రధారణ ఏ విధంగా ఉంది ?

జ. మారీచుడు జన్మతః రాక్షసుడే అయినా నారచీర కట్టుకొని, జటలు వేసుకొని, నియమముతో ఆహారాన్ని తింటున్నటువంటివాడు.

1306. మారీచుడు రావణుడిని చూసి ఏమనుకున్నాడు ?

జ. రావణుడు వెళ్ళినట్టే వెళ్ళి మళ్ళీ వచ్చాడెందుకు? అనుకున్నాడు.

1307. మారీచుడు రావణుడిని ఏమని అడిగాడు ?

జ. "అన్యధా భావించకపోతే, చెప్పు మహారాజా? ఏమిటింత త్వరగా విచ్చేశావు?" అని అడిగాడు.

1308. రావణుడు మారీచునికి ఏమని సమాధానమిచ్చాడు ?

జ. "నేను చాలా పెద్ద ఆపదలో చిక్కుకున్నాను స్వామీ! నీ సాయం కోరి వచ్చాను. నువ్వే నాకు దిక్కూ, దైవం."కళ్ళు మూసుకుని వినసాగాడు మారీచుడు."నీకు తెలిసిందే! ఖర దూషణ త్రిశిరులసహా పద్నాలుగు వేలమందిని రాముడొక్కడే చంపేశాడు. జనస్థానాన్ని నాశనం చేసేశాడు. అంతేకాదు స్వామీ! నా చెల్లెలు శూర్పణఖ ముక్కు చెవులు కోసి,ఆమెను పరాభవించాడు. అందుకు ప్రతీకారం తీర్చుకోక తప్పదు." అన్నాడు రావణుడు.

1309. రావణుడు రాముని పై ఏవిధంగా పగ తీర్చుకోవాలని మారీచునితో అన్నాడు ?

జ. "రాముని భార్య సీతను అపహరిస్తాను. దీనికి నీ సహాయం కావాలి. మాయల్లో ఆరితేరిన వాడివి, ఏం చేసినా నువ్వే చెయ్యాలి." అని అన్నాడు.

1310. రావణుడు సీతమ్మని అపహరించడానికి మారీచునితో చెప్పిన పథకం ఏమిటి ?

జ. "నువ్వు బంగారులేడివై రామాశ్రమం ముందు సంచరించాలి. సీతను ఆకర్షించాలి. నిన్ను పట్టి తెమ్మని రామలక్ష్మణుల్ని సీత కోరితే...వారు నిన్ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తే...ఆశ్రమానికి దూరంగా నువ్వు వారిని తీసుకుపోగలిగితే అప్పుడు...అప్పుడు ఒంటరిగా ఉన్న సీతను నేను అపహరిస్తాను.""అపహరించి...""లంకకు తీసుకుపోతాను. భార్యా వియోగంతో రాముడు కృంగి కృశించిపోతే, ఆ అన్న మీది అభి మానంతో లక్ష్మణుడు కూడా నలిగి నాశనం అయితే...

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1310. రావణుడు సీతమ్మని అపహరించడానికి మారీచునితో చెప్పిన పథకం ఏమిటి ?**

జ. "నువ్వు బంగారులేడివై రామాశ్రమం ముందు సంచరించాలి. సీతను ఆకర్షించాలి. నిన్ను పట్టి తెమ్మని రామలక్ష్మణుల్ని సీత కోరితే...వారు నిన్ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తే...ఆశ్రమానికి దూరంగా నువ్వు వారిని తీసుకుపోగలిగితే అప్పుడు...అప్పుడు ఒంటరిగా ఉన్న సీతను నేను అపహరిస్తాను." "అపహరించి..." "లంకకు తీసుకుపోతాను. భార్యా వియోగంతో రాముడు కృంగి కృశించిపోతే, ఆ అన్న మీది అభి మానంతో లక్ష్మణుడు కూడా నలిగి నాశనం అయితే... వారిద్దరినీ అనాయసంగా అప్పుడు నేను చంపేస్తాను." అన్నాడు రావణుడు.

**1311. రావణుడు మారీచుడిని ఏవిధంగా అర్థించాడు ?**

జ. "ఇందుకు నీ సహాయం కావాలి స్వామీ, తప్పదు." అన్నాడు అంతలోనే! మారీచుని చేతులు పట్టుకున్నాడు. చేతుల్ని సున్నితంగా విడిపించుకున్నాడు మారీచుడు.

**1312. రావణుని మాటలు విన్న మారీచుడు ఏమన్నాడు ?**

జ. "నీ ఆలోచన వింటుంటే భయం వేస్తోంది మహారాజా! ఏడుపొస్తోంది. సీతను హరించి తెమ్మని నీకు సలహా ఎవరిచ్చారోగానీ, వారు లంకనాశనాన్ని ముమ్మాటికీ కోరుకుంటున్నారు." "మొన్న కూడా ఇదే మాట అన్నావు స్వామీ" "అప్పుడే కాదు, ఇప్పుడే కాదు, ఎప్పుడూ ఇదే మాట అంటాను. నా మాటలు నీకు నచ్చకపోవచ్చు. అయినా నా ధర్మం నేను నిర్వర్తించక తప్పదు. నేను నీ క్షేమాన్ని కోరి చెబుతున్నాను. రాముడు గురించి నీకు తెలిసిందంతా తప్పు. నువ్వు అనుకున్నట్టుగా రాముడు మామూలు క్షత్రియుడు కాదు. ఇంద్రియలోలుడుగానీ, క్రూరుడుగానీ కాదు. కరుణాహీనుడనుకుంటున్నావేమో కాదు. తండ్రి తరిమిగొడితే అడవులకే చేరాడని భావిస్తున్నావేమో అది కూడా తప్పే! రాముడు సత్యధర్మ పరాయణుడు. సుగుణాలకు పుట్టిల్లు. సర్వశక్తుల్నీ ధర్మరక్షణకే అంకితం చేస్తున్నవాడు. పరాక్రమనిధి. ఆ శీలవంతుడు తండ్రి మాట కాదనక, అరణ్యాలకు వచ్చాడు. అతని భార్యను అపహరిస్తానంటున్నావు. ఆపదలో పడతావు సుమా." అన్నాడు.

**1313. మారీచుడు రావణుడిని ఏమని హెచ్చరించాడు ?**

జ. "నాకు ఒకటి అనిపిస్తున్నది మహారాజా! నీ సర్వనాశనానికే సీత జన్మించిందేమో అనిపిస్తున్నది." అన్నాడు మారీచుడు. ఆ మాటకి దిగ్భ్రాంతి చెందాడు రావణుడు.

**1314. "రామో విగ్రహవాన్ ధర్మః సాధుః సత్య పరాక్రమః |**

రాజా సర్వస్య లోకస్య దేవానాం ఇవ వాసవః ||" ఈ మాటలు ఎవరు అన్నారు ?

జ. మారీచుడు రావణునితో అన్నాడు.

**1315. పై శ్లోకమునకు అర్థం ఏమిటి ?**

జ. ప్రపంచంలో ఉన్న ధర్మాన్ని తీసుకొచ్చి ఒకచోట పోసి, దానికి ప్రాణం పోస్తే, ఆయనే రాముడు. సత్యమే పరాక్రమముగా కలిగినవాడు. రాముడు ఈ లోకములన్నిటికి రాజు. అటువంటి రాముడి జోలికి వెళితే నువ్వు నాశనమయిపోతావు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

నీకు తెలియక సీతమ్మని తీసుకొస్తాను అంటున్నావు, ఆమె బూది కప్పిన నిప్పు, తన తేజస్సుతో తనని రక్షించుకోగలదు. ఆమె కారణజన్మురాలు. రాముడి యొక్క కోదండం నీడలో రక్షింపబడుతున్న సీతమ్మని అపహరించి తేవడం నీ తరం కాదు రావణ! ఆవిడని అపహరించడానికి నీ శక్తి సరిపోదు.

**1316. మారీచుడు రాముడు గురించి తన అనుభవాన్ని రావణునితో ఏమని చెప్పాడు ?**

జ. 1. "చాలా సంవత్సరాల క్రితం నేను విశ్వామిత్రుని యజ్ఞాన్ని ధ్వంసం చేస్తూ ఉంటే ఆయన రాముణ్ణి తోడుకుని వచ్చాడు. అప్పుడు రాముడు బాలుడు. ఆ బాలుని బాణానికి నా తమ్ముడు సుబాహుడు మరణిస్తే, నేనేమో దక్షిణ సముద్రంలో పడ్డాను.

2. ఇటీవల జరిగిన ఇంకొక విషయం చెబుతాను, అది కూడా విను. నేనూ, మరిద్దరు రాక్షసులూ జింకల రూపంలో సంచరిస్తూ దండకలోని ఋషుల్ని చంపి ఆకలి తీర్చుకుంటున్నాం. ఆ వేటలో ఒకరోజు సీతారామలక్ష్మణులను చూశాం. తోటి రాక్షసులు రెచ్చగొట్టడంతోనూ, ప్రతీకారం తీర్చుకోవాలన్న తపనతోనూ, నేను రాముడి మీద కొమ్ములతో దాడి చేయబోయాను. అతని గుండెను చీల్చబోయాను. అంతలో రాముడు తేరుకుని, మూడు బాణాలు ప్రయోగించాడు. రామబాణం ఎలాంటిదో నాకు తెలుసు. నేను వాయువేగంతో దిక్కులకు పరిగెత్తి ప్రాణాలు కాపాడుకున్నాను. నా సహచరులు మాత్రం ప్రాణాలు కోల్పోయారు." అన్నాడు మారీచుడు.

**1317. మారీచుడు రాముని పేరు తలచుకుని ఏ విధంగా భయపడ్డాడు ?**

జ. "రామబాణాన్ని రెండుసార్లు రుచి చూసిన నేను, సన్యసించి మునినై బతుకుతున్నాను. రాముణ్ణి తలచుకుంటే చాలు, నాకు కాళ్ళూ చేతులూ వణికిపోతాయి. అతను నన్ను వెంట తరుముతున్నట్టుగానే ఉంటుంది. అంతెందుకు? 'ర' శబ్దానికే నాకు ముచ్చెమటలు పోస్తాయి. రథాలన్నా, రత్నాలన్నా రాముడనే వినిపించి, భయం వేస్తుంది." అన్నాడు మారీచుడు.

**1318. మారీచుడు శూర్పణఖ గురించి రావణుడితో ఏమన్నాడు ?**

జ. ప్రతీసారి మా చెల్లి ముక్కు చెవులు కోసేసాడు అంటున్నావు కదా, అసలు మీ చెల్లి ఏమి చేసిందని ఆవిడ ముక్కు చెవులు కోసేసారో అని మీరెవరన్నా అడిగారా. ఇలా అడగకుండా వెళ్ళిన ఆ ఖరుడు మరణించాడు. నువ్వు కూడా అదే మార్గంలో వెళ్ళిపోతున్నావు. నామాట విని ఇటువంటి పనులు చెయ్యకు " అని మారీచుడు అన్నాడు.

**1319. మారీచుడు రావణునికి ఏమని సలహా ఇచ్చాడు ?**

జ. అయిందేదో అయి పోయింది. మరచిపో! లంకకు వెళ్ళిపో! విభీషణాదిహితుల సలహాలు పాటించి, లంకను పాలించుకో!" అన్నాడు మారీచుడు.తట్టుకోలేనట్టుగా తల విదిల్చాడు రావణుడు."నిజంగా నీకు రాముణ్ణి ఎదిరించే శక్తే గనక ఉంటే ముఖాముఖీ అతనితోనే తలపడు. అంతేగాని, సీతను అపహరించి అపకీర్తి తెచ్చుకోకు. అలాగే ఈ నీచమైన కుట్రలో నన్ను భాగస్వామిని చెయ్యకు. నీకు వేనవేల దండాలు.'

అమరనథ్ అమర్





అన్నాడు మారీచుడు. చేతులు జోడించి, నమస్కరించాడు.

**1320. రాముని గురించి చెబుతున్న మారీచునితో రావణుడు ఏమన్నాడు ?**

జ. "బుద్ధిహీనుడా! నిన్ను సహాయం చెయ్యమన్నానేగాని, నీతులు చెప్పమనలేదు. నేను ఒకసారి నిర్ణయం తీసుకున్నానంటే దానికి తిరుగులేదు. ఇంద్రాదిదేవతలు చెప్పినా, నా నిర్ణయం మారదు." అన్నాడు రావణుడు.

**1321. సీతమ్మని అపహరించడానికి రావణుడు మారీచునితో చెప్పిన పథకం ఏమిటి ?**

జ. "మారీచా! నువ్వు ఏం చెయ్యాలో చెబుతున్నాను, జాగ్రత్తగా విను. శరీరం మీద వెండి చుక్కలతో బంగారులేడిగా మారి నువ్వు సీత ముందు తిరుగాడాలి. ఆమెను ఆకర్షించాలి. నిన్ను సీత కావాలనుకోవాలి. అనుకుని, నిన్ను పట్టి తెమ్మని రామునికి చెబితే, రాముడు నీ వెంట పడితే, రాముడికి అందక, అతన్ని అడవిలో చాలా దూరం నువ్వు తీసుకుని పోవాలి. అక్కడ రాముని గొంతును అనుకరించి, 'హా సీతా! హా లక్ష్మణా!' అని నువ్వు అరవాలి. అరిచిన తర్వాత నీ ఇష్టం, నువ్వు అక్కణ్ణుంచి ఎక్కడికైనా వెళ్ళిపోవచ్చు." అని చెప్పాడు.

**1322. తనకు సహాయం చేస్తే రావణుడు ఏ బహుమతి ఇస్తానన్నాడు ?**

జ. తన రాజ్యంలో అర్ధభాగం ఇస్తానన్నాడు.

**1323. తనకు సహాయం చేయకపోతే ఏ విధంగా శిక్షిస్తానన్నాడు ?**

జ. నీ చేత బలవంతంగా ఈ పని చేయించడమే కాదు, రాజాజ్ఞను ధిక్కరించినందుకు నీ ప్రాణాలే తీస్తానని రావణుడు అన్నాడు.

**1324. రావణుని పథకం విన్న మారీచుడు రావణునితో ఏమన్నాడు ?**

జ. "లేడిగా మారి నేను రామునికి చిక్కకపోయినా, అతని బాణానికి చిక్కకతప్పదు. రామబాణానికి చిక్కి బతకడం కల్ల. నేను చచ్చిపోతాను. నన్ను చంపిన తర్వాత రాముడు నిన్ను వదులుతాడనుకుంటున్నావేమో! వదలడు. నిన్నూ రాముడు చంపుతాడు." అన్నాడు మారీచుడు.

**1325. రావణుడు మారీచుడిని ఏమని హెచ్చరించాడు ?**

జ. "నీవు రాముని చేతిలో చావవచ్చు,చావు లేకుండా తప్పించుకోవచ్చు కానీ నేను చెప్పినట్లు చేయక పోతే నా చేతిలో మాత్రం చావు తప్పదు" అని హెచ్చరించాడు.

**1326. మారీచుడు రావణునితో ఏమన్నాడు ?**

జ. "నీ చేతిలో చావడం కంటే ఆ రాముడి చేతిలో చావడమే మేలు. సరే! నువ్వు చెప్పినట్టుగానే చేస్తాను, పద" అన్నాడు.

**1327. రావణుడు మారీచుడు కలసి ఎక్కడికి బయలుదేరారు ?**

జ. రావణుడు మారీచుడు కలసి ఆకాశ మార్గమున రాముని ఆశ్రమమునకు బయలుదేరారు.



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

గమనిక:-కొండలు దాటారు, కోనలు దాటారు. నదులూ, జనపదాలూ దాటారు. రామాశ్రమునకు చేరుకున్నారు.

**1328. ఆశ్రమమును చూసిన రావణుడు మారీచుని తో ఏమన్నాడు ?**

జ. "అదిగో! ఆ అరటిచెట్ల మధ్యలో ఉన్నదే రామాశ్రమం. వెళ్ళు, చెప్పినట్టుగా చెయ్యి" అన్నాడు రావణుడు.

**1329. కామరూపి అయిన మారీచుడు ఏ విధం గా మారిపోయాడు ?**

జ. నడుస్తూ నడుస్తూ తన మాయాశక్తితో బంగారులేడిగా మారిపోయాడు.

**1330. బంగారు జింక చూడడానికి ఏ విధంగా ఉంది ?**

జ. ఎర్రకలువలా ముఖం, ఇంద్రనీల మణుల్లా కొమ్ములూ, చెవులూ, ఎత్తయిన మెడ, వజ్రకాంతులతో పొట్ట, బంగారురంగు శరీరం, దాని మీద వెండికాంతులీనుతున్న చుక్కలు, సన్ననిపిక్కలు, ఇంద్రధనుస్సులా ప్రకాశించే తోకతో, బంగారులేడి అద్భుతంగా ఉంది.

**1331. సీత దృష్టిలో పడాలని బంగారు జింక ఏమి చేసింది ?**

జ. సీతను మోసగించేందుకు దూరం పరిగెడుతూ, దగ్గరకి వస్తూ, పెంపుడు జంతువులా ఆశ్రమానికి వస్తూ, అక్కడి పచ్చికపై పడుకుంటూ, కాసేపటికే లేచి, చుక్కలని మెరిపించి పరుగుదీస్తూ ఉంది.

**1332. బంగారు లేడిని చూసి మిగతా జంతువులు ఎందుకు పారిపోయాయి ?**

జ. బంగారు లేడి (మారీచుడు ) మిగతా మృగాల దెగ్గరికి వెళ్లేసరికి, అవి ఈయనని రాక్షసుడిగా కనిపెట్టి దిక్కులు పట్టి పారిపోయాయి.

**1333. బంగారు లేడి సీతను చూసిన సమయాన సీత ఏమి చేస్తూ ఉంది ?**

జ. సీత ఆ సమయంలో పూజకోసం పువ్వులు కోసుకుంటున్నది.

**1334. సీత ఏ వృక్షము యొక్క పువ్వులు కోస్తున్నది ?**

జ. కర్ణికారవ వృక్షం యొక్క పూవులు కోస్తున్నది.

గమనిక:- మారీచుని ప్రయత్నం ఫలించింది. సీత లేడిని చూసింది. ఆశ్చర్యపోయింది. బలే బాగుంది అనుకున్నది.

**1335. బంగారు లేడిని చూసిన సీత రామలక్ష్మణులతో ఏమన్నది ?**

జ. " రామా! లక్ష్మణా! మీరు మీ ఆయుధములను ధరించి గబగబా రండి " అనింది. రామలక్ష్మణులు వచ్చాక, సీతమ్మ వాళ్ళతో " ఎదురుగా ఉన్న ఆ మృగాన్ని చూశార, ఎంత అందంగా ఉందో. సృష్టిలో ఇలాంటి మృగాన్ని నేను ఇప్పటివరకు చూడలేదు. ఆ బంగారు రంగు చర్మము, వెండి చుక్కలు.............." అని సీతమ్మ  అన్నది.

**1336. బంగారు లేడిని చూసి లక్ష్మణునికి ఎందుకు అనుమానం వచ్చింది ?**

జ. ఆ బంగారు లేడి చూడటానికి చాలా విచిత్రంగా, అత్యద్భుతంగా ఉంది అటువంటిది ఈ భూమిలో లేదనుకున్నాడు లక్ష్మణుడు అందుకే అనుమానించాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1337. లేడిని చూసి లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**

జ. " అన్నయ్యా, ఇది మృగం కాదు, ఇది మారీచుడు. ఈ సృష్టిలో ఎక్కడా ఇటువంటి జింక లేదు. ఈ మారీచుడు ఇలా కామరూపాన్ని పొంది, వేటకి వచ్చిన ఎందరో రాజులని ఆకర్షించి, భుజించాడు. నామాట నమ్ము, ఇది కచ్చితంగా మారీచుడి మాయ " అన్నాడు.

**1338. లక్ష్మణుడు మాటలు విని సీత ఏమన్నది ?**

జ. "లక్ష్మణా! నీకు అన్నీ అనుమానాలే. అందమైన ఈ లేడి పిల్లను చూసి ఆనందించక అనుమానిస్తావు ఎందుకు ? " అని అన్నది.

**1339. సీత రామునితో ఏమన్నది ?**

జ. "బంగారులేడి బాగుంది కదా? ఇంత వరకు ఇలాంటి లేడిని చూడలేదు. నాకు అది కావాలి. పట్టి తీసుకుని రండి, ఆశ్రమానికే అందంగా ఉంటుంది." అని అన్నది.

**1340. సీత మాటలు వినిన మారీచుడు ఏమనుకున్నాడు ?**

జ. తనని కావాలనుకుంటున్నది సీత. ఆశించింది జరుగుతోంది. ఇక తప్పుకోవాలనుకున్నాడు మారీచుడు. సన్నగా పరుగు అందుకున్నాడు అక్కణ్ణుంచి.

**1341. సీత రాముడిని ఏమని తొందర చేసింది ?**

జ. ."అయ్యయ్యో! లేడి పారిపోతోంది! పట్టి తీసుకుని రండి స్వామీ" రాముణ్ణి తొందర చేసింది సీత.

**1342. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. లక్ష్మణునితో అన్నాడిలా. "ఇలాంటి లేడిని నువ్వూ నేను కూడా చూసి ఎరుగం. స్వర్గంలోగానీ, కుబేరుని వనంలోగానీ ఉన్నట్టు కూడా వినలేదు. దీనిని సొంతం చేసుకుని తీరాలి. సీత కోరిక తీర్చాలి." అని అన్నాడు.

**1343. రామునికి ఆయుధాలు అందించినది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**1344. రాముడు లేడికోసం వెళుతూ లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "సీత రక్షణ భారం నీదే! వదిన జాగ్రత్త" అన్నాడు రాముడు.

**1345. రాముడు లక్ష్మణునితో ఎవరి సహాయం తీసుకోమన్నాడు ?**

జ. జటాయువు

**1346. మారీచుడు రాముడిని ఎక్కడకు తీసుకెళ్ళాడు ?**

జ. పర్ణశాలకు దూరంగా తీసుకొని వెళ్ళాడు.

**1347. రాముడు ఆ లేడి పై బాణం సంధించాలని ఎప్పుడు అనుకున్నాడు ?**

జ. పరిగెత్తి పరిగెత్తి, చెట్ల వెనుక దాగున్నాడు. దోబూచులాడాడు. మళ్ళీ పరుగందుకున్నాడక్కణ్ణుంచి. రాముణ్ణి పరుగులు పెట్టించాడు. రాముడు ఆఖరి ప్రయత్నంగా లేడిని అందుకోజూశాడు. అప్పుడది జింకల మధ్య నిల్చుని కనిపించింది.

అమరనథ్ అమర్



మెల్లిగా దానిని సమీపించాడు రాముడు. అందుకోబోయాడు. అందలేదది. ఎగిరి దూకింది. పరుగెత్తి, దూరంగా చెట్లలో దాగుంది. చేతికి దొరకదిక! పట్టుకోవడం అసాధ్యం! తప్పదు! చంపి తీరాల్సిందే అనుకున్నాడు రాముడు.

**1348. రాముడు మారీచునిపై ఏ అస్త్రాన్ని ప్రయోగించాడు ?**

జ. బహ్మాస్త్రాన్ని సంధించి, గురిపెట్టి వదిలాడు. నిప్పులు చిమ్ముకుంటూ ఆ అస్త్రం లేడి శరీరంలో ప్రవేశించింది. దాని గుండెను పెద్ద శబ్దంతో చీల్చింది. నిజరూపంతో మారీచుడప్పుడు అంతెత్తునకు ఎగిరి, కిందపడ్డాడు.

**1349. మారీచుడు కిందపడగానే ఏవిధంగా అరిచాడు ?**

జ. మారీచుడు రాముడి స్వరంతో గట్టిగా " హా! సీత, హా! లక్ష్మణా " అని అరిచాడు. ఆనకట్ట పగిలి అందులోనుంచి నీరు బయటకి వస్తే ఎలా ఉంటుందో, అలా మారీచుడి శరీరం నుండి నెత్తురు బయటకి ప్రవహిస్తుండగా ఆ మారీచుడు భూమి మీద తన నిజస్వరూపంతో పడిపోయాడు.

**1350. మారీచుని చూడగానే రాముడు ఎవరు గుర్తొచ్చారు ?**

జ. సీతమ్మ గుర్తొచ్చింది, లక్ష్మణుడి మాట గుర్తుకువచ్చింది.

**1351. మారీచుని అరుపులు విని రాముడు ఏమనుకున్నాడు ?**

జ. చనిపోతూ హా సీతా! హా లక్ష్మణా అంటూ మారీచుడు ఎందుకంతగా తన గొంతుతో అరిచాడు? ఇది కూడా కుట్రలో భాగమేనా? వినవచ్చిన అరుపులకు సీత-లక్ష్మణులు ఎంతగా ఆందోళన చెందుతున్నారో? ఆశ్రమానికి పరుగున చేరుకోవాలనుకున్నాడు రాముడు.

**1352. సీతా! హా లక్ష్మణా అని రాముని ఆర్తనాదాలు విన్న సీత ఏమనుకుంది ?**

జ. సీత వజవజా వణికిపోయింది. భర్తకేదో ప్రమాదం సంభవించిందని ఆందోళన చెందింది.

**1353. అరుపులు విని లక్ష్మణుడు ఏమనుకున్నాడు ?**

జ. ఆ అరుపులను లక్ష్మణుడు పట్టించుకోలేదు "ఒంటిచేత్తో 14,000 మంది రాక్షసులు చంపిన రాముడు ఒక రాక్షసుడిని చూసి బెదిరి పోతాడా, అసంభవం ఇదేదో రాక్షస మాయ ఆమాయకు లోబడరాదు"అనుకున్నాడు.

**1354. సీత లక్ష్మణునితో ఏమన్నది ?**

జ. "విన్నావా నాయనా! విన్నావా ఆ ఆర్తనాదాలు. వారు ఒంటరిగా రాక్షసులకు చిక్కినట్టున్నారు. సహాయం కోసం కేకలేస్తున్నారు. వెళ్ళు నాయనా! త్వరగా వెళ్ళు. మీ అన్నగారిని కాపాడు." అన్నది.

**1355. సీత చెప్పిన మాటలకు లక్ష్మణుడు ఏమనుకున్నాడు ?**

జ. సమాధానంగా సన్నగా నవ్వి, ఊరుకున్నాడు లక్ష్మణుడు. అడుగు కూడా ముందుకు వేయలేదతను. వదినగారి రక్షణ బాధ్యత తనది. ఆమెను ఒంటరిని చేసి వెళ్ళడం అన్నగారి ఆజ్ఞను అతిక్రమించడమే! పైగా ఆ ఆర్తనాదాలు

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

ఎంత మాత్రం అన్నగారివి కావు. అదంతా రాక్షసమాయ. రాముడు అజేయుడు. ఆయన రాక్షసులకు చిక్కడం అసాధ్యం అని తలచాడు లక్ష్మణుడు.

**1356. తను చెప్పిన మాట వినకుండా నిలబడి ఉన్న లక్ష్మణును చూసి సీత ఏమనుకున్నది ?**

జ. అన్నగారు ఆపదలో ఉన్నారు, వెళ్ళి రక్షించంటే...లక్ష్మణుడు నవ్వుతాడేమిటి? అడుగు కూడా కదపడేమిటి? ఏమిటి ఇతని ఉద్దేశం? లక్ష్మణుణ్ణి అపార్థం చేసుకున్నది సీత.

**1357. సీత ఆవేశంతో లక్ష్మణుడిని ఏమన్నది ?**

జ. 1. ."నువ్వు అడవులకు వచ్చింది, మీ అన్నగారి రక్షణ కోసమే కదా? ఆయన ప్రమాదంలో ఉన్నారంటే వెళ్ళవేమి?"

2. .'సొంత అన్ననే కాపాడలేని నువ్వు, నన్నేం కాపాడతావయ్యా?"అయినా ఉలుకు పలుకు లేదు. తట్టుకోలేకపోయింది సీత.

3. 'అర్థమైంది లక్ష్మణా! నీ నయవంచన అర్థమైంది. నీ నిర్లక్ష్యమే నువ్వేమిటో చెబుతోంది. నువ్వు అవకాశం కోసం కాచుక్కూర్చున్నావు, అవునా?" అడిగింది సీత.

4. "ఆయన నీకేం అపకారం చేశారని, నువ్విలా నిర్దయగా ప్రవర్తిస్తున్నావు? తమ్ముడూ తమ్ముడూ అంటూ నాకన్నా నిన్నే ప్రాణాధికంగా చూసుకుంటారే..."పట్టించుకోలేదు లక్ష్మణుడు.

5. 'నిన్నూ, నీ ధోరణీ చూస్తూ ఉంటే నాకెందుకో నీ మీద అనుమానంగా ఉంది. నన్ను...నన్ను నువ్వు లోబరుచుకోవాలనుకుంటున్నావేమో! అది నీ వల్ల కాదు." అంది సీత.

**1358. సీత మాటలు విన్న లక్ష్మణుడు సీతతో ఏమన్నాడు ?**

జ. 1. "ఆవేశపడకడమ్మా! వినవచ్చిన ఆ ఆర్తనాదం అన్నగారిది ఎంతమాత్రం కాదు, అది మాయావి మారీచునిది. అన్నగారిని దేవ యక్ష పన్నగ గంధర్వులుగానీ, దైత్య దానవులుగానీ ఎవరూ ఏమీ చెయ్యలేరు. అతనిని ఎదిరించేవాడు. ఈ లోకంలోనే లేడు." అన్నాడు లక్ష్మణుడు.

2. 'ఖరాదులను సంహరించినప్పటి నుంచీ రాక్షసులు మన మీద పగబట్టారు. వారి కుట్రలో భాగమే ఈ ఆర్తనాదం. మీరు ఆందోళన చెందకండి. చెప్పిన వెంటనే వెళ్ళలేదని మీరు నన్ను అనుమానిస్తున్నారు. నేనేమో అన్నగారి ఆజ్ఞకు కట్టుబడి ఉన్నాను. మిమ్మల్ని ఒంటరిగా వదలి వెళ్ళలేను. నన్ను క్షమించమ్మా!"

3. "కాసేపు ఓపిక పట్టమ్మా! అన్నగారు వచ్చేస్తారు." అన్నాడు లక్ష్మణుడు.వినిపించుకోలేదు సీత. ఉక్కిరిబిక్కిరి కాసాగింది.

**1359. లక్ష్మణుని మాటలు విన్న సీత లక్ష్మణునితో ఏమన్నది?**

జ. "నీచుడా! నీ మనసులో ఏం ఉందో నాకు తెలియదనుకోకు. నాకంతా తెలుసు. నువ్వూ, భరతుడూ ఇద్దరూ వంచకులే! పెద్ద పథకంతోనే నువ్వు మా వెంట వచ్చావు. నీకు కావాల్సింది నేను, మీ అన్న కాదు. మీ అన్నకు హాని జరగాలనే నువ్వు కోరుకుంటున్నావు. నీకు తెలియదేమో! ఈ సీత, రామపత్ని. అంతే! సీత మరొకరిని వరించడం, వారికి వశమవడం కల్ల. రాముడు లేని సీత బతకదు. మరణిస్తుంది, తెలుసుకో."అని అన్నది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1360. చివరిసారిగా సీత లక్ష్మణునితో ఏమన్నది ?**

జ. "లక్ష్మణా! ఆఖరిసారిగా చెబుతున్నాను, వెళ్ళు, వెళ్ళి మీ అన్నగారిని కాపాడు. లేదంటే...ఈ క్షణమే గోదావరిలో దూకి చచ్చిపోతాను. అంతేగాని, నా కాలిగోటితో కూడా నిన్ను తాకను." అన్నది సీత.

**1361. సీత మాటలను విని లక్ష్మణుడు ఏమనుకున్నాడు ?**

జ. వదినగారి రక్షణ బాధ్యత తనదే! అయితే తాను అక్కడ ఉంటే ఆమె మరణిస్తుంది. అందుకని ఆమెను వదలి వెళ్ళడమే శ్రేయస్కరం అనుకున్నాడు లక్ష్మణుడు.

**1362. లక్ష్మణుడు సీతతో ఏమన్నాడు ?**

జ. "మొదటిసారిగా అన్నగారి ఆజ్ఞను మీరుతున్నాను, అదీ మీ కారణంగా. వెళ్తున్నాను. మీ మాటలు భరించలేక వెళ్తున్నానిక్కణ్ణుంచి."రెండడుగులు వేశాడటుగా. దుర్నిమిత్తాలు తోచాయి. ఆగిపోయాడు. అన్నాడిలా."అపశకునాలు తోస్తున్నాయి తల్లీ! అన్నగారితో వచ్చి మిమ్మల్ని చూస్తానన్న నమ్మకం లేదు. అయినా తప్పదు, వెళ్తున్నాను, మిమ్మల్ని ఈ వనదేవతే రక్షించాలి.' 'లక్ష్మణుడి మాటలేవీ వినిపించుకోలేదు సీత. నేలను చేత్తో రాస్తూ ఏడుస్తూ ఉంది.రాముడు వెళ్ళిన వైపు లక్ష్మణుడు పరుగు అందుకున్నాడు. వెళ్ళిపోయాడక్కణ్ణుంచి.

**1363. రావణుడు ఆశ్రమం వైపు ఎప్పుడు వెళ్ళాడు ?**

జ. అప్పటిదాకా రథంలో ఉన్న రావణుడు, లక్ష్మణుడు కంటికి కనపడనంత దూరానికి వెళ్ళాక, ఆ రథం నుండి కిందకి దిగి కామరూపాన్ని దాల్చాడు. మృదువైన కాషాయ వస్త్రాలని ధరించి, ఒక పిలక పెట్టుకుని, యజ్ఞోపవీతం వేసుకుని, ఎడమ భుజానికి కమండలాన్ని ధరించి, రాశిభూతమైన తేజస్సుతో పరివ్రాజక(సాధువు) వేషాన్ని ధరించి ఆశ్రమం వైపు వెళ్ళాడు.

**1364. రావణుడు మారువేషంలో వస్తున్నాడని ఎవరెవరు తెలుసుకున్నారు ?**

జ. రావణాసురుడు మారువేషంలో వస్తున్నాడని అక్కడున్నటువంటి చెట్లు కనిపెట్టి కదలడం మానేసి అలా నిలబడిపోయాయి. అప్పటిదాకా చక్కగా వీచిన గాలి రావణుడిని చూడగానే మందంగా వీచింది. రావణుడు తన ఎర్రటి కళ్ళతో చూసేసరికి, అప్పటిదాకా ఉరకలు వేసిన గోదావరి చప్పుడు చెయ్యకుండా చాలా నెమ్మదిగా ప్రవహించింది.

**1365. సీతను చూసిన రావణుడు సీతతో ఏమన్నాడు ?**

జ. "ఓ తరుణీ! నీవు ఎవరు ? ఇన్ని శుభలక్షణములు కల నీవు ఎవరు ? నీవు ఆ శివుని అర్ధాంగి పార్వతివా ?
లేక కాంతి దేవతవా ? లేక లక్ష్మీదేవివా ? లేక దేవకాంతవా ? లేదా అప్సరసవా ?"అని అడిగాడు.

**1366. రావణుని చూసిన సీత ఏమి చేసింది ?**

జ. నమస్కరించిందతనికి."కూర్చోండి" అన్నది.కూర్చోక సీతనే తదేకంగా చూడసాగాడు రావణుడు."యతివరా! దయచేసి ఈ దర్భాసనాన్ని అలంకరించండి."

అమరనధ్ అమర్



అన్నది సీత. లోనికి వెళ్ళి వెంటనే బయటికి వచ్చింది."ఈ అర్ఘ్యపాద్యాలూ, ఈ పళ్ళూ, దుంపలూ స్వీకరించండి." అన్నది.

**1367. రావణుని ప్రశ్నలు విన్న సీత ఏమనుకుంది ?**

జ. ఒంటరిగా ఉన్న తనని సన్యాసి సమీపించడం, తన సౌందర్యాన్ని పొగడడం సీతకి నచ్చలేదు. తనకేదో కీడు జరగబోతున్నదని గ్రహించిందామె. రామలక్ష్మణులు వెళ్ళిన దిక్కు వైపు ఆత్రంగా చూసింది. వారు వస్తున్న జాడ లేదు. గుండెలు ఉగ్గబట్టుకుందామె. రామలక్ష్మణులు వచ్చేంత వరకూ సన్యాసిని నిలువరించాలనుకున్నది.

**1368. రావణుడు అడిగిన ప్రశ్నలకు సీత ఏమని సమాధానం ఇచ్చింది ?**

జ. సీతమ్మ " నా పేరు సీత, నేను జనక మహారాజు కూతురిని. రాముడి ఇల్లాలిని. నేను ఇక్ష్వాకువంశంలో పుట్టిన రాముడిని పెళ్ళి చేసుకున్న తరువాత మనుషులు అనుభవించే భోగములన్నిటిని అనుభవించాను( సీతమ్మ తనని తాను జగన్మాతగా రావణుడికి పరోక్షంగా చెప్పింది). కైకమ్మ కోరిక మేరకు 14 సంవత్సరాలు అరణ్యవాసం చెయ్యడానికి రాముడు అరణ్యాలకి వచ్చాడు. ఆయన తమ్ముడైన లక్ష్మణుడు సర్వకాలములయందు మాకు సేవ చేస్తుంటాడు." అని చెప్పింది.

**1369. సీత రావణుడిని ఏమని ప్రశ్నించింది ?**

జ. "విప్రోత్తమా? మరి నువ్వెవరు? నీ వంశం ఏది? ఆశ్రమంలో ఉండక, ఈ భీకరారణ్యంలో ఇలా ఎందుకు తిరుగుతున్నావు?" అని అడిగింది.

**1370. రావణుడు సీతాదేవికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "మనోహరిణీ! నేను ఎవరో తెలుసా? ఎవరి పేరు వింటే లోకాలు, దేవదానవులు, దిక్పాలకులు వజావజా వణుకుతారో ఆ పేరు గల రాక్షసరాజుని. లంకాధిపతిని. కుబేరుని తమ్ముణ్ణి. నన్ను రావణుడు అంటారు."'రావణుడు' అన్న మాట వినవచ్చినంతనే పెనుగాలికి చిక్కిన మందార మొక్కలా వణికిపోయింది సీత."సుందరీ! నా లంకానగరం సముద్రమధ్యంలో త్రికూటపర్వతంపై ఉంది. సిరిసంపదలతో తులతూగుతోంది. అక్కడ బంగారు మేడలూ మిద్దెలేకాదు, బంగారు వనాలు కూడా ఉన్నాయి. చూడదగ్గ నగరం నాది. చూస్తావా?" అడిగాడు రావణుడు.భయం కమ్ముకుంటోంది. శరీరం అంతా మంచులా చల్లగా అయిపోతోంది. తేరుకోలేకపోతోంది సీత. రావణుణ్ణి తేరిపార చూడలేకపోతోంది."ఎక్కడ ఏ లోకంలో సౌందర్యవతి అయినా నా లంకానగరంలో నా భార్యగా ఉండాల్సిందే! ఆ కోరికతో ఎందరో సుందరాంగులను హరించాను. నీ సౌందర్యం కూడా లోకాతీతం. నిన్నూ హరించక తప్పదు." అన్నాడు రావణుడు. పెద్దగా నవ్వాడు."నా ముచ్చట తీర్చి, నన్ను నీ పతిగా అంగీకరిస్తే, నా రాణులకు రాణివై మహారాణివుతావు. అయిదువేల మంది నా రాణులు నీకు పాదదాసులు అవుతారు." అన్నాడు రావణుడు.

**1371. రావణుని మాట విన్న సీత రావణునితో ఏమన్నది ?**

అమరనధ్ అమర్

జ. రావణుడి నీచమైన మాటలు విన్న సీతమ్మ " రావణా! నీకు తెలియక ఇష్టం వచ్చినట్టు

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

మాట్లాడుతున్నావురా. మహా సముద్రాన్ని, పర్వతాన్ని కదపడం ఎలా చేతకాదో, అలా మహానుభావుడు, సర్వలక్షణ సంపన్నుడు, ధర్మాత్ముడు, పూర్ణచంద్రుని వంటి ముఖము కలిగినవాడు,
జితేంద్రియుడు, సింహంలాంటి బాహువులు కలిగినవాడు, మదించిన ఏనుగులా నడవగలిగినవాడు అయిన నా భర్త రామచంద్రుని అనుసరించి ప్రవర్తిస్తానే తప్ప, నీవంటి దిక్కుమాలినవాడు ఐశ్వర్యం గురించి మాట్లాడితే వచ్చేటటువంటి స్త్రీని కాదు. ఒక నక్క సింహాన్ని ఎలా చూడలేదో, నువ్వు నన్ను అలా చూడలేవు. సూర్యకాంతిని దెగ్గరికి వెళ్ళి ఎలా ముట్టుకోలేమో, నువ్వు నన్ను అలా పొందలేవు. నువ్వు పాము యొక్క కోర పీకడానికి ప్రయత్నిస్తున్నావు. కంట్లో సూది పెట్టి నలక తీసుకున్నవాడు ఎంత అజ్ఞానో, పెద్ద రాయిని మెడకి చుట్టుకుని సముద్రాన్ని ఈదుదాం అనుకున్నవాడు ఎంత అజ్ఞానో, సూర్య చంద్రులని చేతితో పట్టుకుని ఇంటికి తీసుకువెళదాము అనుకున్నవాడు ఎంత అజ్ఞానో, ఇనుప కొనలున్న శూలం మీద నడుద్దాము అనుకున్నవాడు ఎంత అజ్ఞానో, నువ్వు అంత అజ్ఞానివి. సీసానికి బంగారానికి, గంధపు నీటికి బురదకి, ఏనుగుకి పిల్లికి, కాకికి గరుగ్మంతుడికి, నీటి కాకికి నెమలికి, హంసకి ఒక చిన్న పిట్టకి ఎంత తేడా ఉంటుందో, రాముడికి నీకు అంత తేడా ఉంది " అని అనింది.

**1372. రావణుడు తన గర్వాన్ని సీతతో ఏమని చెప్పాడు ?**

జ. "పంజరంలాంటి నా కాగిలికి చిక్కిన ప్రతి స్త్రీ మొదటగా పలికే పలుకులే ఇవి. ఇందులో ఆశ్చర్యం లేదు. సీతా! నా విక్రమం నీకు తెలియదు. ఈ భూమండలాన్ని రెండు చేతులా ఎత్తి ఆకాశంలో పెట్టమంటావా? పెడతాను. హిమాలయాల్ని పగులగొట్టమంటావా? కొడతాను. సాగరాన్ని పుక్కిట పట్టి తాగమంటావా? తాగుతాను. అదిగో! ఆ సూర్యుణ్ణి ఆకాశంలోంచి తెంపి, నీ కాళ్ళ కింద పడవేయమంటావా, చెప్పు, తెంచి పడేస్తాను. మృత్యుదేవతను సైతం రోదింపజేసే నా పౌరుష ప్రతాపాల ముందు నీ రాముడు నిలబడలేడుగాని, నా సౌందర్యం చూడు, నా సౌందర్యానికి ముచ్చటపడి, నిన్ను నువ్వే నాకు అర్పించుకుంటావు, చూడు." అన్నాడు రావణుడు.

**1373. సీత రావణునితో ఏమన్నది ?**

జ. సీతమ్మ " కుబేరుడి తమ్ముడిని అంటావు, పదిమంది నిలేదీసేటట్టుగా ఇలా ప్రవర్తించడానికి నీకు సిగ్గువెయ్యటం లేదా. ఎందుకురా ఈ ప్రవర్తన నీకు. పద్ధాక రాముడు పనికిమాలినవాడు అంటున్నావు, మరి ఆయన లేనప్పుడు నన్ను తీసుకువెళ్ళాలని ఎందుకు ప్రయత్నిస్తున్నావు. రాముడు వచ్చేవరకు అలా నిలబడు చూద్దాము " అనింది.

**1374. రావణుడు తన నిజస్వరూపాన్ని ఏ విధంగా చూపించాడు ?**

జ. యతి వేషాన్ని విసర్జించాడు. రావణుడిగా ప్రత్యక్షమయ్యాడు. పదితలలు, చంద్రనిప్పుల్లాంటి ఇరవై నేత్రాలు, ఇరవై బాహువులు, నల్లని శరీరాన్ని అలంకరించిన ఎర్రని దుస్తులుసహా తన

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

చెలువాన్నంతా ప్రదర్శించాడు రావణుడు.

గమనిక:- రావణుడు. సీతను అందుకోబోయాడు. తప్పించుకుంది సీత. తప్పించుకుంటూనే స్పృహ తప్పి కింద పడిపోయింది. సీతని తీసుకుని ముందుకు నడిస్తూ, కళ్ళు మూసుకుని జపించాడు. రథం వచ్చి ఆశ్రమం ముందు నిలిచింది. సీత సహా రథాన్ని అధిరోహించాడు రావణుడు. పోనీయమన్నట్టుగా సారథిని చూశాడు. రథం పైకి లేచింది. ఆకాశంలో పరుగందుకుంది. సీత తేరుకుందంతలో.

**1375. సీత రథంలో ఉన్నపుడు రాముని ఏమని ప్రార్థించింది?**

జ. "రామా, రామా, మీరు ఎక్కడో అరణ్యంలో దూరంగా ఉండిపోయారు. నా కేక మీకు ఎలా వినబడుతుంది. ఈ దుష్టాత్ముడు నన్ను ఎత్తుకుపోతున్నాడు. ధర్మంకోసమని జీవితాన్ని, రాజ్యాన్ని త్యాగం చేసిన ఓ రామ! నీ భార్యని ఇవ్వాళ ఒక రాక్షసుడు అపహరిస్తున్నాడు. ఈ విషయం మీకు తెలియదు కాదా? " అని ప్రార్థించింది.

**1376. సీత లక్ష్మణుని ఏమని ప్రార్థించింది ?**

జ.లక్ష్మణా! సర్వకాలముల యందు రాముడిని అనుసరించి ఉండేటటువంటివాడ, నన్ను రావణాసురుడు ఎత్తుకుపోతున్నాడన్న విషయం నీకు తెలియనిది కాదా. రక్షించండి, రక్షించండి " అని పెద్దగా కేకలు వేస్తూ సీతమ్మ ఏడుస్తోంది.

**1377. సీత మాటలు విని రావణుడు ఏమన్నాడు ?**

జ. "రోదించకు సీతా! నీ రోదన నేను చూడలేను. ఇక రామలక్ష్మణులు రారు. రాలేరు. నిన్ను కాపాడలేరు. ఊరుకో." అని, రథం మీద నుంచి కిందికి చూస్తున్న సీతను, తన వైపునకు గట్టిగా లాక్కున్నాడు రావణుడు. ఛీ అని దూరంగా జరిగింది సీత.

**1378. సీత రావణునితో ఏమన్నది ?**

జ. "రావణా! నీ పాపం పండి, రాముడి చేతిలో చావకపోవు. తుళ్ళిపడకు." అంది.

**1379. సీతమ్మ ప్రకృతిని ఏమని వేడుకుంది ?**

జ. "పక్షుల్లారా! వృక్షాల్లారా! లతల్లారా! నేను సీతను, మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను. నన్ను కాపాడండి. నేను ఆపదలో ఉన్న సంగతి నా రామునికి తెలియజేయండి."

**1380. రావణుని రథం ఏయే ప్రదేశాలను దాటింది ?**

జ. మాల్యవంతగిరి, గోదావరి నది మీదుగా వెళ్ళిపోతోంది రథం.

**1381. రథంలో నుంచి సీత ఎవరిని చూసింది ?**

జ. జటాయువుని

**1382. సీత జటాయువుని చూసినప్పుడు ఏమి చేస్తున్నాడు ?**

జ. ఒక వృక్షం కింద నిద్రపోతున్నాడు.?

**1383. జటాయువుని చూసి సీత ఏమని ప్రార్థించింది ?**

జ. "పక్షిరాజా! జటాయూ! రావణుడు నన్ను బలాత్కారంగా ఎత్తుకుపోతున్నాడు. కాపాడయ్యా." అని వేడుకుంది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1384. సీతను చూసిన జటాయువు ఏమి చేశాడు ?**

జ. రథంలో రావణుని పక్కన రోదిస్తున్న సీతను చూసి, హతాశుడయ్యాడు. రెక్కలు టపాటపా కొట్టుకున్నాడు. ఎగిరేందుకు ప్రయత్నించాడు. ముసలితనంతో ఎగరడం సాధ్యం కావట్లేదు. అయినా ప్రయత్నించసాగాడు.

**1385. జటాయువు ప్రయత్నాన్ని చూసిన సీత ఏమన్నది ?**

జ. "ముసలివాడవు. నిరాయుధడవు. రావణుని ఎదిరించడం నీ వల్ల కాదు. కనీసం నన్ను ఈ దుర్మార్గుడు అపహరించిన వార్తనైనా రాముడికి తెలియజెయ్యి, చాలు." అన్నది సీత.

**1386. సీత మాటలకు జటాయువు ఏమనుకున్నాడు ?**

జ. తట్టుకోలేకపోయాడు జటాయువు. పిడికెడు ప్రాణాలు ఉంటే ఎంత? పోతే ఎంత? ఆఖరి క్షణం వరకూ సీతను విడిపించేందుకు రావణునితో పోరాడతాననుకున్నాడు. శక్తినంతా కూడదీసుకున్నాడు. రెక్కలు విప్పి ఒక్కసారిగా పైకెగిరాడు.

గమనిక:- రెక్కలు విప్పి ఒక్కసారిగా పైకెగిరాడు. ఆ ఎగరడంలో మర్రిచెట్టు కొమ్మలు ఫెళఫెళమంటూ విరిగి కింద పడ్డాయి. తెగించి, రావణుని ముందు నిలిచాడు జటాయువు. రథాన్ని నిలువరించాడు. పెనుమబ్బులా ఎదురు నిలిచి, చీకటి నింపిన పక్షిరాజును ఆశ్చర్యంగా చూశాడు రావణుడు. లేచి నిల్చున్నాడు.

**1387. రావణుడు జటాయువుని ఏమని ప్రశ్నించాడు ?**

జ. ఎవరు నువ్వు? ఏమిటీ నిలువరింపు?" అడిగాడు.

**1388. జటాయువు రావణునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. 1. "నన్ను జటాయువు అంటారు. నేను రాముని మిత్రుణ్ణి. సీతను విడిచిపెట్టు, నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ నిన్ను ముందుకు పోనివ్వను." అని అన్నాడు.

2. 'రాముడి గురించి నీకు తెలియదు. అతను ఇంద్ర యమ వరుణులతోసమానుడు. సర్వభూతహితుడు. విక్రమశాలి. పరమధర్మాత్ముడు. అతనితో నీకు విరోధం అనవసరం. వద్దు, ఎందుకు చెబుతున్నానో విను, పరమ పతివ్రత సీతను విడిచిపెట్టు." అన్నాడు జటాయువు.

గమనిక:-రథాన్ని పోనీయమన్నట్టుగా సారథిని చూశాడు. రథాన్ని కదలనీయలేదు జటాయువు. రెండు రెక్కలూ సాచి, వాటిని అడ్డుకున్నాడు.

**1389. జటాయువు రావణుని ఏమని దూషించాడు ?**

జ. 'బుద్ధిహీనుడా! సీతను అపహరించడం, విషసర్పాన్ని మెడకు చుట్టుకోవడంలాంటిది. నిన్ను రాముడు చూపులతోనే చంపేస్తాడని తెలుసుకో! పాపాన్ని మూటగట్టుకుంటే పరమేష్టి అయినా ఫలితం అనుభవించక తప్పదు." అని అన్నాడు.

**1390. రావణుడు జటాయువుతో ఏమన్నాడు ?**

జ. "వదలనని ఎన్నిసార్లు చెప్పమంటావు? ఈ రావణుడు పట్టు పట్టడు. ఒక వేళ పడితే, పట్టిన పట్టు విడువడు." అని అన్నాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1391. జటాయువు రావణునితో ఏమన్నాడు ?**

జ. యుద్ధానికి సిద్ధంగా ఉండు. వయసులో ఉన్నావు. బలంగా ఉన్నావు. ఆయుధాలు, రథం ఉన్నాయి నీకు. నేనా ముసలిగద్దను. నిరాయుధుణ్ణి. అయినా ధర్మం కోసం రాముడి తరఫున నీతో పోరాడుతాను. రా." అన్నాడు జటాయువు.

**1392. రావణుడు జటాయువుని ఏమని దూషించాడు ?**

జ. "ముసలిగద్దవు నీకే ఇంత పౌరుషం ఉంటే...ఇక నాకెంత ఉండాలి. రా" అన్నాడు రావణుడు. పదితలలూ, ఇరవై కళ్ళూ, ఇరవై చేతులతో ప్రత్యక్షమయ్యాడు.

**1393. రావణుడు జటాయువుపై ఏ విధంగా దాడి చేశాడు ?**

జ. జటాయువు రెక్కలు సాచి, ముందుకు వచ్చాడు. వస్తున్న జటాయువును నిలువరించేందుకు ధనుస్సను అందుకున్నాడు రావణుడు. లెక్కకు మిక్కిలిగా బాణాలను కురిపించసాగాడు.

**1394. జటాయువు రావణుని ఏవిధంగా ఎదుర్కొన్నాడు ?**

జ. వచ్చి పడుతున్న బాణాలను తప్పించుకుని, పిడుగులా పడ్డాడు రావణుని మీద జటాయువు. అతని ధనుస్సును విరిచేశాడు. గాయాలపాలు చేశాడతన్ని.

**1395. ధనుస్సు విరిగిపోవడంతో రావణుడు ఏమి చేశాడు ?**

జ. మరో ధనుస్సు అందుకున్నాడు. బాణపరంపర కురిపించాడు. తప్పించుకున్నాడు జటాయువు. మళ్ళీ రావణుని ధనుస్సును ముక్కలు చేశాడు. ధనుస్సును ముక్కలు చేయడమే కాదు, అతని కవచాన్ని కూడా పీలికలు చేశాడు. నీడనిచ్చే తెల్లగొడుగునీ, చామరాల్నీ, వాటిని పట్టుకున్న పరిచారికులసహా అందరినీ నుగ్గు చేశాడు. గోళ్ళతో గాడిదలనూ, ముక్కుతో సారథినీ చీల్చాడు. రావణుని రథాన్ని నేల కూల్చాడు. అలసిపోయాడప్పటికి.

**1396. జటాయువు అలసిపోవడంతో ఎక్కడ కూర్చున్నాడు ?**

జ. విశ్రాంతి కోసం చెట్టును ఆశ్రయించాడు జటాయువు. కళ్ళు మూతలు పడుతోంటే... మూసుకున్నాడు.

**1397. రథం విరిగిపోవడంతో రావణుడు ఏమి చేశాడు ?**

జ. రావణుడు సీతను పట్టుకుని నేల మీదకి దూకాడు. జటాయువు విశ్రాంతి తీసుకుంటూ ఉండగా మరొకసారి సీతను పట్టుకుని ఆకాశంలోకి ఎగిరాడు.

**1398. సీత జటాయువుని ఏమని పిలిచింది ?**

జ. "పక్షిరాజా పక్షిరాజా" అని సీత అరుపులు వినరావడంతో కళ్ళు తెరిచి, ఎగిరి వచ్చాడు జటాయువు. రావణుణ్ణి అడ్డుకున్నాడు.

**1399. జటాయువు రావణునితో ఏమన్నాడు ?**

జ. "పిరికిపందా! సందు చూసుకుని పారిపోవడం కాదు. దమ్ముంటే నిలబడు. రాముడు వచ్చే వరకూ నిలబడు. అప్పుడు తెలుస్తుంది రాముడంటే ఏమిటో." అన్నాడు జటాయువు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1400. రావణుడు మాట వినకపోయేసరికి జటాయువు ఏమి చేశాడు ?**

జ. ముక్కుతో రావణుని తలల్ని గాయాల పాలు చేశాడు. జుత్తును పీకి వేశాడు. సీతను పట్టుకున్న పది ఎడమ చేతుల్నీ పొడిచి పొడిచి, సీతసహా రావణుణ్ణి కిందపడేట్టుగా చేశాడు.

**1401. రావణునికి జటాయు కి మధ్య యుద్ధం ఎలా జరిగింది ?**

జ. రావణుడు సీతను కిందకి దింపాడు. జటాయువు రెండు చేతులతో కొట్టాడు వారిరువురి మధ్య కొంత సేపు ముష్టి యుద్ధం జరిగింది. రావణుడు కింద పడిన ఖడ్గమును తీసుకున్నాడు తనపైకి వస్తున్న జటాయువు యొక్క రెక్కలు నరికాడు. ఆ రెక్కలు విరగగానే జటాయువు నేలకూలాడు.

**1402. జటాయువుని చూసి సీత ఏమి చేసింది ?**

జ. ఆఖరి ఆశ కూడా నేలకూలినందుకు సీత చాలా దుఃఖించింది. జటాయువు దగ్గరకు పరిగెత్తింది జటాయువు మీద పడి ఏడ్చింది.

**1403. సీత జటాయువుని చూసి ఏమన్నది ?**

జ. అయ్యో నన్ను కాపాడడానికి వచ్చిన ఈ జటాయువు కూడా ఈ దుష్టుని చేతిలో బలయ్యాడే, ఈ దుష్టుడు పక్షి అని కూడా చూడకుండా జటాయువుని చంపేశాడే, ఓ రామా! లక్ష్మణా! నన్ను కాపాడండి రక్షించండి" అన్నది.

**1404. రావణుడు సీతను ఏ విధంగా హింసించాడు ?**

జ. అంత దూరంలో ఉన్న సీతను చూశాడు. సమీపించాడామెను. "రా" అని అందుకోబోయాడు. అందలేదు సీత. రావణుడి చేతికి అందక అటూ ఇటూ పరుగుదీసి, చెట్ల వెనుకా, తీగల వెనుకా దాగుంది. సహనం కోల్పోయిన రావణుడు, పొడుగాటి సీత జుత్తు పట్టుకున్నాడు. గట్టిగా ముందుకు లాగాడు. బలంగా తన వైపునకు లాగడంతో సీత విసురుగా వచ్చి, పర్వతంలా ఉన్న రావణుణ్ణి డీ కొని కింద పడిపోయింది. అది చూసి ప్రకృతి నివ్వెరపోయింది. వాయువు మందగించింది. సూర్యుని వెలుగు ఆరిపోయింది. చీకట్లు కమ్మాయి. విశ్వం అంతా శోకిస్తున్నట్టుగా ఎల్లెడలా వర్షం ప్రారంభమైంది.

**1405. రావణుడు సీతను ఆకాశమార్గంలో తీసుకుని వెళ్లేటప్పుడు సీత పరిస్థితి ఎలా ఉంది ?**

జ. సీత కట్టుకున్న వస్త్రములు గాలికి ఎగురుతున్నాయి. సీత పెట్టుకున్న ఆభరణములు చెల్లాచెదురుగా నేలమీద పడుతున్నాయి. సీత కళ్లనుండి నీరు ధారాపాతంగా కారుతూ ఉంది ఆమె జుట్టు ముడి విడిపోయింది. సీత నోటి నుండి రామా రామా అనే మాట తప్ప ఇంకేది రావడం లేదు.

**1406. సీత రావణుడిని చూసి ఏమన్నది ?**

జ." ఓరీ రావణా! నా భర్త ఇంట్లో లేని సమయంలో ఇంట్లోకి కుక్కలాగా దూరి, దొంగ మాదిరిగా నన్ను అపహరించి పోతున్నావే నీకు సిగ్గు లేదా రా ? నీకు దమ్ముంటే నా భర్త

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

ఉన్నప్పుడు నా వైపు కన్నెత్తి చూడరా! నా భర్త నిన్ను భస్మం చేస్తాడు రా! "అంటూ పలు విధాలుగా రావణుణ్ణి దూషిస్తూ ఉన్నది.

**1407. ఆకాశమార్గాన వెళుతున్న సీత ఎవరిని చూసింది ?**

జ. పంపానది సమీపంలో ఓ గిరి మీద అయిదుగురు వానరులను చూసింది.

వానరులని చూసి సీత ఏమి చేసింది ?

జ. వానరులు తలలెత్తి సీతనే చూస్తున్నారు. నోరెళ్ళబెట్టి విస్తుపోతున్నారు. వారు తన స్థితిని తప్పకుండా రామునికి తెలియజేస్తారని ఆశించింది సీత. తెగినవి తెగిపోగా, జారినవి జారిపోగా మిగిలిన ఆభరణాలను తీసి కొంగున ముడి వేసింది సీత. ఆ కొంగును వానరుల ముందు పడేట్టుగా జారవిడిచింది.

**1408. సీతను తీసుకుని రావణుడు ఏ దిక్కుకి వెళ్ళాడు ?**

జ. రావణుడు పంపానది దాటి దక్షిణ దిక్కుగా వెళ్ళాడు.

గమనిక:-నదులు, పర్వతాలు, జనపదాలు, తిమితిమింగలాల సముద్రాన్నీ దాటాడు. లంకకు చేరుకున్నాడు.

**1409. రావణుడు లంకలోకి వెళ్లగానే మొదట ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. తన అంతఃపురంలోకి వెళ్ళాడు.

**1410. రావణుడు సీతను మొదటగా ఎక్కడికి తీసుకు వెళ్ళాడు ?**

జ. తన అంతఃపురం లోపలికి తీసుకొని వెళ్ళి సీతను ఒక గదిలో ఉంచాడు.

**1411. రావణుడు అంతఃపురంలో ఎవరిని పిలిచాడు ?**

జ. రాక్షస స్త్రీలను పిలిచాడు.

**1412. రావణుడు రాక్షస స్త్రీలను ఏమని ఆదేశించాడు ?**

జ. "ఈ సుందరికి మీరు కాపలాగా ఉండండి. ఎవరినీ దగ్గరకు రానీయకండి. అడిగితే ఆహార పానీయాలూ, ఆభరణాలూ, రత్నాలూ, ఏది అడిగితే అది క్షణాల్లో అందజేయండి. సుందరి సంతోషించాలి. మమ్మల్ని మెచ్చుకోవాలి." అని అన్నాడు.

**1413. రావణుడు రాక్షస స్త్రీలను ఏమని హెచ్చరించాడు ?**

జ. "తెలిసిగాని, తెలియకగాని, మాటలతోగాని, మరే విధంగానైనాగాని ఈ సుందరిని బాధపెట్టారని తెలిసిందో, మీలో ఒక్కరు...ఒక్కరు కూడా ప్రాణాలతో మిగలరు." హెచ్చరించాడు రావణుడు. రావణుడు అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

**1414. రావణుడు రాజస్థానానికి చేరుకుని ఏమి ఆలోచించాడు ?**

జ. జనస్థానంలో వేగులు ఉండడం అత్యవసరం అనిపించింది రావణునికి. వేగుల్ని పిలిచాడు.

**1415. రావణుడు ఆ రాక్షసులతో ఏమన్నాడు ?**

జ. "అనేక యుద్ధాల్లో ఆరితేరి, నాకు అనేక విజయాలు సమకూర్చిపెట్టిన మీకు ఇప్పుడొక పనిని అప్పగిస్తున్నాను. దీనిని చాలా జాగ్రత్తగా నిర్వహించాలి. " అన్నాడు రావణుడు. అమర్



# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1416. రావణుడు రాక్షసులను ఏమని ఆదేశించాడు ?**

జ. "దండకలోని మన స్థావరం జనస్థానంలోకి చొచ్చుకుని వచ్చి, రాముడనే మానవుడు ఖర దూషణాదుల్ని సంహరించాడు. సంహరించి, నాకు శత్రువయ్యాడు. అతనికొక సోదరుడు కూడా ఉన్నాడు. వాడి పేరు లక్ష్మణుడు. ఆ ఇద్దరినీ దండకలో ఉండి, మీరు ఓ కంట కనిపెట్టాలి. రాముడు నశించే వరకు నాకు సుఖం లేదు. అది గుర్తుపెట్టుకుని, రాముడి ప్రతిచర్యనూ గమనిస్తూ ఎప్పటికప్పుడు నాకు చేరవెయ్యాలి. అంతేకాదు, ఏమరిపాటుగా ఆ ఇద్దరు సోదరులూ దొరికితే హతం చేసి రండి! కావాల్సిన బహుమతులు అందుకోండి. నాడు దిక్పాలకుల్ని జయించేందుకు చేసిన సర్వప్రయత్నాలూ ఈ రాముణ్ణి జయించేందుకు అవసరమైతే అవలంబించండి. వెళ్ళిరండి." అన్నాడు రావణుడు.

**1417. ఆ స్థితిలో రావణుడు ఎందుకు ఆనందించాడు ?**

జ. తాను పంపిన రాక్షసుల చేతిలో ఆ రాముడు, లక్ష్మణుడు చంపబడతారు అనీ, సీత తన ఆధీనంలో ఉంది అని సంతోషించాడు.

**1418. రావణుడు రాజస్థానము నుండి ఎక్కడికి వెళ్ళాడు ?**

జ. సీతని చూడాలని తన అంతఃపురానికి వెళ్ళాడు.

**1419. సీతను చూసి రావణుడు ఏమి చేశాడు ?**

జ. రావణుడు సీత చెయ్యి ఎత్తి పట్టుకుని ఆమెను అంతఃపురం మొత్తము తిప్పి చూపిస్తున్నాడు.

**1420. రావణుడు అంతఃపురముని చూపిస్తూ సీతతో ఏమన్నాడు ?**

జ. 1. "సుందరీ! ఇంతటి ఐశ్వర్యం నాకు తప్ప ఏడేడులోకాల్లోనూ ఇంకెవరికీ లేదు. చూశావుగా అప్పుడు, నాతో వచ్చినప్పుడు సముద్రాన్ని. అది కందకంగా నూరు యోజనాల విస్తీర్ణం గల ఈ లంకాద్వీపం నా రాజ్యం. ఈ రాజ్యంలో కొట్లకొలదీ రాక్షసులు ఉన్నారు. వారు అప్రమత్తులై రాత్రింబగళ్ళు లంకను కాపాడుతున్నారు."

2. ఇంత చూసి కూడా ఇంకా ఆ రాజ్యభ్రష్టుణ్ణీ, అల్పాయుష్కుణ్ణీ రాముణ్ణి తలచుకుని శోకించడం అవివేకం. ఈ జన్మలో నువ్విక రాముణ్ణి చూడలేవు. కలలోకి కూడా ఆ రాముడు రాడు, రానివ్వను. అయినా ఇంకా రాముడు బతికి ఉన్నాడనుకోవడం భ్రమ." అన్నాడు రావణుడు.

3. .'దేవాతిదేవతలు కూడా ఈ లంకకు రాలేరు. నా కౌగిట ఉన్న నిన్ను విడిపించలేరు. ఏ జన్మలో ఏ పాపం చేశావో, ఆ పాపం అంతా దండకలో ఆ రాముడితోనే పోయింది. ఇక నీ సుకృత ఫలం ఈ రావణుడు, నీ దాసుడుగా నీ ముందు నిలిచాడు. కరుణించి, భర్తగా వరించి, ఈ సమస్త సంపదలకూ, ఈ రాజ్యానికీ, నా పత్నులకూ దేవేరివై పాలించు. రా." అన్నాడు రావణుడు.

సనాతన

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1421. రావణుని మాటలకు ఆగ్రహించిన సీత రావణునితో ఏమన్నది ?**

జ. సీతమ్మ, తనకి రావణుడికి మధ్యలో ఒక గడ్డిపరకని పెట్టి "రాముడు ధర్మాత్ముడు, దీర్ఘమైన బాహువులు ఉన్నవాడు, విశాలమైన కన్నులున్నవాడు, ఆయన నా భర్త, నా దైవం. ఇక్ష్వాకు కులంలో పుట్టి, సింహం వంటి మూపు ఉండి, లక్ష్మణుడిని తమ్ముడిగా కలిగిన రాముడి చేతిలో ప్రాణములు పోగొట్టుకోడానికి సిద్ధంగా ఉండు రావణా. నువ్వే కనుక రాముడి సన్నిధిలో నన్ను ఇలా అవమానించి ఉంటె, ఈ పాటికి నువ్వు ఖరుడి పక్కన పడుకొని ఉండేవాడివిరా. నీ ఆయువు అయిపోతుంది, నీ ఐశ్వర్యము పోతుంది, నీ ఓపిక అయిపోతుంది, నీ ఇంద్రియాలు కూడా పతనమయిపోతాయి, నీ లంకా పట్టణం విధవగా నిలబడడానికి సిద్ధంగా ఉంది, ఇవన్నీ నువ్వు చేసిన పని వల్ల భవిష్యత్తులో జెరగబోతున్నాయి. నీటి మీద పట్టే నాచుని తినే నీటికాకిని, నిరంతరం రాజహంసతో కలిసి క్రీడించడానికి అలవాటుపడిన హంస చూస్తుందా. రాముడిని చూసిన కన్నులతో నిన్ను నేను చూడనురా పాపి, అవతలకి పో " అనింది

**1422. సీత మాటలు విని రావణుడు ఏమనుకున్నాడు ?**

జ. ఇంతవరకూ సీతకు తన సంపద ఐశ్వర్యము చూపించి ఆశ పెట్టాడు కానీ సీత లొంగలేదు ఇప్పుడు సీతను బెదిరించి లొంగదీసుకోవాలని అనుకుంటున్నాడు.

**1423. రావణుడు సీతకు ఎన్ని మాసములు గడువు ఇచ్చాడు ?**

జ. 12 మాసములు

**1424. రావణుడు సీతతో ఏమన్నాడు ?**

జ. "ఈ 12 మాసముల సమయంలోగా నీ అంతట నువ్వు బుద్ధి మార్చుకొని నా పొన్ను చేరితే బతికిపోతావు. అలాకాకపోతే 12 నెలల తరువాత నిన్ను నాకు అల్పాహారంగా పెడతారు " అని చెప్పాడు.

**1425. రావణుడు రాక్షస స్త్రీలను పిలిచి వారితో ఏమన్నాడు ?**

జ. "ఈ సీతను అశోకవనమునకు తీసుకు వెళ్ళండి" అని అన్నాడు.

**1426. రావణుడు రాక్షస స్త్రీలను ఏమని ఆదేశించాడు ?**

జ. ఈమెని ఇక అశోక వనానికి తిసుకునివెళ్ళి. ఆమె చుట్టూ మీరు భయంకరమైన స్వరూపాలతో నిలబడి, బతికీ బతకడానికి కావలసిన ఆహారాన్ని, నీళ్ళని ఇస్తూ, శూలాలలాంటి మాటలతో ఈ సీతని భయపెట్టి నా దారికి తీసుకురండి. ఇక తీసుకువెళ్ళండి " అన్నాడు.

గమనిక:-లంకలో సీత పరిస్థితి ఇలా ఉంటే అక్కడ రాముడు మారీచుని చంపి పర్ణశాలకు తిరిగి వస్తున్నాడు.

**1427. ఆశ్రమానికి తిరిగి వస్తున్న రామునికి కనిపించిన అపశకునాలు ఏవి ?**

జ. పరుగు పరుగున ఆశ్రమానికి వస్తున్నాడు రాముడు. అలా వస్తున్న రాముని వెనుక నక్కలూ, మృగపక్షి సమూహాలూ వికృతంగా అరవసాగాయి. కుడి నుంచి ఎడమకు పరిగెత్తసాగాయి. అది అప శకునం అని గుర్తించాడు రాముడు. కీడు శంకించాడు. కలవరపడ్డాడు.

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1428. ఆశ్రమానికి వెళుతూ రాముడు ఏమి ఆలోచించాడు ?**

జ. "అయ్యో ఆ అరుపులు నావి అని, నాకు ఏదైనా ఆపద కలిగిందని శంకించి నా రక్షణ కోసం లక్ష్మణుని పంపించలేదు కదా! ఆ సమయంలో సీతకు ఎవరైనా రాక్షసులు అపాయం తలపెట్టారేమో!" అని ఆలోచించాడు.

**1429. రామునికి అర్థమైన విషయం ఏమిటి ?**

జ. "ఇదంతా రాక్షసుల మాయే. ఆ బంగారు లేడి రూపములో ఉన్న మారీచుడు నన్ను ఆశ్రమానికి దూరంగా తీసుకు వెళ్ళాడు. నేను బాణముతో కొట్టినప్పుడు నా గొంతుతో ' హా లక్ష్మణా హా సీతా' అని అరిచాడు. సీత తప్పకుండా లక్ష్మణుడిని నా రక్షణ కోసం పంపి ఉంటుంది" అని అర్థం చేసుకున్నాడు.

**1430. రామునికి ఎదురుగా వచ్చింది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**1431. లక్ష్మణుడిని చూసిన రాముడు ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! సీతను వదిలి నువ్వెందుకు వచ్చావు?" అడిగాడు. సీత ప్రమాదంలో ఉందని నేను అనుకుంటున్నాను. సీత క్షేమంగా ఉంటుందా? బతికి ఉంటుందా? నాకు నమ్మకం లేదు. రాక్షసులు నా మీద పగబట్టారు. ఎవరైనా రాక్షసులు సీతను అపహరించి ఉంటారు లేదా రాక్షసులను చంపి ఉంటారు" అని అన్నాడు.

**1432. రాముడు లక్ష్మణుడిపై కోపంతో ఏమన్నాడు ?**

జ. "ఏదైనా సీతను ఒంటరిగా వదలి నువ్వు రాకూడ దయ్యా!. పొరపాటు చేశావు." అన్నాడు. ఊహించలేను లక్ష్మణా! సీత లేని నా జీవితాన్ని నేను ఊహించలేను. ఆశ్రమంలో సీత కనిపించకపోతే... నేను కూడా నీకు కనిపించను. చచ్చిపోతాను. సీతారాములు లేని దండకలో నువ్వెందుకు? అయోధ్యకు వెళ్ళిపో! ఒంటరిగా తిరిగి వచ్చిన నిన్ను చూసి, రాముడు పీడ వదలిపోయిందని కైకమ్మ సంతోషిస్తుంది. కాని, నా తల్లి కౌసల్యకు దిక్కెవరు?" భోరుమన్నాడు రాముడు.

**1433. లక్ష్మణుడు రామునికి ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. నీ కోసం నేను పరిగెత్తుకుని రావడంలో నా తప్పు లేదన్నయ్యా! మారీచుని అర్తనాదం నీదనుకుని, నన్ను వదినమ్మ నిలువనీయలేదు. నీకేం కాదని, నిన్ను నిర్జించడం దేవ దానవుల వల్ల కాదని ఎంతగా చెప్పినా ఆమె వినిపించుకోలేదు. వెళ్ళనని మొరాయించినందుగ్గాను వదినమ్మ నన్ను నానా మాటలూ అన్నది. నేను నీ చావు కోరి నీ వెంట వచ్చానన్నది. భరతుని ప్రణాళికలో భాగంగా నేను మిమ్మల్ని అనుసరించానన్నది. సీతమ్మ నన్ను ఒక కఠినమైన మాట అంటె, నేను ఇంక తట్టుకోలేక బయలుదేరి వచ్చేశాను. నాయందు ఏ దోషము లేదన్నయ్య, నన్ను మన్నించు." అన్నాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

గమనిక:-ఇద్దరూ ఆశ్రమానికి చేరుకున్నారు.రాముడు పరుగున పర్ణశాలలోకి ప్రవేశించి సీత కోసం చూశాడు. ఆమె లేదందులో. దేవుడు లేని గర్భగుడిలా ఉంది పర్ణశాల. చీకటి చీకటిగా ఉంది.

1434. ఆశ్రమానికి చేరుకుని రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?

జ. "లక్ష్మణా! అనుకున్నట్టే అయింది. సీత లేదయ్యా! పర్ణశాలలో కనిపించడం లేదు." అని అన్నాడు రాముడు.

1435. లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?

జ. ఊరుకో అన్నయ్యా! ఏమిటా మాటలు?""అయితే పూలు కోయడానికో, స్నానానికో వెళ్ళి ఉంటుంది. లేదంటే... మనల్ని ఆటపట్టించడానికి ఎక్కడో దాగి ఉంటుంది. అవునా?"అవునూ, కాదని చెప్పలేకపోయాడు లక్ష్మణుడు.

1436. రాముడు చెట్లనీ, జంతువుల్ని ఏమని ప్రశ్నించాడు ?

జ. కనిపించిన చెట్లనీ, లతల్నీ, జింకల్నీ, పక్షుల్నీ, మదగజాల్నీ సమీపించి, 'సీతను చూశారా? నా సీతను చూశారా?' అని ఏడవసాగాడు.

1437. రాముడు గోదావరి నదిని ఏమని ప్రశ్నించాడు ?

జ. "తల్లీ గోదావరీ! నా సీత నీ దగ్గరకు వచ్చిందా? నువ్వు చూశావా? చూసి ఉంటే చెప్పు తల్లీ! ఎక్కడ ఉందో వెదుక్కుంటాను. లేదంటే... ఎవరైనా సీతను అపహరించారా? నువ్వు చూశావా? చూసి ఉంటే చెప్పు తల్లీ! వాళ్ళ అంతు చూస్తాను." అని అన్నాడు.

1438. రాముడు సూర్యుడిని ఏమని ప్రశ్నించాడు ?

జ. "కర్మసాక్షీ! నా సీత ఏమైంది? నువ్వయినా చెప్పు తండ్రీ. ఎవరైనా సీతను అపహరించారా? లేదంటే... సంహరించారా? చెప్పు తండ్రీ."సూర్యుడు కూడా సమాధానం ఇవ్వలేదు.

1439. రాముడు వాయుదేవుని ఏమని ప్రశ్నించాడు ?

జ. గాలికి ఊగిపోతున్న చెట్లను చూశాడు రాముడు."వాయుదేవా" గొంతెత్తి అరిచాడు. "నీకు తెలియనిది లేదు. నా సీత ఏమైంది? ఎక్కడ ఉంది? నువ్వయినా చెప్పు తండ్రీ" ప్రార్థించాడు.అతను కూడా పెదవి విప్పి పలుకలేదు.

1440. పంచభూతములు గోదావరితో ఏమన్నాయి ?

జ. పంచభూతాలు గోదావరితో " గోదావరి! సీతమ్మని రావణుడు ఎత్తుకుపోయిన సంగతి చెప్పెయ్యి. రాముడి బాధ చూడలేకపోతున్నాము " అన్నాయి.

1441. రాముడు మృగాలను ఏమని ప్రశ్నించాడు ?

జ. అడవిమృగాలు చుట్టుముట్టాయి. ఏదో చెప్పేందుకు ప్రయత్నించాయి. సంజ్ఞలు చేశాయి. గమనించాడది రాముడు. ఒకొక్క మృగాన్నీ నిమిరి, దగ్గరగా తీసుకున్నాడు."చెప్పండమ్మా! నా సీత ఎక్కడ ఉందో మీరైనా చెప్పండి." అడిగాడు వాటిని.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1442. రామలక్ష్మణులకు మృగాలు ఏ దిక్కుకు దారి చూపించాయి ?
జ. అవి చెబుతున్నట్టుగా మోరలు ఎత్తిపెట్టి దక్షిణదిశగా పరిగెత్తసాగాయి. అన్నను అంటిపెట్టుకుని ఉన్న లక్ష్మణుడు, మృగాలు దక్షిణదిశగా పరుగుదీయడాన్ని గుర్తించాడు
1443. లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?
జ. "అన్నా! మూగజీవాలు దక్షిణదిశగా వెళ్ళమని చెబుతున్నాయి. వెళ్దాం పద! వదినమ్మ ఎక్కడ ఉన్నదీ తెలుస్తుంది." అని అన్నాడు.
1444. రాముడు లక్ష్మణుడితో ఏమన్నాడు ?
జ. రాముడికి లక్ష్మణుడు చెప్పిన ఈ చిన్న మాట ఆశలు రేకెత్తించింది. " లక్ష్మణా! అలాగే చేద్దాం, దక్షిణ దిశగా వెళదాం" అని అన్నాడు.
1445. సీతను వెతుకుతున్న రామలక్ష్మణులకు దారిమధ్యలో ఏమి కనిపించాయి ?
జ. సీత తలలో పెట్టుకున్నటువంటి పూలు కనిపించాయి.
1446. పూవులను చూసి రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?
జ. "లక్ష్మణా! ఈ పువ్వులు చూశావా! వీటిని నేను ఉదయం అడవి నుండి కోసుకొచ్చి సీతకు ఇచ్చాను. అవి ఇంకా వాడి పోలేదు. ఇప్పుడు ఈ పుష్పాలు మనకు దారి చూపిస్తున్నాయి" అని అన్నాడు.
1447. రాముడు పర్వతములు ఏమని ప్రశ్నించాడు ?
జ. " ఓ పర్వతములారా! మీకు సీతజాడ తెలుసు. ఎవరు ఎక్కడికి తీసుకువెళ్లారో మీకు తెలుసు. మీకుతెలిసీ చెప్పకపోతే నా బాణములతో మిమ్మల్ని పిండి పిండి చేస్తాను" అని అన్నాడు.
1448. కొంచెం దూరం వెళ్ళాక రామలక్ష్మణులకు ఏమి కనిపించాయి ?
జ. తడి తడిగా ఉన్న నేల మీద పాదముద్రలు కనిపించాయి. ముందు చిన్నచిన్నపాదముద్రలూ, వాటి వెనుక పెద్ద పెద్ద పాదముద్రలూ కనిపించాయి.
1449. పాదములు చూసి రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?
జ. "ఈ చిన్నపాదముద్రలు మీ వదినవేనయ్యా" అన్నాడు.
1450. సీతను వెతుకుతున్న రామలక్ష్మణులకు పరిసరాలలో ఏవేవి కనిపించాయి ?
జ. విరిగిన రథం కనిపించింది. అమ్ములపాదులు కనిపించాయి. నిశితంగా చూశాడు రాముడు. సీత నల్లపూసలు కనిపించాయి. అక్కడక్కడా ఆమె నెత్తుటి బొట్లు కనిపించాయి. ఎవరో ఒక సారథి కూడా కింద పడిపోయి ఉన్నాడు, పిశాచ ముఖాలతో ఉన్న గాడిదలు కింద పడిపోయి ఉన్నాయి.
1451. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?
జ. "లక్ష్మణా! చూశావా ఈ నల్లపూసలూ, నెత్తుటి బొట్లూ...అంటే...సీతకోసం ఇద్దరు రాక్షసులు ఒకరితో ఒకరు పోరాడుకున్నారు." అని అన్నాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1452. లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**

జ. ."అన్నా! ఇది బంగారు ధనుస్సు. రత్నాలు పొదిగి ఉన్నాయి దీనికి. అలాగే ఇది స్వర్ణకవచం, విరిగి పడిన ఈ తూణులు చూడూ, ఇవి కూడా బంగారమే." అన్నాడు లక్ష్మణుడు.

**1453. లక్ష్మణుని మాటలకు రాముడు ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! అనుకున్నదే అయింది. రాక్షసులే సీతను ఎత్తుకుపోయారు. అనుమానం లేదు. రాక్షస జాతితో మనకు శాశ్వత శత్రుత్వం ఏర్పడినట్టే." అన్నాడు రాముడు.

**1454. రాముడు ఆవేశంతో లక్ష్మణుడితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! ఇక్కడ ఉన్న వారందరికీ సీత జాడ తెలుసు. కానీ నాకు చెప్పడం లేదు దేవతలు కానీ, రాక్షసులు కానీ నా సీత జాడ చెప్పకపోయినా నా సీతను నాకు సజీవంగా అప్పగించకపోయినా, ఈ బాణముతో ముల్లోకములను క్షోభింప చేస్తాను." అని విల్లు ఎక్కుపెట్టాడు రాముడు.

**1455. లక్ష్మణుడు భయపడి రాముడితో ఏమన్నాడు ?**

జ. 1. "అన్నా! ఈ రథం ఎవరిదో, ఎందుకు కూలిందో తెలియదు. ఇక్కడ మూకుమ్మడి పోరాటం జరిగినట్టుగా లేదు. ఎవరో ఒకరే పోరాడినట్టు నాకనిపిస్తోంది. ఎవడో ఒక్కడు చేసిన దారుణానికి లోకులందరినీ నువ్వు హింసిస్తాననడం భావ్యంగా లేదు. క్షత్రియులు శాంతమంతులై ఉండాలి. లోతుగా ఆలోచించాలి. యుక్తంగా దోషుల్ని శిక్షిం చాలంటారు. నువ్వు వాటిని కాదని ప్రవర్తిస్తున్నావు, తప్పు కదా? "

2. నువ్వు సామాన్యుడివి కాదన్నయ్యా! నీకోసం తండ్రిగారు చేసిన యజ్ఞయాగాదులు గుర్తు చేసుకో! నీ సద్గుణాలూ, నీ శాంతం గొప్పవంటూ నిన్ను విడిచి ఉండలేకే తండ్రిగారు స్వర్గస్తులయ్యారు. సర్వభూతహితుడవు, శాంతుడవు, సర్వరక్షకుడైన నువ్వే నీ సహజగుణాల్ని విడిచిపెడతానంటే ఎలా? కంచె చేను మేసినట్టుగా లోకసంహారానికి స్వయంగా నువ్వే పూనుకుంటే అడ్డగించేవారెవరు? అమాయకులైన లోకుల మీదా, ఏ పాపం తెలియని వేల్పుల మీదా నువ్వు ఆగ్రహించడం తప్పు అన్నయ్యా! నువ్వు ఆగ్రహించాల్సింది శత్రువు మీద. నువ్వు దునుమాడాల్సింది శత్రువుని. అది గుర్తుపెట్టుకో." అన్నాడు లక్ష్మణుడు.

**1456. లక్ష్మణుని మాటలు విన్నాక రాముని పరిస్థితి ఏ విధంగా ఉంది ?**

జ. లక్ష్మణుని మాటలు రామునిపై పనిచేయలేదు. ప్రస్తుతానికి లోకాలను క్షోభింపచేసే కార్యక్రమమును విరమించాడు కానీ, సీతను గురించి శోకించడం మానలేదు. రాముని మానసిక స్థితి పూర్తిగా దిగజారిపోయింది. మానసికంగా శక్తిని బలాన్ని కోల్పోయాడు. రాముని స్థితిని చూసిన లక్ష్మణుడు రామునికి ధైర్యం చెప్పే ప్రయత్నం మొదలు పెట్టాడు.

**1457. లక్ష్మణుడు ఎవరి కష్టాలను ఉదాహరణగా రామునికి వివరించాడు ?**

జ. దశరథుడు, యయాతి, నహుషుడు, వశిష్టుడు, భూదేవి, సూర్యచంద్రులు, దేవతల అధిపతి అయిన ఇంద్రుడు మొదలగు వారి గురించి వివరించాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1458. వశిష్టునికి కుమారులు ఎలా మరణించారు ?**

జ. వశిష్టుని వందమంది కుమారులు విశ్వామిత్రుని కోపానికి గురయి మరణించారు.

**1459. లక్ష్మణుడు ఓపికగా రాముడితో ఏమన్నాడు ?**

జ. ."తొందరపడకన్నయ్యా! వదినమ్మ కోసం నువ్వూ నేనూ అరణ్యాలు, పర్వతగుహలు, నదీతీరాలు అన్నీ ఓర్పుగా వెదుకుదాం. తపస్వుల సలహాలు, సాయాలు తీసుకుందాం. అప్పటికీ ఆమె కనరాకపోతే, జాలి దలచి దేవతలు అప్పగించకపోతే అప్పుడిక ఊరుకోవద్దు. లోకాన్ని భస్మం చేసేద్దాం." అన్నాడు లక్ష్మణుడు.

**1460. శాంతించిన రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. కోపాన్ని విడిచిపెట్టి " లక్ష్మణా! నువ్వు చెప్పిన మాట యదార్థం . కాని నన్ను అనుగమించి వచ్చిన సీత కనపడకపోతే నేను బతకలేను. ఈ పర్వతగుహలలో ఎన్నో గుహలు, పొదలు ఉన్నాయి. సీత వాటిల్లో ఎక్కడన్నా ఉందేమో వెతుకుదాము. " అని రామలక్ష్మణులు ముందుకి బయలుదేరారు.

**1461. సీతను వెతుకుతున్న రామలక్ష్మణులకు కనిపించినది ఎవరు ?**

జ. జటాయువు

**1462. జటాయువుని చూసి రాముడు ఏమనుకున్నాడు ?**

జ. రాక్షస రూపంలో ఉన్నవాడు ఈ పక్షి రూపాన్ని పొందాడు. నేను, లక్ష్మణుడు వెళ్ళగానే సీతని ఈ పక్షే తినేసింది. దీనిని నేను నమ్మాను, ఇప్పుడిది నాకు ప్రమాదం తెచ్చింది. అందుకని ఇప్పుడు నేను ఈ జటాయువు యొక్క శరీరాన్ని చీల్చేస్తాను' అని మనసులో అనుకొన్నాడు.

**1463. జటాయువుని చూసి రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! అడుగో సీతని అపహరించి తిని వేసిన రాక్షసుడు. సీతను భక్షించి తీరిగ్గా కూర్చుని ఉన్నాడు వాడిని ఇప్పుడే హతమారుస్తాను." అంటూ ఆవేశంతో పలికాడు.

**1464. రామలక్ష్మణులను జటాయువు ఎలా పిలిచాడు ?**

జ. నేను రాక్షసుడును కాదు రామా! నీ తండ్రి స్నేహితుడు జటాయువును. సీత జాడ నాకు తెలుసు." అని గట్టిగా అరిచాడు.

**1465. జటాయువు పరిస్థితి ఎలా ఉంది ?**

జ. రెక్కలు విరిగి శరీరమంతా రక్తంతో తడిసి
నెత్తుటిముద్దలా ఉన్నాడు జటాయువు. మరణవేదనతో చొంగ కారుస్తున్నాడు.

**1466. జటాయువు రాముడు ఏమని ప్రశ్నించాడు ?**

జ. ."ఏమైంది జటాయూ? ఏమిటిదంతా?" అడిగాడు రాముడు.

**1467. జటాయువు రామలక్ష్మణులతో ఏమన్నాడు ?**

జ. "నీ భార్య సీతను రావణుడు హరించాడు రామా! నా ప్రాణాల్ని కూడా వాడే హరించాడు." చెప్పాడు జటాయువు. రామా! పర్ణశాలలో ఒంటరిగా ఉన్న సీతను హరించి, ఆకాశమార్గాన

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

రావణుడు తీసుకు పోతూ ఉంటే సీత ఆర్తనాదాలు విని, నేను వాణ్ణి అడ్డుకున్నాను. వాడితో యుద్ధం చేశాను. వాడి రథాన్ని, కంచరగాడిదల్నీ, సారథిని నేల కూల్చాను. అలాగే వాణ్ణి కూడా గట్టిగా గాయపరిచాను. అయితే రావణుడు బలిష్ఠుడు, పైగా సాయుధుడు. దాంతో నేను ఓడిపోయాను. రావణుడు నా రెక్కలు నరికేశాడు. చూశావుగా నా పాదాలు కూడా నరికేశాడు. నన్ను నేలన కూల్చి, వాడు సీతసహా వెళ్ళిపోయాడు." అన్నాడు జటాయువు.

**1468. జటాయువు బాధపడుతూ రాముడిని ఏమని అడిగాడు ?**

జ. "సీతను కాపాడే ప్రయత్నంలో రెక్కలు కోల్పోయి, నేలన పడి ఉన్న నన్ను, నువ్వు కూడా చంపాలనుకున్నావా?" అని అడిగాడు.

**1469. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "నేను ఎంత నిర్భాగ్యుణ్ణి లక్ష్మణా! రాజ్యాన్ని కోల్పోయాను. భార్యను కోల్పోయాను. ఇప్పుడు మిత్రుణ్ణి కూడా కోల్పోతున్నాను. వద్దు లక్ష్మణా! వద్దు! ఇలాంటి బాధలు పగవాడికి కూడా వద్దు. ఈ బాధలు తట్టుకోలేక నేను సముద్రంలోకి దూకి మరణిద్దామనుకున్నాననుకో! అది కూడా ఇంకి పోతుందనిపిస్తోంది." అని అన్నాడు.

**1470. రాముడు జటాయువుని ఏమని అడిగాడు ?**

జ. "సీతను రావణుడెందుకు చెరబట్టాడు మిత్రమా? సీతను తీసుకుని వాడెక్కడికి వెళ్ళాడు? అసలు ఆ రావణుడు ఉండేదెక్కడ?" అని అడిగాడు.

**1471. జటాయువు చివరిదశ చూసి రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! జటాయువు మనకు ఏదో చెప్పాలనుకుంటున్నాడు కానీ చెప్పలేకపోతున్నాడు ఇతని కంఠస్వరం క్షీణిస్తూ ఉంది." అని అన్నాడు.

**1472. జటాయువు రామునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "రామా! సీతను తీసుకుని రావణుడు దక్షిణదిక్కుగా వెళ్ళిపోయాడు. అయితే ఆ దుర్మార్గుడు ఆమెను అపహరించిన వేళను బట్టి, నీ సీతను నువ్వు దక్కించుకుంటావు. నీ చేతిలో రావణుడు మరణిస్తాడు. నువ్వు సీత సమేతంగా అయోధ్యకు చేరుకుంటావు. నీకు అంతా శుభమే జరుగుతుంది." అని చెప్పాడు.

**1473. జటాయువు ఏ సమయంలో మరణించాడు ?**

జ. రామునికి రావణాసురుని గురించి వివరాలు తెలియజేస్తూ " "రావణుడు విశ్రవసుని కుమారుడు. కుబేరుని సోదరుడు. వాడు... వాడు ఉండేది...." అంటూ కండలూ రక్తాన్నీ ఏకధాటిగా కక్కుతూ తల వాల్చే శాడు జటాయువు. ప్రాణాలు నోటి నుంచి పోవడంతో, నోరు తెరిచి నేలమీద కూలిపోయాడు.

**1474. జటాయువు మరణం గురించి రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! పరోపకారులు మానవజాతిలోనే కాదు, పక్షిజాతిలోనూ ఉంటారని జటాయువు

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో
## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

నిరూపించాడు. ఈ త్యాగశీలికి శాస్త్రపద్ధతిలో దహన సంస్కారాలు చేద్దాం. చితి పేర్చు" అన్నాడు రాముడు.

1475. జటాయువుకు దహన సంస్కారాలు జరుగుతున్నప్పుడు రాముడు ఏమన్నాడు ?

జ. "ఓ జటాయువూ! యుద్ధంలో మరణించిన వారికి ఎటువంటి పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయోఅవి నీకు లభించుగాక, నా చేతిలో దహనసంస్కారాలు పొందిన నీవు ఉత్తమలోకాలు పొందుతావు" అని పలికాడు.

1476. జటాయువుకు రామలక్ష్మణులు పిండప్రధానం ఎలా చేశారు ?

జ. రోహి మాంసాన్ని పిండంగా పెట్టారు. (రోహి అనేది ఒక మృగం పేరు, జటాయువు మాంసం తింటాడు కనుక ఆయనకి ఆ మృగ మాంసంతో పిండం పెట్టారు).

1477. జటాయువుకు పిండ ప్రదానం తర్వాత రామలక్ష్మణులు ఏ నదిలో స్నానమాచరించారు ?

జ. గోదావరి నది

1478. రామలక్ష్మణులు ఏ దిక్కుకు బయలుదేరారు ?

జ. దక్షిణ దిక్కు

1479. రామలక్ష్మణులు ఏ అరణ్యాన్ని దాటారు ?

జ. క్రౌంచారణ్యం

1480. రామలక్ష్మణులు ఎవరి ఆశ్రమం వైపు వెళ్తున్నారు?

జ. మతంగముని ఆశ్రమము. వారికి మధ్యలో ఒక పర్వత

1481. రామలక్ష్మణులు పర్వతము వద్ద ఏమి చూశారు ?

జ. రామలక్ష్మణులు పర్వతం వద్ద ఒక గుహను చూశారు ఆ గుహ అంతా చీకటితో నిండి ఉంది. రామ లక్ష్మణులు ఆ గుహ వద్దకు వెళ్లారు.

1482. రామలక్ష్మణులు గుహ వద్ద ఎవరిని చూశారు ?

జ. ఆ గుహ వద్ద వారు ఒక వికృత ఆకారం కలిగిన రాక్షసిని చూశారు.

1483. రాక్షసి పేరు ఏమిటి ?

జ. అయోముఖి

1484. అయోముఖి శరీర ఆకృతి ఎలా ఉంది ?

జ. కడుపు కిందకి జారిపోయి, వికృతమైన రూపంతో ఉంది.

1485. అయోముఖి ఎవరిని మోహించింది ?

జ. లక్ష్మణుడిని

1486. అయోముఖి లక్ష్మణుడితో ఏమన్నది ?

జ. "నువ్వు చాలా బాగున్నావు, మంచి యవ్వనంలో ఉన్నావు. మనిద్దరమూ ఈ పర్వాతాల మీద తిరుగుతూ క్రీడిద్దాము" అనింది.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1487. లక్ష్మణుడు అయోముఖిని ఏ విధంగా శిక్షించాడు ?**
జ. లక్ష్మణుడు వెంటనే తన ఖడ్గాన్ని తీసి ఆవిడ ముక్కుని, చెవులని, స్తనాలని నరికేశాడు. అప్పుడా అయోముఖి నెత్తురు కారుతుండగా ఏడుస్తూ, గుండెలు బాదుకుంటూ ఆ గుహలోకి పారిపోయింది.

**1488. కొంతదూరం ప్రయాణించాక లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**
జ. "అన్నయ్యా! చాలా దుర్నిమిత్తాలు కనపడుతున్నాయి. ఏదో తీవ్రమైన భయం వేస్తుంది. మనకు ఏదో ఆపద జరగబోతున్న టు అనిపిస్తుంది నువ్వు సిద్ధంగా ఉండు" అని అన్నాడు.

**1489. రామలక్ష్మణులకు ఏ పక్షి శబ్దం వినిపించింది ?**
జ. వంచులకము అనే పక్షి కూత వినిపించింది.

**1490. వంచులకము అనే పక్షి కూత దేనిని సూచిస్తుంది ?**
జ. ఈ పక్షి కూత ఎవరికి వినపడుతుందో వారికి జయం కలుగుతుంది, కాని పరమ దారుణమైన యుద్ధం జరుగుతుంది.

**1491. ముందుకు వెళ్తున్న రామలక్ష్మణులకు కనిపించినది ఎవరు ?**
జ. ఒక పెద్ద శబ్దం వినపడింది. ఈ శబ్దం ఏమిటి అని రామలక్ష్మణులు చూసేసరికి, సృష్టిలో కనీ వినీ ఎరుగనటువంటి రాక్షస రూపం వాళ్ళకి కనపడింది.

**1492. రామలక్ష్మణులకు కనిపించిన రాక్షసుడు ఎవరు ?**
జ. కబంధుడు

**1493. కబంధుని శరీర ఆకారం ఎలా ఉంది ?**
జ. శరీరానికి పెద్దరొమ్ము ఉంది. ఆ రొమ్ముకి ఒంటి కన్నూ, కోరలూ ఉన్నాయి. తలా, మెడా లేవు. చేతులు ఉన్నాయి. ఆ చేతులు చాలా పొడుగ్గా ఉన్నాయి. పొడుగాటి చేతుల్తో మృగాలను దొరకబుచ్చుకుంటున్నాడు ఆ రాక్షసుడు. వాటిని నోట పెట్టుకుని తింటున్నాడు.

**1494. రామలక్ష్మణులను చూసి కబంధుడు ఏమి చేశాడు ?**
జ. కబంధుడు రామలక్ష్మణులిద్దరిని తన రెండు చేతులతో గట్టిగా పట్టుకున్నాడు.

**1495. కబంధుని చేతిలో ఉన్న లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**
జ. "రామా! ఈ రాక్షసుడు నన్ను తినేస్తాడు. కనీసం నువ్వైనా వీడిని ఎదిరించి బయటపడు. సీతను వెతుకు నీకు జయం కలుగుతుంది." అని అన్నాడు.

**1496. లక్ష్మణుడి మాటలకు రాముడు ఏమన్నాడు ?**
జ. "లక్ష్మణా! ధైర్యంగా ఉండు, నేను వీడిని సంహరిస్తాను." అని అన్నాడు.

**1497. రాముని మాటలకు కబంధుడు ఎందుకు ఆశ్చర్యపోయాడు ?**
జ. తన హస్తాలకు చిక్కిన తరువాత కూడా రాముడు ధైర్యంగా మాట్లాడే సరికి కబంధునికి ఆశ్చర్యం వేసింది.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1498. కబంధుడు రామలక్ష్మణులతో ఏమన్నాడు ?**

జ. "ఓ వీరులారా మీరు ఎవరు ? ఈ అడవికి ఎందుకు వచ్చారు ? మీరు ఎవరైనా ఈరోజు నాకు ఆహారంగా మారిపోతారు. నేను రాక్షసుడిని, నన్ను కబంధుడు అని అంటారు. అరణ్యానికి వచ్చి ఇటువైపునకు ఎందుకు వచ్చారు, ఇప్పుడు నేను మీ ఇద్దరినీ తినేస్తాను" అని అన్నాడు.

**1499. కబంధుని మాటలు విని రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! మనకి మరలా ఈ కష్టమేమిటో కష్టం మీద కష్టం వచ్చి పడుతూ ఉంది. వెతుకుతున్న సీత కనిపించలేదు సరికదా ఇప్పుడు మన ప్రాణం మీదికే వచ్చి పడింది. కాలప్రవాహంలో ఎంతటి వాడైనా కొట్టుకుపోవలసిందే కదా! "అని అన్నాడు.

**1500. రాముడి మాటలు విని కబంధుడు ఏమన్నాడు ?**

జ. "ఏంటి అలా చూస్తున్నారు ? ఈరోజు మీ ఇద్దరినీ దేవుడు నాకు ఆహారంగా పంపించాడు. మీరు ఎంత ప్రయత్నించినా నుండి తప్పించుకోలేరు. మీరు ఈరోజు నాకు ఆహారం కాక తప్పదు." అని అన్నాడు .

**1501. లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! నీవు నీ శక్తినంతా కూడ తీసుకొని నీ పక్కన ఉన్న చేయి నరుకు, నేను ఈ పక్క ఉన్న చేయి నరుకుతాను. వీడి శక్తి అంతా వీడి బాహువులలోనే ఉంది. కావున బాహువులు ఖండిస్తే వీడు మనల్ని ఏమీ చేయలేడు." అని అన్నాడు.

గమనిక:-ఖడ్గాన్ని అందుకున్నాడు. రాముడు ఆసరికే ఖడ్గధారి అయ్యాడు. ఇద్దరూ కలసి ఏక కాలంలో కబంధుడి చేతుల్ని ఖండించారు. ఖండించిన కబంధుని చేతులు రెండూ చెట్లలా నేల కూలాయి. రక్తం కాలువలుకట్టి ప్రవహించసాగింది. బాధను ఓర్చుకోలేకపోయాడు కబంధుడు. పెనుకేక పెట్టాడు.

**1502. కబంధుడు రామలక్ష్మణులను ఏమని అడిగాడు ?**

జ. "ఎవరయ్యా మీరు? ఎక్కడివారు?" అడిగాడు.

**1503. లక్ష్మణుడు కబంధునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "మేము రామలక్ష్మణులం. మాది అయోధ్య. మేము కొన్ని కారణాల చేత అరణ్యవాసం చేస్తున్నాము. మా అన్న గారి భార్యను రావణుడు అనే రాక్షసుడు అపహరించాడు. మేము సీతను వెతుకుతున్నప్పుడు నీ చేతికి చిక్కాము, ప్రాణ రక్షణ కోసం నీ బాహువులు ఖండించాము." అని చెప్పాడు.

**1504. లక్ష్మణుడు కబంధుని ఏమని అడిగాడు ?**

జ. "ఇంతకీ నీవెవరో, నీ వృత్తాంతం ఏమిటో తెలియజేయి." అని అడిగాడు.

**1505. కబంధుడు ఎవరి కుమారుడు ?**

జ. దనువు కుమారుడు దానవుడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1506. కబంధుడు ఎవరిని గురించి తపస్సు చేశాడు ?

జ. బ్రహ్మ

1507. బ్రహ్మ కబంధునికు ఇచ్చిన వరం ఏమిటి ?

జ. దీర్ఘాయుష్షును ప్రసాదించాడు.

1508. వర గర్వముతో కబంధుడు ఏమి చేసేవాడు ?

జ. కబంధుడు కామరూపుడు. కోరిన రూపము ధరించ గలవాడు. ఆ గర్వంతోనే సరదాపడి, వికారంగా తయారై, మునులనూ, అరణ్యవాసులనూ హింసించ సాగాడు.

1509. కబంధుడు వికృత రూపంతో ఎవరిని భయపెట్టాడు ?

జ. స్థూలశిరుడు అనే మునిని తన వికృత రూపంతో చాలా భయపెట్టాడు.

1510. స్థూలశిరుడు కబంధుని ఏమని శపించాడు ?

జ. 'దుష్టుడా! ఇక మీదట నీకు ఈ రూపమే నీ రూపం అవుతుంది.' అని శపించాడు.

1511. కబంధుడు స్థూలశిరుని ఏమని వేడుకున్నాడు ?

జ. "మునివర్యా! తప్పయిపోయింది. క్షమించమని వేడుకుంటున్నాను. శాపం తొలగే మార్గం చెప్పండి." అని కాళ్ళా వేళ్ళా పడ్డాడు.

1512. స్థూలశిరుడు కబంధునుకి సూచించిన శాపవిమోచన మార్గం ఏమిటి ?

జ. 'శ్రీరాముడు నీ చేతులు నరికి, నిన్ను దహనం చేసినప్పుడు నీ అసలు రూపం నీకు ప్రాప్తిస్తుంది" అని అన్నాడు.

1513. మునిశాపం తర్వాత కబంధుడు యుద్ధానికి ఎవరిని ఆహ్వానించాడు ?

జ. ఇంద్రుడిని

1514. ఇంద్రుడు కబంధుడుని ఏవిధంగా శిక్షించాడు ?

జ. ఇంద్రుడు వజ్రాయుధంతో కబంధుని తల, తొడలు, కాళ్ళు కడుపులో దిగబడేటట్టు చేశాడు.

1515. కబంధుడు ఇంద్రుడిని ఏమని అడిగాడు ?

జ. "ఇంద్రా! నన్ను ఈ విధంగా చేశావు నేను ఆహారం ఎలా సంపాదించుకోవాలి ? ఏ విధంగా జీవించాలి ?" అని అడిగాడు.

1516. కబంధుడు ఆహారం సంపాదించుకోవడం కోసం ఇంద్రుడు ఏమి చేశాడు ?

జ. కడుపులోనే నోరూ కోరలూ పెట్టి, నొసట ఒంటి కన్ను పెట్టాడు. ఆహారాన్ని సంపాదించుకునేందుకు యోజనం పొడవుండే పెద్ద పెద్ద చేతులు ఇచ్చాడు.

1517. ఇంద్రుడు కబంధునితో ఏమన్నాడు ?

జ. 'ఏనాడైతే రామలక్ష్మణులు నీ చేతులు ఖండించి, నిన్ను అంతమొందిస్తారో ఆనాడు నీకు దివ్యలోకాలు ప్రాప్తిస్తాయి అన్నాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1518. కబంధుడు రామలక్ష్మణులను ఏమని కోరాడు ?**

జ. "రామా! నన్ను జయించడం, నన్ను సంహరించడం ఎవరి వల్లా కాదు. నీ వల్లే అవుతుంది. నీ చేతిలో మరణం నాకు ఆనందదాయకం. సూర్యాస్తమయం కాక ముందే నన్ను దహనం చెయ్యి. ఇంతకూ మీకు వచ్చిన కష్టం ఏమిటో చెబితే నేను మీకు తగిన సహాయం చేస్తాను." అని వేడుకున్నాడు.

**1519. రాముడు కబంధునితో ఏమని చెప్పాడు ?**

జ. "నేను నా సోదరుడు ఆశ్రమంలో లేని సమయంలో రావణుడు అనే రాక్షసుడు నా భార్యను హరించాడు. మాకు ఆ రాక్షసుని గురించి తెలియజేయి నీకు శాపవిమోచనం కలిగిస్తాము." అని అన్నాడు.

**1520. కబంధుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! నాకు ఎలాంటి దివ్యదృష్టి లేదు. అందుకని నేను ఆ రాక్షసుని గురించి నీకు చెప్పలేను. కానీ మీకు సీత గురించి సమాచారం చెప్పగల వారి వివరాలు తెలియ చేస్తాను." అని అన్నాడు.

**1521. రామలక్ష్మణులు కబంధుని శరీరాన్ని ఏమి చేశారు ?**

జ. కబంధుని కోరిక మేరకు ఓ గుంతలో అతన్ని తోసి, ఎండు కట్టెలు వేసి దహనం చేశారతన్ని.

**1522. కబంధుని శరీరం నుంచి బయటకు వచ్చింది ఎవరు ?**

జ. కాసేపటికి చితిలో నుండి ఓ తేజోమూర్తి బయటకు వచ్చాడు. చేతులు జోడించి, రామలక్ష్మణులకు నమస్కరించి నిల్చున్నాడు.

**1523. కబంధుడు రామలక్ష్మణులను ఎవరితో స్నేహం చేయమన్నాడు ?**

జ. సుగ్రీవుడు

**1524. సుగ్రీవుడు ఎవరు ?**

జ. వాలి తమ్ముడు

**1525. వాలి ఎవరి అంశతో జన్మించాడు**

జ. ఇంద్రుడు

**1526. సుగ్రీవుడు ఎవరి అంశతో జన్మించాడు ?**

జ. సూర్యుడు

**1527. వాలి, సుగ్రీవుడి తండ్రి ఎవరు ?**

జ. ఋక్షరజుడు

**1528. సుగ్రీవుడి భార్యని అపహరించినది ఎవరు ?**

జ. వాలి

**1529. సుగ్రీవుని భార్య ఎవరు ?**

జ. రుమ

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

1530. సుగ్రీవుడు ఎక్కడ నివసిస్తున్నాడు ?

జ. ఋష్యమూక పర్వతం మీద

1531. ఋష్యమూక పర్వతం ఏ నదికి సమీపంలో ఉంది ?

జ. పంపానది

1532. కబంధుడు రామునితో ఏమన్నాడు ?

జ. "రామా! సుగ్రీవునికి ఈ విశ్వం అంతా కొట్టిన పిండి. అతనికి ఈ విశ్వంలో ఎక్కడెక్కడ ఏమేమి ఉన్నది బాగా తెలుసు. నువ్వు అతన్ని స్నేహితునిగా స్వీకరిస్తే, నీ కోసం అతను వానర వీరుల్ని దిక్కులన్నిటికీ పంపించి, సీత జాడ తెలుసుకోగలడు." చెప్పాడు.

1533. రాముడి ఆలోచనను గమనించిన తేజోమూర్తి ఏమన్నాడు ?

జ. "రామా! వానరుడు ఏం సాధిస్తాడు? అతని శక్తియుక్తులెంత? అని శంకించకు. దయచేసి నా మాట విను. వెళ్ళి సుగ్రీవునితో అగ్నిసాక్షిగా స్నేహం చెయ్యి. నీకు అంతా శుభమే జరుగుతుంది." అని అన్నాడు.

1534. సుగ్రీవుని కలుసుకోవడానికి రామలక్ష్మణులను ఏ దిక్కుకు వెళ్ళమన్నాడు ?

జ. పశ్చిమ దిక్కు

1535. పశ్చిమ దిక్కుకి వెళ్ళే దారిలో ఏమేమి ఉన్నాయి ?

జ. అక్కడ అనేకమైన వృక్ష సమూహములు కనపడతాయి. ఆ వృక్షములకు ఉండే పళ్ళు సామాన్యమైనవి కావు, అవి చాలా మధురంగా ఉంటాయి. ఆ పళ్ళు తిని ముందుకి వెళితే కొన్ని వనాలు వస్తాయి. ఆ వనాలన్నీ దాటి ముందుకి వెళ్ళాలి.

1536. వనములను దాటిన తర్వాత వచ్చే సరస్సు ఏది ?

జ. పంపా సరస్సు

1537. పంపా సరస్సు దగ్గర ఏయే పక్షులు ఉంటాయి ?

జ. హంసలు, ప్లవములు, క్రౌంచములు,
కురరవములు అనే పక్షులు ఉంటాయి.

1538. పంపా వనములో పూర్వము ఎవరు నివసించేవారు ?

జ. మతంగముని శిష్యులు నివసించేవారు.

1539. పంపా వనములోని వృక్షముల ప్రత్యేకత ఏమిటి ?

జ. మతంగముని శిష్యులు తమ గురువు గారికి కావలసిన సమిధలు, పూలు, పండ్లు తెచ్చేటప్పుడు వారి శరీరం నుండి కారిన చెమట వలన ఆ వనములో పండ్ల చెట్లు పూల చెట్లు మొలిచాయి. అందుకని ఆ చెట్లకు పూచిన పూలు ఎప్పటికీ వాడిపోవు.

1540. మతంగ ముని శిష్యురాలు ఎవరు ?

జ. శబరి

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

**1541. పంపా సరస్సు పశ్చిమాన ఉన్న ఆశ్రమం ఎవరిది ?**

జ. మతంగముని

**1542. పంపా సరస్సు పక్కన ఉన్న పర్వతం ఏది ?**

జ. ఋష్యమూక పర్వతం

**1543. ఋష్యమూక పర్వతమును సృష్టించినది ఎవరు ?**

జ. బ్రహ్మ

**1544. ఋష్యమూక పర్వతం యొక్క ప్రత్యేకతలు ఏమిటి ?**

జ. ఆ పర్వతము మీద నిద్రించిన వారికి స్వప్నంలో ఏమి కనిపిస్తుందో మెలుకువ రాగానే అది లభిస్తుంది. మనసులో చెడు ఆలోచనలు ఉన్న వారు ఆ పర్వతము ఎక్కలేరు. ఒకవేళ ఎక్కినా నిద్రపోతున్నప్పుడు రాక్షసులు వారిని చంపుతారు.

**1545. ఋష్యమూక పర్వతం మీద ఉన్న గుహలో నివసిస్తున్నది ఎవరు ?**

జ. సుగ్రీవుడు

**1546. సుగ్రీవుడి అనుచరులు ఎంతమంది ?**

జ. నలుగురు

**1547. సుగ్రీవుడి గొప్పతనము గురించి కబంధుడు రామునితో ఏమని చెప్పాడు ?**

జ. "రామా ఆ సుగ్రీవుడికి సూర్యకిరణాలు ఎంత దూరం వరకూ భూమి మీద పడతాయో, అంతవరకు ఏ పర్వతాలు ఉన్నాయో, ఎన్ని గుహలు ఉన్నాయో, ఆ గుహలలో ఎవరు ఉంటారో, ఎవరు ఎక్కడ ఉంటారో, ఎక్కడ పాలిస్తారో, వారి వంశం ఏమిటో అన్నీ తెలుసు. అందుకని అటువంటి సుగ్రీవుడితో స్నేహం చెయ్యి." అని చెప్పి వెళ్ళిపోయాడు.

గమనిక:- రామలక్ష్మణులు బయలుదేరి మతంగ మహర్షి యొక్క ఆశ్రమానికి చేరుకున్నారు. అప్పుడు మతంగ మహర్షి యొక్క శిష్యురాలైన శబరి రామలక్ష్మణులను చూసి గబగబా బయటకి వచ్చి వారి పాదాలని గట్టిగా పట్టుకుంది. వారికి అర్ఘ్యము, పాద్యము మొదలైనటువంటి అతిథికి ఇవ్వవలసిన సమస్త సంభారములు చేకూర్చింది.

**1548. రాముడు శబరితో ఏమన్నాడు ?**

జ. నువ్వు నియమంగా జీవితం గడపగలుగుతున్నావా, నియమముతో కూడిన ఆహారాన్ని తీసుకుంటున్నావా, తపస్సు చెయ్యగలుగుతున్నావా, నీ గురువుల యొక్క అనుగ్రహాన్ని నిలబెట్టుకుంటున్నావా " అని అడిగాడు.

**1549. శబరి రామునికి ఏమని సమాధానమిచ్చింది ?**

జ. " రామ! ఏనాడు నీ దర్శనం చేశానో, ఆనాడే నా తపస్సు సిద్ధించింది. నేను కూడా మా గురువుగారైన మతంగ మహర్షి శిష్యులతో పాటు తపస్సు చేశాను. నువ్వు చిత్రకూట పర్వతం మీద ఉండగా మా గురువులందరూ దివ్యమైన విమానములు ఎక్కి ఉత్తమలోకాలకి వెళ్ళిపోయారు. వాళ్ళు వెళ్ళిపోతూ నాతో ఒక మాట అన్నారు ' మహానుభావుడైన

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - అరణ్యకాండ - ప్రశ్నలు జవాబులు

రామచంద్రమూర్తి ఈ ఆశ్రమం వైపుకి వస్తారు. అప్పుడు వాళ్ళకి ఆతిధ్యం ఇచ్చాక నువ్వు కూడా మేము ఉన్నటువంటి ప్రదేశానికి వద్దువు ' అని చెప్పి వెళ్ళారు. అందుకని నీకోసం నేను ఇక్కడే ఉండిపోయాను " అని చెప్పింది.

**1550. రామలక్ష్మణులకు ఆహారంగా శబరి ఏమీ అందించింది ?**

జ. పంపానదీ తీరంలో దొరికే తినే పదార్థాలు అయిన పళ్ళు, తేనెను సేకరించి రామలక్ష్మణులకు అందించింది.

**1551. రాముడు శబరితో ఏమన్నాడు ?**

జ. "శబరీ! మీ గురుదేవుల మహిమలను చూడాలని ఉంది." అడిగాడు రాముడు.

**1552. శబరి రామలక్ష్మణులకు ఏయే దృశ్యాలు చూపించింది ?**

జ. శబరి రామలక్ష్మణులను వెంటబెట్టుకుని ముందుకు నడిచింది."ఈ చెట్లు, మృగాలు, పక్షులతో కళకళలాడే ఈ ప్రదేశం అంతా మతంగమహర్షి తపోభూమి. ఈ తీర్థాలన్నీ వారి మంత్రశక్తి జనితాలే! ఇదిగో! ఈ వేదికలను అలంకరించే మా గురుదేవులు పూజలు చేసేవారు. ఉపవాస, వృద్ధాప్యాలతో వారు సముద్రస్నానానికి పోలేక, ఆహ్వా నిస్తే సప్తసముద్రాలూ వచ్చి ఇక్కడ తీర్థాలయ్యాయి." అన్నది శబరి.

**1553. శబరి రామునితో ఏమన్నది ?**

జ. "నువ్వు అనుజ్ఞ ఇస్తే ఈ శిథిల దేహాన్ని విడిచి పెట్టి, వెళ్ళి మా గురుదేవుల్ని చేరుకుంటాను." అని అన్నది.

**1554. శబరి తన తనువును ఎలా చాలించింది ?**

జ. అగ్నిప్రవేశం చేసింది శబరి. జీర్ణశరీరాన్ని దగ్ధం చేసుకున్నది. కాసేపటికి ఆ జ్వాలలోంచి ఓ దివ్యదేహం ప్రత్యక్షమై, ఆకాశమార్గాన ప్రయాణించింది. దివ్యలోకాలు చేరింది.

**1555. పులిని తరుముకొస్తున్న జింకను చూసి రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. 1. "మతంగమహర్షి మహిమలు చాలా గొప్పవి. ఆయన లోకం విడచి సంవత్సరాలు గడిచినా వారి ప్రభావం ఈ స్థలాన్ని వదలిపోలేదు. చూశావా? సహజవైరాన్ని విడిచిపెట్టి, ఆ పులి-జింకలు ఎలా ఆడు కుంటున్నాయో!" అని అన్నాడు.

2. 'ఈ స్థలప్రభావమో ఏమో! నా మనసు కూడా హాయిగా ఉంది లక్ష్మణా! సీత జాడ తెలుసుకోగలననే నమ్మకం కలుగుతోంది." అన్నాడు రాముడు.

గమనిక:-అన్నదమ్ములిద్దరూ అలా మాట్లాడుకుంటూ మామిడి, అరటి వృక్షాల నడుమ నుంచీ లతలతో నిండిన తోపుల్లోంచి ప్రయాణించి ఓ తీర్థానికి చేరుకున్నారు. స్నానాలు చేశారక్కడ. తర్పణాలు విడిచారు. దోసిళ్ళతో ఆ నీరు తాగి, ఉత్తేజాన్నీ, బలాన్నీ పొందారు. ఋష్య మూకానికి దారి తీశారు.

## అరణ్యకాండం సమాప్తం

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు -జవాబులతో



రామాయణము ఒక మహా కావ్యము. దానిని రచించినది ఆది కవి శ్రీ వాల్మీకి.

రామాయణము, మహాభారతము, భాగవతము మనకు మన పూర్వీకులైన మహాఋషుల నుండి లభించిన సాంస్కృతిక సంపద. ఈ ప్రపంచంలో తల్లి, తండ్రి, కుమారులు, అన్నదమ్ములు, భార్య, సేవకుడు, ఆదర్శవంతంగా ఎలా ఉండాలో సవివరంగా తెలిపిన మహా కావ్యము రామాయణము. రామాయణములోని పాత్రలే మనకు ఆదర్శములు అనడంలో అతిశయోక్తి లేదు.

రామాయణము అంటే రామ అయనము అనే రెండు పదాలు కలిసి రామాయణము అయింది. అయనము అంటే మార్గము. అనగా, రాముని మార్గము. రాముడు నడిచిన మార్గము. రాముడు అనుసరించిన మార్గము అని అర్థము. రామాయణములో రాముడు ధర్మాన్ని తాను అనుసరించి, ఆచరించి, ధర్మమార్గంలో తాను నడిచి, ఆ దారిని మనకు చూపించాడు. అదే రామాయణము యొక్క గొప్పతనము.

( మీ అమరనాథ్ అమర్ )
bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app

designed by Amaranath Amar



Sri. Chinna.C. Amaranath Amar
Punganur(Pulinadu), Chittoor-517247
Andhra predesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

## ప్రశ్నలు -జవాబులతో

శ్రీమద్రామాయణము
ప్రశ్నలు -జవాబులతో



## రామాయణము



అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము



వాల్మీకి మహర్షి



దశరథ మహారాజు



కౌసల్య, సుమిత్ర, కైకేయి



విశ్వామిత్రుడు



రామచంద్రమూర్తి





భరతుడు శత్రుఘ్నుడు



లక్ష్మణుడు

## రామాయణము



అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

## ప్రశ్నలు -జవాబులతో


వాల్మీకి మహర్షి


దశరథ మహారాజు


కౌసల్య, సుమిత్ర, కైకేయి


విశ్వామిత్రుడు


రామచంద్రమూర్తి




భరతుడు శత్రుఘ్నుడు


లక్ష్మణుడు

# రామాయణము


అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

గమనిక:-ఋష్యమూకానికి దారి తీసిన రామలక్ష్మణులు చెట్టూ పుట్టా గమనించసాగారు. వసంత ఋతువు ప్రారంభమైన రోజులవి. పంపాతీరవనాలన్నీ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నట్టుగా పచ్చపచ్చగా ఉన్నాయి. ఎటు చూసినా మందలుగా జింకలూ, పందులూ కనిపిస్తున్నాయి. అలాగే తుమ్మెదల ఝుంకారాలు, కోకిలగానాలు, మయూరాల నాట్యాలు కనువిందు చేస్తున్నాయి. అడవులన్నీ ఆహ్లాదభరితంగా ఉన్నాయి. గాలి చల్లగా ఉంది. దారులన్నీ తీర్చిదిద్దినట్టుగా ఉండి, రారమ్మని పిలుస్తున్నట్టుగా ఉన్నాయి. నడుస్తూ నడుస్తూ గుండె పట్టుకుని ఆగిపోయాడు రాముడు.

**1556. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "ఈ వసంతం, ఈ కోకిలగానాలూ, ఈ మయూ రాల నాట్యాలూ అంటే సీతకూ నాకూ చాలా ఇష్టం. ఇక్కడ ఉండిపొమ్మంటే సీతా, నేనూ ఎన్నేళ్ళయినా ఉండిపోతాం. మాకు అయోౖధ్యలూ, స్వర్గాలూ అక్కర లేదు."సీత గుర్తు రావడంతో కన్నీళ్ళు పెట్టుకున్నాడు రాముడు."రాజ్యం లేదు. నిర్భాగ్యుణ్ణి. అయినా నన్ను నమ్మి, నా వెంట వచ్చింది సీత. గట్టిగా శ్వాస వదిలితే, నేనెక్కడ బాధపడతానోనని మెల్లమెల్లగా వదులుతూ, నా అడుగులో అడుగు వేసి నడిచేది. అలాంటి సీత లేకుండా బతకడం ఇకపై నా వల్ల కాదు లక్ష్మణా! నా వల్ల కాదు." అన్నాడు రాముడు.

**1557. రాముడు లక్ష్మణునితో బాధ పడుతూ ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! నేను సీత లేకుండా అయోధ్యకు రాలేను. కావున నీవు ఒంటరిగా అయోధ్యకు వెళ్ళు. ఈ అరణ్యములోనే సీతా వియోగంతో నేను తనువు చాలిస్తాను." అని బాధపడుతూ అన్నాడు.

**1558. రాముడి మాటలు విన్న లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "అన్నా! నీలాంటి వాడికి ఇది తగదు. నువ్విలా మాట్లాడకూడదు. ధైర్యశాలురు దీనాలాపాలు చెయ్య కూడదు. దయచేసి, ధైర్యంగా ఉండన్నా! నీ ధైర్యమే నీ సాధన. సీతమ్మ తప్పకుండా దొరుకుతుంది. పోగొట్టుకున్నది పొందడం కష్టమేమీ కాదు. కాకపోతే ఆ దిశగా మనం కృషి చెయ్యాలి. చేద్దాం. అన్నా! ఉత్సాహాన్ని మించిన బలంగానీ, ఉత్సా హంతో సాధించలేనిదిగానీ లేదు. నా మాట విను! ఉత్సాహంగా ఉండన్నా! వదినమ్మ దొరుకుతుంది. దొరికి తీరుతుంది." అని అన్నాడు.

**1559. రావణాసురుని గురించి లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**

జ. నీకు ఇంత దుఃఖానికి కారణమైన రావణాసురుడు స్వర్గలోకానికే వెళ్ళని, పాతాళలోకానికే వెళ్ళి దాక్కొనని, మళ్ళీ తన తల్లి కడుపులోకి దూరిపోనీ, వాడిని మాత్రం వదలను, చంపితీరుతాను.నువ్వు ఈ దుఃఖాన్ని విడిచిపెట్టు." అని అన్నాడు.

గమనిక:- రామలక్ష్మణులిద్దరూ కొండలు, గుట్టలు, గుహలు వెదుకుతూ రాత్రనక, పగలనక

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

నడుస్తూనే ఉన్నారు. రాముడు డీలా పడినప్పుడల్లా లక్ష్మణుడు ఉత్సా హాన్ని కలిగిస్తూ, అతన్ని హెచ్చరించసాగాడు. ఇద్దరూ ఋష్యమూకం సమీపించారు.

1560. రామలక్ష్మణులను ఋష్యమూక పర్వతం పై నుంచి చూసినది ఎవరు ?
జ. వానరరాజు సుగ్రీవుడు

1561. సుగ్రీవుడు రామలక్ష్మణులు చూసి ఎందుకు భయపడ్డాడు ?
జ. ఆ మానవులు ఇద్దరూ వాలి పంపగా తనను చంపడానికి వచ్చారేమో అనే సుగ్రీవుడి భయపడ్డాడు.

1562. రామలక్ష్మణులను చూసి సుగ్రీవుడు ఏమి చేశాడు ?
జ. కాళ్ళూ చేతులూ వణికిపోతుంటే పరుగున వెళ్ళి గుహలో దాగున్నాడు.

1563. సుగ్రీవుడు భయపడుతూ ఉండడాన్ని గమనించినది ఎవరు ?
జ. హనుమంతుడు

1564. హనుమంతుడు ఎవరు ?
జ. సుగ్రీవుని మంత్రులలో ఒకరు.

1565. రామలక్ష్మణులను చూసి సుగ్రీవుడు ఏమనుకున్నాడు ?
జ. రామలక్ష్మణులను చూసి సుగ్రీవుడు ధైర్యం సడలిపోయింది. బాగా ఆలోచించాడు తన బలం గొప్పదా లేక ఆ మానవుల బలం గొప్పదా అని తర్కించుకుంటున్నాడు.

1566. సుగ్రీవుడు తన మంత్రులను పిలిచి వారితో ఏమన్నాడు ?
జ. "అదిగో చూడండి! ఆ మానవులు ఇద్దరు నారచీరలు కట్టుకుని, ధనుర్బాణాలు ధరించి దేనికోసమో వెతుకుతున్నారు. వారు వాలి పంపిన వారు అని నా అనుమానము. ఈ అరణ్యములో ఈ మానవులకు ఏమి పని ? నిశ్చయముగా వాలి నా కోసం పంపిన వారే. మనం ఎక్కడి నుండి వేరొక ప్రదేశానికి వెళ్లడం మంచిది." అని సుగ్రీవుడు అన్నాడు.

గమనిక:-సుగ్రీవుని మాట ప్రకారం వానరులందరూ వేరే ప్రదేశానికి వెళ్లారు. వారందరూ వలయాకారంలో కూర్చున్నారు సుగ్రీవుడు వారి మధ్య కూర్చున్నాడు.

1567. హనుమంతుడు సుగ్రీవునితో ఏమన్నాడు ?
జ. "ఏమైంది మహారాజా? ఎందుకిలా వణికిపోతు న్నావు? వాలి ఇటుగా వచ్చాడా? రాలేదు కదా?" అన్నాడు.రాలేదన్నట్టుగా తలూపాడు సుగ్రీవుడు."ఈ ఋష్యమూకం వాలికి చరమగీతం. ఇక్క డకు అతను రావడం మృత్యువును వెంటబెట్టుకుని రావడమే! కాబట్టి రాడు, రాలేడు. రాని వాలిని తలచు కుని భయపడడం అవివేకం. అయినా రాజైన వాడు ఇలా భీరువు కావడం న్యాయం కాదు." అన్నాడు హనుమంతుడు.

1568. సుగ్రీవుడు హనుమంతునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?
జ. " హనుమా! నేను ఎందుకు భయపడుతున్నానో తెలుసా. రాజులైనవారు చాలా రహస్యంగ



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



ప్రవర్తిస్తారు. వాలికి నేను శత్రువుని కనుక, నన్ను రాజ్యం నుండి బయటకి పంపాడు కనుక, తాను ఈ కొండమీదకి రాలేడు కనుక, నన్ను సంహరించడం కోసమని తనతో సమానమైన, బలవంతులైన ఇద్దరు క్షత్రియులని ముని కుమారులలా ఇక్కడికి పంపిస్తున్నాడు. అందుకే వాళ్ళు నిర్భయంగా చెట్ల వంక చూస్తూ వస్తున్నారు. వాళ్ళ చేతుల్లో కొదండాలు ఉన్నాయి, అందుకని నేను భయపడుతున్నాను." అని అన్నాడు.

**1569. సుగ్రీవుడు హనుమంతునితో ఏమన్నాడు ?**

జ. హనుమా! ముందు మన వారు ఎవరైనా మారు వేషంలో వెళ్ళి, వారిని విచారించి వస్తే బాగుంటుంది." అన్నాడు సుగ్రీవుడు.

**1570. హనుమంతుడు సుగ్రీవుడితో ఏమన్నాడు ?**

జ. "అయితే ఎవరిని పంపుదాం?" అడిగాడు హనుమంతుడు.

**1571. రామలక్ష్మణుల వద్దకు సుగ్రీవుడు దూతగా ఎవరిని పంపించాడు ?**

జ. హనుమంతుడిని

**1572. రామలక్ష్మణులను కలవడానికి హనుమంతుడు ఏ రూపాన్ని ధరించాడు ?**

జ. భిక్షుకుని వేషం ( సన్యాసి రూపాన్ని ) ధరించాడు.

**1573. సుగ్రీవుడు హనుమంతునికి ఏమని సలహా ఇచ్చాడు ?**

జ. "మహాపురుషుల్లా ఉన్నారు. తాపసుల్లా ఎందుకు సంచరిస్తున్నారో తెలుసుకో! వారు యోగ్యు లనీ, మంచివారనీ నీకు నమ్మకం కలిగితే నా గురించి రెండు మంచి మాటలు చెప్పి మరీ రా." అన్నాడు సుగ్రీవుడు.

**1574. రామలక్ష్మణులు చూడగానే హనుమంతుడు ఏమి చేశాడు ?**

జ. రామలక్ష్మణులను సమీపించాడు. తేజోమూర్తులు రామలక్ష్మణులు. చూడగానే చేతులు జోడించి నమస్కరించాలనిపించింది హనుమకి. నమస్కరించాడు.

**1575. హనుమంతుడు రామలక్ష్మణులను ఏమని అడిగాడు ?**

జ. 1. ""వీరులారా! మీరెవరు? మీ తేజస్సు చూస్తోంటే దేశాధీశులూ, దేవతలనిపిస్తున్నారు. ధరించిన నార చీరెలూ, జడలూ చూస్తోంటే తపస్వుల్లా ఉన్నారు. ఎవరు మీరు? ఈ నిర్జనారణ్యాల్లో ఎందుకు సంచరిస్తున్నారు? "సమాధానంగా ఒకరిని ఒకరు చూసుకున్నారు రామలక్ష్మణులు."నదీజలాల్లో మీ తేజస్సు ప్రతిఫలిస్తోంది. మీ ధనుర్బాణాల్ని చూస్తోంటే మహామహుల గుండెలు దిగజారిపోతున్నాయి. ఒకే వయసులో ఉన్నారు. అందంగా ఉన్నారు. విశాల వక్షాలు, పొడుగాటి చేతుల్తో ఉండి, ఎంతటి వారినైనా సంహరించగల ధైర్యశాలులై ఉన్నారు. ఎందుకో విచారంగా ఉన్నారు. నిట్టూరుస్తున్నారు. ఎందుకు?" అడిగాడు హనుమంతుడు.సమాధానం లేదు. అన్నదమ్ములిద్దరూ ధనుస్సులను చూసుకుంటూ నిల్చున్నారు.

2. 'మీ ధనుస్సులు చూస్తోంటే ఇంద్రచాపాలనిపిస్తున్నాయి. మీ అమ్ములపొదులు చూస్తోంటే

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

బుసకొట్టే పాములతో నిండి ఉన్నట్టుగా ఉన్నాయి. బంగారు పిడులతో మీ ఖడ్గాలు చూస్తోంటే కుబుసాలు విడిచిన పాముల్లా ఉన్నాయి. మీరు సూర్య చంద్రులు కాదు కదా?" అడిగాడు హనుమంతుడు.అప్పటికీ పెదవి విప్పి పలకలేదు రామలక్ష్మణులు."మాట్లాడరేమి మహాత్ములారా? నా మాటలు మీకు ఇబ్బంది కలిగిస్తున్నాయా?" అడిగాడు హనుమంతుడు.

**1576. హనుమంతుడు తన గురించి రామలక్ష్మణులతో ఏమని చెప్పాడు ?**

జ. "నేనెవరో చెబుతాను, దయచేసి వినండి! నేను వానరుణ్ణి. వాయుదేవుని అనుగ్రహంతో జన్మించిన నన్ను హనుమంతుడు అంటారు. కోరిన రూపం ధరించగల నేను, మిమ్మల్ని తెలుసుకునేందుకు ఈ రూపంలో మీ ముందు ప్రత్యక్షమయ్యాను. తప్పయితే క్షమించండి."ఆ మాటకి సన్నగా నవ్వాడు రాముడు."సుగ్రీవుడు మా రాజు. నేను ఆయన మంత్రిని. మా రాజు సత్యపరాయణుడూ వీరుడైనా అన్న వాలికి భయపడి, ఇదిగో ఈ ఋష్యమూకం మీద నివసిస్తున్నాడు. ఆయన చెప్పిన మీదటే మిమ్మల్ని నేను చేరుకున్నాను." అన్నాడు హనుమంతుడు.

**1577. హనుమంతుని మాటలు విని రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "హనుమంతుని నొసలూ, కనుబొమలూ, ముఖమూ దోషరహితంగా ఉన్నాయి. మాటతీరు చూస్తే ఋగ్వేద సామ యజుర్వేదాల్లో పండితుడనిపిస్తోంది. వ్యాకరణంలో ఉద్ధండుడు. అనుమానం లేదు. శ్రావ్యమైన గొంతు, ఉచ్చారణ దోషాల్లేవు. ఇలాంటి వాడికి శత్రువులు ఉండరు లక్ష్మణా! ఇలాంటి దూతలే రాజులకి కావాలి. ఇలాంటి దూతల వల్లే ఎటువంటి కార్యాలైనా చక్కబడతాయి."నిజమేనన్నట్టుగా తలూపాడు లక్ష్మణుడు.

**1578. రాముడు లక్ష్మణుడు ని ఏమని ఆదేశించాడు ?**

జ. "లక్ష్మణా! ఇక మన గురించి హనుమకి వివరించు." ఆజ్ఞాపించాడు రాముడు.
గమనిక:- లక్ష్మణుడు రాముని గురించి, వారి తండ్రి దశరథుడి గురించి, అరణ్యవాసము గురించి, సీతాపహరణం గురించి, జటాయువు మరణం గురించి, కబంధుని గురించి వివరించాడు.

**1579. లక్ష్మణుడు హనుమంతునితో ఏమన్నాడు ?**

జ. "హనుమా! దీనరక్షకుడు, ఇక్ష్వాకు తిలకుడు రాముడు పగిలిన గుండెలతో మీ ప్రభువును శరణు వేడుతున్నాడయ్యా." అన్నాడు లక్ష్మణుడు.

**1580. లక్ష్మణుని మాటలు విని హనుమంతుడు ఏమన్నాడు ?**

జ. లక్ష్మణుడి మాటలు విని హనుమంతుడు చాలా సంతోషించి "మా సుగ్రీవుడు మీతో తప్పకుండా స్నేహం చేస్తాడు. సుగ్రీవుడు కూడా ఇప్పుడు బాధలో ఉన్నాడు తన అన్న వాలి రాజ్యమును అపహరించి, తన భార్యను అపహరించి రాజ్యము నుండి సుగ్రీవుడిని వెళ్లగొట్టాడు. మా రాజు సుగ్రీవుడు సీతాదేవిని వెతకడంలో సహాయపడగలరు కావున మనమందరం సుగ్రీవుని వద్దకు వెళదాము."అని అన్నాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1581. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా మన అవసరం సుగ్రీవునికి మన అవసరం ఉంది. మనకు సుగ్రీవుని అవసరం ఉంది. కావున మన పని అయినట్లే. ఇతనిని చూస్తుంటే నాకు నమ్మకం కలుగుతోంది. ఇతని మొహం చూస్తే అబద్ధం ఆడేటట్టు కనిపించడం లేదు. కావున మనం అతనితో స్నేహం చేయవచ్చు." అని అన్నాడు.

**1582. రామలక్ష్మణులు సుగ్రీవుని వద్దకు ఎలా వెళ్లారు ?**

జ. హనుమంతుడు భిక్షుక రూపాన్ని వదిలివేశాడు. సహజరూపంతో ప్రత్యక్షమయ్యాడు. రామలక్ష్మణులను భుజాలపై కూర్చుండ బెట్టుకుని, ఋష్యమూకానికి ఎగిరాడు హనుమ. రామలక్ష్మణులను భుజాలపై కూర్చోబెట్టుకుని, ఋష్యమూకానికి చేరుకున్నాడు హనుమ.

**1583. హనుమంతుడు సుగ్రీవునితో రామలక్ష్మణుల గురించి ఏమని చెప్పాడు ?**

జ. " సుగ్రీవా! వచ్చినటువంటివాడు మహా ప్రాజ్ఞుడైన, ధృడమైన విక్రమము ఉన్న రామచంద్రమూర్తి మరియు ఆయన తమ్ముడు లక్ష్మణుడు. రాముడిని దశరథ మహారాజు అరణ్యవాసానికి పంపిస్తే అరణ్యాలకి వచ్చాడు తప్ప, ధర్మబధమైన నడువడిలేక రాజ్యాన్ని పోగొట్టుకున్నవాడు కాదు. ఈయన తన భార్య అయిన సీతమ్మతో, లక్ష్మణుడితో అరణ్యవాసానికి వస్తే, ఆయన భార్యని ఎవడో ఒక రాక్షసుడు అపహరించాడు. అందుకని ఆ సీతమ్మని అన్వేషిస్తూ ఈ ప్రాంతానికి చేరుకున్నారు. నిన్ను శరణాగతి చేస్తున్నాడు, నీతో స్నేహం చెయ్యాలనుకుంటున్నాడు. అందుకని సుగ్రీవా, ఈయనతో స్నేహం చెయ్యవలసింది " అన్నాడు.

**1584. హనుమంతుని మాటలు విని సుగ్రీవుడు రాముడితో ఏమన్నాడు ?**

జ. "రామా! మీ దగ్గర గొప్ప తపస్సు ఉంది, అనేకమైన గుణములు, విశేషమైన ప్రేమ ఉంది. ఇన్ని గుణములు కలిగిన వ్యక్తి నాకు స్నేహితుడిగా లభించడం నా అదృష్టం. ఇటువంటి వ్యక్తి స్నేహితుడిగా లభిస్తే ఈ ప్రపంచంలో దేనినైన పొందవచ్చు. అందుచేత ఇది నాకు దేవతలు ఇచ్చిన వరము అని అనుకుంటున్నాను. రామ! నీకు తెలియని విషయం కాదు, స్నేహం చేసేటటువంటివాడికి ఒక ధర్మం ఉంది. భర్త ఎలాగైతే తన కుడి చేతిని భార్య కుడి చేతితో బాగా రాశి పట్టుకుంటాడో, అలా స్నేహం చేసేవాళ్ళు కూడా పట్టుకోవాలి. అందుకని రామచంద్రా! నిజంగా నాతో నువ్వు స్నేహం చేయదలిస్తే నా చేతిలో నీ చేయి కలుపు." అని అన్నాడు.

**1585. రాముడు సుగ్రీవుల మధ్య మైత్రి ఎలా జరిగింది ?**

జ. సుగ్రీవుని చేతిని అభిమానంగా, ఆత్మీయంగాఅందుకున్నాడు రాముడు. సున్నితంగా ముందుకు లాగి, గట్టిగా కౌగిలించుకున్నాడతన్ని. ఆ దృశ్యాన్ని చూసి సంతోషంతో పులకించిపోయాడు హనుమ. లక్ష్మణుడు పొంగిపోయాడు. ఆలస్యం చెయ్యలేదు హనుమ. అగ్నిని రగిల్చాడక్కడ. జ్వాలను లేపాడు. రామ సుగ్రీవులిద్దరూ పువ్వులు వేసి, హనుమ

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ:- కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1594. రాముడితో మాట్లాడుతున్నప్పుడు సుగ్రీవుడికి ఏ విషయం గుర్తుకు వచ్చింది ?**

జ. "రామా! ఒకనాడు నేను ఈ పర్వత శిఖరాల మీద మంత్రులతో కలిసి కూర్చొని ఉన్నాను. అప్పుడు ఆకాశంలో ఎర్రటి నేత్రములు కలిగిన రాక్షసుడు పచ్చటి వస్త్రములు కట్టుకున్న ఒక స్త్రీని తీసుకుపోతున్నాడు. అప్పుడు ఆ తల్లి తన చీర కొంగుని చింపి, అందులో తన ఆభరణములను కొన్నిటిని మూటకట్టి పైనుండి కిందకి జారవిడిచింది. బహుశా ఆ స్త్రీ సీతమ్మ అయి ఉంటుందని నేను అనుకుంటున్నాను. నేను వెళ్ళి ఆ ఆభరణములు తీసుకొస్తాను, అవి సీతమ్మ ఆభారణాలేమో చూడు " అన్నాడు.

**1595. సుగ్రీవుని మాటలు విని రాముడు ఏమన్నాడు ?**

జ. రాముడు సంతోషంగా, "మిత్రమా! ఆ ఆభరణములు, వస్త్రము త్వరగా తీసుకుని రా,నా సీత ఆభరణములు వస్త్రము నేను చూడాలి."అని ఉత్సాహంగా అన్నాడు.

**1596. సుగ్రీవుడు రామునికి ఆభరణములు ఇస్తూ ఏమన్నాడు ?**

జ. "రామా! ఇదే ఆ వస్త్రము, ఇవే ఆ ఆభరణములు చూడు ఇది నీ భార్య సీతకు చెందినవేమో! " అని అన్నాడు.

**1597. రాముడు ఆభరణములు చూసినప్పుడు ఏమి జరిగింది ?**

జ. మూటగా కట్టిన చీరకొంగు సీతదే! అనుమానం లేదు అనుకున్నాడు రాముడు. ఆప్యాయంగా ఆ మూటను గుండెలకు హత్తుకున్నాడు. కన్నీరు పెట్టుకున్నాడు. సీతా సీతా అని పలవించి, మూర్ఛిల్లాడు. కాసేపటికి తేరుకున్నాడు. మూటవిప్పి, ఆభరణాలను చూశాడు. కన్నీటిపొరల మధ్య ఆభరణాలను గుర్తుపట్టలేకపోతున్నాడు.ఏడుస్తూ లక్ష్మణుని వైపు చూశాడు.

**1598. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "ఈ నగలను మన కోసమే సీత జారవిడిచింది. దట్టమైన గడ్డిలో పడడం వల్ల ఏ నగా చెక్కుచెదరలేదు. అయితే కన్నీరు అడ్డుపడడంతో వీటిని నేను గుర్తించలేకపోతున్నాను. నువ్వు ఓసారి చూసి చెప్పు." అని అన్నాడు.

**1599. లక్ష్మణుడు ఆభరణాలు చూసి రాముడితో ఏమన్నాడు ?**

జ. " అన్నయ్యా! ఈ కేయూరాలు వదిన పెట్టుకుందో లేదో నాకు తెలీదు, ఈ కుండలాలు వదిన పెట్టుకుందో లేదో నాకు తెలీదు. అన్నయ్యా! ఈ నూపురాలు మాత్రం వదినవే. నేను ప్రతిరోజు వదిన కాళ్ళకి నమస్కారం పెట్టేవాడిని, అప్పుడు ఈ నూపురాలని వదిన పాదాలకి చూశాను " అన్నాడు.

గమనిక:- లక్ష్మణుడు చెప్పినట్టుగా రాయబడిన ఈ మాటలు ప్రాచ్య ప్రతిలో లేవు అని పండితుల అభిప్రాయం.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
అమరనద్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1600. ఆభరణములు చూసి రాముడు సుగ్రీవుడితో ఏమన్నాడు ?**

జ. "మిత్రమా! ఈ ఆభరణములు నిస్సందేహంగా నా భార్య సీతవే. నా సీతను అపహరించి, చేజేతులా మృత్యువుని కౌగిలించుకున్నాడు ఆ రాక్ష సుడు. వాణ్ణేకాదు, వాడి కారణంగా రాక్షసుడు అనేవాడే ఇకపై ఈ లోకంలో లేకుండా చేస్తాను. చెప్పు మిత్రమా! ఆ రాక్షసుడు ఎక్కడ ఉంటాడు? ఎలా ఉంటాడు?" అని అన్నాడు.

**1601. సుగ్రీవుడు రామునికి ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "రామా! నిజం చెబుతున్నాను, ఆ రాక్షసుడు ఎవడో, ఎక్కడుంటాడో నాకు తెలియదు. అయినా నీ కోసం తెలుసుకుంటాను. ఈ విశ్వంలో వాడు ఎక్కడ ఉన్నదీ వెతికించి, పుత్ర మిత్ర పరివారంసహా వాణ్ణి హతమారుస్తాను. నీ భార్యను తెచ్చి నీకు అప్పగిస్తాను." అని అన్నాడు.

**1602. సుగ్రీవుడు రామునికి ఏవిధంగా ధైర్యం చెప్పాడు ?**

జ. "రామా! నువ్వు నా స్నేహితుడివి కాబట్టి చెబుతున్నాను. నువ్వు మరోలా అనుకోకూడదు. కష్టాలు, ఆస్తినష్టం, ప్రాణభయం కలిగినప్పుడు కూడా ధీరుడనే వాడు దుఃఖించడు. శోకించేవాడికి సుఖం ఉండదు రామా! పైగా తేజస్సు పోయి, ప్రాణాలు పోతున్నట్టుగా ఉంటాడు. బరువెక్కిన ఓడ సముద్రంలో మునిగిపోయినట్టుగా దుఃఖితుడు ధైర్యాన్ని కోల్పోయి మరణిస్తాడు. నన్ను చూడు! నేనూ నీలాగే రాజ్యాన్నీ, భార్యనీ కోల్పోయాను. కోతిని. జ్ఞానహీనుణ్ణి.అయినా ధైర్యాన్ని వదులుకోలేదు. దుఃఖించట్లేదు. చేతులు జోడించి నమస్కరిస్తున్నాను, దయచేసి ఇక మీదట కన్నీరు పెట్టుకోకయ్యా! నేను చూడలేను. నువ్వు రాముడివి. లోకాభిరాముడివి. ధైర్యానికీ, స్థయిర్యానికీ నువ్వు మారుపేరు. అది గుర్తుపెట్టుకో." అన్నాడు సుగ్రీవుడు.

**1603. రాముడు సుగ్రీవుడితో ఏమన్నాడు ?**

జ. "అవసరానికి ఆదుకున్నవాడే మిత్రుడు. అలాగే ఓదార్చేవాణ్ణే స్నేహితుడు అంటారు. నీ మాటలు నన్ను ఓదార్చాయి మిత్రమా! నన్ను సేదదీర్చాయి. హాయిగా ఉంది."సంతోషించాడు సుగ్రీవుడు."సీతను అపహరించిన రాక్షసుణ్ణి వెదికించే బాధ్యత నీదే మిత్రమా! వాడెక్కడున్నదీ తెలిస్తే చాలు, వాడి అంతు నేను చూస్తాను." అన్నాడు రాముడు.

**1604. రాముడు సుగ్రీవుడిని ఏమని అడిగాడు ?**

జ. ."ఇప్పుడు చెప్పు, నీకోసం నన్నేం చెయ్యమంటావు? ఏం చెయ్యమన్నా చేస్తాను, సందేహించకు, అడుగు." అన్నాడు రాముడు. సుగ్రీవుని భుజాలు పట్టుకుని కుదిపాడు.

**1605. సుగ్రీవుడు రామునికి ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "నా కోసం నువ్వేమైనా చేస్తావు రామా, నాకు ఆ సంగతి తెలుసు. నువ్వు నా మిత్రుడు అయిన వెంటనే నా రాజ్యం నాకు సంప్రాప్తిస్తుంది. నా భార్య నాదవుతుంది అనే నమ్మకం నాకు కలిగింది. అలాగే నన్ను నేను పొగుడుకుంటున్నానని నువ్వు అనుకోకపోతే... ముందు

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

ముందు నేనే నీకు తగిన మిత్రుణ్ణని నువ్వూ గుర్తిస్తావు. నువ్వు గుర్తించేలా నేను ప్రవర్తిస్తాను. నీకోసం ఏదైనా వదులుకుంటాను రామా! సుఖసంపదలూ, ఆఖ రికి ఈ శరీరం కూడా నీ కోసం వదులుకుంటాను." అన్నాడు సుగ్రీవుడు.

1606. సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?

జ. "నీకు చెప్పా కదా రామా!వాలి నా అన్న చాలా బలవంతుడు. నన్ను తిట్టాడు, అవమానించాడు, రాజ్యము నుండి వెళ్లగొట్టాడు, నేను నా భార్యను నా ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమించాను అటువంటి నాకు నా భార్యను దూరం చేశాడు. నా వాళ్లందరినీ చంపాడు, నన్ను చంపడానికి ఎంతోమందిని పంపించాడు నేను వాళ్లందరినీ చంపాను. అందుకే నిన్ను చూసినప్పుడు కూడా మిమ్మల్ని వాలి పంపించాడని నేను ముందుగా భయపడ్డాను." అని చెప్పాడు.

1607. సుగ్రీవుని మాటలు విన్న రాముడు ఏమనుకున్నాడు ?

జ. సుగ్రీవుడు ఇన్ని విషయాలు చెబుతున్నాడు కానీ తనకు తన అన్న వాలికి వైరం ఎందుకు వచ్చిందో ఇప్పటికీ చెప్పకుండా ఉన్నాడు. అడిగితే కానీ చెప్పేటట్టు లేడు అని అనుకున్నాడు.

1608. రాముడు సుగ్రీవుడిని ఏమని అడిగాడు ?

జ. "అసలు సంగతికి రా మిత్రమా! మీ అన్న వాలితో నీకు విరోధం ఎందుకు కలిగింది? నాకు వివరంగా చెప్పు." అడిగాడు రాముడు.

గమనిక:- ఇంక తప్పదు అన్నట్లుగా సుగ్రీవుడు తన గురించి, తన అన్న వాలి గురించి, వారి మధ్య ఏర్పడిన వైరము గురించి చెప్పడం ప్రారంభించాడు.

1609. కిష్కింద రాజ్యాన్ని పరిపాలిస్తున్నది ఎవరు ?

జ. ఋక్షరజస్సు /వృక్షరజుడు వానర రాజ్యాన్ని పరిపాలిస్తూ ఉండేవాడు.

1610. ఋక్షరజస్సు కుమారులు ఎవరు ?

జ. వాలి, సుగ్రీవుడు

1611. ఋక్షరజస్సు చనిపోయాక రాజు అయినది ఎవరు ?

జ. వాలి

1612. మయుని కుమారులు ఎవరు ?

జ. మాయావి, దుందుభి

1613. వాలికి ఎవరితో శత్రుత్వం ఏర్పడినది ?

జ. మాయావితో

1614. వాలికి మాయావితో శత్రుత్వం ఏర్పడడానికి గల కారణం ఏమిటి ?

జ. వీరిద్దరికీ ఒక స్త్రీ వలన వివాదం వచ్చింది. మాయావి ఒక స్త్రీని ప్రేమించాడు. ఆ స్త్రీ వాలిని ప్రేమించింది. వాలిని ఆస్త్రీ వరించడం వలన రాజమందిరానికి వెంట తెచ్చుకున్నాడు. దీంతో

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

మాయావికి కోపం వచ్చింది.

1615. మాయావి వాలిని ఏ సమయంలో యుద్ధానికి పిలిచాడు ?

జ. ఒకనాటి అర్ధ రాత్రి, అందరూ మంచి నిద్రలో ఉన్నప్పుడు, కిష్కింధా ద్వారం దగ్గర నిలిచి నిర్భయంగా గర్జించాడు. యుద్ధానికి రమ్మన్నాడు. వాలి మాయావితో యుద్ధానికి సన్నద్ధం అయ్యాడు.

1616. వాలిని యుద్ధం వద్దని వారించినది ఎవరు ?

జ. రాత్రివేళ రాక్షసులతో యుద్ధం తగదనీ, పొద్దున పోదామనీ సుగ్రీవుడు అన్నాడు వినలేదు వాలి. సుగ్రీవుడు అంతఃపురకాంతలూ ఎంత చెప్పినా ఫలితం లేకపోయింది.

1617. మాయావితో యుద్ధం చేయడానికి వెళుతున్న వాలికి తోడుగా వెళ్ళింది ఎవరు ?

జ. సుగ్రీవుడు

1618. యుద్ధం ప్రారంభం కాకముందే మాయావి ఎందుకు పారిపోయాడు ?

జ. వాలి, సుగ్రీవుడు ఇద్దరూ రావడంతో మాయావి పారిపోయాడు.

1619. వానర సోదరులను చూసి మాయావి ఎక్కడికి పారిపోయాడు ?

జ. అందీ అందనట్టుగా ఉన్న మాయావిని అందుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో వానరుల నుండి తప్పించుకుని ఆ రాక్షసుడు, లతలూ, తీగలూ దట్టంగా అల్లు కుని ఉన్న ఓ గుహలోనికి పారిపోయాడు.

అక్కడికి వెళ్ళి వాలి, సుగ్రీవుడు నిలబడ్డారు.

1620. వాలి సుగ్రీవునితో ఏమన్నాడు ?

జ. ' సుగ్రీవా! నువ్వు ఈ బిల ద్వారం ద గ్గర కాపలాగా ఉండు, నేను ఇందులోకి వెళ్ళి ఆ రాక్షసుడిని సంహరించి వస్తాను. నువ్వు నా తమ్ముడివి, చిన్నవాడివి నా పాదముల మీద ఒట్టు పెట్టి చెబుతున్నాను, నువ్వు ఇక్కడే ఉండు ' అని చెప్పి వాలి గుహ లోపలికి వెళ్ళాడు.

1621. సుగ్రీవుడు గృహ బయట ఎన్ని సంవత్సరాలు వేచి ఉన్నాడు ?

జ. దాదాపు ఒక సంవత్సరం వేచి ఉన్నాడు.

1622. గుహలో నుంచి సుగ్రీవునికి ఏమి వినిపించింది ?

జ. ఒకనాడు గుహలోనుండి భయంకరమైన ధ్వనులూ, మూలుగులూ వినిపించాయి.

1623. ధ్వనులు విని సుగ్రీవుడు ఏమనుకున్నాడు ?

జ. ఏమైంది? అన్నకేమీ కాలేదు కదా? అనుకుంటూ సుగ్రీవుడు గుహలోనికి ప్రవేశించాడు.

1624. గుహ లోపలికి వెళ్ళగానే సుగ్రీవునికి ఏమి కనిపించింది ?

జ. రక్తం వరదలా ప్రవహిస్తూ రావడాన్ని చూశాడు.

1625. రక్తం వరదలా రావడాన్ని చూసి సుగ్రీవుడు ఏమనుకున్నాడు ?

జ. వాలి ఆ రాక్షసుని చేతిలో చనిపోయినట్టు నిర్ధారణ చేసుకున్నాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1626. రాక్షసుడు బయటికి రాకుండా ఉండడానికి సుగ్రీవుడు ఏమి చేశాడు ?
జ. కిష్కింధపై రాక్షసుడు దాడి చేయకుండా ఉండేందుకు గుహ ద్వారాన్ని పెద్ద బండతో మూసేశాడు.

1627. సుగ్రీవుడు కిష్కింధకు ఏవిధంగా రాజయ్యాడు ?
జ. సుగ్రీవుడు వాలి మరణించాడనే సంగతి రాజ్యంలో ఎవరికీ చెప్పలేదు. బాధపడుతూ కూర్చున్నాడు. మంత్రులూ, పెద్దలూ జరిగింది ఊహించారు. రాజకీయానికి భయపడ్డారు. సుగ్రీవుడు ఎంత చెప్పినా వినలేదు. సుగ్రీవునికి పట్టాభిషేకం చేశారు. తప్పనిసరై, సుగ్రీవుడు రాజ్యాన్ని పాలించసాగాడు.

1628. వాలి కిష్కింధా రాజ్యానికి ఎప్పుడు వచ్చాడు ?
జ. సుగ్రీవుడికి పట్టాభిషేకం జరిగిన తర్వాత ఒకరోజు వాలి ఆ రాక్షసుని సంహరించి రాజ్యానికి తిరిగి వచ్చాడు.

1629. రాజ్యానికి వచ్చిన వాలితో సుగ్రీవుడు ఏమన్నాడు ?
జ. 'అన్నా! నీ రాక ఆనందదాయకం. నీకు ఇదే నా స్వాగతం.' అన్నాను. అయినా మాట్లాడలేదు వాలి. బాగా కోపంగా ఉన్నాడని గ్రహించాను.

1630. వాలికి సుగ్రీవునిపై ఎందుకు కోపం కలిగింది ?
జ. తనను మోసం చేసి గుహ నుంచి బయటకు రానీయకుండా బండరాయి అడ్డుపెట్టి వచ్చి రాజ్యాన్ని పరిపాలించడం వలన వాలి సుగ్రీవునిపై కోపం తెచ్చుకున్నాడు.

1631. సుగ్రీవుడు జరిగిన విషయాన్ని వాలికి ఏమని వివరించాడు ?
జ. 'నీ కోసం గుహద్వారం దగ్గర ఏడాదికాలం చూశానన్నా! ఒకరోజు పెద్దపెద్ద ధ్వనులూ, మూల్గులూ వినవస్తే లోనికి వచ్చి చూశాను. వరదగా రక్తం ప్రవహిస్తూ కనిపించింది. నువ్వు మరణించావనుకున్నాను. మాయావి గెలిచాడనుకున్నాను. వాడు కిష్కింధపై దాడి చేయకుండా గుహకి పెద్ద బండఅడ్డంగా పెట్టాను.' అన్నాను. ఆ మాటకి నడుస్తున్నవాడల్లా ఓ క్షణం ఆగాడు వాలి. పెద్దగా నిట్టూర్చాడు. నిట్టూర్చి మళ్ళీ నడకందుకున్నాడు. 'ఏడుస్తూ నగరానికి చేరుకున్నాను. నీ గురించి నేనెవరికీ ఏదీ చెప్పలేదన్నయ్యా! వాళ్ళంతట వాళ్ళే ఓ నిర్ణయానికి వచ్చారు. రాజ్యం అరాజకం కాకూడదనుకున్నారు. నాకు పట్టాభిషేకం చేశారు." అని అన్నాడు.

1632. వాలిని చూసి సుగ్రీవుడు ఎందుకు భయపడ్డాడు ?
జ. జరిగిన విషయం సుగ్రీవుడు వాలికి వరించగానే అప్పుడు ఎర్రగా సుగ్రీవుడిని చూశాడు వాలి. ఆ చూపులకే సుగ్రీవుడు తాను దహించుకుపోతాననుకున్నాడు, భయపడ్డాడు.

1633. సుగ్రీవుడు వాలిని ఏమని వేడుకున్నాడు ?
జ. 'నీకు ఏ రకంగానూ నేను ద్రోహం తలపెట్టలేదన్నయ్యా! నీ రాజ్యం నాకు అక్కరలేదు.

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

జరిగిందిది. ఇందులో ఒక్కమాట కూడా అబద్ధం లేదు. చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. తప్పుంటే నన్ను క్షమించు. నీ రాజ్యం నువ్వు తీసుకో! పాలించుకో! నేను ఎప్పటిలాగే యువరాజునై నీ కాళ్ళ దగ్గర పడి ఉంటాను. నీ తెల్లగొడుగు పట్టుకుంటాను. దయచేసి పెద్దమనసుతో ఆలోచించు అన్నాను' అనేక విధాల వేడుకున్నాడు.

**1634. వాలి సుగ్రీవుని ఏమని నిందించాడు ?**

జ. ' ఛి ఛి, పరమ దుష్టుడా నేను లేని సమయం చూసి నువ్వు పట్టాభిషేకం చేసుకున్నావు. నువ్వు పరమ దుర్మార్గుడివి ' అన్నాడు.

**1635. సుగ్రీవుని మాటలు విని వాలి ఏమి చేశాడు ?**

జ. సుగ్రీవుని మాటలు వినలేదు వాలి. సుగ్రీవున్ని నానా మాటలూ అన్నాడు. సుగ్రీవుని మంత్రులను చెరలో పెట్టాడు. ఆ తర్వాత వాలి, తన మంత్రులూ, ముఖ్యులతో సభ జరిపి, అందరి ముందూ సుగ్రీవుని నేరస్థుణ్ణి చేశాడు.

**1636. వాలి సభను తీర్చి సభలో ఏమని ప్రసంగించాడు ?**

జ. 'మాయావి నన్ను యుద్ధానికి పిలవడం, నేను వాణ్ణి వెంటాడడం, వద్దన్నా వినక ఈ నీచుడు సుగ్రీవుడు నా వెంటపడడం మీ అందరికీ తెలిసిందే! పరుగు పరుగున వెళ్ళి, ఆ మాయావి ఓ గుహలోకి దూరాడు. వాణ్ణి వెంటాడుతూ నేనూ అందులోకి దూరాను. వెళ్తూ ఈ దుర్మార్గుణ్ణి, సుగ్రీవుణ్ణి గుహద్వారం దగ్గర వేచి ఉండమన్నాను. అలాగేనన్నాడు. నేను గుహ లోలోపలికి వెళ్ళి వెదికి వెదికి మాయావినీ, వాడి బంధు మిత్ర పరివారాన్నీ హతమార్చాను. వెను తిరిగాను. గుహద్వారం దగ్గరకు వస్తే, ఆ ద్వారం పెద్ద బండతో మూసి ఉంది. బయటికి వచ్చే దారిలేదు. 'సుగ్రీవా! సుగ్రీవా' అని పిలిచి పిలిచి అలసిపోయాను. ఆకలి, అలసట, చిరాకు, కోపం... పిచ్చెక్కిపోయాను. ఆఖరికి ఎలాగైతేనేం అడ్డంగా పెట్టిన బండను తొలగించుకుని బయటపడ్డాను.' అన్నాడు వాలి. అంతా తనపై జాలి చెందేలా ప్రసంగించాడు.

**1637. సుగ్రీవునిపై కోపంతో వాలి ఏమి చేశాడు ?**

జ. వాలి సుగ్రీవుని కట్టుబట్టలతో రాజ్యం నుండి తరిమివేసి సుగ్రీవుని భార్య అయిన రుమని తన దగ్గరే ఉంచుకున్నాడు.

గమనిక:-వాలి తనని రాజ్యం నుంచి ఎలా వెళ్లగొట్టినది రామునికి వివరంగా చెప్పాడు సుగ్రీవుడు.

**1638. సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! నా రాజ్యాన్నీ, నా భార్యనీ హరించడమే కాకుండా, నన్ను కట్టుబట్టలతో రాజ్యం నుంచి వెళ్ళగొట్టాడు. అది చాలదన్నట్టు నన్ను వెంటతరిమాడు. ప్రాణభయంతో పరుగుదీశాను. నేను చూడని ప్రదేశం లేదు. నేను తిరగని దేశం లేదు. ఆఖరికి ఈ ఋష్యమూకానికి చేరుకున్నాను. ఇక్కడికి వాలి రాలేడు." అని అన్నాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1639. రాముడు సుగ్రీవునితో ఏమన్నాడు ?

జ. "మిత్రమా! సుగ్రీవా! వాలిని చంపడానికి తగిన కారణం దొరికింది. నా బాణములతో వారిని చంపుతాను. వాలి నా కంట పడ్డది అంతవరకే జీవించి ఉంటాడు. నిన్ను మరలా కిష్కింధకు రాజైన చేస్తాను. నీ భార్య నిన్ను చేరుకుంటుంది. నా మాట నమ్ము." అని అన్నాడు.

1640. సుగ్రీవుడు వాలిని గురించి రామునితో ఏమన్నాడు ?

జ. "రామా! నువ్వు వాలిని చంపగలవు. బలవంతుడివే! అయినా వాలి బలాబలాలు నీకు తెలియ జెప్పడం నా విధి. కాబట్టి చెబుతున్నాను, విను. వాలి ఎంతటి మహావృక్షాన్నయినా చేతుల్తో చెరుకును విరిచినట్టుగా విరిచి పారేస్తాడు. కొండల్ని బంతుల్లా ఎగరేస్తూ ఆడుకుంటాడు. ప్రతిరోజూ సంధ్యోపాసనకు సూర్యోదయానికి ముందే లేచి, ఆకాశమార్గాన ప్రయాణించి, తూర్పుసముద్రంలో స్నానం చేస్తాడు. దక్షిణసముద్రంలో ఆచమనం చేస్తాడు. పడమటి సముద్రంలో సూర్యునికి అర్ఘ్యం ఇచ్చి, ఉత్తరసముద్రంలో జపం చేసి, సంధ్య వార్చడం ముగిస్తాడు. ఇన్ని సముద్రాలు తిరిగినా ఇంత కూడా అలసిపోడు. చెమటన్నదే పట్టకుండా కిష్కింధకు చేరే శౌర్యం అతనిది." అని వారి యొక్క శక్తి సామర్థ్యాలను గురించి రాముడితో చెప్పాడు.

1641. వాలి సంధ్యావందనం చేశాక ఏమి చేసేవాడు ?

జ. వాలి సంధ్యావందనం చేశాక ఇంటికి వెళ్ళి కొన్ని పాలు తాగి మళ్ళీ ఈ అరణ్యానికి వస్తాడు. ఇక్కడ ఉన్న ఈ పర్వత శిఖరాలని ఊపి విరగ్గొడతాడు. అప్పుడు వాటిని గాలిలోకి విసిరి బంతులు పట్టుకున్నట్టు పట్టుకుంటాడు

1642. దుందుభి అనే రాక్షసుడు యుద్ధానికి ఎవరిని ఆహ్వానించాడు ?

జ. సముద్రుడుని

1643. సముద్రుడు దుందుభితో ఏమన్నాడు ?

జ. నీతో నాకు యుద్ధం ఏమిటి, నీ బలం ఎక్కడ నా బలం ఎక్కడ. నేను నీతో యుద్ధ చెయ్యలేను అని సముద్రుడు అన్నాడు.

1644. దుందుభి సముద్రునితో ఏమన్నాడు ?

జ. "నువ్వు నాతో యుద్ధం చెయ్యలేనంటె నేను నిన్ను వదలను, నాతో యుద్ధం చెయ్యగలిగిన వాడిని నాకు చూపించు " అన్నాడు.

1645. సముద్రుడు దుందుభికి ఏమని సమాధానం ఇచ్చాడు ?

జ. నీతో పోరాడగల వీరుడు పర్వతరాజు హిమవంతుడొక్కడే! వెళ్ళి అతనితో యుద్ధం చెయ్యి.' అన్నాడు.

1646. హిమవంతుడు ఎవరు ?

జ. పరమశివుని మామగారు



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1647. దుందుభి హిమవంతుడుని ఏవిధంగా యుద్ధానికి పిలిచాడు ?**

జ. హిమవంతుని శిఖరాలను కొమ్ములతో కుమ్మసాగాడు. బాధను భరించలేకపోయాడు పర్వతరాజు. మానవరూపాన్ని ధరించి, దుందుభి ముందు నిలిచాడు.

**1648. హిమవంతుడు దుందుభితో ఏమన్నాడు ?**

జ. 'దుందుభీ! మహర్షుల మాటలతోనూ, గోష్ఠులతోనూ పొద్దుపుచ్చే నేను, నీతో యుద్ధానికి తగను. పైగా నేను యుద్ధానికి సిద్ధంగా లేను." అని అన్నాడు.

**1649. యుద్ధం చేయలేను అని చెప్పిన హిమవంతుని దుందుభి ఏమన్నాడు ?**

జ. నువ్వు కూడా ఇలాగంటే ఎలా. సముద్రుడు కూడా నీలాగే యుద్ధం చెయ్యనన్నాడు. పోనీ నాతో యుద్ధం చేసేవాడి పేరు చెప్పు ' అన్నాడు.

**1650. హిమవంతుడు దుందుభిని ఎవరితో యుద్ధం చేయమన్నాడు ?**

జ. నువ్వు వాలితో యుద్ధం చెయ్యడమే సబబు' అన్నాడు పర్వతరాజు.

**1651. దుందుభి వాలి గురించి ఏమని అడిగాడు ?**

జ. 'వాలి ఎవరు? ఎక్కడ ఉంటాడు?' అడిగాడు దుందుభి.'వాలి ఇంద్రుని కుమారుడు. అతను దక్షిణదిక్కున కిష్కింధను పాలిస్తున్నాడు.' చెప్పాడు పర్వత రాజు. అతని మాట పూర్తికానేలేదు, కిష్కింధకు పరుగుదీశాడు దుందుభి.

**1652. వాలితో యుద్ధానికి దుందుభి ఏ రూపాన్ని ధరించాడు ?**

జ. దున్నపోతు రూపం ధరించాడు.

**1653. దుందుభి వాలిని యుద్ధానికి ఏవిధంగా ఆహ్వానించాడు ?**

జ. దుందుభి రాత్రివేళకు చేరుకున్నాడక్కడికి. కొమ్ములతో నగరద్వారాన్నీ, దానికి దగ్గరగా ఉన్న చెట్లనూ కూల్చి, వేశాడు. కూలిన చెట్లనూ, ద్వారశకలాలనూ నగరం మీదికి విసిరి వేస్తూ, వాలిని ద్వంద్వయుద్ధానికి రమ్మని కేకలేశాడు.

**1654. వాలి దుందుభిని చూసి ఏమన్నాడు ?**

జ. 'ఓరీ మూర్ఖా! వేళగాని వేళ వచ్చి ఏమిటీ గోల? బతకాలని లేదా? ఇక్కడి నుండి పారిపోయి నీ ప్రాణాలు దక్కించుకో!" అని అన్నాడు.

**1655. దుందుబి వాలికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. 'యుద్ధార్తునికి వేళాపాళా ఉండవు వాలి. నువ్వు చాలా బలశాలివటగదా, నీతో యుద్ధం చేద్దామని వచ్చాను. అంతఃపురకాంతల ముందు ప్రగల్భాలనవసరం. నువ్వు వీరుడివైతే రా! నాతో యుద్ధం చెయ్యి. నన్ను ఎదిరించు.' అన్నాడు దుందుభి.

**1656. వాలిని దుందుభి ఏవిధంగా అవమానించాడు ?**

జ. 'సురసేవనం వల్ల మత్తుగా ఉందా? యుద్ధం చెయ్యలేనంటావా? అయితే రేపు పొద్దున రా! అంతవరకూ ఇక్కడే నీ కోసం వేచి ఉంటాను. నా మాట విని, నీ కాంతలతో నువ్వు

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

ఈ రాత్రి అంతఃపురానికి వెళ్ళిపో! కాంతలతో సుఖించి, నిద్రించు. తెల్లారగానే లే! హితులకీ, మిత్రులకీ తృప్తిగా దానాలు చెయ్యి. యోగ్యుణ్ణి చూసుకో! పట్టాభిషేకం చేసి, అతనికి నీ రాజ్యాన్ని అప్పగించు. అలాగే అందరికీ వీడ్కోలు చెప్పి, చావుకి సిద్ధమై నాతో యుద్ధానికి రా' అన్నాడు దుందుభి.

**1657. దుందుభి మాటలకు వాలి ఏమన్నాడు ?**

జ. "నేను మద్యం మత్తులో లేను. యుద్ధం చేసే ముందు మద్యం సేవించడం ఆచారం. అదే నేను చేశాను. నాతో యుద్ధానికి రా!" అని దుందుభిని పిలిచాడు.

**1658. దుందుభితో యుద్ధానికి వాలి ఏమి ధరించాడు ?**

జ. తన తండ్రి దేవేంద్రుడు ఇచ్చిన ఇంద్రమాలను మెడలో వేసుకున్నాడు.

**1659. వాలికి దుందుభికి మధ్య యుద్ధం ఎలా జరిగింది ?**

జ. దుందుభిని రమ్మని కవ్వించాడు. వచ్చిన దుందుభి రెండు కొమ్ములనూ రెండు చేతులా పట్టుకున్నాడు వాలి. ఎత్తి గాలిలో గిరగిరా తిప్పాడు. ఎంతలా తిప్పాడంటే అంత దున్నపోతూ ఎవరికీ కనిపించకుండా పోయింది. తిప్పి తిప్పి, నేలపై ఒక్క మోదు మోదాడు. కళ్ళంటా, చెవులంటా, నోటంటా రక్తం కక్కుకుంటూ లేచి నిల్చున్నాడు దుందుభి. రక్తాన్ని ఉమిసి, తలెగరేసి, వాలిని ఎది రించాడు. ఒకరినొకరు కుమ్ముకున్నారు. ఒకరినొకరు పొడుచుకున్నారు. యుద్ధంలో వాలి శక్తి అంతకంతకూ పెరుగుతూ వస్తోంటే, దుందుభి అంతకంతకూ అలసిపోసాగాడు. అలసి అలసి, వాలి పిడిగుద్దులకు తట్టుకోలేక ఆఖరికి చనిపోయాడు దుందుభి. చనిపోయిన దుందుభిని కాలితో అటు తిప్పి, ఇటు తిప్పి చూశాడు వాలి. తర్వాత కాలితో ఎగరేసి, గాలిలోకి లేచిన ఆ మృతదేహాన్ని చేతుల్తో అందుకున్నాడు. ఎత్తి యోజన దూరానికి విసిరి పారేశాడు." అన్నాడు సుగ్రీవుడు.

**1660. సుగ్రీవుని మాటలు వింటున్న రాముడు ఏమన్నాడు ?**

జ. "యోజనదూరానికి విసిరేశాడంటే... వాలి సామాన్యుడు కాదు." కళ్ళు పెద్దవి చేసి మరీ మెచ్చుకున్నాడు రాముడు. "తర్వాత ఏమైంది?" అడిగాడు.

**1661. వాలి విసిరిన దుందుభి శరీరం ఎక్కడ పడింది ?**

జ. వాలి విసిరిన దుందుభి శరీరం యోజన దూరం ఎగురుకుంటూ వెళ్ళి మతంగ మహర్షి ఆశ్రమం దగ్గర పడింది.

**1662. దుందుభి శరీరాన్ని చూసి మతంగముని ఎందుకు కోపగించుకున్నాడు ?**

జ. దుందుభి కళేబరం వచ్చి మతంగ మహర్షి ఆశ్రమంలో పడింది. అక్కడి చెట్లనూ, మొక్కలనూ నుగ్గు నుగ్గు చేసింది. ఆశ్రమాన్ని మైల పరిచింది. ఆశ్రమంలోని ప్రతి మొక్కా, మోడూ తన కన్నబిడ్డలనుకునే మహర్షికి, అవి నుగ్గు నుగ్గు అయి కనిపించేసరికి చెప్పలేనంత కోపం వచ్చింది.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1663. దుందుభి శరీరాన్ని చూసి మతంగముని ఏమని శపించాడు ?
జ. "ఎవడురా ఒళ్ళు కొవ్వెక్కి దుందుభి కళేబరాన్ని ఇటు విసిరినవాడు, ఈ శరీరాన్ని విసిరిన దౌర్భాగ్యుడు ఇక్కడికి వస్తే వాడి తల వెయ్యి వ్రక్కలయ్యి మరణిస్తాడు ' అని చెప్పి, ' ఇక్కడ మీరందరూ మీ ఇష్టం వచ్చినట్టు తిరుగుతున్నారు. వాలికి సంబంధించినవాడు ఎవడైనా సరే ఇక్కడి చెట్లని పాడుచేస్తూ తిరిగితే, రేపటి తరువాత వాళ్ళు మరణిస్తారని శపిస్తాను. నేను శపించే లోపల మీ అంతట మీరు ఇక్కడి నుండి వెళ్ళిపొండి." అన్నాడు.

1664. మతంగముని శాపము తరువాత వాలి దగ్గరికి వెళ్ళినది ఎవరు ?
జ. వానరములు

1665. వాలి వానరములతో ఏమన్నాడు ?
జ. "మీరంతా ఇక్కడికి ఎందుకు వచ్చారు ? మీకు అంతా క్షేమమే కదా!" అని అడిగాడు.

1666. వానరములు వాలికి ఏమి చెప్పారు ?
జ. " మతంగ ముని శాపం గురించి వాలికి వివరించారు. వాలి మతంగ మహర్షి కాళ్ళమీద పడి శాపాన్ని వెనక్కి తీసుకోమనగా మహర్షి కరుణించలేదు." అని సుగ్రీవుడు రామలక్ష్మణులతో చెబుతున్నాడు.

1667. రామలక్ష్మణులను సుగ్రీవుడు ఎక్కడికి తీసుకు వెళ్ళాడు ?
జ. దుందుభి శరీరం పడి ఉన్న స్థలమునకు తీసుకువెళ్ళాడు.

1668. దుందుభి శరీరము ప్రస్తుతం ఎలా ఉంది ?
జ. దుందుభి శరీర అస్తిపంజరం ఇప్పుడు ఒక పెద్ద పర్వతంలా మారిపోయింది.

1669. వాలి పరాక్రమము గురించి సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?
జ. "రామా! నేను ఇలా అంటున్నానని ఏమి అనుకోవద్దు. మా వాలి పౌరుష పరాక్రమాలు అంటె ఏమిటో విన్నావు కదా. ఇది విన్న తరువాత కూడా నువ్వు వాలిని చంపగలను అని అనుకుంటున్నావా? చంపగలిగే ధైర్యం ఉందా? వాలి ఎన్నడూ ఎవరి చేత ఓడింపబడినవాడు కాదు, జీవితంలో ఓటమి అన్నది తెలీదు వాలికి. వాలి పేరు చెబితేనే పారిపోతారు." అని అన్నాడు.

1670. వాలితో యుద్ధము చేసిన గంధర్వుడు ఎవరు ?
జ. గోలభుడు

1671. వాలికి గోలభునికి మధ్య యుద్ధం ఎన్ని సంవత్సరాలు జరిగింది ?
జ. 15 సంవత్సరాలు రాత్రి-పగలు గోలభుడు అనే గంధర్వుడితో యుద్ధం చేసి ఆయనకి సంహరించాడు.

1672. దుందుభి శరీరము పక్కన ఉన్న వృక్షములు ఏవి ?
జ. సాల వృక్షములు

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1673. సాల వృక్షముల చూపించి సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?**

జ. 'రామా! సరదా పుట్టినప్పుడు వాలి ఈ చెట్లను ఒకొక్కదాన్నీ పట్టుకుని గట్టిగా ఊపి, చిన్న చిగురుటాకు కూడా చెట్టుకు లేకుండా చేస్తాడు. " అని చెప్పాడు.

**1674. సుగ్రీవుని మాటలు విని నవ్వినది ఎవరు ?**

జ. లక్ష్మణుడు

**1675. లక్ష్మణుడు సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "మిత్రమా! నీవు చెప్పావు సరే ఇప్పుడు రాముడు ఏమి చేస్తే వాలిని రాముడు చంపగలడు అని నమ్ముతావు." అని అడిగాడు.

**1676. సుగ్రీవుడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. మా వాలి ఈ ఏడు చెట్లని కుదిపెయ్యగలడు. రాముడు పోని అంత చెయ్యక్కరలేదు, బాణం పెట్టి ఒక సాల వృక్షాన్ని కొడితే నేను నమ్ముతాను. ఆనాడు దుందుభి యొక్క శరీరాన్ని మా అన్నయ్య విసిరేస్తే అది యోజనం దూరం వెళ్ళి పడింది. రాముడిని ఈ అస్థిపంజరాన్ని తన కాలితో తన్నమనండి, 200 ధనుస్సుల దూరం కాని రాముడు తంతే నేను నమ్ముతాను " అని లక్ష్మణుడితో అన్నాడు.

**1677. రాముడు సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. రాముడు " సరేనయ్యా అలాగే చేస్తాను. నీకు నమ్మకం కలిగించడం కోసం నువ్వు చెప్పిన పని తప్పకుండా చేస్తాను " అన్నాడు.

**1678. రాముడు దుందుభి శరీరాన్ని ఎంత దూరం వరకు తన్నాడు ?**

జ. సుగ్రీవుడు చెప్పినట్టుగా రాముడు ఆ దుందుభి కళేబరాన్ని తన బొటను వేలితో తంతే అది 10 యోజనాల దూరం వెళ్ళి పడింది.

**1679. రాముని చూసి సుగ్రీవుడు ఏమనుకున్నాడు ?**

జ. సుగ్రీవుడు సంతోషంగా కనిపించలేదతనికి. ఉత్త కంకాళాన్ని పది యోజనాల దూరంలో పడవేయడంలో ప్రతాపం లేదనిపించింది సుగ్రీవునికి. రక్తమాంసాలతో ఉన్న మృతదేహాన్ని వాలి యోజన దూరానికి విసిరేశాడు. పైగా ద్వంద్వయుద్ధంలో అలసిపోయి ఉన్నాడప్పుడు. ఆ రకంగా చూస్తే రాముడి కంటే వాలే గొప్పవాడనిపించింది. రాముడి కళ్ళల్లోకి సూటిగా చూడలేకపోయాడు సుగ్రీవుడు.

**1680. సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! ఈ సాలవృక్షాల్లో ఏ ఒక్కదాన్ని అయినా నీ బాణంతో ఒకే ఒక దెబ్బకు కూల్చగలిగితే... నువ్వు వాలికంటే బలవంతుడవని నేను నమ్ముతాను. ఇలా అడగడం తప్పు అయితే నన్ను క్షమించు. " అని అన్నాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1681. రాముడు సాల వృక్షములను ఏవిధంగా పడగొట్టాడు ?**

జ. రాముడు. కోదండాన్ని ముందుకు తీసుకున్నాడు. దానికి బలమైన శరాన్ని సంధించాడు. అల్లెతాటిని చెవి కొన వరకూ లాగాడు. ఎదురుగా ఉన్న సాలవృక్షాన్ని గురిచూశాడు. బాణాన్ని వదిలాడు. దూసుకు పోయిన ఆ బాణం రాముడు గురి చూసిన వృక్షాన్నే కాదు, దాని వెనుక ఉన్న మరి ఆరు వృక్షాలను నేల కూల్చింది. నేల కూల్చి అదే వేగంతో భూమిలోనికి ప్రవేశించింది. బయటికి వచ్చింది. వచ్చి, రాముని చుట్టూ మూడుసార్లు ప్రదక్షిణ చేసి, తర్వాత అతని అమ్ములపొదిని ఆశ్రయించింది. యథాస్థానంలో నిలిచింది.

**1682. సాల వృక్షములు కూలిన తరువాత సుగ్రీవుడు ఏమి చేశాడు ?**

జ. సాల వృక్షాలు కూలే దృశ్యాన్ని హనుమాదులంతా చూసి ఆశ్చర్యపోయారు. సుగ్రీవుడైతే రాముని పాదాలపై పడి, పొంగిపోయాడు.

**1683. సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?**

జ. ." రామ! నీ బాణానికి ఉన్న వేగం ఇంద్రుడి బాణానికి కూడా లేదు. నీవు ఇంద్రుడిని కూడా చంపగల సమర్థుడవు. మహా పరాక్రమశాలీ! రామా! నీ అద్భుతశౌర్యాన్ని శంకించిన నా అజ్ఞానాన్ని మన్నించు. ఒకే బాణంతో ఏడు సాలవృక్షాల్ని ఏకకాలంలో కూల్చిన నీ ముందు దేవ దానవగణాలన్నీ దిగదుడుపే! ఇక వాలి ఏ మాత్రం? ఆలసించకు! వెంటనే ఆ దుర్మార్గుణ్ణి వధించు. నీకు వేనవేల నమస్కారాలు." అన్నాడు సుగ్రీవుడు.

**1684. సుగ్రీవుని మాటలు విని రాముడు ఏమన్నాడు ?**

జ. "నీదే ఆలస్యం మిత్రమా! నీవు ముందు కిష్కింధకి చేరుకొని వాలిని యుద్ధానికి రమ్మని పిలువు, వాలితో యుద్ధము చెయ్యి. నేను చెట్టు చాటున ఉండి నా బాణములతో వాలిని చంపుతాను." అని అన్నాడు.

**1685. సుగ్రీవుని వెనుక ఎవరెవరు వెళుతున్నారు ?**

జ. రామలక్ష్మణులు, హనుమంతుడు, నలుడు, నీలుడు మొదలైనవారు వెళుతున్నారు. గమనిక:-సుగ్రీవుడు పెద్దగా గొంతెత్తి వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు. అతని కోసం నిరీక్షిస్తూ సింహనాదాలు చేశాడు. సుగ్రీవుడు సింహనాదాలు చేస్తోంటే రామ లక్ష్మణులూ, హనుమాదులంతా చెట్లచాటుకు తప్పు కున్నారు. చాటుగా ఉండి, చూడసాగారు.

**1686. సుగ్రీవుని చూసి వాలి ఏమన్నాడు ?**

జ. సుగ్రీవుడు ఇంత ధైర్యంగా పిలిచేసరికి వాలి ఆశ్చర్యంతో బయటకి వచ్చి " ఏరా బుద్ధిహీనుడా మళ్ళీ వచ్చావు, నా ప్రతాపం ఏమిటో చూద్దువు కాని, రా " అన్నాడు.

**1687. వాలి, సుగ్రీవుడు ఏవిధంగా యుద్ధం చేసుకుంటున్నారు ?**

జ. ఒకరికి ఒకరు తీసిపోనట్టుగా ఉన్నారు. పెనవేసుకుని, పిడుగుల్లాంటి గుద్దులతో ప్రహరించుకోసాగారిద్దరూ. పిడికిళ్ళతో పొడుచుకోసాగారు. గుండెల మీదా, వీపు మీదా

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

బలంగా తన్నుకుంటూ ద్వంద్వయుద్ధం చేయసాగారు.

**1688. యుద్ధము మధ్యలో సుగ్రీవుడు ఏమనుకున్నాడు ?**

జ. రాముడు ఇంకా బాణం వేయలేదు ఎందుకు అని అనుకున్నాడు.

**1689. రాముడు వాలిపై బాణం ఎందుకు వేయలేక పోయాడు ?**

జ. రాముడు, వింటిని ఎక్కు పెట్టాడు. బాణాన్ని గురి పెట్టేందుకు చూశాడు. చూస్తే రూపంలోనూ, వయసులోనూ, బలంలోనూ, పౌరుషంలోనూ సమానంగా ఉండి, అశ్వినీదేవతల్లా కనబడుతున్న వాలిసుగ్రీవుల్లో వాలి ఎవరో తెలియరాలేదు రాముడికి.

**1690. వాలి చేతిలో దెబ్బలు తిన్న సుగ్రీవుడు ఏమనుకున్నాడు ?**

జ. రామబాణం కోసం చూసి చూసి అలసిపోయాడు సుగ్రీవుడు. వాలి చేతిలో తీవ్రంగా గాయాలపాలయ్యాడు. నెత్తురుతో తడిసిపోయాడు. ఇక తనవల్ల కాదు. వాలితో యుద్ధం చేస్తూ ఇక నిలబడలేడు. నిలబడితే ప్రాణాలు పోవడం ఖాయం అనుకున్నాడు సుగ్రీవుడు.

**1691. వాలి నుంచి తప్పించుకుని సుగ్రీవుడు ఎక్కడికి పారిపోయాడు ?**

జ. ఋష్యమూక పర్వతం మీదకు పారిపోయాడు.

**1692. ఋష్యమూక పర్వతం మీద ఉన్న సుగ్రీవుని చూసి వాలి ఏమన్నాడు ?**

జ. "పిరికిపందా! మహర్షిశాపాన్ని అడ్డంపెట్టుకుని బతికిపోతున్నావు. లేకపోతేనా..." అన్నాడు వాలి. వెను తిరిగి వెళ్ళిపోయాడక్కణ్ణుంచి.

గమనిక:-కాసేపటికి హనుమాదులసహా రామలక్ష్మణులు సుగ్రీవుణ్ణి సమీపించారు. గాయాలను చూసుకుంటూ, కారుతున్న నెత్తురుని తుడుచుకుంటూ విలపిస్తున్న సుగ్రీవుణ్ణి చూశాడు రాముడు. జాలి చెందాడు.

**1693. రాముడు సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "మిత్రమా" అని పలకరించాడు.వంచిన తల ఎత్తలేదు సుగ్రీవుడు. రాముణ్ణి చూడలేదు.

**1694. సుగ్రీవుడు రాముడిని ఏమని ప్రశ్నించాడు ?**

జ. " ఏమయ్యా! నేను నిన్ను వాలిని చంపు, అని అడిగాన. నువ్వు వాలిని చంపుతాను అని ప్రతిజ్ఞ చేస్తేనే కదా నేను యుద్ధానికి వెళ్ళాను. నేను వాలిని చంపను అని నువ్వు ఒకమాట చెబితే నేను వెళతాన. ఎందుకు కొట్టించావయ్య నన్ను ఇలాగ " అని రాముడిని ప్రశ్నించాడు.

**1695. రాముడు సుగ్రీవునికి ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "నేనెందుకు బాణాన్ని ప్రయోగించలేదో, వాలిని ఎందుకు హతమార్చలేదో చెబుతాను విను. బాణాన్ని సంధించి, గురిపెడదామనుకున్నంతలో... నువ్వూ వాలీ... మీ ఇద్దరూ నాకు ఒకేలా కనిపించారు. రూపంలోనూ, వయసులోనూ, ఎత్తులోనూ, కంఠధ్వనుల్లోనూ మీరిద్దరూ ఒకటే...ఒకేరకంగా కనిపించారు. ఇద్దరిలో ఏ చిన్నపాటి తేడా కూడా కనిపించలేదు. దాంతో నేను వాలిని గుర్తించలేకపోయాను. బాణాన్ని ప్రయోగించలేకపోయాను."అవునా? అన్నట్టుగా

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1702. సుగ్రీవుడు రామునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?

జ. రామ! ఇక్కడ సప్తజనులు అనేటటువంటి 7 ఋషులు ఉండేవారు. వారు తలలు కిందకి పెట్టి, కాళ్ళు పైకి పెట్టి 700 సంవత్సరాలు తపస్సు చేశారు. అలా 700 సంవత్సరాలు తపస్సు చేస్తూ ప్రతి 7 రాత్రులకి ఒకసారి గాలిని తినేవారు. వాళ్ళ తపస్సుకి ఇందుడు ఆశ్చర్యపోయి, సశరీరంగా స్వర్గలోకానికి తీసుకువెళ్ళాడు. వాళ్ళ తపోశక్తి ఇప్పటికీ ఈ వనంలో ఉంది, అందువలన క్రూరమృగం ఈ వనంలోకి వెళ్ళదు, వెళితే ఇక తిరిగిరాదు. నువ్వు లక్ష్మణుడితో కలిసి నమస్కారం చెయ్యి." అన్నాడు.

1703. కిష్కింద నగరములోని ద్వారములు దేనితో చేయబడ్డాయి ?

జ. బంగారము

1704. సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?

జ. "వాలిని చంపడానికి తగిన కాలము సమీపించింది. నీవు దానిని సఫలం చేస్తావని ఆశిస్తున్నాను." అని సుగ్రీవుడు సందేహంగా అన్నాడు.

1705. సుగ్రీవుని సందేహాన్ని గమనించిన రాముడు ఏమన్నాడు ?

జ. "సుగ్రీవా! ఈసారి వాలిని గుర్తుపట్టడంలో ఎటువంటి పొరపాటు జరగదు. ఎందుకంటే నీ మెడలో ఉన్న గజమాల నేను సుగ్రీవుడు అని తెలియజేస్తుంది. ఒకే ఒక్క బాణముతో వాలిని చంపుతాను. నీవు నిశ్చింతగా ఉండు. ఈసారి వాలి నా నుండి తప్పించుకుంటే అప్పుడు నన్ను తిట్టు, నిందించు." అని అన్నాడు.

1706. సుగ్రీవుడు వాలిని యుద్ధానికి పిలిచినప్పుడు వాలి ఎక్కడ ఉన్నాడు ?

జ. మందిరములో తన భార్యతో ఉన్నాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

1707. వాలి భార్య ఎవరు ?

జ. తార

1708. తార ఎవరి కుమార్తె ?

జ. సుషేణుడి కుమార్తె

1709. వాలిని యుద్ధానికి వెళ్ళవద్దు అని వారించింది ఎవరు ?

జ. తార

1710. తార వాలితో ఏమన్నది ?

జ. "నాధా! నీకు అకాల కోపము పనికిరాదు. కోపము వదిలిపెట్టి ప్రశాంతంగా ఆలోచించు. ఇప్పుడే యుద్ధం చేయాలా ? రేపు చేయవచ్చు కదా! నీ శత్రువు ఎక్కడికి పోదు కదా! అయినా యుద్ధానికి వచ్చినది పదిమంది కాదు కదా! ఉన్నది ఒక్కడే కదా! నీవు ఈ సమయంలో యుద్ధానికి వెళ్లడం నాకు ఏమాత్రం ఇష్టం లేదు." అని అన్నది.



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1711. వాలిని యుద్ధానికి వెళ్ళవద్దని తార చెప్పిన కారణం ఏమిటి ?**

జ. "దయచేసి నా మాటలు శ్రద్ధగా వినండి. కొద్దిజాముల ముందేకదా సుగ్రీవుడు మీతో యుద్ధం చేసి, చావుదెబ్బలు తిన్నది. ఆ దెబ్బల నొప్పులు తీరక ముందే మళ్ళీ మిమ్మల్ని యుద్ధానికి ఆహ్వానిస్తూ సాహ సిస్తున్నాడంటే... నాకెందుకో రకరకాల అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నడూ లేనిది ఈరోజు అతని గర్జనల్లో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. నాకు తెలిసి సుగ్రీవుడు ఎవరో మహాబలశాలిని వెంటబెట్టుకుని వచ్చి ఉంటాడు. అతన్ని బాగా పరిశీలించి, తనకు గెలుపు ఖాయమన్నది తేల్చుకున్నాకే మిమ్మల్ని యుద్ధానికి ఆహ్వానిస్తున్నాడు." అని చెప్పింది.

**1712. సుగ్రీవుడు రామలక్ష్మణులుతో స్నేహం విషయం గురించి తారకు తెలిపినది ఎవరు ?**

జ. అంగదుడు

**1713. అంగదుడు ఎవరు ?**

జ. వాలి తారల కుమారుడు.

**1714. తార వాలిని ఏమని వేడుకుంది ?**

జ. "నాథా! చేతులు జోడించి నమస్కరిస్తున్నాను, నన్ను మరోలా అనుకోకండి. దయచేసి నా మాటలు వినండి. సుగ్రీవుడు పరాయివాడా? కాదు కదా? మీతో పాటు పుట్టి పెరిగిన వాడు. ఇద్దరూ ఒక తల్లి బిడ్డలే! తమ్ముడు మీకు. సుగ్రీవుడు గుణవంతుడు, శూరుడే కాదు, మీకు విధేయుడు కూడా. వానరుల్లో అతన్ని మించిన వారు లేరంటారు. కోపం మానుకుని ఆలోచించండి. అంతా మీకే అర్థమవుతుంది. జరిగిందేదో జరిగిపోయింది. జరిగింది మరిచిపోండి. సుగ్రీవుణ్ణి యువరాజుని చెయ్యండి. అతన్ని యువరాజుని చేసి, రామునితో మీరు కూడా స్నేహాన్ని ఆశించండి. అప్పుడు అంతా బాగుంటాం." అన్నది తార.

**1715. తార మాటలు విన్న వాలి ఏమన్నాడు ?**

జ. "జరగదు. అంతా బాగుండే అవకాశమే లేదు. నేనో వాడో...ఎవరో ఒకరే ఉండాలి ఈ భూమ్మీద. ఉంటాం." అన్నాడు వాలి.

**1716. వాలి తారతో ఏమన్నాడు ?**

జ. "నీకు తెలియదు తారా! వాడి గర్జనలు వినలేకపోతున్నాను, అందుకే వాణ్ణి శిక్షించడానికి వెళ్తున్నాను. నేను శూరుణ్ణి తారా! పోరాటమే నాకు ప్రాణం. పోరాటంలో నా ప్రాణాలు పోయినా నాకు ఆనందమే! అవమానంతో బతకడం కంటే మరణమే మేలు." అన్నాడు వాలి. నాలుగు అడుగులు వేశాడు. అడ్డుపడింది తార.

**1717. తార వాలితో ఏమన్నది ?**

జ. చేతులు జోడించి, కన్నీరు పెట్టుకుంది."ఎంతయినా సుగ్రీవుడు మీ తమ్ముడండీ! మీ రక్తాన్ని పంచుకుని పుట్టాడు. వాణ్ణి చంపితే మిమ్మల్ని మీరు చంపుకున్నట్టే, ఆలోచించండి" అన్నది.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1718. వాలి తారకు ఏమని మాట ఇచ్చాడు ?**

జ. "సరే! నీ కోసం, కేవలం నీ కోసమే నీ మరిదిని చంపను. మాట ఇస్తున్నాను. మరిచిపోను. ఈ గదతో వాణ్ణి బాగా మోది, బుద్ధి చెప్పి వస్తాను." అన్నాడు వాలి.

**1719. వాలి రాముని గురించి సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "రాముడు పరాక్రమవంతుడంటున్నావు. మాట మీద నిలబడేవాడంటున్నావు. తండ్రి మాటకోసం రాజ్యాన్నే త్యాగం చేశాడంటున్నావు. అలాంటి ధర్మమూర్తి, నేను సుగ్రీవునితో పోరాడితే నన్నెందుకు చంపు తాడు? సుక్షత్రియుడు, రఘువీరుడు అధర్మానికి పూనుకోడు. నువ్వు అలాంటి భయాలు పెట్టుకోకు." అన్నాడు వాలి.

**1720. సుగ్రీవుడిని చూసి వాలి ఏమనుకున్నాడు ?**

జ. తార ఏడుస్తూ వెనక్కి తిరిగి పరుగు దీసింది. పెద్దపెద్ద అంగలు వేసి నగర ద్వారానికి చేరుకున్నాడు వాలి. ఎదురుగా నిల్చున్న సుగ్రీవుణ్ణి చూశాడు. మెరిసిపోతున్నా డతను. బంగారుచాయలో ఉన్నాడు. ధైర్యంగా ఉన్నాడు. ఆశ్చర్యపోయాడు వాలి. ఎన్నడూ లేని ఈ కళాకాంతులు సుగ్రీవుడికెక్కడివి? రాముని స్నేహం ఇంత తేజస్సును కలిగిస్తుందా? అనుకున్నాడు.

**1721. వాలి సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "సుగ్రీవా! ధైర్యంగా అలాగే నిలబడు. నా పిడికిలితో నీ తల పగలగొడతాను" అన్నాడు. అంటూనే అతని మీద దాడి చేశాడు వాలి.

**1722. వాలి సుగ్రీవుడు ఏ విధంగా పోరాడారు ?**

జ. సుగ్రీవుడు అతని దాడిని తట్టుకుని నిలబడ్డాడు. పైగా బలంగా వాలిని ఎదుర్కొన్నాడు. అతనూ పిడికిలి పట్టి అన్నను డీకొన్నాడు. మహాశూరులు వాలి సుగ్రీవులు సూర్య చంద్రుల్లా పోరాడసాగారు. చేతులూ కాళ్ళతోనే కాదు, చెట్లతోనూ, రాళ్ళతోనూ ఒకరిని ఒకరు హింసించుకోసాగారు. వాలి శక్తి అంతకంతకూ పెరుగు తోంటే… సుగ్రీవుని శక్తి అంతకంతకూ తగ్గసాగింది. వాలి దెబ్బలు తట్టుకోలేక హాహాకారాలు చేయసాగాడు సుగ్రీవుడు. గమనించాడది రాముడు.

**1723. రాముడు వాలిపై ఏ విధంగా బాణప్రయోగం చేసాడు ?**

జ. చెట్టు చాటుగా చేసుకున్నాడు. విషసర్పంలాంటి బాణాన్ని వింటికి సంధించాడు. వాలికి ఎదురుగా నిలిచాడు. అతని వక్షాన్ని గురి చూశాడు. నారిని చెవి కొస వరకూ లాగి, వదిలాడు. రామబాణం వజ్రాయుధంలా పెద్ద ధ్వనితో ప్రయాణించింది. పెనువేగంతో ప్రయాణించింది. ప్రయా ణించి ప్రయాణించి వాలి వక్షాన్ని గట్టిగా నాటుకుంది. గొడ్డలి దెబ్బకి విరిగిన చెట్టులా నేల కూలిపోయాడు వాలి.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1724. గుండెల్లో బాణం తగలగానే వాలి ఏమనుకున్నాడు ?**

జ. ఒకే ఒక బాణంతో తనని కూల్చిన వీరుడెవరు? అతన్ని చూడాలనిపించింది వాలికి. కళ్ళు పెద్దవి చేసి వెదకసాగాడు. వాలి ఉద్దేశాన్ని గమనించి, చెట్టు చాటు నుంచి తప్పుకుని లక్ష్మణునిసహా వాలిని సమీపించాడు రాముడు.

**1725. వాలి రాముని చూసి ఏమని అడిగాడు ?**

జ. "రామా! ఉత్తమవంశంలో జన్మించావు. రాకుమారుడివి. ఉచితానుచితాలు తెలిసిన వాడివి. కీర్తిమంతుడివి. నువ్వు... నువ్వెందుకయ్యా ఈ పాపానికి ఒడిగట్టావు? నేను సుగ్రీవుడితో తలపడుతోంటే, నువ్వు నా తలకొట్టడం ధర్మమా?" అని అడిగాడు.

**1726. వాలి తార గురించి రామునితో ఏమన్నాడు ?**

జ. ."నా భార్య తార చెవిని ఇల్లు కట్టుకుని మరీ చెప్పిందయ్యా! అయినా నేను వినలేదు. మాట మీద నిలబడే రాముడు, ధర్మమూర్తి రాముడు, కరుణామయుడు రాముడు ఇంత కఠినంగా ప్రవర్తి స్తాడని నేను కలలో కూడా ఊహించలేదు." అన్నాడు వాలి.

**1727. వాలి సుగ్రీవుని గురించి రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! సుగ్రీవుడు నా దాయాది. నా మరణానంతరం ఈ రాజ్యాన్ని ఏలడానికి అర్హుడు. వాడు నన్ను చంపడంలో అర్థం ఉంది. తప్పు లేదు. కాని నువ్వు నన్ను చంపడం చాలా తప్పు. పాపం కూడా. ఎందుకు చంపావయ్యా నన్ను? దీని వల్ల నీకు కలిగే లాభం ఏమిటి?" అడిగాడు వాలి.

**1728. వాలి తన గురించి రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! నీ ముఖం నాకు తెలీదు. నా ముఖం నీకు తెలీదు. నీకు ఎలాంటి అన్యాయమూ నేను చెయ్యలేదు. అడవుల్లో కాయగూరలు తిని జీవించే వానరుణ్ణయ్యా నేను, నన్నెందుకు చంపావు? రాజులు ధర్మపరులు కావాలిగాని, అధర్మపరులు కాకూడదు. తాపసిరూపంలో ఉన్నావు. విల్లంబులు ధరించావు. పొంతన లేదయ్యా నీ రూపానికి." అన్నాడు వాలి.దీర్ఘంగా నిట్టూర్చాడు రాముడు."వీరుడివైతే, ధైర్యశాలివైతే ఎదురుగా నిలబడి నాతో పోరాడాల్సింది. చెట్టు చాటు చేసుకుని బాణాన్ని ప్రయోగించడం మగతనం కాదయ్యా! కాదు." అన్నాడు వాలి. ఊపిరాడనట్టైంది. గుండెల నిండా గాలి పీల్చుకున్నాడు రాముడు.

**1729. వాలి సుగ్రీవునితో స్నేహం గురించి రాముడితో ఏమన్నాడు ?**

జ. 'రామా! నాకు అన్నీ తెలుసు. నువ్వు సీతకోసం సుగ్రీవునితో స్నేహం చేశావు. ఆ స్నేహం కారణం గానే నువ్వు నన్ను చంపావు. అదే నన్ను సంప్రదించి, నాతో నువ్వు స్నేహం చేసి ఉంటే, నీ సీతను అపహరించిన ఆ రావణుణ్ణి మెడబట్టి ఇక్కడకి లాక్కొచ్చే వాణ్ణి. నీ పాదాల మీద పడేసేవాణ్ణి. తెలుసుకోలేకపోయావు" అన్నాడు వాలి.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1730. వాలి తన శక్తి గురించి రాముడితో ఏమన్నాడు ?**

జ. "నా శక్తి నీకు తెలియదు రామా! నీ సీతను ఆ రావణుడు సాగర, దైత్యపాతాళలోకాల్లో ఎక్కడ దాచినా ఒక్క పూటలో తెచ్చి, నీ ముందు నిలిపేవాణ్ణి. ఆ అవకాశం నాకు కలిగించలేకపోయావు" అన్నాడు వాలి.

**1731. తనపై బాణ ప్రయోగం గురించి వాలి రాముని ఏమన్నాడు ?**

జ. "రామా! పుట్టిన ప్రతి ప్రాణీ గిట్టాల్సిందే! తప్పదు. నాకు చావు అంటే భయమూ లేదు. బాధా లేదు. కాకపోతే శూరుల మర్యాదకు భిన్నంగా నువ్వు ప్రవర్తించావు చూడు, అదే నాకు అర్థం కాకుండా ఉంది. నీ పరంగా నేను నిరపరాధిని. నన్ను ఎందుకు చంపావయ్యా? ఎందుకు చంపావు?" అడిగాడు వాలి.

వాలి ప్రశ్నలకు రాముడు సమాధానం ఇవ్వడం:-

**1732. రాముడు వాలితో మొదటగా ఏమన్నాడు ?**

జ. "వాలీ! చపలచిత్తుడివై నన్ను నిందిస్తున్నావు. నువ్వు నిరపరాధుడివి కావు. నిన్ను నేను ఎందుకు చంపానో, చెబుతాను విను. చెల్లెలు, కుమార్తె, మరదలు...ఈ ముగ్గురిదీ ఒకటే వరుస. నీతి తప్పి, వారితో సంచరించిన వారిని శాస్త్రప్రకారం వధించడమే శిక్ష. నువ్వు ధర్మాన్ని కాదన్నావు. కాముకుడివయ్యావు." అని అన్నాడు.

**1733. సుగ్రీవుని భార్య గురించి రాముడు వాలితో ఏమన్నాడు ?**

జ. "కుమారుడులాంటి తమ్ముడు సుగ్రీవుడు బతికి ఉండగా అతని భార్య రుమను చెరబట్టావు. అది అపరాధం. అందుకే నీకు ఈ శిక్ష విధించాను."చూపు మరల్చి, కళ్ళు దించాడు వాలి.

**1734. రాముడు తన వంశం గురించి వాలితో ఏమన్నాడు ?**

జ. "నన్ను శిక్షించడానికి నీకు అధికారం ఎక్కడదని అడిగావు. ఇక్కడి పర్వతాలు, నదులు, సముద్రాలుసహా ఈ భూమండలం అంతా ఆదికాలం నుండి ఇక్ష్వాకులదే! ఇదంతా వారి సార్వభౌమాధికారానికి లోబడి ఉన్నదే!ఈ కారణంగా ఈ ప్రాంతాన్ని పాలించే నువ్వు, ఇక్ష్వాకు వంశానికి చెందిన మా అందరికీ సామంతుడివేగాని, స్వతంత్రుడివి కావు." అని అన్నాడు.

**1735. రాముడు భరతుని గురించి వాలితో ఏమన్నాడు ?**

జ. "ఈ భూమిని ఇప్పుడు భరతుడు పాలిస్తున్నాడు. అతని ఆదేశానుసారమే ఈ భూమి మీద శిష్టరక్షణ, దుష్టశిక్షణకు నేను పూనుకున్నాను. ఆగ్ర హంతో నువ్వు సుగ్రీవుని అధికారాన్నీ, సంపదల్నీ స్వాధీనం చేసుకున్నావు. అతన్ని కట్టుబట్టలతో వెళ్ళగొట్టావు. అతని భార్యను కూడి నీతిబాహ్యంగా ప్రవర్తించావు. అందుకే నీకు ఈ మరణశిక్ష విధించాను." అన్నాడు రాముడు. కన్నీరు పెట్టుకున్నాడు వాలి.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1736. మనువు గురించి రాముడు వాలితో ఏమని చెప్పాడు ?**

జ. "దోషుల్ని రాజులు ఎందుకు శిక్షించాలో, మనువు మాటల్లో చెప్తాను, విను. చేసిన తప్పులకు రాజుచేత శిక్షించబడేవారు నరకానికి పోరు. ఉత్తమలోకాలకి చేరుకుంటారు. దోషిని సరిగా శిక్షించని రాజు, ఆ దోషి చేసిన పాపాన్ని తాను భరించాల్సి ఉంటుంది. అది రాజ్యానికే ప్రమాదం. అందుకే నేను నిన్ను శిక్షించాను." అన్నాడు రాముడు.

**1737. సుగ్రీవునితో స్నేహం గురించి రాముడు వాలితో ఏమన్నాడు ?**

జ. "వాలీ! నేను నిన్ను శిక్షించడానికి ఇంకో కారణం కూడా ఉన్నది. నేనూ, సుగ్రీవుడూ అగ్నిసాక్షిగా స్నేహం చేసుకున్నప్పుడు నిన్ను కడతేరుస్తానని అతనికి మాట ఇచ్చాను. ఆ మాటను నేను కాదనలేను. అందుకే నిన్ను నేను శిక్షించాను." అని అన్నాడు.

**1738. జంతువులను వేటాడడం గురించి రాముడు వాలితో ఏమన్నాడు ?**

జ. "నువ్వు మానవజాతికి చెందననీ, అయిదుగోళ్ళు గల శాఖామృగాన్ననీ, మానవజాతికి చెందిన వావివరుసలు నీకు వర్తించవంటే... మృగాల్ని వేటాడేందుకు వేటగాళ్ళు రకరకాల ఆలోచనలు చేస్తారు. వలలు పన్నుతారు. గుంతలు తవ్వి, అవి కనిపించకుండా ఉండేం దుకు పచ్చికతో కప్పుతారు. మృగాలు నిలబడి ఉన్నా, చాటుగా ఉన్నా, పరుగుదీస్తున్నా చంపుతారు. వేటగాడి లక్షణం అది. వేట క్షత్రియధర్మం. ఆ ధర్మంతోనే నాతో నువ్వు యుద్ధం చేసినా చెయ్యకపోయినా జంతువైన నిన్ను నేను చంపాను. ఇందులో నా తప్పులేదు. పాపం అంతకంటే లేదు." అన్నాడు రాముడు.

**1739. వాలి తనను దూషించిన విషయం గురించి రాముడు ఏమన్నాడు ?**

జ. "వాలీ! వ్రణంతో రోగి బాధపడుతోంటే, శస్త్రచికిత్స చేసి, ఆ వ్రణాన్ని వైద్యుడు తొలగించినట్టుగానే రాజుగా నేను, నా తాతతండ్రుల ధర్మాన్ని అనుసరించి నీకు శిక్ష విధించాను. మళ్ళీ చెబుతున్నాను, ఇందులో నా తప్పు లేదు. తప్పు ఉన్నదని నన్ను ఇంకా నువ్వు దూషిస్తే ఆ పాపం నీదే!" అన్నాడు రాముడు.

**1740. ధర్మాన్ని గ్రహించిన వాలి రాముడితో ఏమన్నాడు ?**

జ. "రామా! నువ్వు చెప్పినవన్నీ నిజాలే! నేను అపరాధినే, ఒప్పుకుంటున్నాను. కాకపోతే నీ బాణం నన్ను నిప్పులా కాలుస్తోందయ్యా! ఆ బాధ భరించలేక నిన్ను నానా మాటలూ అన్నాను. నిందించాను. అందుకు నన్ను క్షమించు. చనిపోతున్నానన్న బాధ నాకు లేదు." అని అన్నాడు.

**1741. వాలి మరణించే సమయంలో ఎవరి గురించి బాధ పడ్డాడు ?**

జ. తన కుమారుడు అంగదుని గురించి బాధ పడ్డాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు



**1742. అంగదుని గురించి వాలి రామునితో ఏమన్నాడు ?**

జ. నా ప్రియాతి ప్రియమైన భార్య తార గురించి కూడా నేను పెద్దగా బాధపడడం లేదు. నా కుమారుడు అంగదుడు పసివాడయ్యా! వాడి గురించే నా బాధంతా."రాముణ్ణి వేడుకుంటున్నట్టుగా చూశాడు."ఒక్కగానొక్క కొడుకు. వాణ్ణి చాలా గారాబంగా పెంచాను. నేనిలా హఠాత్తుగా మరణించానని తెలిస్తే వాడు తట్టుకోలేడు. వాడికి ఇక మీదట నువ్వే తల్లీ తండ్రీ గురువూ కావాలి. వాణ్ణి నీట ముంచినా పాల ముంచినా నీదే బాధ్యత." అన్నాడు వాలి.

**1743. వాలి రాముడిని ఏమని వేడుకున్నాడు ?**

జ. "సుగ్రీవ అంగదుల్ని నీ తమ్ములనుకో! తార... నా తార గొప్ప విదూషీమణి. మహాయోగ్యురాలు. ఆమెను సుగ్రీవుడు బాధించకుండా నువ్వే కాపాడాలి." అని అన్నాడు.

**1744. రాముడు వాలికి ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "వానరరాజా! నీ కుమారుడు అంగదుని గురించి నువ్వేమీ భయపడకు. నేనూ, సుగ్రీవుడూ సొంత కుమారుడిగా భావించి, అనుక్షణం అతని యోగక్షేమాలు కనిపెట్టి ఉంటాం. జరిగిందేదో జరిగిపోయింది. గతం గురించి మరి ఆలోచించకు. చేసిన పాపానికి తగిన శిక్ష అనుభవించావు. అయిపోయింది. నిర్మలమనస్సుతో, దేవతారూపంలో ఇక వీరస్వర్గాన్ని అలంకరించు." అన్నాడు రాముడు.

**1745. రాముని మాటలు విని వాలి ఏమన్నాడు ?**

జ."ఓ రామా! నీవు నన్ను బాణంతో కొట్టి చంపావు అన్న కోపంలో శక్తి తగ్గి, కోపం పెరిగి నిన్ను ఏమేమో అన్నాను నన్ను క్షమించు." అని అన్నాడు.

**1746. రాముడు వాలిని బాణంతో కొట్టినప్పుడు వానరులు ఎందుకు పారిపోయారు ?**

జ. ధనుస్సును ధరించి, కాలయముని మాదిరి నిలబడి ఉన్న రాముని చూసి వానరుడు అందరూ పారిపోయారు.

**1747. పారిపోతున్న వానరులను చూసినది ఎవరు ?**

జ. తార

**1748. తార వానరులను ఏమని ప్రశ్నించింది ?**

జ. "ఓ వానరులారా! మీరు ఇప్పటివరకు మీ రాజు వాలి వెంట ఉండే వాళ్ళు కదా. ఇప్పుడు ఎందుకు ఇలా పారిపోతున్నారు. సుగ్రీవుడు రాజ్యం కోసం రాముని సహాయంతో వాలిన చంపించాడు. మీరు ఎందుకు పారిపోతున్నారు, భయపడకండి నాతో రండి. అని తార ప్రశ్నించింది.

**1749. వానరులు తారతో ఏమన్నారు ?**

జ. "అమ్మా తారా! ముందు నీవు నీ కుమారుడు అంగదుడిని రక్షించుకో, లేకపోతే రాముడు అంగదుడిని కూడా చంపుతాడు. సుగ్రీవునికి అడ్డం లేకుండా చేస్తాడు. రాముడు వాలిని చంపగానే మేమంతా పారిపోయాము.

అమరనద్ అమర్



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

అమ్మా తారా! నీవు అంగదుని రాజుగా అభిషేకించు. మేమందరము అంగదుని, వాలిని సేవించినట్లు సేవిస్తాము." అని చెప్పారు.

**1750. వానరులలోని మరికొందరు తారకు ఏమని సలహా ఇచ్చారు ?**

జ. "తారా! నీవు, అంగదుడు ఇక్కడ ఉండడం మంచిది కాదు. సుగ్రీవుడు అతని మంత్రులు రాజ దుర్గములను ఆక్రమించుకుంటున్నారు. ఇప్పటిదాకా మనము సుగ్రీవుడు అతని మంత్రులను నానా కష్టాలు పెట్టాము. వాళ్లు ఇప్పుడు మన మీద పగ తీర్చుకునే అవకాశం ఉంది. కాబట్టి నీవు అంగదునితో కలసి పారిపో." అని సలహా ఇచ్చారు.

**1751. వానరుల మాటలు విన్న తార ఏమన్నది ?**

జ. "ఓ వానరవీరులారా! నా సర్వస్వం అయిన నా భర్త పోయాక నాకు ఈ రాజ్యముతో, నా కొడుకుతో, ఈ శరీరముతో పనేముంది. నేను నా భర్త వద్దకు వెళ్లాలి.నా భర్త ఎక్కడ ఉన్నాడు, ఏ స్థితిలో ఉన్నాడు ?" అని అడిగింది.

**1752. వాలిని చూసి తార ఏమి రోధించింది ?**

జ. " ఆర్య పుత్రా! లేవండి నేను మీ తారను వచ్చాను. లేవండి." అంటూ రోదించింది.

**1753. వాలిని చూసి తార ఏమన్నది ?**

జ. "ఎందరో వీరులను కూల్చిన ఈ నేల మీదే నువ్వూ కూలిపోయావా ప్రభూ! నా ఆశలన్నీ కూల్చేశావా? నేనెవరికోసం జీవించాలిక? ఏ ఆశతో జీవించాలి? చూడు స్వామీ, చూడు! నీ ముద్దులకొడుకు అంగదుణ్ణి చూడు! నీకోసం కంటికీ మంటికీ ఏకధారగా ఏడుస్తున్నాడు. వీడికిక దిక్కెవరు ప్రభూ? ఒక్కసారి...ఒక్కసారి కళ్ళు తెరచి చూడు." గగ్గోలుగా ఏడ్చింది తార.

**1754. తారను చూసి సుగ్రీవుడు ఏమనుకున్నాడు ?**

జ. తార వాలిని కుదుపుతూ, తల బాదుకుంది. రక్తపంకాన్ని ముఖానికి పూసుకుంది. ప్రాయోపవేశానికి సిద్ధపడింది. ఆమె శోకాన్ని చూసి తట్టుకోలేకపోయాడు సుగ్రీవుడు. దీనంతటికీ తానే కారణమని రోదించ సాగాడు.

**1755. ప్రాయోపవేశంకి సిద్ధమైన తారను ఆపినది ఎవరు ?**

జ. హనుమంతుడు

**1756. హనుమంతుడు తారతో ఏమన్నాడు ?**

జ. "తల్లీ! వీరపత్నివి. వీరమాతవు. నువ్వు ఇలా శోకించకూడదు. నీ నాథుడు సామాన్యుడు కాడు. లక్షలాది వానర భల్లూకాలకు ప్రభువై లోకధర్మానికి తల వంచాడు. వీరస్వర్గం అలంకరించబోతున్నాడు. దుఃఖించకు. మనము చేసిన కర్మలను బట్టి ఫలితాలు వస్తుంటాయి. అందరూ ఎప్పుడో ఒకప్పుడు పోవలసిన వారమే కాబట్టి పోయిన వాలి గురించి విచారించే కంటే బ్రతికి ఉన్న అంగదుని గురించి ఆలోచించు. పుట్టిన ప్రతి ప్రాణి చనిపోక తప్పదు. కాబట్టి చనిపోయిన వారి గురించి ఆలోచించక నీ శేష జీవితంలో శుభం కలగాలని కోరుకో. తదుపరి కార్యక్రమాలు చేయడానికి సుగ్రీవునికి అనుమతి ఇవ్వు." అని అన్నాడు.

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1757. హనుమ మాటలు విన్న తార ఏమన్నది ?**

జ. "ఇంకా నా అనుమతి ఏంటయ్యా? ఇక మీదట అనుమతులు ప్రసాదించాల్సిన వాడు సుగ్రీవుడు. అయిపోయిందయ్యా! నా దేవేరితనం కుప్పకూలింది." అంది తార. నెత్తికొట్టుకుంది. "అంగదుడులాంటి నూరుగురు కుమారుల కన్నా నాకు నా నాథుడే గొప్ప. అతన్ని కాగిలించుకుని మరణించడంలోనే తృప్తి ఉంది. సహగమనానికి మీరు అనుమతించండి. నేను వెళ్ళిపోతాను." అంది తార.

గమనిక:- తారను అనునయించడం ఎవరి తరమూ కాలేదు. హనుమ కూడా ఆమెను ఓదార్చలేకపోయాడు. వాలి అంతిమసంస్కారానికి అనుమతి ప్రసాదించమంటే...అతనితో సహగమనానికి తనకు అనుమతి ప్రసాదించమని వేడుకున్నది తార. ఆమె మాటలు లోయలో నుండి వినవచ్చినట్టుగా అనిపించి, శక్తినంతా కూడదీసుకున్నాడు వాలి. కళ్ళు తెరచి చూశాడు.

**1758. వాలి సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "క్షమించు తమ్ముడూ! నన్ను క్షమించు." "అన్నయ్యా" కళవరపడ్డాడు సుగ్రీవుడు."అంతా విధి లిఖితం. ఆ కారణంగానే మనిద్దరం కలిసి జీవించలేకపోయాం. అయిందేదో అయి పోయింది. నేను నా జీవితాన్నీ, రాజ్యసంపదలనీ, దశదిశలకూ వ్యాపించిన నా కీర్తినీ వదిలి వెళ్ళిపోతున్నాను. వెళ్ళిపోతూ నిన్ను ప్రార్థిస్తున్నది ఒకటే! కాదనకు." "అన్నయ్యా" బోరుమన్నాడు సుగ్రీవుడు.

**1759. వాలి అంగదుని గురించి సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "చూశావు కదా, అంగదుడు ఎలా ఏడుస్తున్నాడో! పాపం! పసివాడు. పసివాడైనా బుద్ధిమంతుడు. నాకు నా ప్రాణాలకంటే వాడే ఎక్కువ. అందుకని... వాణ్ణి నువ్వు కన్నకొడుకులా చూసుకోవాలి. వయసులో చిన్నవాడేగాని, విక్రమ వేగాల్లో నీకు సరిసమానుడు." అన్నాడు వాలి.

**1760. వాలి తార గురించి సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "తారను చూశావు కదా, ఎలా విలపిస్తున్నదో! ఆమె సుషేణుని కూతురు. దీర్ఘదర్శి. జరగబోయే విషయాలను ఇట్టే గ్రహించగలిగే విదుషి. ఆమె మాట ఎన్నడూ కాదనకు. ఆమె చెప్పింది చేసి, సుఖాలు అందుకో." అన్నాడు వాలి.

**1761. వాలి తనలో మెడలోని కాంచనమాలను తీసి ఎవరికి ఇచ్చాడు ?**

జ. సుగ్రీవునికి ఇచ్చాడు.

**1762. విలపిస్తున్న అంగదుని చూసి వాలి ఏమన్నాడు ?**

జ. "నాయనా అంగదా! దేశకాల పరిస్థితులను ఎప్పటికప్పుడు గ్రహిస్తూ, సుఖ దుఃఖాలకు తలొంచక, సుగ్రీవుని అదుపాజ్ఞల్లో జీవించు" అన్నాడు వాలి."తండ్రీ" బోరుమన్నాడు అంగదుడు. "అంగదా! అతి స్నేహంగానీ, అతి విరోధంగానీ ఎవరితోనూ పనికి రాదు. అన్నిటికీ మధ్యస్తంగా ఉండాలి. సుగ్రీవుడు మహారాజు. అతనితో ఏ మేరకు ప్రవర్తించాలో ఆ మేరకు

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు – జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

మాత్రమే ప్రవర్తించాలి. నాతో ఉన్నట్టుగా ఉండకూడదు. ఉంటే ప్రమాదాన్ని కొనితెచ్చుకోవడమే అవుతుంది. మహారాజు మిత్రువుల్ని గానీ, శత్రువుల్నిగానీ చేరదీయకు. వారితో నీ స్నేహం నీ ప్రాణానికే ప్రమాదం. ఎప్పుడూ రాజాజ్ఞను ధిక్కరించకు. చెప్పిన పని వెంటనే చేసి చిరంజీవిగా జీవించు" అన్నాడు వాలి.

**1763. వాలి ఏ సమయమున ప్రాణాలు విడిచాడు ?**

జ. అంగదుడిని దీవిస్తున్నట్టుగా వాలి చేయెత్తాడు. గాలిలోకి లేచిన అతని చేయి అంగదుని శిరసుని స్పృశించకుండానే వాలిపోయింది. పెద్దగా మూలిగాడు వాలి. మెలిక తిరిగాడు. కనుగ్రుడ్లు తేల వేశాడు. నోరు తెరచి ప్రాణాలు విడిచాడు.

**1764. వాలిని చూసి తార ఏమన్నది ?**

జ. "స్వామీ! నా స్వామీ! నన్ను చూడు స్వామీ" అంటూ కన్నీరు మున్నీరైంది."నా హితుడు, నా రక్షకుడు, నా పెన్నిధి, నా దైవం నన్ను విడిచి వెళ్ళిపోయాడు. విధవనైపోయాను. నాథా! నీ మృతదేహన్ని కౌగిలించుకునేందుకు వీలులేకుండా ఈ బాణం చూడు, ఎంత బాధకలిగిస్తోందో." అన్నది తార.

**1765. వాలి శరీరం నుంచి బాణాన్ని తీసివేసినది ఎవరు ?**

జ. నీలుడు

**1766. తార అంగదునితో ఏమన్నది ?**

జ. ఆవేశంతో చేసిన పాపాన్ని, మరణంతో బాపుకున్నాడయ్యా నీ తండ్రి. కనిపించడిక. చివరిసారిగా దండం పెట్టుకో."ఏడుస్తూ తండ్రి పాదాల మీద వాలిపోయాడు అంగదుడు.

**1767. అంగదుడు తండ్రి శవాన్ని చూసి ఏమన్నాడు ?**

జ. తండ్రీ! నేను అంగదుణ్ణి! నీ ప్రియాతిప్రియమైన కొడుకుని, ఆశీర్వదించు తండ్రీ! ఆశీర్వదించు." అన్నాడు."అంగదుడయ్యా! నీకు ఇష్టమైన నీ కొడుకు, ఆశీర్వదించమంటున్నాడు. ఆశీర్వదించు. లే! లే స్వామీ లే..." అని పెద్దపెట్టున రోదిస్తూ మూర్ఛపోయింది తార.

**1768. తార, అంగదుల పరిస్థితి చూసిన సుగ్రీవుడు ఏమి చేశాడు ?**

జ. ఈ విషాదదృశ్యానికీ, ఈ కన్నీటి సముద్రానికీ తనే కారణం అను కున్నాడు. నిలువెల్లా వణికిపోయాడు. ఏడుస్తూ రాముణ్ణి సమీపించాడు.

**1769. సుగ్రీవుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! నీ ప్రతిజ్ఞ నెరవేర్చావు. నాకు రాజ్యాన్ని ప్రసాదించావు. కాని నాకిప్పుడు ఈ రాజ్యం వద్దయ్యా! ఈ రాజ్యమే కాదు, ఈ జీవితమే వద్దయ్యా! పదే పదే నన్ను మా అన్న బాధించడంతో అతని మరణాన్ని నేను ఆశించింది నిజమే కాని, ఈ మరణం నన్ను నిలువునా కుంగదీస్తోంది. తోడబుట్టినవాణ్ణి కడతేర్చమన్న కసాయిని నేను. ఈ పాపం ఊరకనే పోదు" ముఖాన్ని చేతుల్లో దాచుకున్నాడు సుగ్రీవుడు. రోదించాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1770. సుగ్రీవుడు తన బాధను ఏ విధంగా వ్యక్తం చేశాడు ?**

జ. నేను వాలి మీదకి యుద్ధానికి వెళితే, నన్ను కొట్టి, ఇంకొక్క గుద్దు గుద్దితే నేను చచ్చిపోతాను అన్నంతగా అలిసిపోయాక, ' ఇంకెప్పుడూ ఇలాంటి పని చెయ్యకే, పో ' అని వెళ్ళిపోయేవాడు, కాని నన్ను చంపేవాడు కాదు. ఒకతల్లి బిడ్డలమని నన్ను ఎన్నడూ వాలి చంపలేదు. నేను చచ్చిపోతానని వాలి నన్ను అన్నిసార్లు వదిలేశాడు, కాని నేను వాలిని చంపించేసాను. నీతో వాలిని చంపమని చెప్పినప్పుడు నాకు ఈ బాధ తెలియలేదు, కాని జెరిగినప్పుడు తెలుస్తుంది. అందుకని నాకు ఈ రాజ్యం వద్దు రామ.

పెద్ద చెట్టు కొమ్మని విరిచి తీసుకొచ్చి, దానితో నన్ను కొట్టి, ఇంక నేను ఆ దెబ్బలు తట్టుకోలేక పడిపోతే, ' ఇంకెప్పుడూ ఇలాంటి తప్పు పనులు చెయ్యకు, పో ' అనేవాడు. ఇవ్వాళ నన్ను అలా అనే అన్నయ్య ఎక్కడినుంచి వస్తాడు. ఇక నేను ఉండను, నేను అగ్నిలోకి వెళ్ళిపోతాను. రామ! మిగిలిన ఈ వానరులు నీకు సీతాన్వేషణలో సహాయం చేస్తారు " అన్నాడు.

**1771. వాలిని చంపినది రాముడు అని తెలుసుకున్న తార రామునితో ఏమన్నది ?**

జ. "రామా! నువ్వు పరమధార్మికుడవు. అందుకే చేతులు జోడించి నమస్కరిస్తున్నాను. భూదేవిని మించి క్షమామూర్తివి. అందుకే అభివందనం చేస్తున్నాను. కరుణానిధివి. అందుకే నన్ను కాదనవనే నమ్మకంతో అడుగు తున్నానయ్యా! నాకు ఓ చిన్న సాయం చేసి పెట్టు." అని అన్నది.

**1772. తార రాముడిని ఏమని అడిగింది ?**

జ. "కంగారుపడకు! నా భర్తను బతికించమని నిన్ను అడగను. కాకపోతే ఏ బాణంతో నా భర్తను కడ తేర్చావో అదే బాణంతో నన్ను కూడా కడతేర్చమని వేడుకుంటున్నాను. ఆయన సన్నిధికి నన్ను చేర్చవయ్యా! ఈ చిన్న సాయం చెయ్యి! నీకు జన్మజన్మలకీ ఋణపడి ఉంటాను." అంది తార.

**1773. తార రాముడిని ఒప్పించడానికి ఏయే మాటలు మాట్లాడింది ?**

జ. "తాటకాంతకా! నన్ను కడతేర్చడంలో నీకు పుణ్యమే గానీ, పాపం అంటదయ్యా! స్త్రీవధ తగదని భావించకు." అంది తార. రాముని కాళ్ళ మీద పడి బోరుమంది.

**1774. రాముడు తారని ఏవిధంగా ఓదార్చాడు ?**

జ. "అమ్మా! వీరపత్నివైన నువ్వు, నీ భర్త వీరమరణానికి సంతోషించాలిగాని, శోకించకూడదు. సృష్టికర్త ఆదేశానుసారమే ఈ చావుపుట్టుకలు. ఊరడిల్లు. త్వర లోనే నీ కుమారుడు అంగదుడు యువరాజవుతాడు. ఆ ఆనందం కోసం వేచి చూడు."రామబాణంలాంటి మాట! రాముడు మాట ఇచ్చాడు.

**1775. రాముడు, తార అంగదులతో ఏమన్నాడు ?**

జ. "శోకిస్తూ కూర్చుంటే మరణించిన వారికి ఉత్తమ గతులు కలగవు. సంస్కారాలకు సిద్ధం కండి! కాలానికి పక్షపాతంగానీ, శత్రుమిత్రులుగానీ ఉండరు. శాస్త్ర ప్రకారం కర్మకాండకు



ఏర్పాట్లు చూడండి." అని అన్నాడు.

**1776. రాముడు కాల స్వభావం గురించి ఏమి చెప్పాడు ?**

జ. "ముల్లోకములు అన్ని కూడా కాలము అనుసరించే నడుస్తున్నాయి. మానవులు చేసే అన్ని కర్మలకు కాలమే మూలము. కాలము ననుసరించి అందరూ కాల ధర్మమునకు చెందవలసినవారే. కాకపోతే అటూ ఇటూ అంతే. జననమరణాలు నిర్ణయించేది కాలమే కానీ వేరు కాదు. ముల్లోకములు కాలమునకు లోబడి ప్రవర్తించాల్సిందే. కాలము ఎవరి పక్షమూ వహించదు. కాలమునకు పక్షపాతము లేదు. కాలమును ఎవరూ మార్చలేరు. కాలమును ఎవరూ వశపరచుకోలేరు. కాలమును ఎవరూ జయించలేరు." అంటూ రాముడు కాల స్వభావం గురించి సుగ్రీవునకు చెప్పాడు.

**1777. రాముని మాటలు విన్న లక్ష్మణుడు సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "ఓ సుగ్రీవా! రాముడు చెప్పిన మాటలు వింటివి కదా! వెంటనే వాలికి జరగవలసిన ప్రేతకార్యములు, దహన సంస్కారములు గూర్చి ఆలోచించు. అవసరమైన కట్టెలు, చందనపు కర్రలు తెప్పించు.తండ్రి మరణాన్ని తట్టుకోలేక పోతున్న అంగదున్ని ఓదార్చు. వాలిని ఊరేగింపుగా తీసుకొని పోవుటకు ఒక పల్లకీని సిద్ధం చేసి దానిని మోయడానికి తగిన బలిష్టులైన అయిన వాహకులను ఏర్పాటు చేయండి. ఈ కార్యములు అన్ని వేగంగా జరగాలి, ఆలస్యం చేయరాదు." అని అన్నాడు.

**1778. పల్లకిని మోయడానికి బలిష్టులైన అయిన వానరులను సిద్ధం చేసినది ఎవరు ?**

జ. తారుడు

**1779. పల్లకిని సిద్ధం చేశాక సుగ్రీవుడు ఏమన్నాడు ?**

జ. వాలిని అలంకరించి పల్లకిలో కూర్చోబెట్టిన తర్వాత, ఇప్పుడు మనము అన్నగారైన వాలికి ప్రేత కార్యములు నిర్వహించాలి. దానికి తగిన ఏర్పాట్లు చేయండి. కొంతమంది వానరులు పల్లకి ముందు నడుస్తూ రత్నములను వెదజల్లండి. భూలోకములో రాజులకు ఎటువంటి ఐశ్వర్యములు ఉండునో అటువంటి ఐశ్వర్యములతో వాలికి అంతిమ సంస్కారాలు చేయండి. " అని అన్నాడు.

**1780. వాలి మృతదేహం చూసిన తార ఏ విధంగా విలపించింది ?**

జ. "నాథా! నీవు మరణించిన ను నీ ముఖంలో ఉన్న తేజస్సు తగ్గలేదు చూడండి. నిన్ను చంపిన రాముడు ఒకే ఒక్క బాణంతో మా అందరినీ అనాథలుగా మార్చేశాడు. నాథా! చూడండి మీ భార్య లందరూ నిన్ను అనుసరించి అందరూ నీ వెంట వచ్చారు. నీ మంత్రులు అందరూ నీ చుట్టూ నిలబడి శోకించుచున్నారు వారితో మాట్లాడండి." అంటూ విలపించింది.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1781. వాలి శరీరాన్ని చితి మీదకు చేర్చినది ఎవరు ?**

జ. సుగ్రీవుడు, అంగదుడు

**1782. వాలి శరీరానికి నిప్పంటించినది ఎవరు ?**

జ. అంగదుడు

**1783. ఏ నదిలో వాలికి జల తర్పణములు విడిచారు ?**

జ. పంపానదిలో

గమనిక:- అంతిమ సంస్కారములు పూర్తి అయిన తరువాత సుగ్రీవుడు అంగదుడుని తీసుకుని రాముని వద్దకు వెళ్ళాడు.

**1784. వానరులందరి సమక్షంలో హనుమంతుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా! నీ కరుణాకటాక్షాల వల్ల సుగ్రీవుడు కిష్కింధను చేజిక్కించుకున్నాడు. ఇక ఆలస్యం దేనికి? లక్ష్మణునిసహా నువ్వు కిష్కింధకు విచ్చేసి, సుగ్రీవుణ్ణి పట్టాభిషిక్తుణ్ణి చెయ్యి. అందరం ఆనందిస్తాం." అని అన్నాడు.

**1785. హనుమంతుని మాటలకు రాముడు ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "దీక్ష ముగియకుండా నేను ఏ పల్లెగానీ, పట్నం గానీ ప్రవేశించడం నేరం. ఆ కారణంగా నేను కిష్కింధకు రాలేను. మంత్రివర్యులూ, ముఖ్యులూ మీరంతా కలసి సుగ్రీవునికి పట్టాభిషేకం చెయ్యండి. ఆనందిస్తాను. వెళ్ళి రండి." అని అన్నాడు.

**1786. రాముడు సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "నువ్వు అభిషిక్తుడైన వెంటనే అంగదుణ్ణి యువ రాజుని చేసి, అతన్ని గౌరవించు. అలాగే న్యాయబద్ధంగా రాజ్యాన్ని పాలించు." అన్నాడు రాముడు."ఆజ్ఞ" చేతులు జోడించి నమస్కరించాడు సుగ్రీవుడు."ఇక సీతాన్వేషణ గురించి...శ్రావణమాసంతో ప్రారంభం అయ్యే ఈ వర్షఋతువు నాలుగు మాసాలూ మన ప్రయత్నాలేవీ సాగవు కాబట్టి ఈ నాలుగు మాసాలూ నువ్వు రాజుగా సుఖించు. ఆనందించు." అన్నాడు రాముడు.

**1787. రాముని మాటలకు సుగ్రీవుడి ఏమని సమాధానమిచ్చాడు ?**

జ. "నీ ఇష్టం స్వామీ! నువ్వెలా చెబితే అలాగే." అన్నాడు సుగ్రీవుడు.

**1788. రాముడు సుగ్రీవునికి చేసిన సూచన ఏమిటి ?**

జ. "కార్తీకమాసం ప్రారంభం కాగానే సీతాన్వేషణకూ, దండయాత్రకూ సిద్ధంగా ఉండాలి. గుర్తుపెట్టుకో." అన్నాడు రాముడు. సరేనన్నాడు సుగ్రీవుడు. నమస్కరించి, సెలవు తీసుకున్నాడు.

**1789. సుగ్రీవుడి పట్టాభిషేకం ఎలా జరిగింది ?**

జ. కిష్కింధలో సుగ్రీవుని పట్టాభిషేకానికి అంతా సిద్ధమయ్యారు. చామరాలు, తెల్లగొడుగు, పుష్పాలు, పాలు, తెల్లని వస్త్రాలు, గంధాలు, అక్షతలు, పులిచర్మం, నెయ్యి మొదలైన శుభపదార్ధాలను పట్టుకుని పదహారుమంది కన్యలు వెంటరాగా, వస్త్రాలు, భూషణాలు, భోజనాదులతో బ్రాహ్మణులను తృప్తి పరిచారు ప్రముఖులు. సుగ్రీవునితో హోమం చేయించారు.



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

హోమానంతరం అతన్ని బంగారు సింహాసనం మీద కూర్చోబెట్టారు. కలశాల్లోని నదీ నదాలు, సముద్రాల నుండి తెచ్చిన జలాలతో అభిషేకించారతన్ని.సుగ్రీవుడు రాజు అయ్యాడు.తాను రాజు అయిన మరుక్షణం అంగదుణ్ణి యువరాజుగా ప్రకటించి, అతన్ని అభిషేకించాడు సుగ్రీవుడు. నగరం అంతా అలంకారాలు, పతాకాలతో పరిఢవిల్లింది. తనకీ, అంగదునికీ పట్టాభిషేకాలు జరిగిన సంగతి రామునికి తెలియజేసి, అంతఃపుర సుఖాల్లో మునిగిపోయాడు సుగ్రీవుడు. కాలం అందజేసిన అద్భుత చికిత్స మరుపుతో జరిగిందంతా మరచిపోయింది తార. దుఃఖం నుంచి కోలుకుంది.

గమనిక: అలా సుగ్రీవుడు తార, రుమలతో హాయిగా, సంతోషంగా కాలం గడపసాగాడు.

**1790. సుగ్రీవ, అంగదుడి పట్టాభిషేకం పూర్తయ్యాక రామలక్ష్మణులు ఎక్కడికి చేరుకున్నారు ?**

జ. సుగ్రీవ అంగదుల పట్టాభిషేకాల అనంతరం రామలక్ష్మణులు పంపానదీ తీరంలోని ప్రస్రవణం పర్వతానికి చేరుకున్నారు.

**1791. రామలక్ష్మణులు తమ నివాసముగా దేనిని ఎంచుకున్నారు ?**

జ. ఆ పర్వతము మీద ఉన్న ఒక పెద్ద గుహను తమ నివాసముగా ఎంచుకున్నారు

**1792. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! ఈ గుహ మనకు నివాసయోగ్యంగా ఉన్నది కదూ! వర్షాకాలం అంతా ఇక్కడే ఉందాము. ఇక్కడకు దగ్గరలో ఒక సరస్సు ఉంది అందులో అందమైన పద్మములు వికసించి ఉన్నాయి. కొంచెం దూరంలో ఒక నది ప్రవహిస్తూ ఉంది. ఆ నదిలో మనము స్నానాదులు చేయవచ్చును. పైగా ఇక్కడి నుండి కిష్కింద నగరం కనుచూపుమేరలోనే ఉంది. వానర రాజైన సుగ్రీవుడు తన భార్యను తిరిగి పొంది తన బంధువులతో సంతోషంగా జీవిస్తున్నాడు." అని అన్నాడు.

**1793. రాముడు తనలో తాను ఎందుకు బాధ పడుతున్నాడు ?**

జ. తూర్పు దిక్కుగా గల పంపానదీ రామునికి అనుక్షణం నవ్వుతున్న సీతను గుర్తు చేశాయి. హంసలూ, చక్రవాకపక్షులూ, నెమళ్ళూ సీతకి ఇష్టం. అవి రాముణ్ణి అంటిపెట్టుకుని తిరుగుతోంటే...సీత లేని లోటు అతన్ని మరింతగా బాధించింది.

**1794. రాముని గమనించిన లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "రామా నీవు వీరుడవు. వీరుడైన వాడు ఈ విధముగా దుఃఖించడం తగదు. దుఃఖముతో అన్ని పనులు నాశనమవుతాయి. నీవు భగవంతుడిని నమ్ముతావు. చేయవలసిన అన్ని పనులు సక్రమముగా చేస్తావు. ఎల్లప్పుడూ ధర్మంగా ప్రవర్తిస్తావు. ఇలానే దుఃఖ పడుతుంటే నీ భార్యను అపహరించిన దుర్మార్గుడైన రాక్షసుడిని ఏ విధంగా సంహరిస్తావు. కాబట్టి ఈ దుఃఖమును విడిచిపెట్టి ధైర్యాన్ని తెచ్చుకో అప్పుడు చక్కగా ఆలోచన చేయగలుగుతావు. రాక్షస సంహారం చేయగలుగుతావు. రామా! నీవు తలుచుకుంటే ముల్లోకములను గడగడలాడించగలవు అటువంటిది ఈ రావణుడు ఒక లెక్కా! ఈ వర్షాకాలం ముగిసిన వెంటనే శరత్కాలము

అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

రాగానే వానర వీరులతో కలిసి రాక్షస సంహారం చేయగలవు. నేను నీకు నీతులు చెప్పడం లేదు నీలో నివురుగప్పి ఉన్న పరాక్రమాన్ని ప్రజ్వలింప చేస్తున్నాను." అని లక్ష్మణుడు అన్నాడు.

**1795. లక్ష్మణుడి మాటలు విన్న రాముడు ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! నీవు నాకు నీతులు చెప్పలేదు. ఒక స్నేహితుడి మాదిరి హితబోధ చేశావు నా కర్తవ్యము నాకు గుర్తు చేశావు. అన్ని అనర్థాలకు కారణమైన ఈ దుఃఖమును విడిచిపెడుతున్నాను. ధైర్యము తెచ్చుకుంటున్నాను. శరత్కాలము కొరకు సుగ్రీవుని రాక కొరకు వేచి ఉంటాను." అని అన్నాడు.

**1796. రాముని మాటలు విని లక్ష్మణుడు సంతోషంతో ఏమన్నాడు ?**

జ. "రామా! ఈ నాలుగు నెలలు ఇట్టే గడిచిపోతాయి. సుగ్రీవుడు నీకు ఇచ్చిన మాట ప్రకారం సీతను వెతకడానికి వానరులను పంపిస్తాడు. శత్రుసంహారం జరిగి తీరుతుంది. అంతదాకా కోపము అణచిపెట్టి, ఓపిక వహించు. ఈ నాలుగు నెలలు మనం ఇక్కడే ఈ గుహలోనే ఆనందంగా గడుపుదాము." అని అన్నాడు.

**1797. వర్షాకాలములో ఆకాశం నుండి కారుతున్న వర్షపు దారలు రాముని కి ఏవిధంగా కనిపించాయి ?**

జ. సీత కలం నుండి కారుతున్న కన్నీళ్ళ మాదిరి రామునికి కనిపించాయి.

**1798. వర్షాకాల సమయమున ప్రకృతిని చూసి రాముడు ఏమనుకున్నాడు ?**

జ. "అయోధ్యలో కూడా సరయు నది నిండుగా ప్రవహిస్తూ ఉంటుంది. భరతుడు కూడా తన దైనందిన కర్మలు పూర్తిచేసుకుని ఆషాడ మాస వ్రతమును ప్రారంభించి ఉంటాడు భరతుడు అయోధ్యలో వ్రతములు చేస్తుంటే నేను ఇక్కడ నా భార్యను పోగొట్టుకుని దుఃఖిస్తున్నాను."అని అనుకున్నాడు.

**1799. రాముడు సుగ్రీవుని గురించి ఏమనుకున్నాడు ?**

జ. "సుగ్రీవుడి ఎప్పుడు వస్తాడో ఏమో! ఒకవేళ వచ్చినా ఈ వర్షాకాలంలో వానరులు వెళ్ళి వెతకడం అసాధ్యం కదా! అందుకే సుగ్రీవుడు వర్షాకాలం అయిపోయిన తర్వాత వస్తాడు అప్పుడు సీత అని వెతకడం సులభమవుతుంది సుగ్రీవుని కోసం వేచి ఉండక తప్పదు." అని అనుకున్నాడు.

**1800. కిష్కింధలో సుగ్రీవుని పరిస్థితి ఏ విధంగా ఉంది ?**

జ. వర్షాలు తగ్గాయి. మేఘాలూ, ఉరుములూ లేవు. ఆకాశం నిర్మలంగా ఉంది. రాత్రి అయితే చాలు! వెన్నెల విరబూస్తున్నది. కష్టాలు పడీపడీ బాగా అలసిన తర్వాత సంపదలూ, భోగాలూ లభించాయేమో! వాటిపట్ల తీరని మమకారాన్ని పెంచుకున్నాడు సుగ్రీవుడు. వాటిలో మునిగి తేలసాగాడు. రాచకార్యాలన్నీ మంత్రులకు అప్పగించి, నిరంతరం అంతఃపురంలోనే గడపసాగాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1801. సుగ్రీవుని వ్యవహారం ఎవరికి నచ్చలేదు ?**

జ. హనుమంతునికి

**1802. సుగ్రీవుని వ్యవహారం హనుమంతుడికి ఎందుకు నచ్చలేదు ?**

జ. సుగ్రీవుడు రాముడికి ఇచ్చిన మాట పట్టించుకోకుండా సమయాన్ని గడుపుతూ ఉండటం హనుమంతుడికి నచ్చలేదు. సుగ్రీవుని కలసి వాగ్దానం గురించి ఒకసారి గుర్తు చేయాలనుకున్నాడు.

**1803. హనుమంతుడు సుగ్రీవుని వద్దకు వెళ్లి సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "రాజా! సుస్థిరరాజ్యం, సంపదా, యశస్సూ లభించి నువ్వు ఆనందిస్తున్నావు. ఈ ఆనందంలో రామకార్యం మరచిపోతున్నావు. మిత్రుని కార్యం మరుగు చేయకు. త్వరలోనే సన్నాహాలు ప్రారంభించు. శీలవంతుడివి. యోగ్యుడివి. నిన్ను హెచ్చరించాల్సిన అవసరం లేదు. అయినా మంత్రిగా నా బాధ్యతను నేను నిర్వర్తిస్తున్నాను. వర్షాకాలం ముగిసింది. శీతకాలం ప్రారంభం కాబోతున్నది. ఇక ఆలస్యం చెయ్యకు. వెంటనే పని ప్రారంభించు." అని అన్నాడు.

**1804. ఒక రాజుకు ఏవి అత్యంత ముఖ్యమైనవి అని హనుమంతుడు అన్నాడు ?**

జ. కోశాగారము, సైన్యము, తన మిత్రులు, తన ప్రభుత్వము అత్యంత ముఖ్యమైనవని హనుమంతుడు సుగ్రీవునితో అన్నాడు.

**1805. సీతాన్వేషణ గురించి హనుమంతుడు సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. "ఓ రాజా! మిత్రునికి ఇచ్చిన మాట నెరవేర్చనివాడు అన్ని కష్టాలను ఎదుర్కొంటాడు. ఈ కార్యము చేసినా దానిని సకాలంలో చేయకపోతే, తరువాత ఎంత గొప్పగా చేసినా దానికి ఫలితం ఉండదు. పైగా ఆ పని చేయనట్టే అవుతుంది. ఓ రాజా! రాముని కార్యం చేయడంలో ఇప్పటికే సమయం మించిపోయింది. సమయం మించిపోయింది వానలు తగ్గి పోయాయి అని రామునికి తెలిసినా నిన్ను తొందర పెట్టడం మంచిది కాదని రాముడు నీ కోసం ఎదురు చూస్తున్నాడు. రాముడు వచ్చి నీ మాటను నీకు గుర్తు చేసే వరకు ఆగకు. ఓ రాజా! నీకు సాయం చేయని వారికి కూడా నీవు సాయం చేస్తావు కదా, అటువంటిది నీకు సాయం చేసిన రాముని విషయంలో ఎందుకు ఇంత ఆలస్యం చేస్తున్నావు ? మనసు మనసులో లేని రాముడు, బాధలో ఉన్న రాముడు, నీ రాకకోసం ఎదురు చూస్తున్నాడు. వెంటనే వానరవీరులను రప్పించు. సీతాన్వేషణకు పూనుకో." అన్నాడు హనుమ.

**1806. హనుమంతుడి మాటలు విన్న సుగ్రీవుడు ఎవరిని పిలిపించాడు ?**

జ. నీలుడిని పిలిపించాడు.

**1807. సుగ్రీవుడు నీలుడుని ఏమని ఆదేశించాడు ?**

జ. సీతాన్వేషణ కొరకు అన్ని దిక్కులలో ఉన్న వానరులందరినీ కిష్కింధకు రప్పించమని ఆదేశించాడు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1808. సుగ్రీవుడు వానరులను ఏమని ఆదేశించాడు ?**

జ. "పదిహేను దినములలో వానరులందరూ కిష్కింధకు చేరుకోవాలి ఆ గడువు మించితే మరణదండన విధించబడుతుంది." అని ఆదేశించాడు.

**1809 హనుమంతుని, అంగదుని సుగ్రీవుడు ఏమని ఆదేశించాడు ?**

జ. హనుమంతుని అంగదుని కొంతమంది వానర ముఖ్యులను కలుసుకోవాలని ఆదేశించాడు.

**1810. సుగ్రీవుడు అందరినీ ఆదేశించిన తరువాత ఎక్కడికి వెళ్లి పోయాడు ?**

జ. అంతఃపురమునకు వెళ్ళిపోయాడు.

**1811. సుగ్రీవుని రాక గురించి రాముడు ఏమనుకున్నాడు ?**

జ. వర్షాకాలము గడిచిపోయినను సుగ్రీవుడు తన వద్దకు రానందుకు రాముడు చింతిస్తున్నాడు.

**1812. రాముడు సుగ్రీవుని గురించి ఏమనుకున్నాడు ?**

జ. సుగ్రీవుడు కామాసక్తుడై తనకు ఇచ్చిన మాట మరిచాడని, తన భార్య సీతను తలచుకుని రాముడు దుఃఖిస్తున్నాడు.

**1813. రాముడు సీత గురించి ఏమి ఆలోచిస్తున్నాడు ?**

జ. "ఈ శరత్కాలములో పండు వెన్నెలలో సీతతో కూడా విహరించవలసిన తాను భార్యా వియోగము అనుభవించవలసి వచ్చిందే అని మనసులో ఆరాటపడుతున్నాడు. ఒకవేళ బ్రతికి ఉంటే ఈ శరత్కాల రాత్రులను సీత ఏ విధంగా గడుపుతూ ఉందో." అని రాముడు ఆలోచిస్తున్నాడు.

**1814. రాముడు బాధ పడుతూ ఉండటం చూసి లక్ష్మణుడు ఏమన్నాడు ?**

జ. "రామా నీవు ఈ విధంగా బాధపడటం వలన ఎటువంటి ప్రయోజనమూ లేదు దీని వలన మానసిక స్థైర్యం దెబ్బతింటుంది. ఏ కార్యము సిద్ధించదు కావున నీ మనసులో ఉన్న చింతను తొలగించి మనసును నిర్మలంగా చేసుకొని కాగల కార్యము నందు శ్రద్ధ చూపు ధైర్యం చేత ఏ కార్యమునైనా సిద్ధింపచేసుకొనవచ్చును కదా! మనం ధైర్యంగా ఉంటే దైవము కూడా మనకు తోడుపడుతుంది. ముందు సుగ్రీవుడు మనకు ఎంతవరకు సహాయపడగలడో ఆలోచించాలి." అని లక్ష్మణుడు రామునికి కర్తవ్యమును బోధించాడు.

**1815. లక్ష్మణుని మాటలు విన్న రాముడు ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! అప్పుడప్పుడూ నా మనస్సు అలా దైన్యము చెందుతూ ఉంటుంది. నీ మాటలతో మరలా ధైర్యం తెచ్చుకుంటూ ఉంటాను. లక్ష్మణా! వర్షాకాలం పూర్తి అయ్యింది. శరత్కాలం ప్రవేశించినది, ఆకాశం నిర్మలంగా ఉంది రాత్రిళ్లు చంద్రుడు తన తేజస్సుతో ఈ జగత్తు అంతా తేజోమయం చేస్తున్నాడు." అని అన్నాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1816. రాముడు సుగ్రీవుని గురించి లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! రాజులు శత్రురాజుల మీద దండయాత్రలు చేయుటకు సమయము ఆసన్నమయింది. కానీ సుగ్రీవుడి ఎందుకో ఇం నా వద్దకు రాలేదు. పోనీ సీతాన్వేషణకు సన్నాహాలు చేస్తున్నాడా? అంటే అదీ లేదు. నేను ఇక్కడ సీతా వియోగ దుఃఖముతో అలమటిస్తుంటే అక్కడ సుగ్రీవుడు కామ భోగాలలో మునిగి
తేలుతున్నాడు." అని అన్నాడు.

**1817. రాముడు తన గురించి తాను ఏమనుకుంటున్నాడు ?**

జ. "ఈ రాముడు తండ్రి చేత రాజ్యము నుండి వెళ్లగొట్టబడిన ఒక అనాధ. పైగా రావణుడు అతని భార్యను అపహరించాడు. నా శరణువేడారు ప్రస్తుతము అతనికి నేనే దిక్కు. అని సుగ్రీవుడు  అవమానిస్తున్నాడు. సుగ్రీవుడు తన పూర్తికాగానే నాతో చేసుకున్న ఒడంబడికను మరిచిపోయినట్టు ఉన్నాడు." అని అనుకుంటున్నాడు.

**1818. రాముడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. "నువ్వు వెంటనే కిష్కింధకు వెళ్ళు. మదవతుల్నీ, మద్యాన్నీ మరిగి, మనల్ని ఉపేక్షించిన సుగ్రీవునితో గట్టిగా చెప్పు." అని అన్నాడు.

**1819. సుగ్రీవునికి ఏయే విషయాలు చెప్పమని రాముడు లక్ష్మణునితో చెప్పాడు ?**

జ. ఎవడైతే చేసిన ఉపకారాన్ని మరిచిపోయి తిరిగి ప్రత్యుపకారం చెయ్యడో, వాడు పురుషాధముడు అని శాస్త్రం చెబుతుంది. ఒకమాట నోటివెంట వస్తే ఆ మాటకి ఎవడు కట్టుబడిపోతాడో, వాడిని పురుషోత్తముడు అంటారు. తమ పనులు పూర్తి చేసుకొని, తన మిత్రులకి అక్కరకు రాకుండా జీవితాన్ని గడుపుకుంటున్నవాడి యొక్క శరీరం పడిపోయిన తరువాత కుక్కలు కూడా వాడి శరీరాన్ని తినడానికి ఇష్టపడవు. ఇవ్వాళ సుగ్రీవుడు అటువంటి కృతఘ్నుతా భావంతో ప్రవర్తిస్తున్నాడు. నేను మళ్ళీ కోదండాన్ని పట్టుకొని వేసే బాణముల యొక్క మెరుపులని చూడాలని, నా వింటినారి యొక్క ధ్వనిని వినాలని సుగ్రీవుడు అనుకుంటున్నట్టు ఉన్నాడు. రాముడికి కోపం వచ్చి యుద్ధ భూమిలో నిలబడిననాడు, రాముడి స్వరూపం ఎలా ఉంటుందో సుగ్రీవుడు మరిచిపోయినట్టున్నాడు. అందుకని, లక్ష్మణా! నువ్వు ఒకసారి కిష్కిందకి వెళ్ళి ' మా అన్నగారు కోపం వచ్చి కోదండాన్ని పట్టుకొని బాణములు విడిచిపెడుతున్నప్పుడు ఆయన రూపం చూడాలని అనుకుంటున్నావా సుగ్రీవా ?" అని అడుగు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1820. సుగ్రీవునికి ఇంకా ఏ మాటలు చెప్పమని రాముడు అన్నాడు ?**

జ. అలాగే నేను చెప్పానని ఈ మాట కూడా చెప్పు ' వాలి ఏ దారిలో వెళ్ళిపోయాడో ఆ దారి ఇంకా మూసేయ్యలేదని చెప్పు. చేసుకున్న ఒప్పందానికి కట్టుబడి ఉండమని చెప్పు. లేకపోతె నీ అన్న వెళ్ళిన దారిలో నిన్ను పంపడానికి మా అన్నయ్య సిద్ధపడుతున్నాడు ' అని చెప్పు. ఆనాడు ధర్మము తప్పిన వాలిని ఒక్కడినే ఒకే బాణంతో చంపాను, ఈనాడు సుగ్రీవుడు ధర్మం తప్పినందుకు ఒక బాణంతో సపరివారంగా అందరినీ పంపించేస్తానని చెప్పు " అని రాముడన్నాడు.

**1821. లక్ష్మణుడు రామునితో ఏమన్నాడు ?**

జ. "అన్నయ్యా! వానరుడైన ఈ సుగ్రీవుడు మంచివాడిలా ప్రవర్తించడం లేదు. తాను చేసే పనుల వలన కలిగే ఫలితములను తెలుసుకోవడం లేదు. మాట తప్పినందుకు సుగ్రీవుడికి కాలం మూడింది. అనుకున్న ఒప్పందం ప్రకారం ప్రత్యుపకారం చేయవలెనని ఆలోచన చేయడం లేదు. వీడిని తన అన్న వాలి వద్దకు పంపించడమే ఉత్తమము. ఇటువంటి వాడు రాజ్యము చేయుటకు అనర్హుడు. వాడిని చంపకుండా వదలను. అంగదునికి పట్టాభిషేకము చేద్దాము. సీతను వెతకడంలో అంగదుడే మనకు సహాయపడతాడు." అని ఆవేశంతో అన్నాడు.

**1822. లక్ష్మణుని ఆవేశాన్ని చూసిన రాముడు ఏమన్నాడు ?**

జ. "లక్ష్మణా! సుగ్రీవుడు పాపం చేశాడని మనం కూడా పాపం చేస్తామా! సుగ్రీవుని చంపి ఎందుకు పాపం మూట కట్టుకుంటావు. నీలోని వివేకంతో ఆలోచించు. కోపాన్ని వదిలిపెట్టు. సుగ్రీవునితో మనకు స్నేహపూర్వక ఒప్పందం ఉంది. సుగ్రీవుడు అన్న మాట తప్పాడు. మనము కూడా అతనితో సానుకూలంగా మాట్లాడి కార్యము చక్కబరచుకోవాలి. కాబట్టి ముందు సుగ్రీవునితో సౌమ్యముగా మాట్లాడు వినకపోతే తగిన విధంగా దండించవచ్చును." అని అన్నాడు .

**1823. కిష్కింధకు వెళ్ళగానే లక్ష్మణుడు ఎవరి మాదిరి నిలబడ్డాడు ?**

జ. తన ధనస్సును చేతపట్టుకుని యమధర్మరాజు వలె నిలబడ్డాడు.

**1824. కిష్కింధలో వానరుల ముందు నిలబడి లక్ష్మణుడు ఏమి ఆలోచిస్తున్నాడు ?**

జ. తాను సుగ్రీవునితో ఏమి మాట్లాడాలి దానికి సుగ్రీవుడి ఇచ్చే సమాధానంకి తిరిగి తాను ఏమి మాట్లాడాలి అని ఒకటికి రెండుసార్లు ఆలోచించుకున్నాడు లక్ష్మణుడు.

**1825. లక్ష్మణుని చూసిన వానరములు ఏమి చేశాయి ?**

జ. చేతికందిన చెట్ల కొమ్మలను రాళ్లను పట్టుకొని లక్ష్మణుడికి ఎదురుగా నిలబడి ఉన్నారు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1826. వానరములను చూసిన లక్ష్మణుడు ఏమి చేశాడు ?

జ. వానరులను చూసి లక్ష్మణుడు హూంకరించాడు. వానరులందరూ భయపడి తలో దిక్కుకు పారిపోయారు.

1827. లక్ష్మణుని రాక గురించి సుగ్రీవునికి తెలిపినది ఎవరు ?

జ. కొంత మంది వానరులు సుగ్రీవుని వద్దకు పరుగు పరుగున పోయి లక్ష్మణుడు వచ్చి కోపముతో ద్వారము వద్ద నిలబడి ఉన్నాడని చెప్పారు.

1828. సుగ్రీవుడు వానరముల మాటలు ఎందుకు పట్టించుకోలేదు ?

జ. తారతో కూడి కామసుఖములు అనుభవిస్తున్న సుగ్రీవుడు వారి మాటలను పట్టించుకోలేదు.

1829. లక్ష్మణుని ఆవేశాన్ని చూసిన వానరములు ఏమనుకున్నాయి ?

జ. తమ మీద దాడి చేసేందుకే లక్ష్మణుడు వస్తున్నాడని భావించి, రాళ్ళూ, చెట్లకొమ్మలూ పట్టుకుని ప్రాకారాల మీద నిల్చున్నారు. లక్ష్మణుడు బాణాన్ని సంధిస్తే, వాళ్ళు రాళ్ళతోనూ, చెట్లతోనూ సమాధానం చెప్పేందుకు సిద్ధమయ్యారు. వానరవీరుల ప్రయత్నాలను పసిగట్టాడు లక్ష్మణుడు. కోపంతో రెచ్చిపోయాడు. అయినా అన్న రాముడి మీద గౌరవంతో అమర్యాదగా ప్రవర్తించరాదని నిశ్చయించుకున్నాడు.

1830. తనకు దగ్గరగా ఉన్న వానరులలో లక్ష్మణుడు ఎవరి ని పిలిచాడు ?

జ. అంగదుడిని

1831. లక్ష్మణుడు అంగదునితో ఏమన్నాడు ?

జ. "కుమారా! నీవు వెళ్లి నీ పినతండ్రి సుగ్రీవునికి నేను వచ్చానని తెలియజేయి." అన్నాడు.

1832. అంగదునితోపాటు సుగ్రీవుని వద్దకు వెళ్లిన మంత్రులు ఎవరు ?

జ. ప్లక్షుడు, ప్రభావుడు

1833. అంగదుడు సుగ్రీవుని వద్దకు వెళ్ళగానే ఏమి చేశాడు ?

జ. అంగదుడు లోపలికి వెళ్ళగానే సుగ్రీవుడు, రుమ పాదములకు నమస్కరించాడు. లక్ష్మణుడి రాక గురించి సుగ్రీవుడికి తెలియజేశాడు.

1834. సుగ్రీవుడు అంగదుని మాటలు ఎందుకు పట్టించుకోలేదు ?

జ. సుగ్రీవుడు మద్యం మత్తులో ఉన్నాడు. అందుకని అంగదుడు ఏమి చెప్పాడో అతనికి వినపడలేదు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM
అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1835. అంగదునితో పాటు వచ్చిన మంత్రులు సుగ్రీవునితో ఏమన్నారు ?**

జ. "ఓ రాజా! సుగ్రీవా! రామలక్ష్మణుల అనుగ్రహం తో నీకు రాజ్యము లభించింది వారు నీకు మిత్రులు లక్ష్మణుడు వచ్చి ద్వారము వద్ద ధనుర్ధారియై నిలబడి ఉన్నాడు. అతనిని చూచి వానరులంతా వణికిపోతున్నారు రాముడు నీతో చెప్పమన్న మాటలు చెప్పుటకు లక్ష్మణుడు నీ వద్దకు వచ్చాడు తాను వచ్చినట్టు నీతో చెప్పమని లక్ష్మణుడు అంగదుడిని పంపించాడు. లక్ష్మణుడు అమితమైన కోపముతో ద్వారంవద్ద నీకొరకు వేచిఉన్నాడు. నీవు వెంటనే వెళ్ళి లక్ష్మణుని కలుసుకుని అతనికి నమస్కరించి అతని కోపమును తగ్గించు నీవు రామునితో చేసుకున్న ఒప్పందం ప్రకారం సాయం చేస్తానని లక్ష్మణుడికి వినయంగా చెప్పు. రాముడు ఏమి చెప్పి పంపాడో అది చేయడమే ప్రస్తుత నీ కర్తవ్యము." అని హితబోధ చేశారు.

**1836. సుగ్రీవునికి మద్యం మత్తు ఎప్పుడు దిగింది ?**

జ. లక్ష్మణుడు కోపంతో వచ్చి ద్వారం వద్ద నిలబడి ఉన్నాడు అని తెలుసుకున్న తరువాత సుగ్రీవునికి మద్యం మత్తు దిగింది.

**1837. సుగ్రీవుడు మంత్రులతో ఏమన్నాడు ?**

జ. "అయ్యో! లక్ష్మణుడికి ఎందుకు కోపం వచ్చింది.

నేనేమీ ఆయనతో చెడుగా మాట్లాడలేదే! ఏమీ తప్పుగా ప్రవర్తించలేదే! మరి లక్ష్మణునికి ఎందుకు కోపం వచ్చినట్టు. నా శత్రువులెవరో లక్ష్మణునికి నా గురించి చెడుగా చెప్పి ఉంటారు. మీరు అందరూ ఆలోచించి లక్ష్మణునితో ఏవిధంగా మాట్లాడాలో నిర్ణయం చేయండి. రాముడు లాంటి మిత్రుడు దొరకడమే కష్టం అటువంటిది ఆయనను నేను ఎందుకు వదులుకుంటాను. రాముడు నాకు చేసిన సహాయము ఈ జన్మలో మరువలేనిది. నేను ఎంత చేసినా రాముడు చేసిన సహాయము నీకు సాటి రాదు. కానీ చిన్నచిన్న విషయాలకు కూడా స్నేహమునకు విఘాతము కలుగుతుంది. అందుకే నేను రామునికి భయపడుతున్నాను." అని సుగ్రీవుడు అన్నాడు.

**1838. సుగ్రీవుడి మాటలు విని హనుమంతుడు ఏమన్నాడు ?**

జ. " సుగ్రీవా! నీకు ఇంకా బోధపడలేదు. నీయందు రాముడికి ఉన్నది ప్రతీకారేచ్ఛ కోపం కాదు, ఆయనకి నీయందున్నది ప్రేమతో కూడిన కోపం. నువ్వు నీ భార్యలతో ఉన్నావు, రాజ్యాన్ని పొందావు, వేళ దాటిపోయినా సుఖాలు అనుభవిస్తున్నావు. కాని రాముడికి భార్య లేదు, రాజ్యం లేదు, నీకు ఉపకారం చేశాడు, నీకు సమయం ఇచ్చాడు, నగరానికి కూడా రాకుండా బయట ఒక గుహలో పడుకుంటున్నాడు. ఇంతకాలం ఎదురు చూశాడు, కాని నీ నుండి సహకారం లభించకపోవడం వలన బాధపడ్డాడు. కాబట్టి ఆ బాధలోనుండి వచ్చే మాట నువ్వు వినడానికి కొంచెం కష్టంగానే ఉంటుంది.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

కాని, నువ్వు వినడానికి కష్టంగా ఉందని కాదు వినవలసింది, అవతలివాడి కష్టం ఎంతుంటే ఆ మాట వచ్చిందో నువ్వు గమనించాలి. నువ్వు బాగా తప్పతాగి ఉన్నావు కాబట్టి ' రాముడు నన్ను ఇంతమాట అంటాడ ' అని వినవద్దు. ఇప్పుడు లక్ష్మణుడు కోపంగా మాట్లాడితే, అంజలి ఘటించి విను తప్ప కోపగించుకోమాకు " అన్నాడు.

1839. లక్ష్మణుని లోపలకి ఆహ్వానించినది ఎవరు ?

జ. సుగ్రీవుని ఆదేశముల ప్రకారము అంగదుడు మొదలగువారు వెంటనే వెళ్లి వినయంగా లక్ష్మణుని లోపలకి ఆహ్వానించారు. లక్ష్మణుడు కిష్కింధ నగరం లోకి ప్రవేశించాడు.

1840. లక్ష్మణుని చూసి వానరులు ఏమి చేశారు ?

జ. లక్ష్మణుని చూచి వానరులందరూ భక్తితో నమస్కరించారు. లక్ష్మణుని మొహంలో కోపాన్ని చూచి వానరులు భయంభయంగా దూరం దూరంగా నిలబడ్డారు.

1841. రాజ మార్గంలో వెళుతున్న లక్ష్మణుడు ఎవరెవరి గృహములను చూశాడు ?

జ. అంగదుడు, మైందుడు, ద్వివిదుడు, గవయుడు, గవాక్షుడు, గజుడు, శరభుడు, విద్యున్మాలి, సంపాతి సూర్యాక్షుడు, హనుమంతుడు, వీరబాహుడు, సుబాహుడు, నలుడు, కుముదుడు, సుషేణుడు, తారుడు, జాంబవంతుడు, దధివక్త్రుడు, నీలుడు, సుపాటలుడు, సునేత్రుడు మొదలగు వానరవీరులను గృహములను లక్ష్మణుడు చూశాడు.

1842. సుగ్రీవుని భవనము ఎవరి భవనము వలె ప్రకాశిస్తున్నది ?

జ. దేవేంద్రుని భవనము వలె వెలిగిపోతున్నది.

1843. సుగ్రీవుని భవనము ఏ శిఖరం వలే ప్రకాశిస్తూ ఉంది ?

జ. కైలాశ పర్వత శిఖరం వలె తెల్లగా ప్రకాశిస్తూ ఉంది.

1844. ఆ భవనమును కావాలి కాస్తున్నది ఎవరు ?

జ. కొంత మంది వానరులు ఆయుధములు ధరించి ఆ భవనము నిరంతరము కావలి కాస్తున్నారు.

1845. అంతఃపురములోకి వెళ్లేముందు లక్ష్మణుడు ఎన్ని గవాక్షము దాటాడు ?

జ. ఏడు గవాక్షములు దాటి అంతఃపురములోకి ప్రవేశించాడు.

1846. అంతఃపురము లోపలినుండి లక్ష్మణునికి ఏమే ధ్వనులు వినిపిస్తున్నాయి ?

జ. లోపలినుండి మధురమైన వీణానాదములు వివిధ వాద్యధ్వనులు వినిపిస్తూ ఉన్నాయి.

1847. లక్ష్మణుడు అంతఃపురములో ఎవరిని చూసి కొంచెం దూరంగా నిలబడ్డాడు ?

జ. అంతఃపురం లోపల అత్యంత సుందరమైన స్త్రీలు అటూ ఇటూ తిరుగుతున్నారు అందుకని లక్ష్మణుడు వెళ్లి కాస్త దూరంగా నిలబడ్డాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1848. లక్ష్మణుడు వచ్చాడని సుగ్రీవుడు ఏవిధంగా తెలుసుకున్నాడు ?**

జ. లక్ష్మణుడు తన ధనస్సును ఎక్కు పెట్టి వింటినారిని మ్రోగించాడు. ఆ ధ్వని విన్న సుగ్రీవుడు ఆసనం నుంచి లేచి లక్ష్మణుడు వచ్చాడని తెలుసుకున్నాడు.

**1849. సుగ్రీవుని పక్కన ఎవరున్నారు ?**

జ. తార

**1850. సుగ్రీవుడు తారతో ఏమన్నాడు ?**

జ. "ప్రేయసీ! లక్ష్మణుడు ఎందుకు కోపంగా ఉన్నాడో నువ్వు తెలుసుకోవాలి. తెలుసుకోవడమేకాదు, నువ్వు అతన్ని శాంతింపచెయ్యాలి." అన్నాడు. నేనా? అన్నట్టుగా ఆశ్చర్యంగా చూసింది తార. తల విదిల్చి, కళ్ళు పెద్దవి చేసి చూసింది."నీకేమీ భయం అక్కరలేదు. నిన్ను చూడగానే లక్ష్మణుడు శాంతిస్తాడనే నమ్మకం నాకున్నది. ఎక్కడ ఎవరి దగ్గర ఎలా ప్రవర్తించాలో లక్ష్మ ణునికి బాగా తెలుసు. నువ్వు అతనితో మాట్లాడుతూ ఉండు, నేను ఈ లోపు బలాన్ని పుంజుకుని వస్తాను." అన్నాడు సుగ్రీవుడు.

**1851. లక్ష్మణునికి కోపం ఎప్పుడు తగ్గింది ?**

జ. సుగ్రీవుడు తారను లక్ష్మణుని వద్దకు వెళ్ళమని చెప్పగానే తార లక్ష్మణుని వద్దకు వచ్చింది. తారను చూడగానే లక్ష్మణునికి కోపం తగ్గిపోయింది.

**1852. తార లక్ష్మణుని ఏమని ప్రశ్నించింది ?**

జ. "ఓ రాజకుమారా! నీ కోపమునకు కారణమేమి ? ఇక్కడ నీకు ఎవరుఎదురు చెప్పారు ? నీ ఆజ్ఞను దిక్కరించిన వాడు ఎవడు ?"అని సూటిగా ప్రశ్నించింది.

**1853. లక్ష్మణుడు తారకు ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "నీ భర్త యొక్క ప్రవర్తన ఆయన భార్యవైన నీకు తెలియడం లేదా. నీ భర్త ధర్మాన్ని పక్కన పెట్టేసి కేవలం కామమునందే కాలాన్ని గడుపుతున్నాడు.
రాజన్నవాడు అనుభవించాల్సింది కేవలం కామము ఒక్కటే కాదు. రాజు మొట్టమొదట మంత్రి పరిషత్తుతో కూడి సమాలోచన చేసి రాజ్యకార్య నిర్వహణ చెయ్యాలి. ఇవన్నీ నీ భర్త చేస్తున్నాడా?. వర్షాకాలంలో వెతకడానికి కష్టంగా ఉంటుంది కాబట్టి ఈ నాలుగు నెలలు సుఖములను అనుభవించి నాలుగు నెలల తరువాత స్నేహితుడికి ఇచ్చిన మాట ప్రకారం సహాయం చెయ్యమంటే, ఇచ్చిన సమయం గడిచిపోయినా ఇంకా కామసుఖాలని అనుభవిస్తూ ఉన్న సుగ్రీవుడిది దోషం కాదా?. ఇవ్వాళ నీ భర్త నిరంతర మధ్యపానం చేస్తుండడంవలన ఆయన బుద్ధియందు వైక్లవ్యం ఏర్పడింది. అందుచేత ఆ మధ్యపానమునందు రమిస్తున్న సుగ్రీవుడు పురుషార్ధములయందు చెడిపోయాడు." అన్నాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1854. లక్ష్మణుని మాటలు విన్న తార ఏమన్నది ?**

జ. "మీరు గొప్పవారు. మహారాజులు. రాజులు దుర్బలుణ్ణి క్షమిం చాలి కాని, కోపగించుకోకూడదు. నా నాథుడు చేసిన తప్పుకి రాముడు ఆగ్రహించడంలో అర్థం ఉంది. లేదనను. కాకపోతే కామం ముందు కర్తవ్యం తెలిపోతుం దయ్యా! మహర్షులే ఈ విషయంలో తప్పటడుగులు వేశారు. మేమెంత ? వానరులం. స్వభావరీత్యా చపలులం. కష్టాలు పడీపడీ, సుఖాలకి అర్రులు చాచి చాచీ అలసిపోయిన వేళ సుగ్రీవునికి చెప్పలేనన్ని సుఖాలు లభించాయి. లభించినంతనే వాటిని జుర్రుకోవడంలో అతను కాలాలూ, వ్యవధులూ మరచిపోయాడు. తప్పే! కాక పోతే రామకార్యంలో అతను అప్రమత్తంగా లేడు. ససైన్యంగా వానరసేనా నాయకుల్ని కిష్కింధకు చేరుకోమని సుగ్రీవుడు పదిహేను రోజుల క్రితమే కబురంపాడు. వారంతా ఇవాళో రేపో ఇక్కడికి వస్తారు. ఇది అబద్ధం కాదు." అన్నది తార.

లక్ష్మణా! నువ్వు ప్రత్యేకించి ఇక్కడికి వచ్చి అరుస్తున్నావు కాని, రాముడు బాణం వేస్తే ఆ ప్రభావం ఎలా వుంటుందో నాకు తెలుసు, సుగ్రీవుడు ఎంత విలువైన కాలాన్ని చేజార్చుకున్నాడో నాకు తెలుసు, దానివల్ల రాముడు ఎంత బాధపడుతున్నాడో నాకు తెలుసు. ఈ మూడు తప్పులు జెరిగాయి కనుక మీకు ఉపకారం ఎలా చెయ్యాలో కూడా నాకు తెలుసు. మన్మధుడి బాణాలు ఎంత తీవ్రంగా ఉంటాయో, ఆ బాణాల దెబ్బకి కామానికి ఎంత తొందరగా పడిపోతారో నాకు తెలుసు. ఏ కాముని బాణాల దెబ్బకి సుగ్రీవుడు ఇలా ఉన్నాడో నాకు తెలుసు, ఆ సుగ్రీవుడు ఎవరి పొందుయందు సంతోషంగా ఉన్నాడో నాకు తెలుసు. శత్రువులని చంపే ఓ లక్ష్మణా! ఇవ్వాళ సుగ్రీవుడు తన ఇంద్రియాలకి లొంగిపోయాడు. అంతేకాని ఆయనకి రాముడి మీద ఎటువంటి ద్వేషభావము లేదు, అందుకని నువ్వు ఆయనని క్షమించి తీరాలి. నీవు అంతఃపురంలోకి వచ్చి సుగ్రీవుడితో మాట్లాడు." అని అన్నది.

**1855. లక్ష్మణుడు సుగ్రీవుని మందిరములోకి ప్రవేశించినపుడు సుగ్రీవుడు ఏమిచేస్తున్నాడు ?**

జ. సుగ్రీవుడు కనకపు సింహాసనము మీద తన భార్య రుమతో సహా కూర్చుని ఉన్నాడు.

**1856. అంతపురంలో నిలబడిఉన్న లక్ష్మణుడు సుగ్రీవుని కంటికి ఎవరివలె కనపడ్డాడు ?**

జ. సుగ్రీవునికి ధనుర్బాణాలు ధరించిన లక్ష్మణుడు దండధరుడైన యముడి వలె కనబడ్డాడు.

**1857. లక్ష్మణుని చూడగానే సుగ్రీవుడు ఏమి చేశాడు ?**

జ. సుగ్రీవుడు తన ఆసనము నుండి కిందికి దిగాడు అతనితో పాటు అతని భార్యలు రుమ మొదలగు స్త్రీలు కూడా లేచి నిలబడ్డారు.

**1858. స్త్రీల మధ్యలో నిలబడి ఉన్న సుగ్రీవుని చూసి లక్ష్మణుడు ఏమన్నాడు ?**

జ. " సుగ్రీవా! రాజన్నవాడు ఉత్తమమైన అభిజనంతో కూడి ఉండాలి, జాలికలిగినవాడై ఉండాలి,

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

ఇంద్రియములను గెలిచినవాడై ఉండాలి, చేసిన ఉపకారాన్ని మరిచిపోనివాడై ఉండాలి, మాట తప్పనివాడై ఉండాలి. అటువంటి వాడిని ఈలోకం రాజని గౌరవిస్తుంది. మిత్రుడి దగ్గర సహాయం పొంది, ఆ మిత్రుడికి తిరిగి ఉపకారం చెయ్యనివాడిని ఈ లోకం క్రూరుడు అని పిలుస్తుంది." అని అన్నాడు.

**1859. అశ్వము దానము చేస్తానని చెప్పిన వాడు చేయకపోతే అతనికి ఏ పాపం కలుగుతుంది ?**

జ. నూరు అశ్వములను చంపిన పాపమును పొందుతాడు.

**1860. గోవును దానం చేస్తానని మాట తప్పితే ఏమి జరుగుతుంది ?**

జ. వేయి గోవులను చంపిన పాపం అంటుకుంటుంది.

**1861. మిత్రునికి మాట ఇచ్చి తప్పితే ఏమి జరుగుతుంది ?**

జ. తనను, తన బంధువులను చంపిన వాడితో సమానము. అతనికి దుర్గతులు తప్పవు.

**1862. చేసిన మేలు మరిచిపోయే వాడిని ఏమంటారు ?**

జ. కృతఘ్నుడు

**1863. కృతఘ్నుడి గురించి బ్రహ్మ దేవుడు పలికిన మాటలు ఏవి ?**

జ. "గోవును చంపిన వాడికి, మద్యపానము చేసిన వాడికి, దొంగతనం చేసిన వారికి, ఒక వ్రతం చేస్తాను అని చెయ్యడం మానేసినవాడికి ప్రాయశ్చిత్తము కలదు కానీ, చేసిన మేలు మరిచిపోయిన కృతఘ్నునికి ఎలాంటి ప్రాయశ్చిత్తము లేదు." అని అన్నాడు.

**1864. లక్ష్మణుడు సుగ్రీవుడిని ఏమని నిందించాడు ?**

జ. "ఓ సుగ్రీవా! ముందు నీ పని పూర్తి చేసుకున్నావు. ఇప్పుడు రాముని పనిచేయడానికి ఉత్సాహం చూపడం లేదు. నీవు అసత్యం పలికే వాడివి, కృతఘ్నుడవు, దుర్మార్గుడవు. నీవు కోరిన ప్రకారం రాముడు నీ అన్న వాలిని చంపి రాజ్యమును, నీ భార్యను ఇప్పించాడు. నీవు కూడా చేసిన ప్రతిజ్ఞ ప్రకారము సీతను వెతకడానికి రామునికి సాయం చేయాలి కదా! కానీ నీవు నీ ప్రతిజ్ఞను నిలుపుకోకుండా ఇలా స్త్రీలతో సుఖాన్ని పొందడం తగునా! నీవు ఇలాంటి వాడివని రామునికి తెలియదు. తెలిస్తే నీతో స్నేహం చేసేవాడు కాదు. నీవంటి దుర్మార్గుడిని, అసత్యవాదిని, పాపాత్ముని, చెడ్డబుద్ధి కలిగిన వాడిని కిష్కింధకు రాజుని చేసేవాడు కాదు. సుగ్రీవా! రామునికి ప్రత్యుపకారం చేయకపోతే నీవు కూడా వాలిని కలుసుకుంటావు. నీకు రాముని ధనుస్సు నుండి వెలువడిన బాణము శక్తి ఇంకా తెలిసినట్టు లేదు. అందుకే రాముడికి ఇచ్చినటువంటి మాట మరచి ప్రవర్తిస్తున్నావు." అని తన వాడి అయిన మాటలతో లక్ష్మణుడు సుగ్రీవుని హెచ్చరించాడు.

**1865. లక్ష్మణుని మాటలు వినిన సుగ్రీవుని ప్రవర్తన ఏ విధంగా ఉంది ?**

జ. లక్ష్మణుడు మాట్లాడిన మాటలు విని సుగ్రీవునకు నోటి మాట రాలేదు.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1866. సుగ్రీవుని భార్య తార లక్ష్మణుడితో ఏమన్నది ?**

జ. " లక్ష్మణా! నీ నోటి వెంట సుగ్రీవుడి గురించి ఇటువంటి మాటలు రాకూడదు. సుగ్రీవుడు కుటిలుడు కాదు, అసత్యవాది కాదు, ఇంద్రియనిగ్రహం లేనివాడు కాదు, శఠుడు కాదు. రాముడు చేసిన ఉపకారాన్ని సుగ్రీవుడు ఎన్నడూ మరిచిపోలేదు. రాముడు చేసిన ఉపకారం వల్లనే సుగ్రీవుడు ఈనాడు ఇంత గొప్ప రాజ్యాన్ని, ఐశ్వర్యాన్ని, రుమని, నన్ను పొందగలిగాడు. చాలా కాలం సుఖాలకి దూరంగా ఉండడం వలన సుగ్రీవుడు ఈనాడు సమయాన్ని మరిచిపోయాడు. ఏమయ్యా, నా భర్తేన అలా మరిచిపోయినవాడు? విశ్వామిత్రుడంతటివాడు కూడా కామానికి లొంగి సమయాన్ని మరిచిపోయాడు కదా. ఏ రుమయందు, ఏ రాజ్యమునందు, నా యందు ఆనందముతో సుగ్రీవుడు ఈనాడు సమయాన్ని మరిచిపోయాడో, అదే సుగ్రీవుడు రామకార్యం కోసం అవసరమైతే నన్ను, రుమని, రాజ్యాన్ని వదిలేస్తాడు. రావణుడు యుద్ధంలో నిహతుడవుతాడు. చంద్రుడితో రోహిణి కలిసినట్టు, కొద్దికాలంలోనే సీతమ్మ రాముడితో కలవడం సుగ్రీవుడు చూస్తాడు.

**1867. లంకలో ఎంత మంది రాక్షసులు ఉంటారని తార చెప్పింది ?**

జ. నూరువేల కోట్ల రాక్షసులు ఉంటారు అని తార చెప్పింది.

**1868. లంకలోని విషయాల గురించి తారకు చెప్పినది ఎవరు ?**

జ. వాలి

**1869. తార లక్ష్మణునితో ఇంకా ఏయే విషయాలు చెప్పింది ?**

జ. లంకలోని రాక్షసులని మట్టుపెట్టడానికి మనకి కూడా కొన్ని కోట్ల కోట్ల వానర సైన్యం అవసరముంది. అందుకని సుగ్రీవుడు వానర సైన్యం కోసం కబురుపెట్టాడు. ఇవాళో రేపో వారంతా ఇక్కడికి రావడం ఖాయం. ససైన్యంగా రాముణ్ణి కలవాలన్నది సుగ్రీవుని ఆలోచన. అందుకే అతను మిమ్మల్ని ఇన్నాళ్ళూ కలవలేదు. దయచేసి, కోపగించుకోకు. ఆలోచించు. ప్రసన్నత ప్రదర్శించు. నువ్వు ప్రతిసారి బాణ ప్రయోగం చేస్తాను అంటుంటే, ఆనాడు రాముడి బాణానికి వాలి పడిపోయిన సంఘటన గుర్తుకువచ్చి ఇక్కడున్నటువంటి స్త్రీలందరూ భయపడుతున్నారు. నువ్వు ఇలా ప్రవర్తించకూడదు, నీ కోపాన్ని విడిచిపెట్టు." అనింది.

**1870. సుగ్రీవుడు ఏ సమయమున లక్ష్మణుడితో మాట్లాడుటకు ప్రయత్నించాడు ?**

జ. ఎంతో సున్నితంగా, ధర్మబద్ధంగా, యుక్తియుక్తంగా పరిస్థితులను వివరించిన తార మాటలను లక్ష్మణుడు అంగీకరించాడు. లక్ష్మణుడు శాంత పడ్డాడు అని ధ్రువ పరచుకున్న సుగ్రీవుడు తన భయాన్ని విడిచిపెట్టి లక్ష్మణునితో మాట్లాడుటకు ప్రయత్నించాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1871. సుగ్రీవుడు లక్ష్మణునితో ఏమన్నాడు ?**

జ. లక్ష్మణా! నేను రాజ్యాన్ని, భార్యని పోగొట్టుకున్నాను. మళ్ళీ రాముడి అనుగ్రహంతో వాటిని పొందాను. కేవలం తన చూపు చేత, బాణ ప్రయోగం చేత రాముడు లంకని కాల్చేయగలడు, అటువంటి రాముడికి సహాయం చెయ్యడానికి నేను ఎంతటి వాడిని. ' నా రాముడే కదా ' అని ప్రేమ చేత కాలాన్ని మరిచిపోయానో, లేకపోతె ' వానర సైన్యానికి కబురు పంపించాను కదా ' అన్న విశ్వాసంతో మరిచిపోయానో, నేను కాలాన్ని మరిచిపోయిన మాట యదార్ధమే లక్ష్మణా. ప్రపంచంలో పొరపాటు చెయ్యనివాడు అంటూ ఉండడు కదా, అందుకని నన్ను క్షమించు." అన్నాడు.

**1872. సుగ్రీవుని మాటలు విన్న లక్ష్మణుడు ఏమన్నాడు ?**

జ. "నువ్వు మా అన్నయ్యకి నాథుడిగా ఉన్నావు. నీవంటి వాడి నీడలో ఉన్న రాముడి పని జెరిగి తీరుతుంది. అపారమైన శక్తి ఉండికూడా, తిరగబడకుండా, తప్పు జెరిగితే ఇలా చేతులు కట్టుకొని క్షమించమని అడగగలిగే ధార్మికమైన బుద్ధి మా అన్న రాముడి దెగ్గర ఉంది, సుగ్రీవ నీ దెగ్గర ఉంది. ఆ ప్రస్రవణ పర్వత గుహలో బాధపడుతున్న నీ స్నేహితుడిని ఓదార్చు. మా అన్నయ్య బాధాపడుతున్నాడన్న బాధతో కోపానికి లొంగి నిన్ను అనకూడని మాటలు ఏమైనా నేను అని ఉంటె, సుగ్రీవా! నన్ను క్షమించు." అన్నాడు.

**1873. లక్ష్మణుని మాటలు తరువాత సుగ్రీవుడు హనుమంతునితో ఏమన్నాడు ?**

జ. "కైలాసగిరి, హిమాలయాలు, వింధ్యగిరి, అంజనగిరి, పడమటికొండలు, ఇంకా పేరు తెలియని పర్వతాలు, అరణ్యాలు, గుహల నుండి వానర భల్లూక సమూహాలన్నీ కిష్కింధలో సమావేశం కావాలని వర్తమానము పంపించు. ఈ భూమండలంలో ఎక్కడెక్కడ ఉన్న వానరాలు ఇక్కడికి రావాలని చెప్పు. కాటుక రంగులో ఉన్నవారు, బంగారు రంగులో ఉన్నవారు, వెయ్యి ఏనుగుల బలం కలిగినవారు, పది ఏనుగుల బలం కలిగినవారు, నీటిమీద నడిచేవారు, నీళ్ళల్లో ఉండేవారు, పర్వతాల మీద ఉండేవారు, చెట్ల మీద ఉండేవారు మొదలైన వానరాలన్నిటికి కబురు చెయ్యండి." అని చెప్పాడు.

కిష్కింధలో సమావేశానికి హాజరు కావటానికి

**1874. సుగ్రీవుడు వానరులకు ఎన్ని రోజులు గడువు ఇచ్చాడు ?**

జ. కేవలం పది రోజులలో పూర్తి కావాలని సుగ్రీవుడు అజ్ఞాపించాడు.

**1875. సుగ్రీవుని ఆజ్ఞను వానరులు ఏవిధంగా పాటించారు ?**

జ. సుగ్రీవుని ఆజ్ఞ ప్రకారము వానరములు నలుదిక్కులకు వెళ్లాయి. సముద్ర ప్రాంతములలోను, పర్వతముల మీద కొండ లోయలలోను, అడవులలోను, సరస్సులు వద్ద నివసించే వానరములు రామకార్యం నిమిత్తము కిష్కింధకు రావలసినదిగా సుగ్రీవుని ఆజ్ఞను తెలియజేశాయి.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1876. పర్వత ప్రాంతముల నుండి ఎన్ని కోట్ల వానరములు వచ్చాయి ?
జ. మూడు కోట్ల వానరములు వచ్చాయి.

1877. బంగారు ఛాయ గలవానరములు ఎన్ని వచ్చాయి ?
జ. 10 కోట్ల వానరములు వచ్చాయి.

1878. కైలాస శిఖరము నుండి ఎన్ని కోట్ల వానరములు వచ్చాయి ?
జ. 1000 కోట్ల వానరములు వచ్చాయి.

1879. హిమవత్పర్వతం నుండి ఎన్ని వానరములు వచ్చాయి ?
జ. 1000 కోట్ల వానరములు వచ్చాయి.

1880. హిమవత్పర్వతం మీద ఉన్న వానరులను పిలువటానికి వెళ్లిన వారు ఏమి చూశారు ?
జ. ఒక మహావృక్షమును చూశారు.

1881. ఆ ప్రదేశంలో పూర్వము ఎవరి కోసం యజ్ఞం చేయబడింది ?
జ. మహేశ్వరుని కోసం చేయబడింది.

1882. ఆ వృక్షములోని పండ్ల ప్రత్యేకత ఏమిటి ?
జ. ఆ మహా వృక్షములకు కాసిన మధురమైన ఫలములు తినడం వలన ఒక మాసము వరకు ఆకలి దప్పికలు ఉండవు.

1883. వానర వీరులు ఆ ఫలములను సేకరించి ఎవరికి కానుకగా ఇచ్చారు ?
జ. సుగ్రీవునికి కానుకగా ఇచ్చారు.

1884. లక్ష్మణుడు సుగ్రీవునితో ఏమన్నాడు ?
జ. "ఓ సుగ్రీవా! మనము ఇంక రాముని వద్దకు పోవుదము. రాముడు మన కొరకు ఎదురు చూస్తూ ఉంటాడు." అని అన్నాడు.

1885. సుగ్రీవుడు లక్ష్మణునితో ఏమన్నాడు ?
జ. "అవశ్యము లక్ష్మణా! అలాగే వెళదాం" అన్నాడు.

1886. సుగ్రీవుడు వానరులను ఏమని ఆదేశించాడు ?
జ. "ఓ వానరులారా! వెంటనే నా పల్లకిని ఇక్కడికి చేర్చండి." అని ఆదేశించాడు.

1887. పల్లకిని చూపించి సుగ్రీవుడు లక్ష్మణునితో ఏమన్నాడు ?
జ. "లక్ష్మణ త్వరగా దీనిలో కూర్చుండుము." అని ప్రార్థించాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1888. సుగ్రీవుడు, లక్ష్మణుడు రాముడి వద్దకు ఏవిధంగా బయలుదేరారు ?**

జ. పల్లకిలో లక్ష్మణునిసహా దాన్ని అధిరోహించాడు సుగ్రీవుడు. వానరులు తెల్లగొడుగు పట్టారు. వింజా మరులతో వీచసాగారు. శంఖ భేరీ ధ్వనులు మోగిస్తూ బయలుదేరారు.

**1889. రాముని వద్దకు చేరుకున్నాక సుగ్రీవుడు రాముని ముందు ఏవిధంగా నిలబడెను ?**

జ. లక్ష్మణునిసహా పల్లకీ దిగాడు సుగ్రీవుడు. కాలినడకన రాముణ్ణి సమీపించాడు. చేతులు జోడించి నమస్కరిస్తూ నిలుచున్నాడు. మహారాజును అనుసరించి, అతనిసహా వచ్చినవారంతా రాముడికి నమస్కరించి నిల్చున్నారు.

**1890. సుగ్రీవుడు రామునికి ఏవిధంగా నమస్కరించాడు ?**

జ. సుగ్రీవుడు రాముడి దగ్గరికి వెళ్ళి, తన శిరస్సు రాముడి పాదాలకి తగిలేటట్టు పాదాభివందనం చేశాడు.

**1891. శ్రీరాముడు సుగ్రీవునితో ఏమన్నాడు ?**

జ. రాముడు సుగ్రీవుడిని కౌగలించుకొని
"ధర్మము, అర్థము, కామము వీటికోసం కాలాన్ని విడదీసుకోవడంలోనే ఎవరిదైనా ప్రాజ్ఞత ఉందయ్యా. కేవలం కామమునందే జీవితాన్ని నిక్షిప్తం చేసుకున్నవాడు, చెట్టు చివ్వరి కొమ్మమీద నిద్రపోతున్నవాడితో సమానం. మన ఒప్పందం ప్రకారం మనం సీతను వెతకడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాలి. నీ మంత్రులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకో." అని అన్నాడు.

**1892. సుగ్రీవుడు రామునికి ఏమని సమాధానం ఇచ్చాడు ?**

జ. "ఓ రామా! నువ్వు ఇచ్చినదే ఈ రాజ్యం, ఈ భార్య, కాని నేను కృతఘ్నుడను కాదు. మీరు చేసిన సహాయానికి నేను ప్రత్యుపకారము చేయకపోతే ధర్మం తప్పిన వాడిని అవుతాను. మీరు నా ప్రయత్నాలు శరదృతువు రాగానే మొదలుపెట్టాను. వానర భల్లూక సేనానాయకులు అనేకులు కిష్కింధకు చేరుకున్నారు, మిగిలినవారు కూడా త్వరలోనే రానున్నారు." అని తెలిపాడు.

**1893. వానరుల సంఖ్య గురించి సుగ్రీవుడు ఏమని ప్రస్తావించాడు ?**

జ. "ఓ పరంతపా! ఒకరి వెంట వందమంది, మరొకరి వెంట లక్ష మంది, ఇంకొకరి వెంట కోటి మంది, మరి ఒకరి వెనుక పదివేల మంది వానరసైనికులు కలరు. ఈ విధంగా ఒక్కొక్కరి వెంట ఇంకను శంకువు, అర్బుదము, మధ్యము, అంతము, సముద్రము, పరార్థము అను సంఖ్యలలో వానరయోధులు కలరు." అని వివరించాడు.

**1894. వానర వీరుల బలం గురించి సుగ్రీవుడు శ్రీరామునితో ఏమన్నారు ?**

జ. వానరవీరులు ఇంద్రునితో సమానమైన వారు. వారందరును మేరుపర్వతం వలె, మందరగిరివలె దృఢమైనవారు. వారు రాక్షసరాజైన రావణుని వాని యొక్క బంధుమిత్రులను పరివారము లను యుద్ధభూమికి బదులిచ్చి సీతాదేవిని తీసుకొని రాగలరు." అని అన్నాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1895. సుగ్రీవుని గురించి శ్రీరాముడు ఏమనుకున్నాడు ?**

జ. ప్రజ్ఞాశాలి అయిన శ్రీ రాముడు ఈ మాటలు విని తన ఆజ్ఞలను పాలించునట్టి సుగ్రీవుడు సీతాన్వేషణకై చేయుచున్న ప్రయత్నములు గమనించి సంతోషపడెను.

**1896. సుగ్రీవుని మాటలు విని శ్రీరాముడు ఏమన్నాడు ?**

జ. "ప్రజాక్షేమం కోసం సూర్యుడు ఉదయిస్తాడు. ఇంద్రుడు వర్షాలను కురిపిస్తాడు. అలాగే నీలాంటి వారు మిత్రుల క్షేమం కోసం ఎంతకైనా తెగిస్తారు. నీ గురించి నాకు బాగా తెలుసు. నీవు ఏదైనా ఒక కార్యము తలపెడితే దానిని నిర్విఘ్నముగా నెరవేరుస్తావు. నీ స్నేహం చాలు మిత్రమా! నేను రావణునిపై దండెత్తి, శత్రువులను అందరినీ జయిస్తాను." అని అన్నాడు.

**1897. శ్రీరాముడు మాట్లాడుతున్న సమయంలో ఏమి జరిగింది ?**

జ. భూమ్యాకాశాలు దద్దరిల్లేటట్లుగా పెద్ద పెద్ద ధ్వనులు వినిపించాయి. లక్షల కోట్ల సంఖ్యలో వానరములు అక్కడికి వస్తున్నాయి. ముందు వానరసేన నాయకుడు నడుస్తుంటే వారి వెనుక వానరులు నడుస్తున్నాయి. వారి రాకతో భూమి అంతా కనిపించింది.

**1898. శ్రీ రాముని వద్దకు వచ్చిన వానరులు ఏ విధంగా ఉన్నాయి ?**

జ. నదీ, సముద్ర తీరములందును, పర్వత, వన ప్రదేశములందును, నివసిస్తున్న మహాబలశాలులైన వానరులు అక్కడకు చేరుకున్నారు. వారు మేఘముల వలె గర్జించుచున్నారు. వారిలో కొందరు బాలసూర్యుని వలె ఎరుపు రంగులోను, మరి కొందరు చంద్రునివలె స్వచ్ఛమైన వన్నెతోను, ఇంకనూ కొందరు పద్మ కేసరములవలె పసుపువన్నె కలిగి యుండిరి. వారిలో పెక్కుమంది మేరు పర్వత నివాసులు, శ్వేత వర్ణములవారు.

**1899. శతవలి అనే వానర వీరుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?**

జ. శతవలి అనే వానరుడు 10 వేల కోట్ల వానరములతో వచ్చాడు.

**1900. తార తండ్రి సుషేణుడు ఎంత సైన్యంతో వచ్చాడు ?**

జ. సుషేణుడు లెక్కపెట్టలేనన్ని వానరాలతో వచ్చాడు.

**1901. రుమ తండ్రి ఎంత సైన్యంతో వచ్చాడు ?**

జ. వేయికోట్ల మంది వానరులతో వచ్చాడు.

**1902. హనుమంతుని తండ్రి ఎవరు ?**

జ. కేసరి

**1903. కేసరి ఎంత సైన్యముతో వచ్చాడు?**

జ. కొన్ని వేల కోట్ల సైన్యంతో వచ్చాడు.

**1904. కొండ ముచ్చులకు ప్రభువు ఎవరు ?**

జ. గవాక్షుడు

**1905. గవాక్షుడు ఎంత సైన్యముతో వచ్చాడు?**

జ. వెయ్యికోట్ల కొండముచ్చులతో వచ్చాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1906. ధూమ్రుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. రెండు వేల కోట్ల భల్లూకములతో వచ్చాడు.

1907. పనసుడు అను వానరుడు ఎంత సైన్యంతో వచ్చాడు ?
జ. మూడు కోట్ల మందితో వచ్చాడు.

1908. నీలుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. పది కోట్ల సైన్యంతో వచ్చాడు.

1909. గవయుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. ఐదు కోట్ల సైన్యంతో వచ్చాడు.

1910. దరీముఖుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. వేయి కోట్ల సైన్యముతో వచ్చాడు.

1911. అశ్వినీ దేవతల కుమారులు ఎవరు ?
జ. మైందుడు, ద్వివిదుడు

1912. మైందుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. వేయి కోట్ల సైన్యముతో వచ్చాడు.

1913. ద్వివిదుడు ఎంత సైన్యంతో వచ్చాడు ?
జ. వేయి కోట్ల మంది సైన్యంతో వచ్చాడు.

1914. భల్లూక ప్రభువు ఎవరు ?
జ. జాంబవంతుడు

1915. సుగ్రీవునికి సన్నిహితుడు అయిన జాంబవంతుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. పదికోట్ల భల్లూకములతో వచ్చాడు.

1916. రుమణ్వంతుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. వంద కోట్ల వానరములతో వచ్చాడు.

1917. గంధమాధనుడు ఎంత సైన్యంతో వచ్చాడు ?
జ. 10 వేల కోట్ల వానరములతో వచ్చాడు.

1918. అంగదుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. వేయి పద్మములు, నూరు శంకువులు సంఖ్యగల వానరులతో వచ్చాడు.

1919. తారుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. ఐదు కోట్ల వానరములతో వచ్చాడు.

1920. ఇంద్రజానువు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. 11 కోట్ల వానరసైన్యంతో వచ్చాడు.

1921. రంభుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. శత, సహస్ర, ఆయుతముల వానర వీరులతో వచ్చాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1922. దుర్ముఖుడు ఎంత సైన్యంతో వచ్చాడు ?
జ. రెండు కోట్ల వానరులతో వచ్చాడు.

1923. హనుమంతుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. వేయి కోట్ల మంది వానరులతో వచ్చాడు.

1924. నలుడు ఎంత సైన్యముతో వచ్చాడు ?
జ. 100 కోట్ల ఒక వెయ్యి 100 మంది సైన్యంతో వచ్చాడు.

1925. దధీముఖుడు ఎంత సైన్యంతో వచ్చాడు ?
జ. 10 కోట్ల వానర సైన్యంతో వచ్చాడు.

1926. వానర సేనలతో సుగ్రీవుడు ఏమని పలికెను ?
జ. "ఓ వానరసేనా నాయకులారా! మీరందరూ మీ మీ సేనలతో ఈ పర్వతము మీద అనుకూలమైన ప్రదేశంలో విడిది చేయండి. అప్పుడు రాముడు మన బలగముల గురించి తెలుసుకోవడానికి వీలవుతుంది." అని అన్నాడు.

1927. సుగ్రీవుడు శ్రీరామునితో ఏమన్నాడు ?
జ. "ఓ రామా! ఎంతో బలవంతులు, కామరూపులు క్షణములో ఎక్కడికైనా పోగల వారూ అయిన వానరులు కోట్ల సంఖ్యలో వచ్చి ఉన్నారు. వీరంతా దైత్యులను, దానవులను, రాక్షసులను సమర్థవంతంగా ఎదిరించగల సామర్థ్యం కలవారు. ఈ వానరులు నేలమీద, నీటిమీద, ఆకాశంలో సంచరించ గల సమర్థులు. పైగా వీరికి అలసట అనేది లేదు. పూర్వము ఎన్నో యుద్ధములలో పాల్గొన్న అనుభవం కలవారు. వీరంతా ఇప్పుడు మీ ఆజ్ఞ కోసం ఎదురు చూస్తున్నారు. నీ మాటే నా మాట కాబట్టి నేటి నుంచి ఈ మహాసైన్యం అంతా నీ అదుపు ఆజ్ఞల్లో నడుస్తుంది. బాగా ఆలోచించి, ఎవరికి ఏ పని అప్పజెప్పాలన్నది నువ్వే నిర్ణయించు.'
'సుగ్రీవుని మాటకీ, మనసుకీ పొంగిపోయాడు రాముడు.

1928. శ్రీరాముడు సుగ్రీవునితో ఏమన్నాడు ?
జ. "ఓ సుగ్రీవా! ముందు మనం రావణుడు ఎక్కడున్నదీ తెలుసుకోవాలి. అలాగే సీత ఎలా ఉన్నదీ కనుక్కోవాలి. ఆమె జీవించి ఉన్నదా ? లేక మరణించినదా ? ఒకవేళ జీవించి ఉంటే ఎక్కడ ఉంది ?రావణుడు సీతను ఎక్కడ దాచి ఉంచాడు ? ఈ విషయములను కనుక్కోవాలి సీతను గురించి, రావణుని నివాసం గురించి, సీతను ఉంచిన ప్రదేశం గురించి తెలిసిన తరువాత మనము తదుపరి కార్యక్రమం ఆలోచిస్తాము. సీతను వెతికే కార్యక్రమములో నాకు కానీ, లక్ష్మణునికి కానీ ఎటువంటి సామర్థ్యము, అనుభవము లేవు. అది నీవే నిర్వహించాలి. నిర్వహణ సామర్థ్యం నీకు మాత్రమే ఉంది. ఎందుకంటే ఏయే ప్రదేశాలు ఎక్కడున్నాయో నీకు మాత్రమే తెలుసు. కావున నీవే వానరులకు ఆజ్ఞలు ఇవ్వు." అని అన్నాడు.

1929. సుగ్రీవుడు మొదటగా ఎవరిని పిలిచాడు ?
జ. వినాతుడిని పిలిచాడు.

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1930. సుగ్రీవుడు వినతుడిని ఏ దిక్కు వైపు వెళ్ళమని ఆజ్ఞాపించాడు ?

జ. తూర్పుదిక్కు

1931. సుగ్రీవుడు వినతుడిని ఏమని ఆజ్ఞాపించాడు ?

జ. "ఓ వానరోత్తమా! తూర్పు దిక్కున గల దేశాలన్నీ వెదికి రండి. అచట సీతాదేవి జాడను, రావణుని నివాసస్థలము పసిగట్టుటకు మీరందరునూ పర్వత శిఖర ప్రాంతములను, వనములనునదీతీరములను బాగుగా గాలింపుము."అని ఆదేశించాడు.

1932. తూర్పు వైపు వచ్చే నదులు ఏవి ?

జ. గంగ, సరయు, కౌశికి, యమున, సరస్వతి, సింధు నదుల ప్రాంతాలలో అన్వేషించమని సుగ్రీవుడు చెప్పాడు.

1933. తూర్పు వైపు ఉన్న ఏయే ప్రదేశాలలో అన్వేషించమని సుగ్రీవుడు చెప్పాడు ?

జ. బ్రహ్మమాల, విదేహ, మాళవ, కాశి, కోసల, మగధ మొదలగు మహాగ్రామములను పుండ్ర, అంగ దేశముల యందలి జనపదములను, కోశకారుల పత్తనములను వెండిగనులు గల భూములు మొదలగు ప్రదేశములో దశరధుని కోడలు అయిన సీతను వెతకమని సుగ్రీవుడు వానరవీరులను ఆజ్ఞాపించాడు.

1934. సుగ్రీవుడు ఇంకా ఏయే ప్రాంతములను వెతకమని ఆదేశించాడు ?

జ. సముద్రములోపల గల పర్వతములను, వాటిమధ్య గల ద్వీపములయందుగల నగరములను, మందరాచల శిఖరము మీదగల గ్రామములో నివసించుచున్న వారిని విచారించండి. వారిలో కొందరికి చెవులు ఉండవు, కొందరి మొహములను చూచుటకు అయోమయంగా ఉండును. వారు ఒకే ఒక పాదము గలవారైననూ వేగముగా సంచరించుచుందురు. వారిలో కొందరు మనుషులను చంపి తినే కిరాతకులు ఉంటారు అక్కడ కూడా వెతకండి. కొందరు కిరాతులు ద్వీపములలో నివసించుచు పచ్చి చేపలను తిందురు. కొందరు జలములలో సంచరించుచుందురు వీరు భయంకరులు. వీరందరి నివాసములకు వెళ్ళి, సీతాదేవి ఆచూకిని, రావణుని నివాసస్థలము వెతకండి అని ఆదేశించాడు.

1935. ఆ ప్రదేశముల నుండి కొంత దూరం వెళ్ళిన తరువాత కనిపించు ద్వీపము ఏది ?

జ. యవద్వీపము

1936. యవద్వీపము దేనికి ప్రసిద్ధి చెందినది ?

జ. రత్నములకు ప్రసిద్ధి చెందినది.

1937. యవద్వీపము ఎన్ని ఖండములుగా ఏర్పడి ఉన్నది ?

జ. ఏడుఖండములుగా ఏర్పడి ఉన్నది.

1938. యవద్వీపము చుట్టూ ఆవరించి ఉన్నవి ఏవి ?

జ. సముద్రములు, కొండలు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1939. యవద్వీపము దాటిన తరువాత వచ్చు ద్వీపములు ఏవి ?
జ. సువర్ణ ద్వీపము, రూప్యకద్వీపము
1940. సువర్ణ ద్వీపము, రూప్యకద్వీపము వేటికి ప్రసిద్ధి ?
జ. బంగారు, వెండి గనులకు నెలవైనవి.
1941. యవద్వీపము దాటిన తర్వాత కనపడు పర్వతం ఏది ?
జ. శిశిరము
1942. శిశిర పర్వతము నందు విహరించువారు ఎవరు ?
జ. దేవతలు, దానవులు విహరిస్తుంటారు. ఈ ద్వీపములకు సంబంధించిన గిరిదుర్గములయందు సెలయేళ్ల సమీపమున, వనముల లోను పూజ్యురాలైన సీతాదేవిజాడను వెతకండి. అని సుగ్రీవుడు ఆదేశించాడు.
1943. శిశిర పర్వతము దాటినతరువాత వచ్చు నది ఏది ?
జ. శోణానది
1944. శోణానదిలో నీరు ఏ రంగులో ఉంటుంది ?
జ. ఎరుపు రంగులో ఉంటుంది.
1945. శోణానది దాటిన తర్వాత వచ్చు సముద్రం ఏది ?
జ. ఇక్షు సముద్రము
1946. ఇక్షు సముద్రములో ఎవరు ఉంటారు ?
జ. మహాకాయులైన అసురులు ఉంటారు.
1947. ఇక్షు సముద్రంలోని అసురులు తమ ఆకలిని ఏవిధంగా తీర్చుకుంటారు ?
జ. వారు తమఆకలిని తీర్చుకొనుటకు నిత్యము ప్రాణుల నీడలను గ్రహించి, వారిని భక్షించుచుంటారు.
1948. అసురులు అక్కడ నివసించుటకు అనుమతి ఇచ్చింది ఎవరు ?
జ. బ్రహ్మదేవుడు
1949. ఇక్షుసముద్రము దాటాక ఎక్కడికి చేరుతారు ?
జ. లోహితము అను మధుసముద్రం యొక్క తీరమునకు చేరుతారు.
1950. లోహిత సముద్రం వద్ద ఏ వృక్షములు కలవు ?
జ. శాల్మలీ(బూరుగు) వృక్షములు కలవు.
1951. ఆ వృక్షములు ఉన్న ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు ?
జ. శాల్మలీ ద్వీపం అని పిలుస్తారు.
1952. శాల్మలీ ద్వీపము వద్ద ఎవరికి భవనము కలదు ?
జ. గరుత్మంతునికి భవనము కలదు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1953. గరుత్మంతునికి భవనము నిర్మించినది ఎవరు ?

జ. విశ్వకర్మ

1954. గరుత్మంతుని భవనమును దేనితో పోల్చవచ్చు ?

జ. కైలాస శిఖరం వలె ఉన్నతమైనది. వివిధరత్న కాంతులతో మిరుమిట్లు గొలుపుతూ ఉన్నది.

1955. శాల్మలీ ద్వీపము గిరిశిఖరములలలో ఉండే రాక్షసులు ఎవరు ?

జ. మందేహులు

1956. మందేహులు ఆ ప్రాంతంలో ఎవరి గమనాన్ని ఆపటానికి ప్రయత్నిస్తుంటారు ?

జ. మందేహులు అనే రాక్షసులు తలక్రిందులుగా వేలాడుతూ ఉంటారు. వాళ్ళు సూర్యుడు ఉదయించే సమయంలో, సూర్యుడు ఉదయించకుండా ఆయన నిగ్రహించే ప్రయత్నం చేస్తూ సముద్రంలో పడి పోతూ ఉంటారు.

1957. ఎవరి వలన ఆ రాక్షసులు సముద్రంలో పడిపోతుంటారు ?

జ. అక్కడున్న బ్రాహ్మణులు సంధ్యావందనం చేసి అర్ఘ్యం విడిచిపెడితే, ఆ జలముల యొక్క శక్తి చేత, సూర్యుడి శక్తి చేత ఆ మందేహులు అనే రాక్షసులు సముద్రంలో పడిపోతుంటారు. అప్పుడు వాళ్ళు మళ్ళీ లేచి ఆ పర్వతానికి తలక్రిందులుగా వేలాడుతూ ఉంటారు.

1958. శాల్మలీ ద్వీపము దాటిన తర్వాత వచ్చు సముద్రములు ఏవి ?

జ. ఘృత, దధిసముద్రములు. ఈ ప్రాంతాలలో కూడా సీతామాతను అన్వేషించండి అని సుగ్రీవుడు ఆదేశించాడు.

1959. ఘృత, దధిసముద్రములు దాటిన వచ్చు సముద్రం ఏది ?

జ. క్షీరోదము

1960. క్షీరోద పర్వతము చూడటానికి ఏ విధంగా ఉంటుంది ?

జ. తెల్లని మేఘకాంతులతో విలసిల్లుతూ ఉంటుంది.

1961. క్షీరోద పర్వతము మధ్యలో ఉన్న పర్వతము ఏది ?

జ. ఋషభము

1962. ఋషభ పర్వతము ఏ రంగులో ఉంటుంది ?

జ. తెలుపు రంగులో ఉంటుంది.

1963. ఋషభ పర్వతము చుట్టూ ఉన్నవి ఏవి ?

జ. ఆ పర్వతము అన్నివైపులయందు అనేక వృక్షములు దట్టముగా వ్యాపించి ఉన్నాయి. అవి వికసించిన పువ్వులతో దివ్యమైన పరిమళములను వెదజల్లుతుంటాయి.

1964. ఋషభ పర్వతముపై కల సరస్సు ఏది ?

జ. సుదర్శ



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**1979. సౌమనస శిఖరము ప్రత్యేకత ఏమిటి ?**

జ. పూర్వము శ్రీ మహావిష్ణువు వామనావతార సమయమున త్రివిక్రముడై ఒక పాదము సౌమనస పర్వతము పైన, రెండవ పాదము మేరుశిఖరముపైన ఉంచెను. అదేవిధంగా బ్రహ్మగారు భూమండలానికి ద్వారాన్ని ఏర్పాటు చేశారు. అక్కడే సూర్యుడి మొదటి కిరణ ప్రసారం ప్రారంభమవుతుంది.

**1980. సౌమనస పర్వతంపై ఎవరు ఉంటారు ?**

జ. వైఖానసులు, వాలఖిల్య మహర్షులు గొప్ప తపస్సు చేస్తూ సూర్య తేజస్సుతో విరాజిల్లుతుంటారు.

**1981. ఉదయాద్రికి ముందుభాగాన ఉన్న ద్వీపము ఏది ?**

జ. సుదర్శన ద్వీపము

గమనిక:-ఉదయగిరి దాటి వెళితే కటిక చీకటి. ఇక్కడిదాక అంగుళం విడిచిపెట్టకుండా సీతమ్మ జాడ వెతకండి. పర్వతమునందుగల శిఖరములలోను, గుహలలోను, వనములలోను సీతాదేవిజాడను, రావణాసురుని నివాసమును పసిగట్టండి అని సుగ్రీవుడు వానరులను ఆదేశించాడు.

**1982. సీతమ్మను వెదకడానికి వానరులకు సుగ్రీవుడు ఎంత సమయం ఇచ్చాడు ?**

జ. "ఉదయ పర్వతము వరకు వెళ్లి, సీతమ్మను వెతికి ఒకనెల లోపు తిరిగి రావాలి." అని ఆదేశించాడు.

**1983. చెప్పిన గడువులోగా మీరు తిరిగి రాకపోతే విధించే దండన ఏమిటి ?**

జ. "నెలలోపు తిరిగి రాకపోతే మరణదండన విధించబడుతుంది. కాబట్టి తూర్పు దిక్కుకి వెళ్ళే వానరాలు సిద్ధం కండి " అన్నాడు.

**1984. సీతను వెదకడానికి సుగ్రీవుడు దక్షిణదిశగా ఎవరిని పంపించాడు ?**

జ. నీలుడు, హనుమంతుడు, జాంబవంతుడు, సుహోత, శరారి, శరగుల్ముడు, గజుడు, గవాక్షుడు, గవయుడు, మైందుడు, ద్వివిదుడు, గంధమాదనుడు, ఉల్కాముఖుడు, అనంగుడు, హుతాశరుడు మొదలైనవారందరికి నాయకుడిగా యువరాజైన అంగదుడు బయలుదేరి దక్షిణ దిక్కుకి వెళ్ళండి. అని సుగ్రీవుడు ఆదేశించాడు.

గమనిక:- దక్షిణ దిక్కున ఉన్న ప్రదేశాల గురించి సుగ్రీవుడు వారికి ఈ విధంగా చెప్పసాగాడు.

**1985. దక్షిణం వైపున మొదటగా ఏ ప్రాంతము నుండి సీతాన్వేషణ ప్రారంభించమన్నాడు ?**

జ. వింధ్య పర్వతం

**1986. వింధ్య పర్వతమున ఎన్ని శిఖరములు కలవు ?**

జ. దాదాపు వేయి శిఖరములు కలవు.

**1987. వింధ్య పర్వతము తరువాత ఏయే నదుల వద్ద అన్వేషణ చేయాలి ?**

జ. గోదావరి, మహానది, కృష్ణవేణి, వరదానది.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము
# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

1988. పెద్దపెద్ద పాములకు ఆశ్రయమైన నది ఏది ?

జ. మహాభాగ

1989. నదుల తర్వాత ఏయే దేశాలలో అన్వేషణ చేయాలి ?

జ. మేఖల దేశము, ఉత్కల దేశము, దశార్ణ నగరము, అబ్రవంతీ, అవంతీ నగరాలని వెతకండి. విదర్భ, ఋష్టిక, మాహి, కళింగ, కౌశిక, ఆంధ్ర, పుణ్డ్ర, చోళ, పాండ్య, కేరళ మొదలైన రాజ్యాలన్నీ వెతకండి. అని సుగ్రీవుడు ఆజ్ఞాపించాడు.

1990. ఏ పర్వతమును తప్పకుండా వెతకమని సుగ్రీవుడు ఆజ్ఞాపించాడు ?

జ. మలయపర్వతం

1991. మలయ పర్వతంపై ఏ వృక్షములు ఎక్కువగా ఉంటాయి ?

జ. చందనవృక్ష వనములు ఎక్కువగా ఉంటాయి.

1992. మలయ పర్వతం మీద నివసించుచున్న ముని ఎవరు ?

జ. అగస్త్యమహాముని

1993. సుగ్రీవుడు వానరులను ఏమని సూచించాడు ?

జ. అగస్త్యమహామునిని దర్శించి, ఆయనను ప్రసన్నం చేసుకొని ఆయన ఆజ్ఞతో ముందుకు కదలండి అని సూచించాడు.

1994. మలయ పర్వతము దాటిన తర్వాత వచ్చు నది ఏది ?

జ. కావేరీ నది

1995. మొసళ్ళు ఎక్కువగా ఉన్న నది ఏది ?

జ. తామ్రపర్ణీ నది

1996. తామ్రపర్ణీ నది దాటిన తర్వాత వచ్చు నగరము ఏది ?

జ. పాండ్యరాజుల నగరం. నగరం దాటిన తర్వాత సముద్ర తీరము వచ్చును. ఆ పరిసర ప్రాంతాలలో సీతమ్మను వెతకండని సుగ్రీవుడు ఆజ్ఞాపించాడు.

1997. ఆ సముద్రం మధ్యలో ఉండే పర్వతం ఏది ?

జ. మహేంద్రగిరి

1998. మహేంద్రగిరిని సముద్రంలో నిలిపినది ఎవరు ?

జ. అగస్త్యహర్షి

1999. మహేంద్రగిరి పర్వతంపై సంచరించువారు ఎవరు ?

జ. దేవర్షులు, ప్రముఖులైన యక్షులు, అప్సరసలు సంచరించుచుంటారు. సిద్ధులు, చారణులు గుంపులుగా చేరుచుందురు.

2000. ప్రతి పర్వదినం నందు మహేంద్రగిరి పర్వతం సముద్ర స్నానాదికై వచ్చు వారు ఎవరు ?

జ. దేవేంద్రుడు

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

2001. మహేంద్రగిరికి నూరు యోజనముల తర్వాత ఉన్న ద్వీపము ఏమిటి ?

జ. కాంచనలంక

2002. కాంచనలంకను పరిపాలిస్తున్నది ఎవరు ?

జ. ఆ లంకా పట్టణాన్ని రావణాసురుడనే పది తలల రాక్షసుడు పరిపాలిస్తున్నాడు. అక్కడ సీతను ఉంచే అవకాశం ఉంది కావున మీరు అక్కడ చాలా జాగ్రత్తగా వెతకాలి. అని సుగ్రీవుడు ఆజ్ఞాపించాడు.

2003. లంకాద్వీపము గురించి సుగ్రీవుడు వానరులకు చేసిన సూచన ఏమిటి ?

జ. సీతాదేవి లంకాద్వీపములో లేదని పూర్తిగా తెలుసుకున్న తరువాత ఆ ద్వీపమును దాటి ముందుకు వెళ్ళండి అని సూచించాడు.

2004. లంకా ద్వీపము నుండి వంద యోజనములు దాటిన తర్వాత వచ్చు పర్వతం ఏది ?

జ. పుష్పితము

2005. పుష్పిత పర్వతము ఎవరెవరికి కనిపించదు ?

జ. కృతఘ్నులకు, క్రూరులకు, నాస్తికులకు కనిపించదు.

2006. పుష్పిత పర్వతము నుండి పదునాలుగు యోజనముల దూరం దాటిన తర్వాత వచ్చు ప్రదేశం ఏది ?

జ. సూర్యవంతము అను శైలము వచ్చును. దానికి వెళ్లవలసిన మార్గం అతి క్లిష్టమైనది.

2007. సూర్యవంత శైలము దాటిన తరువాత వచ్చు పర్వతం ఏది ?

జ. వైద్యుతము అను పర్వతము. సూర్యవంతము, వైద్యుతము పర్వతాల మీద ఉండే చెట్లకి కాచిన పళ్ళు చాలా బాగుంటాయి అవి తినండి. అని సుగ్రీవుడు అన్నాడు.

2008. వైద్యుతము పర్వతము దాటిన తరువాత వచ్చు పర్వతము ఏది ?

జ. కుంజరము

2009. కుంజర పర్వతముపై కల భవనం ఎవరిది ?

జ. అగస్త్యమహాముని



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

2010. ఆ భవనము నిర్మించినది ఎవరు ?

జ. విశ్వకర్మ

2011. ఆ భవనము ఎత్తు ఎంత ?

జ. భవనము ఒక యోజనము వరకు విస్తరించి పది యోజనముల ఎత్తు కలిగి ఉన్నది.

2012. కుంజర పర్వతము దాటిన తర్వాత వచ్చు ప్రదేశం ఏది ?

జ. భోగవతి పురము/నగరము

2013. భోగవతి పురము దేనికి నిలయము ?

జ. సర్పములకు నిలయము. అందులో విషంతో కూడుకున్న పాములు ఉంటాయి.

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

2013. భోగవతి పురము దేనికి నిలయము ?

జ. సర్పములకు నిలయము. అందులో విషంతో కూడుకున్న పాములు ఉంటాయి.

2014. సర్పములకు రాజు ఎవరు ?

జ. వాసుకి

2015. వాసుకి నివాస స్థానము ఏది ?

జ. భోగవతి పురము

2016. భోగవతి పురము దాటిన తర్వాత వచ్చు పర్వతము ఏది ?

జ. ఎద్దు ఆకారంలో ఉన్న వృషభ పర్వతం.

2017. వృషభ పర్వతము మీద ఉన్న వృక్షములు ఏవి ?

జ. చందన వృక్షములు.

2018. చందన వృక్షములను రక్షించువారు ఎవరు ?

జ. రోహితులు అను గంధర్వులు.

2019. వృషభ పర్వతము ఏయం చందనములకు ఉత్పత్తి స్థానము ?

జ. గోశీర్షకము, పద్మకము, హరిశ్యామము అనే మూడు రకాల చందనం కనపడుతుంది. ఇవి కాకుండా అగ్నితుల్యము అనే చందనం కూడా ఉంటుంది, కాని మీరు పొరపాటున కూడా ఆ చందనాన్ని ముట్టుకోకండి. అని సుగ్రీవుడు వానరులకు సూచించాడు.

2020. వృషభ పర్వతంపై నివసించు గంధర్వులు ఎవరు ?

జ. శైలూషుడు, గ్రామణి, శిక్షుడు, శకుడు, బభ్రువు అనే ఐదుగురు గంధర్వ రాజులు నివసిస్తుంటారు.

2021. వృషభ పర్వతమును దాటిన తర్వాత కనిపించేది ఏమిటి ?

జ. వృషభ గిరి పర్వతం దాటిన తర్వాత భూమి యొక్క సరిహద్దు కనిపిస్తుంది. అక్కడ పుణ్యం చేసుకున్నవారు స్వర్గానికి వెళ్ళేవారు కనపడతారు.

2022. సరిహద్దులు దాటిన తర్వాత కనిపించునది ఏది ?

జ. పితృలోకము

2023. పితృలోకము దాటిన తర్వాత వచ్చు ప్రదేశము ఏది ?

జ. "పితృలోకం దాటితే యమధర్మరాజు యొక్క సామ్రాజ్యం ఉంటుంది, అక్కడ పాపులు ఉంటారు. మీరు అది దాటి వెళ్ళలేరు. దక్షిణ దిక్కున అక్కడిదాకా వెళ్ళి వెతికిరండి." అని సుగ్రీవుడు అన్నాడు.

2024. సుగ్రీవుడు వానరులకు చేసిన సూచన ఏమిటి ?

జ. "ఇంతవరకూ తెలిపిన అన్ని ప్రదేశములను బాగుగా వెతికిన తరువాత ఇంకనూ అన్వేషించతగిన ప్రదేశములు ఏవైనా మీ దృష్టికి వచ్చినా వాటిని కూడా వెతికి సీతామాత జాడ తెలుసుకుని రండి." అని సూచించాడు.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**2025. సుగ్రీవుడు పశ్చిమదిక్కుకు ఎవరిని పంపించాడు ?**
జ. తార తండ్రి అయిన సుషేణుడిని పంపించాడు.

**2026. సుగ్రీవుడు సుషేణునితో ఏమన్నాడు ?**
జ. "మీతో పాటు మరీచి మహర్షి యొక్క కుమారుడైన అర్చిష్మంతుడు, అర్చిర్మాల్యుడు మొదలైన వానరాలని తీసుకొని పడమర దిక్కుకి వెళ్ళండి." అని అన్నాడు.

**2027. సుగ్రీవుడు పడమర వైపు ఏయే ప్రదేశాలలో వెతకమన్నాడు ?**
జ. మీరు సౌరాష్ట్ర, బాహ్లిక, చంద్ర, చిత్ర, కురు, పాంచాల, కోసల, అంగ, మగధ, అవంతి, గాంధార, కాంభోజ మొదలైన రాజ్యాలు, పట్టణాలు, గ్రామాలు వెతకండి. అలాగే మురచిపురం, జటాపురం కనపడతాయి, వాటిని కూడా వెతకండి.

**2028. సిందూ నది సముద్రంలో కలిసే చోట ఉన్న పర్వతము ఏది ?**
జ. హేమగిరి

**2029. హేమగిరి పర్వతము ఎన్ని శిఖరములు కలిగి ఉంది ?**
జ. వంద శిఖరాలతో, పెద్ద చెట్లతో నిండినది.

**2030. పర్వత శిఖరంపై నివసించే పక్షుల ప్రత్యేకత ఏమిటి ?**
జ. ఆ పర్వతం మీద సింహాలవలె క్రూరమైన పక్షులు ఉన్నాయి. అవి ఏనుగుల్ని ఎత్తుకుపోతుంటాయి, సముద్రంలోని తిమింగలాలని ఎత్తుకుపోతుంటాయి.

**2031. అక్కడ ఉన్న సముద్ర మధ్యలో ఉన్న పర్వతం పేరు ఏమిటి ?**
జ. పారియాత్రము

**2032. పారియాత్ర పర్వతముపై ఉన్న శిఖరము ఏది ?**
జ. బంగారు శిఖరము

**2033. బంగారు శిఖరము ఎన్ని యోజనములు విస్తరించి ఉంది ?**
జ. వంద యోజనములు. సామాన్యులకు దాని దర్శనము దుర్లభము.

**2034. పారియాత్ర పర్వతముపై నివసించు వారు ఎవరు ?**
జ. ఇరవైనాలుగు కోట్ల మంది గంధర్వులు నివసిస్తున్నారు.

**2035. గంధర్వుల గురించి సుగ్రీవుడు వానరులకు చేసిన సూచన ఏమిటి ?**
జ. భయంకరులు, అగ్నిజ్వాలలవలె తేజరిల్లునట్టి గంధర్వులు వేరువేరు ప్రదేశముల నుండి అక్కడికి వస్తూ ఉంటారు. మీరు ఎంతటి పరాక్రమవంతులైన వారయినా వారి వద్దకు వెళ్ళరాదు. అక్కడ ఉన్నటువంటి ఈ ఫలములు తినకండి. వాటిని ఆ గంధర్వులు రక్షిస్తూ ఉంటారు. మీరు ఆ ప్రాంతంలో కూడా సీతామాతను వెతకండి. వానరులుగా ప్రవర్తించే వారికి ఆ గంధర్వుల నుండి ఎట్టి భయము ఉండదు. అని సూచించాడు.

**2036. పారియాత్ర పర్వతమునకు సమీపంలోని సముద్రమునందు ఉన్న పర్వతము ఏది ?**
జ. వజ్రగిరి

అమరనథ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

2037. వజ్రగిరి పర్వతం ఎన్ని యోజనముల వరకు వ్యాపించి ఉంది ?
జ. వంద యోజనములు

2038. వజ్రగిరి పర్వతమునకు సమీపంలో ఉన్న పర్వతం ఏది ?
జ. చక్రవంతము

2039. చక్రవంత పర్వతం సముద్రంలో ఎన్నో వంతు వ్యాపించి వున్నది ?
జ. నాలుగోవంతు

2040. చక్రవంత పర్వతము ప్రత్యేకత ఏమిటి ?
జ. చక్రవంత పర్వతముపై వెయ్యి అంచుల చక్రము కలదు.

2041. చక్రమును నిర్మించినది ఎవరు ?
జ. విశ్వకర్మ

2042. చక్రవంత పర్వతముపై నివసించు రాక్షసులు ఎవరు ?
జ. పంచజనుడు, హయగ్రీవుడు

2043. రాక్షసులను సంహరించినది ఎవరు ?
జ. శ్రీమహావిష్ణువు

2044. శ్రీ మహావిష్ణువు ఆ రాక్షసుల నుంచి తీసుకున్నవి ఏవి ?
జ. చక్రాన్ని ఎవరూ తీసుకోకుండా చేస్తున్న హయగ్రీవుడు అనే రాక్షసుడిని చంపి ఆ చక్రాన్ని తీసుకున్నారు, అలాగే పంచజనుడు అనే మరొక రాక్షసుడిని చంపి శంఖాన్ని తీసుకున్నారు.

2045. చక్రవంత పర్వతమునకు అరవై యోజనముల దూరములో ఉన్న పర్వతము ఏది ?
జ. వరాహగిరి అనే పర్వతము కలదు. అది బంగారు శిఖరములతో విలసిల్లుతూ ఉంది.

2046. వరాహగిరి పర్వతంపై ఉన్నది పట్టణము ఏది ?
జ. ప్రాగ్జ్యోతిషపురము అను పట్టణము కలదు.

2047. ప్రాగ్జ్యోతిషపురమును పరిపాలించు వారు ఎవరు ?
జ. నరకుడు

2048. వరాహగిరి దాటిన తరువాత వచ్చు పర్వతము ఏది ?
జ. సర్వసౌవర్ణ పర్వతము. ఆ పర్వతాల మీద ఏనుగులు, పందులు, పులులు, సింహాలు పెద్ద పెద్దగా అరుస్తూ ఉంటాయి.

2049. సర్వసౌవర్ణ పర్వతము తరువాత వచ్చు పర్వతము ఏమిటి ?
జ. మేఘువంతము

2050. మేఘువంత పర్వతము ప్రత్యేకత ఏమిటి ?
జ. ఈ పర్వతం మీదనే ఇంద్రుడు పాకశాసనుడు అనే రాక్షసుడిని సంహరించి దేవతల చేత అభిషిక్తుడయ్యాడు.

అమరనథ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**2051. మేఘవంత పర్వతము దాటిన తర్వాత కనిపించు కొండలు ఏవి ?**

జ. 60,000 బంగారు పర్వతాలు కనపడతాయి.

**2052. కొండల మధ్యలో ఉన్న పర్వతము ఏది ?**

జ. మేరుగిరి

**2053. సూర్యుడు మేరు పర్వతమునకు ఇచ్చిన వరం ఏమిటి ?**

జ. "ఆ పర్వత రాజా నిన్ను ఆశ్రయించుకును వారందరును, నా అనుగ్రహ ప్రభావముచే రాత్రింబవళ్ళు బంగారు కాంతులతో విరాజిల్లుచుందురు. శిఖరం మీద ఉన్న ఏ వస్తువైనా బంగారంలా మెరిసిపోతుంది." అని వరం ఇచ్చాడు. ఆ మేరుపర్వత భూములలో సీతామాత జాడను వెతకండి అని సుగ్రీవుడు అన్నాడు.

**2054. మేరు పర్వతము నుండి పదివేల యోజనముల దూరములో ఉన్న పర్వతము ఏది ?**

జ. అస్తమయ పర్వతం

**2055. మేరు పర్వతము నుండి అస్తమయ పర్వతం వరకు వెళ్ళుటకు సూర్యభగవానుడుకి ఎంత సమయం పడుతుంది ?**

జ. పదివేల యోజనముల దూరమును సూర్య భగవానుడు అర ముహూర్తంలో దాటి వెళ్ళిపోతాడు.

**2056. పశ్చిమాద్రి శిఖరముపై ఉన్న భవనంలో నివసించువారు ఎవరు ?**

జ. విశ్వకర్మ చేత నిర్మింపబడ్డ భవనంలో పాశము పట్టుకొని ఉన్న వరుణుడు నివసిస్తూ ఉంటాడు.

మేరుపర్వతము, అస్తాద్రి(అస్తమయ పర్వతము) **2057. పర్వతము మధ్యగల వృక్షము ఏది ?**

జ. పది తలలు కలిగిన పెద్ద తాటిచెట్టు బంగారు కాంతులతో విరాజిల్లుతుంటుంది. అక్కడ ఉన్న సరస్సులను, దుర్గములను, నదీ తీరములందును సీతాదేవి కొరకు, రావణాసురుని నివాసం కొరకు వెతకండి అని ఆజ్ఞాపించాడు.

**2058. అస్తమయ పర్వతము నుండి ముందుకు వెళ్లగా కనిపించు మహర్షి ఎవరు ?**

జ. మేరుసావర్ణి మహర్షి

**2059. మేరుసావర్ణి మహర్షి ఎవరితో సమానమయినటువంటి వాడు ?**

జ. బ్రహ్మదేవునితో సమానమైనవాడు. మీరు ఆయనకి నమస్కారం చేసి సీతమ్మ ఎక్కడుంది అని అడగండి.

**2060. సుగ్రీవుడు వానరులకు ఏమని సూచించాడు ?**

జ. "మీరు నేను చెప్పిన విధంగా అస్తాద్రి పర్వతము వరకు సీతమ్మ కోసం వెతికండి. ఇక అక్కడినుండి ముందుకి వెళ్ళడం కష్టం. కావున మీరందరూ అక్కడిదాకా వెతికి రండి. మీ అందరికీ మా మామగారు సుషేణుడు నాయకత్వం వహిస్తాడు. ఆయన మాటను ఆలకించి సీతమ్మ జాడను కనిపెట్టండి.

అమరనధ్ అమర్



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

కనిపెట్టగలిగితే మీరు నాకు మహోపకారం చేసిన వారు అవుతారు. నేను మీకు ఒక మాసం గడువ ఇస్తున్నాను. గడువులోపు తిరిగి రాకపోతే మరణదండన తప్పదు." అని సుగ్రీవుడు సూచించాడు.

**2061. సుగ్రీవుడు ఉత్తరదిక్కు ఎవరిని పంపించాడు ?**

జ. శతవలి అనే వానరుడిని పంపించాడు.

**2062. సుగ్రీవుడు వానరులతో ఏమన్నాడు ?**

జ. "ఓ వానరులారా! మహాత్ముడైన శ్రీరాముడు నాకు ఎంతో ఉపకారం చేశాడు. మనము సీతను వెతికి ఆయన వద్దకు చేరిస్తే మనము కూడా రామునికి ప్రత్యుపకారము చేసి ఋణము తీర్చుకున్న వారము అవుతాము. రామ కార్యమును నిర్వర్తించినందుకు మన జన్మలు కూడా సఫలమవుతాయి. " అని అన్నాడు.

**2063. సుగ్రీవుడు శతవలితో ఏమన్నాడు ?**

జ. "శతబలి! నువ్వు లక్ష వానరములతో కలిసి ఉత్తర దిక్కుకి వెళ్ళు. నువ్వు మ్లేచ్ఛ, పులింద, శూరసేన, ప్రస్థల, భరత, కురు, మద్రక, కాంభోజ, యవన, శక, కౌరవ మొదలైన ప్రాంతములలో వెతకండి." అని అన్నాడు.

**2064. దేవతలు గంధర్వులు సంచరించే ప్రాంతం ఏది ?**

జ. సోమాశ్రమము ప్రాంతం

**2065. సోమాశ్రమ ప్రాంతము దాటిన తర్వాత వచ్చు పర్వతం ఏది ?**

జ. కాళపర్వతము

**2066. కాళపర్వతము తర్వాత వచ్చునది ఏది ?**

జ. హేమగర్భము అను మహా పర్వతము

**2067. హేమగర్భము తరువాత వచ్చునది ఏది ?**

జ. సుదర్శనము అను పెద్ద కొండ.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

**2068. సుదర్శన కొండ దాటిన తర్వాత వచ్చు ప్రదేశము ఏది ?**

జ. దేవసఖ పర్వతము

**2069. దేవసఖ పర్వతములో ఎక్కువగా నివసించే జీవులు ఏవి ?**

జ. పక్షులు. వివిధ రకాల పక్షుల గుంపులతో ఆ పర్వతము నిండి ఉంటుంది. అదే విధముగా చక్కటి వృక్షములతో కలకలలాడుచూ ఉంటుంది.

**2070. దేవసఖ పర్వతం తరువాత ఏమి కనిపిస్తుంది ?**

జ. ఈ పర్వతం దాటిన తర్వాత 100 యోజనముల వరకు శూన్య ప్రదేశం కనిపిస్తుంది. అక్కడ కొండలు గాని నదులు గాని ఏమీ ఉండవు కావున అక్కడ ఎవరు నివసించరు.

**2071. శూన్య ప్రదేశము దాటిన తరువాత కనిపించునది ఏది ?**

జ. కైలాస పర్వతము

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

# ప్రశ్నలు - జవాబులతో



## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

2072. కైలాస పర్వతమున ఎవరికి భవనము కలదు ?

జ. కుబేరుడు

2073. ఆ భవనమును నిర్మించినది ఎవరు ?

జ. విశ్వకర్మ

2074. భవనం వద్ద గల సరస్సు ఏది ?

జ. పద్మ సరస్సు

2075. సరసు దాటిన తర్వాత వచ్చే ప్రదేశం ఏది ?

జ. క్రౌంచ పర్వతము. అందులో బిలము వలె కనిపించేటటువంటి ఒక గుహ కలదు. కుమారస్వామి తన శక్తి అనే ఆయుధం ఉపయోగించినందువలన ఆ గుహ అలా ఉన్నదని ప్రతీతి.

2076. క్రౌంచ పర్వతమును వెతికిన తర్వాత ఎక్కడ వెతకమని సుగ్రీవుడు ఆజ్ఞాపించాడు ?

జ. అవృక్షము అను పేరు గల కామశైలమును, పక్షులకు నిలయమైన మానసపర్వతమున కూడా వెతకమన్నాడు. ఈ పర్వతమున దేవతలు, మానవులు ఎవరూ కూడా సంచరించరు.

2077. క్రౌంచ పర్వతం తర్వాత వచ్చు పర్వతం ఏది ?

జ. మైనాక పర్వతం

2078. మైనాక పర్వతం వద్ద నివసించువారు ఎవరు ?

జ. మయుడు అను దానవుడు ఒక భవనం నిర్మించుకొని ఉన్నాడు. ఇంకా అక్కడ కింపురుష స్త్రీలు నివాసం చేస్తుంటారు.

2079. మైనాక పర్వత తర్వాత వచ్చే ప్రదేశం ఏది ?

జ. ఒక పవిత్రమైన ఆశ్రమము కనిపిస్తుంది. అక్కడ సిద్ధులు, వైఖానసులు, వాలఖిల్యులు అనువారు ఆశ్రమములో తపస్సు చేస్తూ కనపడతారు. మీరందరూ వారికి నమస్కరించి సీతాన్వేషణకై వారి సహాయాన్ని అర్థించండి అని సుగ్రీవుడు ఆజ్ఞాపించాడు.

2080. ఆశ్రమము నందు ఉన్న సరస్సు ఏది ?

జ. వైఖానసము

2081. వైఖానస సరస్సులో నీరు ఏ విధంగా ఉంటాయి ?

జ. సరస్సులోని జలములు బంగారువన్నె కల కమలములతో నిండి ఉంటుంది. సరస్సులో సూర్యుని కాంతులతో విలసిల్లే హంసలు విహరించుచుంటాయి.

2082. కుబేరుని యొక్క గజవాహనము పేరు ఏమిటి ?

జ. సార్వభౌమము

2083. వైఖానస సరస్సు తరువాత వచ్చు ప్రదేశము యొక్క ప్రత్యేకత ఏమిటి ?

జ. వైఖానస సరస్సు దాటిన తరువాత వచ్చు ప్రదేశమున సూర్యచంద్రుల యొక్క, నక్షత్రముల యొక్క దర్శనమే ఉండదు. అక్కడ మేఘములు కానీ, మెరుపులు కానీ కనపడవు సరికదా వాటి గర్జన కూడా వినపడదు. ఆకాశము కేవలము శూన్యమై ఉండును.

అమరనధ్ అమర్

www.sanatanadharma.com



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

అయిననూ ఆ ప్రదేశమున దేవతలతో సమానమైన తపస్సిద్ధులు విశ్రమించుచుంటారు.

**2084. ఆ ప్రదేశము దాటిన తరువాత వచ్చునది ఏది ?**

జ. శైలోదము అను పేరు గల నది వచ్చును.

**2085. నది యొక్క తీరమున ఉన్నవి ఏవి ?**

జ. 'కీచకములు' అను వెదుళ్ళ కలవు. ఆ వెదుళ్ళు పరస్పరం పెనవేసుకుని వంతెన లాగా కనిపిస్తాయి.

**2086. శైలోదనది తీరంలో గల భూములు ఏవి ?**

జ. ఉత్తరకురు భూములు కలవు. అవి పుణ్యాత్ములకు నిలయములు.

**2087. కురు దేశ ప్రదేశము తర్వాత వచ్చే ప్రాంతము ఏది ?**

జ. లవణ సముద్రము

**2088. లవణ సముద్రం మధ్య గల పర్వతం ఏది ?**

జ. సోమగిరి

**2089. సోమగిరి పర్వతం యొక్క ప్రత్యేకత ఏమిటి ?**

జ. సోమగిరి పర్వతము సువర్ణమయము. ఇంద్ర లోకమునందును, బ్రహ్మాలోకమునందను గల దేవతలు ఆకాశంలో నిలబడిన పర్వతం యొక్క అందచందములు తిలకించుచుంటారు.

**2090. రాత్రి వేళలో సూర్యుడు లేకపోయినా సోమగిరి పర్వతం యొక్క వెలుతురు ఉంటుంది.**

2091. సోమగిరి పర్వతము నందు నివసించువారు ఎవరు ?

జ. విశ్వాత్మకుడైన విష్ణుభగవానుడు, ఏకాదశమూర్తి స్వరూపుడైన శంకర భగవానుడు, సృష్టికర్త అయిన బ్రహ్మ నివసిస్తుంటారు.

**2092. సుగ్రీవుడు వానరులను చేసిన సూచన ఏమిటి ?**

జ. ఉత్తర కురుభూములు సోమగిరి పర్వతము దాటి వెళ్ళరాదు. శక్తిశాలురైన దైత్యులు సైతం దానిని అతిక్రమించి వెళ్ళజాలరు. సోమగిరి పర్వతంయందు ప్రవేశించుట దేవతలకు సైతం అసాధ్యము. కావున అక్కడి వరకు సీతామాతను వెతికి తిరిగి రండి అని సూచించాడు.

**2093. శ్రీరామచంద్రుని కార్యమును నెరవేర్చగలిగే సామర్థ్యం ఎవరికి ఉందని సుగ్రీవుడు అనుకున్నాడు ?**

జ. సీతాన్వేషణ కార్యమును ఆ వానరోత్తముడైన హనుమంతుడు తప్పక సాధించగలడు అని సుగ్రీవుడు అనుకున్నాడు.

**2094. సుగ్రీవుడు మారుతితో ఏమన్నాడు ?**

జ. " హనుమా! నీకున్న పరాక్రమము, నీకున్న తేజస్సు, నీకున్న వేగము, నీకున్న బుద్ధి ఈ భూమండలంలో ఏ ప్రాణికి లేవు. నీ తండ్రి వాయుదేవుడికి ఎటువంటి గమన శక్తి ఉందో నీకు అటువంటి గమన శక్తి ఉంది. అందుకని నేను నీమీదే ఆశ పెట్టుకుంటున్నాను, ఎలాగైనా సీతమ్మ జాడ నువ్వు కనిపెట్టాలి " అన్నాడు.

అమరనధ్ అమర్

www.sanatanadharm.com



# శ్రీమద్రామాయణము ప్రశ్నలు - జవాబులతో

## కాండ: - కిష్కింధా కాండము - ప్రశ్నలు జవాబులు

**2095. సుగ్రీవుని మాటలు విని శ్రీరాముడు ఏమి గ్రహించాడు ?**

జ. సుగ్రీవుని మాటలను బట్టి సీతాన్వేషణ కార్యభారము హనుమంతుని పైనే ఉన్నట్లు శ్రీరాముడు గ్రహించాడు.

**2096. హనుమంతుని గురించి శ్రీరాముడు ఏమి ఆలోచించాడు ?**

జ. "హనుమంతుడు సీతాన్వేషణ కార్యమును తప్పక నెరవేర్చగలడని సుగ్రీవునకు గట్టి నమ్మకము కలదు. అలాగే హనుమంతుడు కూడా తాను కార్యమును సాధించగలనని పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. హనుమంతు ఇది వరకు సాధించిన కార్యములను బట్టి అతని సామర్థ్యమును సుగ్రీవుడు ఎఱిగి ఉన్నాడు. కనుక వానరరాజు ఈ కార్యమును ఇతనికి అప్పగించాడు. ఇతని వలన కార్యము సఫలమగుట తథ్యము." అని ఆలోచించాడు.

**2097. సీతాదేవికి ఆనవాలుగా చూపించడానికి హనుమంతునికి రాముడి ఇచ్చిన వస్తువు ఏది ?**

జ. రాముడు తన పేరును చెక్కబడిన ఉంగరమును తీసి హనుమంతునికి ఇచ్చాడు.

**2098. రాముడు హనుమంతునితో ఏమన్నాడు ?**

జ. "నాయనా! నువ్వు సీత దెగ్గరికి వెళ్ళగానే వానర రూపంలో ఉన్న నిన్ను చూసి రాక్షసుడు అనుకొని బెంగపెట్టుకుంటుందేమో. అందుకని నీకు ఈ ఉంగరం ఇస్తున్నాను, ఈ ఉంగరాన్ని సీతకి చూపిస్తే ఆమె నమ్మకం కలుగుతుంది " అని హనుమంతుడితో అన్నాడు.

**2099. శ్రీరాముడు హనుమంతుని గురించి మనసులో ఏమని కోరుకున్నాడు ?**

జ. "వాయుసుతుడవైన ఓ ఆంజనేయా! నీవు మిక్కిలి బలశాలివి, పైగా సింహపరాక్రముడవు. నేను నీ శక్తి సామర్థ్యములను ఆశ్రయించితిని. అద్భుతమైన నీ బల పరాక్రమములను ప్రదర్శించి సీతాదేవి క్షేమసమాచారములు తెలిసికొనుము." అని కోరుకున్నాడు.

**(44వ సర్గము సమాప్తము.)**

**2100. సుగ్రీవుడు వానరులను ఏమని ఆదేశించాడు ?**

జ. "శ్రీ రాముని కార్యము సఫలమగుటకై నేను తెలిపిన ప్రదేశములను అన్నింటినీ వెతకండి." అని ఆదేశించాడు.



Sri. Chinna.c. Amaranath
Punganur(Pulinadu),Chittoor-517247
Andhra pradesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము ప్రశ్నలు -జవాబులతో



రామాయణము ఒక మహా కావ్యము. దానిని రచించినది ఆది కవి శ్రీ వాల్మీకి.

రామాయణము, మహాభారతము, భాగవతము మనకు మన పూర్వీకులైన మహాఋషుల నుండి లభించిన సాంస్కృతిక సంపద. ఈ ప్రపంచంలో తల్లి, తండ్రి, కుమారులు, అన్నదమ్ములు, భార్య, సేవకుడు, ఆదర్శవంతంగా ఎలా ఉండాలో సవివరంగా తెలిపిన మహా కావ్యము రామాయణము. రామాయణములోని పాత్రలే మనకు ఆదర్శములు అనడంలో అతిశయోక్తి లేదు.

రామాయణము అంటే రామ అయనము అనే రెండు పదాలు కలిసి రామాయణము అయింది. అయనము అంటే మార్గము. అనగా, రాముని మార్గము. రాముడు నడిచిన మార్గము. రాముడు అనుసరించిన మార్గము అని అర్థము. రామాయణములో రాముడు ధర్మాన్ని తాను అనుసరించి, ఆచరించి, ధర్మమార్గంలో తాను నడిచి, ఆ దారిని మనకు చూపించాడు. అదే రామాయణము యొక్క గొప్పతనము.

( మీ అమరనాథ్ అమర్ )
bhagavathamar@gmail.com
www.sanatanadharm.com
play store sanatana dharm app

designed by Amaranath Amar



Sri. Chinna.C. Amaranath Amar
Punganur(Pulinadu), Chittoor-517247
Andhra predesh
South India
Mobile:- 9596483440
Email:-
BHAGAVATHAMAR@GMAIL.COM

Editing
C. AMARANATH AMAR
AMR
సవరణ
అమరనాథ్ అమర్

అమరనధ్ అమర్

# శ్రీమద్రామాయణము

## ప్రశ్నలు -జవాబులతో

శ్రీమద్రామాయణము
ప్రశ్నలు -జవాబులతో



రామాయణము



అమరనధ్ అమర్